# అర్థశాస్త్రం

## ద్రవ్యం, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకం

B R A O U

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హై ద రా బా దు

1992

T-3459
12-12-93

## రచయితల బృందం

సంపాదకుడు :
ఆచార్య తిప్పారెడ్డి

సహాయ సంపాదకులు :
ఆచార్య. పి. రామయ్య
శ్రీ కె. సతీష్ రెడ్డి

Dr. BRAOU
LIBRARY

రచయితలు :
డా॥ కె. చంగల్ రావు
డా॥ యం.యస్.యస్. సోమయాజులు
శ్రీ డి. మల్లయ్య
డా॥ యన్. విజయ
డా॥ కె. ప్రసాదరావు
శ్రీ జి.వి. రంగారావు
శ్రీ. కె. సతీష్‌రెడ్డి

ముఖచిత్రం :
శ్రీ చంద్ర

Dr. B R.A.O.U. LIBRARY
Acc. No. T-3459
Date 4.12.93
Call No. 330

సూచన : చివరి దశలో రివిజన్ జరిగినందున ఏ భాగాన్ని కూడా సంపాదకునికి పంపలేదు.

BRAOU

డా. బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

ప్రథమ ప్రచురణ : 1985-86

పరిష్కృత ముద్రణ : 1992

కాపీరైటు © 1985 డా. బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించదలచుకుంటే, విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం

పాఠ్యప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు :
డైరక్టర్ (అకడెమిక్) డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
సోమాజీగూడ, హైదరాబాదు (ఆం.ప్ర) 500 482.

ముద్రణ :
విప్లవ కంప్యూటర్ సర్వీసెస్, నల్లకుంట, హైదరాబాదు – 44. ఫోన్ : 667476 (ఎ.పి.ఓ.యు. కొరకు)

# పాఠ్యాంశ పరిచయం

ద్రవ్యం దానికదే కొలమానం కాకపోయినా ప్రపంచాన్ని నడిపిస్తుందనే విషయము యదార్థము. నేడు ద్రవ్య వ్యవహారాలకు ప్రధాన ఏజెన్సీగా బాంకు వర్తక, వాణిజ్యాలలో ముఖ్యపాత్ర వహిస్తుంది. ప్రపంచ దేశాలు ఆర్థికంగా ఒకదానిపై ఒకటి ఆధారపడడమనేది ఎక్కువ కావడం, అంతర్జాతీయ వర్తకం, వాణిజ్యాలు ప్రాముఖ్యం వహించడం, ఎగుమతులు, దిగుమతులను సమన్వయ పరచడం అనేవి పెరగడంతో 'వ్యాపార చెల్లింపుల' మిగులు అనే సమస్య ఉత్పన్నమైంది. ద్రవ్యం, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకం అనే ఈ కోర్సులో ద్రవ్యం విధులు, బాంకులు జాతీయ, అంతర్జాతీయ ద్రవ్య అవసరాలకు, పనులకు దేశంలోని వనరులను ఏవిధంగా సమీకరిస్తుంది. ద్రవ్య వ్యవహారాలలో అవి ఎలా పాల్గొంటున్నాయి అనే విషయాలను చర్చిస్తుంది. వర్తకంలో ద్రవ్య, బాంకింగ్ సంబంధమైన విషయాలను ఆచరణపరంగా, సిద్ధాంతపరంగా వివరిస్తుంది. ఇది భారత దేశానికి సంబంధించి అతిక్లిష్టంగా మారిన వ్యాపార ఒప్పందాలతో కూడిన అంతర్జాతీయ వర్తక సిద్ధాంతాలు, వ్యాపార లావాదేవీలకు సంబంధించిన అంశాలను చర్చిస్తుంది.

ఈ పాఠ్యాంశాలను మూడు ఖండాలుగా విభజించడమైనది. మొదటి ఖండము ద్రవ్యం యొక్క, పుట్టు పూర్వోత్తరాలు; భావనలు, విధులు మరియు ప్రాముఖ్యతను గురించి తెలపడమైనది. వీటితోపాటు ద్రవ్య విలువ సిద్ధాంతాలు, ద్రవ్యోల్బణం మరియు ద్రవ్య సరఫరాను గూర్చి చర్చించడమైనది. రెండవ ఖండము కేంద్రీయ మరియు వాణిజ్య బ్యాంకులతో బాటు భారతదేశములో బ్యాంకింగ్ విధానము, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ద్రవ్య క్యాపిటల్ మార్కెట్లు, సహకార బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను చర్చించడమైనది. తుది ఖండము అంతర్జాతీయ వర్తక సిద్ధాంతాలను మరియు వర్తక నిబంధనలను, వ్యాపార చెల్లింపులు, విదేశీ మారక రేట్లు, మరియు అంతర్జాతీయ సంస్థలను గురించి చర్చించడమైనది. వీటన్నింటిని భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని విశదీకరించడమైనది.

ఈ పుస్తకము ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారిచే నొసంగబడు అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం తృతీయ సంవత్సరం పాఠ్యప్రణాళికలో పొందు పరచిన ద్రవ్యం, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకంలోని అంశాలను గూర్చి వివరిస్తుంది. సౌలభ్యం కోసం పాఠ్య ప్రణాళికనంతయు ఖండికలగాను; వివిధ భాగములుగాను, విభజించాం. ప్రతీ ఖండిక సాధారణంగా ఒక ప్రత్యేక విషయానికి చెందిన అంశాల వివరణను కలిగి ఉంటుంది. విద్యార్థి భాగాలను చదివి, అర్థం చేసుకోవడంలోఎక్కువ కష్టము లేకుండా భాగాలను నియమానుసారం ప్రత్యేక నిపుణులచే తయారుచేయించాం. ప్రతిపాఠం దాని లక్ష్యాలు దానిని సంగ్రహంగా చెప్పడంతో ప్రారంభమై విషయాంశాలపై విద్యార్థి గ్రహణ శక్తిని పరిశీలించడానకి ఉద్దేశించిన అభ్యాసాలతో ముగుస్తుంది.

ద్రవ్యం, బాంకింగ్ అంతర్జాతీయ వర్తకంకు సంబంధించిన ముఖ్య సూత్రాలను విద్యార్థి సరిమైన విధంగా అవగాహన చేసుకోవడంలో ఈ పాఠ్యాంశాలు దోహదపడగలవని ఈ విశ్వవిద్యాలయం ఆశిస్తుంది.

# విషయ సూచిక


| భాగం | పేరు | పేజి సంఖ్య |
|---|---|---|
| 1. | ద్రవ్య భావన : అర్థం - ద్రవ్య సప్లయ్‌లో అంశాలు | 2 |
| 2. | ద్రవ్యం విధులు, ప్రాముఖ్యత | 12 |
| 3. | ద్రవ్య విలువ - కొలుచు విధానం - సూచీ సంఖ్యలు | 20 |
| 4. | ద్రవ్య విలువ సిద్ధాంతాలు | 28 |
| 5. | భారత దేశంలో ద్రవ్య సప్లయ్ | 40 |
| 6. | ద్రవ్యోల్బణ సిద్ధాంతం - భారత దేశ ఉదాహరణ | 45 |
| 7. | బాంకింగ్ భావన, ప్రాధాన్యత | 62 |
| 8. | వాణిజ్య బాంకులు : విధులు, నియమాలు, పరపతి సృష్టి | 70 |
| 9. | భారతీయ బాంకింగ్ విధానం | 89 |
| 10. | కేంద్ర బాంకింగ్ : సూత్రాలు, విధులు | 113 |
| 11. | భారతీయరిజర్వు బాంకు : విధులు, పనితీరు | 122 |
| 12. | ద్రవ్య విధానం : లక్ష్యాలు, సాధనాలు | 131 |
| 13. | అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్రవ్య మార్కెట్ | 151 |
| 14. | భారత దేశంలో ద్రవ్య మార్కెట్, పెట్టుబడి మార్కెట్ | 160 |
| 15. | బాంకుల జాతీయకరణ - ప్రాధాన్యతా రంగాలకు అడ్వాన్సులు | 178 |
| 16. | సహకార బాంకింగ్ | 187 |
| 17. | ప్రాంతీయ గ్రామీణ బాంకులు | 198 |
| 18. | భారతీయ రిజర్వుబాంకు - వ్యవసాయ విత్త విధానం, సంస్థలు | 215 |
| 19. | అంతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేక సిద్ధాంతం ఆవశ్యకత | 226 |
| 20. | అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాలు | 233 |
| 21. | వర్తక నిబంధనలు - వర్తకం వల్ల లాభాలు | 240 |
| 22. | విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం | 251 |
| 23. | మారకపు రేట్లు | 261 |
| 24. | అంతర్జాతీయ ద్రవ్య విధానం | 274 |
| 25. | భారతదేశ విదేశీ వర్తకం, చెల్లింపులు | 282 |


BRAOU

# ఖండం – 1 : ద్రవ్యం

ఈ ఖండంలో క్రింది ఆరు భాగాలున్నాయి. అవి :

1. ద్రవ్య భావన – అర్థము – ద్రవ్య సప్లయ్‌లో అంశాలు
2. ద్రవ్యము ప్రాముఖ్యత – ద్రవ్య విధులు
3. ద్రవ్య విలువ : – ద్రవ్య విలువను కొలుచు విధానము సూచీ సంఖ్యలు :
4. ద్రవ్య విలువ సిద్ధాంతాలు :
   - ఫిషర్ సమీకరణ
   - కేంబ్రిడ్జ్ సమీకరణ
   - మిల్టన్ ఫ్రీడ్‌మన్
5. భారతదేశంలో ద్రవ్య సప్లయ్
6. ద్రవ్యోల్బణము – సిద్ధాంతాలు – భారతదేశ ఉదాహరణ

●●●

BRAOU

# భాగం – 1 : ద్రవ్య భావన : అర్థం – ద్రవ్య సప్లయ్‌లో అంశాలు

## విషయ క్రమం


1.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
1.1 పరిచయం
1.2 వస్తు వినిమయ పద్ధతి
1.3 వస్తు వినిమయ పద్ధతిలోని ఇబ్బందులు
1.4 ద్రవ్యం అర్థం
1.5 ద్రవ్య వర్గీకరణ
1.6 ద్రవ్య లక్షణాలు
1.7 ద్రవ్యసప్లయ్ అంశాలు
1.8 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 1.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ద్రవ్యం అనే భావనను విపులీకరించడం, ద్రవ్య సప్లయ్‌లోని అంశాలపై అవగాహనను కల్పించడం ఈ భాగం లక్ష్యం. ఈ భాగాన్ని చదివిన తదుపరి, మీరుక్రింది అంశాలను అవగాహన చేసుకోగలుగుతారు.

- వినిమయ పద్ధతి పరిశీలన,
- ద్రవ్య వర్గీకరణ,
- ద్రవ్య లక్షణాల విశ్లేషణ, మరియు
- ద్రవ్య సప్లయ్‌లోని అంశాల వివరణ

BRAOU

## 1.1 ఆర్థిక కార్యకలాపాల గురించి ఉపోద్ఘాతము – వినిమయము ఆవశ్యకత

నవీన ఆర్థిక వ్యవస్థను ద్రవ్య ఆర్థిక వ్యవస్థగా వ్యవహరించుట ఇటీవలి కాలంలో ప్రధానమైనది. ద్రవ్య ఆర్థిక వ్యవస్థ అనగా వస్తు సేవల వినిమయ విధానంలోద్రవ్యాన్ని వినిమయ సాధనంగా అంగీకరించుట. ఆర్థిక కార్యకలాపాల్లో ద్రవ్యమును వినిమయ సాధనంగా ఉపయోగించుట, నాగరిక దేశాల చరిత్ర ఆధారముగా నాగరితతో పాటు వస్తుసేవల వినిమయము విస్తృతమగుట, తద్వారా జీవన ప్రమాణం పెరుగుట నాగరికత అభివృద్ధికి సూచన. ఆర్థిక కార్యకలాపాలు అనగా 'కోరికలు – కృషి – సంతృప్తి' మానవుడు నిత్య జీవనంలో కోర్కెలను తీర్చుకోవాలి. అందుకు వస్తుసేవలు అవసరము. వాటికోసము ఇతరులమీద ఆధారపడి ఉండవలసి వస్తుంది. ప్రతీవ్యక్తి ఒకటీ లేదా రెండు వస్తువుల ఉత్పత్తిని ప్రత్యేకీకరణ చేస్తాడు. తనకు అందుబాటులో ఉన్న వనరుల సహాయంతో తన శ్రామిక నైపుణ్యాన్ని ఉపయోగించి వస్తువును ఉత్పత్తి చేసి తనకు అవసరమైన మిగిలిన వస్తువుల కొరకు ఇతరుల మీద ఆధారపడి ఉంటాడు. నాగరికత ప్రారంభంలో మానవులకు కోర్కెలు తక్కువ.అప్పుడు వస్తువులను వినిమయం చేసుకొనుట సులువుగా ఉండెడిది. గ్రామీణ వ్యవస్థలో కులాలవారీగా వృత్తుల విభజన జరిగి, వినిమయము సాధ్యపడేది. ద్రవ్యాన్ని ఉపయోగించెడివారు కాదు. కాని నాగరికత వృద్ధి చెందే కొలది కోర్కెలు క్రమేపీ పెరిగెను. వాటిని తీర్చుకొనేందుకు అనేక రకాల వస్తువులుఅవసరమయ్యెను. నాగరికత మార్పుతోపాటు వస్తువుల స్వభావము వస్తువుల పరిమాణము క్రమేపీ పెరిగి వస్తువినిమయ పద్ధతి

అసాధ్యమైనది. దాని ఫలితంగా ద్రవ్యాన్ని వినిమయ మాధ్యంగా ఉపయోగించుట ప్రారంభమైనది. అనగా వస్తువుల ఉత్పత్తిదారులు, వస్తువుల వినియోగదార్ల మధ్య ద్రవ్యాన్ని ఉపయోగించుట ప్రారంభమయ్యెను. దీనినే 'చక్రరూప ఆదాయ ప్రవాహము' ద్వారా వచ్చే ఖండికలో వివరింపబడినది.

మానవ శరీరంలో రక్త ప్రవాహము ఎంత ప్రధానమైనదో నిత్య జీవితంలో ఆర్థిక కార్యకలాపాల్లో ద్రవ్యము అంత ప్రధానమైనది. దీని వలన ఉత్పత్తి విధానంలో శ్రమ విభజనను ఉపయోగించుటకు అవకాశం ఉండి తద్వారా పెద్ద తరహా ఉత్పత్తి దాని ప్రయోజనాలను వినియోగించుకొనుటకు అవకాశం వచ్చింది. ద్రవ్యము వినిమయము వస్తు వినిమయ పద్ధతిని ప్రతిస్థాపన చేసెను. దీనికి కారణము వస్తువినిమయ పద్ధతిలో ఉన్న ఇబ్బందులు.

## 1.2 వస్తు వినిమయ పద్ధతి

ఆర్థిక కార్యకలాపాలలో ద్రవ్యం ప్రవేశించక పూర్వం మానవుడు తనకు అవసరమైన వస్తు సేవలలో తాను ఉత్పత్తి చేయని వాటిని ఇతరులు, ఉత్పత్తి చేస్తున్న వాటిలో వస్తు వినిమయ పద్ధతి ద్వారా పొందేవాడు. కొందరు తమ వినియోగానికి అవసరమైన దానికంటే ఎక్కువగా కొన్ని వస్తువులను ఉత్పత్తి చేసేవారు. అట్లాటప్పుడు ఒక వ్యక్తి తన దగ్గర అదనంగా ఉన్న వస్తువు, ఉదాహరణకు వరి ధాన్యం తనకు అవసరమైన మేర కంటే మించి వుండి, కూరగాయలు అవసరమున్నట్లయితే, కూరగాయలు అవసరానికి మించివున్న వాడిని మారకానికోసం వెతకడం జరిగేది. ద్రవ్యం వినిమయ మాధ్యంగా లేకుండా ఒక వస్తువుకు బదులుగా ఇంకో వస్తువును ఇచ్చి పుచ్చుకొనే ప్రత్యక్ష వినిమయమే వస్తు వినిమయ పద్ధతి. అంటే వివిధ రకాల వస్తువుల మధ్య జరిగే ప్రత్యక్ష వినిమయాన్ని వస్తు వినిమయ పద్ధతి అనవచ్చు.

ఈ విధమైన ప్రక్రియ, లావాదేవీలు అతి తక్కువగా వున్న సమయంలో చాలా బాగా పనిచేసి ఉండవచ్చు. ఆర్థిక కార్యకలాపాలు విస్తృతమైన కొద్దీ అనేక విధాలైన సమస్యలు తలెత్తాయి.

## 1.3 వస్తు వినిమయ పద్ధతిలోని ఇబ్బందులు

1. వస్తువుల మార్పిడికి ఇరుపక్షాల వారి కోర్కెలలో సమన్వయం లేకుండుట.
2. వస్తుసేవల విలువను లేదా ధరలను తెలుసుకోవటానికి ఒక సామాన్య కొలమానం లేకపోవుట
3. కొన్ని వస్తువులు అవసరాన్ని బట్టి విభజించుటకు వీలులేక పోవుట.
4. కొన్ని వస్తువులను దీర్ఘకాల ఉపయోగానికి నిలవవుంచుకొనే అవకాశం లేకపోవుట.
5. వాయిదా చెల్లింపులలో ఇబ్బంది.
6. ప్రత్యేకీకరణకు అవకాశం లేకపోవుట.

### 1.3.1 వస్తువుల మార్పిడికి ఇరుపక్షాలవారి కోర్కెలతో సమన్వయం లేకుండుట

కోర్కెలను తీర్చుకొనుటకు వ్యక్తుల మధ్య వస్తుసేవల వినిమయము అవసరము. వ్యక్తులమధ్య కోర్కెలలోను, రుచులలోను కావలసిన వస్తువులలోను తేడాలున్నవి. అందుచేత ఇద్దరు వ్యక్తుల మధ్య వారిద్దరి వస్తువులను మార్పు చేసుకొనడానికి అవసరము ఒకేసారి ఉత్పన్నమవ్వాలి. లేని యెడల వస్తుసేవల వినిమయము జరగదు. ఉదాహరణకి ఒక వ్యక్తికి ఆహారము అవసరమైనపుడు ఆహారాన్ని ఉత్పత్తిచేసే వ్యక్తికి ఇతను ఉత్పత్తి చేసే వస్త్రము అవసరము అవ్వాలి. దీనిని కోర్కెల సమన్వయము అంటారు. ఆహారము ఉన్న వ్యక్తికి వస్త్రము అవసరం లేకపోయినా వస్త్రము ఉన్న వ్యక్తికి ఆహారము అవసరం లేకపోయినా వినిమయము జరగదు. అంతేకాకుండా వాస్తవంలో తనకు అవసరమైన వస్తువుని ఉత్పత్తి చేసే వ్యక్తిని కనుక్కోవటం చాలా కాలం పడుతుంది. రెండువస్తువులు ఉన్నాకాని వాటి వినిమయపు విలువలను నిర్ణయించడం కూడా కష్టమే.



BRAOU

### 1.3.2 సామాన్య కొలమానం లేకపోవుట

కోర్కెలను తీర్చుకొను విధానంలో అనేక రకాల వస్తువులు వాటి పరిమాణాలలో తేడాలు నాణ్యతలో తేడాలు ప్రధానమైన సమస్య. ఈ తేడాలవలన వస్తువుల విలువలను నిర్ణయించుట కష్టము. ఉదాహరణకు ఒక కేజి పంచదార 3 కేజీల గోధుమలకు సమానమని చెప్పవచ్చు. కాని వినియోగ వస్తువులలోనే అనేక రకాలు ఉండుట వలన వీటన్నిటి మధ్య విలువలను నిర్ణయించుట, గుర్తుపెట్టుకొనుట కష్టము. అందుచేత సార్వత్రిక విలువల కొలమానం అవసరము. వ్యక్తులలో సేవలను అందించు ఉపాధ్యాయులు, డాక్టర్లు, లాయర్లు కోర్కెలు తీర్చుకొనుట మరింత కష్టము. ఒక రోజున వారికి కావలసిన వస్తువులన్నింటికి అదే రోజున అందరుకు వీరు సేవలను అందించలేరు. అంతేకాకుండా అన్ని రకాల వస్తువులకు వీరి సేవలకు మధ్య విలువలను గుర్తుపెట్టుకొనుట కష్టము. ఏకకాలంలో అందరికీ సేవలను అందించలేరు. అప్పుడు వీరి జీవితము దుర్భరము అవుతుంది.

### 1.3.3 వస్తువుల విభజన కష్టతరము

నిత్యవసరాలలో అవసరమయ్యే కొన్ని వస్తువులను అవసరమైన పరిమాణాలలో సులువుగా విభజించగలము. ఉదాహరణకు ఆహారవస్తువులు, వస్త్రము. కాని మరికొన్ని వస్తువుల విషయంలో విభజన అసంభవము. ఉదాహరణకు పశుసంపద, మూలధన వస్తువులు. అటువంటప్పుడు ఈ వర్గాల మధ్య వినిమయము అసంభవము.

### 1.3.4 నిల్వ ఉంచుకొనే అవకాశం లేకపోవుట

ప్రతివ్యక్తి భవిష్యత్ అవసరాలకు తన నిత్య ఆదాయంలో కొంత భాగాన్ని నిల్వ ఉంచుకోవాలి. వస్తువినిమయ పద్ధతిలో వ్యక్తి ఆదాయం వస్తువుల రూపంలోనే ఉంటుంది. వస్తువులలో చాలా భాగం నశ్వర వస్తువులు. అనగా నిల్వ ఉంచుకోవడానికి వీలులేనివి. ఉదాహరణకు ఆహారధాన్యాలను సంవత్సర కాలాన్ని మించి నిల్వ ఉంచలేము. పశుసంపదను ఎక్కువకాలం నిల్వ ఉంచలేము. స్థిరాస్తుల రూపంలో ఉన్న సంపదను మాత్రమే నిల్వ ఉంచగలము. ఇతర రూపాలలో ఉన్న సంపదను నిల్వ ఉంచలేము.

### 1.3.5 వాయిదాల చెల్లింపులో ఇబ్బంది

నిత్య వ్యవహారాలలో వినిమయపు చెల్లింపులు కొన్నిటిని వాయిదా వెయ్యవలసిన అవసరము ఉన్నది. వ్యాపారము ఒప్పందాల ఆధారంగా జరుగుతుంది. ఒప్పందం ప్రకారం భవిష్యత్‌లో ఒక నిర్ణీతకాలానికి చెల్లించాలి. వస్తు వినిమయ పద్ధతిలో ఈ రకమైన వాయిదా చెల్లింపులు ఈ క్రింది కారణాల వలన కష్టము.

(a) వస్తు సేవల నాణ్యతలో కాలానుగుణంగా తేడా వస్తుంది. కాబట్టి ఒప్పందం ప్రకారం చెల్లించుట కష్టము.

(b) సహాయం పొందినపుడు దాన్ని తిరిగి చెల్లించుటలో అదే నాణ్యత అదే పరిమాణం గల వస్తురూపంలో చెల్లించుట కష్టము.

(c) కొన్ని వస్తువులకు దీర్ఘకాలంలో విలువ తగ్గిపోతుంది. అనగా ఒకే వస్తువు విలువలో కాలానుగుణంగా తేడాలు రావటం వలన వాయిదాల చెల్లింపు కష్టమవుతుంది.

### 1.3.6 ప్రత్యేకీకరణకు అవకాశం లేకపోవుట

ఉత్పత్తి విధానంలో ప్రత్యేకీకరణ ప్రధానమైనది వస్తు వినిమయ పద్ధతిలో దీనికి అవకాశం లేదు. coulbourm ప్రకారం కొంతవరకు వస్తు వినిమయ పద్ధతి సామాన్యంగా భరించగలము. కాని వస్తు వినిమయ పద్ధతి అవసరమయినపుడు ఇది కష్టము. అపుడు ద్రవ్య వినిమయ సాధనము తప్పదు.

## 1.4 ద్రవ్యము అర్థము

వస్తు వినిమయ విధానములో ఇబ్బందులు ద్రవ్యమును విలువ కొలమానముగా, సామాన్య వినిమయ యూనిట్ గా గుర్తించుటకు అవకాశము యిచ్చెను. ద్రవ్యమును వినిమయ సాధనంగా ఉపయోగించినపుడు, ఇద్దరు వినియోగదారుల మధ్య కోరికల సమన్వయము అవసరము లేదు. వ్యాపారస్తులులేదా ఉత్పత్తిదారులు తమ వస్తువులను ద్రవ్యమునకు విక్రయించగా, వినియోగదారులు తమకు అవసరమైన వస్తు, సేవలను, తమకు అవసరమైనపుడు కొని కోర్కెలను తీర్చుకుంటారు. ఆ విధముగా ద్రవ్యము అతి ముఖ్యమైన మానవకల్పన, ద్రవ్యము అర్థము తెలుసుకోవడానికి ద్రవ్య నిర్వచనములను చర్చించుట అవసరము. ఆర్థికశాస్త్ర వేత్తల మధ్య ద్రవ్య నిర్వచనములలో ఏకాభిప్రాయము లేదు. ఈ సందర్భంలో హరాడ్ ఉద్దేశ్యము ప్రధానమైనది. ద్రవ్యము భౌతిక పదార్థము కాదు, ఒక సామాజిక ఆవస్యకత, సాంఘిక ఒప్పందము వంటిది. ప్రజల అవసరాలకు అనుగుణంగా ద్రవ్య లక్షణాలను రూపొందించుట జరిగెను.

### 1.4.1 సాంప్రదాయిక అభిప్రాయం

సాంప్రదాయవాదులలో సెలిగ్ మన్ ఉద్దేశ్యములో సార్వత్రిక ఒప్పందము ప్రధానమైనది. ప్రజలందరు దేనిని ద్రవ్యముగా ఒప్పుకుంటే అదే ద్రవ్యము. వాకర్, హిక్స్, న్యూలిన్, హెన్స్రెబె - ద్రవ్య విధులను బట్టి ద్రవ్యాన్ని నిర్వచించారు. క్రౌధర్ ప్రకారము 'వినిమయ సాధనముగా ప్రజలందరు దేనిని భావిస్తే అది ద్రవ్యము'. దీనిని బట్టి ద్రవ్యము ముఖ్యమైన విధులనుగుర్తించవచ్చు - (i) వినిమయ మాంద్యము (ii) విలువల కొలమానము (iii)నిల్వలనిధి.

1.4.2 ద్రవ్యరాశి సిద్ధాంతాలు ద్రవ్యమనగా కరెన్సీ + వాణిజ్యబ్యాంకుల డిపాజిట్ మొత్తాలు.

1.4.3 రెడ్ క్లిఫ్ కమిటీ ఉద్దేశ్యములో ఆర్థికవ్యవస్థలో పరపతి రూపములో లభ్యమయ్యే మొత్తము ద్రవ్యము. దీనిని బట్టి ద్రవ్యమునకు విస్తృత అర్థమున్నది. ద్రవ్య చలామణికి ప్రాముఖ్యత తక్కువ.

1.4.4 గర్లె మరియు షా ద్రవ్య యూనిట్ కు ప్రత్యామ్నాయాలను వివరించి, వాణిజ్య బాంకులు పరపతిని సృష్టించే ద్రవ్యసంస్థలు, మిగిలినవి పొదుపు సంస్థలు - L.I.C., ప్రావిడెంట్ ఫండ్ ఎకౌంట్లు పొదుపును సమీకరించు బాంకులు.

ఆ విధంగా ద్రవ్యమనగా కరెన్సీ, వాణిజ్య బ్యాంకుల డిమాండ్ డిపాజిట్లు.

1.4.5 భారత దేశములో కేంద్రబాంక్ ద్రవ్యమును సంకుచిత భావన, విస్తృత భావనల ద్వారా వివరించెను. సంకుచిత భావన ప్రకారము ప్రజల దగ్గరున్న కరెన్సీ ద్రవ్యము- బాంకింగ్ రంగములో డిమాండ్ డిపాజిట్లు- కేంద్ర బాంక్ లో ఇతర డిపాజిట్లు అనగా ప్రభుత్వము డిమాండ్ డిపాజిట్లు విదేశీయుల డిపాజిట్లు, ప్రపంచబాంక్, అంతర్జాతీయ ద్రవ్య సంస్థల డిపాజిట్లు. విస్తృత అర్థంలో బాంకుల టైము డిపాజిట్లును కూడా ద్రవ్యములో చేర్చబడెను.

ఏప్రిల్ 1977 నుంచి కేంద్రబాంక్ ద్రవ్యము $M_1$, $M_2$, $M_3$ మరియు $M_4$ గా వివరించెను.

$M_1$ = ప్రజల దగ్గర కరెన్సీ ప్రభుత్వేతర సంస్థల దగ్గర కరెన్సీ, ప్రజల డిమాండ్ డిపాజిట్లు మరియు కేంద్ర బాంక్ వద్ద ఇతర డిపాజిట్లు

ప్రజల దగ్గర కరెన్సీ అనగా జారీ చేసిన నోట్లు + నాణేలు (-) బాంకు వద్ద గల నగదు.

$M_2 = M_1 +$ పోస్టాఫీసులలోను, పొదుపు సంస్థలలోని డిపాజిట్లు

$M_3$ - $M_1$ దీనిలో పోస్టాఫీసు డిపాజిట్లు, పొదుపు డిపాజిట్లు మినహాయింపబడినవి. కాని బాంకులలో నికర టైమ్ డిపాజిట్లు చేర్చబడెను.

$M_4$ - $M_3$ కు పోస్టాఫీసు, పొదుపు సంస్థల, రికరింగ్ క్యుములెటివ్ డిపాజిట్లు టైమ్ డిపాజిట్లు.

ఈ మధ్యకాలంలో "High powered Money" అనే భావన వాడుకలోకి వచ్చినది. హై పవర్ ద్రవ్యమనగా ప్రజలదగ్గర బాంకుల దగ్గర కరెన్సీ మరియు కేంద్ర బాంక్ లో ఇతర డిపాజిట్లు పైన వివరించిన విధం ద్రవ్యము అర్థము క్రమేపి మారుతు విస్తృతమవుతున్నది.

## 1.5 ద్రవ్య వర్గీకరణ

ద్రవ్యవర్గీకరణ ద్రవ్యమునకు ఉపయోగించిన వస్తువును బట్టి ద్రవ్యత్వాభి రుచి అవకాశాన్ని బట్టి వర్గీకరించిరి. వస్తు ద్రవ్యము వర్గీకరణ

(i) లోహపు ద్రవ్యము (ii) కాగితపు ద్రవ్యము ద్రవ్యత్వాభిరుచి అవకాశాన్ని బట్టి (i) వాస్తవిక ద్రవ్యము

(ii) సమీపద్రవ్యము

లోహపు ద్రవ్యవర్గీకరణ

(i)ప్రమాణ ద్రవ్యము (Standard)

(ii) ద్ర్యవ్య చిహ్నము గలది (Token)

(iii) అనుషంగిక ద్రవ్యము (Subsidary)

కాగితపు ద్రవ్యము వర్గీకరణః

(i) ప్రతినిధి ద్రవ్యము

(ii) పరివర్తనీయ కాగితపు ద్రవ్యము

(iii) అపరివర్తనీయ కాగితపు ద్రవ్యము

(iv) శాసనపరమైన ద్రవ్యము

(v) బాంక్ లేదా పరపతి ద్రవ్యము

### 1.5.1 ప్రమాణ ద్రవ్యము :

దీనిని పూర్తి విలువ కలిగిన ద్రవ్యముగా భావించవచ్చు. మొదట్లో బంగారమును, వెండిని ద్రవ్యముగా ఉపయోగించిరి. బంగారము, వెండి కొన్ని ప్రమాణాలకు లోబడి ఉండుట వలన ద్రవ్యము బహిర్గత, అంతర్గత విలువలు లోహపు విలువకు – సమానంగా ఉండెను. 1835 – 1893 సంవత్సరాలలో వెండిని ద్రవ్యమునకు ఉపయోగించిరి.

### 1.5.2 చిహ్నపు ద్రవ్యముః

కాపర్, నికిల్ మొదలగు తక్కువ విలువ గల లోహాలను ద్రవ్యమునకు ఉపయోగించిరి. ఈ నాణాలు ప్రమాణ ద్రవ్యానికి అనుషంగికముగా ఉపయోగించిరి. చలామణిలో ఉన్న రూపాయి నాణెము దీనికి ఉదాహరణ – దీని అంతర్గత విలువ, బహిర్గత విలువ కన్న తక్కువ అనగా లోహమును కరిగించిన దాని విలువ – రూపాయి చలామణి విలువకన్న తక్కువగా ఉంటుంది.

### 1.5.3 అనుషంగిక ద్రవ్యము

నయాపైస, 25 పైసల నాణాలను తయారుచేయడానికి తక్కువ విలువ గల లోహాలను ఉపయోగించిరి. చిన్న మొత్తాల చెల్లింపుకు వీటిని వాడుట సహజము.

### 1.5.4 ప్రతినిధి ద్రవ్యము : (Representative)

ఒక రకమైన కాగితాన్ని ద్రవ్యముగా ఉపయోగించుట చైనాలో ప్రారంభమయ్యెను, క్రమేపి ఇతర



BRAOU

దేశాలకు విస్తరించెను. భారతదేశంలో 19వ శతాబ్దంలో మొదలయ్యెను. ఈ ద్రవ్య పూర్తి విలువకు సమానంగా బంగారము లేదా వెండి నిల్వలుండును. విలువైన లోహాన్ని చలామణిలో ఉంచితే తరుగుదల సమస్య ఉంది కాబట్టి కాగితమును ప్రతినిధి ద్రవ్యముగా వాడుతున్నారు. ద్రవ్యమును జారీచేసే అధికారుల దగ్గర లోహపు నిల్వలుండును.

### 1.5.5. పరివర్తనీయ కాగితపు ద్రవ్యము

కాగితపు ద్రవ్యాన్ని వ్యక్తుల యిష్టానుసారంగా బంగారము లేదావెండి లోహాలలోనికి మార్చుకోవచ్చు. ఇవి దేశ చెల్లింపులకు అవసరమైనపుడు యీ మార్పు జరుగును. ప్రస్తుతము యీ పద్ధతి ఆచరణ తక్కువ.

### 1.5.6 అపరివర్తనీయ కాగితపు ద్రవ్యము

రెండవ ప్రపంచయుద్ధ కాలంలో భారత ప్రభుత్వము ఈ రకపు ద్రవ్యమును చలామణిలో పెట్టెను. అది ఒక రకంగా ప్రజల వద్దనుంచి నిర్భంధపు ఋణములాంటిది.

ఈ పద్ధతిలో ద్రవ్యచలామణి చేసేఅధికారుల వద్ద ఏ విధమైన లోహపు నిల్వలు ఉండనవసరం లేదు. అంతేకాకుండా ఈ ద్రవ్యాన్ని నాణాలలోకి పరివర్తన చేసే అవకాశంకూడా లేదు.

### 1.5.7. శాసనపు ద్రవ్యము

ఈ ద్రవ్యాన్ని అత్యవసర పరిస్థితుల్లో జారీచేసే కరెన్సీగా భావించుట జరిగెను. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అనివార్య పరిస్థితులు ఏర్పడినప్పుడే దీనిని జారీ చేయుదురు. దీనిని అపరివర్తనీయ ద్రవ్యము అందురు. ఈ ద్రవ్యం గనక కూడా లోహపు నిల్వలు ఉండనవసరం లేదు. పరిమిత పరిమాణంలోనే ఇది జారీ చేయబడును.

### 1.5.8. వాస్తవిక ద్రవ్యము :

ప్రజల దగ్గర చలామణిలో ఉన్న ద్రవ్యము. ఈ ద్రవ్యంలోని అంతర్భాగాలు ద్రవ్యనాణాలు పేపరు ద్రవ్యము బ్యాంక్‌ద్రవ్యము బ్యాంక్ డిపాజిట్లు మొదలైనవి.

### 1.5.9. సమీప ద్రవ్యము :

ట్రెజరీ బిల్లులు, బాండ్లు, డిబెంచెర్లను సమీప ద్రవ్యంగా (Near Money) భావిస్తారు. దీనిని నిల్వ ఉంచుకొనే అవకాశం లేదు. ఎందుచేతనంటే వాస్తవిక ద్రవ్యంలోకి మార్పు చేస్తేనే కాని వస్తు సేవలను కొనడానికి ఉపయోగించలేము.

కీన్స్ ద్రవ్యాన్ని ఆవర్జా ద్రవ్యము వ్యవహారిక ద్రవ్యంగా వర్గీకరించెను.

ఆవర్జా ద్రవ్యం అనగా జమ, ఖర్చుల లెక్కలను ఏ ద్రవ్య యూనిట్ రూపంలో రాస్తారో లేదా విలువలను ఏద్రవ్య యూనిట్ రూపంలో మదింపు చేస్తారో అది ఆవర్జాద్రవ్యం. ఋణాలు, ధరలు, మొదలైన వాటిని ఈ యూనిట్లలోనే తెలియచేయటం జరుగుతుంది. ఉదాహరణకు భారతదేశంలో రూపాయి ఆవర్జా ద్రవ్యము. అన్ని విలువలు రూపాయిలలోనే తెలియచేయడం అవుతుంది.

వ్యవహారిక ద్రవ్యము – దీనితోద్రవ్య వ్యవహారాలను చేస్తారో దానికి వ్యవహారిక ద్రవ్యం అంటారు. వస్తువులను కొనేటప్పుడు, అమ్మేటప్పుడు ఋణాలను ఇచ్చేటప్పుడు, తీర్చేటప్పుడు దీనిని ఉపయోగిస్తారు. ఇది ఎల్లప్పుడు చలామణిలో ఉంటుంది. ఇందులోఎన్నో రకాలు విలువలు కలిగిన కాగితపు ద్రవ్యము నాణాలు ఉంటాయి.

### 1.5.10. బ్యాంకు ద్రవ్యము :

ఈ రోజుల్లో చాలా వ్యవహారాలు చెక్కుల రూపంలో జరుగుతున్నాయి. చెక్కులు, డ్రాఫ్టులు బ్యాంకు ద్రవ్యము లేదా సమీప ద్రవ్యంగా భావించెదరు. ద్రవ్యం మాదిరిగా చెక్కులను ఆమోదించనవసరం లేదు. చెక్కులను జారీచేసిన వారిమీద నమ్మకం లేనపుడు వాటిని తిరస్కరించవచ్చు. ప్రభుత్వ ద్రవ్యం వెనక ప్రభుత్వ వాగ్దానం ఉంటుంది కాబట్టి దానిని ఆమోదించి తీరాలి.

### 1.5.11. చట్టబద్ధమైన ద్రవ్యము :

ప్రభుత్వము, ప్రజలు, ఋణాలను తిరిగి చెల్లించేటపుడు దేనిని ఆమోదిస్తారో అది చట్టబద్ధమైన ద్రవ్యము.కేంద్ర ప్రభుత్వము చేత, కేంద్ర బ్యాంక్ చేత జారీ చేయబడిన నోట్లు, నాణాలు చట్టబద్ధమైన ద్రవ్యము. చట్టబద్ధమైన ద్రవ్యంలో ఒక పైస నుంచి 25 పైసల వరకు చెలామణిలో ఉన్న నాణాలు భారతదేశంలో పరిమిత చట్టబద్ధమైన ద్రవ్యము. కాగితపు నోట్లు, 50 పైసలకు మించి ఉన్న నాణాలు అపరిమిత చట్టబద్ధమైన ద్రవ్యము అనగా ప్రజలు వీటిని ఎంత మొత్తాలలోనైనా అంగీకరించి తీరాలి.

చట్టబద్ధంకాని ద్రవ్యము బ్యాంకులు జారీ చేసే బిల్లులు, చెక్కులు, ప్రామిసరీనోట్లు వీటిని ప్రజలు తిరస్కరించవచ్చు.

## 1.6 ద్రవ్యం లక్షణాలు

పై వర్గీకరణను బట్టి ద్రవ్యానికి ఈ క్రింది లక్షణాలను వివరించవచ్చు.

1. గుర్తింపు.
2. ప్రయోజనము – విలువ
3. మార్పిడిచేసే అవకాశము.
4. విభజించుటకు అవకాశము.
5. మన్నిక.
6. స్థిరత్వము.
7. సజాతీయత.
8. వ్యాకోచత్వము.

### 1.6.1 గుర్తింపు :

దేశంలో సామాన్య మానవుడు సులువుగాను త్వరగాను ద్రవ్యాన్ని గుర్తించే అవకాశం ఉండాలి. ఈ లక్షణాన్ని అనుసరించి భారతదేశంలో కరెన్సీ నోట్లను వివిధ పరిమాణాలలోను, రంగులలోను, నమూనాలలోనూ ముద్రించుట జరుగును. అంతేకాకుండా ద్రవ్యానికి సర్వజనాంగీకారము ఉండాలి.

### 1.6.2. ప్రయోజనం విలువ :

దేనినైతే ద్రవ్యంగా ఉపయోగించెదరో అది వినిమయ మధ్యంగా ఉపయోగించబడుతుంది కాబట్టి దానికి ప్రయోజనము విలువ ఉండాలి. అందుచేతనే లోహద్రవ్యాన్ని అందరూ అంగీకరించెదరు. కాగితపుద్రవ్యాన్ని కూడా చట్టబద్ధమైన భద్రత కల్పించి, కొరతను సృష్టించటం ద్వారా దాని విలువను కాపాడవచ్చు.

### 1.6.3 మార్పిడికి అవసరము :

ఏ వస్తువును ద్రవ్యంగా ఉపయోగించెదమో దానిని ప్రజలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి సులభంగా తీసుకుపోయే అవకాశం ఉన్నది. అందుచేతనే ఈ రోజులలో కాగితపు ద్రవ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంది.

### 1.6.4 విభజించే అవకాశము :

వస్తుసేవల వినిమయము తక్కువ విలువలలో కూడా జరుగుతుంది కాబట్టి ద్రవ్యాన్ని కావలసిన విలువ ప్రమాణాల లోనికి విభజించే అవకాశం ఉండాలి. బంగారం, వెండి నాణాలకు ఈ అవకాశం తక్కువ. ఎందుచేతనంటే విభజించినపుడు తరుగుదల ఉండి వీటి విలువ తగ్గిపోతుంది. కాని కాగితపు ద్రవ్యాన్ని తగిన పరిమాణాలలో ముద్రించి ఈ ప్రయోజనాన్ని పొందవచ్చు.

### 1.6.5. మన్నిక :

ద్రవ్య వస్తువుకు మన్నిక ఉండాలి. లోహపు ద్రవ్యంలో సంపూర్ణ మన్నిక ఉంది. కాగితపు ద్రవ్యం ఎక్కువ కాలం ఉండక పోయినప్పటికి పాతనోట్ల స్థానేక్రొత్త నోట్లను తక్కువ వ్యయంతో జారీచేయ

వచ్చును. ఇదివరలో ద్రవ్యంగా వాడబడిన ఎన్నో రకాల వస్తువులకు మన్నికలేదు.

**1.6.6. స్థిరత్వము :**

వేటినైతే ద్రవ్యంగా వాడతామో వాటిని స్థిరముగా ఉపయోగించాలి. ఎక్కువ మార్పులు చేసిన ఎడల ప్రజలలో వాటిమీద నమ్మకం పోవటమే కాకుండా కంగారు పడే అవకాశం ఉంది. దాని ఫలితంగా తిరస్కరించే అవకాశం ఉంది. ఏ లోహాన్ని ద్రవ్యంగా వాడతామో దాని విలువ కూడా స్థిరంగా ఉండాలి. ఇదివరకు ఉపయోగించిన లోహాలకు ఈ లక్షణం ఉంది. కాగితపు ద్రవ్యానికి కొంతవరకు ఈ లక్షణం ఉన్నా కాని యుద్ధకాలంలో స్థిరత్వం నశిస్తుంది.

**1.6.7. సజాతీయత :**

ద్రవ్యం ద్రవ్య వస్తువులలోని అన్ని యూనిట్లు సజాతీయులై ఉండాలి. ఈ లక్షణం లోహద్రవ్యం కాగితాల ద్రవ్యాలలో మాత్రమే ఉంది.

**1.6.8. వ్యాకోచత్వం :**

జనాభా మార్పులతోను, పరిస్థితుల మార్పుతోను ద్రవ్య అవసరాలు మారతాయి. ఈ మార్పులకు అనుగుణంగా ద్రవ్య పరిమాణము మార్చవలసిన అవసరం ఉంటుంది. అందువల్ల ద్రవ్య వస్తువులో వ్యాకోచత్వం చాలా అవసరము. లోహాలలో ఈ లక్షణాలు తక్కువ. కాగితపు ద్రవ్యంలో ఈ లక్షణం పూర్తిగా ఉంది.

ఆధునిక ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యం లేనిదే ఏ కార్యకలాపాలు నిర్వహించబడవు. ఋణాల పరిష్కారం, ద్రవ్యరూపంలో జరుగుతుంది.ఉత్పత్తికారకాల ఆదాయాలు ద్రవ్యరూపంలో చెల్లించబడతాయి. సంపదను ద్రవ్యరూపంలో వ్యక్తీకరించుట జరుగును. వినియోగ అవసరాలు ద్రవ్య చలామణి ద్వారా తీర్చుకోబడతాయి. అనగా ప్రభుత్వ రంగంలోకాని ప్రైవేట్ రంగంలో కాని ఉత్పత్తి వ్యాపారం, పంపిణీ ద్రవ్యరూపంలో జరుగుతాయి.

## 1.7. ద్రవ్య సప్లయ్‌లోని అంతర్భాగాలు

పైన వివరించిన నిర్వచనాలనుబట్టి ద్రవ్య సప్లయ్‌లోఅంతర్భాగాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

1. i) ప్రజలదగ్గర ఉన్న కరెన్సీ
   ii) రిజర్వ్‌బ్యాంక్, ఇతర డిపాజిట్లు
   iii) సహకారబ్యాంక్‌లు, వాణిజ్య బ్యాంకులలో డిమాండ్ డిపాజిట్లు.
   iv) వాణిజ్య బ్యాంక్‌లలో టైమ్ డిపాజిట్లు.
   v) తపలా ఆఫీసులలో పొదుపు డిపాజిట్లు.
   vi) తపాలా ఆఫీసులలో టైమ్ డిపాజిట్లు.

సాంప్రదాయవాదుల ఉద్దేశ్యం ప్రకారం నాణాలు, కరెన్సీ ద్రవ్యము, చెక్కులు, డిమాండ్ డిపాజిట్లు మాత్రమే ద్రవ్యంలో విభాగాలు. కాని నవీన దృక్పథం ప్రకారం నాణాలు, కరెన్సీ నోట్లు బ్యాంకుల డిమాండ్ డిపాజిట్లు, బ్యాంక్‌ల టైమ్ డిపాజిట్లు, బ్యాంకేతర ద్రవ్యసంస్థల డిపాజిట్లు, తపాల ఆఫీసు డిపాజిట్లు, ప్రభుత్వ బిల్లులు, వినిమయపు బిల్లులు,బాండ్లు, ఈక్విటీలు కూడా ద్రవ్యమే.

ద్రవ్యత్వాభిరుచిని ఆధారంగా చేసుకొని భారత రిజర్వ్‌బ్యాంకు ఈ క్రింది వాటిని ద్రవ్యంగా భావించెను. కరెన్సీ, బ్యాంక్‌ల డిమాండ్ డిపాజిట్లు, రిజర్వ్‌బ్యాంక్ ఇతర డిపాజిట్లు, తపాలా ఆఫీస్ సేవింగ్ డిపాజిట్లు, టైమ్ డిపాజిట్లు, బాంకుల టైమ్ డిపాజిట్లు. భారతీయ రిజర్వ్‌బ్యాంక్ ద్రవ్యమును ($M_1$), ($M_2$), ($M_3$) మరియు ($M_4$) రూపాలలో వివరించుట జరిగెను. వీటి గురించి ఇంతకు ముందు వివరించడమైనది. ఉదాహరణకు భారతదేశంలో ఉన్న ద్రవ్య సప్లయ్‌ని ఈ క్రింది పట్టికలో సూచించడమైనది.

BRAOU

(రిజర్వ్‌బ్యాంక్ బులిటెన్లు)

| సం. | $M_1$ | $M_2$ | $M_3$ | $M_4$ |
|---|---|---|---|---|
| 1970 - 71 | 7,321 | 8,311 | 10,958 | 12,142 |
| 1978 - 79 | 21,858 | 23,634 | 39,867 | 44,555 |
| 1981 - 82 | 24,896 | 27,237 | 62,551 | 69,961 |

ద్రవ్యము బ్యాంక్‌ల గణాంక లెక్కలు, మరికొన్ని వివరాలను సూచించినవి.

| | December 88 | December 89 |
|---|---|---|
| | కోట్ల రూ. | కోట్ల రూ. |
| 1. ప్రజల దగ్గర కరెన్సీ | 35,417 | 43,492 |
| 2. బ్యాంకుల దగ్గర డిమాండ్ డిపాజిట్లు | 30,048 | 32,981 |
| 3 బ్యాంకుల దగ్గర టైమ్ డిపాజిట్లు | 1,24,244 | 1,41,120 |
| 4. రిజర్వ్ బ్యాంక్ ఇతర డిపాజిట్లు | 418 | 566 |
| $M_3$ | | |
| ప్రభుత్వానికి నికరబ్యాంక్ రుణాలు | 96,800 | 1,13,693 |
| వాణిజ్య రంగానికి నికర బ్యాంక్ రుణాలు | 1,22,345 | 1,40,207 |
| విదేశ మారక ద్రవ్యము | 4,536 | 3,789 |

Source: Hindu publication, dated March 15, 1990.

రచన అనువాదం: డా॥ ఎం.ఎస్.ఎస్. సోమయాజులు

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి.

1. వస్తు వినిమయ పద్ధతి యొక్క ముఖ్యమైన లక్షణము
   (a) వస్తువులను వస్తువులకు వినిమయం చేయుట.
   (b) సరళత, సూక్ష్మ విధానము.
   (c) నాగరికత లేకుండుట.
   (d) అసౌకర్యము.
2. ద్రవ్యాన్ని కనుగొనుటకు ఆధారము.
   (a) ప్రజల ఆలోచనా దృక్పథము.
   (b) బ్యాంకింగ్ వ్యవస్థ
   (c) వస్తు వినిమయ పద్ధతిలో ఇబ్బందులు.

(d) పైవి ఏమీ కాదు.

3. ఒక వస్తువు విలువను -------------------------- రూపంలో చెప్పిన ధర అందుము.

4. ద్రవ్యమనగా ----------------------------------

5. ఈ క్రింది వాటిని జతపరుచుము.

| A | B |
|---|---|
| 1. ప్రమాణ ద్రవ్యము | 1. కాగితపు ద్రవ్యము |
| 2. గుర్తింపు ద్రవ్యము | 2. హీనలోహాలు |
| 3. ప్రతినిధి ద్రవ్యము | 3. ట్రెజరీ బిల్లులు, బాండ్లు |
| 4. సమీప ద్రవ్యము | 4. పూర్తి విలువగల ద్రవ్యము |

## 1.8. పరీక్ష ప్రశ్నల నమూనా

I. ఈ క్రింది వానికి ఒక్కొక్క దానికి 30 లైన్లలోజవాబు వ్రాయుము.

1. వస్తు వినిమయ పద్ధతి అనగానేమి ? దానిలో గల ఇబ్బందులను వివరించుము.
2. ద్రవ్యాన్ని నిర్వచించి దాని లక్షణాలను తెల్పుము.

II. ఈ క్రింది వాటికి 15 లైన్లలో జవాబు వ్రాయుము.

1. ద్రవ్య సప్లయ్‌లోని అంతర్భాగాలు ఏవి?
2. వినిమయము ఆవశ్యకతను తెల్పుము.

●●●

BRAOU

# భాగం - 2 : ద్రవ్యము విధులు – ప్రాముఖ్యత

విషయ క్రమం


2.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

2.1 పరిచయం

2.2 ద్రవ్య విధులు

2.3 ద్రవ్య ప్రాముఖ్యత

2.4 పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యపాత్ర

2.5 సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పాత్ర

2.6 మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యపాత్ర

2.7 సారాంశం

2.8 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 2.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ద్రవ్య విధులను, వివిధ ఆర్థిక వ్యవస్థలలో ద్రవ్యానికి గల ప్రాముఖ్యతను వివరించడం ఈ భాగం లక్ష్యం.


## 2.1 ఉపోద్ఘాతము

ముందు ఖండికలో తెలుసుకున్న ద్రవ్యము నిర్వచనాలు, ద్రవ్యము వర్గీకరణ, ద్రవ్యలక్షణాలు, ద్రవ్యములో అంతర్భాగాల ఆధారంగా ద్రవ్యము విధులను వివరించవచ్చు. ద్రవ్యవిధులను బట్టి ద్రవ్యము ప్రాముఖ్యత తెలియును.

## 2.2. ద్రవ్య విధులు :

ఈ క్రింది పటము ద్వారా సంక్షిప్తముగా ద్రవ్య విధులను తెలియచేయడమైనది.

B R A O U



(A) ప్రాథమిక విధులు :

2.2.1. వినిమయ మాధ్యము

వినిమయము అనగా మార్పిడి. వస్తు సేవలను ద్రవ్యమునకు, ద్రవ్యాన్ని వస్తు సేవలకుమార్పిడి చేయబడును. అనగా ద్రవ్యాన్ని వస్తు సేవలను కొనుటకు ఉపయోగించుట. వస్తు సేవల విలువలను ద్రవ్యరూపంలో ధర అంటాము. ఉత్పత్తిదారులు - ఉత్పత్తి కారకాలకు ధరను చెల్లించి, వాటిని వినియోగించి ఉత్పత్తి చేస్తారు. ఆ విధంగా ద్రవ్యరూపంలో వచ్చిన ఆదాయాన్ని ఆదాయంతో ప్రజలు వస్తుసేవలని కొంటారు. ఈ విధంగా ద్రవ్యము వినిమయ మాంధ్యము ఉపయోగపడుట వలన కోర్కెల సమన్వయం అవసరం లేదు. అంతేకాకుండా వ్యాపారం వృద్ధి చెందుటకు దోహద పడును. ద్రవ్యంలో సజాతీయత లక్షణం ఉండుట వలన చెల్లింపు విధానంలో సర్వాంగీకారము ఉన్నందువల్ల ప్రజలలో నమ్మకము వృద్ధి చెందును. ద్రవ్యంలో మన్నికత్వము ఉండుట వలన కొనుగోలుశక్తి అవసరమైన వ్యక్తుల మధ్య ప్రాంతాలమధ్య బదిలీచేసే అవకాశం ఉన్నందువల్ల వ్యాపార వ్యవహారాలు విస్తృతమయ్యేను. ద్రవ్యాన్ని విభజించే అవకాశం ఉండుటవలన వ్యాపార వ్యవహారాలలో సౌలభ్యము ఏర్పడెను.

2.2.2 విలువల కొలమానము :

ద్రవ్యము వస్తుసేవల విలువలను వ్యక్తం చేయడానికి ఉపయోగపడుతుంది. విలువను ద్రవ్యరూపంలో చెప్పినపుడు ధర అంటాము. ధరను బట్టి వస్తుసేవల విలువ తెలుస్తుంది. అంతే కాకుండా వస్తుసేవల మధ్య వినిమయపు రేట్లలో తేడాలను గుర్తించవచ్చు. దీనిద్వారా విలువలను లెక్కించుట, ఎకౌంట్లు రాయుట ఉత్పత్తి వ్యయాలను లాభాలను అంచనావేయుట, మొదలగు అంశాలు కూడా సులభతరమగుటే కాకుండా గణాంక లెక్కలలో ఎప్పటికప్పుడు నవీన పద్ధతులను ఉపయోగించుటకు కూడా అవకాశం ఏర్పడుతుంది. వస్తు సేవల విలువను కొలిచే అవకాశం లేనపుడు ఇవన్నీ అసాధ్యము.

(B)గౌణ విధులు

2.2.3. విలువ నిధి

ప్రజలకు ఆదాయము, వ్యయాల మధ్య కాలవ్యవధి ఉంటుంది. కొందరికి రోజువారీ వేతనాలు మరికొందరికి వారాంతమున నెలకొకసారి వేతనాలు లభించును. వ్యవసాయదారులకి సంవత్సరాంతమున ఆదాయము వచ్చును. ఆదాయ వ్యయాలమధ్య కాల వ్యవధి పెరిగే కొలది వస్తుసేవల విలువను నిల్వచేసుకొనే అవసరం ఉంది. ఈ అవసరాన్ని ద్రవ్యం తీర్చును. ప్రస్తుతానికి భవిష్యత్‌కు వారధిలాంటిది. వస్తువులు అధిక ఉత్పత్తి చేసినపుడు వాటిని విక్రయించటం ద్వారా వాటి విలువను నిధిగా ఏర్పరచుకొనే అవకాశం ఉంది. బాండ్లు, ప్రామిసరీనోట్లు, గృహోపకరమైన వస్తువులు, భూమి మొదలగు విలువగల వస్తువుల ద్వారా విలువనిధిగా ఏర్పరచుకోవచ్చు. వీటివల్ల ఒక నిర్ణీతకాలానికి ఆదాయము వచ్చుటయే కాక వాటి యజమానులకు లాభాలు, బాటకము ఉత్పన్నమగును.

2.2.4. వాయిదా చెల్లింపుల ప్రమాణం :

నిత్య జీవితంలో కొందరు వ్యక్తులు రుణాలుతీసుకొనే అవకాశం ఉంటుంది. ప్రస్తుత ఆదాయం చాలనపుడు అవసరాల తీర్చుకొనే నిమిత్తం రుణాలు చేయవలసి వచ్చును.ఒప్పందం ప్రకారం కొంతకాలం తరువాత వీటిని తిరిగి చెల్లించాలి. దీనినే వాయిదాల చెల్లింపు అంటారు. ద్రవ్యం ఉండటం వల్ల ఈ చెల్లింపులు సులభతరమయ్యేను. వస్తురూపంలో కాని సేవలరూపంలో కాని పశుసంపద రూపంలో కాని వాయిదా చెల్లింపులు అసంభవము. ఎందుకనగా వాటి మన్నిక ప్రయోజనము మారటం వలన విలువ కూడా మారుతుంది. ద్రవ్యం విలువలో మార్పు వచ్చినా కాని వడ్డీరూపంలో ఆ తేడాలను పూరించుట జరుగును.

BRAOU

2.2.5 విలువల బదిలీ :

వ్యక్తులు తమ ఆస్తులను లేదా ద్రవ్యాన్ని ఇతరులకుబదిలీ చేయుట సులభము. సర్వాంగీకారం ఉంది కాబట్టి బదిలీచేయుట జరుగును. ఆధునిక వ్యాపార యుగంలో విలువల బదిలీ చాలా ముఖ్యమైనది.దాన్ని ద్రవ్యరూపంలో చేయుచుండిరి.

(C) అనిశ్చయమైన విధులు (Contingent)

2.2.6. జాతీయాదాయం పంపిణీ :

ఒక దేశంలో ఒక సంవత్సరకాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన వస్తుసేవల విలువ జాతీయాదాయం. ఉత్పత్తి కారకాల మధ్య వాటి ప్రతిఫలాల రూపంలో పంపిణీ చేయబడుతుంది. -- బాటకము, వేతనాలు వడ్డీ లాభము, ద్రవ్యమును ఉపయోగించుటవల్ల ఒకవస్తువు విలువను ఉత్పత్తి కారకాల మధ్య పంపిణీ చేయుటకు అవకాశం ఉన్నది. దీనివల్లే ఆర్థిక ప్రగతిని కూడా సాధించుటకు అవకాశం ఏర్పడినది.

2.2.7. వ్యక్తి వ్యయాన్ని ఉపాంత ప్రయోజనాలు సమానమయ్యేటట్టుగా ఉపయోగించుట :

ప్రతీ వ్యక్తి తన పరిమిత ఆదాయాన్ని గరిష్ట ప్రయోజనం పొందుటకు ఉపయోగించును. ఈ సందర్భంలో ఒక వస్తువు ధరను చెల్లించినపుడు దానితో ఆ వస్తువు ఉపాంత ప్రయోజనాన్ని పోల్చుకొనును. ధరకన్నా ఉపాంత ప్రయోజనమున్నప్పుడే వస్తువును కొనుట జరుగును. కాని క్రమేపీ ఉపాంత ప్రయోజనం క్షీణించుట వలన ఒక స్థాయిలో వస్తువు ధర ఉపాంత ప్రయోజనం సమానం అవుతాయి. అప్పుడు ఆ వస్తువును కొనటం మాని ఇంకొక వస్తువును కొంటాడు. ద్రవ్యాన్ని ఉపయోగిస్తున్నాము కాబట్టి ఈ విధంగా ఉపాంత ప్రయోజనాన్ని పోల్చడానికి అవకాశం ఏర్పడినది.

2.2.8. పరపతిని సృష్టించుట :

వ్యక్తులు తమ ఆదాయాలను వినియోగవ్యయము పొదుపుల మధ్య విభజించును. తమ పొదుపును బ్యాంకులలో దీర్ఘకాలిక డిపాజిట్లుగా వేయుదురు. ఆ డిపాజిట్ల ఆధారంతో బ్యాంకులు కొన్ని రెట్లు ఎక్కువగా పరపతిని సృష్టించును. వ్యాపార వ్యవహారాలలో పరపతి రక్త ప్రసారము వంటిది. ద్రవ్యం లేకపోతే పరపతిని సృష్టించుట అవసరము.

2.2.9. సంపదకు ద్రవ్యత్వాన్ని సృష్టించి సజాతీయతను కల్పించుట :

ద్రవ్యత్వము అనగా నగదు రూపంలోద్రవ్యాన్ని చేతులో ఉంచుకొనుట. ద్రవ్యరూపంలో ఉన్నప్పుడు ఏక్షణాన్నైనా అనుకున్న ఆస్తుల రూపంలోకి మార్చవచ్చు. ఆస్తుల రూపంలో ఉంటే అవసరమైనపుడువెంటనే ద్రవ్యరూపంలోకి మార్చలేము. ఈ విధంగా ఆస్తులకు సజాతీయత ద్రవ్యత్వాన్ని కల్పించినది.

ఇతర విధులు :

2.2.10 తిరిగి చెల్లింపు శక్తి :

సంస్థలు, కొంత విలువను మార్పిడి చేసే అవసరం ఉన్నది. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడానికి తమ ఆస్తులలో కొంత భాగం ద్రవ్యరూపంలో ఉంచుకోవటం ద్వారా తిరిగి చెల్లించుట సులువు.

2.2.11 మూలధన కల్పన :

మూలధనం అనగా తిరిగి సంపదను సృష్టించు సంపద. ఆర్థికాభివృద్ధికి మూలధన కల్పన అవసరము. మూలధనకల్పన ద్రవ్యం ఉంది కాబట్టి జరుగుచున్నది. అనగా వ్యక్తులలో పొదుపును పెంచుకునే అవకాశము బ్యాంకుల ద్వారా పొదుపును సమీకరించే అవకాశం పరపతి ద్వారా పొదుపును పెట్టుబడిగా మార్చే అవకాశము సులభమయ్యెను. అనగా మూలధన కల్పనకు ద్రవ్యము ఆధారమైనది.

2.2.12 కొనుగోలుశక్తి :

ద్రవ్యాన్ని వినిమయ మాధ్యంగా ఉపయోగించుట వలన కొనుగోలుశక్తిని ద్రవ్య రూపంలో నిల్వ ఉంచుకోవచ్చు. దాని ద్వారా అవసరమైనపుడు దాన్ని ఏ విధంగా నైనా ఉపయోగించవచ్చు. వ్యక్తుల ద్రవ్యాదాయం స్థిరంగా ఉండగా, వస్తుసేవల ధరలలో మార్పు ద్వారా కొనుగోలుశక్తి మారుతుంది. పై విధులన్నీ పరస్పర ఆధారమైనవి.

2.3. ద్రవ్యం యొక్క ప్రాధాన్యత :

ద్రవ్య ప్రాధాన్యతనుగూర్చి సాంప్రదాయ వాదులు, నవీన ఆర్థిక శాస్త్రజ్ఞుల మధ్య భిన్నాభిప్రాయములు కలవు.

2.3.1 సాంప్రదాయవాదుల ఉద్దేశ్యము :

ద్రవ్యము వస్తు వినిమయ పద్ధతిలో ఉన్న ఇబ్బందులను తొలగించు ఒక సాంకేతిక సాధన మాత్రమే. . ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో దాని ప్రభావము తక్కువ. ద్రవ్య ముసుగు వెనుక వాస్తవిక విషయాలు మరుగుపడ్డాయి. అవి " సే" మార్కెట్ సూత్రము' వస్తు సేవల సప్లయ్ - వాటికి తగిన డిమాండ్‌ను సృష్టించును'. ఉత్పత్తి దారుడు వస్తువులను ఉత్పత్తి చేసినపుడు మిగిలిన వస్తువులకు డిమాండ్‌ను సృష్టించును. ద్రవ్యమును ధరలను వ్యక్తముచేయుటకు మాత్రమేఉపయోగపడును కాని ఆర్థిక కార్యకలాపాలను ప్రభావితం చేయదు. నిరాపేక్షముగా మార్కెట్‌లో వస్తు సేవల మధ్య వినిమయపు నిష్పత్తులను వివరిస్తుంది. స్వల్ప కాలములో ద్రవ్యసప్లయ్ డిమాండ్ ల మధ్య అసంతులితమున్నా కాని దీర్ఘకాలంలో వాటి మధ్య సమతుల్యమేర్పడి తీరాలి. ఆర్థిక కార్యకలాపాలు లేనపుడు ద్రవ్యముండదు. కాని ద్రవ్యము లేకపోయినా ఆర్థిక కార్యకలాపాలుంటాయి. ఈ విధంగా ద్రవ్యము ఒక ముసుగువంటిది.

2.3.2. నవీన శాస్త్రజ్ఞుల ఉద్దేశ్యము :

నవీన శాస్త్రజ్ఞుల స్వల్పకాలానికి ప్రాధాన్యత యిచ్చిరి కాబట్టి ద్రవ్యము శక్తివంతమైనది. ఆర్థిక కార్యకలాపాలను వృద్ధి చేయగలదు లేదా తగ్గించకలదు. సాధారణ 'ఆర్థిక కార్యకలాపాలను నియంత్రణ చేయును. సంపదను, శ్రేయస్సును ప్రభావితం చేయును. ద్రవ్య సప్లయ్‌ను పెంచుట ద్వారా ఉద్యోగవకాశాలను పెంపొందించవచ్చు. వస్తువుల ఉత్పత్తికన్న ద్రవ్యసప్లయ్ఎక్కువయితె ధరలు పెరుగును--తద్వారా ఆదాయ పంపిణీలో మార్పులు వచ్చును. కీన్స్ అనుచరులు ద్రవ్యాన్ని నగదు రూపంలో నిల్వఉంచుట వలన ఏర్పడు విపత్తులను వివరించిరి – అవి ఆర్థికపరమైన ఒడుదుడుకులు – ఆర్థిక మాంద్యము, – సౌభాగ్యము మొదలగునవి సంభవించును. చాండర్ ఉద్దేశ్యములో ద్రవ్యము నిర్వీర్యము - దానంతట అది ఉత్పత్తిని ప్రభావితం చేయలేదు. - కాని పరోక్షముగా వినిమయ సౌలభ్యాన్ని కల్పించి - ప్రత్యేకీకరణను ప్రోత్సహించి ఉత్పత్తిని ప్రభావితము చేయగలదు.


2.3.3. చక్రరూప ద్రవ్య ప్రవాహం

చక్ర రూప ద్రవ్య ప్రవాహము ఆర్థిక వ్యవస్థ స్వభావమును బట్టి యుండును. ఆర్థిక వ్యవస్థలు మూడు రకాలు (i) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, (ii) సామ్యవాద ఆర్థికవ్యవస్థ (iii) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ.

ఆర్థిక వ్యవస్థ మీద ద్రవ్య ప్రభావమును చక్రరూప ఆదాయ ప్రవాహము రూపములో వివరించవచ్చు.

Dr. BRAOU
LIBRARY
Acc. No: T-3459
Class No: 330
అర్థశా

### చక్రరూప ఆదాయ ప్రవాహము




కుటుంబరంగము అనగా వ్యక్తులుతమ కోర్కెలను తీర్చుకొనుటను ఉత్పాదకాల రూపంలోఉత్పత్తి రంగములో చేరును --(ముడిసరకును సరఫరా చేయుట, శ్రామికులుగా, ఉత్పత్తి చేయు ఉద్యమదారులుగా). వీరికి ముట్టు ప్రతిఫలాలు, భాటకము, వేతనాలు, వడ్డీ మరియు లాభాలు. ఈ విధంగా సంస్థలనుంచి ఆదాయము కుటుంబ రంగములో వ్యక్తులకు చేరును - యిది మొదటి దశ. రెండవ దశలో వ్యక్తులు తమ ఆదాయాలను, మార్కెట్ లో వస్తు సేవల మీద వినియోగించి కోర్కెలను తీర్చుకుందురు. ఆ విధంగా ద్రవ్యము తిరిగి ఉత్పత్తి రంగానికి చేరును. వ్యక్తులు తమ ఆదాయంలోకొంత పొదుపు చేయుట ద్వారా పెట్టుబడిని ప్రోత్సహించెదరు. ద్రవ్య ప్రవాహానికి వస్తు మార్కెట్ లు, ఉత్పత్తికారకాల మార్కెట్ ప్రధాన ఆధారాలు.

ప్రభుత్వ రంగము కూడ ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొంటె ఆదాయ ప్రవాహము విస్తృతమవును. బడ్జెట్ ప్రభుత్వ కార్యకలాపాలనువివరించును. సంస్థలవలె ప్రభుత్వము కూడా ఉత్పత్తి కారకాలను కొని వినియోగించి - ఉత్పత్తిని కొనసాగించును. ద్రవ్యవనరులను పన్నులు, ఫీజులు, ఋణాల రూపములో సమీకరించుకొనును - యీ విధంగా ప్రజల దగ్గర ఆదాయము ప్రభుత్వమునకు చేరును.ప్రభుత్వ సంస్థలు ఉత్పత్తి చేసిన వస్తువుల ధరల రూపంలో కూడ ప్రభుత్వమునకు ద్రవ్య వనరులు సమకూరును. వీటిని ప్రభుత్వము వివిధ కార్యకలాపాల మీద ఖర్చుచేయును. ఉదా :- ప్రజోపయోగ సేవలు, దేశరక్షణ, శాంతి భద్రతలనుకాపాడుట - వస్తు సేవలనుకొనుట. ఈ విధంగా ద్రవ్యము కుటుంబరంగము, ప్రభుత్వరంగము, ఉత్పత్తి రంగాల మధ్య ప్రవహించును.

## 2.4. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యము ప్రాముఖ్యత

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అనగా ఉత్పత్తి కార్యక్రమాలు ప్రైవేటు రంగములోనే జరుగును. ప్రభుత్వ జోక్యము శాంతి భద్రతలను కల్పించుట, వ్యవస్థా మూలధన నిర్మాణానికి ప్రజోపయోగ సేవలకు పరిమితమై ఉండును. ఆర్థిక వ్యవస్థ లక్షణాలు ఆస్తి హక్కు, వంశపారం పర్య హక్కు, వినియోగదారుని సార్వభౌమత్వం, ఆర్థిక ప్రణాళికలు లేకపోవుట.ఉద్యమదారులు లాభాలను గరిష్ఠం చేసుకొనే యత్నములో మార్కెట్ యంత్రాంగము కీలకమై పాత్ర వహిస్తుంది. మార్కెట్ యంత్రాంగమనగా మార్కెట్ లో వస్తువు సప్లయ్, డిమాండ్ లు వస్తువు ధరను నిర్ణయిస్తాయి. ఏ వస్తువు ధర అధికంగా ఉంటే ఉద్యమదారులు ఆ వస్తువులను ఉత్పత్తి చేయడం ద్వారా గరిష్ట లాభాలను పొందుతారు. ప్రభుత్వ జోక్యముండదు. ఈ పరిస్థితులలో ద్రవ్యము ప్రజలను వినియోగదారులుగాను, ఉత్పత్తి దారులుగాను, అమ్మకం దార్లుగాను, కొనుగోలుదార్లుగాను విభజిస్తుంది.

BRAOU

వస్తు వినిమయము విధానంలో మార్కెట్ సప్లయ్, మార్కెట్ డిమాండ్‌లుగా విభజిస్తుంది. మార్కెట్‌లో ధరలు ద్రవ్యరూపంలో నిర్ణయించబడతాయి. వస్తువుల ధరలను బట్టి ఉత్పత్తి నిర్ణయించబడుతుంది. ఈ విధంగా ద్రవ్యము పరోక్షంగా ఉత్పత్తి స్వభావాన్ని, సహజ వనరుల వినియోగాన్ని, మానవ వనరుల వినియోగాన్ని ప్రభావితం చేయును.

వినియోగదారుని స్వేచ్ఛవలన, ప్రతీ వ్యక్తి వస్తువుల వలన పొందు ప్రయోజనాన్ని – ' వస్తువుల ధరలను పోల్చుకొని దేని ఉపాంత ప్రయోజనము ఎక్కువుంటే దానిని వినియోగించుట ద్వారా గరిష్ఠ సంతృప్తిని పొందుతారు. ద్రవ్యమును వినిమయ మాధ్యముగా వినియోగించుట వలనే వినియోగదారుడు గరిష్ఠ సంతృప్తిని పొందే ప్రయత్నం చేయగలడు.

ధరల యంత్రాంగము జాతీయాదాయము పంపిణీని నిర్ణయించును. వస్తువు ధరలో ఉత్పత్తి కారకాల ప్రతిఫలాలుంటాయి. అనగా భాటకము, వేతనాలు, వడ్డీ, లాభాల వాటాలు నిర్ణయించబడతాయి.

ద్రవ్యరూపంలో ఆదాయము వచ్చుటవలన, ప్రతీ వ్యక్తి తన ఆదాయాన్ని వినియోగము, పొదుపుల మధ్య విభజించ గలుగుతాడు. పొదుపు సప్లయ్, వడ్డీరేటు, పెట్టుబడిని నిర్ణయిస్తుంది.

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యము వలన ఇబ్బందులు కూడా ఉన్నాయి. ద్రవ్యోల్బణము, ఆర్థికమాద్యము ధరల యంత్రాంగములో సాధారణ విషయాలు ఆర్థిక ఒడుదుడుకులు కొన్ని వర్గాల ప్రజలపై చెడు ప్రభావముంటుంది. ఆదాయ అసమానతల వలన సాంఘిక రాజకీయ ఒత్తిడులు ఎక్కువ అవుతాయి.

## 2.5. స్వామ్యవాద వ్యవస్థలో ద్రవ్యము పాత్ర

ఈ వ్యవస్థలో ఉత్పత్తి వినిమయము, పంపిణీ ప్రణాళికా బద్ధంగా మరుగుతాయి. వ్యక్తి స్వాతంత్ర్యము పరిమితము. దేశ పరిస్థితులను బట్టి ప్రభుత్వము – వనరుల వినియోగము, ఉత్పత్తిని నిర్ణయిస్తుంది. ప్రజాసంక్షేమము ప్రధాన లక్ష్యము. ఉదాహరణ : రష్యా. కారల్ మార్క్స్, లెనిన్ ద్రవ్యమును ఉపయోగించుట మాని – వస్తు రూపంలోనే పంపిణీ చేశారు. కాని కొన్నాళ్ళకు ద్రవ్యం లేకుండా వ్యాపార వ్యవహారాలు కష్టమైనందువలన ద్రవ్యాన్ని తిరిగి ప్రవేశపెట్టారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో ద్రవ్యము యజమానిగా వ్యవహరిస్తే – స్వామ్యవాద వ్యవస్థలో ద్రవ్యము సేవకుడు. ప్రభుత్వము ప్రణాళికలను రెండు రకాలుగా రూపొందిస్తుంది. భౌతిక ప్రణాళికల రూపంలో వనరుల వినియోగము, వస్తువులు ఉత్పత్తిని సూచిస్తే, ద్రవ్య ప్రణాళికలలో – వాటి విలువలను సూచిస్తుంది. శ్రామికులకు వేతనాలు ద్రవ్యరూపంలో చెల్లిస్తారు. కాని దాని వినియోగము ప్రభుత్వము సూచించిన పరిమితులకు లోనై యుండాలి.

స్వామ్యవాద వ్యవస్థలో కూడా పరిమిత వనరుల ఉపయోగము గరిష్ఠ సాంఘిక ప్రయోజనానికి జరగాలి కాబట్టి ద్రవ్యమును ఉపయోగించుట తప్పదు. ఆర్థికపరమైన అంచనాలు – గణాంక వివరాలు ద్రవ్య రూపంలోనే సూచించబడతాయి. ద్రవ్యరూపంలో వినిమయము జరగనప్పుడు వినియోగదారుల మధ్య వస్తువుల పంపిణీ కూడా అసంభవము.

## 2.6. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యపాత్ర

మిశ్రమ వ్యవస్థలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు ఉత్పత్తి పంపిణి విధానాలలో పాల్గొనును. ప్రభుత్వరంగము కొంత వనరుల పంపిణి – ప్రజా సంక్షేమం పెంపొందించడానికి సేవా క్షేత్రంలో వ్యవహరించును. ప్రైవేటు రంగము మార్కెట్ సూత్రాన్ని అనుసరించి గరిష్ఠ లాభాలను పొందడానికి ప్రయత్నించును. ప్రభుత్వము ప్రాంతీయ అసమానతలను ఆదాయ పంపిణిలో అసమానతలను తగ్గించుట, ప్రజలకు విద్య, వైద్య, ఆరోగ్య సదుపాయాలు పెంపొందించుట, నిత్యావసర వస్తువుల సప్లయ్‌ని నిర్వహించుట ప్రభుత్వం

యొక్క ఆశయము. ఈ సందర్భంలో పారిశ్రామిక విధానం, ద్రవ్య విధానము, కోశావిధానము, వ్యాపార విధానము ఉపయోగించబడును. ప్రైవేటు రంగంలో ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికా లక్ష్యాలకు అనుగుణంగా మార్చడానికి ఈ విధానాలను ఉపయోగించెదరు. వాటిలో ద్రవ్య విధానము ముఖ్యమైనది. ద్రవ్య విధానంలో వడ్డీరేటు, ప్రముఖపాత్ర వహించును. ద్రవ్యమును వినిమయ సాధనంగా ఉపయోగించుట వలనే ద్రవ్య విధానాన్ని వడ్డీరేట్లు, ప్రభుత్వ ఋణవిధానాన్ని ఉపయోగిచుటకు అవకాశం ఏర్పడినది. ద్రవ్య సప్లయ్‌లో మార్పులు రావటం వల్లనే ఆర్థికపరమైన ఒడుదుడుకులు ఏర్పడుతున్నవి. ఆర్థిక మాంద్యం ఉన్నప్పుడు ద్రవ్య సప్లయ్‌ని పెంచటం ద్వారా పని ఉన్నా, లేకపోయినా వేతనాలు ఇవ్వటం ద్వారా ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది. ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో ప్రభుత్వము ఋణాల సమీకరణద్వారా ప్రజల కొనుగోలు శక్తి తగ్గించి, డిమాండ్ తగ్గించి, ధరలను తగ్గించును. ఈ విధంగా ద్రవ్య వినిమయము ప్రధాన అంశము.

## 2.7 సారాంశం

ద్రవ్య ప్రాముఖ్యతను గురించి సాంప్రదాయక ఆర్థిక శాస్త్రవేత్తలు తక్కువగా అంచనా వేసిరి. అనగా వస్తు వినిమయానికి ఉపయోగపడునే కాని, ఉత్పత్తి ఉద్యోగితా పంపిణీలను ప్రభావితం చేయదు. కీన్స్ తర్వాత ఆర్థిక శాస్త్రవేత్తలు ద్రవ్య చలామణీని శరీరంలో రక్త ప్రవాహంతో పోల్చిరి. అనగా ఉత్పత్తి – ఉద్యోగిత – పంపిణీలను ద్రవ్య సప్లయ్‌లో మార్పులు ప్రభావితం చేయును. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో లక్ష్యము లాభాపేక్షం కాబట్టి, మార్కెట్ యంత్రాంగాన్ని బట్టి ఉత్పత్తి నిర్వహించబడును కాబట్టి ధరల రూపంలో ద్రవ్యము ప్రధానపాత్ర వహించును. సామ్యవాద వ్యవస్థలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక ప్రగతికి ప్రభుత్వమే కృషి చేయును. వస్తు రూపంలోనే వినిమయము చేయుటకు ప్రయత్నం జరిగెను. కాని రష్యా ఉదాహరణను బట్టి అభిలాషణీయ స్థాయిలో వనరుల వినియోగానికి ప్రజల మధ్య వస్తువుల పంపిణీకి ద్రవ్యము అవసరమయ్యెను. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వరంగంలో నిర్వహించుటకు, ప్రైవేటు రంగంలో ఉత్పత్తి కార్యక్రమాలను పంపిణీ విధానాన్ని క్రమబద్ధం చేయడానికి ద్రవ్యవిధానం ప్రధానమైనది. ద్రవ్య విధానంలో వడ్డీరేటు ముఖ్యమైనది. ద్రవ్యం చలామణిలో ఉన్నప్పుడే వడ్డీరేటుని నిర్ణయించడానికి అవకాశం ఉన్నది. ఈ విధంగా అన్ని రకాల ఆర్థిక వ్యవస్థలలోనూ ద్రవ్యము ప్రధానపాత్ర నిర్వహించుచున్నది.

రచన మరియు అనువాదం
– డా. ఎం.ఎస్. ఎస్. సోమయాజులు

## అవగాహన ప్రశ్నలు

1. మార్కెట్ యంత్రాంగంలో ప్రధానాంశము
   (a) సప్లయ్‌లో మార్పు
   (b) డిమాండ్‌లో మార్పు
   (c) ద్రవ్యమును ఉపయోగించుట
   (d పైవి ఏవీకాదు.

2. ద్రవ్యం యొక్క ప్రాథమిక విధి
   (a) విలువల బదిలీ
   (b) జాతీయాదాయం పంపిణీ

(c) మూలధనానికి ద్రవ్యత్వము

(d) వినిమయ మాధ్యము

3. చక్రరూప ద్రవ్య ప్రవాహము -------, -------- మధ్య జరుగును.

4, విలువల కొలమానము --------- ద్రవ్యనిధి.

5. క్రిందివాటిని జతపరుచుము.

| A | B |
|---|---|
| 1. విలువనిధి | (a) ప్రాథమిక విధి |
| 2. పరపతిని సృష్టించుటకుఆధారం | (b) గౌణవిధి |
| 3. తిరిగి చెల్లింపు శక్తి | (c) నిశ్చయము కాని విధి |
| 4. వినిమయ మాధ్యము | (d) ఇతర విధులు |

## 2.8. నమూనా పరీక్షా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులిమ్ము.

1. ద్రవ్య ప్రాముఖ్యతను వ్రాయుము.
2. ద్రవ్య విధులేవి?
3. పెట్టుబడిదారీ మరియు సామ్యవాద ఆర్థిక వ్యవస్థలలో ద్రవ్య పాత్రను వివరింపుము.

**II.** ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులిమ్ము.

1. చక్రరూప ద్రవ్య ప్రవాహాన్ని వివరింపుము.
2. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య ప్రాముఖ్యతను విశ్లేషించుము.

B R A O U

●●●

# భాగం –3 : ద్రవ్య విలువ – కొలుచు విధానం – సూచీ సంఖ్యలు

## విషయక్రమం


3.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
3.1 పరిచయం
3.2 ద్రవ్య విలువ భావన
3.3 ద్రవ్య విలువను నిర్ణయించు అంశాలు
3.4 సూచీ సంఖ్యలు - భావన
3.5 సూచీ సంఖ్య నిర్మాణంలోని అంశాలు
3.6 ధరల సూచీ సంఖ్య నిర్మాణం
3.7 ధరల సూచీ సంఖ్య నిర్మాణంలో ఇబ్బందులు
3.8 సారాంశం
3.9 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 3.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ద్రవ్యవిలువ భావనను, నిర్ణయించు అంశాలను, సూచీ సంఖ్యల నిర్మాణాన్ని వివరించడం ఈ భాగం లక్ష్యం. ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు

- ద్రవ్య విలువ అర్థాన్ని, నిర్ణాయకాలను వివరించగలరు,
- సూచీ సంఖ్యల భావనను, అంశాలను విశ్లేషించగలరు, మరియు
- ధరల సూచీ నిర్మాణాన్ని విమర్శనాత్మకంగా తెలుపగలరు.

BRAOU

## 3.1 ఉపోద్ఘాతము

వ్యక్తుల జీవన విధానంలో వస్తుసేవల వినియోగము ద్వారా కోర్కెలను తీర్చుకొనుట ప్రధాన విషయము. ఈ సందర్భంలో వస్తుసేవల వినిమయము ముఖ్యాంశము. పూర్వకాలము గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కోర్కెలు పరిమితంగా ఉన్నప్పుడు వస్తువినిమయ పద్ధతుల ద్వారా కోర్కెలను తీర్చుకొనెడివారు. నాగరికత పెరిగే కొలది కోర్కెలు అనంతమై వాటిని తీర్చుకొనుటకు అనేక రకాలైన వస్తువులు, సేవలను, వినియోగించుట ప్రారంభమయ్యెను. అప్పుడు వస్తువినిమయ పద్ధతిలో కొన్ని సమస్యలు ఎదురయ్యి ద్రవ్యాన్ని వినిమయసాధనంగా ఉపయోగించుట ప్రారంభమయ్యెను. వస్తుసేవల విలువలను ద్రవ్యరూపంలో సూచించుట సాధారణ విషయంగా రూపొందింది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యసప్లయ్‌లో మార్పుల ద్వారా ఉత్పత్తి ఉద్యోగిత ఆదాయాలను ప్రభావితం చేయును. దాని వలన వస్తువుల ధరలలో మార్పులు వచ్చి ఆర్థిక వ్యవస్థలో ఒడుదుడుకులు సంభవించెను. అందుచేత ద్రవ్యవిలువలో మార్పులు వచ్చే అంశాలు వాటిని కొలుచు విధానాలను తెలుసుకొనుట అవసరము. ఒక ద్రవ్యం యూనిట్ కొనుగోలు శక్తిని ద్రవ్యము విలువ అంటాము.

## 3.2 ద్రవ్యవిలువ భావన

వస్తువుల విషయంలో ప్రయోజనపు విలువ, వినిమయపు విలువ అను రెండు రకాలు ఉండును. ప్రయోజనపు విలువ కోర్కెలను తీర్చు శక్తి వినిమయపు విలువ మార్కెట్ లో సప్లయ్ లో మార్పులను బట్టి నిర్ణయించబడుతుంది. వస్తువులకు ప్రయోజనాన్ని బట్టి వాటి సప్లయ్ తక్కువ ఉంటే వినిమయపు విలువ ఎక్కువ. సప్లయ్ ఎక్కువ ఉంటే వినిమయపు విలువ తక్కువ. ద్రవ్యం విలువ full bodied ద్రవ్యం విషయంలో ద్రవ్యము ఏ లోహములో చేయబడెనో ఆలోహపు విలువకుసమానంగా యుండును. స్వర్ణ ప్రమాణం ఆధారంగా కరెన్సీని ముద్రించినపుడు కూడా కాగితపు ద్రవ్యము విలువ కూడా బంగారము విలువకు సమానంగా ఉండెను. ద్రవ్యమునకు ప్రయోజనము విలువ శూన్యము. వినిమయపు విలువ మాత్రమే ఉంది కాబట్టి ద్రవ్యము విలువ దాని కొనుగోలు శక్తి మీద ఆధారపడి ఉంటుంది --- అనగా వస్తు, సేవల ధరల మీద ఆధారపడి ఉంటుంది. ద్రవ్యము ఎక్కువ వస్తు యూనిట్లను కొనగలిగితె దానివిలువ ఎక్కువ తక్కువ యూనిట్లను కొనగలిగితె తక్కువ విలువ.ద్రవ్యము ఎన్ని యూనిట్లను కొనగలిగేది ఆ వస్తువు ధర మీద ఆధారపడి ఉంటుంది. వస్తువుల ధరలు అధికంగా ఉంటె ద్రవ్యము విలువ తక్కువ, ధరల స్థాయి తక్కువుంటె ద్రవ్యం విలువ ఎక్కువ. ఆ విధంగా ద్రవ్యం విలువకు, వస్తువుల ధరల స్థాయికి విలోమ సంబంధం కలదు. ఈ క్రింది సమీకరణ ద్వారా ద్రవ్య విలువను సూచించవచ్చు.

$$Vm = \frac{1}{p}$$

Vm ద్రవ్యము విలువ

p వస్తువుల ధరల స్థాయి

ఉదాహరణ:

**ఉదాహరణ**

రూ 100 లకు 25 కిలోలు బియ్యం కొనగలిగి ఒక రూపాయకు 1/4 కిలో బియ్యం కొంటాము. ధరలు పెరిగితె - 100 రూ॥ లకు 20 కిలోలు వచ్చినపుడు 25 రూపాయలకు 1/5 వంతు మాత్రమే కొంటాము - ధర పెరిగింది. వస్తు పరిమాణం తగ్గింది - ద్రవ్య విలువ తగ్గింది.

BRAOU

## 3.3. ద్రవ్య విలువను నిర్ణయించు అంశాలు

క్రౌథర్ ప్రకారము "ద్రవ్య విలువ" అనే పదానికి అర్థం లేదు. ఎందుచేతనంటే కొనే వస్తువులను బట్టి అనేక రకాల ద్రవ్య విలువలుంటాయి. కాబట్టి అతడు మూడు ప్రమాణాలను సూచించెను.

1. టోకు ధరలలో ద్రవ్య విలువ = టోకు ధరల సూచి సంఖ్య
2. చిల్లర ధరలలో ద్రవ్య విలువ (లేదా) వినియోగ ప్రమాణం =చిల్లర ధరల సూచీ సంఖ్య ద్రవ్యవిలువ
3. శ్రామిక విలువలో ద్రవ్య విలువ = వేతనాల సూచీ సంఖ్య.

అవికాక

4. సాధారణ ప్రయోజనాల సూచీ సంఖ్య
5. వినియోగ వస్తువుల సూచీ సంఖ్య

కూడా వాడుకలో ఉన్నవి.

### (i) టోకు ధరలలో సూచీ సంఖ్య

ఈ ప్రమాణం ప్రకారం టోకు మార్కెట్ ముఖ్యమైన వస్తువుల ధరల ఆధారంగా ద్రవ్య విలువ నిర్ణయించబడును. ఆహార పదార్థాలు, ముడి పదార్థాలు, అసంపూర్ణంగా తయారైన సరుకులు, ఉత్పత్తులు మొదలైనవి యీ సూచీ సంఖ్యలోకి వస్తాయి. అన్ని ఆచరణాత్మక ప్రయోజనాలకు ఈ సూచీ సంఖ్య కొనుగోలు

లో రూ 150/- పెరిగిన - 1939 లో 100 అని భావిస్తే 1970 లో 300 గా వ్యవహరించాలి. అదే విధంగా అన్ని వస్తువులకు అవలంబించి సూచీ సంఖ్యను గణించాలి.

### 3.5.6 ప్రాధాన్యతలు : (భారము)

సాధారణ సూచీ సంఖ్యలో పరిగణలోకి తీసుకున్న వస్తువులన్నీ సమాన ప్రాముఖ్యత కలిగుంటాయి. కాని దీని వలన పరిమిత ప్రయోజనం ఉంటుంది. కారణం వాస్తవములో వస్తువుల ప్రాధాన్యతలలో తేడాలుంటాయి. ఉదా : వస్త్రము కన్నా ఆహారము అతి ముఖ్యము, వసతి కన్నా వస్త్రము ముఖ్యము. అందుచేత సూచీ సంఖ్యలు తయారు చేసినపుడు లక్ష్యాన్ని బట్టి వస్తువులకు ప్రాధాన్యతలను ఆపాదించాలి. ఉదా : బియ్యానికి ప్రాధాన్యత 5 అయిన, వస్త్రానికి ప్రాధాన్యత 3, వసతికి ప్రాధాన్యత 1 అవుతుంది. వీటిని ప్రాధాన్యత సూచికలంటాము. ఒక వ్యక్తి ఆదాయములో ఏ వస్తువుమీద ఎక్కువ వ్యయం చేస్తుందో ఆ వస్తువు ప్రాధాన్యత ఎక్కువ.

### 3.5.7 సూత్రము

సూచీ సంఖ్య నిర్మాణములో అనేక సూత్రాలు కలవు - అన్ని రకాల సూచీ సంఖ్యలకు ఒకే సూత్రము వర్తించదు. దత్తాంశ సేకరణ, లక్ష్యాలను బట్టి సూత్రాన్ని ఎంపిక చెయ్యాలి.

## 3.6. ధరల సూచీ సంఖ్య నిర్మాణము

మొదట సాధారణ సూచీ సంఖ్యను వివరించి తర్వాత ప్రాధాన్యతలను బట్టి సూచీ సంఖ్యను తయారు చెయ్యాలి. దీనికి సాపేక్ష ధరలను తెలుసుకుని సగటు చెయ్యాలి. సాపేక్షాలను కలిపి - వస్తువుల సంఖ్యపెట్టి భాగించాలి.

$$\text{సాపేక్షధర} = \frac{\text{ప్రస్తుత సంవత్సరములో వస్తువు ధర}}{\text{ఆధార సంవత్సరములో వస్తువు ధర}} \times 100$$

$$\text{లేదా : } \frac{P_1}{P_2} \times 100$$

ఈ క్రింది పట్టికలో సూచించిన వస్తువులు, బియ్యము, గోధుమలు, వస్త్రము, పంచదార, వంటచెరకు (మొదట వరస). ఆధార సంవత్సరము 1970. ఆసంవత్సరములో ధరలు (రెండవ వరసలో) సూచించబడినవి ($P_0$) - మార్పు తెలుసుకోవలసిన సంవత్సరము 1980. ఈ సంవత్సరములో ధరలను (మూడవ వరసలో) సూచించాము ($P_1$), సాపేక్ష ధరలను (నాల్గవ వరసలో) వివరించాము.

$$\left\{ \frac{P_0}{P_1} \times 100 \right\}$$

B R A O U

## పట్టిక

| వస్తువు | 1970 సం॥లో ధరలు ( $P_0$) | ఆధార సం॥ లో 'సూచీ' సంఖ్య | 1980 సం॥లో ధరలు ( $P_1$) | సాపేక్ష ధరలు $\frac{P_0}{P_1}$ X 100 |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1.బియ్యము | కేజీ 1కి =3 | 100 | 5 = 3/5 ×100 = | 60 |
| 2. గోధుమలు | కేజీ 1కి = 2 | 100 | 4 = 2/4 × 100 = | 50 |
| 3.వస్త్రము | మీటర్ 1కి 12 | 100 | 8 = 12/8 ×100 = | 150 |
| 4. పంచదార | కేజీ 1 కి = 4 | 100 | 8 = 4/8 ×100 = | 50 |
| 5. వంటచెరకు | క్వింటాల్ 1కి = 200 | 100 | 450 =200/450 ×100 400/9 = | 44.4 |
| | | | | ------- |
| | | | | 354.4 |

ప్రస్తుత సంవత్సరంలో సూచీ సంఖ్య = $\frac{\Sigma I}{N}$

Σ మొత్తమును సూచించును.

I సాపేక్ష ధరల మొత్తాన్ని సూచించును.

N వస్తువుల మొత్తం సంఖ్యలను సూచించును.

1980 లో సూచీ సంఖ్య = $\frac{354.4}{5}$ = 71

### భారం ధరల సూచీ - Weighted Price Index

| వస్తువు | 1951 సం॥లో ధరల సూచీ (రూ) | భారం సూచీ ఆధార సంవత్సరం - 1951 | 1967 సంలో ధరలు (రూ) | 1967 సం॥లో భారం సూచీ |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. గోధుమలు = | 20 క్విం. | 100×2 = 200 | 40 | 200×2 = 400 |
| 2. బియ్యం = | 40 " | 100×3 = 300 | 120 | 300×2 = 900 |
| 3. వనస్పతి = | 2 కేజీ. | 100×2 = 200 | 4 | 200×2 = 400 |
| 4. పాలు = | 0.50 లీటర్ | 100×2 = 100 | 1 | 200×1 = 200 |
| 5. నూనె = | 1 కేజీ | 100×1 = 100 | 3 | 300×1= 300 |
| 6. వస్త్రము = | 1 మీటర్ | 100×2 = 200 | 3 | 300×2 = 600 |
| 7. బొగ్గు = | 2 క్విం. | 100×1/12 = 100 | 4 | 200×1 = 200 |
| | | 1200 ÷ 12 | | ÷ 12 250 |
| | | - 100 | | = 3000 |
| | | 3000 ÷ 12 | | |

పై పట్టికను బట్టి ధరల సూచీ 1951 మరియు 1967 సం॥ మధ్య — 1 1/2 రెట్లు పెరిగినది.

## 3.7. ధరల సూచీ సంఖ్యల నిర్మాణంలో ఇబ్బందులు

1. సూచీ సంఖ్య భావన

(a) సూచీ సంఖ్య ద్రవ్య విలువ తెలుసుకునేందుకు ఉపయోగపడును. కాని "ద్రవ్య విలువ" ఖచ్చితమైన భావన కాదు. ధరల స్థాయికి విలోమము మాత్రమే – సాధారణ ధరల స్థాయి కూడా శాస్త్రీయ పద్ధతి కాదు. ఎందుకనగా అందులో అన్ని వస్తువులు చూపబడాలి కాని అది సాధ్యము కాదు. ఈ సమస్య పరిష్కారానికి ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్కటి తయారు చేయాలి. అపుడు ద్రవ్య విలువ లో తేడాలుంటాయి – మార్పులుకూడా ఒకే విధంగా ఉండవు.

(b) ధరల సూచీ సంఖ్యలో ద్రవ్యం విలువను కొలవలేము. దీనికి కారణం కొన్ని వస్తువుల ధరలుతగ్గుతాయి, కొన్ని వస్తువుల ధరల నిలకడగా ఉంటాయి. మరికొన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. అటువంటపుడు సాధారణ ధరల సూచీ సంఖ్యలు వీటిని వివరించవు – మరుగు పరుస్తాయి.

(c) సాధారణంగా ద్రవ్య విలువలో మార్పులను టోకుధరల సూచీ సంఖ్యల ద్వారా తెలుపుతారు. కాని సామాన్య మానవునికి టోకుధరలసూచీ సంఖ్య వర్తించదు. వీరి జీవన ప్రమాణం చిల్లర ధరల సూచీని బట్టి తెలుస్తుంది. అంతేకాకుండా చిల్లరధరలు ఒకే కాలంలో వివిధ ప్రాంతాల మధ్య తేడాగా ఉంటాయి.

2. **సూచీ సంఖ్య నిర్మాణములో ఇబ్బందులు**

(i) ఆధార సంవత్సరమును ఎంపిక చేయుట కష్టము. ఏ సంవత్సరము సామాన్యముగా ఉండదు –ఒడుదుడుకులుంటాయి. ప్రతీసారి ఆధార సంవత్సరము మారుతూంటుంది.

(ii) ప్రతినిధి వస్తువులనుఎంపిక చేయుట కష్టము. వివిధ వర్గాల ప్రజల వినియోగపు అలవాట్లలో తేడాలుంటాయి. ఒకే వర్గ ప్రజలలో కూడా యీ తేడాలుంటాయి. ఆ ప్రాతిపదిక సంవత్సరము ఆ తర్వాత సంవత్సరము మధ్య వస్తువు నాణ్యత తగ్గును.

(iii) గణాంక సమాచారము సేకరించుట కష్టము. కొన్ని సందర్భాలలో సమాచారానికి రికార్డులుండవు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో యిది ప్రధాన సమస్య.

(iv) భారములను నిర్ణయించడంలో కూడా చాలా సమస్యలు ఎదురవుతాయి.

(v) సగటు విలువలను లెక్కించడములో చాలా పద్ధతులున్నాయి. వేరువేరు పద్ధతులు వేరు వేరు ఫలితాలనిస్తాయి.

పై సమస్యలున్నా కాని, సూచీ సంఖ్యల ప్రయోజనాలు చాలా ఉన్నాయి. జీవన ప్రమాణంలో తేడాలను, పారిశ్రామిక ఉత్పత్తుల తేడాలను, విదేశ వ్యాపారం రంగములో ఎగుమతి, దిగుమతులలో తేడాలను తెలుసుకోవడానికి సూచీ సంఖ్యలు ఉపయోగపడతాయి.

## 3.8 సారాంశం

ద్రవ్యమునకు ఉపయోగ ప్రయోజనం కన్నా, వినిమయపు ప్రయోజనము ఎక్కువ. ద్రవ్య విలువను తెలుసుకోవడానికి సూచీ సంఖ్యలను వాడతారు. వస్తుసేవల విలువ ద్రవ్యంలోసూచిస్తాం కాబట్టి ద్రవ్యం విలువను వస్తుసేవల రూపంలో వివరించవచ్చును. ద్రవ్య యూనిట్ కొనుగోలు శక్తి ద్రవ్యం విలువ వస్తువులు ధరలు అధికంగా ఉన్నప్పుడు ద్రవ్యం విలువ తక్కువ. ధరలస్థాయి తక్కువగా ఉన్నప్పుడు ద్రవ్యం విలువ ఎక్కువ. సూచీ సంఖ్యలలో టోకు ధరల సూచీ సంఖ్య, చిల్లర ధరల సూచీ సంఖ్య వినియోగ స్థాయిలో జీవన ప్రమాణ

చిల్లర ధరల సూచీ సంఖ్య వినియోగ స్థాయిలో జీవన ప్రమాణ సూచీ సంఖ్య ముఖ్యమైనవి. సూచీ సంఖ్యల నిర్మాణంలో ఆధార సంవత్సరాన్ని నిర్ణయించటంలోనూ వస్తువులకు భారాన్ని ఆపాదించటంలోనూ దత్తాంశ సేకరణలోనూ ఇబ్బందులు ఉన్నాగాని వాటి ప్రయోజనాలు అధికము. శ్రామికుల జీవన ప్రమాణంలోనూ పారిశ్రామిక ఉత్పత్తులలో మార్పులును, ఎగుమతి, దిగుమతి విలువలలో మార్పులను అంచనా వేయడానికి సూచీ సంఖ్యలు వాడతారు.

రచన అనువాదం –

– డా I ఎం.ఎస్. ఎస్. సోమయాజులు

## అవగాహన ప్రశ్నలు

1. ద్రవ్యం యొక్క విలువ అనగా
   - (a) నిల్వలనిధిగా ఉపయోగించుట
   - (b) దాని కొనుగోలు శక్తి
   - (c) ఆర్థిక కార్యక్రమాలను ఆదేశించే శక్తి
   - (d) వినిమయపు ప్రయోజనము.
2. ద్రవ్యం యొక్క విలువ ధరల స్థాయితో
   - (a) ఒకే అనుపాతంలో మారును.
   - (b) పెరిగే అనుపాతంలో మారును.
   - (c) ప్రత్యక్ష అనుపాతంలో మారును.
   - (d) పైవి ఏవీ కాదు.
3. ఒక సంవత్సరంలో టోకు ధరల సూచీ పెరిగినపుడు ----------- ద్రవ్యం విలువ -------
4. ద్రవ్యం విలువ లో మార్పులను కొలుచుటలో ముఖ్యమైన ఇబ్బంది --------------
5. ఈ క్రింది సమాచారాన్ని బట్టి ద్రవ్య విలువలో మార్పులను సూచించుము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సం॥ | – | 1975 | 1976 | 1977 | 1978 |
| టోకుధరల సూచీ | – | 200 | 90 | 130 | 200 |

## 3.9. నమూనా పరీక్షా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలకు 20 పంక్తులలో జవాబులిమ్ము

1. ద్రవ్య విలువ భావనను వివరింపుము. ద్రవ్య విలువను నిర్ణయించు అంశాలు ఏవి?
2. ధరల సూచీ అనగా నేమి? ధరల సూచీని నిర్మించునప్పుడు ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి?
3. సాధారణ మరియు ప్రాధాన్యతా ధరల సూచీలను ఏ విధంగా నిర్మిస్తారు?

**II.** క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులిమ్ము.

1. క్రింది భావనలను వివరింపుము :
   (a) ఉపయోగితా విలువ, (b) వినిమయ విలువ
2. సాధారణ ధరల సూచీ సంఖ్య అనగానేమి? దాన్ని ఏ విధంగా నిర్మిస్తారు?
3. ప్రాధాన్యత ధరల సూచీ అంటేఏమిటి? దాని నిర్మాణ పద్ధతిని వివరింపుము.
4. ధరల సూచీ నిర్మాణంలో గల ఇబ్బందులేవి?

●●●



BRAOU

# భాగం – 4 : ద్రవ్య విలువ సిద్ధాంతాలు

## విషయ క్రమం

4.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
4.1 పరిచయం
4.2 ద్రవ్య విలువ సిద్ధాంతాలు
4.3 ద్రవ్యరాశి సిద్ధాంతం -- నగదు / వ్యాపార వ్యవహారాల వాదం
4.4 ద్రవ్యరాశి సిద్ధాంతం -- నగదు నిల్వల పద్ధతి.
4.5 నగదు వ్యవహారాలు, నగదు నిల్వల సమీకరణం--తులనాత్మక పరిశీలన
4.6 కీన్స్ ద్రవ్య ఆదాయ సిద్ధాంతం
4.7 ద్రవ్యరాశి సిద్ధాంతం -- మిల్టన్ ఫ్రీడ్‌మన్
4.8 సారాంశం
4.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 4.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ద్రవ్య విలువకు సంబంధించిన వివిధ దృక్పథాలను చర్చించడం ఈ భాగం లక్ష్యం. ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు క్రింది అంశాలను వివరించగలరు.

- నగదు వ్యవహారాల ద్రవ్యరాశి సిద్ధాంత విశ్లేషణ,
- నగదు నిల్వల ద్రవ్యరాశి సిద్ధాంత వివరణ,
- కీన్స్ ద్రవ్య ఆదాయ సిద్ధాంత చర్చ, మరియు
- ద్రవ్యరాశి సిద్ధాంతంపై మిల్టన్ ఫ్రీడ్‌మన్ సమీక్ష.

BRAOU

## 4.1 ఉపోద్ఘాతము

ఇంతకు ముందు ఖండికలో గణాంక పద్ధతుల ద్వారా సూచీ సంఖ్యల నిర్మాణము, వాటిని ఉపయోగించుట ద్వారా ద్రవ్య విలువలో వచ్చు మార్పులను వివరించడమైనది. వస్తుసేవల ధరల స్థాయికి ద్రవ్యం విలువకు విలోమ సంబంధం ఉందని తెలుసుకున్నాము. వస్తుసేవల ధరలను బట్టి ద్రవ్యం కొనుగోలు శక్తి తెలుస్తుంది. ధరలస్థాయి ఎక్కువ ఉంటే ద్రవ్యం విలువ తక్కువ, తక్కువ ఉంటే ద్రవ్యం విలువ ఎక్కువ. ఇప్పుడు ద్రవ్యం విలువ మారడానికి గల కారణాలను చర్చించటం జరుగుతుంది.

## 4.2 ద్రవ్య విలువ సిద్ధాంతాలు

ఈ సందర్భంగా మూడు ముఖ్యమైన విధానాలను సిద్ధాంతరీత్యా వివరించుట జరుగును

(a) వ్యాపార వ్యవహారాల విధానము.

(b) ద్రవ్య నిల్వల విధానము.

(c) ఆదాయ విధానము. ఈ మూడు విధానాలు ముఖ్యమైన ద్రవ్య విధులను బట్టి రూపొందించబడినది. సాంప్రదాయ శాస్త్రవేత్తలు రూపొందించిన ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని 1956 లోసమీక్ష చేసి తిరిగి రచించబడినది. ఆ తరువాత ద్రవ్య ఆదాయ సిద్ధాంతము ద్రవ్యరాశిలో మార్పులను బట్టి ఉత్పత్తి ఉద్యోగితా ఆదాయ స్థాయిలలో మార్పులు ఎలా వస్తాయో వివరించి వీటి మధ్య సమన్వయమును నిర్వరిచెను.

ద్రవ్యరాశి సిద్ధాంతము లేదా వ్యాపార వ్యవహారాల పద్ధతి. మొదటిసారిగా దేవన్ జెట్టి (Devan Zetti) వివరించెను. దానిని John Loke, David Hume తదితరులు విస్తృత పరిచిరి. కాని ఇర్వింగ్ ఫిషర్ తన సమీకరణ ద్వారా సిద్ధాంతాన్ని వివరించిరి. అందుచేత U.S.A. లో దీని ఫిషర్‌సమీకరణ అంటారు.

రెండవ సిద్ధాంతము ద్రవ్య నిల్వల సిద్ధాంతము, దీనిని Petty, Cantallem మరియు ఆడమ్‌స్మిత్ సూచించగా మార్షల్, పిగో,కీన్స్, రాబర్ట్‌సన్, విస్తృత పరిచిరి. వీరందరూ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందినవారు కాబట్టి దీనిని కేంబ్రిడ్జి సమీకరణ అందురు. మిల్టన్, ఫ్రీడ్‌మెన్ లాంటి ఆధునిక శాస్త్రజ్ఞులు 'యుకే' లో ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని తిరిగి వివరించుట జరిగెను.

మూడవది ఆదాయ సిద్ధాంతము – దీనికి పునాది వేసిన వారిలో ముఖ్యులు Mandlevalli, Thomas Tooke, విస్తృత పరచినవారు Aftaliom కానికీన్స్ పేరుతో ఈ సిద్ధాంతం వాడుకలోకి వచ్చినది. కాబట్టి ద్రవ్య విలువలో మార్పులను సూచించు సిద్ధాంతాలు

1. వ్యాపార వ్యవహారాల విధానము – ఫిషర్ సమీకరణ.
2. ద్రవ్య నిల్వల విధానము – కేంబ్రిడ్జి సమీకరణ.
3. ఆదాయ విధానము.
4. ఆధునిక సిద్ధాంతము.

## 4.3. ద్రవ్యరాశి సిద్ధాంతము – ఫిషర్ సమీకరణ

### 4.3.1. సిద్ధాంతం

ఈ సిద్ధాంతము ప్రకారము ద్రవ్యము విలువ ద్రవ్యరాశిలో మార్పులను బట్టి ఉంటుంది. ద్రవ్య రాశిలో మార్పు – ఆర్థిక కార్యకలాపాలలో మార్పులు – వస్తు, సేవల ధరలను నిర్ణయిస్తాయి. ధరల స్థాయిలో మార్పులు – ద్రవ్య విలువలో మార్పులకు దారి తీస్తుంది.వస్తు సేవల వ్యాపారము స్థిరంగా ఉన్నపుడు – ద్రవ్యరాశి ఏ పరిమాణంలో మారితే అదే పరిమాణంలో ధరల స్థాయి మారి ద్రవ్య విలువ మారుతుంది. "ఇతర పరిస్థితులలో మార్పు లేనపుడు, ద్రవ్య సప్లయి పెరిగితే అదే పరిమాణంలో ధరల స్థాయి పెరుగుతుంది' – అదే అనుపాతంలో ద్రవ్యం విలువ తగ్గుతుంది. " చలామణిలో ఉన్న ద్రవ్యరాశి రెట్టింపు అయితే ధరల స్థాయి రెట్టింపయి, ద్రవ్య విలువ సగానికి తగ్గుతుంది. ఆ విధంగా ఫిషర్ ద్రవ్య సప్లయ్‌కు, ద్రవ్యం విలువకు విలోమ సంబంధమును సూచించెను.

ఫిషర్ సమీకరణ

(i) $PT = MV$

(ii) $PT = Mv + M'V'$

P = ధరల స్థాయి
T = వస్తుసేవల వ్యాపార వ్యవహారాలు
M = ద్రవ్యరాశి
V = ద్రవ్యచలామణి

$M^1$ = బ్యాంకు ద్రవ్య మొత్తము

$V^1$ = బ్యాంకు ద్రవ్యము చలామణి

సమీకరణబట్టి ద్రవ్య సప్లయ్, ద్రవ్య డిమాండ్‌కు సమానము. PT ద్రవ్య డిమాండ్‌ను సూచిస్తే, MV ద్రవ్య సప్లయ్‌ను సూచించును. మొదట్లో కేంద్ర బాంక్ జారీ చేసిన ద్రవ్యంను పరిగణలోకి తీసుకుంటె తర్వాత వాణిజ్య బాంకులు జారీ చేయు పరపతి ద్రవ్యంను కూడ కలుపుట జరిగెను. ద్రవ్యం విలువ తెలుసుకోవడానికి, ధరలస్థాయి తెలుసుకోవాలి. అందుకు ఈ క్రింది సమీకరణ ఉపయోగించబడెను.

$$P = \frac{MV + M'V'}{T}$$

ఇర్వింగ్ ఫిషర్ రచించిన "ద్రవ్యము కొనుగోలు శక్తి" అనే పుస్తకములో పై సమీకరణ గురించి వివరించెను. ద్రవ్య చలామణి గల ఆర్థిక వ్యవస్థలో అన్ని వినిమయ వ్యవహారాలు ద్రవ్య రూపంలో జరుగును. ఒక నిర్ణీత కాలంలో మార్కెట్ లో అందుబాటులో ఉన్న వస్తు, సేవలను కొనడానికి ఎంత ద్రవ్యరాశి ఉంటుందో అది ధరల స్థాయిని నిర్ణయిస్తుంది. ఇచ్చట ద్రవ్యరాశి అనగా ద్రవ్య యూనిట్లు సప్లయ్ – ఒక్కొక్క యూనిట్ ఎన్ని చేతులుమారుతుంది. దీనినే ద్రవ్య చలామణి అంటాము.


ఉదాహరణకు రూ 100 ద్రవ్య సప్లయ్ అయితే – ఒక్కొక్క రూపాయి నిర్ణీత కాలంలో నాలుగు సార్లు చేతులు మారితె (ద్రవ్య చలామణి) ద్రవ్య సప్లయ్ 100 × 4 = 400 రూ. అపుడు మార్కెట్ లో ఉన్న వస్తురాశి 800 యూనిట్లు అయితే

$$\text{ధరలస్థాయి} = \frac{\text{రూ. } 400}{800 \text{ యూనిట్లు}} = 0.50 \text{ పైసలు}$$


ఒకవేళ ద్రవ్య చలామణి స్థిరంగా ఉంటుందని ఊహిస్తే ద్రవ్య సప్లయ్ రూ. 200/– పెరిగితే ద్రవ్య సప్లయ్ 200× 4 = 800 రూ. అపుడుధరల స్థాయి 800/800 = 1 అనగా ద్రవ్య సప్లయ్ రెట్టింపు అయితె ధరల స్థాయి రెట్టింపు అయింది –– ద్రవ్య విలువ సగం అవుతుంది. ఇదివరలో 0.50 పైసలలో కొనే యూనిట్‌కు యిపుడు ఒక రూపాయి చెల్లించవలసి వస్తుంది. ఆ విధంగా ఫిషర్ ద్రవ్య సప్లయ్‌కు – ద్రవ్యం విలువకు విలోమ సంబంధాన్ని వివరించెను.

### 4.3.2. పటం ద్వారా వివరణ

ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని ఈ క్రింది పటాల ద్వారా కూడ వివరించవచ్చు.




పటము – A




పటము – B

A పటములో ద్రవ్య సప్లయ్‌కు, ధరల స్థాయికి గల సంబంధమును, B పటములో ద్రవ్య సప్లయ్‌కు, ద్రవ్యం విలువకు గల సంబంధాన్ని సూచించడమైనది.

A పటములో OX అక్షము మీద ద్రవ్య సప్లయ్, OY అక్షము మీద ధరల స్థాయిని చూపించాము. ద్రవ్య సప్లయ్ $OM_2$ కు పెరిగితే ధరల స్థాయి $OP_2$ కు పెరిగెను. రెంటి మధ్య సహ రేఖ మీద a, b, సంబంధము కలదు. బిందువులు దీనిని వ్యక్తం చేయును. B పటంలో రేఖ ఎడమ నుంచి కుడికి క్రిందికి వాలి యున్నది అంటే రెంటి మధ్య విలోమ సంబంధముంది. OX అక్షము మీద ద్రవ్య సప్లయ్, OY అక్షము మీద ద్రవ్య విలువ 1/P చూపబడెను. రేఖ వాలు ద్రవ్య విలువలో తరుగుదలను సూచిస్తుంది.

### 4.3.3. సిద్ధాంతము ప్రమేయాలు

1. ధరలస్థాయి మిగిలిన పరిస్థితుల వలన ప్రభావితం చేయబడుతుంది.
2. ద్రవ్య సప్లయ్ బహిర్గత కారణాల వలన నిర్ణయించబడుతుంది స్థిరంగా ఉంటుంది. అంతేకాకుండా ద్రవ్యమునకు బాంక్ ద్రవ్యమునకు స్థిర సంబంధముంటుంది -- అది స్థిరంగా ఉంటుంది.
3. ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణోద్యోగిత నెలకొని ఉంటుంది. కాబట్టి
4. ద్రవ్య సప్లయ్ మారినా కాని - వస్తువుల సప్లయ్ మారదు.
5. ద్రవ్యానికి డిమాండ్ వ్యాపార వ్యవహారాలకు స్థిర అనుపాతంలో ఉంటుంది.
6. సిద్ధాంతము దీర్ఘకాలానికి వర్తిస్తుంది.

### 4.3.4. సిద్ధాంతంపై విమర్శ

ఫిషర్ సమీకరణ ఈ క్రింది విమర్శలకు గురైనది.

1 ఫిషర్ సమీకరణ MV=PT మరియు MV + MV1 = PT ద్రవ్య సప్లయ్, వస్తు సేవల మొత్తానికి సమానమని సూచించే సమీకరణ మాత్రమే కాని ద్రవ్యసప్లైయ్ లో మార్పులు ధరల స్థాయిని ఏ విధంగా ప్రభావితం చేస్తాయో వివరించదు. వాస్తవానికి ద్రవ్య సప్లయ్ మారితే, ధరలు మారతాయి - పెట్టుబడి, వడ్డీరేటు, ఉద్యోగిత స్థాయి, ఉత్పత్తి మారతాయి. అపుడు ధరల స్థాయి మారవచ్చు, మారకపోవచ్చు - మారితే అదే అనుపాతంలో మారకపోవచ్చు.

2. ధరల స్థాయి నిశ్చేష్టితమైనది కాదు. దేశంలో ఉద్యోగిత ఉత్పత్తి లలో మార్పులు ధరల స్థాయిని ప్రభావితం చేస్తాయి. ధరల స్థాయి లాభాలను, పెట్టుబడిని, వ్యాపార సరళిని ప్రభావితం చేస్తుంది.

3.ద్రవ్య చలామణి స్థిరంగా ఉంటుందన్న ప్రమేయము వాస్తవము కాదు. ఎప్పుడైతే ద్రవ్య సప్లయ్ మారుతుందో దాని ప్రభావం వెంటనే ద్రవ్య చలామణి మీద ఉంటుంది. ఉదాహరణకు యూనివర్శిటీ కేంటిన్‌లో టీ కి డిమాండ్ స్థిరంగా ఉంటుంది. కాని కప్పులు,సాసర్ల సంఖ్య పెరిగితే వెంటనే దాని ప్రభావము ఎన్నిసార్లు కప్పులను కడుగుతారో దానిమీద ఉంటుంది కాని కప్పులు కొన్న మేరకు టీకి డిమాండ్ పెరగదు.

4. దేశంలో సంపూర్ణోద్యోగిత నెలకొంటుందన్న ప్రమేయము కూడ వాస్తవము కాదు. ఏ దేశమైన సంపూర్ణోద్యోగితకు దగ్గరలో ఉంటుంది. అటువంటపుడు ద్రవ్య సప్లయ్ పెరిగినపుడు, వడ్డీరేటు తగ్గి, పెట్టుబడి ప్రోత్సహింపబడి, ఉత్పత్తి, ఉద్యోగిత స్థాయిలు పెరుగుతాయి.

5. ద్రవ్య సప్లయ్‌లో మార్పులు ఉద్యోగితా ఉత్పత్తి స్థాయిలను ప్రభావితం చేసినపుడు, వ్యాపార వ్యవహారాలుమారతాయి. అందుచే T కూడా స్థిరంగా ఉండదు.

6. ఫిషర్ సమీకరణలో MV కలిపి వివరించడానికి వీలు లేదు. M (ద్రవ్య సప్లయ్) ఒక నిర్ణీత ఏక కాలానికి సంబంధించినదయితే 'V' (ద్రవ్య చలామణి) కొంతకాలము అనగా ఒక నెల, సంవత్సరానికి సంబంధించినది.

BRAOU

7. ఫిషర్ సమీకరణ లో ప్రభుత్వ కార్యకలాపాలను పరిగణలోకి తీసుకోలేదు. పరోక్షపు పన్నులు వస్తువుల ధరలను ప్రభావితం చేస్తాయి. కాని ఆ విషయాన్ని ఫిషర్ విస్మరించెను.

8. ద్రవ్యరాశి సిద్ధాంతము దీర్ఘకాలానికి సంబంధించింది. కాని కీన్స్ ప్రకారము దీర్ఘకాలము అనుహ్యమయినది. స్వల్పకాలములోనే అనేక విప్లవాత్మకమయిన మార్పులు జరుగవచ్చు. అందుచేత దీర్ఘకాలానికి ప్రాధాన్యత లేదు.

ముగింపు

పైన వివరించిన విమర్శ దృష్ట్యా ద్రవ్యరాశి సిద్ధాంతము ఊహాజనితమైనది. లోపాలతో కూడుకున్నది. అసంపూర్ణమైనది. ద్రవ్యసప్లయ్‌కు, ధరలస్థాయికి ప్రత్యక్ష సంబంధము లేదు. అందుచేత ఆర్థిక విధానాలలో దీనికి తక్కువ ప్రాధాన్యత ఉంటుంది. అయినా ప్రస్తుత ద్రవ్య విధానంలో యీ సిద్ధాంతాన్ని దృష్టిలోపెట్టుకుని ద్రవ్యోల్బణ కాలంలో ద్రవ్య సప్లయ్‌ను తగ్గించడానికి బాంక్ రేటు విధానం, ద్రవ్య మార్కెట్‌లో బాండ్లను కొనుట అమ్ముట- విధానాలను కేంద్రబాంక్ అనుసరిస్తున్నది.

## 4.4 ద్రవ్య నిల్వల (Cash Balance) సిద్ధాంతము : కేంబ్రిడ్జ్ సమీకరణ

### 4.4.1 సిద్ధాంతం

మార్షల్ వివరించిన సాధారణ విలువ సిద్ధాంతము ద్రవ్యమునకు వర్తింపజేయుట యీ సిద్ధాంతములో ముఖ్యాంశము. దీనిని వివరించిన వారు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందినవారు. కాబట్టి దీనిని కేంబ్రిడ్జ్ సమీకరణ అని కూడా అన్నారు. మార్షల్, పిగో, రాబర్ట్‌సన్, కీన్స్ వారి సమీకరణల ద్వారా యీ సిద్ధాంతాన్ని వివరించిరి. యీ సిద్ధాంతము ప్రకారము ద్రవ్య సప్లయ్, ద్రవ్య డిమాండ్‌ల మధ్య సమతౌల్యము ద్రవ్య విలువలను నిర్ణయిస్తుంది. ఏ సమయములోనైన ద్రవ్య సప్లయ్ అనగా- నగదుబాంక్‌డిపాజిట్లు. బాంక్ డిపాజిట్లలో చెక్కుల రూపంలో తిరిగి తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ మొత్తాలను పరిగణించరు. అందుచేత డిపాజిట్ల రూపంలో ఉండుట వలన - ద్రవ్యమును నిలవగానే భావించిరి. ప్రవాహము కాదు అని వీరి ఉద్దేశ్యము. అనగా వీరు ద్రవ్య చలామణి అనే అంశాన్ని త్యజించారు. ద్రవ్య డిమాండ్ విషయంలో ఫిషర్ ఉద్దేశ్యమునకు వీరి ఉద్దేశ్యమునకు తేడా ఉంది. వీరి ఉద్దేశ్యములో వ్యక్తుల ప్రస్తుతపు అవసరాలకు భవిష్యత్‌లో ఊహించని ఖర్చు కొరకు కొంత ద్రవ్యాన్ని కోరుతారు. ప్రతీ వ్యక్తి తన ఆదాయములో కొంత భాగాన్ని నగదు రూపంలో నిల్వ ఉంచుకుంటారు. అదే విధంగా వ్యాపారసంస్థలు కూడా కొంత ద్రవ్యాన్ని నిల్వ ఉంచుకుంటారు. ప్రభుత్వ ఖర్చుల కొరకు కొంత నిల్వ ఉంచుతారు. ఆ విధంగా పైన వివరించిన నగదు నిల్వలు - ద్రవ్య డిమాండ్‌ను సూచిస్తాయి. యీ మొత్తము - దేశ మొత్తము వాస్తవిక ఆదాయంలో కొంత భాగం మాత్రమే. ద్రవ్య విధులలో 'విలువల నిధి' విధిని బట్టి యీ సిద్ధాంతం రూపొందించబడింది. ద్రవ్యత్వాభిరుచిలో వ్యాపార వ్యవహారాల కొరకు డిమాండ్ భవిష్యత్ అవసరాల కొరకు డిమాండ్‌లను మాత్రమే పరిగణించడం జరిగింది-అంచనా వ్యాపారాన్ని పరిగణలోకి తీసుకోలేదు. వాస్తవానికి సమవాస్తవిక ఆదాయంలో కొంత భాగాన్ని ఆస్తుల రూపంలో కంపెనీ షేర్లు బాంక్ దీర్ఘకాలిక డిపాజిట్లు రూపంలో నిల్వ ఉంచవచ్చు కాని నగదు రూపంలో ఉండే సౌలభ్యముపై వాటిలో ఉండదు కాబట్టి వాటిని నగదు రూపంలోకి మార్చడానికి కొంతకాలం పడుతుంది.కాబట్టి నగదు రూపంలో ద్రవ్యాన్ని నిల్వ ఉంచుకుంటారు.

కేంబ్రిడ్జ్ సమీకరణ ప్రకారం ద్రవ్యత్వాభిరుచి ఎంత ఎక్కువుంటే అంత ద్రవ్య డిమాండ్ ఉంటుంది. ద్రవ్య సప్లయ్ స్థిరంగా ఉంటుందన్న ప్రమేయంలో ద్రవ్య డిమాండ్‌లో మార్పులు - ద్రవ్య విలువలో మార్పులకు దారి తీయును. ద్రవ్యమునకు డిమాండ్ పెరిగితే అదే అనుపాతంలో ధరలు పెరుగుతాయి - ఆ విధంగా ప్రత్యక్ష సంబంధం ఉంటుంది - ద్రవ్య విలువకు విలోమ సంబంధం ఉంటుంది. ద్రవ్య నిల్వలకు



BRAOU

డిమాండ్ పెరిగితే – వస్తు సేవలకు డిమాండ్ తగ్గుతుంది. వినియోగవ్యయం తగ్గిస్తే కాని ద్రవ్య నిల్వలు పెరగవు – దీని ఫలితంగా ధరల స్థాయి తగ్గుతుంది – ద్రవ్య విలువ పెరుగుతుంది. యీ విషయాన్ని ఈ క్రింది సమీకరణలలో వివరించుట జరిగెను.

### 4.4.2 సమీకరణంలు

1. మార్షల్ సమీకరణ :
   (i) $M = KY$
   (ii) $P = \frac{KY}{M}$

2. పిగో సమీకరణ :
   (i) $P = \frac{KR}{M}$
   (ii) $P = \frac{KR}{M}[c+h(1-c)]$

3. కీన్స్ సమీకరణ :
   (i) $n = p^{k}$
   (ii) $p = \frac{n}{k}$
   (iii) $p = \frac{n}{k + r^{K1}}$ ?

4. రాబర్ట్సన్ సమీకరణ :
   $p = \frac{M}{KT}$

### 4.4.3 వివరణ

మార్షల్ సమీకరణలో 'K' ముఖ్యమైనది. Y ద్రవ్య ఆదాయాన్ని సూచించినపుడు, ద్రవ్య సప్లయ్ స్థిరంగా ఉండగా 'K' మారితే ద్రవ్య విలువ మారుతుంది. K అనగా ఆదాయంలో ఎంత భాగం నగదు రూపంలో అట్టే పెట్టుకుంటారో సూచించేది. 'K' పెరిగితే వస్తు, సేవలమీద తక్కువ ఖర్చు పెడతారు. అంటే ధరలు తగ్గుతాయి. ద్రవ్య విలువ పెరుగుతుంది. ఆ విధంగా ద్రవ్యం విలువను K నిర్ణయిస్తుంది.

పిగో సమీకరణను కొంత విస్తృత పరచెను. మార్షల్ సూచించిన 'K' లో కొంత భాగం చేతలో నిల్వ ఉంచుకొని మిగిలిన దానిని బాంక్ లో డిపాజిట్ చేస్తారని ఆ డిపాజిట్ మొత్తంలో బాంక్ నిబంధనల మేరకు కొంత భాగం డిపాజిటర్ అడిగినపుడు చెల్లించడానికి బాంక్ లో నగదు ఉంచుతారు. కాబట్టి వ్యక్తి చేతిలోని నగదు, బాంక్ లో నగదు కలసి ద్రవ్య విలువను ప్రభావితం చేస్తాయి. సమీకరణలో 'R' వాస్తవిక ఆదాయం అయినపుడు 'K' దానిలో నగదు రూపంలో ఉన్న ఆదాయాన్ని సూచించును M ద్రవ్యయూనిట్లను సూచించును P ద్రవ్య యూనిట్లను సూచించును P ధరల స్థాయిని C నగదు రూపంలో ద్రవ్యాన్ని, "1-C" బాంక్ లో డిపాజిట్ చేసినది 'K' ఆ డిపాజిట్ లో నగదు రూపంలో బ్యాంక్ పెట్టినది వివరిస్తుంది. K,C,H ఒకటి కన్నా తక్కువ ఉదా: 1/10th, 1/4th.

R = 10,000 టన్నుల గోధుమలు
M = రూ. 10 లక్షలు

$$\text{అపుడు } p = \frac{\frac{1}{10} \times 10{,}000}{10{,}00{,}000} \text{ tonns} = \text{కిలో గోధుమ ధర} = 1 \text{ రూ.}$$

ప్రజల దగ్గర నగదు – బాంక్ డిపాజిట్లలో నగదు భాగము

1/4 th 8/100 $(1-\frac{1}{4})\frac{31}{100}$ రూ. లేదా 31 పైసలు అపుడు, 10,00,000 రూపాయలలో చట్టబద్ధమైన ద్రవ్యం 3,10,000.

ధరలస్థాయి $= \dfrac{\frac{1}{10} \times 10{,}000}{3{,}10{,}000} \left(\frac{1}{4} \times \frac{8}{100}\left[1\frac{1}{4}\right]\right)$ టన్నులు

$$= \frac{1}{3{,}10{,}000} \times 31 = 1000\,kg = 1\,Kg$$

కీన్స్ సమీకరణలో K, $K^1$ స్థిరంగా ఉంటాయని భావిస్తే 'n' మరియు 'P' కలసి తగ్గడం గాని, పెరగడం కాని జరుగుతుంది. K $K^1$, మధ్య అనుపాతం ప్రజలలో బాంకులు ఒప్పందాన్ని బట్టి ఉంటుంది. r విలువ బాంక్ లు అవలంబించు విధానాలను బట్టి ఉంటుంది. యివన్నీ స్థిరంగా ఉండగా ద్రవ్యరాశికి (n) ధరల స్థాయికి (p) ప్రత్యక్ష సంబంధం ఉంటుందని కీన్స్ అభిప్రాయము. దీర్ఘకాలంలో K, $K^1$ మరియు 'r' మారతాయి. అప్పుడు 'n' మారితే K, $K^1$ r లు కూడా మారును. అపుడు ధరల స్థాయి మీద n ప్రభావముండకపోవచ్చు.

రాబర్ట్సన్ సమీకరణలో ధరలస్థాయికి ద్రవ్యరాశికి ప్రత్యక్షసంబంధముంటుంది. K లేదా T లో పరోక్ష సంబంధముంటుంది . ఫిషర్ సమీకరణ సారాంశము రాబర్ట్ సమీకరణ సారాంశము ఒకటే కాని ఫిషర్ ద్రవ్యము వినిమయ సాధనము గా భావిస్తే రాబర్ట్సన్ విలువల నిధిగా భావించారు.

### 4.4.4 కేంబ్రిడ్జ్ సమీకరణ విమర్శ

1. ద్రవ్యానికి డిమాండ్ ఏకత్వ వ్యాకోచముగా వివరించారు. కాబట్టి చలన ఆర్థిక వ్యవస్థలో ధరల నిర్ణయ మును వివరించదు. చలన ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యానికి డిమాండ్ సాపేక్ష వ్యాకోచంగా ఉంటుంది.
2. కేంబ్రిడ్జ్ సమీకరణ ద్రవ్య డిమాండ్ లో అంచనావ్యాపారాన్ని పరిగణించలేదు. నవీన ఆర్థిక వ్యవస్థలో దాని ప్రభావము ఎక్కువ.
3. యీ సిద్ధాంతములో K,T స్థిరముగా ఉంటాయి. కాని చలన ఆర్థిక వ్యవస్థలో యివి స్థిరముగా ఉండవు.
4. ద్రవ్య విధానంలో వడ్డీ రేటుకు చాలా ప్రాముఖ్యత ఉంది. కాని కేంబ్రిడ్జ్ సమీకరణ దాని గురించి వివరించలేదు. వడ్డీ రేటు పెట్టుబడిని ప్రభావితం చేస్తుంది.
5. ఆర్థిక వ్యవస్థలో, ఆదాయము, పొదుపు, పెట్టుబడులలో మార్పులు ధరల స్థాయిని ప్రభావితం చేస్తాయి. యీ సిద్ధాంతము యీ విషయాన్ని విస్మరించినది.
6. యీ సిద్ధాంతము ఆదాయాన్ని వినియోగ వస్తువుల రూపములోనే సూచించింది. కాని పెట్టుబడి వస్తువులు కూడా ముఖ్యమైనవే అందుచే యీ సిద్ధాంతము సంపూర్ణతను కలిగించదు.
7. K విలువను వాస్తవిక ఆదాయము నిర్ణయిస్తుందన్నది సంకుచితమైనది. వ్యాపారపు అలవాట్లు, రాజకీయ పరిస్థితులు దేశములో ద్రవ్య విధానంలో కూడా K విలువను ప్రభావితం చేయును.
8. R వాస్తవిక ఆదాయాన్ని అనగా వస్తువుల రూపంలో సూచిస్తుంది. కాని వాస్తవిక ఆదాయాన్ని అంచనా వేయడం కష్టం.

### 4.4.5 నగదు నిల్వల సిద్ధాంతపు ఆధిక్యత

పై విమర్శలున్నా కాని ఫిషర్ సమీకరణ కన్నా మెరుగైనది ఫిషర్ సమీకరణ – ద్రవ్య సప్లయ్ ద్రవ్య డిమాండ్ ల మధ్య సమతౌల్యాన్ని సూచిస్తే కేంబ్రిడ్జ్ సమీకరణ వాస్తవ ఆర్థిక పరిస్థితులను, మానవదృక్పథాన్ని కూడా పరిగణించెను.

2. వ్యాపార వ్యవహారాల సిద్ధాంతము ద్రవ్య సప్లయ్ లో మార్పులకు ప్రాముఖ్యత యిస్తే ద్రవ్య నిల్వ

BRAOU

సిద్ధాంతము ద్రవ్య సప్లయ్, ద్రవ్య డిమాండ్ లు రెంటికి ప్రాముఖ్యత యిచ్చినది.

3. ఫిషర్ సమీకరణ ఆదాయ స్థాయిని విస్మరించినది - కేంబ్రిడ్జ్ సమీకరణ ఆదాయ స్థాయికి ప్రాముఖ్యత యిచ్చినది.

కేంబ్రిడ్జ్ సమీకరణ కీన్స్ ద్రవ్యత్వాభిరుచి వడ్డీ సిద్ధాంతానికి పునాది అయినది - వడ్డీ సిద్ధాంతాన్ని సార్వత్రిక ఉద్యోగిత, ఉత్పత్తి, ఆదాయ సిద్ధాంతంలో ఒకటిగా వివరించెను. అంతేకాకుండా వ్యాపార చక్రాలను నియంత్రణ చేయడానికి ద్రవ్యవిధానం పరిమితులను కూడా సూచించెను.

## 4.5 కేంబ్రిడ్జ్ సమీకరణకు - ఫిషర్ సమీకరణకు తేడాలు

| | ఫిషర్ సమీకరణ | కేంబ్రిడ్జ్ సమీకరణ |
|---|---|---|
| 1. | ద్రవ్య చలామణికి ప్రాముఖ్యత యివ్వడం ద్వారా కొంతకాలంలో ద్రవ్య విలువను వివరిస్తుంది. (V) | ఏకకాలంలో ద్రవ్య విలువను సూచిస్తుంది. ద్రవ్య నిల్వల డిమాండ్ కు (K) ప్రాముఖ్యత యిచ్చెను. |
| 2. | ద్రవ్య చలామణి ద్వారా ద్రవ్యమును వినిమయసాధనంగా ఊహించెను. (MV) | ద్రవ్య నిల్వల నిధికి ప్రాముఖ్యత యిచ్చెను. (K) |
| 3. | ద్రవ్య సప్లయ్ లో మార్పులు ద్రవ్య విలువలో మార్పులను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో సూచించదు. | ద్రవ్య సప్లయ్ స్థిరంగా ఉండగా ధరల స్థాయిని, వస్తు సేవలకు డిమాండ్ ను K ఏ విధంగా ప్రభావితం చేస్తుందో సూచించెను. |
| 4. | ద్రవ్యానికి డిమాండ్ స్థిరంగా ఉంటుందని ఊహించి ద్రవ్య డిమాండ్ లో మార్పులు ధరల స్థాయిని ప్రభావితం చేయడం వివరించును. | ద్రవ్య సప్లయ్, డిమాండ్ లలో మార్పులు ధరల స్థాయిని ప్రభావితం చేయడం వివరించును. |
| 5. | వ్యాపారంలోకి వచ్చు అన్ని వస్తువుల ధరలను 'P' సూచిస్తుంది. | 'P' దేశ వాస్తవిక ఆదాయంలోకి వచ్చు వస్తువుల ధరలను మాత్రమే (వినియోగవస్తువుల వలన) సూచిస్తుంది. |
| 6. | MV=PT - ద్రవ్య సప్లయ్, ద్రవ్య డిమాండ్ ల మధ్య సమతౌల్యాన్ని మాత్రమే వివరిస్తోంది. | కేంబ్రిడ్జ్ సమీకరణలో K ముఖ్యమైనది. దీనిలో భవిష్యత్తు వ్యవహారాలను చేర్చడంలో మానవ దృక్పథానికి విలువ నిచ్చింది. |

## 4.6 ఆదాయ సిద్ధాంతము - కీన్స్ వివరణ

టూక్ విక్సెల్, ఆస్ట్రియన్, కీన్స్ యీ సిద్ధాంతాన్ని వృద్ధి చేసిరి. యీ సిద్ధాంతము ప్రకారం ద్రవ్య సప్లయ్ లో మార్పులు కన్నా ఆదాయంలో మార్పులు సమిష్టి డిమాండ్ ను ప్రభావితం చేస్తుంది. ఆదాయం పెరిగినపుడు సమిష్టి డిమాండ్ పెరుగుతుంది. ప్రజలు వినియోగవ్యయం పెరిగి ధరల స్థాయి పెరుగుతుంది. ఆదాయం తగ్గితే వినియోగవ్యయం తగ్గి ధరలు తగ్గుతాయి. ఆవిధంగా ధరల స్థాయిలో మార్పులు - ఆదాయంలో మార్పులు ద్వారా వస్తుంది. దేశంలో ఆదాయం, పొదుపు, పెట్టుబడుల మీద ఆధారపడి

ఉంటుంది. స్థూలచలాంకాలు – ఆదాయము , వినియోగము – పొదుపు, (Y= C+S). ఒక సంవత్సరములో ఉత్పత్తయిన వస్తు సేవల మార్కెట్ విలువ జాతీయాదాయము. జాతీయాదాయంలో మార్పులు, పెట్టుబడి, పొదుపు మీద ఆధారపడును. ఆ విధంగా, దేశంలో ఆదాయవ్యయాలు – ధరల స్థాయిని ద్రవ్యం విలువను ప్రభావితం చేయును. పొదుపు చేసినది పెట్టుబడిగా మారుతుంది. కాబట్టి పొదుపు, పెట్టుబడికి సమానము (S=I) పెట్టుబడి అనగా ఉత్పాదన శక్తిలో పెరుగుదల. సమిష్టి డిమాండ్‌ను ద్రవ్య ఆదాయం ప్రభావితం చేసేటప్పుడు – వ్యక్తులు ఆదాయాలు పెరిగి డిమాండ్ పెరిగినపుడు – ఆర్థిక వ్యవస్థలో లోపాలుండుట వలన – ఉత్పత్తి పెరగకపోతే ధరలు పెరుగుతాయి. ద్రవ్య ఆదాయాల పెరుగుదల కన్న ఉత్పత్తి పెరిగితే ధరల నిలకడగా కాని, ధరలు తగ్గడం కాని జరుగుతుంది. సమీకరణ

$$P = \frac{Y}{O}$$

P = ధరల స్థాయి

Y = ద్రవ్య ఆదాయము

O = మొత్తం వస్తు, సేవల ఉత్పత్తి

4.6.1 సిద్ధాంతము ప్రమేయాలు

1. మొత్తం సార్థకమైన డిమాండ్ ద్రవ్య పరిమాణం మారిన అనుపాతంలోనె మారదు.
2. వనరులు ఒకే సామార్థ్యం కలిగుండవు కాబట్టి – ఉద్యోగిత స్థాయి పెరిగినపుడు క్షీణ ప్రతిఫలాలు వస్తాయి.
3. దేశంలో వనరుల మధ్య పూర్తి ప్రతిస్థాపన అవకాశాలు లేనందువలన కొన్ని వస్తువుల ఉత్పత్తి పూర్తి అవ్యాకోచంగా ఉంటుంది.
4. ఆర్థిక వ్యవస్థ సంపూర్ణోద్యోగిత స్థాయికి చేరే వరకు వేతనాలు పెరుగుతాయి.
5. ఉపాంత వ్యయంలో ఉత్పత్తి కారకాల ప్రతిఫలాలు ఉత్పత్తి పెరిగిన అనుపాతంలోనే పెరగవు.

పై ప్రమేయాలను బట్టి ద్రవ్య సప్లయ్ పెరిగి సార్థకమైన డిమాండ్ పెరిగినపుడు – కొంత వరకు ఉద్యోగితాస్థాయి కొంతవరకు ధరల స్థాయి పెరుగుతాయి.

## 4.7 ద్రవ్యరాశి సిద్ధాంతము పునర్వ్యవస్థీకరణ – మిల్టన్ ఫ్రీడ్‌మెన్

ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని మిల్టన్ ఫ్రీడ్‌మన్ 1956లో తిరిగి వివరించెను. అతని ఉద్దేశ్య ప్రకారం సంపద యజమానుల నుంచి ద్రవ్యానికి డిమాండ్ మన్నిక వస్తువులకు గల డిమాండ్ లాంటిది. అందుచేత ద్రవ్యానికి డిమాండ్ 3 అంశాల మీద ఆధారపడి ఉంటుంది.

1. వివిధ రూపాలలో మొత్తం సంపద
2. సంపద నుంచి వచ్చు ఆదాయము
3. సంపద యజమానుల అభిరుచులు అలవాట్లు

ద్రవ్యము మూలధన వస్తువులాంటిది. సంపద నుంచి వస్తు సేవలు ఉత్పన్నం అగును. ఆస్తుల నుంచి ప్రతి సంవత్సరము వచ్చు సగటు ప్రతిఫలాన్ని ఆదాయమంటాము. ఈ రోజులలో సంపదని 5 రకాలుగా నిల్వ ఉంచుకోవచ్చు.

(a) ద్రవ్యము (M)

(b) బాండ్లు (B)

(c) ఈక్విటీలు (E)

(d) భౌతిక మానవేతర వస్తువులు (G)

(e) మానవ మూలధనము (H)

వ్యక్తులు తమ సంపద నుంచి గరిష్ట ప్రయోజనం పొందడానికి పైన వివరించిన 5 అంశాల మధ్య పంపిణీ చేయరు. ఏ రూపంలో ఎంత పెట్టేది, వాటి నుంచి వచ్చు వడ్డీ రేటు నిర్ణయిస్తుంది. అంతేకాకుండా వాటి ధరలలో వచ్చు మార్పులు కూడా ప్రభావితం చేస్తాయి. వడ్డీ రేటు తగ్గినపుడు లేదా ఆస్తుల ధరలు పెరిగినపుడు ప్రజలు ఎక్కువగా అట్టి పెట్టుకొందురు. ద్రవ్య రూపంలో ఉన్నప్పుడు కూడా కొంత ఆదాయాన్ని ఇస్తుంది.

ధరల స్థాయి తగ్గినపుడు ద్రవ్యం వల్ల వచ్చిన ప్రతిఫలం పెరుగుతుంది. దానికి కారణం ద్రవ్యం విలువ పెరుగుట. ధరల స్థాయి తగ్గినపుడు ద్రవ్యం విలువ తగ్గుతుంది. అలాగే మిల్టన్ ఫ్రీడ్‌మన్ సమీకరణలో ధరలస్థాయి ద్రవ్య డిమాండ్ ఫలంలో ప్రాముఖ్యత వహిస్తుంది. ఆస్తులను మానవసంపద రూపంలో అట్టి పెట్టినపుడు ప్రతిఫలాన్ని కొలవలేము. వీనికి కారణం మానవసంపదను ఇతర ఆస్తులలోకి మార్చటం కష్టం. ద్రవ్యం నుంచి వచ్చు ఆదాయాన్ని వ్యక్తుల అభిరుచులు, అలవాట్లు కూడా ప్రభావితం చేస్తాయి. అందుచేత మిల్టన్ ఫ్రీడ్‌మెన్ ప్రకారం ద్రవ్య డిమాండ్ ఫలం ఈ క్రింది విధంగా ఉంటుంది.

$$M = f\left(Y, P, rb, re, \frac{1}{p}\frac{dp}{dt}, w, u\right) \quad \ldots\ldots 1$$

$$\frac{M}{P} = f\left(\frac{y}{p}, rb, re, \frac{1}{p}\frac{dp}{dt}, w, u\right) \quad \ldots\ldots 2$$

M = ద్రవ్య సప్లయ్

Y = మొత్తం శాశ్వత ఆదాయం

P = ధరల స్థాయి

rb = బాండ్ల ద్వారా వచ్చు ఆదాయం.

re = ఈక్విటీల మీద వచ్చు ఆదాయం

$\frac{1}{p} \times \frac{dp}{dt}$ = వస్తువుల ధరలలో ఊహించిన మార్పు రేటు

w = మానవ సంపద, మానవేతర సంపదల మధ్య నిష్పత్తి

u = మిగిలిన చరాంకాల అభిరుచులు, అలవాట్లు.

వ్యక్తులకు వచ్చు శాశ్వత ఆదాయము, బ్యాంకులలో చేయు డిపాజిట్లకు నగదు రూపంలో ఉంచుకునే దానికి స్థిర అనుపాతం ఉంటుంది. కేంద్ర బ్యాంకు భద్రతా పత్రాలను కొనటం ద్వారా ద్రవ్య సప్లయ్‌ని పెంచినపుడు వ్యక్తుల ద్రవ్య ఆదాయం పెరిగినట్లు భావించాలి. ఎక్కువ ఆదాయాన్ని వారు వ్యయం చేయడానికి ప్రయత్నిస్తారు. మొత్తం వ్యయంలో కొంత భాగం వినియోగవస్తువుల మీద, కొంత భాగం ఆస్తుల మీద ఖర్చు చేస్తారు. అటువంటప్పుడు ద్రవ్య నిల్వలు తగ్గి జాతీయాదాయాన్ని పెంచుతుంది. ఒక వేళ కేంద్ర బ్యాంకు భద్రతా పత్రాలను అమ్మితే ద్రవ్యం కేంద్ర బ్యాంకుకి చేరుతుంది. వ్యక్తులలో ద్రవ్య సప్లయ్ తగ్గి తమ ఆస్తులను అమ్మటం ద్వారా కాని, వస్తు సేవల మీద వినియోగం తగ్గించటం ద్వారా కాని నగదు నిల్వలను పెంచుకుంటారు. అప్పుడు జాతీయాదాయం తగ్గుతుంది. ఈ రెండు సందర్భాలలోనూ కూడా ద్రవ్యాన్ని డిమాండ్ స్థిరంగా ఉంటుంది. కాబట్టి ఫ్రీడ్‌మన్ ఉద్దేశ్యంలో ద్రవ్య సప్లయ్‌లో మార్పు సమాన అనుపాతంలో ధరల స్థాయిలో మార్పుకు కాని ఆదాయస్థాయిలో మార్పుకి కాని దారి తీయును. లేదా రెంటిలోనూ మార్పు

వచ్చును. ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ స్థాయికన్నా తక్కువ స్థితిలో ఉన్నప్పుడు ద్రవ్య సప్లయ్ పెరగటం వల్ల, ఉత్పత్తి ఉద్యోగితా స్థాయిలు మారతాయి. మొత్తం వ్యయం మారుతుంది. కాని ఈ మార్పులు స్వల్పకాలానికే వర్తిస్తాయి.

## 4.8 సారాంశం

వ్యాపార వ్యవహారాల సిద్ధాంతం ప్రకారం ద్రవ్య సప్లయ్ మారిన అనుపాతంలోనే ధరల స్థాయి మారి ద్రవ్యం విలువ మారును. ఈ సిద్ధాంతం ప్రకారం ద్రవ్యమును వినిమయమాధ్యంగా ఉపయోగపడు విధి మీద ఆధారపడి ఉంది.

కేంబ్రిడ్జ్ సమీకరణ ప్రకారం ద్రవ్యం యొక్క విలువ వ్యక్తుల ఆదాయంలో ఎంత శాతాన్ని నగదు రూపంలో ఉంచుకుంటారో దానిని బట్టి నిర్ణయమవుతుంది. అనగా ద్రవ్యం విధులలో నిల్వల నిధి విధిని బట్టి రూపొందించబడింది.

కీన్స్ ద్రవ్యం విలువను ఉత్పత్తి, ఉద్యోగిత, ఆదాయం సిద్ధాంతాలతో సమన్వయం చేసెను.

మిల్టన్ ఫ్రీడ్‌మెన్ ద్రవ్యాన్ని బ్యాంకు డిపాజిట్లు భద్రతాపత్రాలు ఇతర ఆస్తుల రూపంలో నిల్వ ఉంచుకోవచ్చని వీటిలో ఏ ఒకటి మారినా ద్రవ్యం విలువ మారుతుందని సూచించెను. చివరకు ద్రవ్య సప్లయ్, డిమాండ్ లు, ద్రవ్యం విలువను ప్రభావితం చేస్తాయని, కాని ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సప్లయ్ డిమాండ్లను , ఇతర అంశాలు ప్రభావితం చేస్తాయని వివరించెను.

రచన మరియు అనువాదం –
డా॥ ఎం. ఎస్. ఎస్. సోమయాజులు

## అవగాహన ప్రశ్నలు

1. ఫిషర్ సమీకరణ ముఖ్యంగా ఈ క్రింది విమర్శకి గురి అయినది.
   (a) గణితపరంగా వాస్తవిక సమతౌల్యానికి సూచించినది.
   (b) సంపూర్ణోద్యోగితా స్థాయి కన్నా తక్కువ స్థాయిని సూచించును.
   (c) స్థానికంగా నిరాధారమైనది.
   (d) పైవి ఏవీ కాదు

2. కేంబ్రిడ్జ్ సమీకరణ ద్రవ్య విలువను ఈ క్రింది ఆధారంలో వివరించిరి.
   (a) ద్రవ్యము వినిమయ సాధనము
   (b) ద్రవ్యము వాయిదా చెల్లింపులకు ఉపయోగపడుతుంది.
   (c) ద్రవ్యం విలువ నిధి
   (d) మూలధనానికి ద్రవ్యత్వాన్ని కల్పించును

3. ఈ క్రింది వాటికి 5 పంక్తులలో జవాబు వ్రాయుము.
   1. ద్రవ్య చలామణి
   2. ద్రవ్య భావన

4. ---------------సిద్ధాంతంలో సంపూర్ణోద్యోగితాస్థాయి ముఖ్యమైన ప్రమేయము.

5. ద్రవ్య విలువను వాస్తవిక ఆదాయ రూపంలో వివరించిన ఆర్థిక శాస్త్రవేత్త ---------------.

6. క్రింది వాటిని జతపరుచుము.

| A | B |
|---|---|
| 1. రాబర్ట్ సన్ | 1. $P = \frac{KR}{M}$ |
| 2. పిగో | 2. $P = \frac{M}{KT}$ |
| 3. కీన్స్ | 3. $P = \frac{KR}{M}(c+h(1-c)$ |
| 4. మార్షల్ | 4. $P = \frac{M}{K}$ |

## 4.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులిమ్ము

1. ఫిషర్ తెల్పిన ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా చర్చించండి.
2. ద్రవ్యరాశి సిద్ధాంతంపై మిల్టన్ ఫ్రీడ్‌మన్ దృక్పథాన్ని వివరింపుము.

**II.** క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులిమ్ము.

1. పీగూ తెల్పిన నగదు నిల్వల సిద్ధాంతాన్ని వివరింపుము.
2. వాస్తవ నిల్వల సమీకరణం అంటే ఏమిటి?

•••

B R A O U

# భాగం – 5 : భారతదేశంలో ద్రవ్య సప్లయ్

## విషయ క్రమం

5.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
5.1 పరిచయం
5.2 ద్రవ్య సప్లయ్ భావన
5.3 భారతదేశంలో ద్రవ్య సప్లయ్
5.4 ద్రవ్య సప్లయ్ నిర్ణయాంశాలు
5.5 సారాంశం
5.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 5.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ద్రవ్య సప్లయ్ అనే భావనను, భారతదేశంలో ద్రవ్య సప్లయ్‌లో క్రమేపీ కలుగుతున్న మార్పులను వివరించడం ఈ భాగం లక్ష్యం. ఈ భాగాన్ని చదివిన తదుపరి మీరు

- ద్రవ్య సప్లయ్‌పై గల దృక్పథాలను వివరించగలరు, మరియు
- ద్రవ్య సప్లయ్‌ని ప్రభావిత పరుచు కారకాలను విశ్లేషించగలరు.

## 5.1 పరిచయం

ఇంతకు ముందు భాగాలలో ద్రవ్యం నిర్వచనం, ద్రవ్యం ప్రాముఖ్యత, ద్రవ్య విలువల గురించి చర్చించడమైనది. ద్రవ్య సప్లయ్, ద్రవ్య డిమాండ్‌ల మధ్య సమతౌల్యం ద్రవ్య విలువను నిర్ణయించును. సిద్ధాంత రీత్యా ద్రవ్య సప్లయ్ స్థిరంగా ఉంటుందన్న ప్రమేయంతో ద్రవ్య డిమాండ్‌లో మార్పులను విశ్లేషణ చేసిరి. మరికొంత మంది ద్రవ్య డిమాండ్ స్థిరంగా ఉంటుందని ఊహించి ద్రవ్య సప్లయ్‌లో మార్పులను విశ్లేషణ చేసిరి. ఈ ఖండికలో ద్రవ్య సప్లయ్, దానికి సంబంధించిన అంశాలను చర్చించడమైనది.

## 5.2 ద్రవ్య సప్లయ్ భావన

ఒక నిర్ణీత కాలంలో దేశంలోని ప్రజలు వస్తు సేవలకు చెల్లించడానికి ఎంత ద్రవ్యాన్ని ఉపయోగిస్తారో దానిని ద్రవ్య సప్లయ్ అంటాము. ప్రజలనగా వ్యక్తులు, వ్యాపార సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వము, స్థానిక సంస్థలు, మొదలైనవి. కేంద్రబ్యాంకు, ట్రెజరీలు, కేంద్రప్రభుత్వము మరియు వాణిజ్య బ్యాంకుల దగ్గర ఉన్న ద్రవ్యాన్ని పరిగణించలేదు. ఎందుచేతనంటే ఇవి ద్రవ్యాన్ని సృష్టించే సంస్థలు. ద్రవ్య నిల్వలు, ద్రవ్య సప్లయ్ చలామణిలో ఉన్న ద్రవ్యం మొత్తము. ఆ విధంగా ద్రవ్య సప్లయ్‌ని నిల్వగానూ ప్రవాహంగానూ కూడా వివరించవచ్చు. ఏదైనా ఒక కాలంలో ద్రవ్యాన్ని గురించి వివరిస్తే దానిని నిల్వలు అంటాము. కాని రెండు కాలాల మధ్య ద్రవ్యాన్ని వివరిస్తే దాన్ని ప్రవాహముగా భావిస్తాము. ఒక వస్తువు విషయంలో వస్తు నిల్వలకు, వస్తువు సప్లయ్‌కి తేడా ఎలా ఉందో ద్రవ్యం విషయంలో కూడా అదే తేడా ఉంటుంది. చలామణిలో ఉన్న ద్రవ్యం, ద్రవ్య సప్లయ్ అనగా లేదా ద్రవ్య

చలామణి అనగా ప్రజల దగ్గర నిల్వ ఉన్న ద్రవ్యము, కేంద్ర బ్యాంక్ దగ్గర వాణిజ్య బ్యాంకులు నగదు నిల్వల రూపంలో పెట్టిన ద్రవ్యం. కాని కేంద్ర బ్యాంకు దగ్గర ఉన్న ఇతర నిల్వలు ద్రవ్య సప్లయ్ దగ్గరికి రావు. ద్రవ్య సప్లయ్ అనే భావన క్రమేపీ విస్తృతమైనది.

సాంప్రదాయవాదుల ఉద్దేశ్యం ప్రకారము ద్రవ్యము వినిమయ మాధ్యంగా ఉపయోగపడును. అందుచేత ప్రజల దగ్గర ఉన్న కరెన్సీ వాణిజ్య బ్యాంక్‌ల దగ్గర డిమాండ్ డిపాజిట్లు ద్రవ్య సప్లయ్‌గా భావించిరి. ఈ మొత్తాన్ని $M_1$ గా సూచించిరి.

ద్రవ్యవేత్తల ఉద్దేశ్యం ప్రకారం ద్రవ్యం విలువల నిధి అనే ఉద్దేశ్యంతో వ్యక్తుల దగ్గర ఉన్న డాలర్లు, బ్యాంకులలో ఉన్న డాలర్ డిపాజిట్లు, ద్రవ్య సప్లయ్‌గా మిల్టన్ ఫ్రీడ్‌మెన్ వివరించెను. బ్యాంకులలో డిపాజిట్లు వడ్డీ రూపంలో కొంత ఆదాయాన్ని ఆర్జించెను. దీనిని అమెరికాలో $M_2$, గానూ, బ్రిటన్‌లోనూ, భారతదేశంలోనూ $M_3$, గానూ సూచించెదరు.

గార్లే అండ్ షా ఉద్దేశ్యంలో ద్రవ్య ప్రత్యామ్నాయాలన్ని ద్రవ్య సప్లయ్‌లోకి వస్తాయి. ఉదా: కరెన్సీ, డిమాండ్ డిపోజిట్లు, కాలపరిమితి డిపోజిట్లు, యాక్విటీ షేర్లు, యూనిట్ ట్రస్ట్ యూనిట్లు.

రెడ్‌క్లిఫ్ ద్రవ్యత్వ భావనపు ప్రకారము సమాజములో ప్రజలు ఖర్చు చేయు పద్ధతులను బట్టి ద్రవ్య సప్లయ్‌ని వివరించెను. ద్రవ్యత్వాభిరుచి అనే విస్తృత భావనలో ఇది ఒక భాగము. ప్రజల వ్యయము వస్తువుల ధరలను ప్రభావితం చేయును. అన్ని రకాల బాంక్ డిపోజిట్లు, బాంకేతర ద్రవ్య సంస్థలలో డిపోజిట్లు, సమీప ద్రవ్య ఆస్తులు, ఉన్న ఋణ అవకాశాలు.

## 5.3 భారతదేశంలో ద్రవ్య సప్లయ్

రిజర్వ్‌బ్యాంక్ ద్రవ్యత్వ విధానాన్ని బట్టి ద్రవ్య సప్లయ్ లోని అంశాలు.

(i) కరెన్సీ (C)
(ii) బాంకుల డిమాండ్ డిపాజిట్లు (DD)
(iii) కేంద్ర బ్యాంక్ ఇతర డిపాజిట్లు (OD)
(iv) తపాల ఆఫీసు పొదుపు డిపాజిట్లు
(v) బాంకుల కాలపరిమితి డిపాజిట్లు
(vi) తపాల ఆఫీసు కాలపరిమితి డిపాజిట్లు

ఈ మధ్య కాలంలో కేంద్రబ్యాంక్ నాలుగు రకాల ద్రవ్య నిల్వలను వివరించెను.

(i) $M_1$
(ii) $M_2$
(iii) $M_3$
(iv) $M_4$

$M_1$ = (a) ప్రజల దగ్గర కరెన్సీ నోట్లు, నాణాలు
+ (b) సహకార బాంకులు, వాణిజ్య బ్యాంకుల డిమాండ్ డిపాజిట్లు
+ (c) కేంద్ర బాంక్ ఇతర డిపాజిట్లు
$M_1$ సాంప్రదాయ వాదుల ద్రవ్య సప్లయ్ భావనకు సమానము

$M_2$ = (a) $M_1$ + (b) తపాల ఆఫీసుల పొదుపు బాంకులలో పొదుపు
$M_3$ = (a) $M_1$ + (b) వాణిజ్య బ్యాంకులు, సహకార బాంకులలో కాలపరిమితి డిపాజిట్లు

$M_4$ = (a) $M_3$ + (b) తపాల పొదుపు సంస్థలలో మొత్తం డిపాజిట్లు ( NSCS, మినహాయించాలి)

భారత రిజర్వ్‌బ్యాంకు రిపోర్టు ప్రకారం ప్రజలలో కోట్ల రూపాయలలో ద్రవ్య సప్లయ్

| | | 1960–61 | 1970–71 | 1977–78 |
|---|---|---|---|---|
| I. | ప్రజల దగ్గర కరెన్సీ | | | |
| | (a + b = c - d) | 2098 | 4367 | 8665 |
| a | చలామణిలో నోట్లు | 1942 | 4069 | 8559 |
| b | చలామణిలో ఉన్న రూపాయి నాణాలు | 142 | 247 | 353 |
| c | చలామణిలో ఉన్న చిన్ననాణాలు | 71 | 137 | 238 |
| d | బాంకులలో నగదు | 57 | 186 | 485 |
| II. | ప్రజల డిపాజిట్లు | | | |
| | (i) + (ii) | 770 | 2954 | 9419 |
| a | బాంకుల నికర డిమాండ్ డిపాజిట్లు | 757 | 2910 | 9349 |
| b | కేంద్ర బాంక్ ఇతర డిపాజిట్లు | 13 | 44 | 70 |
| | ప్రజల దగ్గర ద్రవ్య సప్లయ్ | 2868 | 7321 | 18084 |

## 5.4 ద్రవ్య సప్లయ్‌ను నిర్ణయించు అంశాలు

(a) ద్రవ్య ప్రాతిపదిక పరిమాణము

(b) ద్రవ్యాన్ని నిల్వ ఉంచుకోవడంలో నగదు, పరపతి రూపంలో ఉంచుకొనే సమాజము నిర్ణయాలు

(c) నగదు నిల్వల నిష్పత్తి

### 5.4.1 ద్రవ్య ప్రాతిపదిక

(a) ద్రవ్య ప్రాతిపదిక అనగా ద్రవ్య రూపంలోకాని, కేంద్రబాంక్ నిల్వల రూపంలోకాని ప్రజోపయోగానికినిధుల సరఫరా ప్రాతిపదిక మారిన అనుపాతంలోనే ద్రవ్య సప్లయ్ ప్రత్యక్షంగా మారుతుంది. అందులో భాగాలు, బంగారు నిల్వలు, కేంద్రబాంక్ లో ప్రభుత్వ భద్రతాల రూపంలో ఆస్తులు, బాండ్లు, బిలియన్ల్ మొదలైనవి, కేంద్రబాంక్ ఋణాలు. బంగారు నిల్వలను నిర్ణయించు అంశాలు.

(i) ఇదివరలో ప్రోగు చేసిన బంగారు నిల్వలు

(ii) ప్రస్తుత ఉత్పత్తి ద్వారా బంగారు నిల్వలలో పెరుగుదల

(iii) బంగారం ఎగుమతి – దిగుమతులు

కేంద్రబాంక్ లో ఉన్న ఆస్తుల నిల్వలు – నోట్లు జారీని నిర్ణయించును కేంద్రబాంక్ పెట్టుబడి, ఋణాలు పరిమితి వాణిజ్య బాంకుల నిధుల నిల్వను నిర్ణయించును.

ద్రవ్య విధానమును బట్టి పై అంశాల ప్రాముఖ్యత ఉంటుంది. ద్రవ్య ప్రమాణమున్నపుడు ద్రవ్యనిల్వలు ముఖ్యం.

పరివర్తన కాగితపు నోట్లు విధానంలో బంగారు నిల్వలకు ప్రాముఖ్యత లేదు. ప్రస్తుతము ద్రవ్య ప్రాతిపదిక కరెన్సీని బట్టి, కేంద్రబాంక్ పరపతిని బట్టి నిర్ణయమవుతుంది.

### 5.4.2 సమాజంలో ప్రజల నిర్ణయాలు

ప్రజలు వారి అలవాట్లు, అభిరుచులు ఆధారంగా నిర్ణయాలు తీసుకుందురు. ఈ నిర్ణయాపొదుపు చేయుపద్ధతి గురించి వ్యాపార విధానము గురించి వినిమయ విధానం గురించి, వ్యక్తులు తమ ఆదాయాలను బాంకులలో డిపాజిట్ చేయుట – నగదు రూపంలో దగ్గర ఉంచుకునే కన్నా బాంకులో వేస్తే అదే ద్రవ్యము ఎక్కువ విధులను నిర్వహించును. వ్యాపారస్తులు చెల్లింపులు చెక్కుల రూపంలో ఉంచే కరెన్సీ, బాంక్ ద్రవ్యము కూడా చలామణిలో ఉండి ద్రవ్య సప్లయ్ ఎక్కువ అవుతుంది. లేదా ద్రవ్య రూపంలో ఉంచే ప్రజలు ఎక్కువ ద్రవ్యాన్ని కోరతారు. వస్తు వినియమ పద్ధతి ఆచరణలో ఉంటే ద్రవ్య చలామణి తక్కువగా ఉంటుంది. యీ విధంగా ప్రజల అలవాట్లు ద్రవ్య పరిమాణాన్ని నిర్ణయిస్తాయి.

### 5.4.3 నగదు నిల్వల నిష్పత్తి

వాణిజ్య బ్యాంకులు ప్రజల డిపాజిట్లు ఆధారంగా పరపతిని సృష్టించును ఈ సందర్భంలో బాంకులు నగదు రూపంలో నిల్వ ఉంచు దానిని నగదు నిల్వలు అంటాము. నిల్వల నిష్పత్తి ఎక్కువ ఉంటే పరపతి తక్కువగా యుంటుంది. నిష్పత్తి తక్కువగా ఉంటే పరపతి ఎక్కువగా సృష్టించబడుతుంది. ఉదా॥ నగదు నిల్వల విష్పత్తి 20% అయిన 1000 డిపాజిట్లలోను 200 రూ॥ నిల్వలుగా ఉంచి 800రూ॥ డిమాండ్ డిపాజిట్ల ద్వారా ఋణాలను సృష్టిస్తాయి. 10% అయితే 900 రూ॥ ఋణాలను సృష్టిస్తాయి. అంటే నిష్పత్తి ఎక్కువుంటే ఋణాల పరిమితి తక్కువ – నిష్పత్తి తక్కువుంటే ఋణాల పరిమితి తక్కువ – నిష్పత్తి తక్కువుంటే ఋణాల పరిమితి ఎక్కువ – బాంకుల ఋణాల ద్వారా ద్రవ్య చలామణిని పెంచుటను ఈ క్రింది అంశాలు నిర్ణయిస్తాయి.

(a) బాంకుల వ్యవస్థలో ద్రవ్యము
(b) నగదు నిల్వల నిష్పత్తి
(c) విదేశీ ఋణాలు
(d) ఖాతాదారుల ఋణ అవసరాలు
(e) భద్రతా పత్రాల సరఫరా
(f) కేంద్ర బాంక్ ద్రవ్య విధానము

అందుచేత ద్రవ్య సప్లయ్ ఫలము యీ క్రింది విధంగా ఉంటుంది.

Ms = f ( l; dr, tr, i, y )
Ms = ద్రవ్య సప్లయ్
l = బాంకుల దగ్గర ఉన్న మొత్తం చట్టబద్ధమైన ద్రవ్యము
dr, tr = డిమాండ్ డిపాజిట్లు, కాలపరిమితి డిపాజిట్లు నగదు నిల్వల నిష్పత్తి.
i = వడ్డీ రేటు
y = జాతీయాదాయ స్థాయి

ప్రస్తుతము ద్రవ్య ఆధారాన్ని "హై పవర్ ద్రవ్యం"గా వ్యవహరిస్తున్నారు. హై పవర్ ద్రవ్యం అనగా ప్రజల దగ్గర కరెన్సీ మరియు వాణిజ్య బాంకుల దగ్గర నిల్వలు.

హై పవర్ ద్రవ్యము = M = m H
H = హై పవర్ ద్రవ్యము
m = ద్రవ్య గుణకము

ద్రవ్య గుణకము విలువ ప్రజలలో కరెన్సీ నిష్పత్తి, వాణిజ్య బాంకుల నగదు నిల్వల నిష్పత్తి, వాణిజ్య బ్యాంకుల అధిక నిల్వల నిష్పత్తి. ఈ నిష్పత్తిలు, తక్కువగా ఉంటే ద్రవ్య గుణకము విలువ ఎక్కువుండును. గుణకము విలువ స్థిరంగా ఉండే కేంద్రబాంక్ 'H' మార్పులు చేయుట ద్వారా ద్రవ్య సప్లయ్ని

మార్పు చేయును. యీ సందర్భంలో బాండ్లను అమ్ముట, కొనుట ద్వారా నిర్వహించును. గుణకం విలువ స్థిరంగా ఉండే విషయము కరెంటు ఖాతా నిష్పత్తి, నిల్వల నిష్పత్తి(PR and ERr) మీద ఆధారపడి ఉంటుంది.

రచన మరియు అనువాదం
– డా॥ ఎం.ఎస్.ఎస్. సోమయాజులు

## అవగాహన ప్రశ్నలు

(i) ద్రవ్య సప్లయ్
 (a) ద్రవ్య నిలవలును సూచిస్తుంది.
 (b) ద్రవ్య ప్రవాహమును సూచిస్తుంది.
 (c) ద్రవ్య నిల్వలు, ప్రవాహములను సూచిస్తుంది.
 (d) పై వీ ఏవీ కావు

(ii) ద్రవ్య చలామణి -------------------- ద్వారా సూచించబడును.

(iii) -------------------------- వీటిని ద్రవ్య సప్లయ్‌గా భావించరు.

## 5.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది వానికి 30 పంక్తులలో జవాబు వ్రాయుము.**

1. ద్రవ్య సప్లయ్‌ని నిర్ణయించు అంశాలను వివరింపుము.
2. భారతదేశంలో ద్రవ్య సప్లయ్‌లోని భాగాలను తెలుపుము.

**II. 15 పంక్తులలో జవాబు వ్రాయుము.**

1. సాంప్రదాయ వాదుల ప్రకారం ద్రవ్య సప్లయ్‌ని తెలుపుము.
2. ద్రవ్య చలామణిని నిర్ణయించు అంశాలు ఏవి?

BRAOU

●●●

# భాగం – 6 : ద్రవ్యోల్బణ సిద్ధాంతం – భారతదేశ ఉదాహరణ

విషయ క్రమం


6.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

6.1 పరిచయం

6.2 ద్రవ్యోల్బణ నిర్వచనాలు

6.3 ద్రవ్యోల్బణ రకాలు

6.4 ద్రవ్యోల్బణ కారణాలు

6.5 ద్రవ్యోల్బణ ప్రభావాలు

6.6 ద్రవ్యోల్బణాన్ని అరికట్టే పద్ధతులు

6.7 ద్రవ్యోల్బణ విరామం

6.8 ఫిలిప్స్ రేఖ

6.9 ద్రవ్యోల్బణాంతర స్తబ్దత

6.10 భారతదేశంలో ద్రవ్యోల్బణ

6.11 భారతదేశంలో ద్రవ్యోల్బణానికి కారణాలు

6.12 భారతదేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకొను చర్యలు

6.13 సారాంశం

6.14 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 6.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ద్రవ్యోల్బణ భావనను, రకాలను వివరిస్తూ, ద్రవ్యోల్బణానికి గల కారణాలను, దాని ప్రభావాలను భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఉదాహరణగా తీసుకొని వివరించడం ఈ భాగం లక్ష్యం. ఈ భాగాన్ని చదివిన తదుపరి మీరు క్రింది విషయాలను వివరించగలరు.

- ద్రవ్యోల్బణం నిర్వచనాలు, రకాలు
- ద్రవ్యోల్బణ కారణాలు,
- ద్రవ్యోల్బణ ప్రభావాలు,
- ద్రవ్యోల్బణాన్ని అరికట్టే చర్యలు,
- ద్రవ్యోల్బణానికి సంబంధించిన వివిధ భావనలు, మరియు
- భారతదేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితిని, దానిని నిరోధించుటకు తీసుకొన్న చర్యలు

## 6.1 ఉపోద్ఘాతము

ఆర్థిక పరిభాషలో ద్రవ్యోల్బణము అనేది ఒక భయంకరమైన భావన. ద్రవ్యోల్బణమనేది ప్రపంచవ్యాప్తంగా అనుభవంలో ఉన్న సమస్య. ద్రవ్యోల్బణమనేది క్రమేపి విస్తృతమయి ప్రజల జీవన సరళిని దుర్భరము చేస్తుంది. కాబట్టి అన్ని వర్గాల వారు ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలని సూచిస్తారు. సామాన్య మానవుల జీవన ప్రమాణాన్ని తగ్గించడమే కాకుండా సాంఘిక, రాజకీయ దుష్ప్రభావాలు ఉంటాయి. అందుచే దాని గురించి వివరంగా తెలుసుకొనుట అవసరము.

BRAOU

## 6.2 ద్రవ్యోల్బణ నిర్వచనలు

ద్రవ్యోల్బణము అనే భావనను ఎవరి అనుభవాన్ని బట్టి వారు నిర్వచించిరి. అట్టి అర్థము వస్తు, సేవల ధరల స్థాయి నిరంతరము పెరుగుట. దాని ఫలితము ద్రవ్యం విలువ తగ్గుట. కొన్ని ముఖ్యమైన నిర్వచనాలు.

(i) క్రౌథర్ "ధరల స్థాయి పెరుగుటవలన ద్రవ్యం విలువ తగ్గుట ద్రవ్యోల్బణము"

(ii) హాట్రే " ద్రవ్యోల్బణమునకు అధిక కరెన్సీని జారీ చేయుట "

(iii) క్రెమ్మెర్ "తక్కువ వ్యాపార సరళిలో అధిక ద్రవ్యము చలామణిలో ఉండుట"

(iv) కల్‌బోరన్ " అత్యధిక ద్రవ్యము తక్కువ వస్తువులను కొనుట"

(v) గోల్డ్ మైసర్ "అందుబాటులో పరిమితంగా ఉన్న వస్తువులను మించి ద్రవ్య చలామణి జరుగుట వలన ద్రవ్యోల్బణము సంభవించును".

కీన్స్ పూర్తి ద్రవ్యోల్బణానికి పాక్షిక ద్రవ్యోల్బణానికి తేడాను వివరించెను. దేశంలో సంపూర్ణోద్యోగిత స్థాయి సాధించే లోపల ధరల పెరుగుదలను పాక్షిక ద్రవ్యోల్బణమనెను. ధరల పెరుగుదలతోపాటు, లాభాలు, పెట్టుబడి, ఉత్పత్తి, ఉద్యోగితలు కూడా పెరుగుతాయి. సంపూర్ణోద్యోగితా స్థాయిని చేరుకున్న తర్వాత – ధరలు పెరిగినా కాని ఉత్పత్తి, ఉద్యోగితలు పెరగవు. దానిని పూర్తి ద్రవ్యోల్బణము అంటారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ధరలు పెరుగుదలను పాక్షిక ద్రవ్యోల్బణము ఆ తర్వాత పూర్తి ద్రవ్యోల్బణము సంభవించును. అన్ని నిర్వచనాల సారాంశము – ద్రవ్యోల్బణమనగా ధరలు పెరుగుదల – ద్రవ్యం విలువ తగ్గుట.

## 6.3 ద్రవ్యోల్బణ రకాలు

ద్రవ్యోల్బణమును అనేక రకాలుగా వర్గీకరించవచ్చు :

(i) ధరల పెరుగుదల రేటును బట్టి, ప్రాకేది, నడిచేది, పరుగెత్తేది మరియు వేగముగా పరుగెత్తేది.

(ii) ద్రవ్య సప్లయ్‌ని, వస్తు, సేవల ధరలను ప్రభావితం చేయు అంశాలను బట్టి, అతిశయమైన, వ్యయప్రేరితమైన, లోటు ద్రవ్యము వలన, ఎగిరేది

(iii) ఏ పరిస్థితులలో ధరలు పెరిగేది : యుద్ధకాలము, యుద్ధకాలానంతరము, శాంతియుత వాతావరణము

(iv) అవకాశాన్ని బట్టి – విస్తారమైనది ఒక్కటిగా సంభవించేది.

(v) ప్రభుత్వము చర్యలను బట్టి : బాహాటమైనది, అణగగొట్టబడినది.

(vi) లాభాప్రేరిత ద్రవ్యోల్బణము

(vii) వ్యాపార చెల్లింపుల ఆధారంగా : ఎగుమతి సమ్మృద్వత్వమైన, దిగుమతి ప్రేరిత ధరలు పెరుగుదల – కరెన్సీ సంబంధిత సంవత్సరానికి మూడు శాతం కన్నా తక్కువ ధరలు పెరుగుదల రేటుని – ప్రాకే ద్రవ్యోల్బణమంటాము ( < 3%)

సంవత్సరానికి – 3 నుంచి 4 శాతం చొప్పున ధరలు పెరిగితే నడిచే ద్రవ్యోల్బణము (3 – 4%)

సంవత్సరానికి 10% చొప్పున ధరలు పెరిగితే పరుగెత్తే ద్రవ్యోల్బణము

పంత్సరానికి 10% మించి గెంతుతు ధరలు పెరిగితే వేగవంతమైన ద్రవ్యోల్బణము. దీనినే హైపవర్ ద్రవ్యోల్బణమంటాము.

వాస్తవిక వస్తు, సేవల మించి ద్రవ్య సప్లయ్ ఉండడము వలన ధరలు పెరిగితే అతిశయమైన ద్రవ్యోల్బణము.

ఉత్పత్తి కారకాల ధరలు పెరగడం వలన ఉత్పత్తి వ్యయం పెరిగితే ధరలు పెరిగితే వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణము.

ప్రభుత్వ లోటు ద్రవ్య విధానం వలన ధరలు పెరిగితే లోటు ప్రేరిత ద్రవ్యోల్బణము ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలలో పెట్టుబడి అధికంగా ఉండి - వస్తు, సేవల ఉత్పత్తి తక్కువగా ఉంటుంది.

దేశాల మధ్య యుద్ధము వలన - వినియోగ వస్తువులను యుద్ధం అవసరాలకి తరలించడం వలన ప్రజలు వినియోగానికి వస్తువుల కొరత ఏర్పడి ధరలు పెరుగుతాయి. యుద్ధ ప్రేరిత ద్రవ్యోల్బణము.

యుద్ధానంతరము - ద్రవ్య చలామణి ఎక్కువయి - ధరలు పెరుగుతాయి. యుద్ధము తర్వాత ప్రజలలో వ్యయార్హ ఆదాయము పెరుగుతుంది. ఋణాలు తిరిగి చెల్లించడం వలన పన్నులను రద్దుచేయడం వలన వ్యయార్హ ఆదాయం పెరుగుతుంది.

ప్రభుత్వము - దీర్ఘకాలిక - మూలధన పథకాలను అమలు చేయటం వలన శాంతియుత పరిస్థితులలో కూడా ధరలు పెరుగుతాయి. దానిని శాంతియుత ద్రవ్యోల్బణ మంటాము.

ఆర్థిక వ్యవస్థ అంతట అన్ని వస్తువుల ధరలు పెరిగితే దానిని విస్తృత ద్రవ్యోల్బణమంటాము.

ఏదో ఒక వస్తువు సప్లయ్ కొరత ఏర్పడి దాని ధరలు పెరిగితే ఒక్కటిగా సంభవించే ద్రవ్యోల్బణమంటాము.

నిరాటంకముగా పెరిగే ధరల స్థాయిని ప్రభుత్వము నియంత్రణ చేయుటకు చర్యలు తీసుకోపోతే దానిని బాహాటమైన ద్రవ్యోల్బణ మంటాము.

ప్రభుత్వ చర్యల ద్వారా ధరల పెరుగుదలను అరికడితే దానిని అణచి పెట్టిన ద్రవ్యోల్బణమంటాము.

ఆచార్య బ్రహ్మానందము లాభాప్రేరిత ద్రవ్యోల్బణాన్ని ప్రతిపాదించెను. పొదుపును మించి పెట్టుబడి ఉండడము వలన లాభాలనా పేక్షించి ధరలు పెరుగుతాయి.

విదేశీ వ్యాపారములో ఎగుమతుల విలువ ఎక్కువుండి ఆ వస్తువులకు ఎగుమతి డిమాండ్ పెరిగితే - వాటి సప్లైకు అవ్యాకోచంగా ఉండే వాటి ధరలు పెరిగి - దేశంలో ధరలు పెరుగుతాయి.

దిగుమతి వస్తువుల, వస్తువులలోని భాగాల ధరలు పెరుగుట వలన దేశంలో వస్తువుల ధరలు పెరుగుతాయి దానిని దిగుమతి ధరలు పెరిగినందువలన ఏర్పడిన ద్రవ్యోల్బణమంటాము.

## 6.4 ద్రవ్యోల్బణమునకు కారణాలు

దేశంలో వస్తువుల ధరలు నిరంతరము పెరుగుతుండడానికి కారణాలను ఖచ్చితంగా గుర్తించడము కష్టము - మార్కెట్ యంత్రాంగములో సప్లయ్, డిమాండ్‌ల మధ్య అసంతులిత మున్నపుడు ధరలు మారతాయి. దీని వలన మరల డిమాండ్ సప్లయ్‌లు మారతాయి. అటువంటప్పుడు ధరలు పెరుగుదల ప్రారంభము ఎలా మొదలైందో తెలుసుకొనుట కష్టము. కాని సర్వసాధారణంగా ధరలు పెరుగుదలకు రెండు కారణాలను సూచిస్తారు. (i) డిమాండ్ పెరుగుట (ii) ఉత్పత్తి వ్యయాలు పెరుగుట. వీటిని డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణము, వ్యయప్రేరిత ద్రవ్యోల్బణము అంటారు.

### 6.4.1 డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణము

యీ సిద్ధాంతము ప్రకారము మార్కెట్‌లో వస్తు, సేవల సప్లయ్‌ని మించి డిమాండ్ పెరగటం వలన ధరలు పెరుగుతాయి. సప్లయ్‌ను మించి డిమాండ్ ఉండడానికి కారణాలు.


(i) ప్రకృతి వైపరీత్యాలు సంభవించి (వరదలు, కరువు, కాటకాలు) సప్లయ్ ఒకేసారి తగ్గవచ్చు. డిమాండ్ మారకపోయినా సప్లయ్ కన్నా ఎక్కువగా ఉండి ధరలు పెరుగుతాయి.

(ii) యుద్ధాలు సంభవించినపుడు - పౌరజీవనానికి అందుబాటులో ఉన్న వినియోగ వస్తువులు - యుద్ధ అవసరాలకు తరలించబడి - సప్లయ్ తక్కువై - ధరలు పెరుగుతాయి.

(iii) ఏకస్వామ్య పోటీ పరిస్థితులలో కృత్రిమంగా వస్తువుల కొరతను సృష్టించడం వలన ధరలు పెరుగుతాయి. అంచనా వ్యాపారము కొరతను సృష్టించడానికి కారణం అవ్వచ్చు.

(iv) ప్రభుత్వము బడ్జెట్ విధానం వలన కూడా సప్లయ్‌ను మించి డిమాండ్ పెగుగుతుంది. లోటు ద్రవ్య విధానము ద్వారా దీర్ఘకాలిక వ్యవస్థీపరమైన పథకాలను చేపట్టుట. అనుత్పాదకరంగాలలో పెట్టుబడి పెట్టుట లేదా వ్యయం చేయుట. ప్రజల ఆదాయాలు పెరిగి డిమాండ్ పెరుగుతుంది. కాని వస్తువుల సప్లయ్ పెరగదు. ధరలు పెరుగుతాయి.

ఈ క్రింది పటములో డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణమును వివరించడమైనది.





BRAOU

పై పటంలో SS సప్లయ్ రేఖ - a - b పరిమాణంలో ధర పెరుగుదలతో పాటు సప్లయ్‌కూడా పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ సంపూర్ణోద్యోగితా స్థాయి కన్నా తక్కువ ఉంటే సప్లయ్ పెరుగుతుంది. 1 - c పరిమాణం అవ్యాకోచ సప్లయ్‌ని సూచిస్తుంది. అపుడు డిమాండ్ పెరిగినపుడు సప్లయ్ పెరగకపోవడం వలన ధరలు మాత్రమే పెరుగుతాయి. డిమాండ్ రేఖ DD నుంచి, $D^1 D^1$ గాను, $D^{11} D^{11}$ గాను, మారినపుడు ధర $P^1$ $P^{11}$ గా మారుతుంది. ఒక వేళ సప్లయ్ పెరిగినా కాని డిమాండ్ పెరిగినంతగా పెరగకపోవటం మూలంగా ధరపెరుగుతుంది.

### 6.4.2 వ్యయప్రేరిత ద్రవ్యోల్బణము

యీ సిద్ధాంతము ప్రకారము ఉత్పత్తి కారకాల ధరలు పెరగడం వలన ఉత్పత్తి వ్యయం పెరిగి – ధరలు పెరుగుతాయి. సాధారణంగా వస్తువు ఉత్పత్తి వ్యయంలో 70% వేతనాలుంటాయి. శ్రామిక సంఘాల వత్తిడి వలన వేతనాలు పెరిగి – వ్యయం పెరిగి ధరలు పెరుగుతాయి. ధరలు పెరడగం వలన మరల కార్మిక సంఘాల వేతనాలను పెంచమంటాయి. యీ విధంగా వేతన – ధరలు విష వలయం సంభవిస్తుంది. ఒక వేళ దిగుమతి వస్తువుల ధర పెరిగినా కాని – ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. పరోక్ష పన్నులుపెరిగినా కాని ధరలు పెరుగుతాయి.

వ్యయప్రేరిత ద్రవ్యోల్బణాన్ని యీ క్రింది పటము ద్వారా వివరించవచ్చు.




**వాస్తవిక ఉత్పత్తి**

OY ఉత్పత్తి సంపూర్ణోద్యోగిత ఉత్పత్తి - ధరల స్థాయి P, P, $P_1$, $P_3$ కు మారుట ద్వారా ఆ స్థాయిని చేరుకోవచ్చు. DD డిమాండ్ F సమతౌల్యము P ధరల స్థాయి. సప్లయ్ రేఖ క్రమేపి $S^I$ $S^{11}$ గా పైకి జరిగింది. దీనికి కారణము ద్రవ్యవేతనాలు పెరిగి వ్యయం పెరుగుట కాని, ఏకస్వామ్యపోటి, పరిమిత స్వామ్య మార్కెట్లలో లాభాపేక్షకాని, సప్లయ్ రేఖ పైకి జరగడం వలన నూతన సమతౌల్య బిందువులు G, H లగా మారి ధరల స్థాయి $P_1$, $\dot{P}_2$, $P_3$, $P_4$, గా మారును. సర్వసాధారణంగా ద్రవ్యవేతనాలు పెరగటం వలన వ్యయం పెరిగి ధరలు పెరుగుతాయి. వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి కోశావిధానాన్ని ఉపయోగించవచ్చు. కాని వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలంటే శ్రామికులు వేతనాల పెరుగుదలకు వత్తిడి తేకూడదు. ఉద్యమదారులు లాభాలను పెంచుకోవడానికి ప్రయత్నించకూడదు.

### 16.4.3 డిమాండ్ ప్రేరిత – వ్యయప్రేరిత మిశ్రమ ద్రవ్యోల్బణము

కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తల ప్రకారము ద్రవ్యోల్బణము డిమాండ్ ప్రేరితమైనదో, వ్యయం ప్రేరితమైనదో తెలియదు. ధరల పెరుగుదల మీద రెంటి ప్రభావముంటుంది. ఒక సమయంలో డిమాండ్ పెరగడం వలన, మరొక సమయంలో వ్యయాలు పెరుగుట వలన ధరలు పెరుగుతాయి. ఒక సమయంలో రెండు కారణాలు కలిసి ఉండును.

### 16.4.4 వ్యవస్థాపరమైన ద్రవ్యోల్బణము

వ్యయం పెరుగుదల, సప్లయ్‌ను మించి డిమాండ్ పెరగడం వలన ధరలు పెరుగుట సహజము. కాని అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవస్థాపూర్వక లోపాల వలన కూడా ద్రవ్యోల్బణం ఏర్పడుతుందని మిర్డాల్, స్ట్రీటన్‌లు వివరించిరి. కొన్ని రంగాలలో కొరత వలన పరిశ్రమలు ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగించుకోలేక సప్లయ్ కొరత ఏర్పడి ధరలు పెరుగుతాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముఖ్యమైన లోపాలు.

1. మార్కెట్ అసంపూర్ణతలు
2. మూలధనం కొరత
3. ఆహారం కొరత

4. ఉద్యమిత్వలోపము
5. వ్యవస్థా మూలధనము కొరత
6. విదేశ మారకద్రవ్యము ఇబ్బందులు
7. సహజ వనరుల సరఫరాలలో ఇబ్బందులు

## 6.5 ద్రవ్యోల్బణ ప్రభావాలు

. ఆర్థిక వ్యవస్థ నంతటిని పరిగణలోకి తీసుకుంటే ద్రవ్యోల్బణము ఉత్పత్తి, పంపిణీ, విదేశ వ్యాపార చెల్లింపులు ప్రభావితం చేస్తుంది. వివిధ వర్గాల వారీగా విశ్లేషణ చేసినట్లయితే ద్రవ్యోల్బణము ఋణాలు ఇచ్చేవారిని, ఋణాలు తీసుకునే వారిని వేతనాలను ఆర్జించేవారిని స్థిరాదాయం సంపాదించేవారిని, ఈక్విటీలు ఉన్న వారిని వ్యాపారస్తులను, వ్యవసాయదారులను ద్రవ్యోల్బణము ప్రభావితం చేయును.

### 6.5.1 ఉత్పత్తి మీద ప్రభావము

కీన్స్ ఉద్దేశ్యంలో ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగిత ఉన్నప్పుడు వస్తువుల ధరలు పెరగటం వలన లాభాలు పెరిగి పెట్టుబడిదారులకు ఉత్సాహం కలిగి పెట్టుబడిని పెంచుతారు. ఫలితంగా ఉత్పత్తి ఉద్యోగిత కూడా పెరుగుతుంది. సంపూర్ణోద్యోగితా స్థాయి తరువాత పెట్టుబడి పెరిగినాకాని, ఉత్పత్తి పెరగక ధరలు మాత్రమే పెరుగును. దీనిని పూర్తి ద్రవ్యోల్బణంగా కీన్స్ వివరించెను. దీని ఫలితాలు ద్రవ్యోల్బణ ఫలితాలుగా వివరించవచ్చు.

(a) వివిధ వస్తువులు ఉత్పత్తి మధ్య అసంతులితము ఏర్పడును. ధరల యంత్రాంగము సరిగా పనిచేయదు.

(b) మూలధన కల్పన దెబ్బ తినును. ఎందుకనగా ప్రజలలో పొదుపు ప్రవృత్తి తగ్గను.

(c) ద్రవ్యోల్బణం వలన అంచనా వ్యాపారం ఎక్కువై అవసర వస్తువుల ఉత్పత్తి కూడా దెబ్బ తినును.

(d) అక్రమ నిల్వలు ద్వారా అక్రమ వ్యాపారం విస్తృతమగును.

(e) సహజవనరుల వినియోగము నిత్యావసర వస్తువుల ఉత్పత్తి నుంచి భోగవిలాస వస్తువుల ఉత్పత్తికి మారి దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో ఆందోళన పరిస్థితులు ఏర్పడును.

### 6.5.2 పంపిణీ మీద ద్రవ్యోల్బణ ప్రభావము

జాతీయాదాయము ఉత్పత్తి కారకాల మధ్య భాటకము, వేతనాలు, వడ్డీ, లాభాల రూపంలో పంపిణీ అగును. ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో ధరలు పెరగటం ద్వారా ఆదాయము ఉద్యమదారులకు ఎక్కువశాతం పంపిణీ అయ్యి ఆదాయ అసమానతలు పెరుగును. ఎందుచేతనంటే మిగిలిన ఉత్పత్తి కారకాలు ప్రతిఫలాలు అదే అనుపాతంలో పెరగవు. లాభాలు మాత్రమే పెరుగుటకు కారణము వ్యయాల పెరుగుదల కన్నా ధరల పెరుగుదల ఎక్కువగా ఉండుట.

### 6.5.3 ప్రభుత్వ కార్య కలాపాల మీద ప్రభావము

దేశంలో ధరలు నిరంతరం పెరుగుతూ ఉండటం వల్ల, ధరలు, వేతనాలు విషవలయం వల్ల ద్రవ్య వేతనాలు పెరిగి ఆర్థిక వ్యవస్థ సౌభాగ్యస్థితికి చేరినట్లు భావన కలుగును. వ్యక్తుల ద్రవ్య ఆదాయాలు పెరిగినపుడు ప్రత్యక్షపన్నుల ద్వారాను, పరోక్షపన్నుల ద్వారాను ప్రభుత్వానికి ఆదాయం పెరుగును. అంతేకాకుండా ఋణ భారం తగ్గును. ప్రభుత్వ అభివృద్ధి పథకాల మీద ఎక్కువ వ్యయం చేయవలసిన ఆవశ్యకత పెరిగినా కాని దానివల్ల వచ్చు ప్రయోజనాలు అధికంగా ఉంటాయి.

BRAOU

### 6.5.4 విదేశ వ్యాపార చెల్లింపుల మీద ద్రవ్యోల్బణ ప్రభావము

ద్రవ్యోల్బణము వ్యాపార చెల్లింపుల మీద దుష్ప్రభావాలను కల్పిస్తుంది. దేశంలో వస్తువుల ధరలు నిరంతరము పెరగుతున్నాయంటే ద్రవ్యం విలువ తగ్గుతోందని అర్థము. దేశంలో ద్రవ్యం విలువ తగ్గుతున్నప్పుడు విదేశాలనుంచి కూడా వినిమయం రేటు మార్చమని ఒత్తిడి వస్తుంది. దాని ఫలితంగా ఇతర దేశాల ఒక యూనిట్ ద్రవ్యానికి రూపాయలలో ఎక్కువగా చెల్లించవలసిన ఆవశ్యకత ఏర్పడుతుంది. అంతేకాకుండా ద్రవ్యం విలువ తగ్గటం వలన మూల్యహీనీకరణ ద్వారా ద్రవ్యం విలువను తగ్గించవలసిన అవసరం వస్తుంది.

### 6.5.5 వివిధ వర్గాలపై ద్రవ్యోల్బణ ప్రభావం

**ఋణదాతలు – ఋణ గ్రహీతలు**

ద్రవ్యోల్బణం వల్ల ఋణదాతలకు నష్టము ఋణగ్రహీతలకు లాభము ఏర్పడుతుంది. ఎందుచేతనంటే ఋణాలను ఇచ్చిన కొంతకాలానికి తిరిగి తీసుకోవటం వల్ల ద్రవ్యం విలువ తగ్గటం వల్ల ఎక్కువ విలువనిచ్చి తక్కువ విలువను తీసుకోవటం జరిగి నష్టపోవుదురు.

వేతనాలను ఆర్జించేవారు, ధరలు నిరంతరం పెరుగుతు ఉండటం వల్ల, ధరలు పెరిగినంతగా ద్రవ్యవేతనాలు పెరుగక పోవటం వల్ల వేతనాలను ఆర్జించేవారి వాస్తవిక ఆదాయం క్రమేపి తగ్గి జీవన ప్రమాణస్థాయి కూడా తగ్గుతుంది. కార్మిక సంఘాలు బలమైనవి అయితే ధరల పెరుగుదలకు సమానంగా వేతనాలను పెంచగలుగుతారు. అటువంటప్పుడు శ్రామికుల మీద దుష్ప్రభావం ఉండకపోవచ్చు. కాని కార్మిక సంఘాలు బలహీనంగా ఉంటే శ్రామికుల జీవన ప్రమాణం కూడా తగ్గుతుంది.

**స్థిరాదాయం కలవారు**

రిటైర్ అయిన ఉద్యోగస్థులు, వడ్డీని, బాటకాన్ని, ఆర్జించేవారు ద్రవ్యోల్బణం వల్ల దెబ్బతింటారు. ధరలు పెరిగి కొనుగోలు శక్తి తగ్గినా కాని వాటికి తగినంతగా పెన్షన్లను బాటకాన్ని, వడ్డీ రేటుని పెంచటం జరగదు. దానివల్ల వారి వాస్తవిక ఆదాయాలు తగ్గుతాయి.

**ఈక్విటీ షేర్లు కలవారు**

ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో ఈక్విటీ వాటాలను గలవారికి లాభాలు వస్తాయి. వాటిమీద స్థిరమైన వడ్డీ ఉండదు కాబట్టి వడ్డీ రేట్లు పెరిగి ప్రయోజనం కలుగుతుంది. కంపెనీ లాభాలు మారతాయి.

**వ్యవసాయదారుల మీద ప్రభావము**

వ్యవసాయరంగంలో భూకామందులు వ్యవసాయం చేస్తూ భూమిని కలిగిఉన్నవారు, భూమిలేని వ్యవసాయ కూలీలు మొదలగు వర్గాలు ఉంటారు. వీరిలో భూకామందులకు ప్రమోజనం కలుగుతుంది. అదే విధంగా సొంత భూమి కలిగి వ్యవసాయం చేస్తున్నవారు కూడా ప్రయోజనం పొందుతారు. వ్యవసాయరంగంలో వ్యవసాయ ఉత్పాదకాలు, కౌలు, పెరగవు కాబట్టి లాభాలు పెరుగుతాయి. ఈ విధంగా ద్రవ్యోల్బణం ఒక్కొక్క వర్గం మీద ఒక్కొక్క ప్రభావం ఉంటుంది.

## 6.6 ద్రవ్యోల్బణమును అరికట్టే పద్ధతులు

ద్రవ్యోల్బణ పరిస్థితులలో ధరలు నిరంతరము పెరగడం వలన ప్రజల జీవన ప్రమాణం క్రమేపీ తగ్గుతుంది. అదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వము మీద ప్రజలకు నమ్మకం పోయి సాంఘిక , ఆర్థిక అల్లకల్లోలాలు ఏర్పడతాయి. అందుచే ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టడానికి ప్రయత్నాలు అవసరమవుతాయి. ఈ ప్రయత్నాలు అధిక డిమాండ్‌ను తగ్గించడం ద్వారా కాని – సప్లయ్‌ను పెంచుట ద్వారా కాని జరుగును.

ఈ సందర్భంలో ద్రవ్య విధానము, కోశా విధానము ఉపయోగపడతాయి. కొన్ని ఇతర చర్యల ద్వారా కూడా ధరలను తగ్గించవచ్చు.

**A. డిమాండ్ ను తగ్గించు చర్యలు**

**6.6.1 ద్రవ్య పరమైన చర్యలు**

దేశములో వస్తువుల లభ్యతను మించి ద్రవ్య చలామణి ఎక్కువయితే ధరలు పెరుగుతాయి. కాబట్టి ద్రవ్య విధానము ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించి డిమాండ్‌ను తగ్గించి ధరలను తగ్గించుట జరుగును. ద్రవ్య విధానాన్ని కేంద్రబాంక్ నిర్వహిస్తుంది. ద్రవ్య విధానములో పరిమాణాత్మక చర్యలు, గుణాత్మక చర్యలు రెండు రకాలు – పరిమాణాత్మక చర్యలు మూడు రకాలు.

(a) బాంక్ రేటు

(b) బాండ్లను అమ్ముట, కొనుగోలు

(c) నగదు నిల్వల నిష్పత్తిలో మార్పులు

**గుణాత్మక చర్యలు**

(d) నైతికోద్బోధన

(e) మార్జిన్ లను మార్చుట

(f) పరపతి నియంత్రణ

(g) ప్రత్యక్ష చర్యలు

బాంక్ రేటు అనగా కేంద్రబాంక్ వాణిజ్య బ్యాంకులు తీసుకున్నాయి. ఋణాల మీద వసూలు చేయు వడ్డీ రేటు, కేంద్రబాంక్ వడ్డీ రేటును పెంచితే వాణిజ్య బ్యాంకులు కూడా అవి యిచ్చిన ఋణాల మీద కూడా వడ్డీ రేటును పెంచును. దాని వలన వడ్డీ రేటు భారము భరించలేక ఋణాలు తీసుకున్నవారు తిరిగి చెల్లిస్తారు. కొత్తవారు ఋణాలను తీసుకోరు. దాని ఫలితంగా ద్రవ్య చలామణి తగ్గి వస్తు సేవలకు డిమాండ్ తగ్గి ధరల స్థాయి తగ్గును.

బాండ్లను కేంద్రబాంకు అమ్మినపుడు ప్రజలకు బాండ్లు, కేంద్రబాంకుకు ద్రవ్యము లభించును. అపుడు కూడా ద్రవ్య చలామణి తగ్గి, డిమాండ్ తగ్గి, ధరలు తగ్గును. బాండ్లు, అనగా ప్రభుత్వము జారీ చేసిన ఋణాపత్రాలు.

నగదు నిల్వల నిష్పత్తి అనగా – వాణిజ్య బాంకులు వాటి డిపాజిట్లు మొత్తములో కొంత కేంద్రబాంక్ లో నగదు నిల్వలుగా ఉంచాలి. యీ నిష్పత్తిని పెంచితే వాణిజ్య బాంకులు సృష్టించే ఋణాల పరిమాణం తగ్గి ద్రవ్యసప్లయ్, డిమాండ్ తగ్గి, ధరలు తగ్గును.

ధరల పెరుగుదలను ప్రభుత్వము అరికట్టలేపుడు ద్రవ్య యూనిట్లను రద్దు చేస్తుంది. అధిక విలువ గల కరెన్సీ నోట్లను రద్దు చేయును. ఆర్థిక వ్యవస్థలో నల్లధనం ఎక్కువైనపుడు ప్రభుత్వము యీ చర్య తీసుకొనును. అంతేకాకుండా పాతకరెన్సీని రద్దుచేసి నూతన కరెన్సీని జారీ చేస్తుంది. అనేక రకాల పాత కరెన్సీ స్థానంలో ఒక కొత్త కరెన్సీని జారీ చేస్తుంది.

**6.6.2 కోశా విధానము**

ప్రభుత్వ రాబడి, ప్రభుత్వ వ్యయ విధానాలను కోశ విధానం అంటారు. కోశ విధానంలో ముఖ్యాంశాలు, పన్నులు, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుట లోటు ద్రవ్యమును తగ్గించుట, పొదుపు ప్రోత్సాహక చర్యలు, ప్రజల వినియోగవ్యయాన్ని తగ్గించుట.

పన్నులు : ప్రభుత్వము ప్రత్యక్ష పన్నులు, ఆదాయపన్ను, ఆస్తిపన్ను మొదలైనవి. కొనుగోలు శక్తిని



BRAOU

తగ్గించి, డిమాండ్‌ను తగ్గించి ధరలు తగ్గును. ఎక్సైజు, అమ్మకం పన్నుల ద్వారా వస్తువుల ధరలు పెరిగి డిమాండు తగ్గును. ధరలు తగ్గును.

**ప్రభుత్వ వ్యయము :** ప్రభుత్వము అనుత్పాదక వ్యయాన్ని తగ్గిస్తే ప్రజల ఆదాయాలు తగ్గి – వస్తువులకు డిమాండ్ తగ్గి – ధరలు తగ్గుతాయి.

**లోటు ద్రవ్యము :** అనగా ప్రభుత్వ రాబడికన్నా ప్రభుత్వ వ్యయం ఎక్కువుంటే లోటు ద్రవ్యమంటారు. లోటు ద్రవ్యాన్ని అనుత్పాదక పథకాల మీద ఖర్చు పెడితే ద్రవ్య చలామణి పెరిగి, ఉత్పత్తి పెరగక ధరలు పెరుగుతాయి. లోటు ద్రవ్యాన్ని తగ్గించడం ద్వారా కాని లేదా ఉత్పత్తిని పెంచే వ్యయం చేయుట ద్వారా ధరల స్థాయిని తగ్గించవచ్చు.

**పొదుపు ప్రోత్సాహకము :** ప్రజలు ఆదాయాన్ని వినియోగ వ్యయము, పొదుపుల మధ్య విభజించబడును. పొదుపును పెంచితే వినియోగ వ్యయము తగ్గి – ధరలు తగ్గుతాయి.

పై చర్యలకు అదనంగా ప్రభుత్వ పంపిణి, ధరల నియంత్రణ ద్వారా.

**(B) సప్లయ్‌లో మార్పులు**

సహజవనరులను అధిక డిమాండ్ గల వస్తువుల ఉత్పత్తికి ఉపయోగించుట ద్వారా ఉత్పత్తిని పెంచవచ్చు. దిగుమతి సుంకాన్ని తగ్గించడం ద్వారా నిత్యావసర వస్తువుల సరఫరాను పెంచి ధరలను తగ్గించవచ్చు. ఎగుమతి సుంకాన్ని పెంచడం ద్వారా ముడి సరుకు ఎగుమతులను నిరుత్సాహపరచి దేశంలో ఉత్పత్తి ని పెంచవచ్చు. దేశంలో పరిశ్రమలలో సంబద్ధీకరణ ద్వారా వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచవచ్చు.

## 6.7 ద్రవ్యోల్బణ విరామము

1940లో కీన్స్ రచించిన "How to pay for the war" అనే గ్రంథంలో ద్రవ్యోల్బణ విరామము అనే భావనను ఉపయోగించెను. ద్రవ్యోల్బణ విరామము అనగా – ద్రవ్యోల్బణానికి ముందు ధరల స్థాయిలో దేశంలో ఉన్న వస్తు సేవల విలువ మొత్తం కన్నా ఎక్కువగా వినియోగ వ్యయము చేయుట ద్వారా ఏర్పడిన తేడా అధిక ప్రభుత్వ వ్యయం ద్వారా ధరల స్థాయి పెరుగును. ప్రభుత్వ వ్యయము, వస్తు సేవల మొత్తాలకు తేడా ఎంత ఎక్కువగా ఉంటే ద్రవ్యోల్బణ విరామము అంత ఎక్కువగా ఉంటుంది.


ఈ క్రింది పట్టిక, పటము ద్వారా ద్రవ్యోల్బణ విరామాన్ని వివరించవచ్చు.

| | | రూపాయాల్లో |
|---|---|---|
| 1. | ప్రస్తుత ధరలల్లో స్థూల జాతీయాదాయము | 250 కో |
| 2. | పన్నులు........................................................ | 60 కో |
| 3. | వ్యయార్హ ఆదాయము ............................................ | 190 కో |
| 4. | ద్రవ్యోల్బణానికి ముందు ధరల స్థాయిలో స్థూల జాతీయోత్పత్తి | 200 కో |
| 5. | ప్రభుత్వ వ్యయము................................................... | 80 కో |
| 6. | ప్రభుత్వ వినియోగానికి అందుబాటులో ఉన్న జాతీయోత్పత్తి | 120 కో |

ద్రవ్యోల్బణ విరామము = (3-6) = 190 కో - 120 కో = 70 కో

ఒక వేళ వ్యయార్హ ఆదాయములో 190 కో॥ రూ॥లలో 20% పొదుపు చేసిన అనగా 38 కో॥ రూ॥ వస్తు సేవలకు డిమాండ్ 190 కో – 38 కో = 152 కో. అపుడు ద్రవ్యోల్బణ విరామము 32 కో॥ రూ.

ఈ క్రింది పటములో OX అక్షము మీద ఆదాయము OY అక్షము మీద ప్రభుత్వ వ్యయము సూచించడమైనది.




OX అక్షము మీద $Y_F$ సంపూర్ణోద్యోగితా స్థాయిలో ఆదాయము C = వినియోగవ్యయంలో, C+I+G, వి.వ్య. ప్రభుత్వ వ్యయము, పెట్టుబడి వ్యయాలను సూచించు రేఖా పెట్టుబడి వ్యయము కాని, ప్రభుత్వ వ్యయము పెరగడం వలన E+I-r రేఖ పైకి జరుగును. కాని, ఆదాయము పెరగదు కాబట్టి ధరలు పెరగును. E-4 పరిమాణంలో పెరుగుతాయి కాబట్టి E4 - ద్రవ్యోల్బణ విరామాన్ని సూచిస్తుంది. ఈ భావనకు గణాంక సమాచార ప్రాముఖ్యత కలదు.

## 6.8 ఫిలిప్స్ రేఖ

ఫిలిప్స్ రేఖ దేశంలో నిరుద్యోగిత రేటుకు ద్రవ్య వేతనాల రేటుకు సంబంధాన్ని వివరిస్తోంది. యునైటెడ్ కింగ్ డమ్‌లో అనుభవాన్ని బట్టి యీ భావన వాడుకలోకి వచ్చెను. దీనిని Aw ఫిలిప్స్ వివరించెను. పై రెంటి మధ్య విలోమబంధం కలదు: నిరుద్యోగితశాతం ఎక్కువుంటే ద్రవ్య వేతనాల పెరుగుదల శాతం తక్కువ. నిరుద్యోగిత శాతం తక్కువుంటే ద్రవ్య వేతనాల పెరుగుదల శాతం ఎక్కువ. ద్రవ్య **వేతనాలకు**, నిరుద్యోగితల మధ్య విలోమసంబంధం ఉండడానికి కారణాలు.

(a) శ్రామికులకు డిమాండ్ పెరిగి నిరుద్యోగిత తక్కువుంటే యాజమానులు ద్రవ్య వేతనాలను పెంచుతారు.


(b) వ్యాపారము వృద్ధి చెందుతున్నపుడు, శ్రామికులకు డిమాండ్ పెరగడం ద్వారా నిరుద్యోగిత తక్కువుంటే వేతనాలు పెరుగుతాయి.

(c) చిల్లర ధరల సూచీ మారడం వలన జీవనవ్యయస్థాయి మారి శ్రామికులు నియామకము ఉద్యోగితా పెరిగినపుడు శ్రామిక ఉత్పాదకత కూడా అదే అనుపాతంలో పెరిగితే ధరలు పెరగవు ఉద్యోగిత స్థాయి కన్నా ఉత్పాదకత తక్కువుంటే ధరలు పెరుగుతాయి.



BRAOU

ఈ క్రింది పటంలో ఫిలిప్స్ రేఖను వివరించడమైనది.




ఫిలిప్స్ రేఖ మూలబిందువు కుంభాకారంలో ఉంది. ద్రవ్య వేతనాలలో పెరుగుదల నిరుద్యోగిత రేటు తగ్గుతుంది.

ఫిలిప్స్ రేఖ స్వల్పకాలానికి మాత్రమే వర్తిస్తుందని ఒక విమర్శ కలదు.

## 6.9 ద్రవ్యోల్బణాంతర స్తబ్దత

ఆర్థిక స్తబ్దత – ద్రవ్యోల్బణము కలిసి ఉండే పరిస్థితిని ద్రవ్యోల్బణాంతర స్తబ్దత అంటాము. 1970లో యీ భావనను మొదటి సారిగా ఉపయోగించిరి. 1970లో చాలా దేశాలలో రాజకీయ ఒత్తిడి వల్ల ఉద్యోగితా స్థాయిని పెంచడానికి అభివృద్ధి కార్యక్రమాలను పెంచుట జరిగెను. ఇందుకు 1971లో విదేశీ మారకం రేట్లు అనుకూలంగా ఉండేటట్లు మార్చడం జరిగింది. అనిశ్చిత పరిస్థితుల వల్ల ఉత్పత్తి పెరగలేదు. ధరలు పెరగటం ప్రారంభమయ్యెను. వీటిని నియంత్రణ చేయడానికి ద్రవ్య విధానాలను ఉపయోగించారు. ఫలితంగా ఉత్పత్తి ఉద్యోగిత స్థాయి తగ్గాయి. ధరలు వేతనాలు నిలకడగా వున్నాయి. కార్మిక సంఘాల ఒత్తిడి వల్ల ద్రవ్య వేతనాలు పెరిగినపుడు ఉద్యమదారులు – ఉద్యోగితను తగ్గిస్తారు. ఫలితంగా ఉత్పత్తి తగ్గి ఆదాయాలు తగ్గుతాయి. వినియోగవ్యయం తగ్గుతుంది. వాస్తవిక ఆదాయంలో తరుగుదల కన్నా వినియోగవ్యయం తరుగుదల తక్కువగా ఉంటుంది. ధరలు పెరుగుతాయి. పరోక్షపుపన్నులు పెరగడం వలన కూడా ఉత్పత్తి వ్యయాలు పెరిగి ఉత్పత్తి తగ్గి – సమిష్టి సప్లయ్ తగ్గుతుంది. ద్రవ్యోల్బణాంతార స్తబ్దతనుంచి బయటపడడానికి అవసరమైన చర్యలు:

(i) ద్రవ్య వేతనాలను స్థిరంగా ఉంచుట.

(ii) పన్నుల ఆధారంగా ద్రవ్య విధానాలను అనుసరించుట.

(iii) శ్రామిక ఉత్పాదకత పెరుగుదల కన్న ద్రవ్య వేతనాలను తగ్గించడం ద్వారా – వ్యయాన్ని తగ్గించి శ్రామికులకు డిమాండ్ పెరిగేటట్లు చూచుట.

BRAOU

## 6.10. భారతదేశంలో ద్రవ్యోల్బణము

భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశము. 1947 లో స్వతంత్ర్యము వచ్చిన తర్వాత 1950 నుంచి ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ప్రయత్నం మొదలయ్యేను. అప్పటి నుంచి ధరల స్థాయి మార్పును అంచనా వెయ్యడానికి ప్రతీ 10 సంవత్సరాలకి ఆధార సంవత్సరాన్ని మారుస్తూ టోకు ధరల సూచీ ఏ విధంగా మారినది వివరించడం జరిగింది. దీని వలన 1950-51కి యిప్పటికి పోల్చుటకు అవకాశము లేకపోయినది. ధరల పెరుగుదల గురించి ప్రజలు ఆందోళన చెందకుండా ఉండడానికి యీ పద్ధతి అవలంబించారని కొంతమది భావన. కాని ప్రభుత్వము మరొక కారణం వివరించింది. ప్రతీ 10సంవత్సరాలకి టోకు ధరల సూచీలోకి ఎక్కువ వస్తువులను, ఎక్కువ జనాభాను పరిగణించుట. ఏది ఏమైనా కాని ధరల పెరుగుదల మాత్రం ఆందోళనను సృష్టించింది. ప్రభుత్వ విధానాల మీద ప్రజలకు నమ్మకము పోయే పరిస్థితి వచ్చింది.

### టోకు ధరల సూచీలో మార్పు

ధరల పెరుగుదలను వివరించడానికి సాధారణంగా టోకు ధరల సూచీని వాడిరి. అపుడపుడు చిల్లర ధరల సూచీని కూడా ఉపయోగించుట జరిగెను. భారతదేశంలో ద్రవ్యోల్బణము రెండవ ప్రణాళికాంతమున ప్రారంభమయ్యేను. మొదటి ప్రణాళిక అభివృద్ధి ప్రణాళిక కాదు. స్వాతంత్రము నాటి పరిస్థితులను రెండవ ప్రపంచయుద్ధానంతరము సంభవించిన అధిక ధరలను తగ్గించడానికి మాత్రమే రూపొందించబడింది. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యత యివ్వడం వలన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గాయి. 1949సం॥ ఆధార సం॥ముగా పరిగణిస్తే 1956 నాటికి చిల్లర ధరలు సూచి 101 నుంచి 1956లో - 96కు తగ్గినది. రెండవ ప్రణాళికా కాలంలో (55-56 నుంచి 60-61) చి॥ ధ॥ సూచి 96 నుంచి 124కు పెరిగినది. టోకు ధరల సూచి 92.5 నుంచి 124.9 కు పెరిగినది. వార్షిక పెరుగుదల రేటు 5.3 మూడవ ప్రణాళిక 61-62 నుంచి 65-66 సం॥లలో ధరల వార్షిక పెరుగుదల రేటు 6.5% టోకు ధరల సూచి (1952-53 = 100) 125.1 నుంచి 165.1 కు పెరిగినది. మూడు వార్షిక ప్రణాళికల కాలంలో వార్షిక ధరల పెరుగుదల రేటు 7-8% కు పెరిగినది. టోకు ధరల సూచీ 172కు పెరిగినది. నాల్గవ ప్రణాళికా కాలంలో 1969-70 నుంచి 1973-74 టో॥ ధ॥ సూచి 172 నుంచి 254కు పెరిగినది. వార్షిక పెరుగుదల రేటు 9% ఆ తర్వాత ధరల పెరుగుదలను అంచనా వేయుటకు భయమేసే పరిస్థితి ఏర్పడినది. 1972-73 లో బంగ్లాదేశ్ శరణార్థులు వలన ఖరీఫ్‌పంట విఫలమగుట వలన galloping ద్రవ్యోల్బణం ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడ్డాయి. మూల్య హీనీకరణ వలన దిగుమతి వస్తువుల ధరలు పెరుగుట వలన టో॥ ధ॥ సూచి 1974లో 331 కి పెరిగింది (1961-62= 100). ఈ సందర్భంలో ప్రభుత్వము కొన్ని చర్యలు తీసుకుంది. MISA ను ఉపయోగించడం వలన 1974 నుంచి ధరలు తగ్గాయి. సెప్టెంబరు 1974లో 331 అయితే మార్చి 1976 నాటికి 283 కు తగ్గెను. జనతా ప్రభుత్వకాలంలో 1977-1979 జనవరి 183 నుంచి 185 కు మాత్రమే పెరిగెను. (1970-71=100) జనవరి 1979 నుంచి జనవరి 1980 వరకు టో॥ ధ॥ సూచీ 185 నుంచి 224 కు పెరిగెను.

1970-71 ధరలలలో టో॥ ధ॥ సూచీ 218 నుంచి (79-80) 338 కు పెరిగినది (84-85). 1980-81 ధరలలో టో॥ ధ॥ సూచీ 85-86లో 125 అయితే 1989-90 నాటికి 167కు పెరిగెను.

## 6.11 భారతదేశంలో ద్రవ్యోల్బణమునకు కారణాలు ( డిమాండ్ ప్రేరిత కారణాలు)

భారతదేశంలో ధరల పెరుగుదలకు అన్ని రకాలైన కారణాలున్నాయి. వాటిలో ముఖ్యమైన వాటిని ఈ క్రింద ఉదహరించుట జరిగెను.

(i) ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యయము 1950-51లో రూ 740 కో॥ అయిన 1980-81 నాటికి ప్ర. వ్య = 37,000 కో॥ పెరిగినది. 1989-90 నాటికి 50,000 కో॥ పెరిగినది.

(ii) లోటు ద్రవ్య విధానం అవలంబించుట

మొదటి మూడు ప్రణాళికలలోను లోటు ద్రవ్యము రూ 330 కో॥ నుంచి 1,130కు॥ పెరిగెను. 1980-85 నాటికి 3,300 కో॥ ఏడవ ప్రణాళిక కాలంలో 7,000 కో॥ రూ. క్రిందటి నాలుగు సంవత్సరములలోను 10,000 కో॥ రూ పెరిగెను.

(iii) ద్రవ్య సప్లయ్ పెరగుట

$M_1$ ద్రవ్య సప్లయ్ 1970-71 లో 7,320 కో॥ రూ నుంచి 1989-90 నాటికి 81,600 కో॥ పెరిగెను. మొత్తం ద్రవ్యము ($M_3$) పరిశీలిస్తే అదేకాలంలో 10,960 కో॥ రూ నుంచి 230,310 కో॥ రూ పెరిగెను.

(iv) నల్లధనము

వ్యాపారములో ఆదాయపన్ను లెక్కలోకి రాని దానిని నల్లధనమంటాము. దీనిని వ్యవసాయ వస్తువులు. పట్టణ ప్రాంతాలలో ఆస్తులను కొనుటకు వినియోగించిరి. అంచనా వ్యాపారము ఎక్కువయ్యెను. ధరలు పెరిగెను. నల్లధనాన్ని అంచనా వేయుట కష్టము.

(v) జనాభా పెరుగుదల

దేశ జనాభా ప్రతి సంవత్సరము 15,16 మిలియన్ల చొ॥న పెరుగుతున్నది. వీరికి అవసరమైన వస్తు, సేవల మీద ప్రభుత్వము అధిక వ్యయం చేయుట వస్తువులు కొరత ఏర్పడుట - ధరలు పెరుగుదలకు కారణం.

## వ్యయ ప్రేరిత కారణాలు

(i) ఉత్పత్తి, సప్లయ్‌లలో ఒడుదుడుకులు

1964-65 - 65-66 సం॥ మధ్య ఆహారధాన్యాల ఉత్పత్తి 20% తగ్గెను. 70-71లో అధికోత్పత్తి తర్వాత 2 సంవత్సరాల్లో బాగా తగ్గిపోయినది. అదే విధంగా 78,79లో ఉత్పత్తి తగ్గినది. 1983-84లో కూడా సాధించిన అధికోత్పత్తి 87-88 నాటికి తగ్గినది. వీటికి కారణాలు విద్యుత్ ప్రసారాలు లేకుండుట, రవాణా సదుపాయాల కొరత, స్ట్రైకులు మొదలైనవి. వ్యవసాయ వస్తువుల విషయంలో అంచనా వ్యాపారము అక్రమ నిల్వలు మొదలగునవి ధరల పెరుగుదలకు కారణమయ్యెను.

(ii) పన్నులు :

కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరము వస్తువుల మీద పన్నులను పెంచుట వల్ల వ్యాపారస్తులకు అంతకు మించి ధరలను పెంచే అవకాశం ఏర్పడినది.

(iii) ప్రభుత్వ ధరల విధానము :

ప్రబభుత్వ రంగ సంస్థలు మిగిలిన పరిశ్రమలకు ముడి సరుకులను సరఫరా చేయును. అంతేకాకుండా రవాణా సదుపాయాలను కల్పించును. వీటి ధరలను పెంచినపుడు వస్తువుల ధరలు పెరుగుచున్నవి. ఉదాహరణకు రైల్వేలు, రోడ్డు, రవాణా సంస్థలు ప్రతీ కొద్ది సంవత్సరాలకి Freight చార్జీలను పెంచటం వల్ల, Steel, సిమెంట్, బొగ్గు, విద్యుశ్చక్తి, ధరలను పెంచటం వల్ల కాని వస్తువుల ధరలు పెరుగును.

(iv) నూనె ధరలో పెరుగుదల

క్రూడ్ ఆయిల్, ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరిగినందువల్ల ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడెను. 1980లో 130% ధరలు పెరిగెను. పెట్రోలియం వస్తువుల ధరలు కూడా అధికంగా పెరిగెను.

పై కారణాలే కాకుండా ప్రభుత్వ ధరల విధానం విఫలమగుట, 1973లో గోధుమ వ్యాపారాన్ని జాతీయాకరణ చేయుట ప్రభుత్వ పంపిణీ విధానం క్రిందకి అవసరమైన వస్తువులను సమీకరించలేకపోవుట, కొన్ని వస్తువులను సమీకరించుటకు సరి అయిన ధరల విధానాన్ని అవలంభించకపోవుట (పంచదార, వనస్పతి, వస్త్రాలు, సబ్బులు etc... )

BRAOU

## 6.12 భారతదేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టుటకు ప్రభుత్వము తీసుకున్న చర్యలు

ధరల విధానాన్ని, ద్రవ్యోల్బణ పరిస్థితులను నియంత్రణ చేసే బాధ్యత భారత రిజర్వ్‌బ్యాంక్‌ది. రిజర్వ్‌బ్యాంకు అవలంబించే పద్ధతుల్లో ముఖ్యమైనవి, వస్తుసేవలకు డిమాండ్‌ను తగ్గించేవి, వస్తుసేవల సప్లైని క్రమబద్ధం చేసేవి.

### 6.12.1 డిమాండ్‌పై తగ్గించే చర్యలు

1973-74 సం॥లో ద్రవ్యకోశ విధానాల ద్వారా వస్తుసేవలకు డిమాండ్ తగ్గించడానికి ప్రయత్నం జరిగెను. కోశవిధానంలోని ముఖ్యాంశాలు :

(a) 1974 జూలైలో వినియోగదార్ల వ్యయార్హ ఆదాయాన్ని తగ్గించడానికి ప్రభుత్వము 3 ఆర్డినెన్సులను జారీ చేసింది.

(b) కరువు భత్యం పెరుగుదలలో 50% న్ని ప్రావిడెంట్ ఫండ్‌లో కలుపుట, అన్ని వర్గాల వేతనాలను పెరగకుండా నియంత్రణ చేయుట.

(c) రెండు సంవత్సరాల వరకు ఈక్విటీ ప్రిఫరెన్స్ షేర్ల మీద డివిడెండ్లను చెల్లించకుండుట.

(d) సంవత్సరానికి 15,000 రూ॥ ఆదాయాన్ని మించి పన్ను చెల్లించే వారి విషయంలో నిర్బంధ డిపాజిట్ పథకాలను అమలు చేయుట.

(e) 1984లో భారతప్రభుత్వము ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి నూతన ఉద్యోగ అవకాశాలను నిలుపు చేయుట.

### 6.12.2 ద్రవ్య విధానము

(a) కేంద్రబ్యాంకు బ్యాంక్ రుణాలను నియంత్రణ చేయడానికి బ్యాంకు రేటు విధానాన్ని గుణాత్మక పరపతి నియంత్రణ చర్యలను చేపట్టినది. జూలై 74లో 7% వడ్డీ రేటు 7% నుంచి క్రమేపీ 15%కి ఆ తరువాత 22% వరకు కూడా పెంచినది.

(b) ఆరవ ప్రణాళికా కాలంలో నగదు నిల్వల నిష్పత్తిని 4 దశలలో 6% నుంచి 8%నికి పెంచినది.

(c) 7వ ప్రణాళికా కాలంలో ప్రత్యేక గుణాత్మక చర్యలను అమలు చేసినది.

### 6.12.3 సప్లై నిర్వహణ

వస్తు సేవల సప్లైని క్రమబద్ధం చేయుట ద్వారా ధరలను తగ్గించడానికి ప్రభుత్వము ఈ క్రింది చర్యలను తీసుకొనెను.

(a) నిత్యవసర వస్తువుల విషయంలో ఆహార వస్తువుల మీద అంచనా వ్యాపారము, అక్రమ నిల్వలను నియంత్రణ చేయడానికి గరిష్ఠ ధరలను నిర్ణయించెను. ఉదాహరణ వస్త్రాలు, పంచదార, వనస్పతి.

(b) ద్వంద్వ ధరల విధానాన్ని అవలంభించుట ముఖ్యమైన వస్తువుల విషయంలో (పంచదార, సిమెంట్, పేపర్) ద్వంద్వ ధరల విధానాన్ని అవలంబించెను. అనగా ఓపెన్ మార్కెట్‌లో ఒక ధర రేషన్ పద్ధతులలో ఒక ధర.

(c) ఆహార వస్తువుల సప్లైని అధికం చేయుట. దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులు సమీకరించుట. కొరత వస్తువులను దిగుమతి చేయుట.

(d) వంట నూనెల విషయంలో ఉత్పత్తి పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకొనుట.

(e) ప్రభుత్వ పంపిణీ విధానాన్ని పటిష్టం చేయుట. రేషన్ షాపులను విస్తృతపరచి సరఫరా చేసే వస్తువుల సంఖ్యను పెంచటం ద్వారా మధ్య తరగతి బడుగు వర్గాలవారికి తక్కువ ధరలకు వస్తువులను సరఫరా చేయుట.

## 6.13 సారాంశం

ద్రవ్యోల్బణమనగా ధరల స్థాయి నిరంతర పెరుగుట ధరల పెరుగుదలను టోకుధరలు, సూచీ చిల్లర ధరల సూచీ ద్వారా, తెలియపరచవచ్చు. సిద్ధాంతరీత్యా వస్తు సేవల సప్లైని మించి, డిమాండ్ ఉండుట వలన మరియు ఉత్పత్తి వ్యయాలు పెరుగుట వల్ల ధరల సూచీ పెరుగును. ధరల పెరుగుదలను నియంత్రణ చేయడానికి ద్రవ్య విధానం, కోశ విధానాలను ఉపయోగించెదరు.

భారతదేశంలో రెండవ ప్రణాళికాకాలం నుంచి తీవ్రమైన ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడినవి.సామాన్య మానవుని జీవనప్రమాణం క్రమేపి తగ్గుతూ ఉండుట వలన ప్రభుత్వం మీద నమ్మకం పోతున్నది. ప్రభుత్వము డిమాండ్‌ను తగ్గించడానికి సప్లైని పెంచడానికి అనేక చర్యలు తీసుకుంటున్నా కాని ధరలను అరికట్టలేకపోతున్నారు. ధరలు పెరుగుదలకు ముఖ్యకారణాలు జనాభా పెరుగుదల, ప్రభుత్వ వ్యయం పెరుగుదల, లోటు ద్రవ్యమును విస్తారంగా ఉపయోగించుట, ప్రకృతి వైపరీత్యాల వల్ల వ్యవసాయ రంగంలోనూ విద్యుశ్చక్తి, బొగ్గు, కొరత, రవాణా సదుపాయాలు లేకపోవుట, స్ట్రైకులు, లాకౌట్ల వల్ల పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి దెబ్బతినును. ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టడానికి ప్రభుత్వ విధానాలలో ముఖ్యమైనవి ఆదాయాల పెరుగుదలకు మించి లాభాల పంపిణీ గురించి, ఆర్డినెన్స్‌లను జారీ చేయుట, నిర్బంధ డిపాజిట్ పథకాలను అమలు చేయుట, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించుట, ప్రభుత్వ పంపిణీ విధానాన్ని పటిష్టం చేయుట, కేంద్ర బ్యాంకు బ్యాంకు రేటుని పెంచుట, గుణాత్మక చర్యలను అమలు చేయుట ప్రధానమైనవి.

రచన మరియు అనువాదము :

– డా। ఎం. ఎస్. ఎస్. సోమయాజులు

BRAOU

### అవగాహనప్రశ్నలు

1. ద్రవ్యోల్బణం అనగా అధిక ద్రవ్యము ------------------------ వస్తువులను కొనుట.
2. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో (నిరుద్యోగిత దేశాలలో) ధరల పెరుగుదలను -------- అంటారు.
3. Galloping(గెంతుతున్న) ద్రవ్యోల్బణం అనగా -------------------- ధరల పెరుగుదల.
4. ద్రవ్యోల్బణ విరామ భావనను వివరించిన శాస్త్రవేత్త -----------------------------.
5. ఫిలిప్స్ రేఖ --------------- , --------------- మధ్య సంబంధాన్ని వివరించును.

## 6.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I.** ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయుము.

1. ద్రవ్యోల్బణ కారణాలను వివరించు, డిమాండ్ ప్రేరిత వ్యయ ప్రేరిత సిద్ధాంతాలను వ్రాయుము.
2. భారతదేశంలో ద్రవ్యోల్బణం ఏర్పడటానికి కారణాలను వివరించి ప్రభుత్వం అమలు చేసిన నివారణ చర్యలు గురించి వ్రాయుము.

**II.** 15 పంక్తులలో జవాబు వ్రాయుము.

1. ద్రవ్యోల్బణ విరామము
2. ఫిలిప్స్ రేఖ
3. ద్రవ్య విధానము ద్రవ్యోల్బణము
4. ద్రవ్యోల్బణ ప్రభావాలు

●●●

# పారిభాషిక పదాలు (భాగాలు : 1 – 6)

| | | | |
|---|---|---|---|
| 1. | వస్తు వినిమయం | : | ద్రవ్య సహాయం లేకుండా వస్తువులను పరస్పరం వినిమయం చేసుకోవడం. |
| 2. | బాంకు ద్రవ్యం | : | బాంకు డిపాజిట్‌ల ఆధారంగా జారీ చేసే చెక్కులు. |
| 3. | చట్టబద్ధ ద్రవ్యం | : | కేంద్ర బాంకు, ప్రభుత్వం జారీ చేసే నోట్లు, (కరెన్సీ), నాణాలు. |
| 4. | ప్రాతినిధ్య ద్రవ్యం | : | 100% లోహపు నిల్వల ఆధారంగా జారీచేసిన ద్రవ్యం. |
| 5. | నిర్వాహిత ద్రవ్యం | : | 100% తక్కువగా వున్న లోహపు నిల్వల ఆధారంగా జారీ చేసిన ద్రవ్యం. |
| 6. | కృత్రిమ ద్రవ్యం | : | పూర్తి వ్యాకోచత్వమున్న ద్రవ్యం. |
| 7. | పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ | : | వాస్తవ మూలధనంపై ప్రైవేటు యాజమాన్యాన్ని అనుమతించే ఆర్థిక వ్యవస్థ. |
| 8. | సామ్యవాద ఆర్థిక వ్యవస్థ | : | ఆర్థిక వ్యవస్థ లోని అన్ని ఆర్థిక కార్యకలాపాలను ప్రభుత్వం నియంత్రించి, ప్రణాళికాబద్ధంగా నిర్వహించే వ్యవస్థ. |
| 9. | ద్రవ్య చలామణి వేగం | : | ఒక నిర్దిష్టసమయంలో ద్రవ్యం యూనిట్ సగటు ఉపయోగం. |
| 10. | సమతౌల్య ధర | : | డిమాండ్ చేసిన వస్తువు పరిమాణం,ఆ వస్తువు సప్లయికి సమానంగా ఉండే పరిస్థితిలో ఏర్పడే ధర. |
| 11. | సంపూర్ణోద్యోగిత | : | నిరుద్యోగిత అత్యల్పంగా ఉన్న ఆర్థిక పరిస్థితి. ఇట్లాంటి పరిస్థితిలో ఖాళీలకు మించి నిరుద్యోగులు ఉండరు. |
| 12. | ద్రవ్యత్వాభిరుచి | : | పెట్టుబడిదారులు తమ ఆస్తులను ద్రవ్యరూపంలోనే ఉంచుకోదలచిన స్థాయి. |
| 13. | జాతీయాదాయం | : | ఒక సంవత్సర కాలంలో దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం వస్తు సేవల ద్రవ్య విలువ. |
| 14. | అవ్యాకోచమైన డిమాండ్ | : | వస్తువు ధరలలోని హెచ్చు తగ్గులు డిమాండ్ చేసిన వస్తువు పరిమాణంపై ఎట్లాంటి ప్రభావం ఉండని పరిస్థితి. |
| 15. | కొనుగోలు శక్తి | : | ఒక యూనిట్ ద్రవ్యంతో కొనగల వస్తు సేవలు |
| 16. | ఉపాంత మూలధన సామర్థ్యం | : | ఒక అదనపు మూలధన యూనిట్ ఉత్పత్తి చేయగల దానికి దాన్ని ఉత్పత్తి చేయడానికి అయ్యే వ్యయానికి ఉన్న సంబంధం. |
| 17. | వేతన స్తంభన | : | ఒక నిర్దిష్ట సమయానికి వేతనాలను ఉన్న స్థాయిలోనే ఉంచడం. |
| 18. | ద్రవ్య వేతనాలు | : | ద్రవ్య రూపంలోగాని, తత్సమాన యూనిట్‌లలో గాని వేతనాలను చెల్లించడం. |
| 19. | వాస్తవిక వేతనాలు | : | వస్తు సేవల రూపంలోచెల్లించే వేతనాలు |
| 20. | కోశ విధానం | : | వినియోగదారుల డిమాండ్‌ను ప్రేరేపించడానికిగాని, అదుపు చేయడానికిగాని, ప్రభుత్వం పన్నులను పెంచడం తగ్గించడం. |

●●●

# సంప్రదింపు గ్రంథాలు (భాగాలు : 1 – 6)


1. తెలుగు అకాడమి : కరెన్సీ - బాంకింగ్ - అంతర్జాతీయ వ్యాపారం
2. KPM Sundaram : Money, Banking and International Trade
3. John M. Culbertson : Money and Banking
4. S.K. Srivastava : Monetary Economics in Theory and Practice
5. ABN Kulkarni and AB Kalkundrikar : Money, Banking Trade and Finance
6. MC Vaish : Monetary Theory
7. MC Vaish : Money, Banking and International Trade
8. K. Sanyasaiah and AV Ranganadha Chari : Money, Banking, International Trade.


•••

BRAOU

BRAOU

# ఖండం – II : బాంకింగ్

ఈ ఖండంలో క్రింది పన్నెండు భాగాలున్నాయి. అవి :


భాగం – 7 : బాంకింగ్ భావన, ప్రాధాన్యత

భాగం – 8 : వాణిజ్య బాంకులు : విధులు, నియమాలు, పరపతి సృష్టి

భాగం – 9 : భారతీయ బాంకింగ్ విధానం

భాగం – 10 : కేంద్ర బాంకింగ్ : సూత్రాలు, విధులు

భాగం – 11 : భారతీయరిజర్వు బాంకు : విధులు, పనితీరు

భాగం – 12 : ద్రవ్య విధానం : లక్ష్యాలు, సాధనాలు

భాగం – 13 : అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్రవ్య మార్కెట్

భాగం – 14 : భారత దేశంలో ద్రవ్య మార్కెట్, పెట్టుబడి మార్కెట్

భాగం – 15 : బాంకుల జాతీయకరణ – ప్రాధాన్యతా రంగాలకు అడ్వాన్సులు

భాగం – 16 : సహకార బాంకింగ్

భాగం – 17 : ప్రాంతీయ గ్రామీణ బాంకులు

భాగం – 18 : భారతీయ రిజర్వుబాంకు – వ్యవసాయ విత్త విధానం, సంస్థలు


●●●

# భాగం – 7 : బాంకింగ్ భావన, ప్రాధాన్యత / పాత్ర

## విషయ క్రమం


7.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
7.1 పరిచయం
7.2 బాంకుల పుట్టుక
7.3 భారతదేశంలో బాంకుల పుట్టుక
7.4 బాంకుల నిర్వచనం
7.5 బాంకుల పాత్ర
7.6 బాంకుల రకాలు
7.7 సారాంశం / ముగింపు
7.8 సంప్రదింపు పుస్తకాలు
7.9 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 7.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వాణిజ్య బాంకుల పుట్టుక ప్రపంచంలోని అన్ని ఆధునిక ఆర్థిక వ్యవస్థల్లో వాటి ప్రాధాన్యత, మరియు బాంకుల రకాలు మొదలగు వాటిని గురించి చర్చించడమే ఈ భాగం లక్ష్యం. ఈ భాగం చదివిన తర్వాత, మీరు

- బాంకుల పుట్టుకను, అవి ఏ విధంగా డిపాజిట్లను స్వీకరించడం, అప్పులివ్వటం ఆరంభించాయో చర్చిస్తారు.
- ఒక దేశ ఆర్థికాభివృద్ధిలో బాంకుల పాత్రను విశ్లేషిస్తారు, మరియు
- బాంకుల వివిధ రకాలను తెలుసుకొంటారు.

BRAOU

## 7.1 పరిచయం

బాంకులు ఆధునిక జీవనంలో ఒక అంతర్భాంగంగా తయారయ్యాయి. అయినా కూడా బాంకు అంటే ఏమిటి అనే ప్రశ్న ఉదయిస్తుంది? బాంకు అనగా ద్రవ్యంతో లావాదేవీలు చేయు సంస్థ. దీనిని ఒక సరస్సుతో పోల్చవచ్చు. ఒక ప్రక్కన డిపాజిట్ల రూపంలో చాలా డబ్బు ప్రవాహంలా వస్తుంది. రెండవ ప్రక్క ఈ డబ్బును అడ్వాన్సుల రూపంలోగాని అప్పుల రూపంలోగాని బయటకు పోతుంది. ప్రతి రోజు కొందరైన బాంకులకు పోయి డబ్బు జమ చేయడం కాని, తీసుకోవడం కాని చూస్తూనే ఉన్నాము. ఒక్క మాటలో చెప్పాలంటే బాంకు అనునది డబ్బు కొనుగోలు మరియు చెల్లింపుల మార్కెటు.

ప్రజల నుండి డిపాజిట్లను సేకరించి బాంకులు పనిచేయడం జరుగుతుంది. సాధరణంగా ప్రజలు తమ డబ్బును బాంకులో దాచుకొంటే చాలా భద్రంగా ఉంటుందనే నమ్మకం కల్గి ఉంటారు. ఈ నమ్మకమే వారిని తమ సంపాదనలను పొదుపురూపంలో బాంకులో దాచుకోవడానికి ప్రోత్సాహిస్తుంది. ఇదియే బాంకింగ్ వ్యవస్థకు మూలం. బాంకులు తమ వద్ద జమ అయిన డబ్బును ఇతరులకు అప్పురూపంలో ఇస్తుంది. అప్పుడు డిపాజిట్ల రూపంలో జమ అయిన ద్రవ్యానికి తక్కువ వడ్డీని చెల్లించడం, అప్పు రూపంలో ఇచ్చిన డబ్బుకు ఎక్కువ వడ్డీని వసూలు చేయడం అనునది బాంకుల యొక్క రహస్యం. ఈ విధంగా బాంకులు తమ

నిధులను వివిధ రంగాలకు విస్తరింపచేస్తూ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడడం మనం గమనిస్తూనే ఉన్నాము.

## 7.2 బాంకుల పుట్టుక

బాంకు అనే పదం జర్మన్ పదమైన 'Banc' నుంచి వచ్చింది. జర్మన్ భాషలో బాంకు అంటే జాయింట్ స్టాక్ సంస్థ అని అర్థం. ఇది బెంచ్ అనే అర్థమున్న 'banco' లేదా 'banque' అనే పదం నుంచి వచ్చిందని కొందరి నమ్మకం. గ్రీసు, రోమన్ దేశాల్లో వడ్డీ వ్యాపారులను బెంచర్స్ (Benchers) అని పిలిచేవారు. ఒక రకమైన ద్రవ్యాన్ని మరొ రకమైన ద్రవ్యంలోకి మార్చుకొనే ఉద్దేశంతో తమ నాణాలను బెంచీ మీద పెట్టుకొనేవారు కాబట్టి వాళ్ళకా పేరు సార్థకమైంది. మధ్య యుగకాలంలో బాంకింగ్ ఎక్కువ భాగం ద్రవ్యాన్ని మార్చుకోవడంతో అనుబంధమై వుండేది. వ్యాపారులు, బంగారం పనివారు, వడ్డీ వ్యాపారులు ఈనాటి బాంకరులకు పూర్వీకులని చెప్పవచ్చు. బంగారం పనివారు లెక్కించదగిన విలువైన లోహాల స్టాకులను ఉంచుకొనేవారు. 17వ శతాబ్దంలో వీరు ఇంగ్లాండ్ లో ప్రముఖులుగా తయారైనారు. ప్రాచీన, మధ్యయుగాల్లో బంగారం పనివారు ప్రజల అమూల్య లోహాల రక్షణ కోసం వారి డిపాజిట్ లను ఆకర్షించడానికి డిపాజిట్ ల మీద కొంత వడ్డీ ఇవ్వసాగారు. లాభాలు పొందడానికి ఈ డిపాజిట్ లను అప్పు ఇవ్వడం ద్వారా, అధిక వడ్డీ రేట్లు విధించేవారు. ఆ విధంగా ప్రాచీన కాలం నుంచి వ్యాపార కార్యకలాపం వుండి సమాజంలోని కొంతమంది వ్యక్తుల నిర్వహణలో కొనసాగుతూ వచ్చింది.

వేద పురాణ యుగాల్లో కూడా బాంకింగ్ కార్యకలాపాలను వైశ్యులు సాగించేవారు. ప్రాచీనకాలంలో ద్రవ్యం మార్పుతో బాటు బాంకర్ లు ప్రభుత్వానికి అప్పులు పెట్టేవారు.

అన్ని బాంకుల్లోకి ప్రాచీనమైన సంస్థ బాంక్ ఆఫ్ వెనిస్. ఇది 1157లో స్థాపితమైంది. ఆ విధంగా మొట్టమొదటి బాంకింగ్ సంస్థ ఇటలీలో ఆరంభమైంది. 1401లో బాంక్ ఆఫ్ బెర్సిలోనా, 1407లో బాంక్ ఆఫ్ జెనీవా స్థాపితమైనాయి. బాంక్ ఆఫ్ వెనిస్, బాంక్ ఆఫ్ జెనీవా 18వ శతాబ్దం చివర వరకు మాత్రమే కొనసాగాయి. 1609లో బాంక్ ఆఫ్ ఆంస్టర్ డామ్, 1609లో బాంక్ ఆఫ్ హాంబర్గ్ స్థాపితమైనాయి. ఇటలీ నుంచి ఇంగ్లాండుకు తదితర యూరప్ దేశాలకు వలస పోయిన లాంబర్డ్, ఆధునిక బాంకింగ్ ప్రణాళికాభివృద్ధికి ప్రధానకారణం. లండన్ లోని లాంబర్డ్ వీధి లాంబర్డ్ స్థిరమైన ప్రాంతాన్ని తెలియజేస్తున్నది. మొదటి ఎలిజబెత్ రాణి పరిపాలనా కాలంలో బంగారం పనివారు, వ్యాపారస్తులు, వడ్డీ వ్యాపారులు, ద్రవ్య వినియోగదారులు ప్రముఖ స్థానానికి వచ్చారు. 1640లో మొదటి ఛార్లెస్ రాజు లండన్ వ్యాపారస్తులు దాచి ఉంచిన బంగారాన్ని స్వాధీనం చేసుకోవడంతో వారు మిగులు నిధులను తమ వద్ద ఉంచుకోవడానికి భయపడ్డారు. ఆధునిక వాణిజ్య వ్యవహారాలు నిర్వహిస్తున్న బంగారం పనివారి దగ్గర ఆయా మిగులు నిధులను డిపాజిట్ చేశారు. ఛార్లెస్ -II పాలనలో బంగారం కొనే పని వాళ్ళ వ్యాపారం ఎక్కువగా దెబ్బతినింది. ఛార్లెస్ -II బంగారం పనివాళ్ళ వ్యాపారం మీద ఆంక్షలు విధించాడు. వాళ్ళ నిధులను ఖజానా (ఎక్సచెకర్)లో డిపాజిట్ చేయమని అదేశించాడు. చివరగా ఎలాంటి తిరిగి చెల్లింపు లేకుండా రాజు ఎక్సిచకర్ను మూసివేసినప్పుడు బంగారం పనివాళ్ళ వ్యాపారం పూర్తిగా నాశనమైంది. బంగారం పనివాళ్ళ పాత్రను అసంఖ్యాక ప్రయివేటు బాంకర్ లు తీసుకొన్నారు. "బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్" 1694లో ఆచరణలోకి వచ్చినా కూడా వాస్తవంగా జాయింట్ స్టాక్ వాణిజ్య బాంకు పెరుగుదల 1833 బాంకింగ్ ఆక్ట్ ఆమోదంతోనే ఆరంభమైంది. ఆ విధంగా 19వ శతాబ్దంలో ఆధునిక జాయింట్ స్టాక్ వాణిజ్య బాంకింగ్ అభివృద్ధికి వివిధ దేశాల్లో అంకురార్పణ జరిగింది.

## 7.3 భారతదేశంలో బాంకుల పుట్టుక

**భారతదేశంలో** వడ్డీ వ్యాపార వ్యవహారాల మనుగడకు మన ప్రాచీన హిందూ గ్రంథాలు విస్పుతమైన ప్రమాణాలను చూపుతున్నాయి. రామాయణ, మహాభారత కాలాల్లో కూడా ఈ వ్యవహారాలను గురించి ఎన్నో

దృష్టాంతాలు కనిపిస్తాయి. హిందూ సమాజంలోని 'వైశ్యులు' ప్రధానంగా ఈ కార్యకలాపాలకు కారణం.

12వ శతాబ్దంలోని మొగలుల కాలంలో జాతీయ వ్యాపారం, వాణిజ్యాలకు ద్రవ్యం సమకూర్చడానికి ముత్సుద్దీలు, షరాబులు బ్యాంకింగ్ కార్యకలాపాలు చేపట్టారు. 17వ శతాబ్దంలో భారతదేశంలోకి బ్రిటిష్ వ్యాపారులు రాకమునుపు దేశీయ బాంకర్ లు, వడ్డీ వ్యాపారులు బాంకర్ లుగా వ్యవహరించేవారు. ఈ దేశీయ బాంకర్ లను మహాజన్స్, సేట్స్, సాహుకార్లు, షరాబులు మొదలైన పేర్లతో పిలిచేవారు. 18వ శతాబ్దంలో మొగల్ చక్రవర్తులు నవాబులు పతనమయ్యేవరకు దేశీయ బాంకర్ లుగా బాంకింగ్ కార్యకలాపాలను ఆధీనం చేసుకోవడం ద్వారా బాగా అభివృద్ధి చెందారు. భారతదేశం లోకి విదేశ వ్యాపారులు ప్రవేశించడం ఈస్టిండియా కంపెనీ స్థాపన తరువాత దేశీయ బాంకర్ లుగా నష్టపోయారు. ఆధునిక పద్ధతుల్లో ఈస్టిండియా కంపెనీ స్థాపించిన బాంకుల నుంచి దేశీయ బాంకర్ లు తీవ్రమైన పోటీని ఎదుర్కోవలసి వచ్చింది మద్రాసు ప్రావిన్స్‌లో ప్రభుత్వ సంస్థగా 1688 లో మొట్టమొదటి బాంకు ఆచరణలోకి వచ్చింది. 1724లో బొంబాయిలో ఇంకో బాంకు స్థాపితమైంది. ఆదే పద్ధతిలో తరవాత మద్రాసులో మరొక బాంకు ప్రారంభమైంది. 18వ శతాబ్దం ప్రారంభంలో "ఏజన్సీ హౌస్" పేరుతో ఈస్టిండియా కంపెనీ ఉద్యోగులు వాణిజ్య బాంకులు ప్రారంభించడంతో ఆధునిక బాంకింగ్ వ్యాపారం పశ్చిమ పద్ధతుల్లో బాగా అభివృద్ధి చెందింది. కలకత్తా, బొంబాయిల్లో "బ్రిటిష్ ఏజెన్సీ హౌసస్" అసంఖ్యాకంగా నెలకొన్నాయి. భారతదేశంలో 1770లో బాంక్ ఆఫ్ హిందుస్థాన్ పేరుతో మొదటి బాంక్ వ్యవస్థాపితమైంది. 1788 లో కరువు, దాని ప్రభావాల వల్ల బాంకు సరిగా పనియచేయలేకపోయి 1791లో మూతపడింది. 1786లో ప్రారంభమైన బెంగాల్ బాంకు కూడా 1791లో మూతపడిపోయింది. బాంకులు, ఏజెన్సీ హౌస్‌లు కుక్కగొడుగుల్లాగా పెరిగిపోవడం వల్ల తరచు బాంకులు విఫలమవుతూ వచ్చాయి. కాబట్టి భారతదేశంలో క్రమబద్ధమైన బాంకింగ్ అభివృద్ధికి నియమనిబంధనలను క్రోడీకరించవలసిన అవసరమేర్పడింది. పర్యవసానంగా భావిలో కార్యకలాపాలను అదుపుచేయడానికి 1833లో కంపెనీల చట్టాన్ని ఆమోదించడం జరిగింది. తరవాత ఏజెన్సీ హౌసస్ వ్యవస్థ రూపుమాసింది. తరువాత ఏజెన్సీ హౌసస్ పద్ధతి నశించి, బాంకింగ్ కార్యకలాపాల్లో గొప్ప శూన్యం ఏర్పడింది.

భారతదేశంలో ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మూడు ప్రెసిడెన్సీ బాంకులు ప్రారంభమైనాయి. ఈ విధమైన బాంకులలో బాంక్ ఆఫ్ బెంగాల్ మొదటిది. ఇది 1806లో ప్రభుత్వ పెట్టుబడివాటాతో ప్రారంభమైంది. తరవాత 1840లో బాంక్ ఆఫ్ బొంబాయి, 1843లో బాంక్ ఆఫ్ మద్రాసు ప్రారంభమైనాయి. ఒక్కొక్క బాంకుకు ప్రభుత్వం 3 లక్షలు వాటా ధనంగా ఇచ్చింది.

1921లో మూడు ప్రెసిడెన్సీ బాంకులు విలీనమయ్యాయి. "ఇంపీరియల్ బాంక్ ఆఫ్ ఇండియా" ఆచరణలోకి వచ్చింది. ఇది 1955లో జాతీయమై "స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా" గా రూపొందింది. 1881లో ఆచరణలోకి వచ్చిన ఔద్ కమర్షియల్ బాంకు మొట్టమొదటి భారతీయ బాంకు. 1894లో "పంజాబ్ నేషనల్ బాంకు" 1901లో "పీపుల్స్ బాంకు" వ్యవస్థాపితాలయినాయి. 1905లోని స్వదేశీ ఉద్యమం వివిధ బాంకుల స్థాపనకు మంచి ప్రోత్సాహాన్నిచ్చింది. స్వదేశీ ఉద్యమం తరువాత వెంటనే ప్రారంభమైన బాంకులు 1906లో "బాంక్ ఆఫ్ ఇండియా", 1907లో "ఇండియన్ బాంకు" 1909లో 'బాంక్ ఆఫ్ బరోడా' 1911లో "సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా" ముఖ్యమైనవి. మొదటి ప్రపంచ యుద్ధం తరవాత చాలా బాంకులు ప్రారంభమైనాయి. కానీ నిలబడలేకపోయాయి. ఒక బాంకు విఫలం కావడంతో 5 లక్షల మూలధనం, రిజర్వులున్న ఇతర బాంకులు కూడా విఫలం కావడానికి కారణమైంది. 1945 కల్లా బాంకుల సంఖ్య 144కి పెరిగింది. 1947 లో మనకు స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారతదేశంలో 4819 బ్రాంచి కార్యాలయాలతో 648 వాణిజ్యబాంకులు పనిచేస్తుండేవి. బాంకింగ్‌ను పటుత్వంతో, క్రమబద్ధంగా శాస్త్రీయ మార్గాల్లో నడిపించడానికి 1949లో బాంకింగ్ రెగ్యులేటింగ్ ఆక్ట్ అనే పేరుతో ఒక సమగ్రమైన చట్టాన్ని ప్రవేశపెట్టింది.

## 7.4 నిర్వచనం

చట్టంలో సెక్షన్ 5, సబ్ సెక్షన్ (బి) బాంకింగ్‌ను ఇట్లా నిర్వచిస్తున్నది.

"ప్రజల డిపాజిట్ ద్రవ్యంను పెట్టుబడి పెట్టే లేదా అప్పు యిచ్చే ఉద్దేశంతోనూ, చెక్కుద్వారా, డ్రాఫ్ట్ ద్వారా, ఆజ్ఞ ద్వారా లేదా యితరత్రా ద్రవ్యాన్ని తిరిగి తీసుకోవడానికి లేదా బాంకు తిరిగి చెల్లించడానికి తెలిపిన స్వీకృతి".

పైన నిర్వచనాన్ని బట్టి బాంకులు డిపాజిట్‌లను స్వీకరించి ప్రజలకు అప్పులు మంజూరు చేస్తుందని అర్థం చేసుకోవచ్చు. బాంకింగ్ వ్యాపారం చేయడానికి సంస్థలు బాంకర్‌లుగా తప్పని సరిగా రిజిస్టర్ చేసుకోవాలి. సంస్థ పేరులో బాంక్ లేదా బాంకర్, బాంకింగ్ అనే పదం తప్పని సరిగా ఉండాలి.

## 7.5 ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య బ్యాంకుల పాత్ర

దేశ ఆర్థికాభివృద్ధి విధానంలో వాణిజ్య బాంకులు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తున్నాయి. అవి కేవలం దేశ సంపదకు గిడ్డంగులు మాత్రమే కావు. అభివృద్ధి విధానాన్ని శీఘ్రతరం చేయడానికి దేశ వనరుల రిజర్వాయర్లు కూడా, అభివృద్ధి చెందిన పారిశ్రామిక ప్రపంచ ఆర్థిక చరిత్ర, వాళ్ళ పారిశ్రామిక విప్లవానికి వాణిజ్య బాంకింగ్ ఎంతో తోడ్పడిందనే వాస్తవానికి ఎన్నో దృష్టాంతాలున్నాయి.

### 7.5.1 బాంకులు మూలధన కల్పనను ప్రమోట్ చేస్తాయి

మంచి నిర్వహణ కలిగిన బాంకింగ్ విధానం ప్రజల నుండి చిన్న మొత్తాల పొదుపును సేకరిస్తుంది. దీని ద్వారా ప్రజలలో పొదుపు చేయాలి అనే భావనను కల్గించడంతో బాటు ప్రజల వద్ద అనుపయోగంగా వున్న చిన్న మొత్తాల పొదుపు ఉత్పాదక అవసరాలకై ఉపయోగించడం జరుగుతుంది.

ఈ అనుపయోగవనరులను ఉత్పాదక రంగంలోకి తరలించడం అవుతుంది. మూలధన నిర్వహణలో పొదుపు అనునది ఒక ముఖ్యమైన అంశం. మూలధన నిర్వహణలో అత్యధిక భాగాన్ని కలిగి వుండే రెండు భావనలు పొదుపు మరియు పెట్టుబడి అత్యధిక మూలధన ఉత్పత్తి రేటు సాధించాలన్నప్పుడు వనరులను వినియోగరంగంనుండి పెట్టుబడి లేదా ఉత్పాదక రంగాలకు మళ్ళించవలసి వుంటుంది. దీనితో ప్రజల పొదుపుకు రక్షణ కల్పించడంతో బాటు బాంకులు వడ్డీ ద్వారా కొంత ఆదాయాన్ని సంపాదించడం జరుగుతుంది. అంతే గాకుండ అధిక వనరులను సమకూర్చడంతో బాటు పెట్టుబడి రేటును పెంచడం జరుగుతుంది.

### 7.5.2 బాంకులు వాణిజ్యం, వర్తకం, పరిశ్రమలను ప్రమోట్ చేస్తాయి

దేశంలో వాణజ్యం, వర్తకం, పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి బాంకులు సహాయపడుతున్నాయి.మన వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలకు జీవనాధారమైన, ద్రవ్యతుల్యమూలధనాన్ని బాంకులు సమకూరుస్తున్నాయి. దేశపు జాతీయ వాస్తవిక ఆదాయం పెరగడానికి, వర్తకులకు, పారిశ్రామికవేత్తలకు, ఉత్పత్తి దారులకు బాంకులు అప్పులు, బయానాలను మంజూరు చేస్తాయి. వాణిజ్య పారిశ్రామిక విస్తరణ ప్రోత్సాహానికి చెక్కులు ప్రామిసరి నోట్లు, వినిమయబిల్లుల మొదలైన వాటి ద్వారా బాంకులు చాలినంత పరపతిని సమకూరుస్తాయి. మన దేశ ప్రణాళికబద్ధ ఆర్థికాభివృద్ధి లక్ష్యాల కనుగుణమైన సరైన వర్తకులు, వాణిజ్యవేత్తలు, పారిశ్రామిక వేత్తలకు మాత్రమే బాంకులు పరపతి సౌకర్యాలను విస్తరిస్తాయి. సమాజ మిగులు నిధులను వాణిజ్య బాంకులు ఉత్పాదక మార్గాల్లోకి దారి మళ్ళిస్తున్నాయి. బాంకుల సహాయంతో సమాజ ఆర్థిక వనరులను అభిలషణీయమైన వాడకంతో ఉంచవచ్చు. వ్యవస్థాపకులు తమ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి బాంకు పరపతి

BRAOU

తోడ్పడుతూంది. ఉత్పత్తిలోని కొత్త పద్ధతులు, అధిక పరపతి సౌకర్యాల సహాయంతో, దేశంలోని అనుపయోగమైన వనరులను సాధ్యమైనంత అభిలషణీయమైన వినియోగంలో ఉంచవచ్చు. భారీ తరహా ఉత్పత్తి, ప్రత్యేకీకరణల వల్ల దేశపు జాతీయ వాస్తవిక ఆదాయం పెరుగుతున్నది.

### 7.5.3 బాంకులు ప్రాధాన్యం గల రంగాలలో ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తాయి

వాణిజ్య బాంకులు తమ పెట్టుబడులను ప్రాధాన్యం గల రంగాల జాబితాలో కలపడం వల్ల వ్యవసాయం, కుటీర పరిశ్రమలు స్వయం ఉపాధి కల్పన స్కీములు, ఎగుమతుల అభివృద్ధి పరిశ్రమలు వాణిజ్య బాంకుల నుంచి అధిక పరపతి సౌకర్యాలను పొందుతున్నాయి.

### 7.5.4 ప్రాంతీయ ఆర్థిక అసమానతలను తగ్గిస్తుంది

అభివృద్ధిలో ప్రాంతీయ వ్యత్యాసాలను తగ్గించడం ద్వారా బాంకులు సంతులిత ప్రాంతీయాభివృద్ధిని పెంపొందిస్తాయి. దేశంలోని వెనుక బడిన తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాలలో పెట్టుబడి నిధులను సరియైన పద్ధతిలో పంపిణీ చేయడం ద్వారా దేశం సంతులిత అభివృద్ధిని పెంపొందిస్తుంది. గ్రామీణ లేదా పట్టణ, సెమి-అర్బన్ ప్రాంతాలలో పెద్ద ఎత్తున శాఖలను స్థాపించడం ద్వారా వివిధ ప్రాంతాల ఏకరూప అభివృద్ధిని సాధించవచ్చు. ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించడమే కాకుండా, ప్రజల్లో ఉన్న ఆర్థిక అసమానతలను సైతం కొంత వరకు అనుసంధించవచ్చు. ఉదాహరణకు, రిజర్వ్‌బాంకు ఆఫ్ ఇండియా భేదాత్మకమైన వడ్డీ రేటు విధానం కింద, చిన్న తరహా వర్తకులు, మధ్య తరహా వ్యవసాయదార్లు స్వయం ఉపాధి గల ప్రజలు మొదలైన వాళ్ళకు తక్కువ వడ్డీ రేటుపై పరపతి సమకూరుస్తున్నది. వాణిజ్య బాంకులు సమకూరుస్తున్న చౌక పరపతి సహాయం ప్రజలు తమ ఆర్థిక స్థాయిని అభివృద్ధి చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తున్నది.

### 7.5.5 వడ్డీ రేట్లపై బాంకుల ప్రభావం

ఆర్థిక వ్యవస్థల్లో వడ్డీ రేటు ఆర్థిక కార్యకలాపాల మీద ప్రభావాన్ని కలిగి ఉంటుంది. అధిక వడ్డీ రేట్లు పెట్టుబడి, ఆర్థిక కార్యకలాపాలను నిరుత్సాహపరచవచ్చు. స్వల్ప వడ్డీ రేట్లు అధిక పెట్టుబడి, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించవచ్చు. సెంట్రల్ బాంక్ నియంత్రణతో వ్యవస్థీకృతమైన బాంకింగ్ వ్యవస్థ వడ్డీ రేటును మార్చడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలలో హెచ్చు తగ్గులను క్రమబద్ధం చేస్తున్నది. స్థిర ఆర్థిక పెరుగుదలను నిర్వహించడానికి, ఆర్థిక వ్యవస్థలో అధిక పెట్టుబడి ఉన్నప్పుడే బాంకులు వడ్డీ రేట్లను పెంచవచ్చు. పెట్టుబడిని ఎక్కువ చేయడానికి వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. ఆ విధంగా పొదుపు మొత్తాలు, పెట్టుబడుల మధ్య సమానత్వాన్ని కాపాడటానికి ఆర్థిక కార్యకలాపాలలో హెచ్చు తగ్గులను పోగొట్టడానికి, స్థిర అభివృద్ధిని కాపాడటానికి, బాంకులు సహాయపడుతున్నాయి.

BRAOU

### 7.5.6 బాంకులు ఋణాలను ద్రవ్యంగా మారుస్తాయి

డిస్కౌంట్ సౌకర్యాలు, అప్పులు మంజూరు చేయడం ద్వారా వాణిజ్య బాంకులు ఋణాలను ద్రవ్యంగా మారుస్తున్నాయి. ఇతరుల ఋణాలను బాంకులు కొనుగోలు చేస్తాయి. ఋణాల వినిమయంలో డిమాండ్ డిపాజిట్‌లు సృష్టింపబడతాయి. వినిమయ బిల్లులను బాంకులు డిస్కౌంట్ చేసేటప్పుడు ఇతరుల ఋణాల మీద డిపాజిట్‌లను సృష్టిస్తారు. డ్రాయర్ (బిల్లు వ్రాసిన వ్యక్తి) బిల్లును డిస్కౌంట్ చేసినప్పుడు బాంకు ద్వారా డ్రాయీ (బిల్లు గ్రహీత) ఋణం ద్రవ్యంగా మారుతుంది.

### 7.5.7 బాంకులు పరపతిని సృష్టిస్తాయి, వ్యాపారాన్ని విస్తరిస్తాయి

నిరుద్యోగ పరిస్థితుల్లో బాంకు పరపతి విస్తరణ పెట్టుబడిదారులకు కావలసిన పెట్టుబడిని సమకూర్చడంతో, ఒక దేశంలో ఉత్పత్తిని పెంచడం జరుగుతుంది. పరిపూర్ణ ఉద్యోగిత స్థితిలో బాంకు పరపతి విస్తరణ

ద్రవ్యోల్బణంపై తన ప్రభావాన్ని కలిగిస్తుంది. బ్యాంకు పరపతి తగ్గినప్పుడు ఉత్పత్తి, ఉద్యోగిత, అమ్మకాలు మరియు ధరలు తగ్గుముఖం పట్టడం గమనించవచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పరపతి విస్తరణ, ద్రవ్యరూపంలో పరిశ్రమలకు, మిగిలిన ఇతర ఉత్పాదిత రంగాలకు తరలించడంతో త్వరితగతిన ఆర్థికాభివృద్ధి సాధించడానికి తోడ్పడుతుంది.

ఆ విధంగా వాణిజ్యబ్యాంకులు, దేశ ఆర్థికాభివృద్ధి విధానంలో ప్రముఖమైన పాత్రను వహిస్తున్నాయి. ఉద్యోగావకాశాలను, ప్రజల ఆదాయాన్ని పెంచడం ద్వారా, ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేయడంలో బ్యాంకులు సహాయపడుతున్నాయి. వివిధ దేశాల్లో తమ ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను చేర్చడంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధికి అవసరమైన అత్యధిక వనరులను బాంకింగ్ రంగం పరిపూరక ఆర్థిక వనరులను సమకూరుస్తాయి.

## 7.6 బ్యాంకుల రకాలు

కాలక్రమంలో ప్రత్యేకించిన భిన్న లక్ష్యాలను నిర్వహించడం కోసం అనేకరకాలైన బ్యాంకులు ఆచరణలోకి వచ్చినాయి. అవి నిర్వహించే విధుల ఆధారంగా బ్యాంకులను భిన్న రకాలుగా వర్గీకరించడం జరిగింది.

### 7.6.1 వాణిజ్య బ్యాంకులు

ఇవి జాయింట్‌స్టాకు బ్యాంకులు. ఇవి ప్రజలనుండి భిన్న రకాల డిపాజిట్‌లను స్వీకరిస్తాయి. స్వల్పకాలిక ఋణాలను మంజూరు చేస్తాయి. డిపాజిటర్‌ల నిధులకు సెక్యూరిటీ కల్పించడం, వాళ్ళ వాటాదార్లకు లాభం చేకూర్చడమే ఈ బ్యాంకుల ప్రధానోద్దేశం. వాళ్ళ డిపాజిట్‌లు ప్రధానంగా స్వల్పకాలికం కాబట్టి వాళ్ళు దీర్ఘకాలిక ఋణాలను ఇవ్వలేరు. స్వల్ప కాలానికి, వ్యాపారం, వర్తకాలకు, రోజువారీ లావాదేవీలను నడుపుకోవడానికి ఋణాలనిస్తారు. నగదు పరపతులు, ఓవర్‌డ్రాఫ్టులు, లేదా అప్పుల రూపంలో అవి ఆర్థిక సహాయం చేయవచ్చు. వినిమయ బిల్లుల డిస్కౌంట్ ద్వారా కూడా ఈ బ్యాంకులు అవసరమైన విత్తాన్ని అందజేస్తున్నాయి.

### 7.6.2 పారిశ్రామిక బ్యాంకులు

ఈ బ్యాంకులనే పెట్టుబడి బ్యాంకులు అని అంటారు. ఇవి పరిశ్రమలకు కొన్ని దశాబ్దాల కాలపరిమితిలో దీర్ఘకాలిక ఋణాలను సమకూరుస్తాయి. దీర్ఘకాలిక ప్రాజెక్ట్‌లు, అభివృద్ధి ప్రణాళికలకు దీర్ఘకాలిక ఆర్థిక సహాయాన్నందిస్తాయి. వాటాలు, డిబెంచర్స్, జారీ చేయడం ద్వారా ఇవి నిధులను పెంచవచ్చు. ఇవి పారిశ్రామిక విత్తం సమకూర్చే పని కూడా చేపడతాయి. కొత్త సంస్థలు జారీ చేసిన వాటాలు, డిబెంచర్లు, సెక్యూరిటీలను కొనుగోలు చేయవచ్చు. చందా పూచీ సౌకర్యాలను సమకూర్చవచ్చు. వాణిజ్య బ్యాంకుల మాదిరిగా ఈ పారిశ్రామిక బ్యాంకులు అన్ని దేశాల్లో అమలులో లేవు. కొన్ని దేశాల్లో వాణిజ్య బ్యాంకులు, మిశ్రమ బాంకింగ్ వ్యవస్థతో, వాణిజ్య, పారిశ్రామిక, బాంకింగ్ రెండింటి విధులను చేపడుతున్నాయి. అవి పారిశ్రామిక సంస్థల దీర్ఘకాలిక మూలధనావసరాలను తీరుస్తాయి. అవి కొత్త పారిశ్రామిక యూనిట్లను కూడా అభివృద్ధి చేస్తాయి. ఆ బ్యాంకులు పరిశ్రమలు సమర్థవంతంగా పనిచేయడానికి ఆర్థిక సహాయం అందివ్వడమే కాకుండా, సాంకేతిక నిర్వహణ, మార్గదర్శక సూత్రాలను కూడా సమకూరుస్తాయి. అభివృద్ధి చెందిన దేశాలలో ముఖ్యంగా జర్మనీ, అమెరికా దేశాల్లో ఈ బ్యాంకులు ఎంతో ప్రాముఖ్యాన్ని పొందుతున్నాయి.

### 7.6.3 వ్యవసాయ బ్యాంకులు

వాణిజ్య బ్యాంకులు, పారిశ్రామిక బ్యాంకులు, వ్యవసాయ ఆర్థిక అవసరాలను తీర్చలేక పోతున్నాయి. వ్యవసాయానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలు రెండూ అవసరమవుతాయి. సహకార బ్యాంకులు స్వల్పకాలిక ఋణాలు సమకూరుస్తున్నాయి. భూమి తనఖా బ్యాంకులు దీర్ఘకాలిక ఋణాలను సమకూరుస్తున్నాయి.

BRAOU

వ్యవసాయదారులకు విత్తనాలు, రసాయనిక ఎరువులు, మొదలైనవి సమకూరుస్తున్నాయి. వ్యవసాయదారులకు విత్తనాలు, రసాయనిక ఎరువులు మొదలైనవి కొనుక్కోవడానికి స్వల్పకాలిక ఋణాలు అవసరము. బావులు తవ్వడం క్షేత్ర యంత్రాంగాన్ని కొనుగోలు చేయడం, శాశ్వత స్వభావం గల పరికరాలు వంటి వాటి ఏర్పాటు చేసుకోవడానికి వారికి దీర్ఘకాలిక ఋణాలు అవసరం. భూమి హామీ మీద వారికి దీర్ఘకాలిక ఋణాలను ఇస్తారు. ఈ బాంకులు ప్రధానంగా భూమి అభివృద్ధి పనులకు ఋణాలను సమకూరుస్తాయి. కాబట్టి వీటిని 'భూమి అభివృద్ధి బాంకులు" అని పిలుస్తారు. ఈ బాంకులు ప్రభుత్వం నుండి నిధులను తీసుకోవచ్చు. బాండ్లు, డిబెంచర్లు జారీ చేయడం ద్వారా అవి మూలధనాన్ని పెంచుకోవచ్చు. ఈ బాంకులు ఇండియా, జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ప్రాముఖ్యాన్ని పొందాయి.

### 7.6.4 సహకార బాంకులు

ఈ బాంకులు సభ్యులకు సులభ వాయిదాల్లో పరపతిని సప్లయి చేయడానికి రూపొందినాయి. వీటి కార్యకలాపాలలో లాభోద్దేశం ఉండదు. ఇవి వ్యవసాయదారుల నుంచి డిపాజిట్‌లను ఆకర్షిస్తాయి. వాణిజ్య బ్యాంకుల కంటే కొంచెం అధిక వడ్డీ రేట్లను ఇవ్వడం ద్వారా పొదుపును వృద్ధి చేస్తాయని అవసరమైన వ్యవసాయదారులకు, చిన్న తరహా పారిశ్రామిక యూనిట్‌లకూ ఇవి సౌకర్యాలను సమకూరుస్తాయి. భారతదేశంలో రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకార బాంకులు, జిల్లా స్థాయిలో కేంద్ర సహకార బాంకులు సహకార పరపతిని సప్లయి చేస్తున్నాయి. భారతదేశం వ్యావసాయిక విత్తం సమకూర్చడంలో సహకార బాంకులు ప్రముఖమైన భాధ్యతను వహిస్తున్నాయి. సులభ పరపతిని సప్లయి చేయడం ద్వార ఇవి వడ్డీ వ్యాపారుల చేతుల్లో నుంచి వ్యవసాయ దారులను రక్షిస్తున్నాయి.

### 7.6.5 వినిమయ బాంకులు

ఇవి దేశంలోని ఎగుమతి, దిగుమతి వర్తకానికి అవసరమైన విత్తాన్ని అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతాయి. ఈ బాంకులు ఎగుమతి దార్లనుంచి బిల్లులను కొని, దిగుమతి దార్లకు అమ్ముతారు. వినియమ బాంకులు విదేశీ వర్తకాన్ని అభివృద్ధి పరచడానికి ఈ వినిమయ బిల్లులను డిస్కౌంట్ చేస్తాయి. ఇవి వివిధ దేశాల్లో అనేక శాఖలను తెరిచి, వివిధ దేశాల వర్తకుల మధ్య విదేశీ వినియమ లావాదేవీలను పరిష్కరిస్తాయి. ఇవి సాధారణ బాంకింగ్ కార్యకలాపాలను కూడా చేపట్టవచ్చు. ఇవి తమ ఖాతాదారులకు చెల్లింపుల బట్వాడా సౌకర్యాలను, వర్తక సమాచారాన్ని సమకూరుస్తాయి. ఇటీవలి సంవత్సరాలలో వాణిజ్యబాంక్యులు తమ శాఖలను విదేశాలలో తెరవడం ద్వారా అవి కూడా ఈ క్షేత్రంలోకి ప్రవేశించినాయి.

BRAOU

### 7.6.6 సేవింగ్స్ బాంకు

ఈ బాంకులు అల్ప, మధ్య తరగతి ఆదాయవర్గం ప్రజలనుంచి చిన్న, చిన్న మొత్తాలలో పొదుపును సేకరిస్తాయి. అల్పాదాయ, మధ్య తరగతి ప్రజలను అభివృద్ధి పరచటమే ఈ బాంకుల లక్ష్యం. లేకపోతే ఈ ప్రజలు తమ ఆదాయాన్ని అనుత్పాదక ప్రయోజనాలకు ఖర్చు పెడతారు. ఈ బాంకులు చిన్న మొత్తాల డిపాజిట్‌లను స్వీకరిస్తాయి. ఉపసంహరణలను పరిమితం చేస్తాయి. ఈ బాంకులు ఈ డిపాజిట్ల మీద కనిష్ట వడ్డీని ఇస్తాయి.

### 7.6.7 సెంట్రల్ బాంకులు

దేశంలోని మొత్తం బాంకింగ్ వ్యవస్థను సెంట్రల్ బాంకు నియంత్రణ చేస్తుంది. దేశంలోని కరెన్సీ, పరపతి వ్యవస్థను ఇది నిర్వహిస్తుంది. ఇది ప్రభుత్వానికి ఏజెంట్‌గా, సలహాదారుగా పనిచేస్తుంది. ఈ బాంక్ తన కార్యకలాపాల్లో లాభోద్దేశం లేకుండా దేశాభ్యున్నతి కోసం పని చేస్తుంది.

### 7.6.8 దేశీయ బాంకులు

ఇవి అవ్యవస్థితమైన ద్రవ్యం మార్కెట్‌లో భాగమైన బాంకులు. ఇవి స్వల్పకాలిక అప్పులను సమకూర్చి వాటిపైన చాలా ఎక్కువ వడ్డీ రేట్లను విధిస్తాయి. సెక్యూరిటీల మీద అవి చిన్న వర్తకులకు,

వ్యవసాయ దారులకు, వ్యాపారస్తులకు అప్పులిస్తాయి. భారతీయ సెంట్రల్ బాంకింగ్ కమిటీ, "డిపాజిట్లను స్వీకరించే; హుండీలను నిర్వహించే లేదా ద్రవ్యాన్ని అప్పులిచ్చే వ్యక్తిగత లేదా ప్రైవేట్ సంస్థ" అని దేశీయ బాంకర్ లేదా బాంకును నిర్వచించింది. అవి దేశీయ ఖాతాల పద్ధతిని నిర్వహిస్తాయి. అవి స్థానికంగా అమలులో ఉండే పద్ధతుల్లోనే ఖాతాలను తయారుచేస్తుందే కాని, ఆడిట్ చేసిన అకౌంట్‌లను ఉంచదు.

## 7.7 సారాంశం / ముగింపు

ప్రజల పూర్తి నమ్మకాన్ని, విశ్వాసాన్ని పొందడం బాంకుల ప్రధాన కర్తవ్యం. ప్రజలు వారి డబ్బు బాంకుల్లో సురక్షితంగా ఉంటుందని భావించేటట్లు బాంకులు ప్రవర్తించాలి. వారికి అవసరమైనప్పుడు తిరిగి తీసుకొనేటట్లు వీలుండాలి. ఈ విధంగా ప్రజల్లో విశ్వాసం కల్పించినప్పుడే బాంకులు వ్యాపారాన్ని సఫలీకృతంగా నిర్వహించగలుగుతాయి. బాంకులు ఇతరుల ద్రవ్యంతో తమ వ్యాపారాన్ని నిర్వహిస్తాయి.

వాణిజ్య బాంకులు ఆర్థిక వ్యవస్థలో అనేక విధాలుగా తమ పాత్రను నిర్వహిస్తాయి. మూలధన కల్పనను, వాణిజ్యం, వర్తకం, పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి. ప్రాధాన్యత గల రంగాలలో ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తాయి. ప్రాంతియార్థిక అసమానతల తగ్గింపులో తమ వంతు పాత్రను నిర్వహిస్తాయి. బాంకులు పరపతిని సృష్టించడంద్వారా, ఋణాలను ద్రవ్యంగా మార్చడం ద్వారా వ్యాపారాన్ని విస్తరింపజేస్తాయి. ఒక దేశంలో బాంకింగ్ వ్యవస్థ అభివృద్ధి చెందినప్పుడే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి సాధించడానికి వీలు కలుగుతుందని చెప్పవచ్చు.

రచన : డా॥ మల్లయ్య

## 7.8 సంప్రదింపు పుస్తకాలు

| | | |
|---|---|---|
| 1. R.S. Sayers | : | Modern Banking, VI Edition, Chapters 142 |
| 2. S.K. B‹flsu | : | A Survey of Contemporary Banking Trends, Part II, Ch. II |
| 3. K.P.M. Sundaram | : | Money, Banking, Trade and Finance, 13th Edition, Part II, Ch. I |

## 7.9 నమూనా పరీక్షాప్రశ్నలు

I. **ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. వాణిజ్య బ్యాంకుల క్రమ పరిణామాన్ని వివరించండి.
2. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య బాంకింగ్ పాత్రను స్పష్టంగా వివరించండి.
3. బాంకుల రకాలను వివరించండి.

II. **ఈ క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. మూలధన కల్పన , వాణిజ్యం, వర్తకం, పరిశ్రమల పురోగతిలో బాంకుల పాత్ర ఏమిటి?
2. బాంకుల రకాలలో ఏ మూడింటినైనా వివరించుము.

●●●

BRAOU

# భాగం – 8 : వాణిజ్య బ్యాంకులు : విధులు, నియమాలు, పరపతి సృష్టి

విషయ క్రమం

8.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
8.1 పరిచయం
8.2 వాణిజ్య బాంకుల విధులు
8.3 బాంకింగ్ నియమాలు
8.4 వాణిజ్య బాంకుల ఆస్తి-అప్పుల పట్టీ
8.5 వాణిజ్య బాంకుల పరపతి సృష్టి
8.6 పరపతి సృష్టి విధానం
8.7 బాంకు పరపతి ప్రాముఖ్యం
8.8 సారాంశం / ముగింపు
8.9 సంప్రదింపు పుస్తకాలు
8.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 8.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

వాణాజ్య బాంకుల విధులను, నియమాలను, వాణిజ్య బాంకుల ఆస్తి అప్పుల స్వరూపాన్ని, వాటి పరపతి సృష్టి విధానాన్ని తెలుసుకోవడం ఈ భాగం లక్ష్యం. ఈ భాగం చదివిన తర్వాత, మీరు

- వాణిజ్య బాంకులు నిర్వహించే ప్రధాన విధులను తెలుపగలరు,
- వాణిజ్య బాంకుల పెట్టుబడి విధానం ఆధారపడే నియమాలను విశదపరచగలరు,
- వాణిజ్య బాంకులు ఏ విధంగా పరపతిని సృష్టించగలవో వివరించగలరు, మరియు
- వాణిజ్య బాంకుల పరపతి సృష్టి ప్రాముఖ్యాన్ని, పరపతి సృష్టిలో గల లోపాలను విశ్లేషించగలరు.

## 8.1 పరిచయం

సాధారణ ప్రజలనుండి డిపాజిట్లు సేకరించడం వాణిజ్య బ్యాంకుల యొక్క ముఖ్యమైన విధి. ప్రజలు తమ డబ్బు భద్రంగా ఉంటుందనే నమ్మకంతో బ్యాంకులలో దాచుకోవడం జరుగుతుంది. ఈ నమ్మకంతోనే బ్యాంకులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రజలనుండి తీసుకోబడిన డిపాజిట్లను అడ్వాన్స్‌లు, రుణాలుగా ఇతరులకు ఇవ్వడం వలన వాణాజ్య బ్యాంకులు తమ రెండు విధులను నిర్వర్తిస్తున్నది. ఒకేసారి అందరి డిపాజిట్ దార్లు తమ డిపాజిట్లను తీసికోకుండా చూస్తుంది. ప్రజలు తమ అవసరాలకు కావలసినంత డబ్బును తమ వద్ద ఉంచుకొని మిగిలినది బ్యాంకులలో పొదుపు చేసుకోవాలనే భావన కలిగి ఉన్నట్లే బ్యాంకులు కూడా డిపాజిట్ దార్లను తమ అవసరానికి తగినంతగా డబ్బు తీసుకోమని చెబుతూ మిగిలిన డిపాజిట్లను వివిధ తరగతులకు చెందిన ప్రజలకు వివిధ అవసరాల కొరకు అడ్వాన్సులు మరియు రుణాలుగా ఇస్తుంది. ఈ విధంగా బ్యాంకు పరపతిని సృష్టిస్తూ పొదుపుదారు మరియు అప్పుదారు మధ్యలో మధ్యవర్తిగా నిలుస్తుంది. బ్యాంకులు తమకు తాము సహాయపడటమే కాకుండా ఇతరులకు సహాయపడుతూ దేశాభివృద్ధికి తోడ్పడుతుంది.



BRAOU

## 8.2 వాణిజ్య బ్యాంకుల విధులు

వాణిజ్య బాంకులు నిర్వహించే వివిధ విధులను క్షుణ్ణంగా పరిశీలిద్దాం. ఈ విధులను స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చు.

1. అన్ని వాణిజ్యబాంకులు సాధారణంగా నిర్వహించే ప్రాథమిక విధులు, వీటిలో డిపాజిట్ లను స్వీకరించడం , అప్పులివ్వటం అనే విధులుంటాయి.

2. సహాయక విధులు : బాంకింగ్ విధానం పట్ల ప్రభుత్వ విధానాన్ని బట్టి ఇవి ఒక బాంక్ నుంచి ఇంకో బాంకుకు భిన్నంగా ఉంటాయి.

A. ప్రాథమిక విధులు

అన్ని వాణిజ్య బాంకులు కింది విధులు నిర్వహిస్తాయి.

### 8.2.1 డిపాజిట్‌ల స్వీకరణ

వాణిజ్య బాంకు వివిధ రకాల డిపాజిట్ లను ప్రజల నుంచి స్వీకరిస్తుంది. ఇది వాణిజ్యబాంకుల విధులలో చాలా ముఖ్యమైనది. డిపాజిట్ లు మూడు రకాలు.

**(a) ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు :** ఇవి ఒక ప్రత్యేక కాలం తరవాత చెల్లించాల్సిన డిపాజిట్ లు. కాలాన్ని బట్టి వడ్డీ రేటు ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ ల మీద డిపాజిట్ కాలం పెరిగే కొద్దీ వడ్డీ ఎక్కువ ఉంటుంది. ప్రత్యేకించిన కాలంలో ఈ డిపాజిట్ లను ఉపయోగించుకోవడానికి బాంకులకు స్వాతంత్ర్యం ఉంటుంది కాబట్టి ఈ డిపాజిట్ లకు నిధుల సెక్యూరిటీని సమకూర్చడంతో పాటు ఆకర్షకమైన వడ్డీ రేట్లు మంజూరు చేస్తున్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్ లను బాంకు టైమ్ లయబిలిటీలుగా కూడా అనుకోవచ్చు. సాధారణంగా నిర్దిష్ట కాల పరిమితి ముగియక ముందే ఫిక్స్‌డ్ డిపాజిట్ ల ఉపసంహరణకు బాంకులు అంగీకరించవు. అయితే కొన్ని సందర్భాలలో డిపాజిట్ లపై చెల్లించాల్సిన వడ్డీ రేటును తగ్గించి డిపాజిటర్ లు తమ డిపాజిట్ లను ఉపసంహరించుకోవడానికి బాంకులు అంగీకరిస్తాయి. బాంకుల ఫిక్స్‌డ్ డిపాజిట్ లు స్వీకరించేటప్పుడు డిపాజిటర్ లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదు జారి చేస్తారు. (ఎఫ్.డి.ఆర్ లు). డిపాజిట్ చేసిన మొత్తం, డిపాజిట్ మీద అనుమతించిన వడ్డీ రేటు పరిపక్వమయ్యే తేదీ, ఉపసంహరణ మొదలైన వాటిని రసీదులో పేర్కొంటారు. ఈ రసీదులు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ లు కావు. అందువల్ల చెక్కులు, డ్రాఫ్టులు, బిల్లుల మాదిరిగా వీటిని ఉపయోగించరాదు. ఫిక్స్‌డ్ డిపాజిట్ లున్న వ్యక్తి బాంకు ఖాతాదారుగా పరిగణింప బడడు. ఎందుకంటె అతడు కరెంటు ఖాతా లేదా సేవింగ్స్ బాంకు ఖాతాలలాగా అప్పుడప్పుడు ఖాతా లను ఆపరేట్ చేయడు కాబట్టి.

**(b) కరెంట్ అకౌంట్ డిపాజిట్‌లు :** కరెంట్ అకౌంట్ మీది డిపాజిట్ లను డిమాండ్ డిపాజిట్ లుగా పిలుస్తారు. చాలా మార్లు ఖాతాలను నిర్వహించడానికి ఖాతాదారుకు స్వేచ్ఛ ఉంటుంది. కాబట్టి ఈ డిపాజిట్ మీద బాంకర్ వడ్డీ చెల్లించడు. కోరిక మేరకు ఏ విధమైన పరిమితులు లేకుండా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి వీటిని "డిమాండ్ లయబిలిటీస్" అని కూడా అంటారు. ఈ ఖాతా నుంచి మొత్తాన్ని ఉపసంహరించడానికి సాధారణంగా చెక్కులు వాడతారు. ఎక్కువగా వ్యాపారస్థులు తమ వెంట నగదు తీసుకొని పోయే, ఉంచుకొనే నష్టభయాన్ని తొలగించుకోవడానికి ఈ సౌకర్యాన్ని వాడుకొంటారు. వాళ్ళు నగదు బదులు చెక్కులు తీసుకొంటారు. సాధారణంగా బాంకులు ఈ ఖాతాల నిర్వహణ ఖర్చుల కోసం కొంత మొత్తాన్ని అనుషంగిక చార్జీలను విధిస్తాయి.

**(c) సేవింగ్స్ డిపాజిట్‌లు :** బాంకులు డిపాజిట్ ల మీద కొన్ని పరిమితులు విధించిన డిపాజిట్ లే సేవింగ్స్ డిపాజిట్ లు. ప్రతినెలలోను నిర్ణీత సమయంలో నిర్వహించిన కనిష్ఠ నిల్వ మీద వడ్డీ లెక్కకడతారు. సాధారణంగా వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. ఈ డిపాజిట్ లు రెండు రకాలు. (i) సాధారణ సేవింగ్స్

డిపాజిట్‌ల విషయంలో ఉంచాల్సిన కనిష్ఠ నిల్వ తక్కువగా ఉంటుంది. ఉదాహరణకు మన వాణిజ్య బాంకులు దీన్ని రూ. 5/- లుగా నిర్ణయించాయి. డిపాజిటర్ చెక్కు సౌకర్యం ఉపయోగించుకోవడానికి వీలు లేదు.బాంకు ఏర్పాటు చేసిన ఉపసంహరణ ఫారాల ద్వారా ఖాతాల నుంచి ద్రవ్యాన్ని ఉపసంహరించుకోవచ్చు. (ii) స్పెషల్ సేవింగ్స్ ఖాతాల విషయంలో కనిష్ఠ నిల్వ మొత్తాన్ని ఖాతాలో ఉంచాల్సిందిగా పట్టుబడతారు. చెక్కుల ద్వారా ద్రవ్యాన్ని ఉపసంహరించుకొనే సౌకర్యం డిపాజిటర్‌కు కలిగిస్తారు.

ఈ విధమైన డిపాజిట్‌లతో పాటు కొన్ని వాణిజ్య బాంకులు త్రి డిపాజిట్‌లు, రెకరింగ్ డిపాజిట్‌లు, కిడ్డీ బాంకు డిపాజిట్‌లు మొదలైన పేర్ల మీద డిపాజిట్‌లు గ్రహించవచ్చు. రెకరింగ్ డిపాజిట్‌ల విషయంలో క్రమమైన కాల విరామాలను, నిర్ణీతమైన మొత్తాన్ని డిపాజిట్ చేస్తూ ఉండాలి. చక్రవడ్డీ రేటుతో మొత్తం సంచితమవుతుంది. నిర్ణీత కాల పరిమితి ముగిసిన వెంటనే సంచితమైన ప్రధాన మొత్తాన్ని వడ్డీతో కలిపి డిపాజిటర్‌కు చెల్లిస్తారు.

### 8.2.2 అప్పులు, బయానాలు మంజూరు చేయడం

బాంకులు తమ మిగులు నిధులను అప్పులు తీసుకొనే వారి వ్యక్తిగత పూచీ మీద, వస్తువుల హక్కు డాక్యుమెంట్ మీద, అదనపు అమ్ముడు పోయే సూచీల మీద వ్యాపారస్తులకు, వాణిజ్య వేత్తలకు అప్పులు, బయానాలు మంజూరు చేస్తారు. కొన్ని సమయాల్లో అప్పు తీసుకొనే వ్యక్తి, వ్యక్తిగత పూచీ మీదనే హామీతోగాని, హామీ లేకుండా గాని బాంకులు అప్పులిస్తాయి. అయితే ఇది అప్పు తీసుకొనే వ్యక్తి పరపతి పాత్ర మీద ఆధారపడి ఉంటుంది. బాంకులు తక్కువ వ్యవధి డిపాజిట్‌లను స్వీకరిస్తున్నందువల్ల వాటి నిధుల నుంచి ఎక్కువభాగాన్ని ఎక్కువగా తక్కువ వ్యవధికి అప్పుగా ఇస్తారు. తక్కువ వ్యవధి నిధులు కోరుతున్న వాణిజ్య వర్తకులకే ఆర్థిక సహాయం అందించడానికి వాణిజ్య బాంకులు ఆసక్తి చూపుతాయి. పైగా వర్తక వాణిజ్య వేత్తలు తక్కువ వ్యవధి అప్పులపై ఎక్కువ వడ్డీ రేట్లు ఇవ్వడానికి ఇష్టపడతారు. సాధారణంగా బాంకులు (1) ప్రత్యక్ష ఋణాలు, (2) ఓవర్‌డ్రాఫ్ట్‌లు (3) నగదు అప్పులు, (4) డిస్కౌంటింగ్ బిల్లులు, అనే నాలుగు పద్ధతుల్లో అప్పులిస్తాయి. కరెంట్ అకౌంట్ ఉన్న వ్యక్తులకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కలిగించాయి. దీనివల్ల అతనికి బాంకు కల్పించిన కొంత అవధి మేరకు తన ఖాతా మించిన మొత్తాన్ని డ్రా చేసే సౌకర్యముంటుంది. ఉపసంహరించిన మొత్తం మీదనే వడ్డీ విధిస్తారు. అంతేకాని మొత్తం ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం మీదకాదు. ఖాతాదారులు, బాంకర్‌ల మధ్య పరస్పర ఒప్పందం మీదనే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలు నిర్ణయమవుతాయి. ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యంపై ఏ విధమైన పూచీని బాంకర్‌లు పట్టుబట్టరు. నగదు పరపతి సౌకర్యంలో ఖాతాదారుకు బాండ్ల పూచీ, వాటాలు, ప్రామిసరి నోట్లు, మొదలైన వాటిమీద ప్రత్యేక అవధి మేరకు బాంకు నుంచి ద్రవ్యం తీసుకొనే అవకాశం వుంటుంది.

వాణిజ్య బ్యాంకులు అప్పులిచ్చే పద్ధతుల్లో వినియమ బిల్లు డిస్కౌంటింగ్ అనేది ఇంకో ప్రముఖమైన పద్ధతి. సాధారణంగా వినిమయ బిల్లులు లేదా హుండీల ఆధారంగా వస్తువులు అమ్ముడుపోతాయి. వీటిని వస్తువుల అమ్మకం దారు వ్రాస్తాడు. బిల్లులోని కాలపరిమితిలో చెల్లింపు షరతులను అంగీకరించిన మీదట కొనుగోలుదారు దానిపై సంతకం చేస్తాడు. (సాధారణంగా వీటి కాలపరిమితి మూడు రోజుల ఉదార వ్యవధితో 90 రోజులుగా నిర్ణయమయి వుంటుంది.) ఈ మధ్య కాలంలో అమ్మకందారు ద్రవ్యం కావాలనుకుంటే బిల్లును తన బాంకులో డిస్కౌంట్ చేయడం ద్వారా పొందుతాడు. వినిమయ బిల్లు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటుగా పనిచేస్తుంది. దీన్ని వ్యక్తి నుంచి వ్యక్తికి మార్పు చేసుకోవచ్చు. ఇది న్యాయబద్ధమైన ఋణపత్రం. ఋణగ్రస్తుడు ఋణాన్ని నిరాకరించలేడు. వినిమయ బిల్లుల ద్వారా బాంకు మాత్రమే కాకుండా వస్తువుల అమ్మకందారులు, కొనుగోలు దారులు ప్రయోజనం పొందుతున్నారు. డిస్కౌంట్ రూపంలో బాంకర్ లాభం పొందుతున్నాడు. చెల్లింపు లేకుండానే కొనుగోలుదారు వస్తువులను పొందుతున్నాడు. తన బాంకు దగ్గర బిల్లును డిస్కౌంట్ చేయడం ద్వారా అమ్మకందారు ద్రవ్యం పొందుతున్నాడు.

అప్పులిచ్చే ప్రక్రియలో వాణిజ్య బాంకులు అదనపు డిస్కౌంట్‌లను సృష్టిస్తాయి. వీటిని వ్యుత్పన్న



BRAOU

డిపాజిట్ లుగా పేర్కొంటారు. దీన్ని "వాణిజ్య బాంకుల పరపతి సృష్టి" అనే తరవాతి పాఠంలో వివరంగా చర్చిద్దాం.

**(b) సహాయక విధులు**

పైన పేర్కొన్న ప్రాథమిక విధులతో బాంకులు ఎన్నో ఇతర విధులను నిర్వహిస్తాయి.

### 8.2.3 ఏజెన్సీ సర్వీసులు

బాంకులు తమ ఖాతాదారుల ఏజెంట్లుగా కూడా వ్యవహరిస్తాయి. ఖాతాదారుల తరపున బాంకులు చెక్కులు, డ్రాఫ్టులు, బిల్లులు మొదలయిన వాటిని వసూలు చేసాయి. చెల్లిస్తాయి. ప్రత్యేక సూచనల మేరకు ఖాతాదారుల ఖాతాలను డెబిట్ చేయడం ద్వారా వాళ్ళ భీమా ప్రీమియం, వాటాలు, బాడుగలు, సెక్యూరిటీలను కొనుగోలు చేస్తాయి. అమ్ముతాయి. ఖాతాదారుల నిధులకు ఉత్పాదక రక్షిత పెట్టుబడుల మార్గాలను, పద్ధతులను గురించిన సమాచారాన్ని బాంకులు సమకూరుస్తాయి. కొన్ని సందర్భాలలో సెక్యూరిటీల కొనుగోళ్ళు, అమ్మకాల విషయంలో బాంకులు తమ ఖాతాదార్ల తరపున బ్రోకర్ లుగా కూడా వ్యవహరిస్తాయి. దీనికి బాంకులు కొంత కమీషన్ పొందుతాయి. బాంకులు తమ ఖాతాదారుల నిధులను డ్రాఫ్టులు ఉచితమైన లేదా టెలిగ్రాఫ్ బదిలీల ద్వారా ఒక చోటి నుంచి మరో చోటికి బదిలీ చేస్తాయి. కొన్ని క్లిష్టమయిన విషయాలలో బాంకులు తమ ఖాతాదారులకు సలహాలివ్వడమే కాక వాళ్ళ ట్రస్టీలుగా, నిర్వాహకులుగా, అటార్నీలుగా కూడా వ్యవహరిస్తారు. ఖాతాదారుల తరపున బాంకులు డివిడెండ్ ను, వడ్డీ వారెంట్ లను వసూలు చేసి వాళ్ళ ఖాతాల్లో జమ చేస్తాయి.

### 8.2.4 సాధారణ ప్రజా సేవలు

బాంకులు విలువైన వస్తువులను నగలు, పత్రాలు మొదలైన వాటిని సురక్షితంగా ఉంచుకోడానికి నామమాత్రం ఛార్జీతో లాకర్ ల సౌకర్యాలు సమకూరుస్తాయి. అత్యధిక రక్షణ కోసం జంట తాళ లాకర్ లను సమకూరుస్తాయి. ఆ విధంగా విలువైన వస్తువులకు బాంకులు కస్టోడియన్ గా వ్యవహరిస్తాయి. ప్రజలు తమ నిధులను ఒక చోటి నుంచి మరో చోటికి సురక్షితంగా బదిలీ చేయడానికి అనువుగా డ్రాఫ్టులు, ట్రావలర్ చెక్కులు మొదలైన వాటిని జారీ చేస్తాయి. ట్రావలర్స్ చెక్కులను ఛార్జీ లేకుండా సమకూరుస్తాయి. కొని సందర్భాలలో బాంకులు ఖాతాదారుల ఆర్థిక స్థాయి పరపతి పాత్రలకు లాగా వ్యవహరిస్తాయి. ఏదైన ఇతర ఆర్థిక సంస్థలనుంచి, లేదా పార్టీల నుంచి ప్రజలు అప్పులు తీసుకొనేటప్పుడు వాళ్ళ ఖాతాలు నిర్వహిస్తున్న బాంకరును సంప్రదిస్తారు. ఆ విధంగా వాళ్ళ పరపతి పాత్రత, ఆర్థిక స్థిరత్వాలను భావి ఋణదాతలు సరిచూసుకుంటారు. కొత్త కంపెనీలు తమ పెట్టుబడి కోసం మూలధనాన్ని సమకూర్చుకోలేక పోయినప్పుడు కంపెనీ కొత్తగా జారీ చేసే వాటాలను, సెక్యూరిటీలను కొనుగోలు చేయడం ద్వారా బంకులు చందా పూచీ సౌకర్యాన్ని కలిగించ వచ్చు. దేశంలో వ్యాపారం, వర్తకం సాధారణ ఆర్థిక పరిస్థితులను గురించి సమాచారం సేకరించి నెలసరి లేదా త్రైమాసిక పత్రికలను బాంకులు ప్రచురిస్తాయి. ఈ పత్రికలు ప్రజలకు చాలా ఉపయోగకరంగాను, సమాచారాన్ని అందించేవి గాను ఉంటాయి. బాంకులు విదేశీ ఎక్చేంజీలాగా కూడా వ్యవహరించవచ్చు. అవి విదేశీ కరెన్సీని తీసుకుని మన కరెన్సీలో చెల్లింపులు జరుపుతాయి. మనదేశ, విదేశీ వర్తకానికి బాంకులు ఆర్థిక సహాయం అందిస్తాయి. భారతీయ ఎగుమతి దారుల వినిమయ బిల్లులను డిస్కౌంట్ చేస్తాయి. విదేశీ ఎగుమతి దారులు వ్రాసిన బిల్లులను అంగీకరించడం ద్వారా భారతీయ దిగుమతి దారులకు కూడా బాంకర్ లు సహాయం అందిస్తున్నారు. వర్తకులు, వ్యాపారులు దూర ప్రాంతాలలో పరపతి సంపాదించడానికి బాంకులు పరపతి లేఖలు ఇవ్వడం ద్వారా వాళ్ళకు సహాయపడుతున్నాయి. సాధరణంగా ప్రజలకు ప్రత్యేకంగా ఖాతాదారులకు ఉపయోగకరమైన అసంఖ్యాకమైన సహాయక సేవలెన్నింటినో బాంకులు నిర్వహిస్తున్నాయి.

## 8.3. బాంకింగ్ నియమాలు

వాణిజ్య బాంకు మొత్తం మూలధనంలో వాటా మూలధనం, ఖాతాదార్ల డిపాజిట్లే ముఖ్యమైన భాగం. బాంకు సముచితంగా, వుత్పాదకంగా ఈ ధనాన్ని పెట్టుబడి పెట్టడం ద్వారా వుపయోగిస్తుంది. దీన్నే వాణిజ్య బాంకుల పెట్టుబడి విధానమని అంటారు. సమర్థుడైన బాంకర్ ఈ నిధులను పెట్టుబడి పెట్టి, డిపాజిటర్లకు చాలినంత ద్రవ్యత్వాన్ని, వాటాదార్లకు గరిష్ట లాభాలను ఒకే సమయంలో ఆర్జించి పెట్టగలడు. నిధుల పెట్టుబడికి నిర్దిష్టమైన నియమాలేవి లేవు. ఒక దేశానికి, మరొక దేశానికి ఆర్థిక పరిస్థితులు భిన్నంగా వుంటాయి. కాబట్టి అన్ని దేశాల్లోనూ ఒకే పెట్టుబడి విధానం ఉండదు. అంతేకాక ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి నిధుల ప్రవాహంలో కూడా బేధం ఉండవచ్చు. దీర్ఘకాలిక డిపాజిట్ గ్రహిస్తే, దీర్ఘకాలిక ఋణాలను మంజూరు చేయడం ద్వారా నిధులను పెట్టుబడి పెట్టవచ్చు కాబట్టి ప్రాంతీయ పరిస్థితులు కూడా పెట్టుబడి విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి. సాధరణంగా వాణిజ్య బాంకు పెట్టుబడి విధానం మీద ద్రవ్యత్వం, లాభదాయకత, సెక్యూరిటీ లనే మూడు ప్రధాన సూత్రాల ప్రభావం ఉందని మనం చెప్పవచ్చు.

### 8.3.1 సెక్యూరిటీ సూత్రం

నిధుల రక్షణ లేదా సెక్యూరిటీ అనేది చాలా ముఖ్యమైన సూత్రం. బాంకులు డిపాజిటర్ల డిపాజిట్లకు సంరక్షకులుగాను, ట్రస్టీలుగానూ వ్యవహరిస్తాయి. కాబట్టి ఏ రూపంలోనైనా వాళ్ళ అభిరుచులను కాపాడాల్సి ఉంటుంది. బాంకులు అధిక లాభాలొస్తాయనుకున్నా ప్రమాదకరమైన పెట్టుబడులను ఎంపిక చేసుకోకూడదు. ఇతరుల ద్రవ్యంతో వ్యవహరిస్తుంటాయి. కాబట్టి, బాంకులు ఋణాలు, బయానాలు మంజూరు చేయడంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. లేకపోతే ఇచ్చినవి తిరిగి రాబట్టుకోవడం సాధ్యపడకపోవచ్చు. దీర్ఘకాలంగా బాంకు నిధులు స్తంభించిపోకూడదు. కాబట్టి వాణిజ్య బాంకులు స్వల్పకాలిక సెక్యూరిటీల మీద పెట్టుబడి పెడతాయి. సెక్యూరిటీ వ్యవహరాల వల్లనే బాంకులు ప్రభావితమైతే, అవి తమ నిధులలో అధిక భాగాన్ని ఋణాలుగా ఇవ్వకపోవచ్చు. తత్ఫలితంగా అధిక లాభాలను సంపాదించలేకపోవచ్చు. దానికి విరుద్ధంగా వాణిజ్య బాంకులు పేరాశతో సెక్యూరిటీల విషయం పట్టించుకో కుండా ఎక్కువగా ఋణాలనిస్తే, అవి ఎన్నో కష్టనష్టాల నెదుర్కోవలసి ఉంటుంది. బాంకు ఒక వ్యక్తికి లేదా వ్యక్తుల సమూహానికి అధిక మొత్తాలలో అప్పులనిస్తే, వాళ్ళ సంస్థ తిరిగి చెల్లించగల స్థితిలో ఉంటే తప్ప ఆ మొత్తాలను సురక్షితంగా రాబట్టుకోవటం కష్టం కావచ్చు. కాబట్టి బాంకు ఎంత ఎక్కువ మందికి సాధ్యమైతే అంత ఎక్కువ మందికి అప్పుల నివ్వాలి. అట్లా చేయడం ద్వారా రాని బాకీల ఆదాయ నష్టాన్ని, సురక్షిత పెట్టుబడుల నుంచి వచ్చే సరైన రాబడులతో సరిపెట్టుకోవచ్చు. అదేవిధంగా బాంకులు తమ నిధులను ఒకే చోట పెట్టుబడి పెట్టకూడదు. అక్కడ ఒక వేళ వరదలు, కరువు కాటకాలు మొదలైనటువంటి ప్రకృతి సహజమైన అరిష్టాల ప్రమాదం ఏర్పడితే ఆ ప్రాంతపు ప్రజలు చెప్పరాని నష్టానికి, బాధలకు గురిఅవుతారు. ఆ ప్రాంతపు ప్రజలు బాంకు నిధులలో అధిక భాగాన్ని తీసుకొని ఉంటే, ఆ బాంకు ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి దివాలాను ఎదుర్కోవచ్చు. నిధులను వేరు పరచి, భిన్న స్థలాల్లో పెట్టుబడి పెట్టినప్పుడు ఒక చోట వచ్చే నష్టాన్ని ఇతర స్థలాల్లో వచ్చే లాభాలతో సరిపెట్టుకోవచ్చు.

### 8.3.2 ద్రవ్యత్వ సూత్రం

వాణిజ్యబాంకింగ్ పెట్టుబడి విదానాల మార్గదర్శక సూత్రాల్లో ద్రవ్యత్వం కూడా ఒక ముఖ్యమైన సూత్రం డిపాజిట్ల మీద బాంకు చెల్లించే నగదు సామార్థ్యాన్ని ద్రవ్యత్వం సూచిస్తుంది. ప్రజలనుంచి వివిధ రూపాల్లో బాంకు డిపాజిట్లను స్వీకరిస్తుంది. ఈ డిపాజిట్టులో కొంత భాగాన్ని డిపాజిట్ దార్లు నోటీస్ ఇచ్చి లేదా నోటీస్ ఇవ్వకుండా కూడా ఉపసంహరించుకోవచ్చు. కోరినప్పుడు డిపాజిటర్లకు చెల్లించినప్పుడు మాత్రమే ప్రజల విశ్వాసం బాంకర్ కు ఉంటుంది. కాబట్టి సమర్థుడైన బాంకర్ ఈ డిమాండ్ ను తీర్చడానికి సరిపోయినంత నగదును లేదా ద్రవ్యత్వపు ఆస్తులను ఉంచుకుంటాడు. ఈ ద్రవ్యత్వపు ఆస్తుల డిపాజిట్ ఉత్పత్తిని ద్రవ్యత్వపు నిష్పత్తి అంటారు. ఖాతాదార్ల క్లెయిమ్ లను, బాంకుల మధ్య క్లెయిమ్ లను తీర్చడానికి బాంకులు తమ మొత్తం

డిపాజిట్లలో కొంత శాతాన్ని ద్రవ్యరూపంలోనూ లేదా ద్రవ్యత్వపు రూపంలోనూ ఉంచుకొంటాయి. ద్రవ్యత్వపు ఆస్తులు అంటే సులభంగా నగదులోకి మార్చుకోదగిన ఆస్తులు. ఏ ఆస్తి ద్రవ్యత్వమైనా, అవసరమైన సందర్భంలో పరిపూర్ణత సిద్ధించక ముందే ఇతర బాంకులకు లేదా సెంట్రల్ బాంకుకు మార్చుకోగలిగే సౌలభ్యం మీద ఆధారపడి వుంటుంది. దీన్ని ఆస్తి బదిలీ చేయడంగా సూచిస్తారు. బాంకు ఆస్తులు ఎక్కువగా తరలింపుకు అనువుగా ఉంటే ఆ బాంకు ద్రవ్యత్వం ఎక్కువగా వుంటుంది. వాణిజ్యబాంకులు తమఆస్తులను,సెంట్రల్ బాంకుకు తరలించాలని అనుకొన్నప్పుడు సెంట్రల్ బాంకు కొన్ని నియమనిబంధనలను నిర్ణయిస్తున్నది. సాధారణంగా వాణిజ్య బాంకులు తమ నిధులను ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెడతారు. ఇట్లా చేయడం వల్ల ఎప్పుడైనా నగదుకు తీవ్రమైన ఒత్తిడి ఎదురైనప్పుడు బాంకులు ప్రభుత్వ సెక్యూరిటీలను మార్కెట్ లో సులభంగా అమ్మి నగదు సంపాదించుకోగలవు. సులభంగా అమ్మగలిగే సెక్యూరిటీలు లేదా డిబెంచర్ల మీద బాంకు నిధుల పెట్టుబడి, వాణిజ్య బాంకుల ద్రవ్యత్వాన్ని పెంచుతాయి. అవసరమైన సందర్భంలో బాంకు సెక్యూరిటీని అమ్మి ఏ విధమైన నష్టం లేకుండా ద్రవ్యాన్ని రాబట్టుకుంటుంది. వాణిజ్యబాంకులు అధిక ద్రవ్యత్వపు శాతాన్ని నిర్వహిస్తూ ఉంటే ఆ బాంకు నిధులు కదలిక లేనివిగా వున్నాయని, అవి బాంకుకు ఏ విధమైన ఆదాయాన్ని సమకూర్చడం లేదనీ అర్థం.

### 8.3.3 లాభదాయకత సూత్రాలు

లాభదాయక సూత్రం బాంకులను బాగా ప్రభావితం చేసింది. పెట్టుబడిలోని ఉద్దేశం కొంత లాభాన్ని పొందడమే కదా! వాణిజ్య బాంకులనే పేరును బట్టి ఆ బాంకులు తమ బాంకింగ్ కార్యకలాపాలు ప్రధానంగా వాణిజ్యపరమైనవని తెలుస్తూనే ఉంది. అవి తమ నిధులను అనుపయోగంగా ఉంచడానికి ఇష్టపడవు. బాంకులు, డిపాజిట్లను స్వీకరించిన తరువాత వాటిని సరైన సెక్యూరిటీతో లాభదాయకమైన ప్రయోగములలో పెట్టుబడి పెడతాయి. స్థిరమైన, నియమిత ప్రతిఫలాలు పొందడం కోసం బాంకులు తమ నిధుల్లో కొంత భాగాన్ని ఋణాలుగా ఇస్తాయి. బాంకర్ పెట్టుబడులన్నీ లాభదాయకం కాదు. కొన్ని మాత్రం లాభదాయకం కావచ్చు. బాంకుకు కొంత ఆదాయాన్నిచ్చే పెట్టుబడి లాభదాయకమైన పెట్టుబడి. ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల వైపు చూపిన ఋణాలు, బయానాలు, సెక్యూరిటీలలో పెట్టుబడి, స్వల్పకాలపు నోటీసులు లాభదాయక పెట్టుబడులను ప్రతిబింబిస్తాయి. బాంకులో ఉంచుకున్న నగదు నిల్వలు, పనికిరాని స్టాకులు లాభదాయకం కాని పెట్టుబడులను సూచిస్తాయి. భూమి, భవనం ఫర్నిచర్, స్టేషనరీ మొదలైనవి పనికిరాని స్టాకులు. ఇవి ప్రత్యక్షంగా ఏ విధమైన ఆదాయాన్ని సంపాదించలేవు. అయితే బాంకింగ్ వ్యవస్థ పని చేయడానికి ఇది అవసరం.

### 8.3.4 ఈ సూత్రాల పరస్పర విరుద్ధ స్వభావం

ప్రతిఫలం రేటు అధికంగా ఉన్నప్పటికీ, బాంకు సెక్యూరిటీలో తృప్తిపడితే తప్ప ఋణాలు మంజూరు చేయడం జరగదు. ఆ విధంగా అన్ని రకాల పెట్టుబడులలో రక్షణ, లాభదాయకత రెండూ కలవకపోవచ్చు. కాబట్టి ఈ రెంటి మధ్య ఏదో ఒక దాన్ని బాంకర్ కొంత వరకు వదులుకోవలసి ఉంటుంది. అదే విధంగా బాంకులు అధిక ద్రవ్యత్వాన్ని నిర్వహిస్తే లాభదాయకత పడిపోవచ్చు. ఒక వేళ బాంకర్ ఎక్కువగా అప్పులివ్వదలిస్తే, బాంకు ద్రవ్యత్వపు నిష్పత్తి అవసరమైన స్థాయి కంటే తక్కువ స్థాయికి పడిపోవచ్చు. ఈ పరిస్థితిలో బాంకు, నిధులు కొరత వల్ల ఖాతాదార్ల డిమాండ్‌ను తీర్చలేక పోవచ్చు. అది ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది. ఆ విధంగా ద్రవ్యత్వం, లాభదాయక సూత్రాలు పరస్పర విరుద్ధమైనవిగా కన్పిస్తున్నప్పటికీ లాభదాయకత ఆధారం మీద ద్రవ్యత్వ సూత్రాన్ని తీసివేయడం జరగలేదు. అదే విధంగా లాభదాయకత ఆధారం మీద సెక్యూరిటీ సూత్రం తొలగిపోలేదు. అందువల్ల ప్రజావంతమైన బాంకర్, ద్రవ్యత్వం, సెక్యూరిటీ, లాభదాయకత అనేమూడు ముఖ్యమైన మార్గదర్శక సూత్రాలను దృష్టిలో ఉంచుకొని వివిధ ఉత్పాదక మార్గాల్లోకి పెట్టుబడిని మళ్ళించడానికి సంబంధించిన సముచితమైన నిర్ణయాలను తీసుకోవలసి ఉంటుంది. ఈ సూత్రాల పరస్పర వైరుధ్యాన్ని దృష్టిలో వుంచుకొని వివిధ ఉత్పాదక మార్గాల్లోకి పెట్టుబడిని

Dr. BRAOU
LIBRARY
Acc. No: T-3459
Class No:
330

మళ్ళించడానికి సంబధించిన సముచితమైన నిర్ణయాలను తీసుకోవలసి వుంటుంది. ఈ సూత్రాల పరస్పర వైరుధ్యాన్ని దృష్టిలో వుంచుకొని, సమర్థుడైన బాంకర్, ఒక పక్క లాభదాయకత, ఇంకో పక్క ద్రవ్యత్వాన్ని దృష్టిలో ఉంచుకొని, తన పెట్టుబడి విధానాన్ని నిర్మించుకుంటాడు.

## 8.4. వాణిజ్య బ్యాంకుల ఆస్తి, అప్పుల పట్టీ – ఆస్తి అప్పుల స్వరూపం

ఒక ప్రత్యేక తేదీన వాణిజ్య బాంకు ఆర్థిక స్థితిని తెలిపే నివేదికే వాణిజ్య బాంకు ఆస్తి, అప్పుల పట్టీ. సాధారణంగా ఆస్తి, అప్పుల పట్టీకి కుడివైపున ఆస్తులను చూపుతారు. ఎడమవైపు అప్పులు చూపుతారు. సామాన్యంగా ప్రతి ఆర్థిక సంవత్సరం చివర ఈ నివేదికను తయారు చేస్తారు. వివిధ దేశాల్లోని బాంకులు తయారు చేసే ఆస్తి, అప్పుల పట్టీలో ఏకరూపత ఉండదు. అయితే అన్ని ఆస్తి, అప్పుల పట్టీలు వాటి వ్యాపార లావాదేవీలను ప్రతిబింబిస్తాయి. వాణిజ్య బాంకు ఆస్తి, అప్పుల స్వరూపాన్ని పరిశీలిద్దాం.

**వాణిజ్య బాంకు ఆస్తి, అప్పుల పట్టీ**

| | అప్పులు | | ఆస్తులు |
|---|---|---|---|
| 1. | వాటా మూలధనం<br>అధీకృత మూలధనం<br>జారీ చేసిన మూలధనం<br>చందా మూలధనం<br>చెల్లించిన మూలధనం | 1. | చేతిలోని నగదు |
| | | 2. | ఇతర బాంకులలో ఉన్న నగదు |
| | | 3. | స్వల్పకాల నోటీసు మీద వసూలు చేసుకోదగిన ద్రవ్యం |
| 2. | నిల్వనిధి, ఇతర నిల్వలు | | |
| 3. | డిపాజిట్‌లు, ఇతర ఖాతాలు | 4. | పెట్టుబడులు |
| 4. | ఇతర బాంకులు, ఏజెంట్‌ల నుంచి తీసుకున్న ఋణాలు | 5. | బయానాలు |
| 5. | చెల్లించవలసిన బిల్లులు | 6. | సేకరణ బిల్లులకు విరుద్ధంగా ఉన్న వసూలు బిల్లులు |
| 6. | వసూలు బిల్లులకు విరుద్ధంగా ఉన్న సేకరణ బిల్లులు | 7. | సంఘటిత భాగాలు, అంగీకృతమైన అప్పులు, ఎండార్స్‌మెంట్స్, ఇతర వ్యవహారాలు |
| 7. | ఇతర అప్పులు | 8. | తరుగుదల తీసివేసిన ఆవరణలు |
| 8. | అంగీకారాలు, ఎండార్స్‌మెంటులు ఇతర వ్యవహారాలు | 9. | తరుగుదలపోగా మిగిలిన ఫర్నీచర్, ఫిక్చర్‌లు |
| 9. | లాభ నష్టాల ఖాతా | 10. | ఇతర ఆస్తులు, (వెండితో కలిపి) |
| 10. | ఆస్తి, అప్పుల పట్టీ వివరించిన అగంతుక ఋణ బాధ్యతలు | 11. | క్లెయిమ్‌ల తృప్తితో పొందిన బాంకింగేతర ఆస్తులు |
| | | 12. | లాభం, నష్టం. |

### 8.4.1 అప్పులు

ఇవి బాంకు మీది ఇతర క్లెయిమ్‌లను సూచిస్తున్నాయి. ఆ క్లెయిమ్‌లను వివరంగా చర్చిద్దాము.

**మూలధనం**

బాంకులకు యదార్థంగా నిధులను తెచ్చేది చెల్లించిన మూలధనం. వాటాదారులు చెల్లించిన మొత్తాన్ని

మూలధనాన్ని తెలుపుతుంది. వాటాల ద్వారా వ్యవస్థ పెంచదగిన గరిష్ఠ మూలధనాన్ని అధీకృత మూలధనం తెలియజేస్తుంది. చందాకోసం ప్రజలకు జారీ చేసిన అధీకృత మూలధనంలో భాగమే జారీ చేసిన మూలధనం. ప్రజలు చెల్లించిన చందానే చందా మూలధనం అంటారు.

## నిల్వ నిధి (రిజర్వ్‌ఫండ్)

బాంకు ఆర్జించిన లాభాల మొత్తాలలో కొంత భాగాన్ని బదిలీ చేయడం ద్వారా ఈ నిధిని సృష్టిస్తారు. భారతదేశంలో ఈ నిధి చెల్లించిన మూలధనానికి సమానంకానంత వరకు సాంవత్సరిక లాభాలు 20% ఈ నిధికి తప్పనిసరిగా బదిలీ చేస్తారు. ఊహించని నష్టాలేమైనా ఏర్పడిన సందర్భాల్లో, బాంకు ఈ నిధుల నుంచి ద్రవ్యం తీసుకోవచ్చు. ఈ నిధులు వాటాదారులకు చెంది ఉంటాయి. బాంకు పరిసమాప్తి చెందే సందర్భంలో మాత్రం మూలధనాన్ని నిల్వలను వాటాదారులకు తిరిగి చెల్లిస్తారు. సాధరణంగా అధిక నిల్వ నిధి ఉన్న బాంకు పట్ల ఎక్కువ విశ్వాసం ఉంటుంది. ఖాతాదారులకు అది అదనపు సెక్యూరిటీగా పనిచేస్తుంది. బాంకుకు క్రమబద్ధమైన ఆదాయం వచ్చే ప్రభుత్వ ప్రథమ తరగతి సెక్యూరిటీలలోనే నిల్వ నిధులను ఉపయోగిస్తారు.

### డిపాజిట్‌లు

మనం ముందు చర్చించినట్లుగా డిపాజిట్‌లు అనేక రకాలుగా ఉంటాయి. ఉదాహరణకు, ఫిక్స్‌డ్, డిమాండ్, సేవింగ్స్ డిపాజిట్‌లు. సాధారణంగా అప్పుల వైపు అంశాల్లో డిపాజిట్‌లే పెద్ద అంశంగా ఉంటాయి. డిపాజిట్‌ల పెరుగుదల బాంకు ద్రవ్యత్వాన్ని అధికం చేయడమే కాక, బాంకు పనిచేసే తీరు పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందిస్తుంది. బాంకు మొత్తం అప్పుల్లో ప్రధాన, గౌణ డిపాజిట్‌లు రెండూ కూడా అధిక భాగం ఆక్రమిస్తున్నాయి.

### ఇతరుల నుంచి తీసుకొన్న అప్పులు

ఈ డిపాజిట్‌లతో పాటు అవసరమైన సమయాల్లో ఇతర బాంకులు లేదా ఆర్థిక సంస్థల నుంచి బాంకు అప్పుగా తీసుకోవచ్చు. వాణిజ్య బాంకు తన వినిమయ బిల్లులను రీ డిస్కౌంట్ చేయడం ద్వారా కేంద్ర బాంకు నుంచి కూడా అప్పు తీసుకోవచ్చు. ఈ ఋణాలన్నీ బాంకు మొత్తం అప్పుల్లో భాగంగా రూపొందుతాయి.

### చెల్లించాల్సిన బిల్లులు

చెల్లించాల్సిన బిల్లును అప్పులవైపు చూపుతారు. ఇవి ఖాతాదారులకు నిధుల పంపకం సదుపాయం కోసం చెల్లించాల్సిన బిల్లులు. ఖాతాదారుల తరఫున బాంకు వినిమయ బిల్లును అంగీకరించినట్లయితే బాంకులు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. కాబట్టి వాటిని అప్పుల వైపు చూపుతారు. ఖాతాదారుల నుంచి వీటిని పొందవలసి ఉంది కాబట్టి ఆస్తుల వైపు కూడా చూపుతారు.

### వసూలు బిల్లులు

ఖాతాదారుల తరఫున బాంకులు బిల్లులు, చెక్కులు, డ్రాఫ్టులు మొదలైన వాటిని సేకరిస్తాయి. సేకరించిన తరువాత అవి బాంకు అప్పులుగా మారతాయి. ఖాతాదారుకు బాంకులు ఆ మొత్తాలు చెల్లించాల్సి ఉంటుంది కాబట్టి వాటిని అప్పులుగా పరిగణిస్తారు.

### ఇతర అప్పులు

ఉద్యోగులు గ్రాట్యుటీ, ఫించను, కాలపరిమితి తీరని డిస్కౌంట్‌లు, భీమానిధి క్లెయిమ్ చేయని డివిడెండ్‌లు, శాఖ సర్దుబాట్లు మొదలైనవి ఈ అంశం కిందికి వస్తాయి. వీటిని ప్రత్యేకంగా చూపుతారు.

### అంగీకారాలు, ఎండార్స్‌మెంట్‌లు, ఇతర వ్యవహారాలు

బాంకు తన ఖాతాదారుల తరఫున వినిమయ బిల్లులను అంగీకరించడం గానీ, ఎండార్స్ చేయడం గానీ చేస్తుంది. అంటే ఫలప్రదమైన తరువాత బిల్లుల చెల్లింపుకు బాంకులు హామీ ఇస్తాయన్న మాట. బిల్లులు

ఫల(ప్రదమైన వెంటనే బాంకులు వాటిని చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ వ్యవహారాలను అప్పుల వైపు చూపుతారు.

**లాభనష్టాల ఖాతా**

బాంకు ఆర్జించిన లాభాన్ని వాటాదార్లకు చెల్లించాల్సి ఉంటుంది, కాబట్టి దీన్ని కూడా అప్పుల వైపే చూపడం జరుగుతుంది.

**అగంతుక ఋణ బాధ్యతలు**

ప్రతి బాంకు తన ఆస్తి అప్పుల పట్టీలో ఇట్లాంటి అప్పులకు కొంత ఏర్పాటు చేసుకొంటుంది. ఇవి ముందుగా తెలియని బాధ్యతలు కాబట్టి, అగోచరమైనవి. ఉదాహరణకు, బాంకు ఖాతాదారుల తరపున ఇచ్చిన హామీలను తీర్చవలసి వచ్చినప్పుడు అప్పులు ఏర్పడవచ్చు.

ఆస్తి, అప్పులపట్టీలోని అప్పుల వైపు వాటిని గురించి సంక్షిప్తంగా చర్చించాం. ఇప్పుడు ఆస్తివైపు అంశాలను చర్చిద్దాం.

### 8.4.2 ఆస్తులు

ఆస్తి, అప్పుల పట్టీలో బాంకుల ద్రవ్యత్వం ఆధారంగా వాటి ఆస్తులను చూపుతారు. ఆస్తుల వైపు కనిపించే వివిధ అంశాలను గురించి కింద వివరించడం జరిగింది.

**నగదు**

అధిక ద్రవ్య రూపంలో ఉన్న ఆస్తి, నగదు. కాబట్టి అది ఆస్తుల పట్టీలో మొదటనే కనిపిస్తుంది. ఖాతాదారుల క్లెయిమ్‌లను తీర్చడానికి బాంకు తగినంత ద్రవ్యాన్ని తమ వద్ద ఉంచుకోవాల్సి ఉంటుంది. నగదు ఆర్జించే ఆస్తి కానప్పటికీ ఏదైన ప్రమాదకర పరిస్థితిని అధిగమించడానికి, ఖాతాదారుల డిమాండ్ తీర్చడానికి తగినంత నగదు నిల్వలను తన దగ్గర ఉంచుకొంటుంది. వాణిజ్య బాంకు న్యాయపరమైన నిబంధనలను తృప్తి పరచడానికి తన మొత్తం డిపాజిట్‌లలో కనిష్ట శాతం నగదు ఉంచుకోవాల్సి ఉంటుంది.

**ఇతర బ్యాంకుల దగ్గరున్న నగదు**

బాంకుల మధ్య క్లియరెన్స్ సర్దుబాట్లు కోసం బాంకులు తమ మొత్తం డిపాజిట్లలో కొంత శాతం ఇతర బాంకుల్లోను, కేంద్ర బాంకులోను ఉంచుతాయి. చిన్న బాంకులు తమ మొత్తాలను రక్షణ కోసమే కాక, క్లియరెన్స్ కోసం కూడా పెద్ద బాంకుల్లో ఉంచుతాయి. వాణిజ్య బాంకులు కేంద్ర బాంకులో నగదు నిల్వలను ఉంచడం ఖాతాదారుల దృష్టిలో ఎక్కువ గౌరవప్రదంగా ఉంటుంది.

**స్వల్పకాలిక నోటీసుపై వసూలు చేసుకోదగిన ద్రవ్యం**

బాంకు కోరిన మేరకు స్వల్పకాలపు నోటీసుపై చెల్లించదగిన స్వల్పకాలిక ఋణాలు ఈ అంశం కిందికే వస్తాయి. స్వల్పకాలంలోనే ఈ ఋణాలను నగదు లోకి మార్చుకోవచ్చు. కాబట్టి ఇవి అత్యధిక ద్రవరూపంలో ఉన్న ఋణాలని చెప్పవచ్చు. ఈ ఋణాల గరిష్ఠ కాల పరిమితి 15 రోజులు మాత్రమే. స్వల్పకాలపు నోటీసు ఇచ్చి వీటిని అడగవచ్చు. ఈ ఋణాలకు వడ్డీ రేటు నామమాత్రంగా ఉంటుంది.

**పెట్టుబడులు**

లాభాలను పెంపొందించుకొనే ఉద్దేశంతో బాంకులు తమ నిధులను పెట్టుబడి పెడతాయి. ఆస్తి, అప్పుల పట్టీలో ఆస్తి వైపు విభిన్న రకాల పెట్టుబడులను చూపుతారు. బాంకులు ఎక్కువగా ప్రభుత్వ సెక్యూరిటీలలోనే పెట్టుబడి పెడతాయి. నిర్ణీత వడ్డీ నిచ్చే సెక్యూరిటీలను శ్రేష్ఠమైన సెక్యూరిటీలని అంటారు. నష్టపోయే ప్రమాదాలు లేనందువల్ల బాంకులు ప్రభుత్వ బాండ్లు, సెక్యూరిటీలపైనే పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతాయి. ప్రభుత్వేతర సెక్యూరిటీలపై బాంకు పెట్టిన పెట్టుబడిని కూడా ఆస్తి, అప్పుల పట్టీలో ప్రత్యేకంగా చూపుతారు. ఈ స్వల్పకాలిక పెట్టుబడులను అప్రధాన నిల్వగా పరిగణించడం జరుగుతుంది.

### ఋణాలు, బయానాలు

సాధారణంగా బాంకులు, స్వల్పకాలిక ఋణాలను అడ్వాన్స్‌లను మంజూరు చేస్తాయి. ఇవి బాంకుకు కొంత ఆదాయాన్ని సమకూరుస్తాయి. ఆర్థిక వ్యవస్థలో బాంకులు ఋణాలు, బయానాలు, నగదుపరపతులు, ఓవర్‌డ్రాఫ్టులు మొదలైన వాటి రూపంలో అదనపు కొనుగోలు శక్తిని సృష్టిస్తున్నాయి. ఖాతాదారులు సమకూర్చిన కనిపించే సెక్యూరిటీల మీదనే బాంకులు ఋణాలు, బయానాలు మంజూరు చేస్తాయి. ఆర్థికంగా పేదవారైన ప్రజలకు సహాయం చేయడంలో, తన సామాజిక బాధ్యతలను నెరవేర్చడానికి బాంకు అప్పు తీసుకొనే వ్యక్తి యొక్క వ్యక్తిగత పూచీపై కూడా అప్పు ఇస్తుంది.

### వసూలు బిల్లులు

ఆస్తి, అప్పుల పట్టీ రెండు వైపుల వినిమయ బిల్లులు కనిపిస్తాయి. ఖాతాదారుల తరపున వినిమయ బిల్లులను బాంకులు డిస్కౌంట్ చేస్తాయి. ఈ బిల్లులకు చెల్లింపులు జరిగితే వీటిని ఆస్తివైపు చూపుతారు. వాణిజ్య బాంకులు ఈ ఆస్తులను సులభంగా అమ్మగలవు కాబట్టి వాటిని ద్రవ్య ఆస్తులుగా పరిగణిస్తారు. ఈ వినిమయ బిల్లులు కేంద్ర బాంకు దగ్గర తిరిగి డిస్కౌంటు చేయవచ్చు. ఈ బిల్లులు కేంద్ర బాంకుకు మారినట్లయితే అవి మరింత ద్రవ్య గుణాన్ని పొందుతాయి.

### అంగీకారాలు, ఎండార్స్‌మెంట్లు

ఖాతాదారుల తరపున బాంకర్ అంగీకరించిన వ్యవహారాలను ఈ అంశం సూచిస్తుంది. బాంకు అంగీకరించిన ఖాతాదారుల మొత్తం బాకీలను తెలుపుతుంది. ఆస్తి అప్పుల పట్టీలో రెండు వైపుల ఇవి కన్పిస్తాయి.

### ఆవరణలు, ఫర్నీచర్

భూమి భవనం, ఫర్నీచర్, ఫిక్చర్‌లు, ఇతర ఆస్తులు బాంకు మొత్తం ఆస్తులలో ఒక భాగంగా రూపొందుతాయి. వీటిని పనికిరాని స్టాక్ అని అంటారు. ఆస్తి, అప్పుల పట్టీలో వీటిని తరుగుదల విలువతో చూపుతారు. సాధారణంగా ఈ ఆస్తులు అండర్ వ్యాల్యూ చేసినవిగా ఉంటాయి. ఈ అల్ప మూల్యాంకనం బాంకు రిజర్వ్‌లకు ఆధారం. బాంకు విఫలమైన సందర్భంలో ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవడానికి, సాల్వేన్సీని నిలబెట్టుకొవడానికి ఇవి ఉపయోగపడతాయి.

### ఇతర ఆస్తులు

పెట్టుబడులు, వెండి, ముందు చెల్లించిన ఆదాయపు పన్ను, తిరిగి రాబట్టదగిన భాటకం మొదలైనవి ఇందులో చేరతాయి. ఈ అంశాలనన్నింటినీ ప్రత్యేక శీర్షికల కింద చూపుతారు.

### బాంకింగ్ కాని ఆస్తులు

బాంకులు తమ వ్యాపార కాలంలో క్లెయిమ్‌ల పరిష్కారంలో కొన్ని ఆస్తులు సంపాదించవచ్చు. బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం కింద(1949) బాంకులు అట్లా ఆర్జించిన ఆస్తులను వాటిని ఆర్జించిన తేదీ నుంచి 7 సంవత్సరాలలోపు పరిష్కరించుకోవాలి.

## 8.5 వాణిజ్య బాంకుల పరపతి సృష్టి

నమ్మకం లేదా ట్రస్టు అనే అర్థంలో లాటిన్ పదమైన 'credo' (క్రెడో) నుంచి క్రెడిట్ (credit) అనే పదం వ్యుత్పన్నమైంది. ఆధునిక వాణిజ్య ప్రపంచంలో ఋణగ్రస్తుడు తన ప్రమాణాన్ని నిలబెట్టుకోవడానికీ, నిర్ణీత కాలంలో కొంత మొత్తాన్ని చెల్లించడానికి, అతనికున్న సామర్థ్యంలో, ఋణదాత విశ్వాసం లేదా నమ్మకాన్ని పరపతి సూచిస్తుంది.

### ప్రధానమైన, అప్రధానమైన (గౌణ) డిపాజిట్‌లు

పరపతి సృష్టి వాణిజ్య బ్యాంకుల విధుల్లో ముఖ్యమైన విధి. వాణిజ్య బ్యాంకులు, తమ డిపాజిట్‌లు, ఋణాల ఆధారంగా పరపతిని సృష్టిస్తాయి. ఈ డిపాజిట్‌లు ప్రధానంగా ప్రజల బ్యాంకింగ్ అలవాట్లపై ఆధారపడి ఉంటాయి. డిపాజిట్‌లను ఏర్పరిచే చొరవ ఖాతాదార్ల నుంచి వస్తుంది. ప్రజల నుంచి ఎక్కువగా డిపాజిట్‌లను ఆకర్షించడానికి వివిధ రకాల డిపాజిట్‌లపై వివిధ రకాలైన వడ్డీ రేట్లు ఇవ్వజూపుతారు. ఎక్కువ డిపాజిట్లు సేకరించడం ద్వారా బ్యాంకర్ ఎక్కువ పరపతిని సృష్టించగలడు. ఒక వ్యక్తి కొంత ద్రవ్యాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసినప్పుడు, బ్యాంకు ఆ మొత్తాన్ని అతని ఖాతాకు క్రెడిట్ చేస్తుంది. అదే విధంగా ఖాతాదారు చెక్కులను, డ్రాఫ్టులను, లేదా బిల్లులను వసూలు కోసం డిపాజిట్ చేసినప్పుడు, బ్యాంకర్ ఆ మొత్తాన్ని రాబట్టిన తరువాత దాన్ని ఖాతాదారు ఖాతాకు క్రెడిట్ చేస్తాడు. ఈ విధమైన అన్ని రకాల డిపాజిట్‌లను ప్రధానమైన డిపాజిట్‌లని అంటారు. ప్రజలు తమ ద్రవ్యాన్ని ఎక్కువగా బ్యాంకులో ఉంచుకోవాలని నిర్ణయిస్తే ప్రధాన డిపాజిట్‌ల పరిమాణం అధికం అవుతుంది. ఈ డిపాజిట్‌లన్నీ బ్యాంకులో అనుపయోగమైన నగదు హోల్డింగుల రూపంలో నిరుపయోగంగా పడి ఉండవు. వాణిజ్య బ్యాంకులు కొని అదనపు డిపాజిట్‌లను సృష్టించడానికి ఈ ప్రధాన డిపాజిట్‌లను ఉపయోగిస్తారు. ప్రధాన డిపాజిట్‌ల నుంచి సృష్టించబడినవి కాబట్టి ఈ అదనపు డిపాజిట్‌లను వ్యుత్పన్న డిపాజిట్‌లంటారు. సేయర్స్, హోమ్ వంటి ఆర్థిక వేత్తలు, వాణిజ్య బ్యాంకులు, వాటి కార్యకలాపాల ప్రక్రియలో పరపతి నిష్పత్తి స్థాయిని తమ అభిప్రాయం ప్రకటించారు. అయితే వాల్టర్ లీఫ్, ఎడ్విన్ కానన్ వంటి ఆర్థిక వేత్తలు ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఏమైనప్పటికీ వాణిజ్య బ్యాంకులు వాటి కార్యకలాపాల క్రమంలో తమ ఖాతాదార్లలో నమ్మకం ఆధారంగా వివిధ పద్ధతుల్లో పరపతిని విస్తరించడం మనకు తెలుసు.

## 8.6 పరపతి సృష్టి విధానం

పరపతి సృష్టి ప్రక్రియ, అందుకోసం అనుసరించే వివిధ పద్ధతులు ఈ మార్గంలో బ్యాంకర్‌లు ఎదుర్కొనే పరిమితులను గురించి ముందు ముందు వివరంగా అధ్యయనం చేద్దాం.

### 8.6.1 వ్యుత్పన్న డిపాజిట్ల సృష్టి

#### ఋణాలు మంజూరు చేయడం

"ఋణాలు డిపాజిట్‌లను సృష్టిస్తాయి." బ్యాంకు తన ఖాతాదారుకు ఋణం మంజూరు చేసినప్పుడు అది సాధరణంగా నగదు రూపంలో చెల్లించదు. తీసుకొనే వ్యక్తికి కూడా వెంటనే నగదు అవసరం లేకపోవచ్చు. ఋణం మొత్తాన్ని ఆ వ్యక్తి ఖాతాలో క్రెడిట్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా ఖాతాదారులనుంచి ఏ విధమైన నగదు కానీ చెక్కు లేదా డ్రాఫ్టు గానీ, ఇంకేదైనా పరపతి పరికరం గానీ తీసుకోకుండా కేవలం అతడికి ఋణం మంజూరు చేయడం ద్వారా బ్యాంకర్ అదనపు డిపాజిట్‌ను సృష్టిస్తున్నాడు. బ్యాంకర్ పాస్ బుక్, చెక్కులను సప్లయి చేస్తాడు. ఖాతాదారుకు ఇష్టమైనప్పుడు తన ఖాతా నుంచి డిపాజిట్‌ను ఉపసంహరించుకోవడానికి బ్యాంకర్ అనుమతిస్తాడు. ఆ విధంగా ఋణాలను మంజూరు చేయడం ద్వారా బ్యాంకులు డిపాజిట్‌లను సృష్టిస్తున్నాయి. కాబట్టి "డిపాజిట్ ఋణాల పిల్లల"నే వివరణ సమంజసమైనదే.

#### వినిమయ బిల్లులను డిస్కౌంట్ చేయడం

వినిమయ బిల్లులను డిస్కౌంట్ చేసినప్పుడు వ్యుత్పన్న డిపాజిట్‌ల సృష్టి జరుగుతుంది. బ్యాంకు నగదు చెల్లించదు. డిస్కౌంటు చేసిన బిల్లు విలువకు సమానమైన మొత్తాన్ని ఖాతాదారు ఖాతాకు క్రెడిటు చేస్తుంది. ఆ విధంగా డిస్కౌంట్ చేసిన బిల్లు విలువకు సమానంగా బ్యాంకు డిపాజిటులు పెరుగుతాయి. ఈ సందర్భంలో కూడా ఏ మాత్రం నగదు తీసుకోకుండానే డిపాజిట్‌ను సృష్టిస్తున్నది.

#### సెక్యూరిటీల కొనుగోలు

ఖాతాదారు నుంచి ప్రభుత్వ బాండ్లు, సెక్యూరిటీల వంటి ప్రభుత్వ సెక్యూరిటీని కొనుగోలు

చేసినప్పుడు, బ్యాంకు సెక్యూరిటీ విలువ మొత్తాన్ని తన ఖాతాదారు ఖాతాకు క్రెడిటు చేస్తుంది. ఈ సందర్భంలో కూడా నగదు తీసుకోకుండానే డిపాజిట్‌ను సృష్టించడం జరుగుతూ ఉంది.

మొత్తం ద్రవ్యం సప్లయిని పెంచే , లేదా సమాజం కొనుగోలు శక్తిని పెంచే అదనపు లేదా వ్యుత్పన్న డిపాజిటులను వాణిజ్య బ్యాంకులు సృష్టిస్తున్నాయనేది పై వివరణ ద్వారా స్పష్టమవుతుంది.

### 8.6.2 పరపతి లేదా పరపతి సృష్టి అవధి, బహురూప విస్తరణ

ప్రజల నుంచి బాంకర్ డిపాజిట్‌లు సేకరిస్తాడు. బాంకర్ ఈ డిపాజిట్‌లకు వడ్డీ చెల్లిస్తాడు. డిపాజిట్‌లను అతడు అనుపయోగంగా ఉంచడు. కొంత లాభం పొందటానికి అతడు అవసరమైన ప్రజలకు, సంస్థలకు తక్కువ వడ్డీ రేటుకు అప్పులు ఇస్తాడు. అయితే పరపతి సృష్టి ముఖ్యమైన విషయం బాంకర్ ఎంత అప్పు ఇవ్వగలడు అనేది. ఖాతాదారులందరూ ఒకే సమయంలో తమ డిపాజిట్‌లను ఉపసంహరించుకోరు కాబట్టి డిపాజిట్‌లో కొంతభాగాన్ని అప్పు ఇవ్వవచ్చుననే విషయాన్ని సాధారణంగా బాంకర్‌లు తమ అనుభవం వల్ల తెలుసుకొంటారు. కొంతమంది తమ ద్రవ్యాన్ని బాంకు నుంచి ఉపసంహరించుకోవచ్చు. అయితే ఇతరులుకొత్త ద్రవ్యాన్ని డిపాజిట్ చేయవచ్చు. ప్రతి దినం జరిగే కొత్త డిపాజిట్‌లు, ఉపసంహరణలు సమానంగా ఉండవచ్చు. ఆ విధంగా స్వల్ప కాలంలో బాంకు దగ్గరున్న ద్రవ్యంలో పెద్ద మార్పు రాకపోవచ్చు.

సాధారణంగా బాంకులు తమ డిపాజిట్‌ల కంటే ఎక్కువ మొత్తం అప్పులివ్వదని నమ్ముతుంటారు. అయితే వాస్తవంగా బాంకులు తాము డిపాజిట్‌లు సేకరించే దానికంటె బాగా ఎక్కువ మొత్తాన్నే అప్పులిస్తూ ఉంటాయని బాంకర్ అనుభవం తెలియజేస్తున్నది. ఈ సందర్భంలో ఆధునిక బాంకింగ్‌పై అధికారం గల ఆర్.ఎస్. సేయర్స్ ప్రకటన నివేదికను మనం తెలుసుకోవాలి. బాంకులు ద్రవ్య సంరక్షకులు మాత్రమే కాదు. ద్రవ్య ఉత్పత్తి దారులు కూడా అని ఆయన వివరించినాడు. ఈ ప్రకటనలోని సారాంశాన్ని వివరంగా అర్థం చేసుకోడానికి ప్రయత్నిద్దాం. బాంకింగ్ అలవాట్లు అభివృద్ధి చెందిన అన్ని దేశాల్లోను ప్రజలు తమ ద్రవ్యాన్ని బాంకింగ్ వ్యవస్థలో ఉంచడం సురక్షితమని భావిస్తారు. వాళ్ళు చెల్లింపులను చెక్కుల ద్వారా అమలు పరుస్తారు. చెక్కుల ద్వారా చెల్లింపు జరగడం చాలా అనుకూలంగాను, పద్ధతి ప్రకారంగాను ఉంటుంది. అంతకంటే చెక్కు చెల్లింపుకు రుజువుగా కూడా పని చేస్తుంది. ప్రతిదినం బాంకర్ జరిపే నగదు చెల్లింపులు, వసూళ్ల కౌంటర్ ద్వారా జరుగుతాయి. రోజువారీ లావాదేవీల్లో వసూళ్ళు, చెల్లింపులకు సమతూకంగా ఉండేటట్లు చేయవచ్చు. బాంకు డిపాజిట్‌ల మొత్తం తగ్గకపోవచ్చు. తను స్వీకరించిన, వసూలు చేసిన మొత్తం ద్రవ్యాన్ని తనతో ఉంచుకోవలసిన అవసరం లేదని బాంకర్ తన అనుభవం వల్ల తెలుసుకొంటాడు. ఖాతాదారులందరూ బాంకునుంచి నగదు ఉపసంహరించుకోక పోవచ్చు. కొంతమంది ఖాతాదారులు తమ ఋణదాతలకు అనుకూలం చెక్కులు వ్రాయవచ్చు. ఆ ఋణదాతలు ఆ చెక్కులను అదే బాంకులో లేదా ఇతర బాంకులో తమ ఖాతాల్లో డిపాజిట్ చేయవచ్చు. ఆ విధంగా ప్రజలు తమ ద్రవ్యంలో ఎక్కువ భాగాన్ని తమతో ఉంచుకోవడం నష్టభయంతో కూడిన విషయం కాబట్టి అందుకు ఇష్టపడరు. ప్రజలు తమ ఋణగస్తుల నుంచి చెక్కు తీసుకొన్నప్పుడు వాళ్ళు ఆ చెక్కులను తమ ఖాతాల్లో డిపాజిట్ చేయవచ్చు. ఋణగ్రస్తులకు ఋణ దాతలకు తమ ఖాతాలను ఒకే బాంకులో ఉన్నప్పుడు బాంకర్ ఒక ఖాతాకు క్రెడిట్ చేసి ఇంకో ఖాతాకు క్రెడిట్ చేస్తాడు. వాళ్ళకు రెండు వేరు వేరు బాంకులలో ఖాతాలున్నప్పటికీ క్లియరింగ్ హౌస్ ద్వారా క్లెయిమ్‌లు వసూలవుతాయి. అట్లాంటప్పుడు ఋణగ్రస్తుని ఖాతా ఆ బ్యాంకులో డెబిట్ చేసి ఋణ దాత బాంకులోని ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఆ విధంగా ద్రవ్యం బాంకునుంచి బయటకు పోనవసరం లేదు. ఖాతా సర్దుబాటు ద్వారా లావాదేవీలు జరుగుతాయి. కాబట్టి ఖాతాదారుల క్లెయిమ్ బాంకుల ముఖ్య క్లెయిమ్‌లు తీర్చడానికి మొత్తం డిపాజిట్‌లలో కొంత కనిష్ట భాగాన్ని మాత్రమే నగదు రూపంలో నిర్వహిస్తాడు. మిగిలిన ద్రవ్యాన్ని పరపతి సృష్టికోసం వినియోగిస్తాడు. ఈ నిల్వ వరకే మొత్తం పరపతి పరిమాణం ఉండాలనే ఆంక్ష పెట్టుకోవలసిన అవసరం లేదు. అంతకంటె ఎక్కువగా కూడా అతను అప్పు ఇవ్వవచ్చు. వాణిజ్య బాంకులు ఏ మేరకు పరపతి సృష్టి చేయవచ్చు అనే దాన్ని అర్థం చేసుకోవడానికి ఒక సంఖ్యాత్మక ఉదాహరణను పరిశీలిద్దాం. బాగా అర్థం కావడానికి

ఆర్థికవ్యవస్థలో పరపతి సృష్టి చేసే అన్ని రకాల వాణిజ్య బాంకులను ఒకే యూనిట్‌గా భావిద్దాం. అవి పేర్లలో మాత్రమే వేరు వేరుగా ఉంటాయి. వాటి విధులన్ని ఏక రూపంలో ఉంటాయి. పరపతి సృష్టి ప్రక్రియలో సహాయపడతాయి. ఒక ఖాతాదారు రూ.400/-ను బాంకు A లోని తన ఖాతాలో డిపాజిట్ చేశాడనుకొందాం. బాంకు ఈ మొత్తం రూ.400/- ను ఇతరులకు అప్పు ఇవ్వదు. డిపాజిట్ చేసిన వ్యక్తి కొంత మొత్తాన్ని ఉపసంహరించే అవకాశముంటుంది. కాబట్టి దానిలో కొంత భాగాన్ని బాంకులోనే ఉంచుతారు. డిపాజిట్ మొత్తంలో బాంకర్ తన దగ్గర ఉంచుకొన్న ద్రవ్యం మొత్తాన్ని బాంకు ద్రవ్యత్వపు నిష్పత్తిగా చెప్పవచ్చు. ఉదాహరణకు, బాంకు ద్రవ్యత్వపు నిష్పత్తిగా చెప్పవచ్చు. ఉదాహరణకు, బాంకు ద్రవ్యత్వపు నిష్పత్తిగా 20% నిర్వహిస్తుందనుకొందాం. అప్పుడు బాంకు ఈ వ్యవహారానికి సంబంధించినంతవరకు క్రింది పద్ధతిలో బాలన్స్ షీటును తయారుచేయవలసి ఉంటుంది.

'A' బాంకు ఆస్తి, అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| డిపాజిట్‌లు | 400 | నగదు | 400 |
| | ---- | | ---- |
| | 400 | | 400 |
| | ---- | | ---- |

రూ.400 నుంచి బాంకు 20% ని ద్రవ్యత్వపు నిష్పత్తి క్రింద ఉంచుతుంది. మిగిలిన మొత్తాన్ని ఋణాలు మంజూరు చేయడానికి వినియోగించవచ్చు. అంటే రూ 80 (20%) నగదుగా బాంకు తన దగ్గర ఉంచుకొని మిగిలిన రూ.320 (80%) ఋణంగా 'X' అనే వ్యక్తికి ఇవ్వవచ్చు. అప్పుడు 'A' బాంకు ఆస్తి అప్పులపట్టీ ఇట్లా ఉంటుంది:

'A' బాంకు ఆస్తి, అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| డిపాజిట్‌లు | 400 | నగదు | 80 |
| | | 'X' కు ఋణం | 320 |
| | ---- | | ---- |
| | 400 | | 400 |
| | ---- | | ---- |

'A' బాంకు 'X' కు ఋణం మంజూరు చేసి ఋణంమొత్తాన్ని అతని ఖాతాకు క్రెడిట్ చేయవచ్చు. 'X' అతని ఋణదాత 'B' బాంకులో ఖాతా ఉన్న 'Y' కి చెక్కు జారీ చేయవచ్చు. Mr. 'X' నుంచి చెక్కు లభించిన తరవాత Mr. Y, A బాంకు నుంచి నగదు తీసుకోకపోవచ్చు. అతడు చెక్కును B బాంకులో డిపాజిట్ చేయవచ్చు. B బాంకు ఆ మొత్తాన్ని A బాంకు నుంచి రాబడుతుంది. నగదు బాంకుల దగ్గరే ఉంటుంది. క్లియరింగ్ హౌస్ ద్వార 'A' బాంకు ఖాతా డెబిట్ చేయడం, B బాంకు ఖాతా క్రెడిట్ చేయడం ద్వారా ఖాతా సర్దుబాట్లు మాత్రమే జరిగాయి. ఆ విధంగా ద్రవ్యం బాంకుల దగ్గరే ఉంటుంది. వ్యక్తులు ఉపసంహరించుకోరు. అప్పుడు ఈ వ్యవహారం B బాంకు ఆస్తి అప్పుల పట్టీలో ప్రవేశించి కింది విధంగా ఉంటుంది.

'B' బాంకు ఆస్తి, అప్పుల పట్టీ

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| డిపాజిట్‌లు | 320 | నగదు | 320 |

B R A O U

| | | | |
|---|---|---|---|
| | 320 | | 320 |

ఈ మొత్తం రూ.320 నుంచి 20% (రూ.64) నగదుగా ఉంచి మిగిలిన నిల్వను (రూ.256) అప్పు ఇవ్వడానికి గానీ, వినిమయ బిల్లు డిస్కౌంటు చేయడానికి గాని ఇంకో వ్యక్తి Mr. Z నుంచి సెక్యూరిటీ కొనుగోలు చేయడానికి గానీ ఉపయోగించవచ్చు. ఒక వేళ ఈ మొత్తం రూ.256 వినిమయ బిల్లు డిస్కౌంటు చేయడానికి ఉపయోగిస్తే ఈ వ్యవహారం 'B' బాంకు ఆస్తి, అప్పుల పట్టీలో కింది పద్ధతిలో నమోదవుతుంది.

**'B' బాంకు ఆస్తి, అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| డిపాజిట్ లు | 320 | నగదు | 64 |
| | | డిస్కౌంటు చేసిన బిల్లులు | 256 |
| | 400 | | 320 |

బిల్లు ఋణదాతలు, వాళ్ళ ఋణం తాలుకు చెక్కు జారీ చేయవచ్చు. వాళ్ళు ఆ చెక్కును 'C' బాంకులో డిపాజిటు చేయవచ్చు. అప్పుడు ఈ వ్యవహారం 'C' బాంకు ఆస్తి అప్పుల పట్టీలో కింది విధంగా నమోదవుతుంది.

**'C' బాంకు ఆస్తి, అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| డిపాజిట్ లు | 256 | నగదు | 256 |
| | 256 | | 256 |

BRAOU

రూ.400 ఈ మొత్తం రూ.256 నుంచి 'C' బాంకుకు 20% ఉంచుకొని మిగిలిన మొత్తాన్ని రు.204.80, D బాంకులో ఖాతా ఉన్న ఇంకో వ్యక్తికి ఋణంగా మంజూరు చేశారనుకొందాం. అప్పుడు ఈ వ్యవహారాన్ని కింది విధంగా వ్రాయవచ్చు.

**'D' బాంకు ఆస్తి, అప్పుల పట్టీ**

| అప్పులు | రూ. | ఆస్తులు | రూ. |
|---|---|---|---|
| డిపాజిట్ లు | 256 | నగదు | 51.20 |
| | | ఋణం | 204.80 |
| | 256 | | 256.00 |

ఆ విధంగా కొత్త ఋణాలను డిపాజిట్ లను సృష్టించడం ద్వారా అసలు డిపాజిట్ రూ.400లను పూర్తిగా వాడుకొనే వరకు బాంకింగ్ వ్యవస్థలో ఈ ప్రక్రియ మళ్ళీ మళ్ళీ జరుగుతూనే ఉంటుంది. అసలు డిపాజిట్ రూ.400లతో అన్ని బాంకులు సృష్టించిన డిపాజిట్ ల మొత్తాన్ని పరిశీలిస్తే అది అసలు మొత్తం రూ.400

కలుపుకొని రూ.2000లకు సమానమని తేలుతుంది. అంటే బాంకింగ్ వ్యవస్థ రూ.400 ప్రధాన డిపాజిట్‌తో రూ.1600 అదనపు డిపాజిట్‌లు లేదా వ్యుత్పన్న డిపాజిట్‌లను సృష్టించాయన్న మాట.

ఇదే రీతిలో వాణిజ్య బ్యాంకులు రూ.400 కోట్ల ప్రధాన డిపాజిట్‌ల మీద రూ.1600 కోట్లు ఋణాలుగా మంజూరు చేస్తారు. ప్రజలు మొత్తం అంతటినీ నగదు రూపంలో ఉపసంహరించరు. 1/5 లేదా 20% మాత్రం నగదు రూపంలో తీసుకొంటారు. మిగిలిన లావాదేవీలు ఎక్కువగా చెక్కులు, డ్రాఫ్టులు మొదలైన వాటి ద్వారా పరిష్కారమవుతాయి. కాబట్టి వాణిజ్య బ్యాంకులు నగదు నిల్వ మొత్తం పరపతి సృష్టికి మూలస్తంభంగా లేదా ఆధారంగా పని చేస్తుంది. రూ.400 కోట్ల డిపాజిట్‌లలో ప్రజలు 20% (80 కోట్లు) డిపాజిట్‌లను ఉపసంహరించవచ్చు. ఈ మొత్తాన్ని రూ.80కోట్ల ప్రజల క్లెయిమ్‌లను తీర్చడానికి అట్టి పెడుతుంది. అంటేమిగిలిన నిల్వ రూ. 320 కోట్లు బాంకుల దగ్గర అనుపయోగ నగదు నిల్వలుగా నిలిచిపోతాయి. ఈ అనుపయోగ నిల్వలను క్రియాశీలక నిల్వలుగా మార్చే క్రమంలో బాంకింగ్ వ్యవస్థ మొత్తం మీద రూ.1600 కోట్లు మేరకు అప్పులిచ్చింది. ఈ ఋణాలు మనం ఇది వరకు చదువుకొన్న ఖాతా సర్దుబాట్లు ద్వారా కాగితం మీద మంజూరైనాయి. అసలైన నగదు వ్యక్తులకు చెల్లించలేదు. మంజూరు చేసిన రూ.1600 కోట్లు అప్పుకు గాను వారికి 20% మాత్రమే అవసరముంటుంది. ఈ మొత్తం రూ.320 కోట్లకు సమానం.

ఆ విధంగా బాంకులు ఫిక్స్‌డ్, సేవింగ్స్ డిపాజిట్‌ల రూపాల్లో ఉన్న మొత్తం ప్రధాన డిపాజిట్‌ల (రూ.400 కోట్లు) లో కొంత భాగాన్ని వడ్డీ చెల్లిస్తారు. కానీ వాళ్ళు మంజూరు చేసే ఋణాలు, బయానాల మీద రూ.1600 కోట్ల మొత్తం మీద అధిక వడ్డీ రేట్లు వసూలు చేస్తారు. వడ్డీ రేటు లోని ఈ భేదమే బాంకు లాభార్జనకు ప్రధానమైన ఆధారం. ద్రవ్యత్వపు నిష్పత్తి ఎక్కువయితే బాంకర్‌లు ఎక్కువ పరపతిని సృష్టించి ఎక్కువ లాభాలు పొందుతారు. ద్రవ్యత్వపు నిష్పత్తిని గనక 20% నుంచి 10%కి తగ్గిస్తే అవే రూ.400కోట్ల ప్రధాన డిపాజిట్‌లతో బాంకులు రూ.4000 కోట్ల డిపాజిట్లను కల్పిస్తారు. ఆ విధంగా ద్రవ్యత్వపు నిష్పత్తి తగ్గే కొద్దీ పరపతి పరిమాణాన్ని అధికం చేయవచ్చు. కాబట్టి 20% ద్రవ్యత్వపు నిష్పత్తిలో రూ.1/- డిపాజిటు రూ.4/- పరపతిని సృష్టిస్తుందని లేదా రూ.400/- కోట్ల డిపాజిట్ రూ.1600 కోట్ల అదనపు డిపాజిట్‌లను సృష్టిస్తుందని చెప్పడం సముచితం. ఈ పరపతి సృష్టి యంత్రాంగం ద్వారా బాంకులు తాము స్వీకరించే డిపాజిట్‌ల కంటే ఎన్నోరెట్లు అధికంగా అప్పులిస్తాయనడం పై వివరణ ద్వారా స్పష్టమౌతుంది. అదే విధంగా మొత్తం డిపాజిట్‌లు రూ.400 కోట్లనుకొందాం. ద్రవ్యత్వపు నిష్పత్తి 20% ఉన్నప్పుడు బాంకులు రూ.80 కోట్లను నగదుగా ఉంచుకొన్నాయనుకుందాం. అప్పుడు మిగిలిన నిల్వ రూ.320 కోట్లను రూ.1600 కోట్ల అదనపు డిపాజిట్‌లను సృష్టించడానికి వినియోగించినాయి. అప్పులు, డిపాజిటు పరపతి నిష్పత్తి 1:4 ప్రధాన డిపాజిట్‌తో కలుపుకొని మొత్తం డిపాజిట్‌లు రూ.400 కోట్ల నుంచి రూ.2000 కోట్లకు పెరిగాయి. కాబట్టి బాంకులు పరపతి ఉత్పత్తిదారులని ఆర్.యస్.సేయర్స్ చెప్పిన మాట సమంజసమే. ఈ ప్రక్రియను బహురూప డిపాజిటుల విస్తరణ పరపతి సృష్టి అని అంటారు.

### 8.6.3 డిపాజిట్ గుణకం

బాంకింగ్ వ్యవస్థ సృష్టించే పరపతి మొత్తం, ద్రవ్యత్వపు నిష్పత్తి, లేదా బాంకు డిపాజిట్‌ల మొత్తం తమ దగ్గరే నగదు రూపంలో ఉంచుకొని నగదు శాతంపై ఆధారపడిఉంటుంది. డిపాజిట్ గుణకాన్ని ఈ శాతం నిర్ణయిస్తుంది. కింది సూత్రంతో డిపాజిట్ గుణకాన్ని లెక్కించవచ్చు.

$$K = \frac{1}{r}$$

ఇక్కడ 'K'= డిపాజిట్ గుణం

r = డిపాజిట్ నగదు రిజర్వ్‌ల నిష్పత్తి.

BRAOU

నగదు రిజర్వ్‌ల నిష్పత్తి 20% అయితే డిపాజిట్ గుణకం $\frac{1}{20/100}$ లేదా $\frac{1}{1/5}$ లేదా 5 రెట్లు ఉంటుంది. ఇది 25% అయితే డిపాజిట్ గుణకం $\frac{1}{25/100}$ లేదా $\frac{1}{1/4}$ లేదా 4 రెట్లతో సమానం. నగదు రిజర్వ్‌ల నిష్పత్తి 10% నికి తగ్గితే డిపాజిట్ గుణకం $\frac{1}{10/100}$ లేదా $\frac{1}{1/10}$ లేదా 10 రెట్లు. ఆ విధంగా నగదు రిజర్వ్ రేటు తగ్గిన కొద్దీ డిపాజిట్ గుణకం పెరుగుతుంటుందని స్పష్టమవుతుంది. డిపాజిట్ గుణకంలో అదనపు డిపాజిట్‌లను గుణించడం ద్వారా బ్యాంకు వ్యవస్థ సృష్టించిన అదనపు లేదా వ్యుత్పన్న డిపాజిట్‌లను లెక్కించవచ్చు. బహు రూప పరపతి విస్తరణ ఉన్న మాదిరిగానే బాంకునుంచి డిపాజిటులను ఉపసంహరించినపుడు బహు రూప పరపతి కుదింపు కూడా ఉంటుంది. కాబట్టి క్రౌథర్ పేర్కొన్నట్లు బాంకుల నగదు లివర్ లాంటిది. దీనితో మొత్తం వ్యవస్థ అనుసంధానమవుతున్నది.

### 8.6.4 పరపతి సృష్టిపై పరిమితులు

బాంకింగ్ వ్యవస్థ సృష్టించగల గరిష్ట పరపతి అవధిని డిపాజిట్ గుణకం సూచిస్తున్నప్పటికీ పరపతి విస్తరణలో బాంకులు కొన్ని పరిమితులను ఎదుర్కొంటున్నాయి. వాణిజ్య బాంకులు తమ దగ్గర ఉంచుకొనే నగదుపై పరపతి సృష్టి ఆధారపడి ఉంటుంది. వాణిజ్య బాంకుల నగదు రిజర్వ్ శాతాన్ని కేంద్ర బాంకు నిర్ణయిస్తుంది. ఉదాహరణకు, భారతదేశంలో వాణిజ్య బాంకుల శాసనాత్మక ద్రవ్యత్వపు నిష్పత్తిని నికర ద్రవ్యత్వపు నిష్పత్తిని రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయిస్తుంది. కేంద్ర బాంకు నగదు నిల్వ నిష్పత్తిని పెంచి నట్లయితే వాణిజ్య బ్యాంకుల పరపతి సృష్టి సామర్థ్యం తగ్గిపోతుంది.

ప్రజల బాంకింగ్ అలవాట్ల వల్ల కూడా పరపతి పరిమాణం ప్రభావితమవుతుంది. ప్రజలు బాంకింగ్ అలవాటు పెంచుకుంటే బాంకులో ద్రవ్యాన్ని డిపాజిట్ చేస్తారు. వాళ్ళ దైనందిన లావాదేవీలను చెక్కులు, డ్రాఫ్టులు మొదలైన పరపతి సాధనాల ద్వారా సాగిస్తారు. అటువంటప్పుడు బాంకులు అధిక పరపతి సృష్టించగల స్థితిలో ఉంటాయి . కానీ ప్రజలకు బాంకింగ్ వ్యవస్థలో నమ్మకం లేక నగదును తమ దగ్గరే ఉంచుకోవడానికి ఇష్టపడి బాంకులనుంచి డిపాజిట్‌లను వాపసు తీసుకోనట్లయితే పరపతి పరిమాణం తగ్గిపోతుంది. నగదు రిజర్వ్ నిష్పత్తి కింది వాణిజ్య బాంకులు మొత్తం డిపాజిట్‌లలో కొంత నిర్ణీతమైన శాతాన్ని కేంద్ర బాంకు దగ్గర ఉంచాల్సి ఉంటుంది. ఉదాహరణకు, రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా ఈ నిష్పత్తిని కనిష్ట శాతం 3% నుచి 15%కి పెంచవచ్చు. ఈ మొత్తానికి వాణిజ్య బాంకులకు కేంద్ర బాంకు ఏవిధమైన వడ్డీ చెల్లించదు. ఈ నిష్పత్తిని పెంచడం ద్వారా వాణిజ్య బాంకుల పరపతి సృష్టి సామర్థ్యాన్ని తగ్గించవచ్చు.

వాణిజ్యబాంకులు పరపతి సృష్టి చేయగల శక్తి, మార్కెట్‌లో లభ్యమయ్యే మంచి సెక్యూరిటీలు, వినిమయబిల్లుల మీద ఆధారపడి ఉంటుంది. మంచి సెక్యూరిటీలు, అసలైన వినిమయ బిల్లులు లభ్యం కాకపోతే బాంకులు పరపతిని విస్తరించలేవు. ఆర్థిక పరిస్థితులు శ్రేయోదాయకంగాను, సమర్థకంగాను ఉన్నట్లయితే అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో వ్యాపారస్తులు, వర్తకులు అధికమైన పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తారు. ఇట్లాంటి సమర్థమైన వ్యాపార విజృంభణకాలంలో బాంకులు ఎక్కువ అప్పులు ఇవ్వవచ్చు. అయితే ఆర్థిక కార్యకలాపాలు తక్కువ స్థాయిలో ఉండేమాంద్య కాలంలో బాంకులు పరపతిని విస్తరించడానికి ముందుకు రాకపోవచ్చు.

కేంద్ర బ్యాంకు ద్రవ్య విధానం ప్రతి ద్రవ్యోల్బణ స్వభావం కలదైతే వాణిజ్య బాంకుల పరపతి సృష్టి సామర్థ్యం తగ్గిపోతుంది. ఆర్థిక వ్యవస్థలో పరపతి పరిమాణాన్ని నియంత్రణ చేయడానికి పరిణామాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ ఆయుధాలను కేంద్ర బాంకు ప్రయోగించవచ్చు.

### విమర్శ

ఆర్థిక శాస్త్రవేత్త అయిన ఎడ్విన్ కానన్, స్వయాన బాంకర్ అయిన వాల్టర్ లీఫ్‌లు, ప్రజలు బాంకుల నుంచి నగదులు ఉపసంహరించుకొంటే బాంకులు అధికంగా పరపతిని సృష్టించలేవని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎక్కువ కాలం తమ నగదును బాంకుల దగ్గర ఉంచకపోవచ్చు. డా॥ కానన్ బాంకును సభలు, నైట్‌క్లబ్‌లు సందర్శించే సమయంలో ప్రతి దినం 100 గొడుగులు డిపాజిట్ చేసిన క్లోక్ రూమ్‌తో పోల్చాడు. క్లోక్ రూమ్‌లో ఉన్న వ్యక్తి ఆ క్లబ్ పనిచేసే గంటలో 20 గొడుగుల కంటే ఎక్కువ డిమాండ్ లేదని అనుభవ పూర్వకంగా తెలుసుకొంటాడు. అందువల్ల అతడు 80 గొడుగులను అవసరమైన వారికిచ్చి వాళ్ళ దగ్గర నుంచి అద్దె వసూలు చేయడం ద్వారా కొంత ఆదాయం పొందుతున్నాడు. ఆ క్లోక్ రూమ్‌లో పని చేస్తున్నవాడు 80 గొడుగులను సృష్టించినాడని చెప్పగలమా? సృష్టించలేదనే చెప్పాలి. అతడు 80 గొడుగులకు మించి అద్దెకివ్వలేడు. అట్లాగే బాంకులు కూడా అవి సేకరించిన డిపాజిట్‌ల కంటె అధిక మొత్తాన్ని పరపతిగా ఇవ్వలేవు. ఈ వాదం ఏదో ఒక బాంకుకు అనువర్తింప చేస్తే నిజం కావచ్చు. అయితే మొత్తం బాంకింగ్ వ్యవస్థలో బాంకులు తాము సేకరించిన డిపాజిట్‌ల కంటె అధికంగా పరపతిని సృష్టించగలవనే చెప్పవచ్చు.

## 8.7. బాంకు పరపతి ప్రాముఖ్యం

బాంకు పరపతి అంటే బాంకులు మంజూరు చేసే ఋణాలు, బయానాలని అర్థం. దేశంలో లభ్యమవుతున్న వనరులను పూర్తిగా వినియోగించుకోవటానికి బాంకు పరపతి ఒక ముఖ్యమైన పెట్టుబడి సాధనం. పరపతిని ఉత్పాదకంగా ఉపయోగించినప్పుడు మొత్తం ఉద్యోగిత, ప్రజల ఆదాయాలు కూడా పెరుగుతాయి. మాంద్య కాలంలో ఆర్థిక కార్యకలాపాన్ని పుత్తేజపరచడానికి తద్వారా ఆర్థిక వ్యవస్థ కోలుకొనే దశ చేరుకొనేటట్లుగాఅధిక పరపతి సృష్టి జరిగింది. ఆ విధంగా బాంకు పరపతి ద్వారా లభించిన అదను పెట్టుబడితో దేశం లోని మొత్తం ఉత్పత్తి, వస్తు సేవల వినియోగం పెరుగుతాయి. పారిశ్రామిక వేత్తలు, వర్తకులు, వ్యాపారులు, తమ సంస్థల అభివృద్ధికి, విస్తరణకు సాధారణంగా బాంకు పరపతి మీదనే ఆధారపడతారు. వస్తు సేవల వినియోగాన్ని పరపతి పెంచుతున్నప్పుడు, ఆధునిక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో భారీ తరహా సంస్థల అభివృద్ధికి ప్రోత్సాహం వుంటుంది. వాటాలు, బాండ్లు, సెక్యూరిటీలు మొదలైన వాటిని జారీ చేసే వ్యాపార వ్యవస్థలకు పరపతి కీలకమైన పాత్ర నిర్వహిస్తుంది. పరపతి సృష్టికి వాణిజ్య బ్యాంకులు, భీమా కంపెనీలు, ఇతర ఆర్థిక సంస్థలు, ద్రవ్య సంస్థలు, ఇట్లాంటి సంస్థలు పని చేస్తాయి. రాష్ట్రం తన ఆదాయానికి ఎక్కువైనా తక్కువైనా ఖర్చుభరించడానికి పరపతి సహాయపడుతుంది. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థలో పరపతి చాలా ముఖ్యమైన స్థానం . ఎందుకంటే ఇతర రకాల ద్రవ్యంతో పాటు ఇది సుకరమైన, ఆదాను సమకూర్చే వినిమయ మాధ్యం సమకూరుస్తున్నది. పరపతి రాశిలో మార్పు మొత్తం ద్రవ్యం సప్లయ్‌లో మార్పుకు దారి తీస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యాకోచత్వ గుణాన్ని కలిగిస్తుంది. మూలధన ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, జె.ఎస్.మిల్. ఇట్లా అన్నాడు. "పరపతి అనేది మూలధనం ఒకరి నుంచి మరొకరికి బదిలీ చేయడమే అయినా ఇది మామూలుగా, సహజంగా ఆ మూలధనాన్ని సార్థకమైన విధంగా సమర్థతతో వుత్పత్తి కోసం వుపయోగించే వారి చేతికే చేరుతుంది".

పరపతి లేకుండా వున్న ఆధునిక ఆర్థిక వ్యవస్థ నిర్వహణను మనం ఊహించడానికి వీలు లేనంతగా పరపతి ప్రముఖపాత్ర వహిస్తున్నదని చెప్పవచ్చు.

## 8.8 సారాంశం / ముగింపు

డిపాజిట్లు స్వీకరించడం, రుణాలు మంజూరు చేయడం మరియు బిల్లులను డిస్కౌంట్ చేయడం

అనునవి వాణిజ్య బ్యాంకుల యొక్క ముఖ్యమైన విధి. వీటికి అదనంగా బాంకులు ఇతర విధులను కూడా నిర్వహిస్తుంది. ముఖ్యంగా చెక్కుల చెల్లింపును సమూహపరచటం, డ్రాఫ్టు మరియు బిల్లులను వినియోగదారుల తరపున కొనడముతో పాటు కొన్ని సాధారణ ఉపయోగసేవలను కూడా అందిస్తుంది. అనగా, లాకర్లను సమకూర్చడం మొదలగునవి.

బ్యాంకింగ్ వ్యవస్థలో లాభార్జన సెక్యూరిటీ మరియు ద్రవ్యత్యాభిరుచి అనునని మూడు ముఖ్యమైన సూత్రాలు. ఒక్కొక్కసారి ఇవి ఒకదానికొకటి పోటీ పడటం కూడా జరుగుతుంది. ముఖ్యంగా అనుభవం కలిగిన బ్యాంకర్లు లాభార్జన మరియు ద్రవ్యత్వంలోని బేధాలను సరిదిద్దడం జరుగుతుంది. ఏ బ్యాంకర్ అయినా సెక్యూరిటీకి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం వలననే ప్రజలకు బ్యాంకుపై ఉండాల్సిన నమ్మకం ఏర్పరచడం జరుగుతుంది.

బ్యాంకులు తమ వద్ద ఉన్నటువంటి డిపాజిట్ల నుండి రుణాలను ఇవ్వడం గమనించినాము. ఈ పద్ధతినే వాణిజ్య బ్యాంకులచే పరపతి సృష్టీకరణ అని అనవచ్చును. ఈ సిద్ధాంతం ఒక బ్యాంకుచే ఇవ్వబడిన ఋణం ఇంకొక బ్యాంకుకు డిపాజిట్లుగా మారుతుందనే ప్రమేయంపై ఆధారపడి ఉంది. ఆధునిక వ్యవస్థలో బ్యాంకులు ఒక దాని నొకటి సహాయపడుతున్నాయని ఈ ప్రమేయం నిజంచేస్తుంది. ఒక వేళ ఈ ప్రమేయం ఊహాగానమే అయినట్లైతే పరపతి సృష్టించడం వాణిజ్య బ్యాంకులచే పరపతి సృష్టించడం అను దానికి విలువ ఉండదు.

వాణిజ్య బ్యాంకులచే సృష్టించబడిన పరపతి ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు కావలసిన పరపతినందించడంలో ఆ దేశంలో ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించవచ్చును. కాని, అత్యధిక పరపతి సృష్టీకరణ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణానికి దారి తీయవచ్చు. అందువలన కేంద్రీయ బ్యాంకు వాణిజ్యబ్యాంకులచే సృష్టించబడిన పరపతిని నియంత్రణ చేయడం జరుగుతుంది.

రచన – డా॥ మల్లయ్య

## 8.9 సంప్రదింపు పుస్తకాలు


| | | | |
|---|---|---|---|
| 1. | R.S. Sayers | : | Modern Banking, VI Edition, Chapters 1,2 and 8 |
| 2. | Manning Dacey | : | British Banking Mechanism Chapters II and VIII |
| 3. | K.P.M. Sundaram | : | Money, Banking, Trade and Finance, Part II Chapters II and III |


## 8.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి ముప్పై పంక్తులలో జవాబులు రాయండి.

1. ప్రధాన, వ్యుత్పన్న డిపాజిట్ల మధ్య ఉన్న తేడాలను తెలపండి. సహాయక డిపాజిట్ లను బాంకులు ఎట్లా సృష్టిస్తాయి.?
2. "ఋణాలు" డిపాజిట్ లను సృష్టిస్తాయి", చర్చించండి.
3. వాణిజ్య బాంకుల ప్రధాన విధులేమిటి?
4. వాణిజ్య బాంకింగ్ సూత్రాలను వివరింపుము?

5. వాణిజ్య బాంకుల ఆస్తి, అప్పుల పట్టీ ఎందుకు సమతుల్యంగా వుంటుంది.?

II. **ఈ క్రింది పశ్నలకు ఒక్కొక్క దానికి 15 పంక్తులలో జవాబులిమ్ము**

1. ద్రవ్యత్వం, లాభదాయకత సూత్రాల మధ్య బాంకులు ఏవిధంగా సమతుల్యతను సాధిస్తాయో వివరింపుము.
2. వాణిజ్య బాంకుల ప్రధాన ఆస్తులు, అప్పులు ఏవి?
3. పరపతి సృష్టికి గల పరిమితులను తెలుపండి?
4. పరపతి సృష్టి ప్రయోజనాలు ఏమిటి?
5. వ్యుత్పన్న డిపాజిట్లు అనగా నేమి? అవి ఏ విధంగా సృష్టింపబడతాయి.?
6. డిపాజిట్ గుణకం గురించి వివరింపుము.

●●●

B R A O U

# భాగం – 9 : భారతీయ బాంకింగ్ విధానం

## విషయ క్రమం

9.0 ఉద్దేశాలు / లక్ష్యాలు
9.1 పరిచయం
9.2 ద్రవ్య మార్కెట్లు
9.3 ద్రవ్య మార్కెట్ వ్యవస్థీకరణ
9.4 బిల్ మార్కెట్లు
9.5 భారత ద్రవ్య మార్కెట్లు లక్షణాలు
9.6 ఆర్.బి.ఐ మరియు ద్రవ్య మార్కెట్
9.7 దేశీయ బాంకర్లు
9.8 దేశీయ బాంకర్ల లోని లోపాలు
9.9 దేశీయ బాంకర్లు మరియు ఆర్.బి.ఐ
9.10 భారతీయ వాణిజ్య బాంకులు
9.11 భారతదేశంలో బాంకింగ్ వ్యవస్థ వృద్ధి
9.12 వాణిజ్యబాంకుల జాతీయీకరణ
9.13 జాతీయీకరణ తదుపరి వాణిజ్య బాంకుల అభివృద్ధి
9.14 ముగింపు మరియు సారాంశము
9.15 సంప్రదించు పుస్తకాలు
9.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 9.0 ఉద్దేశాలు / లక్ష్యాలు

ఈ భాగం యొక్క ముఖ్య ఉద్దేశం భారతదేశంలో బాంకింగ్ వ్యవస్థ స్వరూపం వృద్ధి, భారతీయ ద్రవ్యమార్కెట్ లో వివిధ భాగాలు, మరియు భారతీయ బాంకింగ్ వ్యవస్థలో సరికొత్త మార్పులను గురించి విశ్లేషించడం.

ఈ భాగం చదివిన తదుపరి మీరు ఈ క్రింది భావనలను అవగాహన చేసుకోగలుగుతారు.

- భారత ద్రవ్య మార్కెట్లు స్వభావం – లోపాలు
- భారతదేశంలో దేశీయ బాంకర్ల ప్రాముఖ్యత – లోపాలు
- భారతీయ వాణిజ్య బాంకుల అభివృద్ధి మరియు స్వభావం
- వాణిజ్య బాంకుల జాతీయికరణ – జాతీయికరణ తదుపరి వాణిజ్య బాంకుల అభివృద్ధి మొదలగునవి.

## 9.1 పరిచయం

ద్రవ్య వ్యవహార లావాదేవీలు జరుగు ప్రదేశమునే బాంకు అందురు. అందువలననే అన్ని బాంకులను కలిపినచో దానిని ద్రవ్య మార్కెట్లు అందురు. భారతీయ బాంకింగ్ విధానాన్ని విశ్లేషించే కంటే ముందు భారతీయ ద్రవ్య మార్కెట్లులోని ముఖ్య లక్షణాలను తెలుసుకోవడం మంచిది.



BRAOU

భారతీయ ద్రవ్య మార్కెటు రెండు ముఖ్యమైన లక్షణాలను కలిగి ఉంది. ఒకటి సంఘటిత మరియు ఆధునిక బాంకింగ్ విధానం. రెండవది అసంఘటిత మరియు దేశీయ బాంకర్లు. సంఘటిత రంగంలో అన్ని వాణిజ్యబాంకులు కలవు. 1969లో 14 ముఖ్యమయిన వాణిజ్య బాంకులను జాతీయం చేయడం జరిగినది. జాతీయం తదుపరి వీటి యొక్క అభివృద్ధిలోను, వివిధ విధానాలలోను అనేక మార్పులను గమనించవచ్చు.

## 9.2 ద్రవ్యమార్కెటు

"ద్రవ్య మార్కెట్" అనే పదం, స్వల్పకాలిక నిధులను స్వీకరించి ఇచ్చే మార్కెట్‌ను సూచిస్తున్నది. ద్రవ్య మార్కెట్ నగదు లేదా ద్రవ్యంతో వ్యవహరించదు. అయితే ఇది స్వల్ప కాలానికి రాసిన వర్తకపు బిల్లులు ప్రామిసరినోట్లు, ప్రభుత్వ పత్రాలతో వ్యవహరిస్తుంది. ఇంకో విధంగా చెప్పాలంటే స్వల్పకాలిక నిధుల కొనుగోలు, అమ్మకాలు జరిగే తావే ద్రవ్య మార్కెట్. మాడెన్ (Madden) నాడెర్ (Nadder) ల ప్రకారం "స్వల్పకాలిక నిధులను అప్పుగా ఇవ్వడం, తీసుకోవడం జరిపే నొక నిర్ణీత దేశానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలలో ఎక్కువభాగం చెల్లింపు జరిపే యంత్రాంగమే ద్రవ్యమార్కెట్." అచార్య క్రౌథర్ (Crother) "ద్రవ్యమార్కెట్" కు ఎక్కువగా సంతృప్తికరమైన, అంగీకార యోగ్యమైన నిర్వచనాన్ని ఇచ్చినాడు. "సమీప ద్రవ్యానికి సంబంధించిన వివిధ శ్రేణులతో వ్యవహరించే వివిధ సంస్థలకు ఇచ్చిన సమిష్టి పేరే ద్రవ్యమార్కెట్" అని అంటున్నాడు. స్వల్పకాలిక బిల్లులు 'సమీపద్రవ్యం'గా ప్రసిద్ధమైనవి. ఆ విధంగా స్వల్పకాలిక నిధులకు ద్రవ్యమార్కెట్ రిజర్వాయర్ అని పై నిర్వచనాలవల్ల స్పష్టమవుతున్నది. ఇది స్వల్పకాలిక నిధులు పొగై, స్వల్పకాలానికి ఆర్థిక వసతి అవసరమైన వ్యక్తులకు లభ్యమయ్యే తావు. వినిమయ బిల్లులు, బాంకర్ స్వీకృతి మొదలైనటువంటి వివిధ రకాల పరపతి పత్రాలను ఉంచి ఒక రోజునుంచి ఆరునెలల కాలపరిమితి వరకు నిధులను ఈ మార్కెట్ నుంచి అప్పుగా తీసుకోవడం జరుగుతుంది.

ప్రతిదేశానికి తన సొంత ద్రవ్యమార్కెట్ ఉంటుంది. అయితే అంతర్జాతీయంగా రెండు ద్రవ్యమార్కెట్లు మాత్రమే ప్రసిద్ధమైనాయి. అవి 1. లండన్ ద్రవ్యమార్కెట్, 2. న్యూయార్క్ ద్రవ్య మార్కెట్. డిస్కౌంట్ గృహాలు, బాంక్ ఆఫ్ ఇంగ్లాండు, వాణిజ్య బాంకులు లండన్ ద్రవ్యమార్కెట్‌తో వ్యవహరిస్తున్న ప్రధానభాగాలు.న్యూయార్క్ ద్రవ్యమార్కెట్ లో కిందివి సంఘటిత భాగాలుగా ఉన్నాయి. 1.ఫెడరల్ రిజర్వు సిస్టమ్, 2. యునైటెడ్ స్టేట్స్ ట్రెజరి, 3. బాంకులు, 4. విదేశ బాంకులు, 5. స్టాక్, వస్తు వినిమయ సంస్థలు, 6. భీమా కంపెనీలు, 7. డిస్కౌంట్ గృహాలు మొదలైనవి.

ఈ దశలో ద్రవ్యమార్కెట్, మూలధన మార్కెట్ల మధ్య తేడాను తెలుసుకోవడం అవసరం, ద్రవ్యమార్కెట్, స్వల్పకాలిక నిధుల మార్కెట్ కాగా, మూలధన మార్కెట్ దీర్ఘకాలిక నిధుల మార్కెట్‌ను సూచిస్తున్నది. కొన్ని సార్లు ఒకే సంస్థ రెండు విధులను నిర్వహిస్తుంది. ఏమైనప్పటికీ, దీర్ఘకాలిక నిధుల విషయంలోనే ప్రత్యేకీకరణ సాధించిన సంస్థలు కొన్ని ఉన్నాయి. అవిగాక ఇతర సంస్థలు స్వల్పకాలిక నిధులను మాత్రమే అందిస్తాయి.

## 9.3 ద్రవ్య మార్కెటు ఏర్పాటు

ద్రవ్య మార్కెట్‌కు బహుజాతీయ లక్షణం ఉంటుంది. ఇందులో వివిధ సబ్ మార్కెట్లు ఉంటాయి. వీటిల్లో ప్రతి ఒక్కటి వివిధ రకాల స్వల్పకాలిక పరపతిని అందిస్తుంది. ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన కొన్ని ముఖ్యమైన భాగాలను కింద వివరించడం జరిగింది.

ద్రవ్యమార్కెటు

పిలుపు ద్రవ్య మార్కెట్ | స్వీకృతి మార్కెట్ | బిల్లు మార్కెట్

i). **పిలుపు ద్రవ్య మార్కెట్**

అత్యంత స్వల్పకాలిక ఋణాల కోసం ఉద్దేశించిన మార్కెట్ పిలుపు ద్రవ్య మార్కెట్. ఈ ఋణాలను ఏ సమయంలోనైనా లేదా తక్కువ వ్యవధి నోటీసు ఇచ్చి వెనక్కి తీసుకోవచ్చు. కాబట్టి ఇవి పిలుపు ఋణాలుగా ప్రధానంగా ప్రసిద్ధమైనాయి. ఈ ఋణాలను కొద్ది రోజులకు సామాన్యంగా ఏడు రోజులకు మించకుండా - ఇస్తారు. అయితే చాలా తరచుగా ఈ ఋణాలను రోజువారీ లేదా అప్పటిక కప్పటి కోసం ఇవ్వడం జరుగుతుంది. పిలుపు ఋణాలకు అదనపు సెక్యూరిటీ అవసరం లేదు. ఇవి అధిక ద్రవ్యత్వాన్ని కలిగి ఉంటాయి. ఈ ఋణాలను తరచుగా స్టాక్ఎక్స్‌ఛేంజ్‌లలోని బ్రోకర్లు, డీలర్లు ఉపయోగించుకొంటారు.

వాణిజ్య బాంకులతో పాటు స్టాక్ ఎక్స్‌ఛేంజ్ బ్రోకర్లు, డీలర్లు పిలుపు ద్రవ్యమార్కెట్‌లో భాగంగా ఉంటారు. వాణిజ్యబాంకులు ఋణదాతలుగా వ్యవహరిస్తూ ఉండగా స్టాక్ ఎక్స్‌ఛేంజ్ బ్రోకర్లు, డీలర్లు ఋణగ్రస్తులుగా వ్యవహరిస్తారు.

ii). **స్వీకృతి మార్కెట్**

వ్యాపారి లావాదేవీల (స్వదేశ, విదేశ లావాదేవీలు రెండూ) వల్ల ఏర్పడే బాంకర్ల స్వీకృతుల మార్కెట్‌ను స్వీకృతి మార్కెట్ సూచిస్తున్నది. రేమాండ్, పి.కెంట్, బాంకర్ స్వీకృతిని కింది విధంగా వివరించినాడు. "ఒక వ్యక్తి లేదా సంస్థ ఒక బాంకు మీద రాసిన డ్రాఫ్ట్. దీన్ని బాంకు అంగీకరిస్తుంది. అందువల్ల అది నియుక్తమైన పార్టీకలేదా బేరర్‌కు భవిష్యత్తులో నిర్దేశించిన కాలంలో కొంత మొత్తాన్ని చెల్లిస్తుంది." బాంకర్ స్వీకృతి చెక్కు కంటె భిన్నమైందిగా తప్పనిసరిగా గ్రహించాలి. ఈ రెండింటిలో చెక్కు డిమాండ్ మీద చెల్లించదగింది. స్వీకృతి భవిష్యత్తులో చెల్లించదగింది. అంతర్జాతీయ వర్తకంలో వస్తువుల గమనానికి ఆర్థిక సహాయమందించడానికి బాంకర్ల స్వీకృతులను ప్రధానంగా వాడతారు. దేశీయ నౌకా రవాణ సరుకు కోసం, వస్తువుల నిల్వ కోసం కూడా వీటిని వాడతారు. బాంకర్ స్వీకృతిని సులభంగా అమ్మవచ్చు. స్వీకృతి మార్కెట్‌లో దాన్ని సులభంగా డిస్కౌంట్ చేయవచ్చు. లండన్ ద్రవ్య మార్కెట్‌లో బాంకర్ల స్వీకృతి విషయంలో ప్రత్యేక సంస్థలు ఉన్నాయి. వాటిని 'స్వీకృతి గృహాలు' అని అంటారు.

BRAOU

## 9.4 బిల్లు మార్కెట్

ద్రవ్య మార్కెట్‌లో బిల్లు మార్కెట్ కూడా ఒక ప్రధానమైన అంగం. బిల్లు మార్కెట్ లేదా డిస్కౌంట్ మార్కెట్ తక్కువ కాల పరిమితి గల బిల్లుల కొనుగోలు, అమ్మకాలు జరిగే మార్కెట్‌ను సూచిస్తుంది. ఈ మార్కెట్ ఎక్కువగా, వినిమయ బిల్లులు, ట్రెజరీ బిల్లుల వంటి తక్కువ కాలపరిమితి గల పత్రాల విషయంలో లావాదేవీలు జరుపుతుంది. ఖాతాదారులకు ద్రవ్యాన్ని అప్పుగా ఇవ్వడానికి వాణిజ్య బాంకులు ఈ వినిమయ బిల్లులను డిస్కౌంట్ చేస్తాయి. దేశంలోని వాణిజ్య బాంకులకు ఆర్థిక వసతి కల్పించడానికి కేంద్ర బాంకు వీటిని రీడిస్కౌంట్.

## 9.5 భారతీయ ద్రవ్య మార్కెట్

భారతీయ ద్రవ్యమార్కెట్ మొత్తం సజాతీయమైన తత్వమున్న వ్యవస్థకాదు. వడ్డీ రేట్ల స్వరూపంలో

వ్యత్యాసాన్ని బట్టి దీన్ని స్థూలంగా వ్యవస్థీకృతమైన, వ్యవస్థీకృతంకాని విభాగాలుగా విభజించడం జరిగింది. వ్యవస్థీకృతమైన విభాగంలో రిజర్వుబాంక్ ఆఫ్ఇండియా, స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా సముదాయం, ప్రభుత్వరంగ వాణిజ్య బాంకులు, వినిమయ బాంకులు, కేంద్ర, రాష్ట్ర పారిశ్రామిక కార్పోరేషన్ లు, రాష్ట్ర సహకార బాంకులు ఉంటాయి.

వ్యవస్థీకృతం కాని విభాగంలో దేశీయ బాంకర్లు, వడ్డీ వ్యాపారులు మొదలైనవారు ఉంటారు. రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియాకు ద్రవ్యమార్కెట్‌తో సన్నిహిత సంబంధం ఉంటుంది. ద్రవ్యమార్కెట్ లో ఇది ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నది. ద్రవ్యమార్కెట్ లోని కరెన్సీ, పరపతి ప్రవాహాలను నియంత్రిస్తున్నది.

భారతీయ ద్రవ్యమార్కెట్ నిర్వహణను మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి i). పిలుపు ద్రవ్య మార్కెట్, ii). అనుషంగిక ఋణ మార్కెట్, iii). బిల్లు మార్కెట్.

### i). పిలుపు ద్రవ్య మార్కెట్

భారతదేశంలో పిలుపు ద్రవ్యమార్కెట్, భారతీయ వాణిజ్య బాంకులు పరస్పరం అత్యల్ప కాలం కోసం ద్రవ్యాన్ని ఇచ్చి పుచ్చుకోవడాన్ని సూచిస్తున్నది. పిలుపు ద్రవ్యమార్కెట్‌లో ద్రవ్యాన్ని తీసుకోవడానికి అదనపు సెక్యూరిటీలు అవసరం లేదు. భారతీయ పిలుపు ద్రవ్య మార్కెట్ కార్యకలాపాలు ప్రధానంగా బొంబాయి, కలకత్తా, కొంతవరకు మద్రాసు వంటి నగరాలకు పరిమితమైనాయి. ఇచ్చి పుచ్చుకొనే మొత్తం నిధులు రోజు రోజుకూ మారుతూ ఉంటాయి. అయితే ఇవి రూ.70 కోట్లకు మించవు. భారతీయ వాణిజ్య బాంకులు , కొన్ని వినిమయ బాంకులు భారతదేశంలోని పిలుపు ద్రవ్యమార్కెట్‌కు సంబంధించిన ప్రధాన నిర్వాహకులు. పిలుపు ద్రవ్యమార్కెట్ కార్యకలాపాలలో స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా పాల్గొనదు. 'గ్రిండ్ లేస్ బాంకు" న్యూయార్క్‌కు చెందిన ఫస్టు నేషనల్ సిటీ బాంకు" వంటి వినిమయ బాంకులు ఈ మార్కెట్ లో ప్రధానంగా పాల్గొనే సంస్థలు. భారతదేశంలో పిలుపు ద్రవ్యమార్కెట్ అభివృద్ధి చెందలేదు. బొంబాయి, కలకత్తా, మార్కెట్లలో వసూలు చేసే వడ్డీ రేట్లలో ఎంతో వ్యత్యాసముంది. భారతీయ పిలుపు ద్రవ్యమార్కెట్‌కు రెండు కాలాలుంటాయి. అవి 1. మంద కొడికాలం (మే-అక్టోబర్), 2. పని ఒత్తిడి కాలం (నవంబర్ - ఏప్రిల్).

### ii). అనుషంగిక ఋణ మార్కెట్

భారతీయ ద్రవ్యమార్కెట్ లోని మరొక ప్రముఖమైన భాగం అనుషంగిక ఋణమార్కెట్.

ఈ మార్కెట్ లో ఋణాలను మూడు రూపాలలో ఇవ్వడం జరుగుతుంది. 1. ఋణం 2. ఓవర్ డ్రాఫ్టు, 3. నగదు పరపతి, ప్రభుత్వ బాండ్లు, ప్రథమ తరగతి కంపెనీల వాటాలు, సులభంగా అమ్ముడు బోయే, ధరలో ఎక్కువ వ్యత్యాసం లేని వ్యావసాయిక, యంత్ర నిర్మిత వస్తువులు వంటి అదనపు సెక్యూరిటీల మీద ఋణాలనిస్తారు. షెడ్యూల్డ్ వాణిజ్య బాంకులకు సంబంధించిన ఆస్తులలో ఎక్కువ భాగం ఈ అనుషంగిక ఋణాల రూపంలో ఉంటాయి.

### iii). బిల్లు మార్కెట్

బిల్లు మార్కెట్ భారతదేశంలో 1952లో స్థాపితమైంది . భారతీయ వాణిజ్యబాంకులు, విదేశీ బాంకులు వినిమయ బిల్లులనూ ఆమోదిత పార్టీల అర్హమైన వాణిజ్య పత్రాలనూ డిస్కౌంటు చేస్తాయి. దేశీయ బిల్లులను, 90 రోజుల వ్యవధి గల స్వల్పకాలిక ప్రభుత్వ సెక్యూరిటీలను బిల్లు మార్కెట్ స్వీకరిస్తుంది.

బిల్లు మార్కెట్లు భారతదేశంలో చాల తక్కువ సంఖ్యలో ఉన్నాయి. రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా. బిల్లు మార్కెట్లను ప్రోత్సహించడానికి ప్రత్యేక సౌకర్యాలను ప్రకటించినప్పటికి అవి అభివృద్ధిని సాధించలేదు. దేశానికి సంబంధించిన అంతర్గత వర్తకంలో ఎక్కువభాగం ప్రధానంగా వ్యావసాయిక వస్తువులకు సంబంధించి ఉన్నందువల్ల అంతర్గత బిల్లుల కొరత ఉన్నది. అందుచేత భారతదేశంలోని బిల్లు మార్కెట్ విదేశ వర్తకం చేసే వస్తువులు, స్వల్పకాలిక ప్రభుత్వ సెక్యూరిటీల కోసమే మనుగడ సాగిస్తున్నది. మనదేశంలో కూడా మంచి బిల్లు మార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి ద్రవ్య అధికారులు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు.



BRAOU

## 9.6 భారతీయ ద్రవ్య మార్కెట్ లక్షణాలు

i). **సమైక్యత లేకపోవడం**

భారతీయ ద్రవ్యమార్కెట్ లోపాలలో, ఒకదానితో ఒకటి అనుసంధించని విభిన్నభాగాలల్లోకి మార్కెటు విభజితం కావడమనేది ప్రధానమైన లోపం. గతంలో ద్రవ్యమార్కెట్‌కు సంబంధించిన వివిధ సభ్యులమధ్య సంబంధాలు సద్భావపూర్వకంగా ఉండేవి కావు. అయితే 1935లో రిజర్వు బాంకు ఆఫ్ ఇండియాను స్థాపించడం తోను, 1949 లో బాంకింగ్ రెగ్యులేషన్ చట్టాన్ని అమోదించడంతోను పరిస్థితులు చాలా వరకు మెరుగుపడినాయి. లైసెన్సు ఇవ్వడం, శాఖలను ప్రారంభించటం, వాటా మూలధనం, ఇవ్వవలసిన ఋణాలు, అడ్వాన్సుల రకాలు మొదలైనటువంటి విషయాలలో ద్రవ్యమార్కెట్‌కు సంబంధించిన అన్ని విభాగాలను రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా సమానంగా పరిగణిస్తున్నది. ద్రవ్యమార్కెట్‌కు చెందిన వ్యవస్థీకృత విభాగంలో రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా సార్థకమైనది. రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా సమకూర్చిన రీ డిస్కౌంటింగ్, ఋణగ్రహణ సౌకర్యాలమీద వాణిజ్యబాంకులు, సహకార బాంకులు రెండూ కూడా అధికంగా ఆధారపడి ఉన్నాయి.

ii). **దేశీయ బాంకర్ల ఉనికి**

దేశీయ బాంకర్లు ఉండడమనేది భారతీయ ద్రవ్యమార్కెట్‌కు చెందిన మరొక ముఖ్యమైన బలహీనత. దేశీయ బాంకర్లు బాంకింగ్ చేయడంలోను, ఆర్థిక సహాయమందించడంలోను తమ సొంత నియమాలనే అనుసరిస్తారు. రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా నియంత్రణకు లోబడి ఉండరు. దేశీయ బాంకర్లను తన నియంత్రణలోకి తీసుకొని రావాలని రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. ఏమైనప్పటికి, దేశీయ బాంకులలో ఎక్కువభాగం వ్యవస్థీకృత ద్రవ్య మార్కెట్‌నుంచి రీ డిస్కౌంటింగ్ సౌకర్యాన్ని పొందడం ద్వారా, వ్యవస్థీకృత ద్రవ్య మార్కెట్ కిందికే వస్తాయి.

iii). **ద్రవ్య వడ్డీ రేట్లలో తేడాలు**

భారతీయ ద్రవ్యమార్కెట్‌లో మరొక ముఖ్యమైన లోపం, వైవిధ్యంతో కూడిన వడ్డీ రేట్లు ఉండడం, ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన ఒక విభాగం నుంచి మరొక విభాగానికి నిధులు ప్రవహించకుండా నిశ్చలంగా ఉండడమే వడ్డీ రేట్ల వైవిధ్యానికి మూలకారణం. అయితే ప్రస్తుతం ఈ లోపాన్ని అంతో ఇంతో తొలగించడం జరిగింది. ప్రస్తుతం విభిన్నమైన ద్రవ్య వడ్డీ రేట్లు, సక్రమంగా వాటంతటవే బాంకు రేట్లలోని మార్పులకు సర్దుబాటు కావడం జరిగింది.

iv). **భిన్న కేంద్రాలలో వడ్డీ రేట్లలో తేడాలు**

విభిన్న ప్రాంతాలలో - బొంబాయి, కలకత్తాలతో సహా, ద్రవ్య వడ్డీ, రేట్లలో అసమానత ఉండడం భారతీయ ద్రవ్యమార్కెట్‌కు సంబంధించిన మరొక ముఖ్యమైన లోపం. భిన్న కేంద్రాలలో విభిన్నమైన వడ్డీ రేట్లు ఉండడం, సెక్యూరిటీల ధరలలో హెచ్చు తగ్గులకు దారి తీస్తుంది. రిజర్వుబాంకు ఉన్నప్పటికీ ఈ భేదాలు ఈ రోజు వరకు కూడా నిలకడగా కొనసాగుతున్నాయి. ఏమైనప్పటికి, రిజర్వుబాంకు, దేశంలోని వివిధ ప్రాంతాలమధ్య నిధుల పంపకపు వ్యవస్థను సుసంబద్ధం చేసి మార్పు చేసింది. ఆ విధంగా దేశం మొత్తం మీద ద్రవ్యవడ్డీ రేట్లను సమానం చేయడానికి మార్గమేర్పరిచింది.

v). **ద్రవ్యమార్కెట్‌కు సంబంధించిన కాలిక ఒత్తిడులు**

పంట లేదా పని ఒత్తిడి కాలం (నవంబర్) లో భారతీయ ద్రవ్యమార్కెట్ కాలిక ద్రవ్య ఒత్తిడులను ఎదుర్కొంటున్నది. ఈ కాలంలో ద్రవ్య మార్కెట్‌లో నిధుల కొసం అధిక డిమాండ్ ఉంటుంది. తత్ఫలితంగా మార్కెట్ నిధుల కొరతను ఎదుర్కొంటున్నది. అయితే దానికి విరుద్ధంగా మందకొడికాలం

(జూలై - అక్టోబర్) లో నిధులు నిరుపయోగంగా పడి ఉంటాయి. ఈ పరిస్థితి ద్రవ్య రేట్లలో అధికమైన వైవిధ్యాలకు దారి తీస్తుంది. ఇట్లాంటప్పుడు రేట్లు మందకొడికాలంలో 1 శాతం నుంచి పని ఒత్తిడి కాలంలో 15శాతం వరకు మారుతూ ఉంటాయి.

### vi). బాగా అభివృద్ధి చెందిన బిల్లు మార్కెటు లేకపోవడం

భారతీయ ద్రవ్య మార్కెట్‌లో స్వల్పకాలిక బిల్లుల కొనుగోలు, అమ్మకాలు జరిపే బాగా అభివృద్ధి చెందిన బిల్లుమార్కెట్ లేదు. పరపతి వ్యవస్థ మృదువుగా పనిచేయడానికి బాగా వ్యవస్థీకృతమైన బిల్లు మార్కెట్ అవసరం. దేశంలోని వివిధ పరపతి ఏజెన్సీలను కేంద్రబాంకుకు అనుసంధించడానికి కూడా బిల్లు మార్కెటు అవసరమే. లండన్ బిల్లు మార్కెట్‌లో వినిమయ బిల్లులను డిస్కౌంటు చేయడానికి లేదా కాలపరిపక్వత వచ్చే వరకు బిల్లులను అట్టి పెట్టుకోవడానికి విదేశీ వినిమయ బాంకులు విదేశవరక్తంలో పెట్టుబడి పెట్టడానికి సంబంధించిన ఆచరణ, బిల్లు మార్కెట్ లేకపోవడానికి గల ముఖ్యమైన కారణాలలో ఒకటి. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా 1952లో బిల్లు మార్కెటు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం వాస్తవంగా బిల్లుల మార్కెటు కాదు. అయితే ఇది రిజర్వు బాంకు నుంచి వాణిజ్య బ్యాంకులు అప్పు తీసుకోవడానికి యోగ్యమైన వ్యవస్థ. అయితే 1970లో రిజర్వుబాంకు పేపర్ బిల్లు మార్కెటును ప్రవేశపెట్టింది. ఇందులో స్వల్పకాలిక వర్తకపు బిల్లుల అమ్మకం, కొనుగోళ్లు జరుగుతాయి. ఇది కొత్త బిల్లు మార్కెటుగా ప్రసిద్ధి పొందింది. భారతదేశంలో బాగా అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెటును స్థాపించడానికి, సముచితమైన ద్రవ్యవిధానం ద్వారా ద్రవ్య మార్కెటుకు సంబంధించిన వివిధ భాగాలను సమైక్య పరచాల్సిన అవసరం ఉంది. రిజర్వు బాంకు బిల్లు మార్కెటును అభివృద్ధి పరచి, డిస్కౌంటు గృహాలను ప్రారంభించాలి.

## 9.7 రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా – భారతీయ ద్రవ్య మార్కెట్

ఇంతకు ముందు చేసిన చర్చ, భారతీయ ద్రవ్యమార్కెటుకు సంబంధించిన కొన్ని లోపాలను తొలగించడంలో రిజర్వుబాంకు నిర్వహించిన పాత్రను తెలియచేసింది. భారతీయ ద్రవ్య మార్కెటుకు చెందిన భిన్న విభాగాల మధ్య భేదాలను తొలగించడానికి రిజర్వుబాంకు సమర్థవంతమైంది. భారతీయ, విదేశీ జాయింటు స్టాక్ బాంకుల మధ్య భేదాన్ని తుడిచిపెట్టడం జరిగింది. విభిన్న ప్రాంతాలలోనూ, భిన్నకాలాల్లోను అమల్లో ఉన్నటువంటి వడ్డీ రేట్లలోని వైవిధ్యాలను ఉపశమింపచేయడం జరిగింది. ఓపెన్ మార్కెటు కార్యకలాపాలు, బిల్లు మార్కెటు పథకాల ద్వారా ద్రవ్య ఒత్తిడులలో పరిగణించ దగిన తగ్గింపును తీసుకొని రావడం జరిగింది.

ఏమైనప్పటికీ, రిజర్వుబాంకు పరిష్కరించకుండా నిలిచిపోయిన లోపాలు చాలా ఉన్నాయి. బిల్లు మార్కెటు లేకపోవడమనే లోపం, బిల్లులను డిస్కౌంటు చేయడం ద్వారా ద్రవ్యమార్కెటు నుంచి మిగులును ఉపసంహరించే రిజర్వు బాంకు సామర్థ్యాన్ని పరిమితం చేస్తున్నది. బాంకులు తమ నగదురిజర్వులు, డిపాజిట్ల మధ్య నిర్ణీత నిష్పత్తులలో నగదును ఉంచుకోవు కాబట్టి, అసమగ్రమైన ద్రవ్యమార్కెటు అభివృద్ధి, కొన్ని బాంకులకు క్లిష్టమైన సమస్యలను కల్పిస్తున్నది. దేశీయ బాంకర్లు ఇప్పటికే ద్రవ్య మార్కెటులో ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమిస్తున్నారు. ఆ బాంకర్లు ఇంకా మిగిలిన ద్రవ్య మార్కెటుతో సంఘటితం కావలసి ఉంది.

## 9.8 దేశీయ బాంకర్లు

దేశీయ బాంకింగ్ వ్యవస్థ చాలా పురాతనమైనది. భారతీయ ఆర్థిక వ్యవస్థలో దేశీయ బాంకర్లు చాలా ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించినారు. వాళ్ళను షరాబులు, షాహుకారులు, మహాజనులు, చెట్టియార్లు, కొత్వాళ్ళు, సరాపులు మొదలైన పేర్లతో పిలుస్తారు. వీళ్ళలో చిన్న వడ్డీ వ్యాపారుల నుంచి కొన్ని సార్లు షెడ్యూల్డ్

బాంకుల వ్యాపారాన్ని సైతం అధిగమించే వ్యాపార రంగాలి పెద్ద పెద్ద షరాబుల వరకు భిన్న పరిమాణాల్లో ఉన్నారు దేశీయ బాంకర్లు హూండీల ద్వారా దేశంలోని అంతర్గత వర్తకానికి పెట్టుబడులను సమకూరుస్తారు. దేశీయ బాంకర్లను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. 1. బాంకింగ్ వ్యాపారాన్ని మాత్రమే చేసేవారు. 2. వర్తకాన్ని బాంకింగ్ వ్యాపారాన్ని చేసేవారు. 3. ప్రధానంగా వర్తకులుగా ఉండి, తమ మిగులు నిధులను బాంకింగ్ వ్యాపారంలో కూడా ఉపయోగించేవారు. దేశీయ బాంకర్లలో ఎక్కువభాగం పైన పేర్కొన్న రెండో వర్గానికి చెందినవారే ఉన్నారు.

భారతీయ కేంద్ర బాంకింగ్ విచారణ కమిటీ, దేశీయ బాంకర్ లేదా బాంకును "డిపాజిట్లను స్వీకరిస్తూ హుండీలతో వ్యవహరిస్తున్న లేదా ద్రవ్యాన్ని అప్పు ఇస్తున్న వ్యక్తి లేదా ప్రయివేటు సంస్థ" అని నిర్వచించింది. ఈ కమిటీ ప్రకారం దేశీయ బాంకరుకు వడ్డీ వ్యాపారికి భేదమున్నది. వడ్డీ వ్యాపారి ప్రధాన కార్యకలాపం అప్పుఇవ్వడమే. బాంకింగు వ్యాపారాన్ని చేపట్టడం అతని విధి కాదు. ఎవరినైనా దేశీయ బాంకరుగా పిలవడానికి అవసరమైన నియమం, డిపాజిట్లను అంగీకరించడం అనే అభిప్రాయాన్ని ఈ కమిటీ వ్యక్తం చేసింది. అయితే ఆచరణలో చాలామంది దేశీయ బాంకర్లు డిపాజిట్లను అంగీకరించరు. కాబట్టి ఒక వ్యక్తిని దేశీయ బాంకరుగా పిలవడానికి అవసరమైన పూర్వాపేక్షితంగా ఈ నియమాన్ని పరిగణించకూడదు.

దేశీయ బాంకింగ్ ప్రధానంగా జైన్‌లు, మర్వారీలు, చెట్టియార్లు కలిసి ఉన్న వైశ్యకులం వంటి కొన్ని కులాలకే పరిమితమై ఉంది. దేశం మొత్తం మీద వైశ్యులు, జైన్‌లు విస్తరించి ఉన్నారు. మార్వారీలు రాజస్థాన్, బొంబాయి, కలకత్తాల్లో ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. చెట్టియార్ల కార్యకలాపం ప్రధానంగా మద్రాసుకే పరిమితమైంది. దేశంలోని వివిధ ప్రాంతాలలోను, బొంబాయి, కలకత్తా, మద్రాసు వంటి వర్తక కేంద్రాలలోను ఈ దేశీయ బాంకర్లలో చాలా మందికి కార్యాలయాలు, శాఖలు ఉన్నాయి. ఈ శాఖలను ఆ బాంకర్ల ప్రతినిధులు నిర్వహిస్తారు. ఈ ప్రతినిధులను 'మునిమ్'లు లేదా 'గుమస్తా'లు అంటారు. వీళ్ళు నిజాయితీకి, కృషికి, సమర్థతకు, పెట్టింది పేరు. వీళ్ళు నియత కాలిక రిటర్న్‌లను నివేదికలను ప్రధానకార్యాలయాలకు సమర్పిస్తూ ఎప్పటికప్పుడు సూచనలను పొందుతూ ఉంటారు.

దేశీయ బాంకర్లు సాధారణంగా ఎవరికి వారు స్వతంత్రంగా వ్యవహరిస్తారు. అయితే వాళ్ళలో కొంతమంది వృత్తి సంఘాలుగా సంఘటితమవుతారు. ఈ వృత్తి సంఘాలు దేశీయ బాంకర్ల సాధారణ ఆసక్తులకు సంబంధించిన విషయాలను చర్చిస్తాయి. ఆ సంఘంలోని సభ్యుల మధ్యగల వివాదాలను పరిష్కరిస్తాయి.. దివాలా విషయాలకు సంబంధించిన న్యాయస్థానాలుగా పనిచేస్తాయి. ఇటీవలి కాలాల్లో దేశీయ బాంకర్లు, బొంబాయిలోని షరాబు (Sharffs) ల అసోసియేషన్, మార్వారీఛేంబర్ ఆఫ్ కామర్స్,ఢిల్లీలోని బాంకర్స్ అసోసియేషన్ మొదలైనటువంటి సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఈ సంఘాలు సాధారణంగా దేశంలోని భిన్న ప్రాంతాల్లో ఉన్నటువంటి దేశీయ బాంకర్లను ఒక చోటికి తీసికొని రావడానికి కృషి చేస్తున్నాయి. ఏమైనప్పటికీ, వాళ్ళలో చాలామంది ఇప్పటికీ సంఘటితం కాకుండా ఉన్నారు.

దేశీయ బాంకర్లుకు వివిధ తరగతులమధ్య సరి అయిన సహకారం లేదు. వాళ్ళు బలమైన కులాభిమానంతో ఒకటైనారు.

దేశీయ బాంకర్లకు నియతమైన,క్రమబద్ధమైన బాంకింగ్ పరిజ్ఞానం ఉండదు. వాళ్ళు తమ సొంతశైలి, తీరులోనే ఆచరణాత్మక శిక్షణ పొందుతారు. క్రమంగా అనుభవాన్ని సంపాదిస్తారు. వాళ్ళ వ్యవస్థాపనలు చిన్నవిగా ఉంటాయి. పొదుపుగా ఉంటాయి. వాళ్ళ ఖాతాలు సాధారణంగాను, ఖచ్చితంగాను ఉంటాయి. వాళ్ళు బాంకింగ్‌కు, వర్తకానికి ప్రత్యేక ఖాతాలను నిర్వహించరు. అప్పుతీసుకొనే వ్యక్తుల కుటుంబ చరిత్ర వాళ్ళకు బాగా తెలుసు కాబట్టి, ఏ విధమైన సెక్యూరిటీ కోసం వాళ్ళు పట్టుపట్టరు. అప్పు తీసుకొనే వ్యక్తుల పరపతి పాత్రత గురించి వాళ్ళకు ఒక అభిప్రాయం కూడా ఉంటుంది. దేశీయ బాంకర్ల వ్యాపార పద్ధతులు చాలా సామాన్యంగా ఉంటాయి. గ్రామీణప్రజలకు అమోదయోగ్యంగానూ, సిద్ధంగా లభ్యమయ్యేవిధంగాను ఉంటాయి.

ఈ బాంకర్లు తమ సొంత ద్రవ్యంతోనే బాంకింగ్ వ్యాపారాన్ని నడుపుతారు. అయితే వాళ్ళు ప్రజలనుంచి కూడా డిపాజిట్లను స్వీకరించి, వడ్డీ చెల్లిస్తారు.అసలు మొత్తం, డిపాజిటు కాలవ్యవధి, మార్కెట్ పరిస్థితులు, వ్యక్తిగత సంబంధాలు మొదలైనటువంటి అంశాల మీద వడ్డీ రేటు ఆధారపడి ఉంటుంది.

సహకార బాంకులు, జాయింట్ స్టాక్ బాంకుల నుంచి పోటీ పెరిగిన కారణంగా ఇటీవలి సంవత్సరాలలో దేశీయ బాంకర్లు స్వీకరించిన డిపాజిట్ల పరిమాణం పడిపోతూ ఉన్నది. సాధారణంగా దేశీయ బాంకర్లు నగుదులో తప్ప చెక్కు రూపంలో ఉపసంహరణలను అనుమతించరు. ఇతరులనుంచి అప్పు తీసుకోవడం ద్వారా వనరులను సేకరిస్తారు. నగరాలలో స్టేట్ బాంకు, జాయింట్ స్టాక్ బాంకుల నుంచి ఆమోదిత బాంకర్లు రాసిన ప్రామిసరినోట్లు లేదా వాళ్ళు ఎండార్సు చేసిన డిస్కౌంటింగ్ హుండీల డిమాండ్ మీద వీరు ఆర్థిక వసతిని పొందుతారు. వీళ్ళు సాధారణంగా వ్యవసాయదారులు చిన్న తరహా వ్యాపారస్తులతో వ్యవహరిస్తారు. ఏమైనప్పటికి వీళ్ళకు వ్యవసాయదార్లతో ప్రత్యక్ష సంబంధం ఉండదు. వాళ్ళు తాము సంబంధాలు నెలకొల్పుకొని ఉన్న స్థానిక వడ్డీ వ్యాపారులు, వ్యాపారస్తుల ద్వారా వ్యవసాయదారులకు ఆర్థిక సహాయాన్నందిస్తారు.

## అప్పులిచ్చే పద్ధతులు

దేశీయ బాంకర్లు వ్యాపారం చేసే పద్ధతులు కాలగతిలో పాతవైనప్పటికి వర్తకానికి పరిశ్రమకు ఆర్థిక సహాయాన్నందిస్తున్న వివిధ ఆర్థిక సంస్థలలో దేశీయ బాంకర్లు చాలా ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించారు. అప్పులిచ్చే వాళ్ల పద్ధతుల్లో రాతపూర్వకమైన డిమాండ్ ప్రామిసరినోట్ల పద్ధతి ఒకటి. పెద్ద పెద్ద ఋణాల సందర్భంలో వాళ్ళు సెక్యూరిటీలను కోరతారు. ఋణాన్ని ధ్రువపరుస్తూ, వడ్డీ రేటును పేర్కొంటూ అప్పు తీసుకునే వ్యక్తి సంతకం చేసిన రశీదు డిమాండుకు అప్పు ఇవ్వడం రెండో పద్ధతి. ఋణ సంబంధమైన వడ్డీ రేటుతో సహా అన్ని షరతులను తెలిపే స్టాంపులు గల చట్టబద్ధమైన ఫారాలమీద రాసిన బాండ్ల మీద అప్పు ఇవ్వడం మూడో పద్ధతి. బాంకర్‌కు సంబంధించిన పుస్తకంలో అతికించిన స్టాంపులపైన అప్పు తీసుకునే వ్యక్తి సంతకాన్ని తీసుకొని అప్పివ్వడం నాలుగో పద్ధతి. ఈ పద్ధతిలో ఋణ షరతులు మౌలికంగా నిర్ణయమవుతాయి. భూమి ఇల్లు లేదా ఏదో ఒక ఇతర ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పివ్వడం ఐదో పద్ధతి. దేశీయ బాంకర్లు, హుండీలను గ్రహించడం ద్వారా డిస్కౌంట్ చేయడం ద్వారా తమ ఖాతాదారులకు ఆర్థిక సహాయాన్నందించడం చివరి పద్ధతి.

హుండీలను దేశీయ వినిమయ బిల్లులని అంటారు. అవి రెండు రకాలు 1. దర్శని 2. ముద్దతి, ఇవి డిమాండు యూసెన్స్ (Usance) వినిమయ బిల్లులవంటివే. నిధులను ఒక చోటు నుంచి మరొక చోటికి పంపడానికి 'దర్శని' హుండీలను వాడతారు. వ్యాపారస్తులు పరస్పరం ఆర్థిక సహాయన్నందించుకోవడానికి 'ముద్దతి' హుండీలను ఉపయోగిస్తారు.

## దేశీయ బాంకర్లు జాయింట్ స్టాక్ బాంకుల మధ్య సంబంధం

దేశీయ బాంకర్లు ప్రధానంగా తమ సొంత నిధుల మీదనే ఆధారపడదతారు. ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన వ్యవస్థీకృత విభాగంలో వీరికి తక్కువ సంబంధం ఉంటుంది. ఏమైనప్పటికి పని ఒత్తిడికాలాల్లో, ద్రవ్యం ఎక్కువగా అవసరమైనప్పుడు, వాళ్లు తమ హుండీలను జాయింటు స్టాకు బాంకుల దగ్గర రీడిస్కౌంట్ చేస్తారు. ఒకరు లేదా ఇద్దరు బాంకర్లు ఒక వ్యాపారి సంతకం చేసిన డిమాండ్ ప్రామిసరి నోట్ల మీద జాయింట్ స్టాక్ బాంకులు, స్టేట్ బాంకు దగ్గర కూడా దేశీయ బాంకర్లు అప్పుతీసుకొంటారు. ఏమైనప్పటికీ, జాయింట్ స్టాక్ బాంకులు, స్టేటు బాంకు ఒక ప్రత్యేక పరిమితి వరకే వీరికి అప్పులిస్తాయి. అంతేకాక అవి, తమ ఆమోదిత జాబితాల్లో ఉన్న దేశీయ బాంకర్లకు మాత్రమే అప్పులిస్తాయి.

దేశీయ బాంకర్లు, జాయింట్ స్టాక్ బాంకులు వ్యాపారస్తుల మధ్య అనుసంధానంగా వ్యవహరించడానికి తయారైనారు. వాళ్ళు వ్యాపారస్తులకు అప్పులిచ్చి వాళ్ళమీద హుండీలు రాస్తారు. ఈ హుండీల మీద దేశీయ

BRAOU

బాంకరు సంతకం ఉంటుంది కాబట్టి, వీటిని జాయింటు స్టాక్ బాంకులు సులభంగా రీ డిస్కౌంట్ చేస్తాయి. స్టేట్ బాంకులు ఆ హుండీలను రీ డిస్కౌంట్ చేయకముందే అట్లాంటి ఎండార్స్‌మెంట్ అవసరం. ఎందుకంటే, ఏ హుండీ అయిన ఇద్దరు స్వతంత్ర వ్యక్తులు ఎండార్స్ చేస్తే గానే డిస్కౌంట్ చేయకూడదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం పేర్కొంటున్నది.

## 9.9. దేశీయ బాంకర్ల లోపాలు

దేశీయ బాంకర్లు సక్రమంగా వ్యవస్థీకృతం కాలేదు. వాళ్ళు సంప్రదాయబద్ధులు, అంతే గాక పరస్పరం ఈర్ష్యాపరులు. వాళ్ళ మధ్య సమన్వయం లేదు. పొరవలేదు. వాళ్ళు పూర్వకాలిక వ్యాపార పద్ధతుల నవలంబిస్తారు. వ్యవస్థీకృత బాంకింగ్ ప్రాథమిక లక్షణమైనటువంటి పెద్దతరహా డిపాజిట్ల వ్యాపారాన్ని వాళ్ళు చేపట్టరు. తత్ఫలితంగా గ్రామీణ ప్రజల చిన్న మొత్తాల పొదుపులను సేకరించలేరు. కొద్దో గొప్పో హుండీలతో వ్యవహరిస్తారు. నగదుతో గ్రామీణ ప్రజలకు ఆర్థిక సహాయాన్నందిస్తారు. అధిక వడ్డీ రేట్లను వసూలు చేస్తారు. వాళ్ళు వసూలు చేసే వడ్డీ రేటు 25 నుంచి 100 శాతం వరకు ఉంటుందని కొంత మంది నిపుణులు గమనించారు.

దేశీయ బాంకర్ల నిర్వహణ పద్ధతిలో కొన్ని లోపాలున్నాయి. వాళ్ళు ప్రైవేట్ వర్తక కార్యకలాపాలతో బాంకింగ్ వ్యాపారాన్ని ముడిపెట్టినారు. అంతేగాక ఈ రెండు రకాల కార్యకలాపాలకు ప్రత్యేకమైన ఖాతాలను తెరవరు. తమ అకౌంట్స్‌ను ప్రకటించడంగానీ, ఆడిట్ చేయించడంగాని చేయరు. తమ కార్యకలాపాలను స్వతంత్ర యూనిట్లు గానే నిర్వహిస్తారు. రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా నియంత్రణలోకి రావడానికి వాళ్ళు ఇష్టపడరు. భారతదేశంలో పూర్తిగా వ్యవస్థీకృతమైన ద్రవ్య మార్కెట్ అభివృద్ధి అవరోధానికి కొంతవరకు వీరి బాధ్యత వుంది.

భూమి అభివృద్ధి పనుల కోసం దేశీయ బాంకర్లు ఇచ్చిన ఋణం చాలా తక్కువ. ఋణంలో ఎక్కువ భాగాన్ని వడ్డీ చెల్లింపులకోసం, లేదా పాత బాకీల పరిసమాప్తి కోసం ఇచ్చినారు. కాబట్టి వాళ్ళు అనుసరిస్తున్న అప్పులిచ్చే కార్యకలాపం అప్పు తీసుకొనే వ్యక్తులకు హానికరమని పరిగణించడం జరిగింది. దేశీయ బాంకర్లు క్రమానుసారంగా వడ్డీని రాబట్టుకొనేంత కాలం అసలు మొత్తం చెల్లింపు పట్ల శ్రద్ధ చూపెట్టరు. ఈ పద్ధతి వల్ల అప్పు తీసుకొన్న వ్యక్తుల మీద వాళ్ళకు శాశ్వతంగా పట్టు ఉంటుంది.

పైన పేర్కొన్న లోపాలున్నప్పటికీ దేశంలోని ద్రవ్య మార్కెట్‌లో దేశీయ బాంకర్లు ఎంతో ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తున్నారని అంగీకరించక తప్పదు. మొత్తం అంతర్గత వర్తకంలో దాదాపు 75 శాతం నుంచి 90 శాతం వరకు దేశీయ బాంకర్లు ఆర్థిక సహాయాన్నందించినారని షరాబు (Shroff) కమిటీ అంచనా వేసింది.

దేశీయ బాంకర్లకు వ్యతిరేకంగా వెలిబుచ్చిన విమర్శల్లో అధిక భాగం సరిగా నిరూపించలేనివని కొందరి అభిప్రాయం. దేశీయ బాంకర్లు ఋణాన్ని స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణంగా ప్రత్యేకించినారని వారి అభిప్రాయం. ఆస్తిపూచీ మీద తప్ప దీర్ఘకాలిక ప్రయోజనాలకు వాళ్ళు ద్రవ్యాన్ని అప్పివ్వరు.

దేశీయ బాంకర్లు అందించిన పరపతి వల్లనే వ్యవసాయం, వర్తకం, వాణిజ్యం, చేతి పనులు, కుటీర పరిశ్రమలు మొదలైన వాటికి అస్థిరత్వం ఏర్పడి కొనసాగడం సాధ్యమైంది. జాయింట్ స్టాక్ బాంకులు అధిక సంఖ్యలో నిర్వహింపబడుతున్నప్పటికీ, వ్యవసాయం, వర్తకం, చిన్న తరహా పరిశ్రమలకు, ఆర్థిక సహాయాన్నందించడంలో దేశీయ బాంకర్లు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తూనే ఉన్నారు.

ఏమైనప్పటికీ, దేశీయ బాంకర్లు కఠినమైన నియమనిబంధనలకు బద్ధులు కారు. జాయింట్ స్టాక్ బాంకుల దగ్గర కంటె దేశీయ బాంకర్ల నుంచి వర్తకులు స్థూలంగా ఋణాలను పొందగలరు.

## 9.10 దేశీయ బాంక్‌లు – రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా

అతి పురాతన కాలం నుంచి దేశంలో దేశీయ బాంకులు ప్రధానమైన పాత్రను నిర్వహిస్తున్నప్పటికీ, వ్యవస్థీకృతమైన బాంకింగ్ వ్యవస్థ నియంత్రణకు దూరంగా నిలిచిపోయినాయి. సెంట్రల్ బాంకింగ్ ఎంక్వైరీ కమిటీ 1931, భారతీయ ద్రవ్యమార్కెట్‌కు సంబంధించిన రెండు రంగాలను కలిపే అవసరాన్ని నొక్కి చెప్పింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ప్రత్యక్ష సంబంధాలలోకి దేశీయ బాంకర్లను తీసుకొని రావాలని ఈ కమిటీ సూచించింది. ప్రస్తుతం బాంక్ లేని ప్రాంతాలకు, జాయింట్ స్టాక్ బాంకులు లేదా సహకార బాంకులు ప్రజల అవసరాలను సాధారణంగా తీర్చలేని జనాభాకు బాంకింగ్ సౌకర్యాన్ని సమకూర్చడానికి దేశీయ బాంకర్లను ప్రోత్సహించాలని ఈ కమిటీ భావించింది. 1935లో రిజర్వు బాంకును స్థాపించిన నాటినుంచి కూడా దేశీయ బాంకర్లను ఆ బాంకు నియంత్రణలోకి తీసుకొని రావాలనే ప్రయత్నాలు, అప్పుడప్పుడూ జరుగుతూనే ఉన్నాయి. దేశీయ బాంకర్ల ప్రత్యక్ష అనుసంధానం కోసం 1937 లో రిజర్వుబాంకు ఒక డ్రాఫ్ట్ పథకాన్ని తయారు చేసింది. ఈ పథకానికి చెందిన ప్రత్యేక లక్షణాలను కింద పేర్కొనడం జరిగింది.

1. దేశీయ బాంకర్లు, తమకు తాము సక్రమమైన బాంకింగ్ వ్యాపారనికి పరిమితం కావాలి. సముచితమైన కాలంలోపల వాళ్ళు తమ ట్రేడింగ్, కమీషన్ వ్యాపారాన్ని వదిలిపెట్టాలి.
2. దేశీయ బాంకర్లు సక్రమమైన ఖాతా పుస్తకాలను గుర్తింపు పొందిన పద్ధతిలో నిర్వహించాలి. వాటిని అర్హత పొందిన ఆడిటర్లచేత ఆడిట్ చేయించాలి.
3. పశ్చిమ దేశాల విధానమైన అకౌంటింగ్ బాంకింగ్ విధానాలకే అనువుగా వాళ్ళు మారాలి.
4. దేశీయ బాంకర్లు తమ ఖాతాలను, కార్యకలాపాలను నియతకాలికంగా రిజర్వుబాంకుకు సమర్పించాలి.
5. తాము బాంకింగ్ కార్యకలాపానికి చెందిన డిపాజిట్ పక్షాన్ని వాళ్ళు అభివృద్ధి చేయాలి.
6. వాళ్ళ దగ్గర కనిష్ట నిర్వహణ మూలధనం ఉండాలి.
7. అస్పష్టమైన హుండీ వ్యవస్థను విడనాడాలి. ఇది నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్‌గా తయారవ్వాలి.
8. దేశీయ బాంకర్లు, లండన్‌లోలాగా డిస్కౌంట్ హౌస్‌కు సంబంధించిన పాత్రను నిర్వహించాలి.
9. వాళ్ళు తమకు తాము రిజర్వు బాంకు పర్యవేక్షణ, నియంత్రణలకు లోబడి ఉండాలి. దేశీయ బాంకర్ల వ్యాపారాన్ని బాంకింగ్ మార్గాల్లో క్రమబద్ధం చేయడానికి రిజర్వు బాంకుకు హక్కు ఉండాలి. ప్రతిఫలంగా రిజర్వుబాంకు, షెడ్యూల్డు బాంకులకు ఇస్తున్న సౌకర్యాలను దేశీయ బాంకర్లకు కూడా విస్తరింపజేయాలి.

దేశీయ బాంకర్లు పైన పేర్కొన్న నియమాలను అంగీకరించడానికి తిరస్కరించినారు. బాంకింగ్ వ్యాపారాన్ని ఇతర వ్యాపార కార్యకలాపాలనుంచి వేరు చేయడానికి వాళ్ళు ఇష్టపడడం లేదు. డిపాజిట్ల అంగీకార సూచనలతో వాళ్లు ఒప్పుకోవడం లేదు. బాంకింగ్ వ్యాపారంలో వాళ్ళ కొచ్చే నష్టాన్ని పూడ్చటానికి రిజర్వుబాంకు సమకూర్చే సౌకర్యం చాలదని వాళ్ళు వాదించినారు. 1954లో షరాబు కమిటి, దేశీయ బాంకర్లను రిజర్వు బాంకుతో అనుసంధించడానికి సంబంధించిన సమస్యలను పరిశీలించింది. ఈ కమిటీ కూడా దేశీయ బాంకర్ల హుండీలను రిజర్వుబాంకు ప్రోత్సహించాలని సిఫారసు చేసింది 1961లో మొత్తం భారతీయ షరాబు కమిటి రిజర్వు బాంకు దేశీయ బాంకర్ల మధ్య ప్రత్యక్ష సంబంధం కోసం అభ్యర్థించింది.

## 9.11 భారతీయ వాణిజ్య బాంకులు

ఈనాడు భారతీయ బాంకింగ్ జాతీయ లక్ష్యాలతో సమాంతరంగా వృద్ధి పొందింది. స్వాతంత్ర్యం వచ్చే వరకు మన బాంకింగ్ వ్యవస్థ వలస స్వభావంతో ఉండేది. వాణిజ్యం, ఎగుమతి గృహాలకు మాత్రమే ఈ వ్యవస్థ

పరపతి కార్యకలాపం పరిమితమై ఉండేది. స్వాతంత్ర్యం తరువాత ఇది పునర్వ్యవస్థీకృతమైంది. తయారీ పరిశ్రమల ఆర్థిక అవసరాలను తీర్చడానికి కూడా ప్రారంభించింది. అభివృద్ధి చెందిన వ్యవస్థకు సంబంధించిన అన్ని ఆపేక్షితాలు దీనికి ఉన్నాయి. అయితే దీని పరిమాణం వేగం తక్కువ. డిస్కౌంటు గృహాలు, జారీ గృహాలు, సేవింగ్స్ బాంకులు, పెట్టుబడి ట్రస్టులు, పెట్టుబడి బాంకుల వంటి కొన్ని సహాయక సంస్థలు దీనికి లేవనేది వాస్తవమైన విషయం. అయితే కొన్ని విషయాల్లో భారతీయ ద్రవ్య మార్కెట్, బ్రిటన్, అమెరికా దేశాలు తప్ప మిగిలిన దేశాలలో ద్రవ్య మార్కెట్ కంటె ఎక్కువ అభివృద్ధి సాధించిందని చెప్పవచ్చు. ఏమైనప్పటికీ, భారతదేశంలో ఇప్పటికీ దేశీయ బాంకర్లు, వడ్డీ వ్యాపారులు ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్నారనే వాస్తవం విస్మరించరానిది. ఇప్పటికీ, ఈ దేశీయ బాంకర్లు, వడ్డీ వ్యాపారులు భారతదేశ అంతర్గత వర్తకం, వ్యవసాయ రంగాలకు దాదాపు 50శాతం ఆర్థిక సహాయాన్నందిస్తున్నారు.

## 1. వాణిజ్యబాంకుల వర్గీకరణ

ప్రస్తుతం వాణిజ్య బాంకులను కింది విధముగా వర్గీకరించవచ్చు. (i) షెడ్యూల్డ్ బాంకులు, (ii) నాన్ షెడ్యూల్డ్ బాంకులు, (iii) లైసెన్స్ పొందిన, లైసెన్స్ పొందని, బాంకులు. (iv) విదేశ బాంకులు , (v) వ్యాపార బాంకులు లేదా డిపాజిట్ల బాంకులు.

## I) షెడ్యూల్డు బాంకులు

సెక్షన్ 42 (B) ప్రకారం, రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా చట్టం 1934, రెండో షెడ్యూల్‌లో చేరిన బాంకు. షెడ్యూల్డ్ బాంకు అట్లా రెండో షెడ్యూల్‌లో చేరాలని అపేక్షిస్తున్న వాణిజ్య బాంకులకు ఆర్థిక సామర్థ్యం ఉండాలి. అట్లాంటి బాంకు కింది నియమాలను పాటించాల్సి ఉంటుంది.

### ఎ) మూలధనం, రిజర్వులు

రెండో షెడ్యూల్‌లో చేరాలని అపేక్షిస్తున్న బాంకుకు, చెల్లించిన మూలధనం, రిజర్వుల సమిష్టి విలువ రూ.5 లక్షలకు తక్కువగాకుండా ఉండాలి. ఇక్కడ 'విలువ' అంటే వాస్తవమైన లేదా మారకం చేయదగిన విలువ. అంతేకాని సంబంధిత బాంకు పుస్తకాల్లో చూపించే నామమాత్రపు విలువ కాదు. మామూలు భాషలో దీన్ని 'నికర మూల్యము'ని అంటారు. అంటే బయటి ఋణాలను తీసేస్తే మిగిలే పరిష్కరించదగిన కనిపించే, కనిపించని ఆస్తులని అర్థం. బాంకుకు సంబంధించిన వివిధ ఆస్తులు, అప్పుల విలువ మదింపులో రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు,సంబంధిత బాంకు అధికారులకు బేదాభిప్రాయాలు ఏర్పడినప్పుడు రిజర్వుబ్యాంకు అధికారుల మదింపే అమలవుతుందని పేర్కొంటున్నది.

### బి) బాంకు కార్యకలాపాలు డిపాజిట్ దారులకు హానికరం కాకూడదు.

బాంకు, తన ప్రస్తుత డిపాజిట్‌దారులకు లేదా భవిష్యత్తులో ఏర్పడే డిపాజిట్ దారులకు హనికరమైన పద్ధతిలో వ్యవహారాలను నిర్వహించడం గానీ నిర్వహించబడేటట్లుగా గానీ ఉండకూడదు. మేనేజ్‌మెంట్ నిజాయితీని విస్మరించి ప్రవర్తించినపుడు లేదా సొష్టమైన బాంకింగ్ సూత్రాలు లేదా ఆచరణలతో నిమిత్తం లేకుండా ఏ పనినైనా చేస్తున్నప్పుడు, ఆ బాంకు డిపాజిట్‌దారుల ఆసక్తులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు చెప్పవచ్చు.

### సి) కంపెనీ లేదా ప్రకటిత సంస్థ

కంపెనీల చట్టం 1956 సెక్షన్ 3 లో నిర్వచించినట్లు బాంకు ఒక కంపెనీగా ఉండాలి లేదా దాని తరపున కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంస్థగా ఉండాలి. లేదా భారతదేశానికి వెలుపల ఏ ప్రాంతాల్లోనైనా అమల్లో ఉన్న ఏ శాసనం కింద అయిన నమోదైన కార్పొరేషన్ లేదా కంపెనీగా ఉండాలి. ఆ విధంగా, ఒక వ్యాపారి లేదా భాగస్వామ్య సంస్థ బాంకింగ్ వ్యాపారం చేయడాన్ని బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం నిరోధిస్తున్నది. పైన పేర్కొన్నటువంటి షరతులు సంతృప్తికరంగా ఉన్నాయో లేదో బాంకు పుస్తకాలను, ఖాతాలను తనిఖీ చేసిన తరవాత నిశ్చయించాల్సి ఉంటుంది. ఈ షరతులను పూర్తి చేసినప్పుడు మాత్రమే బాంకును రెండో



BRAOU

షెడ్యూల్ లో కలపడానికి రిజర్వుబాంకు ఆదేశించవచ్చు. షెడ్యూల్ లో చేరిన తరువాత పైన పేర్కొన్న షరతులలో ఏ ఒక్క షరతైనా అనుపాలించడంలో బాంకు విఫలమైతే లేదా అది పరిసమాప్తి చెందితే ఆ బాంకు బాంకింగ్ వ్యాపారం చేయదు.

### షెడ్యూల్డు సహకార బాంకులు

బాంకింగ్ కంపెనీల చట్టానికి సంబంధించిన నిబంధనలు కొన్ని 1965 లో మొట్టమొదటిసారిగా సహకారసంఘాలకు కూడా విస్తరించినాయి. తదనుసారంగా, ఒక లక్ష రూపాయలకు తక్కువగా కుండా చెల్లించిన మూలధనం, రిజర్వులు ఉన్నటువంటి రాష్ట్ర సహకార బాంకులు, కేంద్ర సహకార బాంకులు, ప్రాథమిక వ్యవసాయేతర పరపతి సంఘాలు అన్నీ కూడా రిజర్వు బాంకు నియంత్రణ, నిబంధనల పరిధిలోకి వచ్చాయి. పర్యవసానంగా 'బాంకింగ్ కంపెనీల చట్టం' పేరు 'బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం' గా మారింది.

### షెడ్యూల్డు బాంకుల స్థితి

భారతదేశంలోని షెడ్యూల్డు బాంకులు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ఫెడరల్ రిజర్వు వ్యవస్థకు సంబంధించిన మెంబర్ బాంకుల వంటివే. ఈ కిందివి భారతదేశంలోని షెడ్యూల్డు బాంకులు. 1) జాతీయం చేసిన 20 బాంకులు 2) స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, దాని సంబంధిత బాంకులు ఏడు 3) అన్ని విదేశీ బాంకులు, రాష్ట్ర సహకార బాంకులు 4) ఇతర భారతీయ బాంకులు. ఈ బాంకులన్నీ కొన్ని సౌకర్యాలు పొందడానికి అర్హమైనవి ఇవి కొన్ని బాధ్యతలకు లోబడి ఉంటాయి. ఈ బాంకుల కున్న ప్రత్యేక హక్కులను కింద వివరించడం జరిగింది.

ఎ). రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా దాని ఏజెన్సీల కార్యాలయాల ద్వారా బాంకు డ్రాఫ్ట్ మెయిల్ లేదా టెలిగ్రాఫిక్ బదిలీల రూపంలో డబ్బు పంపే సదుపాయాలు ఈ బాంకులకు ఉంటాయి. ఈ సదుపాయాలను ఉచితంగా లేదా కనిష్ట రుసుం ఒక (1) రూపాయగా ఉండి 1/64 శాతం లేదా 1/32 శాతంగా గల రాయితీ రేట్లతో పొందవచ్చు.

బి) రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా చట్టం సెక్షన్ 17కు సంబంధించిన వివిధ సబ్ – సెక్షన్ల కు లోబడి అడ్వాన్సులను, సెక్షన్ 18కింద అత్యవసర అడ్వాన్సును ఈ బాంకులు పొందవచ్చు. ఈ సౌకర్యం పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదిక మీద అనుమతించబడుతుంది. ఎందుకంటేదీన్ని ఉపయోగించుకోవాల్సిన గరిష్ట కాలపరిమితి 90 రోజులు కాబట్టి. ఈ అడ్వాన్సులను దాదాపు సాధారణ బాంకింగ్ ప్రయోజనాల కోసం తీసుకోవడం జరుగుతుంది. సెక్షన్ 18, షెడ్యూల్డు బాంకుల అసాధారణ అవసరాలను తీర్చడానికి కొన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నది. అట్లాంటి అడ్వాన్సులు లేకుండా షెడ్యూల్డు బాంకుకు వర్తక, వాణిజ్య పరిశ్రమలకు సంబంధించి తీవ్రమైన అస్తవ్యస్తం ఏర్పడుతుందని రిజర్వుబాంకు భావిస్తున్నపుడు ఈ అడ్వాన్సులను స్థిరాస్తుల తనఖా, ఉపతనఖా, వస్తువుల తాకట్టు, జాయింట్ స్టాక్ కంపెనీ మొదలైన కంపెనీల వాటాల కుదువ, ఉపకుదువ, మొదలైనటువంటి విభిన్న సెక్యూరిటీల మీద మంజూరు చేయవచ్చు. ఈ ప్రత్యేక సౌకర్యాలతో బాటు షెడ్యూల్డు బాంకులు కింది భాద్యతలను కూడ భరించాల్సి ఉంటుంది.

(i) ఈ బాంకులు రిజర్వుబాంకుతో సగటు రోజువారినిల్వలను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నిల్వ మొదలైన డిమాండ్, టైం లయబిలిటిలలో 5 శాతం కంటె తక్కువగా ఉండకూడదు.

(ii) రిజర్వుబాంకు చట్టం సెక్షన్ 42(2) బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 10,18,20 23,24,25,26,27 మొదలైన సెక్షన్ ల ప్రకారం షెడ్యూల్డు బాంకులు నియతకాలిక వివరణ పత్రాలను సమర్పించాలి.

### ii) నాన్ – షెడ్యూల్డు బాంకులు

రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా చట్టం రెండో షెడ్యూల్ లో చేర్చని బాంకులు నాన్ షెడ్యూల్డు బాంకులు. రెండో షెడ్యూల్ లో చేర్చని దానికి రెండు కారణాలు చూపవచ్చు 1. వాటి చెల్లించిన మూలధనం,

రిజర్వుల మొత్తం రూ.5 లక్షలు ఉండకపోవడం లేదా 2. అవి నిర్వహిస్తున్న వ్యవహారాలు డిపాజిటర్ల ఆస్తులకు ప్రతికూలంగా ఉండడం. సాధరణంగా నాన్ - షెడ్యూల్డు బాంకులు పరిమాణంలో చిన్న సంస్థలు. వాటి కార్యకలాపాలు స్థానిక ప్రదేశాలకు పరిమితమై ఉంటాయి.

షెడ్యూల్టు బాంకులకు గల ప్రత్యేక సౌకర్యాలన్నింటిని పొందడానికి నాన్ - షెడ్యూల్డ్ బాంకులు మాత్రమే యోగ్యమైనవి కావు. అయినప్పటికి రోజూవారీ నగదు రిజర్వులను సంబంధించినంత వరకు ఈ బాంకులకు ఎట్లాంటి మినహాయింపు లేదు. నగదు నిల్వలను తమలోనే ఉంచుకోవడానికి వాటికి అనుమతి ఉంది. అయితే కొని నాన్ -షెడ్యూల్డు బాంకులు తమ నగదు నిల్వలను ఐచ్చికంగా రిజర్వు బాంకు దగ్గర ఉంచుతాయి. రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా పథకం లోని 'ఆమోదిత జాబితా'లో చేరి ఉన్న నాన్ - షెడ్యూల్డు బాంకులకు రాయితీతో కూడిన డబ్బు పంపకపు సదుపాయాలకు అర్హత ఉంటుంది. నాన్ - షెడ్యూల్డు బాంకు, ఆమోదిత జాబితాలో చేరాలంటే ఆ బాంకు తప్పనిసరిగా భారతదేశంలో బాంకింగ్ వ్యాపారాన్ని చేస్తూ ఉండాలి. రిజర్వుబాంకు పరపతి సౌకర్యాన్ని పొందే హక్కు నాన్ - షెడ్యూల్డు బాంకుకు ఉండదు.

iii) లైసెన్సు పొందిన, లైసెన్సు పొందని బాంకులు

లైసెన్సుల ప్రాతిపదిక మీద కూడా దేశంలోని వాణిజ్య బాంకింగ్ వ్యాపారం చేయడానికి పొందిన లైసెన్సు పొందడానికి గల బాంకులను విభజించడం జరిగింది. బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, సెక్షన్ 22లో లైసెన్సు పొందడానికి గల నిబంధనలను పొందుపరచడం జరిగింది. సొష్టమైన పద్ధతుల్లో నడిపేటట్లుగా, బాంకింగ్ కంపెనీల అమలు, వృద్ధిని కట్టదిట్టం చేయడానికి నిబంధనలను రూపొందించడం జరిగింది. అసొష్టవమైన నిర్వహణగల బాంకులను తప్పనిసరిగా ఏరిపారవేయాలి. విచక్షణా రహితమైన కొత్త బాంకింగ్ కంపెనీల స్థాపనను నిరుత్సాహపరచాలి. ఏమైనప్పటికీ లైసెన్సు ఇచ్చే నిబంధనను కేవలం ఆంక్షాపరమైన పద్ధతిగా కాకుండా వైయుక్తిక బాంకు పని నిమిత్తం లైసెన్స్ పొందటానికి యోగ్యమైన కంపెనీగా తయారు కావడానికి ముందు పాటించాల్సిన నిబంధనలను చట్టం సెక్షన్ 22కు సంబంధించిన సబ్ సెక్షన్ (3) లో పొందుపరచడం జరిగింది. ఈ నిబంధనలను కింద పేర్కొనడం జరిగింది.

**ఎ) డిపాజిట్లు దార్లకు చెల్లిచడానికి అవసరమైన సామర్థ్యం**

ప్రస్తుతమున్న, భవిష్యత్తులోని డిపాజిట్ దార్లకు చెల్లించడానికి బాంకుకు ఉన్న సామార్థ్యం లైసెన్స్ మంజూరు చేయడానికి ప్రాథమిక నిబంధన. అందుకోసం బాంకింగ్ కంపెనీ ద్రవ్యత్వ ఆస్తులను, పరిష్కరించదగిన ఆస్తులను బాంకులలో నిర్వహించడానికి అపేక్షిస్తుంది. ఈ ఆస్తుల మీదే రిజర్వు బాంకు అధికారులు ఆ బాంకు అప్పు తీర్చే సామార్థ్యాన్ని గురించి ఒక అభిప్రాయం ఏర్పరుచుకొంటారు. అంతేగాకుండ ప్రస్తుతమున్న, భవిష్యత్తులోని డిపాజిట్ దారుల ఆస్తులకు హనికరమైన పద్ధతిలో కంపెనీ వ్యవహారాలు నిర్వహించబడకూడదు.

**బి) విదేశీ విచక్షణ ఉండకూడదు**

ఒక వేళ బాంకింగ్ కంపెనీ భారత దేశానికి వెలుపల ఏర్పడితే, అట్లాంటి కంపెనీలకు వ్యతిరేకంగా ఆదేశపు ప్రభుత్వం లేదా చట్టం ఏ విధమైన విచక్షణ చూపకూడదు. అంతేగాకుండా అట్లాంటి విదేశీ బాంకింగ్‌కు కంపనీ భారతదేశంలోని చట్టపరమైన అన్ని నిబంధనలను పాటిస్తూ ఉండాలి. ఒక కంపెనీ ఏదైన ఒక సమయంలో పైన పేర్కొన్న నిబంధనలను పాటించడంలో విఫలమైతే, ఆ కంపెనీ భారతదేశంలో బాంకింగ్ వ్యాపారం చేయడాన్ని విరమింపజేయాలి. అట్లాంటి బాంకింగ్ కంపెనీకి మంజూరు చేసిన లైసెన్సును రిజర్వు బాంకు రద్దుచేయవచ్చు.

iv) విదేశీ బాంకులు

వాణిజ్య బాంకులను ఇంకా భారతీయ, విదేశీ బాంకులుగా విభజించడం జరిగింది. బాంకులు

భారతదేశంలోని కంపెనీల చట్టం కింద ఏర్పాటైనాయా లేదా బయట దేశాల చట్టం కింద ఏర్పడినాయా అనే వాస్తవం మీద ఈ విభజన ఆధారపడి ఉన్నది. విదేశంలో నమోదై ఉన్న బాంకులను ప్రస్తుతం విదేశీ బాంకులుగా సూచించడం జరుగుతున్నది. ఆ బాంకులు ఈ దేశపు దిగుమతులు, ఎగుమతల ఫైనాన్సింగ్ వ్యాపారాన్ని మాత్రమే నడుపుతున్నందువల్ల 1950 వరకు వాటిని విదేశీ వినిమయ బాంకులు అని అనేవారు.

v) **వ్యాపారి బాంకులు లేదా డిపాజిట్ల బాంకులు**

కొత్త పరిశ్రమల స్థాపనలో వ్యవస్థాపకులకు సలహా, సహాయ, సేవలందియ్యడం, జారీ గృహాలలాగా పనిచేయడం, ఆర్థిక సహాయాన్ని వ్యవస్థీకరించడం, విస్తరింపజేయడం మొదలైన కార్యకలాపాలను నిర్వహించడం వ్యాపార బాంకు వ్యాపారం. ఈ బాంకు ప్రజల్లోని ఏ సభ్యుడి పేరా ఖాతా తెరవదు. తన ఖాతాదార్లకు సాధారణంగా చెక్కు పుస్తకాలను జారీచేయ్యదు. బ్రిటన్, ఇతర పాశ్చాత్య దేశాల్లో గడిచిన 100 సంవత్సరాలనుంచి వ్యాపారి బాంకులు పని చేస్తున్నాయి. భారతదేశంలో ప్రత్యేకంగా వ్యాపారి బాంకులేదు. అయినప్పటికీ, కొంతకాలం నుంచి ప్రత్యేక విభాగాల ద్వారా విదేశీ బాంకులు ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ విషయంలో నేషనల్ అండ్ గ్రిండ్‌లేస్ బాంకు మార్గదర్శకమైంది. తరవాత విదేశీ బాంకులు భాతీయ బాంకులు తమ వ్యాపారి బాంకింగ్ వ్యాపార శాఖలను ఏర్పాటు చేసినాయి.

## 9.12 భారతదేశంలో బాంకింగ్ అభివృద్ధి

ఏ దేశంలో అయినా ఆర్థిక ఆర్థిక అవస్థాపనకు ప్రముఖమైన భాగాన్ని బాంకులు సంఘటితం చేస్తాయి. ఆర్థికాభివృద్ధి, ఆర్థిక అవస్థాపనవృద్ధి రెండూ పరస్పర సన్నిహితాలని చాలా దేశాల ఆర్థిక చరిత్ర వెల్లడి చేస్తున్నది. ఆర్థిక అవస్థాపన వృద్ధిలేని చోట అభివృద్ధి వుండదు. భారతదేశంలో కూడా కలుపుకొని ఎక్కువ భాగం దేశాల్లో, పారిశ్రామీకీకరణ, బాంకింగ్ అభివృద్ధి రెండు ఏక కాలికంగానే ఉంటున్నాయి. అయితే భారతదేశంలోని బాంకింగ్ అభివృద్ధిలో ఒక విశిష్ట లక్షణం కనిపిస్తుంది. అదేమిటంటే ఇక్కడ బాంకింగ్ వ్యాపార సంస్థలచే ప్రారంభించబడి,ఆ సంస్థలతో సన్నిహితంగా కలిసి ఉంది. ఉదాహరణకు భారతదేశంలోని సెంట్రల్ బాంకుకు టాటా వ్యవస్థతోను, యునైటెడ్ కమర్షియల్ బాంకుకు బిర్లా వ్యవస్థతోను ఇండియన్ బాంకుకు చెట్టినాధ్ రాజాలతోను, పంజాబ్ నేషనల్ బాంకుకు జైన్‌లతోను సహసంబంధాలున్నాయి. ఇట్లాంటి సంబంధాలను విడదీయడం జాతీయీకరణకు సంబంధించిన కారణాలలో ఒకటి. భారతదేశంలోని బాంకులు సమాజ పొదుపుమొత్తాల డిపాజిటర్లుగాను, ఆ పొదుపు మొత్తాలను కొన్ని ప్రమాణాల ప్రకారం తమకు అంగీకార యోగ్యమైన, అవసరంలో ఉన్నటువంటి పెట్టుబడిదార్లకు అప్పు ఇవ్వడానికి మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ బాంకులు గరిష్ట లాభార్జన లక్ష్యంతోనే ప్రధానంగా పనిచేస్తున్నాయి. ఈ వ్యాపార సంస్థలు తమ బాంకులను అభివృద్ధి చెందిన ప్రాంతాలలోను, అభివృద్ధి చెందిన రంగాలలోను స్థాపించినాయి. మారుమూల ప్రాంతాలకు బాంకింగ్ వ్యవస్థను తీసుకొని పోవడంలో చాలా తక్కువ శ్రద్ధ చూపినాయి. అంతే గాకుండా పెట్టుబడి ఉత్పత్తులకు సంబంధించిన నూతన మార్గాల్లో బాంకింగ్‌ను అభివృద్ధి చేయడంలో తక్కువ కృషి చేసాయి.

స్వాతంత్ర్యం తరవాత వెంటనే భారతదేశం ఆర్థిక ప్రణాళికలను చేపట్టినప్పుడు సేవింగ్స్ పెట్టుబడి విధానాలలో మార్పు తీసుకొని రాకుండా జాతీయాదాయ అభివృద్ధిరేటును గరిష్ట స్థాయిలో సాధించడం, ఆ ఆదాయాన్ని న్యాయోచితంగా పంపిణీ చేయడం సాధ్యంకాదని భావించి ఆర్థిక వ్యవస్థ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసి వచ్చింది. ఆర్థిక వ్యవస్థల నిర్వహణను ప్రణాళికా రచయితలు క్రమపద్ధతిలో అధ్యయనం చేశారు. ఆ అధ్యయనం వెల్లడిస్తున్న ముఖ్య లక్షణాలను కింద వివరించడం జరిగింది.

ఎ) ఈ దేశంలో ఒక శతాబ్దంపైగా బాంకింగ్ వ్యవస్థ పనిచేస్తున్నప్పటికీ దాని వ్యాపార క్రియ రేవు పట్టణాలకు, నగర కేంద్రాలకు మాత్రమే పరిమితమైపోయింది. దేశంలోని గ్రామీణ మారుమూల ప్రాంతాలు ఆచరణాత్మకంగా అలక్ష్యానికి గురయినాయి. అట్లాంటి వ్యవహారాల పరిస్థితి, గ్రామీణ

ప్రాంతాలనుంచి నగర ప్రాంతాలకు, అభివృద్ధి చెందని రాష్ట్రాల నుంచి తులనాత్మకంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు అవాంఛనీయమైన నిధుల ప్రవాహానికి అవకాశాన్నిచ్చింది.

బి). బాంకులు ఎక్కువగా టోకు వర్తకులకు, పెద్ద, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందించాయి. భారతీయ ఆర్థిక వ్యవస్థలో అతి ముఖ్య రంగాలైన వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, చిల్లర వర్తకం మొదలైన రంగాలను బాంకులు విస్మరించాయి. జాతీయాదాయంలో 3/5 భాగం పైగా ఈ రంగాలే సమకూరుస్తున్నాయి.

సి) బాంకు పరపతి ప్రధానంగా సెక్యూరిటీ ప్రధానమైంది. అధికంగా అప్పు తీసుకొనే ఖాతాల మీద పర్యవేక్షణ లేదు. అప్పు తీసుకునే వ్యక్తుల వాస్తవ ప్రయోజనం పట్ల లేదా ద్రవ్యానికి సంబంధించిన వాస్తవ ఉపయోగం పట్ల బాంకులు శ్రద్ధ చూపలేదు. పర్యవసానంగా స్థిరత్వం, సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధిని బాంకులు సాధించలేక పోయినాయి. చాలినంత సెక్యూరిటీ ఇవ్వలేని సన్నకారు రైతు, చిల్లర వర్తకులు, చిన్న పారిశ్రామిక వేత్తలు మొదలైన వారిని బాంకింగ్ రంగం ఉపేక్షించింది.

డి) బాంకులు ఎక్కువగా గొప్ప గొప్ప పారిశ్రామిక వ్యవస్థల చేతుల్లో ఉన్నాయి. పరపతిలో గణనీయమైన భాగాన్ని అధిమాన్య షరతుల మీద గొప్ప పారిశ్రామిక వేత్తల నియంత్రణలో ఉన్న యూనిట్లకే ఇవ్వడం జరిగింది. ఆర్థికాధికారం కేంద్రీకృతం కావడానికి ఈ పరిస్థితి దారి తీసింది.

ఇ) బాంకు పరపతి పంపిణీలో ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి.

ఎఫ్) పెద్ద మొత్తాల్లో అప్పు తీసుకొన్న ఖాతాల మీద సన్నిహిత పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడానికి వాణిజ్య బాంకుల్లో సరియైన యంత్రాంగం లేదు. దాచి ఉంచడం, స్పెక్యులేషన్, వీటి కోసం బాంకు పరపతి దుర్వినియోగమైంది. కొన్ని సందర్భాల్లో పరపతిని ఇతర విషయాలకు మళ్ళించడం జరిగింది. వనరుల సమీకరణ విషయంలో భారతీయబాంకులు సాధించిన మందకొడి అయిన అభివృద్ధిని గురించి కొన్ని సూచనలు ఒక అభిప్రాయాన్ని ఇస్తాయి. వాణిజ్య బాంకుల నాయకుడుగా రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా సమయ సమయానికి పరపతి నియంత్రణలు, తనిఖీ, లైసెన్సు విధానం మొదలైనటు వంటి వాటి ద్వారా కొంత క్రమశిక్షణను విధించడానికి ప్రయత్నించింది. బాంకులు లేని కేంద్రాల్లో శాఖలు తెరవడం, వర్తకం నుంచి పరిశ్రమకు పరపతిని మళ్ళించడం, చిన్న పరిశ్రమలకు ఆర్థిక సదుపాయాన్నందించే సదుపాయం, ఎగుమతుల పరపతికి అధిమాన్య షరతులు మొదలైనవాటికి సంబంధించిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంతేగాకుండా పైన చర్చించిన కొన్ని లోపాలను అధిగమించడానికి వివిధ ఇతర పద్ధతులను అవలంబించడం జరిగింది. సామాజిక ప్రయోజనం, ప్రైవేట్ లాభాల మధ్య వైరుధ్యం కారణంగా ఈ చర్యలు ఆశించిన ఫలితాలనివ్వలేదు. ఫలితంగా 1967 లో ప్రభుత్వం "బాంకులపై సామాజిక నియంత్రణ" పథకాన్ని ప్రవేశపెట్టింది. తరవాత 1968లో చేసిన బాంకింగ్ చట్టాల సవరణలో దానికి న్యాయబద్ధమైన నిర్మాణం ఇవ్వడం జరిగింది.

### బాంకులపై సామాజిక నియంత్రణ

కొన్ని ఆశించిన ఉద్దేశాలను సాధించడం కోసం విధానచర్యలతో గానీ శాసనమండలి శాసనాలతో గాని నిబంధనస్థాయిని సామాజిక నియంత్రణ సూచిస్తుంది. ప్రధానంగా బాంకుల ఆస్తి వడ్డీ ప్రభావాన్ని తగ్గించడానికి, వృత్తి రీత్యా బాంకింగ్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధిపరచడానికి సామాజిక నియంత్రణ ఉద్దేశించబడింది.

ఈ పథకానికి సంబంధించిన ప్రధాన లక్షణాలివి. 1. బాంకులు అప్పులిచ్చే విధానంలో అవసరమైన మార్పును తీసుకొనిరావడానికి 'జాతీయ పరపతి కౌన్సిల్'ను ఏర్పాటు చేయడం, 2. రు. 25 కోట్లు అంతకు మించి డిపాజిట్లున్న అన్ని బాంకులకూ రిజర్వు బాంకు పూర్వానుమతితో పూర్తికాల ఛైర్మన్ లుగా పారిశ్రామికవేత్తలు కానివారిని నియమించడం. 3. బాంకర్లు తమ కిష్టమైన డైరక్టర్లకు, వినియోగదార్లకు ఇచ్చే అడ్వాన్సులు,

గారంటీలను నిషేధించడం, 4. బాంకు నిర్వహకుల సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడానికి, బాంకింగ్ వృత్తి లోకి స్వేచ్ఛ సమైక్యతల దృష్టిని ఏర్పరచడానికి అత్యంత ఉన్నత స్థాయిలో ఒక శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడం.

### 3. బాంకింగ్ కమీషన్

భారతప్రభుత్వం 1969 ఫిబ్రవరిలో శ్రీ ఆర్. జి. సరయ్య అధ్యక్షతన బాంకింగ్ కమీషను నియమించింది. ఈ కమీషన్ విచారణాంశాలివి. 1. వాణిజ్య బాంకుల స్వరూపాభివృద్ధి 2. వాణిజ్య బాంకుల భౌగోళిక వాణిజ్య విస్తృతి 3. కార్యపర పద్ధతుల అభివృద్ధి, ఆధునికీకరణ 4. నిర్వహన విధానాలు 5. వ్యయ, మూలధన స్వరూపం, 6. సిబ్బంది నియామకం, 7 . అమలులో ఉన్న శాసనాల పునఃపరిశీలన. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకొన్న సిఫారసులు కింది విధంగా ఉన్నాయి.

i) **బాంకుల నిర్వహణ పద్ధతులు, విధానాలు :** అన్ని బాంకులకూ బాంకింగ్ వ్యవస్థకూ ఒకే తనిఖీ ఏజెన్సీ ఏర్పాటకు సంబంధించిన రెండు సిఫారసులను భారత ప్రభుత్వం అంగీకరించలేదు. అయితే నిర్వహణ పద్ధతులకు, విధానాలకు సంబంధించిన అన్ని సిఫారసులను అంగీరించడం జరిగింది.

ii) **ప్రత్యేకించిన సంస్థలు :** ప్రత్యేక వ్యాపారి బాంకింగ్ సంస్థ ఏర్పాటు సిఫారసును ప్రభుత్వం అంగీకరించలేదు. వినియోగదారు పరపతి కోసం ప్రత్యేకించిన సంస్థ ఏర్పాటు సిఫారసును కూడా ప్రభుత్వం అంగీకరించలేదు. ప్రత్యేకించిన సేవింగ్స్ బాంకు లేదా ప్రత్యేకించిన డిస్కౌంట్ హౌస్ అవసరం లేదనే కమీషన్ అభిప్రాయాలను ప్రభుత్వం అంగీకరించింది.

కమీషన్ సిఫారసులు ప్రాతిపదికగా ప్రభుత్వం కొన్ని సంస్కరణలను అంగీకరించింది. ఉదాహరణకు, బాంకులలో కరెంట్, సేవింగ్స్ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్లను, వస్తువులను సురక్షితంగా ఉంచుకొనే లాకర్లను నిర్వహిస్తున్న వ్యక్తులందరికీ రక్షణగా న్యాయనిబంధనను ఏర్పాటు చేయాలని కమీషన్ సిఫారసు చేసింది. పై సిఫారసులను అమలుపరచడం కోసం బాంకింగ్ రెగ్యులేషన్ చట్టానికి అవసరమైన సవరణలు చేయడం జరిగింది.

### 4. ప్రభుత్వరంగ బాంకింగ్ ఆవిర్భావం

బాంకింగ్‌లో ప్రభుత్వ రంగం అనే భావన భారతదేశానికి కొత్తకాదు. అట్లాంటి బాంకులు మైసూర్, ట్రావాన్కూర్, సౌరాష్ట్ర, నిజాం మొదలైన రాజప్రముఖ రాజ్యాలలో అసంఖ్యాకంగా ప్రారంభమైనాయి. అయితే స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1955కు సంబంధించిన శాసనంతో వీటికి వాస్తవ ప్రారంభం జరిగింది. ఈ శాసనం ద్వార ఇంపీరియల్ బాంకు వ్యాపారాన్నే, సిబ్బందినీ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు బదిలి చేయడం జరిగింది. 1955 జులైలో చట్టం అమల్లోకి వచ్చినపుడు మొత్తం బాంకింగ్ డిపాజిట్లలో దాదాపు 1/3 భాగం, మొత్తం బాంకు కార్యాలయాల్లో 1/3 భాగం స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బాంకులతో ఉండేవి. ప్రధానమైన 14 బాంకుల జాతీయీకరణతో డిపాజిట్ల రూపంలోను, బాంకు కార్యలయాల రూపం లోను భారతీయ బాంకింగ్ దాదాపు 85 శాతం ప్రభుత్వ రంగం పరిధిలోకి వచ్చింది తరవాత ఏప్రిల్ 15, 1980లో ఆంధ్రాబ్యాంకు, కార్పొరేషన్ బాంకు, విజయాబాంకు, న్యూబ్యాంక్ ఆఫ్ ఇండియా , ఓరియంటల్ బాంకు ఆఫ్ కామర్స్, పంజాబ్ అండ్ సింద్ బాంకు అనే ఆరు బాంకులను జాతీయంచేయడం జరిగింది. ప్రస్తుతం స్టేట్ బాంకు ఆఫ్ ఇండియా దాని అనుబంధ బాంకులతో పాటు 20 ప్రభుత్వ రంగ బాంకులున్నాయి. ఈ బాంకులు భారతదేశంలోని మొత్తం బాంకింగ్ వ్యాపారంలో దాదాపు 90 శాతం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి. 1969లో బాంకుల జాతీయీకరణకు ఆధారం, బాంకుల డిపాజిట్లు రూ.50 కోట్లకు మించి ఉండడమే. 1980లో రూ.200 కోట్ల డిపాజిట్లున్న బాంకులను జాతీయం చేయడానికి ఎన్నుకోవడం జరిగింది. మొత్తం బాంకింగ్ పరపతిలో ప్రాధాన్యంగల రంగానికి అడ్వాన్సుల వాటాను పెంచడం ద్వారాను, బాంకింగ్ వ్యవస్థలోని పరపతి విధానానికి సంబంధించిన అమలు మీద సార్థకమైన నియంత్రణను ఏర్పరచడం ద్వారాను, 20 సూత్రాల

B R A O U

బాంకింగ్ సూత్రాల (సవరణ) చట్టం 1968కి సంబంధించిన శాసనం ఈ మార్గంలోని మరొక చర్య. పారిశ్రామిక వేత్తలు కాని వ్యక్తులు, వ్యవసాయం సహకార సంస్థలు, ఆర్థిక వేత్తలు, అకౌంటెంట్లు, న్యాయవాదులు మొదలైన వారి నుంచి ఎక్కువ ప్రాతినిధ్యం గల డైరక్టర్ల బోర్డు పునర్నిర్మాణాన్ని ఈ చట్టం ఏర్పాటు చేస్తున్నది.

## 3. భారతదేశంలో వాణిజ్యబాంకుల జాతీయీకరణ

సామాజిక నియంత్రణ పని తీరు స్వల్పకాలంలో, దాని లక్ష్యాల సాధనకు ఎక్కువగా కృషి చేయలేదు. అప్పులిచ్చే విధానాలలో ఏ విధమైన చెప్పుకోదగిన మార్పులను చూపలేదు. ప్రణాళికా సంక్షోభం మరీ తీవ్రతరమైంది. సమర్థవంతంగా సహజ వనరులను సమీకరించడానికి, అభివృద్ధికి జాతీయ ప్రణాళికల ప్రాధాన్యాల ననుసరించి ఉత్పాదక ప్రయోజనాలలో సహజ వనరుల వినియోగానికి బాంకులకు సంబంధించిన ప్రభుత్వ యాజమాన్యం మాత్రమే ఎక్కువగా కృషి చేస్తుందని ప్రధానమంత్రి భావించినారు. అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాటకీయ పద్ధతిలో ఆర్థిక మంత్రిత్వ శాఖను స్వీకరించిన తరువాత జూలై 19, 1969న 14 ప్రధాన షెడ్యూల్డు వాణిజ్య బాంకుల జాతీయీకరణను ప్రకటించింది. ఒక్కొక్క బాంకు రూ.50 కోట్లు, అంతకు మించి డిపాజిట్లు గల 14 ప్రధాన షెడ్యూల్డు బాంకులను జాతీయం చేస్తూ జూలై 19వ తేదీ రాత్రి ఒక ఆర్డినెన్సు జారీ అయింది.పర్యవసానంగా, బాంకింగ్ కంపెనీల (అధీనబద్ధ సంస్థల స్వాధీనం, బదిలీ) చట్టం 1970 ఆమోదించబడింది. జాతీయమైన 14 బాంకులను కింద పేర్కొనడం జరిగింది. 1. అలహాబాద్ బాంకు, 2. బాంక్ ఆఫ్ బరోడా, 3. బాంక్ ఆఫ్ ఇండియా, 4. బాంక్ ఆఫ్ మహరాష్ట్ర, 5. కెనరా బాంకు, 6. సెంట్రల్ బాంకు ఆఫ్ ఇండియా, 7. దేనా బాంకు, 8. ఇండియన్ బాంకు, 9. ఇండియన్ ఓవర్ సీస్ బాంకు, 10. పంజాబ్ నేషనల్ బాంకు, 11. సిండికేట్ బాంకు, 12. యునైటెడ్ బాంక్ ఆఫ్ ఇండియా, 13. యునైటెడ్ కమర్షియల్ బాంకు, 14. యూనియన్ బాంక్ ఆఫ్ ఇండియా.

సామాజిక నియంత్రణ లక్ష్యాలను సాధించడానికి జాతీయకరణ అవసరమని భావించడమైనది. ఆ లక్ష్యాలు 1. కొద్దిమంది చేతుల్లో ఉన్న నియంత్రణను తొలగించడం, 2. వ్యవసాయం, చిన్న పరిశ్రమ, ఎగుమతులకు చాలినంత పరపతిని ఏర్పాటు చేయడం, 3. బాంకు మేనేజ్‌మెంట్‌కు వృత్తిపరమైన ఆసక్తి కలిగించడం. కొత్త ఉద్యమదారుల వర్గాలను ప్రోత్సహించడం, 5. బాంకు సిబ్బందికి యుక్తమైన సర్వీస్ షరతులతోపాటు సరైన శిక్షణ ఏర్పాటు చేయడం మొదలైనవి.

14 ప్రధాన బాంకుల జాతీయీకరణ తరువాత ఏప్రిల్ 15, 1980న ప్రభుత్వం ఇంకో ఆరు వాణిజ్య బాంకులను జాతీయం చేసింది. ఆ బాంకులు ఇవి : 1. ఆంధ్రాబాంకు 2. కార్పొరేషన్ బాంకు, 3. న్యూబాంకు ఆఫ్ ఇండియా, 4. ఓరియంటల్ బాంక్ ఆఫ్ కామర్స్, 5. పంజాబ్ అండ్ సింద్ బాంకు, 6. విజయాబాంకు.

## 4. జాతీయీకరణ తరువాత వాణిజ్య బాంకుల ప్రగతి

1969లోని బాంకుల జాతీయీకరణ, భారతదేశంలోని వాణిజ్య బాంకింగ్ సంశ్లిష్టతను, పరిమాణాలను మార్చి వేసింది. భౌగోళిక, నిర్వాహక వైవిధ్యాన్ని వేగవంతం చేయడానికి సహాయపడింది. కొత్త పరిణామాలు వాణిజ్యబాంకుల మీద వివిధ బాధ్యతలను ఉంచినాయి. అవి : 1. బాంకు సౌకర్యాలు లేని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున శాఖలను విస్తరించడం, 2. ఎగుమతి రంగం, వ్యవసాయకరంగం, చిన్న తరహాపరిశ్రమ రంగం, కుటీర, గ్రామీణ పరిశ్రమ రంగం మొదలైన రంగాల పరపతి అవసరాలను తీర్చడం, స్వయం ఉపాధిని ఏర్పరుచుకోవాలనుకునే వ్యక్తులు, చేతి పనివాళ్లు, సమాజంలోని బలహీనవర్గాలు, చిన్న వర్తకులు, స్వల్ప వనరులుగల ఇతర వ్యక్తులు మొదలైన వారి పరపతి అవసరాలను తీర్చడం.

### (i) శాఖల విస్తరణ

సామాజిక - ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ప్రత్యేకించి దేశంలోని వివిధ బాగాల సంతులిత అభివృద్ధిని సాధించడానికి వాణిజ్యబాంకుల శాఖల విస్తరణ కార్యక్రమం చాలా ప్రధానమైనది. శాఖల సముదాయాన్ని



BRAOU

అభివృద్ధిపరచడంలోను, వైవిధ్యంతో కూడిన వాటి కార్యకలాపాలలోను వాణిజ్యబాంకులు సాధించిన ఆకర్షణీయమైన ప్రగతి, దేశంలో బాంకింగ్ సౌకర్యాలకు విస్తృతమైన ప్రత్యేకమైన, కార్యపర వ్యాప్తిని కలిగించింది. నగర కేంద్రాలలోను, చుట్టుపట్లలోని బాంకుల సాంప్రదాయక కేంద్రీకరణ జాతీయీకరణ తరవాత చిన్న పట్టణ, గ్రామీణ, వెనకబడిన, బాంకు సౌకర్యాలు లేని ప్రాంతాలలో శాఖ ల వ్యాప్తికి అనుకూలంగా మారింది.

జాతీయమైన బాంకులు పెద్ద ఎత్తున శాఖల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టినాయి. ఏ దేశంలో కూడా ఇంత పెద్ద ఎత్తున శాఖల విస్తరణ జరగలేదు. బాంకు శాఖల పెరుగుదల వివరాలను కింది పట్టికలో చూడవచ్చు.

| | జూన్ 1969 | | జూన్ 1983 | |
|---|---|---|---|---|
| | బాంకు శాఖల సంఖ్య | మొత్తానికి శాతం | బాంకు శాఖల సంఖ్య | మొత్తానికి శాతం |
| గ్రామీణ ప్రాంతాలు | 1,832 | 22.2 | 22,618 | 53.8 |
| చిన్న పట్టణ ప్రాంతాలు | 3,322 | 40.2 | 9,036 | 21.5 |
| నగర ప్రాంతాలు | 1,447 | 17.5 | 5,575 | 13.3 |
| మెట్రోపాలిటన్ ప్రాంతాలు | 1,661 | 20.1 | 4,787 | 11.4 |
| **మొత్తం** | **8,262** | 100.0 | 42,016 | 100.0 |

జాతీయీకరణ జరిగిన 14 సంవత్సరాలలో (జూన్, 1983 వరకు) బాంకుల రికార్డు సంఖ్యలో 33,754 శాఖలను తెరిచినాయి. ఈ శాఖల్లో 21,117 శాఖలను గ్రామీణ ప్రాంతాల్లో తెరవడం జరిగింది. జూన్ 1969 చివరికి బాంకు కార్యాలయం ఒక్కంటికి దేశం మొత్తం మీద సగటు 65,000 ఉండేది. జూన్ 1982 నాటికి అది 17,500కు పడిపోయింది. ఏమైనప్పటికి గ్రామీణ బాంకు సౌకర్యాలు లేని ప్రాంతాల్లో అధిక సంఖ్యల్లో శాఖలను తెరవడం ద్వారా ఈ మార్గంలో ఇంకా ఎంతో కృషిచేయవలసి ఉంది.

### (ii) డిపాజిట్ల సమీకరణ

డిపాజిట్ల సమీకరణను త్వరితం చేయడం బాంకుల ప్రగతికి సంబంధించిన మరొక రంగం. భౌగోళిక విస్తరణతో పాటు కార్యపర వైవిధ్యం చోటు చేసుకొన్నది. జూన్ 1969 నాటికి బాంకు డిపాజిట్లే రూ. 4,646 కోట్లు ఉండేవి. బాంకులు పెద్ద ఎత్తున చేసిన ప్రయత్నాల ఫలితంగా జూన్, 1983 నాటికి అ డిపాజిట్లు రూ. 53,566 కోట్లకు చేరుకున్నాయి. బాంకుల డిపాజిట్ల సమీకరణ ప్రయత్నాలు ప్రస్తుత ఆర్థిక వాతావరణ అవసరాలకు సంబంధించి ఇంకా కొరతగానే ఉన్నాయి. ఆర్థిక వ్యవస్థలోని విభిన్న వర్గాల నుంచి ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలనుంచి డిపాజిట్లను సమీకరించే అవకాశం విస్తృతంగా ఉంది. నగర డిపాజిట్ దారు సౌకర్యం, అభిమానాలకు డిపాజిట్ల సమీకరణ పథకాలలో ఎక్కువ భాగం ప్రస్తుతం కుదించబడి ఉంది. స్తోమత ఉన్న గ్రామీణ డిపాజిట్ దారును ఉపేక్షించడం జరిగింది. గ్రామీణ డిపాజిట్ దారు సౌలభ్యం, అభిమానం, అవసరాలకు సరిపోయేటట్లుగాను, స్పృశించని గ్రామీణ పొదుపు మొత్తాలను రాబట్టేటట్టుగాను బాంకులు పథకాలను రూపొందించుకోవాలి. దీంతోపాటు మన దేశం వంటి పెద్ద దేశంలో విభిన్న ప్రాంతాల్లోని వివిధ వర్గాల ప్రజల అవసరాలు నియతకాలిక మార్పులకు, అభిమానాలకు లోనవుతూ ఉంటాయి. ఆవిర్భవిస్తున్న ప్రతి పరిస్థితి వెలుగులో బాంకులు తమ పథకాలను తిరిగి రూపొందించుకోవాలి.

ఏ డిపాజిట్ల సమీకరణ పథకం విజయమైనా, గ్రామీణ శాఖల సిబ్బంది వ్యక్తిగత సేవల మీద ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. బాంకు సిబ్బంది, గ్రామీణ సముదాయంతో సమైక్యంగా ఉంటూ స్థానిక కార్యకలాపాలలో పాల్గొనడం, వ్యక్తిగత సంబంధాలను అభివృద్ధిపరచుకోవడం వల్ల బాంకు పొదుపు మొత్తాలను సేకరించ

ఆర్థిక కార్యక్రమాల అమలును త్వరితం చేయడమనేది రెండో దశలో బాంకులు జాతీయికరణకు ప్రధాన ఆశయం.

## 5. లీడ్ బాంకు పథకం – క్షేత్రవాదం

మొట్టమొదట నేషనల్ క్రెడిట్ కౌన్సిల్‌కు చెందిన గాడ్గిల్ అధ్యయన బృందం, క్షేత్ర అభివృద్ధి వాదం ఆధారంగా దేశంలోని పరపతి, బాంకింగ్ అభివృద్ధి కొన్ని సూచనలు చేసింది. వాళ్ల కార్య క్షేత్రం ప్రాంతంమీద దీని ప్రధానమైన ఉద్దేశం ఆధారపడి ఉంటుంది. ప్రతి వాణిజ్య బాంకుకూ ఒక ప్రత్యేకమయిన ప్రాంతాన్ని అప్పగించాలి. ఆ ప్రాంతంలో పరపతిని, బాంకింగ్ సౌకర్యాన్ని సమకూర్చడంలో ఆ బాంకులు మార్గదర్శకాలుగా పని చేయాలి. ఈ ప్రయోజనం కోసం దత్తం చేసుకొనే ప్రాంతం యూనిట్ ఒక జిల్లాగా ఉండాలని ఈ బృందం సూచించింది. మెట్రోపాలిటన్, కేంద్రపాలిత ప్రాంతాలలోని లోని జిల్లాలను తప్ప దేశంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి కోసం ప్రభుత్వ రంగ, ప్రయివేట్ రంగ బాంకులకుకేటాయించాలి. తనకు కేటాయించిన జిల్లాలో శాఖల విస్తరణకూ, పరపతి సౌకర్యాల వైవిధ్యానికి, వనరులను, స్థోమతను లీడ్ బాంకు మదింపు చేయాలి. ఇతర బాంకుల సహకారాన్ని ఆకర్షించడానికి సహాయక సంఘ నాయకుడుగా లీడ్‌బాంకు పని చేస్తుంది. ఈ బాంకు, ఇతర అభివృద్ధి ఏజెన్సీలతో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వంతో సన్నిహిత సంబంధంతో ఉండి అనుసంధానాన్ని కొనసాగించాలి. అందువల్ల బాంకుతో చేయదగిన పథకాలను ఏర్పరచవచ్చు. ప్రత్యేకజిల్లా ఆర్థిక అభివృద్ధికి పథకాల నిర్వహణ కోసం ఆర్థిక సహాయాన్ని పొందడానికి వాణిజ్య బాంకులను కోరవచ్చు.

## 6. డిపాజిట్ భీమా – పరపతి గారంటి కార్పొరేషన్

బాంకు వైఫల్యాల వల్ల ఏర్పడే పొదుపు మొత్తాల నష్టాలనుంచి డిపాజిట్‌దారులకు ప్రత్యేకంగా చిన్న డిపాజిట్‌దారులకు రక్షణ చర్య నందించే దృష్టితో ఈ డిపాజిట్ భీమా పథకం ప్రారంభమైంది. ప్రజల మనసుల్లో బాంకు పట్ల విశ్వాసాన్ని పెంచటానికి, బాంకింగ్ అలవాటును పెంపొందించడానికి, బాంకింగ్ వ్యవస్థ అభివృద్ధికి ఈ చర్య ఉద్దేశించబడింది. ఈ ఉద్దేశం కోసమే 1962లో పార్లమెంట్ చట్టం ద్వారా డిపాజిట్ భీమా కార్పొరేషన్ స్థాపితమైంది. 1968లో మొదలు పెట్టిన సామాజిక నియంత్రణ కార్యక్రమంలో భాగంగాను, పర్యవసానంగా ఏర్పడిన బాంకుల జాతీయాకరణ కారణంగాను వ్యవస్థీకృతమైన పరపతిని తీసుకోవడం కష్టంగ్గాభావిస్తున్న చిన్న చిన్న ఋణాలను కోరేవారికి పరపతి ప్రవాహాన్ని బాంకులు అభివృద్ధి చేస్తాయని ఆపేక్షించడం జరిగింది. డిపాజిట్ భీమా పథకం భారతదేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకుల డిపాజిట్లకు కూడా భీమా రక్షణను ఏర్పరుస్తుంది. అదే విధమైన రక్షణను కొన్ని రాష్ట్రాల్లోని సహకారబాంకుల డిపాజిట్లకు కూడా విస్తరించడం జరిగింది. తొలుత ఈ రక్షణ డిపాజిటర్ ఒక్కొంటికి, బాంకు ఒక్కొంటికి రూ. 6500గా ఉండేది. క్రమంగా దీన్ని రూ.30,000 లకు పెంచడం జరిగింది. ఇంతవరకు మొత్తం డిపాజిట్ దారులలో 75 శాతానికి, ఖాతాలలో 99 శాతానికి ఈ పథకాన్ని వర్తింపచేయడం జరిగింది.

చిన్న చిన్న ఋణాలను కోరేవారికి ఉదారంగా పరపతి నివ్వడానికి వాణిజ్య బాంకులను ప్రోత్సహించే దృష్టితో, ఋణగ్రస్తుల కిచ్చిన బాంకు ఋణాలకు రక్షణ కల్పించడం కోసం 'పరపతి గారంటీ పథకం' అవసరమని భావించడం జరిగింది. ఇందుకోసం జనవరి 14, 1971లో క్రెడిట్ గారంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను స్థాపించడం జరిగింది. ఇది అవసరంలో ఉన్నచిన్న చిన్న అప్పు తీసుకునే వ్యక్తులకు పరపతి సంస్థలు మంజూరు చేసిన ఋణాలు సాధారణమైనప్పటికి విస్తృతమైన గారంటీ వ్యవస్థను సమకూరుస్తున్న ఏజెన్సీ.

## 1. బాంకుల జాతీయాకరణ

కేంద్రబాంకులకు సంబంధించినంతవరకు జాతీయాకరణకు అనుకూలంగా అభిప్రాయం స్పష్టమైంది. అయితే వాణిజ్యబాంకుల జాతీయాకరణ విషయంలో అభిప్రాయభేదాలున్నాయి. జాతీయం చేసిన వాణిజ్య బాంకులు, ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నప్పటికంటే ఎక్కువ సార్థకంగా తమ విధులను నిర్వహిస్తాయని



BRAOU

వాణిజ్య బాంకుల జాతీయాకరణకు అనుకూలంగా వాదించేవారు పేర్కొంటారు. అయితే జాతీయాకరణను విమర్శించేవారు, ప్రభుత్వ శాఖల్లో ఉన్నటువంటి దుష్ట శక్తులు వాణిజ్య బాంకుల్లోకి కూడా చేరుకొంటాయని వాదిస్తారు. ఈ దుష్ట శక్తులను సాధారణంగా జాప్యం, ఉద్యోగి బృందపాలనలుగా వివరించడం జరిగింది.

అట్లాగాకుండా, కేంద్రబాంకు, వాణిజ్యబాంకులు రెండింటినీ ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకొని వచ్చినపుడు మాత్రమే వాటి మధ్య ఉన్నతస్థాయి సహకార, సమన్వయాలు సాధ్యమని వాదించడం జరిగింది. జాతీయాకరణను విమర్శించేవారు. వాణిజ్య బ్యాంకుల జాతీయాకరణ ఈ ప్రయోజనానికి చివరి చర్య అవుతుంది గానీ మొదటి చర్య గాదని పేర్కొంటారు.

చట్టబద్ధ ద్రవ్యం, బాంకు ద్రవ్యం, 'రాజ్యం' నియంత్రణలో ఉండాలనీ వాణిజ్య బాంకుల జాతీయాకరణను సమర్థించేవాళ్లు వాదించినారు. అంతేగాకుండా, వాణిజ్య బాంకులతో పాటు అని ఉత్పత్తి రంగాలను దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వాంఛనీయమైన రూపంగా సామ్యవాదాన్ని అంగీకరించినటువంటి దేశం నియంత్రణలోకి తీసికొని రావాలని వాళ్లు వాదించారు.

## 2. భారతదేశంలో బాంకుల మీద సామాజిక నియంత్రణ

భారతదేశంలోని వాణిజ్య బాంకుల వినియోగం కోసం తీవ్రవాద వర్గాలనుంచి చాలా కాలంగా ఒక డిమాండ్ ఉన్నది. వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమ, ఎగుమతులు, సమాజంలోని బలహీన వర్గాల ఆసక్తులను భారతీయ వాణిజ్య బాంకులు ఉపేక్షించినాయని పేర్కొనడం జరిగింది. ఈ బాంకులు ప్రధానంగా వ్యాపారం, వాణిజ్య రంగాలకు వాటిల్లో కూడా ధనవంతులకు మాత్రమే ఆర్థిక సహాయాన్నందించినాయి. మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో పరిశ్రమలకు బాంకు పరపతి బాగా పెరిగిపోయింది. ఇది మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలోని 14 శాతం నుంచి మూడో పంచవర్ష ప్రణాళికా కాలానికి 79.2 శాతానికి పెరిగిపోయింది. మార్చి 1967లో మొత్తం బాంకు పరపతిలో పరిశ్రమలకు 64.3 శాతం, వాణిజ్యానికి 19.4 శాతం పరపతి ఉండగా, వ్యవసాయ రంగానికి కేవలం, 2.1 శాతం పరపతి మాత్రమే ఉంది. ఆ విధంగా వాణిజ్య బాంకులు వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చలేకపోయాయని స్పష్టమైంది. నాలుగో పంచవర్ష ప్రణాళిక వ్యవసాయ ప్రధానమైంది. వ్యావసాయక రంగం పెద్ద ఎత్తున జాతీయవనరులను ఆపేక్షించింది. ఈ సందర్భంలో వ్యావసాయక విత్తాన్ని సమకూర్చే బాధ్యత గల సహకార బాంకులు వాటి బాధ్యతలను నిర్వహించడంలో విఫలమైనాయి. ఈ పరిస్థితుల దృష్టితో ప్రభుత్వం భారతీయ వాణిజ్య బాంకులను జాతీయంచేసే విషయాన్ని గురించి ఆలోచించింది.

డిసెంబర్ 14, 1967న లోక్‌సభలో అప్పటి ఉపప్రధాని శ్రీ మొరార్జిదేశాయ్ బాంకుల మీద సామాజిక నియంత్రణను ప్రకటించినారు. సామాజిక నియంత్రణ లక్ష్యాలు కింది విధంగా ఉన్నాయి.

1. గుత్తాధిపత్యపు ధోరణిని అరికట్టడం. 2. ఆర్థిక శక్తి కేంద్రీకరణను అరికట్టడం 3. వనరులను తప్పుదారి పట్టించడాన్ని అరికట్టడం. 4. మన సామాజిక, ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలకు బాంకింగ్ వ్యవస్థ తోడ్పడేటట్లు చేయడం. ఆ విధంగా సామాజిక నియంత్రణ విధించడం లోని మౌలిక ధ్యేయం కింది విధంగా ఉంది. బాంకులను ప్రభుత్వ యాజమాన్యంలోకి స్వాధీనం చేసుకోకుండా జాతీయాకరణ చేకూర్చే సామాజిక లక్ష్యాలను సాధించడం.

దీని పర్యవసానంగా, లభ్యమవుతున్న పరపతి వనరులను నియత కాలికంగా మదింపు చేయడానికి, జాతీయ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వివిధ రంగాల మధ్య న్యాయసమ్మతంగానూ ఉపయోగకరంగానూ పరపతిని పంపిణీ చేయడానికి 22.12.1967న జాతీయపరపతి సమితి' ఏర్పాటైంది. ఈ సమితి, బాంకు పరపతి కోసం డిమాండ్‌ను మదింపు చేసింది. ఋణాల మంజూరుకు ప్రాధాన్యాన్ని నిర్ణయించింది. వాణిజ్య, సహకార బాంకులు అప్పులిచ్చే విధానాలను, పెట్టుబడి విధానాలను సమన్వయం చేసింది.

గలుగుతుంది. అయితే ప్రస్తుతమున్న బాంకు సిబ్బంది, నగర సంస్కృతితో గ్రామీణ ప్రాంతాలను గురించిన అల్పజ్ఞానంతో ఖాతాదారులతో సక్రమంగా వ్యవహరించలేకపోతున్నారు. బాంకులు తమ సిబ్బంది నియామకం విధానంలో గ్రామీణ ఉన్ముఖతకు ప్రాముఖ్య మివ్వాలి.

### (iii) వ్యావసాయక విత్తం

వాణిజ్య బాంకులు, వ్యావసాయక విత్తనానికి సంబంధించి దాదాపు ఏ విధమైన పథకాలు చేపట్టని పరిస్థితుల్లో 1667-68 నుంచి వ్యవసాయక విత్తాన్ని సమకూర్చడం పట్ల ఆసక్తి చూపడం ప్రారంభించినాయి. అయితే దేశంలోని వాణిజ్య బాంకుల జాతీయీకరణ తరువాత మాత్రమే వ్యావసాయక విత్తం విషయంలో విశేష ప్రాముఖ్యముంచడం జరిగింది. వ్యావసాయక రంగంలోని పరపతి లోపాన్ని తగ్గించడానికి వివిధ చర్యలను అమలుపరచడం జరిగింది. అవి: 1. లీడ్ బాంకు పథకం. 2. క్షేత్రవాదం 3. భేదాత్మక వడ్డీ రేటు పథకం 4. గ్రామ దత్తత పథకం 5. సహకార సంస్థల ద్వారా ఆర్థిక సహాయాన్నందించడం 6. సన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ 7. మధ్యతరహా రైతులు, వ్యవసాయ కూలీల ఏజెన్సీ 8. రైతుల సేవా సమాజాలను ఏర్పాటు చేయడం 9. వ్యావసాయక ఫైనాన్సు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం 10. ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రవేశపెట్టడం మొదలైనవి. వీటన్నిటి ఫలితంగా 1969 జూన్ చివరికి వాణిజ్య బాంకులు వ్యవసాయ రంగానికి మంజూరు చేసిన ఋణం రూ. 162.23 కోట్లు ఉండగా, అది 1983 మార్చి చివరికి రూ. 5,269 కోట్లకు పెరిగింది. ప్రాధాన్య రంగాలకు బాంకు ఋణాల పెరుగుదల కింది విధంగా ఉన్నది.

రూ. కోట్లలో

| | | జూన్, 1969 | జూన్, 1981 | మార్చి, 1983 |
|---|---|---|---|---|
| 1. | వ్యవసాయం | 162 | 4,041 | 5,269 |
| 2. | చిన్నతరహా పరిశ్రమలు | 251 | 3,515 | 4,480 |
| 3. | రోడ్డు, నీటి రవాణా నిర్వాహకులు | 5.5 | 820 | --- |
| 4. | చిల్లర వర్తకం, చిన్న వ్యాపారం | 19 | 752 | --- |
| 5. | వృత్తిపరమైన, స్వయం ఉపాధి | 2 | 220 | |
| 6. | విద్య | 0.8 | 12.6 | --- |

అయితే పరపతి **లక్ష్యాలను** చేరుకోవడానికి, అలవాటు పడిన అతిక్రమణదారుల (habitual defaulters) కు ఆర్థిక సహాయన్నందిచడం జరిగింది. సన్న మధ్యతరహా రైతుల అవసరాలను తీర్చడం పట్ల కంటే బాగా స్థితిమంతులైన రైతులకు అప్పులిచ్చే సులభమైన పద్ధతి పట్ల వాణిజ్యబాంకులు ఎక్కువ ఆసక్తి చూపినాయి. ఆ విధంగా వాణిజ్యబాంకులు జాతీయీకరణ లక్ష్యానికి వ్యతిరేక ఫలితాలిచ్చేటట్లు పని చేశాయి. గ్రామీణ ప్రాంతాలకు శాఖలను విస్తరింపజేసినంతమాత్రన సరిపోదు. వ్యవసాయదారులపట్ల బాంకుల ధోరణిలో మార్పు రావాలి. వ్యావసాయక సమస్యలను అధిగమించడంలో సహాయపడే కృతనిశ్చయంతో వ్యావసాయక ఆర్థిక వ్యవస్థలో బాంకుల ప్రమేయం అవసరమైంది.

సేవాగుణాన్ని అభివృద్ధిపరచడం, వ్యవసాయదారులను తమ పరిధిలోకి తెచ్చి పరపతి వినియోగంలో చిన్న, మధ్యతరహా రైతులకు మార్గదర్శకంగా ఉండడం ఇక్కడ ప్రధానమైన విషయం. వ్యావసాయక విత్తానికి సంబంధించి పైన పేర్కొన్న ఆటంకాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో వాణిజ్యబాంకు శాఖల సిబ్బంది క్షేత్ర కృషి పట్ల ఆసక్తి చూపకపోవడం కూడా ఒక సమస్యే. వ్యవసాయ పట్ట భద్రులు కూడా నగరాల్లోను, పట్టణ



BRAOU

కేంద్రాల్లోను ఉద్యోగం చేయడానికే ఇష్టపడుతున్నారు.

(iv) చిన్న తరహా పరిశ్రమ

విభిన్న ప్రాంతాల సంతులిత అభివృద్ధికి చిన్న తరహా పరిశ్రమలు విశేషంగా కృషి చేస్తున్నందున అవి మన ఆర్థిక వ్యవస్థలో ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తున్నాయి. రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శక సూత్రాల ఆధారంగా వాణిజ్య బాంకులు చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందిస్తున్నాయి. రిజర్వుబాంకు, చిన్నతరహా పరిశ్రమలను మూడు వర్గాలుగా విభజిస్తున్నది. అవి 1. చేతి పనివాళ్ళు, గ్రామీణ కుటీరపరిశ్రమలు, 2. స్వల్పమైన రంగంలో చిన్నతరహా పరిశ్రమలు, 3. అధిక ప్రమాణంలో ఉన్న చిన్న తరహా పరిశ్రమలు,. చిన్న తరహా పరిశ్రమలకు వాణిజ్యబాంకుల ఆర్థిక సహాయం జూన్, 1969లో రూ. 251.10 కోట్లు. ఇది మార్చి, 1983 నాటికి రూ. 4,480 కోట్లకు పెరిగింది.

చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని పెంచడంలో, అంగీకారయోగ్యమైన అకౌంటింగ్ విధానం లేకపోవడం, అసంపూర్ణ సంభావ్య నివేదికలు ఉండడం మొదలైన సమస్యలు ఎన్నో ఉన్నాయి. బాంకుల జాతీయీకరణ ఉద్దేశంలోని సామాజిక లక్ష్యాలనుసాధించే నిర్మాణాత్మక ధోరణిని బాంకరు అవలంబించేటంతవరకు ఈ సమస్యలలో అధిక భాగాన్ని పరిష్కరించడం జరగదు. కాబట్టి బాంకర్లు, సెక్యూరిటీ, విధాన సంబంధమైన లాంఛనాలమీద పట్టుబట్టడం కంటే ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక సాధ్యత, వాణిజ్య సంభావ్యత, ఆర్థిక లాభదాయకత, నిర్వాహకయోగ్యత, సామాజిక - ఆర్థిక స్వయంభరణ శక్తి మొదలగు వాటిని లెక్కలోకి తీసుకోవాలి. ఆర్థిక సహాయం కోసం ఆధారంగా చూపుతున్న పరిశ్రమలకు సంబంధించిన సాంకేతిక విషయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో బాంకర్లకు పరిచయం లేకపోవడం మరొక సమస్య. చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందించడంలో బాంకర్లు సాంకేతిక నిపుణులను నియుక్తం చేసుకోవడంతోపాటు వివిధ సాంకేతిక ఏజెన్సీల మీద ఆధారపడవలసి రావచ్చు.

వాణిజ్య బాంకులు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి, పల్లెప్రాంతాల్లోని గ్రామీణ, కుటీర పారిశ్రామిక వేత్తల పట్ల స్పృహ, విశ్వాసం లేకపోవడం, ఆ పారిశ్రామిక వేత్తల అవ్యవస్థీకృతమైన స్వభావం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అంతేగాకుండా, ముడి పదార్థాలు నిరంతరంగా సప్లయ్ కాకపోవడం, సాధ్యమైన మార్కెట్ సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలను గ్రామీణ పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్నారు. కాబట్టి పారిశ్రామిక వేత్తలకు అనుకూలమైన షరతులు, నియమాల మీద సరైన కాలంలో ఆశించిన ఆర్థిక సహాయమందిచడంతో పాటు బాంకులు, యూనిట్లను ఏర్పాటుచేయడం, ముడిపదార్థాలను సేకరించడం, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడంలో వారికి సహాయపడవలసి ఉంది.

చిన్న పారిశ్రామిక యూనిట్ల పెరుగుదల రుగ్మత వాటికి ఆర్థిక సహాయాన్నందించడం లోని దీర్ఘకాలిక సమస్య. పర్యవసానంగా గడువు మీరిన బాకీలు ఎక్కువ గావడం, వసూళ్ళు తక్కువవడం వంటి సమస్యలను బాంకర్ ఎదుర్కొంటున్నాడు. ఈ మార్గంలో బాంకర్లు చేసిన ప్రయత్నాలు ఫలప్రదం కాలేదు. రుగ్మత ఆరంభమయ్యే దశలో అడ్డుకోవడానికి, సత్వర చర్యను తీసుకోవడానికి బాంకర్లు అకౌంట్ల పర్యవేక్షణకు సంబంధించిన వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం యేర్పడింది. యూనిట్ల నిర్వహణను పునర్వ్యవస్థీకరించడం, వడ్డీ రేటు తగ్గించడం, మార్జిన్ లో తగ్గుదల, ఋణాల తిరిగి చెల్లింపును రీషెడ్యూల్ చేయడం వంటి ఇతర రాయితీలను ఇవ్వడం వంటి చర్యలను కూడా బాంకర్లు అవలంబించవచ్చు.

(v) స్వయం ఉపాధి

బాంకులు తమ ప్రాధాన్య రంగాలకు ఋణాల నందివ్వడంలో భాగంగా స్వయం ఉపాధి కోరుకునే వ్యక్తులకు కూడా సహాయ పడుతూ ఉన్నాయి. జూన్, 1969 నాటికి స్వయం ఉపాధికి బాంకు ఋణాలు రూ.2 కోట్లు మాత్రమే. ఈ ఋణం జూన్, 1981 నాటికి రూ. 220 కోట్లకు పెరిగింది. స్వయం ఉపాధికి

లేదా వ్యవస్థాపకుడికి సహాయపడే విధానంలో చిన్న వ్యవస్థాపకులతో పరిచయం ఏర్పరుచుకోవడం, వారి ఆర్థిక అవసరాలను మదింపు చేయడం వంటి ప్రయత్నాలలో బాంకర్లు తమ కార్యాలయాలకు వెలుపల కూడా కొంత ఎక్కువ సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఉద్యమం వేగాన్ని పెంచుతుంది. జీవితంలోని అన్ని రంగాలలోను ప్రజలకు సహాయం చేస్తుంది. వ్యవస్థాపకుల ప్రాజెక్టు నిర్వహణతోపాటు వారి ఆర్థిక, ఆర్థికేతర అవసరాల తీరు పట్ల జాగ్రత్త చూపుతుంది. అయితే నిరుద్యోగ యువకులు ఈ పథకం కింద సహాయం పొందుతున్నారు. బాంకర్ల వాణిజ్యధోరణి, సానుభూతిలేని ధోరణి కారణంగా వ్యవస్థాపకులు కొన్ని రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆశాభంగం చెందిన నిరుద్యోగయువకులకు సహాయం చేయడానికి బాంకర్లు కాలహరణమయ్యే తమ కార్యపద్ధతి లాంఛనాలను వదిలి పెట్టాలి. వాస్తవికమైన, ఆచరణాత్మకమైన పద్ధతితో వారి సమస్యలను సానుభూతితో పరిష్కరించడంతో పాటు షరతులను, నిబంధనలను సరళం చేయాలి. ప్రాజెక్టును సంరక్షించే నిపుణుల సలహా వంటి ఆర్థికేతర సేవలతో పాటు సముచిత కాలంలో సముచితమైన మొత్తాన్ని కూడా బాంకర్లు సమకూర్చాలి.

(vi) ప్రాంత ప్రాధాన్య రంగాలకు సహాయం

ఎ) రవాణా నిర్వాహకులు

ఈ పథకం కింద, ఒక వ్యక్తికి లేదా ఒక సర్థ్యానికి (ఆరుగురు వ్యక్తుల కంటే మించని) సాధారణంగా అతడు లేదా వారు నిర్వహిస్తున్న బాడుగ కోసం వస్తువులను లేదా ప్రయాణీకులను తీసుకొనిపోయే రవాణా వాహనాన్ని కలిగి ఉన్నప్పుడు ఋణాన్ని ఇవ్వవచ్చు. రవాణావాహనం, నిర్వచనంలో రిక్షాలు, బండ్లు, పడవలు, స్టీమర్లు, లాంచీలు కూడా చేరతాయి. మరమ్మతులు, పన్నులు, పూర్తి మరమ్మతుల (overhaul) కు సంబంధించిన ఖర్చులను తీర్చుకోవడం కోసం ఒక లక్షవరకు ఋణాన్ని మంజూరు చేయవచ్చు. రోడ్డు, నీటి రవాణ నిర్వాహకులకు జూన్, 1969 నాటికి బాంకు అడ్వాన్సులు రూ.5.5 కోట్లు, ఇవి జూన్, 1981 నాటికి రూ. 820 కోట్లకు పెరిగాయి.

బి) చిల్లర వర్తకం, చిన్న తరహా వ్యాపారం

ఒక లక్ష రుపాయలకు మించని సాంవత్సరిక టర్నోవర్‌తో ప్రధానంగా రసాయనిక ఎరువులు కాని వర్తక కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులు, సంస్థలు, సహకార సమాజాలు ఈ పథకం కింద ఋణాలు పొందడానికి అర్హమైనవి. ఈ పథకం కింద బాంకు మంజూరు చేసిన ఋణాలు జూన్, 1969న రూ. 19 కోట్లు ఉండగా, జూన్, 1981 నాటికి రూ. 752 కోట్లకు పెరిగాయి.

సి) విద్యకు సహాయం

బాంకులు, ప్రాధాన్య ప్రాతిపదిక మీద విద్యావ్యాప్తికి తమ ఆర్థిక సహాయాన్నందిస్తున్నాయి. జూన్ 1969లో విద్యకు బాంకుల ఆర్థిక సహాయం రూ.0.8 కోట్లు. ఇది జూన్, 1981నాటికి రూ. 12.6 కోట్లకు పెరిగింది.

ఏ లక్ష్యాలను సాధించడం కోసం వాణిజ్యబాంకులు జాతీయమైనాయో, ఆ లక్ష్యాల సాధనకోసం వాణిజ్య బాంకులు సంపూర్ణమైన నిజాయితీతో ఇంకా గట్టిగా ప్రయత్నించాల్సి ఉంది.

## 9.14 ముగింపు / సారాంశము

అభివృద్ధి చెందిన ద్రవ్య మార్కెట్టు లక్షణాలు ఎక్కువగా భారతీయ ద్రవ్యమార్కెట్ లో గోచరిస్తాయి. దేశీయ బాంకర్ల రూపంలోని ద్రవ్యమార్కెట్టు అనియతంగా ఉంటుంది. ఆధునిక బాంకింగ్ పరిధిలోకి దేశీయ బాంకర్లను చేర్చడానికి ఆర్.బి.ఐ ఎన్నో సంస్కరణలను చేపట్టినది. ముఖ్యంగా లీడ్ బ్యాంకు పద్ధతి, దీని ద్వారా

గ్రామీణ ప్రాంతాలలో డిపాజిట్లను సమీకరించడంతో బాటు వారికి కావల్సిన ఆర్థిక సహాయాన్ని అందించడం. 1969లో 14 బాంకులను జాతీయం చేయడం వలన భారత బాంకింగ్ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు గోచరిస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో అనేక బ్రాంచీలను తెరవడంతో బాటు చిన్న తరహా పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి , గ్రామీణ చేతిపనుల వారికి, మరియు వెనుకబడిన తరగతుల వారికి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించడంలో తీవ్రకృషి సల్పుచున్నవి.

## 9.15 సంప్రదించు పుస్తకాలు

1. S.R.K. Rao : The Indian Money Market, Chapter I, III, IV, & XI
2. K.P.M. Sundaram : Money, Banking, Trade and Finance, Part IV Chapter II.

## 9.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు లిమ్ము.**

1. భారత ద్రవ్య మార్కెట్ లో దేశీయ బాంకర్ల పాత్రను పరీక్షిస్తూ సంఘటిత ద్రవ్యమార్కెట్ తో విలీన పరచడానికి గల సూచనలిమ్ము.
2. భారతీయ ద్రవ్య మార్కెట్ లో గల ముఖ్య లక్షణాలు ఏమి?
3. భారతదేశములో 1969లో 14 బాంకులను జాతీయం చేయడానికి గల కారణాలేవి? జాతీయీకరణ తదుపరి బాంకింగ్ వ్యవస్థలో తీసుకొన్న రాబడిలోని మార్పులేవి?

**II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు లిమ్ము.**

1. ద్రవ్య మార్కెట్ లో గల ముఖ్య భాగాలు ఏమి?
2. భారతదేశంలో లీడ్ బ్యాంక్ పద్ధతిని విమర్శనాత్మకంగా పరిశీలించుము.
3. వాణిజ్యబ్యాంకులు చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్నందించడంలో గల సమస్యలు ఏమి?
4. దేశీయ బాంకర్లలో గల లోపాలు ఏమి?

•••

BRAOU

# భాగం – 10 : కేంద్ర బాంకింగ్ – సూత్రాలు – విధులు

## విషయ క్రమం


10.0 లక్ష్యాలు / ఉద్దేశాలు
10.1 పరిచయం - కేంద్ర బాంకుల స్థాపన
10.2 కేంద్ర బాంకు నిర్వచనం
10.3 కేంద్ర బాంకు సూత్రాలు
10.4 కేంద్ర బాంకు విధులు
10.5 అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలోని ద్రవ్య మార్కెట్లలో కేంద్రబాంకు పాత్ర
10.6 వాణిజ్య మరియు కేంద్ర బాంకుల మధ్య సంబంధము
10.7 సారాంశము / ముగింపు
10.8 సంప్రదించు పుస్తకాలు
10.9 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 10.0 లక్ష్యాలు / ఉద్దేశాలు

ఈ భాగం యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్రబాంకు ఆవశ్యకత, సూత్రాలు విధులు మరియు పాత్రను గురించి వివరించడం. ఈ భాగం చదివిన తదుపరి మీరు ఈ క్రింది భావనలను అవగాహన చేసుకోగల్గుతారు.

- కేంద్రబాంకు సూత్రాలను విశదపరచడం
- కేంద్రబాంకు విధులను విశ్లేషించడము
- అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలో ద్రవ్యమార్కెటు మరియు కేంద్రబాంకు పాత్రను వివరించడము.
- వాణిజ్య బాంకు మరియు కేంద్ర బాంకుకు గల తేడాలను గుర్తించడం

BRAOU

## 10.1 పరిచయం – కేంద్ర బాంకుల వ్యవస్థాపన

ఏ దేశంలో కేంద్రబాంకు అయినా దేశం మొత్తం బాంకింగ్ వ్యవస్థలో కేంద్రస్థానం ఆక్రమిస్తుంది. దాని పేరులోనే ఈ విషయం స్పష్టమవుతున్నది. దాదాపు ప్రపంచంలోని ప్రతిదేశంలోను అపెక్స్ బాంకింగ్ సంస్థలుగా కేంద్రబాంకు ఉంది. ఇది ద్రవ్యం మార్కెట్ కార్యకలాపాలను నియంత్రిస్తుంది. కొన్ని కేంద్రబాంకులు 17,18 శతాబ్దాలలోనే వ్యవస్థాపితమైనా ఆధునిక దృక్పథంతో ఇటీవలనే నెలకొన్నది. కేంద్ర బాంకుల్లోకెల్లా స్వీడన్ దేశపు రిక్స్ బాంకు ప్రాచీనమైనది. దీన్ని 1656లో స్థాపించారు. ఇంగ్లాండులో పార్లమెంటు చట్టం ద్వారా 1694లో బాంకు ఆఫ్ ఇంగ్లాండ్ అనే పేరుతో కేంద్ర బాంకు స్థాపించారు. ఈ బాంక్ ఆఫ్ ఇంగ్లండ్ ఆదునిక కేంద్ర బాంకు ప్రాథమిక విధులను నిర్వహించటం వల్ల కేంద్ర బాంకింగ్ వ్యవస్థకు ఇంగ్లండే పుట్టినిల్లని చెప్పవచ్చు. యూరప్. ఆసియా, ఆఫ్రికాల లోని చాలా దేశాలు 19 వ శతాబ్దంలో కేంద్ర బాంకులను స్థాపించాయి. 1800లో బాంక్ ఆఫ్ ఫ్రాన్స్ 1814లో బాంక్ ఆఫ్ నెదర్లాండ్స్, 1818లో నేషనల్ బాంక్ ఆఫ్ డెన్మార్క్, నేషనల్ బాంక్ ఆఫ్ బెల్జియమ్, 1856లో బాంక్ ఆఫ్ స్పెయిన్, 1860లో ది స్టేట్ బాంక్ ఆఫ్ రష్యా, 1875లో ది రీచ్ బాంక్ ఆఫ్ జర్మనీ, 1882లో ది బాంక్ ఆఫ్ జపాన్, 1893లో బాంక్ ఆఫ్ ఇటలీ స్థాపించబడినాయి. 19వ శతాబ్దం చివరికి దాదాపు యూరపులోని అని దేశాలు వాటి ద్రవ్య వ్యవస్థను

నియంత్రించడానికి కేంద్ర బాంకులను స్థాపించుకొన్నాయి. జావా, పర్షియా, సిరియా, టర్కీ, పోర్చుగల్, రుమేనియా, ఈజిప్టు, అల్జీరియాలు కూడా 19 వ శతాబ్దంలోనే కేంద్ర బాంకులను నెలకొల్పుకున్నాయి. 1913లో అమెరికాలో నెలకొల్పిన ఫెరల్ రిజర్వు సిస్టమ్ కేంద్ర బాంకుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఇండియాలో కేంద్ర బాంకుగా రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా 1935లో ఆచరణలోకి వచ్చింది. 1934లో బాంక్ ఆఫ్ కెనడా వ్యవస్థాపితమైంది. ప్రపంచంలో కేంద్ర బాంకింగ్ అభివృద్ధి చెందడానికి మొదటి ప్రపంచయుద్ధం తరువాత ఏర్పడిన జాతీయతాభావం ఎంతో ప్రోత్సాహాన్నిచ్చింది. 1920లో బ్రస్సెల్స్‌లో అంతర్జాతీయ ఫైనాన్సియల్ కాన్ఫరెన్సు జరిగింది. ఈ సమావేశం ప్రపంచదేశాల సహకారం, ద్రవ్య, బ్యాంకింగ్, వ్యవస్థలో స్థిరత్వం మొదలైన ఆశయాల సాధన కోసం కేంద్ర బాంకులు లేని దేశాల్లో, అట్లాంటి బాంకుల స్థాపనకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. 1944లో జరిగిన అంతర్జాతీయ ద్రవ్యనిధి స్థాపన (IMF) కొత్త ఆఫ్రో - ఏషియన్, లాటిన్ అమెరికా దేశాల్లో కేంద్ర బాంకుల పెరుగుదలకు మరింత ప్రోత్సాహం ఇచ్చింది ఈనాడు కేంద్రబాంకులేని స్వతంత్ర్య దేశం ఏదీ లేదని దృఢంగా చెప్పవచ్చు ఈ బాంకులు ప్రథమంగా ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని అందించే ప్రయివేటు జాయింట్ స్టాకు బాంకులుగా ప్రారంభమైనాయి. క్రమంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితుల్లోని మార్పులు, దేశ ద్రవ్య, ప్రభుత్వ కోశ విధానంలోను మూలస్తంభంగా కేంద్ర బాంకు హోదా పెరిగింది.

## 10.2 కేంద్ర బాంకు నిర్వచనం

కేంద్ర బాంకు నిర్వహించే విభిన్న విధులను అర్థం చేసుకోవడానికి అనువుగా కొన్ని నిర్వచనాలను తెలుసుకొందాం. బాంక్ ఆఫ్ ఇంటర్ నేషనల్ సెటిల్‌మెంట్ చట్టంలో " ఏ దేశంలో అయినా ఆ దేశంలోని కరెన్సీ, పరపతుల పరిమాణాన్ని క్రమబద్ధం చేసే విధిని అప్పగించబడిన బాంకు" కేంద్ర బాంకు అని నిర్వచించారు. కిష్ ఎలికిల్ ప్రకారం "ద్రవ్యం చలామణి నియంత్రణకు సంబంధించిన ద్రవ్య ప్రమాణ స్థిరత్వాన్ని కాపాడే అవశ్యకవిధిగల బాంకు కేంద్ర బాంకు." ఎం. హెచ్. డికాక్ ప్రకారం కేంద్ర బాంకు తన దేశంలో ద్రవ్య బాంకింగ్ స్వరూపాల శిఖరాన్ని రూపొందిస్తున్నది. అంతేగాక జాతీయార్థిక ప్రయోజనాల దృష్ట్యా వివిధ విధులను నిర్వహిస్తుంది. కెంట్ ప్రకారం సాధారణ ప్రజల శ్రేయస్సు దృష్టితో ద్రవ్యపరిమాణాన్ని విస్తరించడం లేదా కుదించడం అనే బాధ్యతలకు జవాబుదారీగా ఉన్న బాంకు కేంద్ర బాంకు. ఆర్. ఎస్. సేయర్స్, కేంద్ర బాంకు వ్యాపార, వాణిజ్య బాంకులకు భిన్నమైనదని, స్టేట్ (దేశ) సాధారణ ద్రవ్యవిధానాన్ని అభివృద్ధి పరచే పద్ధతిలో వాణిజ్య బాంకులను కేంద్ర బాంకు నియంత్రణ చేస్తుంది అని పేర్కొన్నాడు. వివిధ నిర్వచనాల నుంచి ఏ దేశంలోనైనా కేంద్రబాంకు అత్యుత్తమ బాంకింగ్ సంస్థ అని, ఇది ఉత్తమ జాతీయ ప్రయోజనాలను అందించడానికి దేశంలోని ద్రవ్య, బాంకింగ్ వ్యవస్థను నియంత్రించే, క్రమబద్ధం చేసే కార్యం ఇందులో ఉందని నిశ్చయించుకోవచ్చు.

## 10.3 కేంద్ర బాంకింగ్ సూత్రాలు

కేంద్ర బాంకు జాతీయ శ్రేయస్సు దృష్టితో పని చేస్తుంది. ప్రజా శ్రేయస్సే దీని ప్రధాన కర్తవ్యం. లాభోద్దేశం అప్రధానం. జాతీయ ప్రయోజనం కోసం పనిచేసేటప్పుడు అది నష్టాలతో బాధపడుతుందని అర్థం కాదు. వాణిజ్య బాంకుగా కేంద్ర బాంకు ప్రజల నుంచి డిపాజిట్‌లను ఆహ్వానించదు. కేంద్ర బాంకుకు చెందిన ఇంకో ముఖ్యమైన సూత్రం ఏమంటే దేశంలో ఆర్థిక, ద్రవ్యస్థిరత్వాన్ని నిర్వహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో సహాయం చేయడం. కేంద్ర బాంక్ అన్ని విధాలైన రాజకీయ ప్రభావాలనుంచి స్వేచ్ఛగా ఉండాలి. అట్లా ఉన్నప్పుడే ఆర్థికాభివృద్ధికి ఉపయుక్తమైన, సరి అయిన విధానాన్ని అనుసరించగలదు. కేంద్ర బాంక్, ప్రభుత్వాల మధ్య మంచి సహకారం, సామరస్యం ఉన్నప్పటికీ, అధికారంలో ఉన్న రాజకీయ పక్షాల ఆదర్శాల వల్ల కేంద్ర బాంకు ప్రభావితం కాకూడదు.

## 10.4 కేంద్ర బాంకు విధులు

సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో భేదాలున్నప్పటికీ అన్ని దేశాల్లోని కేంద్ర బాంకులు కింది విధులను నిర్వహిస్తున్నాయి. ఈ విధులను కేంద్ర బాంకు సంప్రదాయక విధులు అని వివరించారు.

### 10.4.1 నోట్ల జారీలో గుత్తాధిపత్యం

ప్రతి దేశంలోనూ కేంద్రబ్యాంక్ నోట్లజారీలో గుత్తాధిపత్యం ఉంటుంది. దేశం లోని మరి ఏఇతర బాంక్‌కు కూడా నోట్లను జారీచేసే అధికారం లేదు. కేంద్రబాంక్‌లను తొలుత, 20 వశతాబ్దం ప్రారంభం వరకు జారీ బాంకులు అని పిలిచేవారు. కొన్ని దేశాలలో ఇప్పటికీ నోట్ల జారీ విషయంలో కేంద్ర బాంక్‌కు గుత్తాధిపత్యం లేదు. నోట్ల జారీ విధిని కేంద్రీకరించటం వల్ల ఎన్నో లాభాలున్నాయి. నోట్ల జారీ అనే విశిష్టాధికారం ఉన్న కారణంగా కేంద్రబాంకు ఎంతో ప్రతిష్టను, ప్రజావిశ్వాసాన్ని పొందుతుంది. ఏకైక కేంద్రాధికారం కింద నోట్ల జారీతో ఏకరూపత సాధించవచ్చు. వివిధ వర్గాల ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలేర్పరచుకున్న వాణిజ్య బాంకులపై కేంద్రబాంక్‌కు ప్రత్యక్ష నియంత్రణ ఉంది. వాణిజ్య బాంక్‌లు దేశంలోని వివిధ కార్యకలాపాలను, ఆర్థికావసరాలను మదింపు చేయాలి. ఈ సమాచారం ఆధారంగా కేంద్రబాంక్ దేశ కరెన్సీ రాశిలో అవసరమైన మార్పులు తీసుకొస్తుంది. ద్రవ్యం సప్లయ్‌ని క్రమబద్దం చేయడం ద్వారా కేంద్రబాంక్ అవసరమైన వ్యాకోచత్వాన్ని కల్పిస్తుంది. వ్యాకోచత్వం, సెక్యూరిటీ సూత్రాల మీద ఆధారపడి కేంద్ర బాంక్‌లు నోట్లజారీలో వివిద పద్దతులను అనుసరిస్తారు.

### 10.4.2 ప్రభుత్వానికి బాంకర్‌గా, ఏజెంట్‌గా, సలహాదారుగా పనిచేస్తుంది

ప్రభుత్వానికి బాంకర్‌గా, ఏజెంట్‌గా, సలహాదారుగా పనిచేయడం కూడా కేంద్ర బాంక్‌కు చెందిన మరొక ముఖ్యమైన విధి. ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ దేశ ప్రభుత్వానికి బాంకర్‌గా, ఏజెంట్‌గా కేంద్రబాంకు పనిచేస్తున్నది. ఖాతాదారులకు వాణిజ్య బాంకులు ఎట్లా వివిధ సేవలను అందిస్తున్నవో అట్లాగే కేంద్రబాంకు ప్రభుత్వానికి వివిధ సేవలందజేస్తుది. కేంద్రబాంకు ప్రభుత్వ కోశ ప్రతినిధిగా ప్రభుత్వం తరపున చెక్కులను, డ్రాఫ్టులను వసూలు చేసి ప్రభుత్వ ఖాతాకు జమచేస్తుంది. ఇది ప్రభుత్వ ఖాతాను నిర్వహించడమే కాక విధులను ఒక చోట నుండి మరొక చోటికి, ఒక ఖాతానుంచి మరొక ఖాతాకు బదిలి చేస్తుంది. ఛార్జీ (వ్యయం) లేకుండా మొత్తం దేశానికి ప్రభుత్వ ఆదాయ వ్యయాల ఖాతాను కేంద్రబాంక్ నిర్వహిస్తుంది. ప్రభుత్వ డిపాజిట్‌ల మీద ఇద్ది వడ్డీ చెల్లించదు. పైగా ఈ సేవల నిర్వహణ వ్యయం కింద ప్రభుత్వం కేంద్రబాంక్‌కు కొంత మొత్తాన్ని చెల్లిస్తుంది. లేదా బాంక్ దగ్గర కొంత కనిష్ట నగదు నిల్వలను ఉంచుతుంది. ప్రభుత్వ విత్తం (Public Finance) ద్రవ్య సంబంధమైన విషయాల మధ్య ఇంత దగ్గర సంబంధం ఉన్నందువల్ల కేంద్రబాంకు ప్రభుత్వానికి బాంకర్‌గా వ్యవహరిస్తున్నది.

వాణిజ్య బాంక్ దాని ఖాతాదారులకు చేసినట్లుగా, కేంద్రబాంక్ ప్రభుత్వానికి ఏజెంట్‌గా అపరిమితమైన సేవలనందిస్తున్నది. ఈ సేవలను నిర్వహించే సందర్భంలో కేంద్ర బాంకు వాణిజ్య బాంకులవలె లాభార్జన ఉద్దేశంతో కాకుండా ప్రధానంగా దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తుంది. ప్రభుత్వానికి బాంకర్‌గా ఇది ప్రజాఋణం. ప్రభుత్వ ఖాతాలను నిర్వహిస్తుంది. ప్రజలు పన్నులు చెల్లించినపుడు చలామణిలో ఉన్న ద్రవ్యం సప్లయ్ తగ్గిపోతుంది. దేశంలోని పౌర రక్షణ, అభివృద్ధి పథకాల మీద ప్రభుత్వ ద్రవ్యాన్ని వ్యయం చేసినపుడు ద్రవ్యం సప్లయ్ విస్తరిస్తుంది. కేంద్రబాంకు ప్రభుత్వ ఏజెంట్, సలహాదారుగా ధరల స్థాయిని స్థిరీకరించడానికి ద్రవ్యం సప్లయ్‌ని క్రమబద్దం చేయడంలో సముచితమైన ద్రవ్య విధానాన్ని చేపడుతుంది. ద్రవ్యం, ఫైనాన్స్ (విత్తం) లకు సంబంధించిన అన్ని విషయాల్లోనూ ద్రవ్య, కోశ విధానాలను రూపొందించడానికి ప్రభుత్వం కేంద్ర బాంకు నిపుణుల సలహాను తీసుకొంటుంది. బడ్జెట్ తయారీలో ప్రభుత్వానికి సలహా ఇవ్వడంలో ఇది ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నది. ప్రభుత్వం తరపున ఇది ఋణాలనిస్తుంది, చందాలను



BRAOU

స్వీకరిస్తుంది. కేంద్రబాంకు ట్రజరీ బిల్లు జారీ విమోచనలను, బాండ్లు, సెక్యూరిటీలు మొదలైన వాటిని చేపడుతుంది. అభివృద్ధి చెందని దేశాల ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిలో లోటుదారీ ఆర్థిక విధాన ప్రాముఖ్యం పెరుగుతున్న కారణంగా అన్ని ద్రవ్య, కోశ విషయాల్లో సామాజిక న్యాయంతో పెరుగుదలను నిర్వహించడానికి కేంద్ర బాంకులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించగలిగి ఉండాలి.

### 10.4.3 బాంకర్‌కు బాంకు

అన్నిదేశాల్లోను కేంద్రబాంకు ఇతర బాంకులకు బాంకర్‌గా వ్యవహరిస్తున్నది. ఇతర బాంకులు, వాటి డిపాజిట్ లలో కొంత శాతాన్ని కేంద్రబాంక్ దగ్గర నగదు నిల్వగా ఉంచాల్సి ఉంటుంది. ఇంగ్లండ్ లో బాంక్ ఆఫ్ ఇంగ్లండ్ దీనిని ఒక "సంప్రదాయ విషయం"గా పాటిస్తున్నది. అమెరికా, భారతదేశాల్లో వాణిజ్య బాంకులు వాటి మొత్తం డిపాజిట్ లలో కొంత శాతాన్ని న్యాయసమ్మతంగాఉంచాల్సి ఉంది. అమెరికాలో బాంకులు తమ డిపాజిట్ లలో 3 నుంచి 13 శాతం వరకు నగదు రిజర్వును కేంద్ర బాంకు దగ్గర ఉంచుతాయి. భారతదేశంలో బాంకులు తమ మొత్తం డిపాజిట్ లలో 3 నుంచి 15 శాతం నగదు రిజర్వ్‌గా చట్టం కోరిన విధంగా కేంద్ర బాంకు దగ్గర ఉంచుతాయి. ఆ విధంగా కేంద్ర బాంకులో నగదు రిజర్వ్‌లు కేంద్రీకృతమవుతాయి. వాణిజ్య బాంకుల రిజర్వులన్ని కేంద్ర బాంక్ లో జమయినప్పుడు, ఏదైన ఆర్థిక సంబంధమైన సంక్షోభాన్ని తీర్చడానికి వాటిని వాడతారు. ఈ రిజర్వులు బాంకింగ్ వ్యవస్థకు హెచ్చు ద్రవ్యత్వాన్ని, స్థిరత్వాన్ని సమకూరుస్తాయి. కేంద్రబాంక్ ఈ రిజర్వులను క్లియరింగ్ గృహాల ద్వారా బాంకుల మధ్య క్లెయిమ్‌లను తీర్చడానికి వాడుతుంది. మందకొండి కాలంలో వాణిజ్య బాంకులు ఎక్కువ నిల్వలను కేంద్ర బాంక్ దగ్గర ఉంచడానికి ఇష్టపడవచ్చు. పని ఒత్తిడి కాలంలో అవి తమ ఖాతాదారుల క్లెయిమ్‌లను తీర్చడానికి తమ మిగులు నగదు నిల్వలను ఉపసంహరించుకోవచ్చు. ఒక బాంకు మరొక బాంకుకు చెల్లించడంలో ఈ నిల్వలు బాగా సహాయపడతాయి. కేంద్ర బాంకు ఒక బాంకు ఖాతాను క్రెడిట్ చేయడం, ఇంకొక బాంక్ ఖాతాను డెబిట్ చేయడం ద్వారా ఈ చెల్లింపులను నిర్వహిస్తున్నది. ఆ విధంగా కేంద్రబాంకు, ఇతర అన్ని బాంకుల నగదు నిల్వలకు సంరక్షకునిగా పనిచేస్తున్నది. ఎక్కువ అవసరమున్న ప్రాంతాలకు కేంద్రబాంకు ఈ నిల్వలను మళ్ళించగలదు. కేంద్ర బాంకు దేశంలోని ఇతర బాంకుల మధ్య సహకారం, అవగాహనల ద్వారా బాంకింగ్ వ్యవస్థ కేంద్రీకరించిన నగదు నిల్వల లాభాలను పొందవచ్చు.

కేంద్రబాంకు వల్ల వాణిజ్య బాంకులు వివిధ లాభాలను పొందుతాయి. అవసరమైన సమయాల్లో కేంద్రబాంకు వాణిజ్య బాంకులకు ఆర్థిక సహాయాన్నందిస్తుంది. రీ డిస్కౌంటింగ్ సౌకర్యాన్ని కలగజేస్తుంది. మొత్తం ద్రవ్యం మార్కెట్ కు నాయకుడుగా దేశంలోని అన్ని బాంకులు సార్థకంగా నైపుణ్యంగా పని చేయడానికి కేంద్ర బాంకు విధానాన్ని రూపొందిస్తుంది. కాబట్టి వాణిజ్య బాంకులు ఏదైనా ద్రవ్య, ఆర్థిక సమస్యలున్న సందర్భంలో మార్గదర్శకత్వానికి, నిర్దేశానికి కేంద్ర బాంకు సహాయాన్నర్థిస్తాయి.

కేంద్ర బాంకు క్లియరింగ్ హౌస్‌గా కూడా వ్యవహరిస్తుంది. ప్రతి బాంకు ద్రవ్యత్వపు స్థితి ఈ పద్ధతి వల్ల కేంద్రబాంకుకు తెలుస్తుంది. వాణిజ్య బాంకులు సృష్టించిన మొత్తము పరపతి పరిమాణ నియంత్రణకు సంబంధించిన విషయాలపై సదరు పద్ధతులను నిర్ణయించి నిర్వహించడానికి కేంద్రబాంక్‌కు అవకాశం ఏర్పడింది.

### 10.4.4 జాతీయ రిజర్వుల సంరక్షకునిగా కేంద్రబాంకు

అన్ని దేశాల్లోను బంగారం, విదేశీ మారకం రిజర్వులను కేంద్ర బాంకులే నిర్వహిస్తాయి. న్యాయసమ్మతిగా కేంద్ర బాంకు తన నోట్ల జారీ మొత్తం మీద కనిష్ఠ రిజర్వును ఉంచాల్సి ఉంటుంది. చెల్లింపుల శేషంలో లోటును తీర్చడానికి, దాని కరెన్సీ బహిర్గత విలువను నిర్వహించడానికి కేంద్ర బాంకులు ఈ రిజర్వులలో ఉంచుతాయి. మారకపు (వినిమయ) రేటులో హెచ్చు తగ్గులను తొలగించడానికి విదేశ మారక రిజర్వులను నిర్వహిస్తుంది. ఈ ప్రయోజనం కోసం కేంద్ర బాంక్ ఎక్స్ఛేంజీ మార్కెట్‌లో విదేశ కరెన్సీలను కొనడం లేదా అమ్మడం

BRAOU

చేస్తుంది. మారకపు రేటును స్థిరంగా ఉంచాల్సిన బాధ్యత కేంద్ర బాంకుదే. కరెన్సీ బహిర్గతమైన స్థిర విలువను నిర్వహించడంలో కేంద్రబాంకులకు విదేశ మారక రిజర్వులు సహాయపడుతాయి. జారీ బాంకుగా కేంద్ర బాంకు కరెన్సీ అంతర్గత స్థిర విలువను నిర్వహించే బాధ్యతను కూడా స్వీకరిస్తుంది. ఇందుకోసం బంగారం ప్రమాణం కింద కేంద్ర బాంకులు మొత్తం కరెన్సీకి నూటికి నూరు శాతం బంగారం రిజర్వులో నిర్వహించేవారు. బంగారం ప్రమాణవ్యవస్థను నిషేధించిన తరువాత చాలా వరకు కేంద్రబాంకులు నోట్ల జారీకి ప్రతిగా బంగారం, విదేశమారకం రెండింటినీ రిజర్వుగా ఉంచేవి. న్యాయ సమ్మతంగా వాణిజ్యబాంకుల నగదు రిజర్వులు కొంతవరకు కేంద్ర బాంకులో ఉంటాయి. ఈ రిజర్వు ఋణాలను తీర్చడానికి కేంద్ర బాంకు కొంత రిజర్వును నిర్వహిస్తుంది. కేంద్రబాంకు దాని కరెన్సీకి కొంత శాతం కనిష్ట రిజర్వును నిర్వహించాలి. ఉదాహరణకు భారతదేశంలో ప్రస్తుతం రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా, దాని నోట్ల జారీ, డిపాజిట్ బాధ్యత (ఋణాలు) లకు ప్రతిగా రూ॥ 200 కోట్ల రిజర్వులను ఉంచుకోవాలి. ఈ రిజర్వుతో రూ॥ 115 కోట్ల విలువ, బంగారం, రూ.85 కోట్ల విలువ విదేశీ సెక్యూరిటీలలోనూ ఉండాలి. ఈ రిజర్వు కదపరానిది. ఏ విధమైన అంతర్జాతీయ లావాదేవీలకు దీన్ని ఉపయోగించకూడదు. అదనపు విదేశ మారకపు రిజర్వులను మాత్రమే మారకపు రేట్లలో హెచ్చు తగ్గులను తొలగించడానికి వాడవచ్చు. ఆ విధంగా కేంద్ర బాంకు కరెన్సీ బహిర్గత విలువను స్థిరికరించడంలో దృష్టిని మరల్చింది. నోట్ల జారీలకు రక్షణ కల్పిస్తున్నది. జాతీయ రిజర్వులకు సంరక్షకుడుగా డిపాజిటర్ల ప్రయోజనాలను రక్షిస్తున్నది.

### 10.4.5 పరపతి కంట్రోలర్

ప్రపంచంలోని అనేక దేశాల్లోని ప్రస్తుత ఆర్థిక అశాంతి సందర్భంలో కేంద్రబాంకు విధులలో పరపతి నియంత్రణ ముఖ్యమైనది. ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యం సప్లయ్ పరపతిలో ఏర్పడిన అనుకోని విస్తరణ కారణంగా ద్రవ్యం విలువలో విపరీతమైన హెచ్చు తగ్గులేర్పడతాయి. ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య బాంకులు పరపతిని సృష్టిస్తాయి. కేంద్ర బాంకులు పరపతిని నియంత్రణ చేస్తాయి. అనుత్పాదక, అవాంఛనీయ పరపతి విస్తరణను నిరుత్సాహపరచడం ద్వారా దేశంలోని ఆర్థిక కార్యకలాపాలను కేంద్రబాంకు ప్రభావితం చేస్తుంది. వివిధ పరపతి నియంత్రణల పద్ధతుల సహాయంతో కేంద్ర బాంకు పరపతి విస్తరణను, కుదింపును స్వాధీనంలో ఉంచుకుంటూ ధరల స్థాయిని స్థిరీకరించడంలో సహాయపడుతుంది. పరపతి నియంత్రణకు కేంద్రబాంకు అనుసరించే పద్ధతులను "కేంద్ర బాంకు పరపతి నియంత్రణ" అనే పాఠంలో విపులంగా నేర్చుకొందాం.

---

**మీ అవగాహనను పరిక్షించుకోండి – 1**

1. క్లియరింగ్ హౌజ్ అనగా ఏమి ?

---

## 10.5 అభివృద్ధి చెందిన చెందుతున్న ద్రవ్యం మార్కెట్‌లో కేంద్ర బాంకు పాత్ర

ద్రవ్యం మార్కెట్ నాయకుడుగా మొత్తం ఆర్థిక వ్యవస్థ సరళంగా నిర్వహింపబడటంలో కేంద్రబాంకు ప్రముఖ స్థానం ఆక్రమిస్తున్నది. నోట్లను జారీచేసే అధికారం కేంద్రబాంకుకు ఉంది . అంతేకాక ఆర్థిక వ్యవస్థలో కరెన్సీ, పరపతి గమనాలను నియంత్రణ చేస్తుంది.

### 10.5.1 అభివృద్ధి చెందిన ద్రవ్య మార్కెట్‌లో కేంద్ర బాంకు పాత్ర

అభివృద్ధి చెందిన ద్రవ్యం మార్కెట్‌లో కేంద్ర బాంకు విధానాలతో వివిధ సబ్ మార్కెట్‌లు తొందరగా ప్రతిస్పందిస్తాయి. సక్రమమైన ద్రవ్యం మార్కెట్ చాలా సున్నితమైనది ఒక రంగంలో ఏదైనా చర్య తీసుకొంటే అది చాలా త్వరగా ఇతర రంగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి కేంద్ర బాంకు కాలానుగుణంగా ద్రవ్యం మార్కెట్‌లో ఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ద్రవ్య విధానాన్ని రూపొందిస్తూ ఉంటుంది.

ద్రవ్యం మార్కెట్ లోని వివిధ భాగాలు త్వరితంగా ప్రతిస్పందిస్తునందువల్ల కేంద్ర బాంకు దాని ద్రవ్య విధానం ద్వారా సకాలంలో చర్య తీసుకొంటుంది. వివిధ సబ్ మార్కెట్ లన్నీ బాగా సమైక్యమై ఉండటం వల్ల, సమన్వయం పొంది ఉండటం వల్ల, మొత్తం ద్రవ్య వ్యవస్థపై కేంద్ర బాంకు ప్రత్యక్ష నియంత్రణను అమలు చేస్తున్నది. కేంద్ర బాంకు తన విధానాలను సబ్ మార్కెట్ లలోని అన్ని భాగాలు విశ్వాసంతో అమలు పరిచేటట్లుగా చూపిస్తుంది. ఈ భాగాలు పోటీ సంస్థలు మాత్రమే గాకుండా, పూరక సంస్థలు కూడా కాబట్టి అభివృద్ధి చెందిన ద్రవ్యం మార్కెట్ అన్ని భాగాల్లో కేంద్రబాంకు వ్యవహారించాల్సిన అవసరం లేదు. ఇది కొన్ని సున్నితమైన సబ్ మార్కెట్ లలో మాత్రమే వ్యవహరిస్తుంది. ఒక సబ్ మార్కెట్ పనిచేసే తీరు మరో సబ్ మార్కెట్ ప్రభావితం చేస్తున్నట్లుగానే ఒక మార్కెట్ లోని కేంద్ర బాంకు చర్యలు, అన్ని సబ్ మార్కెట్ లలోను కనిపిస్తాయి. ఉదాహరణకు, ఒక సబ్ మార్కెట్ లో వడ్డీ రేటు పెరిగితే మిగిలిన అన్నీ సబ్ మార్కెట్ లలో వడ్డీ రేటు పెరుగుతుంది. ఆ విధంగా అభివృద్ధి చెందిన ద్రవ్యం మార్కెట్ లో కేంద్ర బాంకు ద్రవ్యం మార్కెటులోని ఒక భాగాన్ని ప్రభావితం చేస్తున్నది. దాని ప్రభావం వెంటనే ఇతర సబ్ మార్కెట్ లపై పడవచ్చు. కేంద్ర బాంకు ఓపెన్ మార్కెట్ వ్యవహారాల ద్వారా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యోల్బణాన్నీ అణిచివేస్తుంది. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ పరిస్థితి ఏర్పడినప్పుడు వాటి నగదునిల్వలను ఊడ్చి వేస్తుంది. ప్రతి ద్రవ్యోల్బణకు ప్రతిచర్యగా కేంద్ర బాంకు వాణిజ్య బాంకుల నగదు నిల్వలను పెంచడానికి వాటి దగ్గర నుంచి సెక్యూరిటీలను కొంటున్నది. ఈ విధంగా కేంద్ర బాంకు దేశంలోని వ్యాపార కార్యకలాపాల స్థాయిని, మొత్తం పరపతి పరిమాణాన్ని ప్రభావితం చేస్తున్నది.

వ్యాపార, పారిశ్రామికరంగాలలో వాటి నిర్వహణ మూలధన అవసరాలను తీర్చడం ద్వారా కేంద్ర బాంకు సేవచేస్తున్నది. కేంద్రబాంకు వాటి అవసరాలను అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెట్ లలో చాలా ప్రముఖ భాగమైన బిల్ మార్కెట్ సహాయంతో తీరుస్తున్నది. కేంద్ర బాంకు వాణిజ్య బాంకులకు రీ డిస్కౌంటింగ్ సౌకర్యం కల్పిస్తుంది. అదే సమయంలో కేంద్ర బాంకు తాజాగా కరెన్సీని జారీ చేసే స్థితిలో ఉండి, బిల్లులు తిరిగి చెల్లించినపుడే ఈ కరెన్సీ ఉపసంహరింపబడుతుంది. అభివృద్ధి చెందిన ద్రవ్యం మార్కెట్ లో పరపతి పరిమాణాన్ని క్రమబద్ధం చేయడానికి కేంద్ర బాంకు పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ విధానాలను అనుసరిస్తుంది. ద్రవ్యం మార్కెట్ లో లభ్యమవుతున్న నిధులపై కేంద్రబాంకు ప్రత్యక్ష నియంత్రణ ద్వారా మార్కెట్ లో వడ్డీ రేటును ప్రభావితం చేస్తుంది. బాంకు రేటు పెంచడం వల్ల కేంద్ర బాంకు ఇతర దేశాల నుంచి పెద్ద మొత్తాలలో స్వల్పకాలిక నిధులను ఆకర్షిస్తుంది. తన మారకం రేటు తన దేశానికి అనుకూలంగా మారేటట్లు అనుమతిస్తుంది. కేంద్రబాంకు దాని బాంకు రేటును తగ్గిస్తే అధిక ప్రతిఫలాల కోసం నిధులు స్వదేశం నుండి విదేశాలకు తరలించబడ్తాయి. పర్యవసానంగా మారకం రేటు విదేశానికి అనుకూలంగా మారుతుంది. అభివృద్ధి చెందిన ద్రవ్యం మార్కెట్ లో బాంకు రేటులో మార్పులు మార్కెట్ లో లభ్యమవుతున్న ఇతర వడ్డీ రేట్ల మార్పుల ద్వారా వ్యక్తమవుతాయి. వాణిజ్యబాంకులు కేంద్ర బాంకుపై ఆధారపడినందువల్ల బాంకు రేటులో మార్పులు దేశంలోని మార్కెట్ లను ప్రభావితం చేస్తాయి. అయితే ఒక దేశం నుంచి మరో దేశానికి నిధుల స్థిరగమనం ద్రవ్యం మార్కెట్ సరళమైన నిర్వహణను గందరగోళంలో పడేస్తుంది. ద్రవ్యం మార్కెట్ పై కేంద్ర బాంకు సార్థకమైన నియంత్రణను ప్రమాదానికి గురిచేయవచ్చు. కాబట్టి బాగా వ్యవస్థీకృతమైన ద్రవ్యం మార్కెట్ వల్ల బాంకింగ్ వ్యవస్థపై కేంద్ర బాంకు నియంత్రణను బాగా అమలుపరుస్తుంది.

### 10.5.2 అభివృద్ధి చెందని ద్రవ్యం మార్కెట్‌లో కేంద్ర బాంకు పాత్ర

మొత్తం మీద బాగా అభివృద్ధి చెందిన, సమైక్యపరచిన బాంకింగ వ్యవస్థ ఉన్న అభివృద్ధి చెందిన దేశాల వ్యవస్థీకృతమైన మార్కెట్ లలో కంటే అభివృద్ధి చెందుతున్న దేశాల లోని అభివృద్ధి చెందని ద్రవ్యం మార్కెట్ లో కేంద్రబాంకులుచాలా ప్రముఖమైన పాత్ర నిర్వహించవలసి ఉంటుంది. ప్రజల్లో బాంకింగ్ వ్యవస్థ పట్ల చాలినంత విశ్వాసం లేని తక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లో బాంకింగ్ అలవాటు బాగా అభివృద్ధి చెందనందువల్ల ప్రజలు తమ మిగులు ద్రవ్యాన్ని బాంకుల్లో డిపాజిట్ చేయకపోవచ్చు. కాబట్టి ద్రవ్యం

మార్కెట్ బాగా వ్యవస్థీకృతం కాదు. అందువల్ల సమర్థవంతమైన ద్రవ్య వ్యవస్థ అభివృద్ధి కోసం కేంద్ర బాంకు సానుకూల గతిశీల పాత్రను నిర్వహిస్తున్నది. అభివృద్ధి చెందని ద్రవ్యం మార్కెట్లలో కేంద్రబాంకుకు ప్రధానంగా మొత్తం పరపతి నియంత్రణతో సంబంధం ఉంటుంది. సామాజిక న్యాయంతో అభివృద్ధి తీసుకొని రావడానికి కేంద్ర బాంకు భాద్యత వహిస్తుంది. ఈ ఉద్దేశం కోసం వివిద రకాల సబ్ మార్కెట్ల ద్వారా కేంద్ర బాంకు వివిధ ప్రోత్సాహకర అభివృద్ధికర విధులను నిర్వహించవలసి ఉంటుంది. వాణిజ్య లేదా సహకార రంగాల ద్వారా వ్యవసాయరంగానికి పరపతిని సమకూర్చడంతో పాటు వర్తక పరిశ్రమల స్వల్పకాలిక పరపతి అవసరాలను కూడా తీర్చవలసి ఉంటుంది. ఇది వ్యాపార రంగ పరపతి అవసరాలను తీర్చడంలో స్వల్పకాలిక నిర్వహణ మూలధనం సమకూర్చడానికి బిల్లుమార్కెట్, స్వీకృతి మార్కెట్ మొదలైన వాటిని అభివృద్ధి పరచవలసి ఉంటుంది.

అభివృద్ధి చెందని ద్రవ్యం, మార్కెట్‌లో ద్రవ్యం, మూలధన మార్కెట్‌లో అభివృద్ధి పథంలో కేంద్రబాంకు, ప్రముఖమైన పాత్ర నిర్వహించవలసి ఉంటుంది. ద్రవ్యం మార్కెట్ వివిధ అంతర్గత భాగాల మధ్య ప్రధానమైన సంబంధాన్ని సమకూరుస్తున్న వాణిజ్య బాంకులు, ప్రజలకు, వివిధ సబ్ మార్కెట్‌ల వర్తకులకు, బాంకింగ్ సౌకర్యాలు సమకూర్చడానికి, వాటిని అభివృద్ధి చేయాల్సి ఉంటుంది ఆర్. ఎస్. సేయర్స్ ప్రకారం అభివృద్ధి చెందని ద్రవ్యం మార్కెట్‌లో సంఘటిత పరచిన బాంకింగ్ వ్యవస్థ చాలినంత అభివృద్ధి లేని దృష్ట్యా కేంద్ర బాంకు సాధారణ సాంప్రదాయక విధులతో పాటు సమాజానికి సాధారణ బాంకింగ్ సౌకర్యాలను సమకూర్చడానికి అనుమతించాలి. ఉదార విధానాలను రూపొందించడం ద్వారా కేంద్ర బాంకు దేశంలోని అన్ని ప్రాంతాలకు అన్ని సౌకర్యాలను విస్తరింపజేయాలి. అభివృద్ధి చెందని ద్రవ్యం మార్కెట్ మూలధనం కొరత భరిస్తున్నందువల్ల కేంద్ర బాంకు దాని నోట్లు జారీ చేసే అధికారం (శక్తి)తో వాణిజ్య బాంకుల సౌకర్యాలను అనుపూరణ చేయాలి. ఎక్కువ సమైక్యమైన బాంకింగ్ స్వరూపం కోసం స్వయం భరణ శక్తి గల అనుసంధానాన్ని సమకూర్చాలి. వాణిజ్య బాంకులతో కేంద్రబాంకు పోటీ పడటమని దీని అర్థం కాదు. అయితే ఇది పరిమిత తరహాలో వాణిజ్య బాంకుల విధులను చేపట్టాలి. ఆ విధంగా వివిధ సబ్ మార్కెట్‌ల మొత్తం పరపతి అవసరాలను స్థూలంగా అంచనా వేయగలుగుతుంది. అంతేకాక ద్రవ్యం మార్కెట్‌లోని అన్ని భాగాల మధ్య సమన్వయం తీసుకొని రాగలుగుతుంది. పరపతి స్వరూపంలోని అంతరాలను పూరించడానికి కేంద్రబాంకు కొత్త బాంకుల స్థాపనను ప్రోత్సహించవచ్చు, లేదా కొత్తగా వ్యవస్థాపితమైన బాంకులకు ఆర్థిక సహాయం అందించవచ్చు. కేంద్రబాంకు వాణిజ్యబాంకులకు అధిక ద్రవ్యత్వాన్ని సమకూర్చడానికి వాటికి ఉదారంగా రీడిస్కౌంటింగ్ సౌకర్యాలను సమకూర్చవచ్చు. ద్రవ్య వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి కేంద్ర బాంకు విభిన్న సబ్ మార్కెట్‌లలో పని చేస్తున్న వ్యక్తులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చడానికి, సిబ్బంది శిక్షణ కళాశాలలను స్థాపించవచ్చు. స్వల్పకాలిక నిధులకు మంచి ఆధారమైన బిల్లు మార్కెట్‌ను కేంద్ర బాంక్ అభివృద్ధి పరచవలసి ఉంటుంది. బిల్లు మార్కెట్‌ను నియంత్రణ చేయడం ద్వారా కేంద్ర బాంకు ద్రవ్యం మార్కెట్‌లోని వడ్డీ వ్యాపారులు, దేశీయ బాంకర్‌ల వంటి అవ్యవస్థిత విభాగాలను తన సార్థకమైన పర్యవేక్షణ, నియమంత్రణల కిందికి తేవచ్చు. అభివృద్ధి చెందని ద్రవ్య మార్కెట్‌లో ఎన్నో సమస్యలున్నప్పటికీ బాగా సంఘటితపరచిన బాంకింగ్ స్వరూపం సాధించటానికి కేంద్ర బాంకులు బాగా పాటుపడుతున్నాయి. కేంద్ర బాంకు జాతీయీకరణ, కరెన్సీ సక్రమనియంత్రణ నిర్దేశాలు అభివృద్ధి చెందని మార్కెట్‌లో పరపతి విధానాల సదుపాయాలను కలగజేస్తున్నది. బలమైన, స్పష్టమైన ద్రవ్య వ్యవస్థగా పనిచేయడానికి మార్కెట్‌లోని వివిధ భాగాలను బాగా సంఘటిత పరచవలసి ఉంటుంది.

## 10.6 కేంద్ర బాంకింగ్ వాణిజ్య బాంకింగ్ మధ్య భేద సామరస్యాలు



### 10.6.1 సారూప్యాలు

(i) **రెండు ద్రవ్య వ్యాపార సంస్థలు :** కేంద్ర బాంకు, వాణిజ్య బాంకులు రెండూ కూడా ద్రవ్య వ్యాపార సంస్థలే. కేంద్ర బాంకు సృష్టించిన ద్రవ్యం చట్టబద్ధం. అయితే వాణిజ బాంకులు సృష్టించిన ద్రవ్యాన్ని "పరపతి ద్రవ్యం" లేదా బాంకు ద్రవ్యం అని అంటారు.

(ii) **రెండూ పరపతిని సృష్టిస్తాయి :** వాణిజ్య బాంకుల బిల్లులను రీ డిస్కౌంట్ చేయడం ద్వారా కేంద్ర బాంకులు పరపతిని సృష్టించవచ్చు. వాణిజ్య బాంకులు వాటి ప్రధాన డిపాజిట్ ల ఆధారంతో పరపతిని సృష్టించవచ్చు.

(iii) **రెండూ స్థిరాస్తిపై ఋణాలు ఇవ్వవు :** ఈ రెండు సంస్థలు స్థిరాస్తులపై ఋణాలనివ్వవు. కాబట్టి రెండూ దీర్ఘకాలిక ఋణాలకు అనుకూలమైనవి కావు. అధిక ద్రవ్యత్వాన్ని ఉంచుకోవడానికి అవి స్వల్పకాలిక ఋణాలనే ఇస్తాయి.

### 10.6.2 తేడాలు

వీటి రెంటికీ కొన్ని సామ్యాలున్నప్పటికీ కేంద్ర బాంకు వాణిజ్య బాంకుల కంటే పూర్తి భిన్నత్వం గల సంస్థ. వీటి మధ్య భేదాలు కింది విధంగా ఉన్నాయి.

(i) **యాజమాన్యం :** సాధారణంగా కేంద్ర బాంకు స్టేట్ యాజమాన్యంలో ఉంటుంది. అయితే వాణిజ్య బాంకులు వాటాదారులుగా ఉన్న ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటాయి.

(ii) **నోట్లు జారీ చేసే హక్కు :** ఒకప్పుడు నోట్లు జారీ చేసే హక్కు వాణిజ్య బాంకులకున్నప్పటికీ ఇప్పుడు అన్ని దేశాలలోను నోట్ల జారీకి కేంద్ర బాంకు గుత్తాధిపత్యం వహిస్తున్నది. ఏజెంట్, సలహాదారు, బాంకర్ గా కేంద్ర బాంకుకు, ప్రభుత్వానికి దగ్గర సంబంధం ఉంటుంది.

(iii) **లాభోద్దేశము :** కేంద్ర బాంకు లాభార్జన సంస్థ కాదు. లాభం దానికి అప్రధానమైనది. ప్రజలకు ప్రభుత్వానికి సేవచేయడమే ఈ బాంకు ప్రధాన లక్ష్యం. వాణిజ్య బాంకులు అట్లా కాకుండా గరిష్ట లాభార్జన కోసం ప్రయత్నిస్తాయి. గరిష్ట లాభాలను పొందాలనే ఉద్దేశంతో వాటి నిధులను ప్రమాదకరమైన సంస్థలలో కూడా పెట్టుబడి పెడతాయి. అయితే కేంద్ర బాంకు జాతీయ ప్రయోజనం దృష్టితో, స్థిరమైన ఆర్థికాభివృద్ధిని సాధించే దృష్టితో పని చేస్తుంది.

(iv) **ప్రభుత్వంతో సంబంధం :** సాధారణంగా కేంద్ర బాంకు ప్రభుత్వంతో సంబంధాలు కలిగి ఉంటుంది. కేంద్ర బాంకు ఉన్నతాధికారులను ప్రభుత్వం నియమిస్తుంది. వాణిజ్య బాంకులు ప్రైవేటు యాజమాన్యం కింద ఉండటం వల్ల సాధారణంగా వీటి పని తీరులో ప్రభుత్వం జోక్యం కలిగించుకోదు. వాస్తవానికి ప్రభుత్వానికి, వాణిజ్య బాంకులకు ప్రత్యక్ష సంబంధం లేదు.

(v) **విదేశమారకపు లావాదేవీలు :** దేశపు విదేశ మారకపు నిల్వలను కేంద్ర బాంకు నిర్వహిస్తుంది. స్థిరమైన మారకపు రేట్లను నిర్వహించడం దీని విధులలో ఒకటి. వాణిజ్య బాంకు కూడా విదేశ మారకంతో వ్యవహరించవచ్చు. అయితే అవి విదేశ మారకపు రిజర్వులను సంరక్షకులు కావు. విదేశ మారకం రేట్లతో వాటికి ఏ విధమైన సంబంధం లేదు.

(vi) **ద్రవ్యం మార్కెట్‌లో వాటి స్థానం :** ఏదేశంలో అయినా కేంద్ర బాంకు అత్యున్నతమైన ద్రవ్య సంస్థ. దేశంలోని వాణిజ్య బాంకులనన్నింటిని కేంద్ర బాంకు నియంత్రణ చేస్తుంది. వాణిజ్య నిధులలో కొంత భాగాన్ని నియంత్రణ చేయడం వల్ల కేంద్ర బాంకు బాంకర్ కు బాంకుగా పని చేస్తుంది. ఇది వాణిజ్య బాంకులకు రక్షకునిగా ఉంటున్నది. ఇది వాణిజ్య బాంకులతో పోటీ పడకుండా వాటికి సహాయాన్ని మాత్రమే అందిస్తున్నది.

కేంద్రబాంకు, వాణిజ్యబాంకుల కార్యకలాపాలలో సామ్యాలు,భేదాలున్నప్పటికేకేంద్ర బాంకు విజయం వాణిజ్య బాంకుల మద్దతు, సహకారాల పైనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి దేశంలోని ద్రవ్య వ్యవస్థ



BRAOU

ఆరోగ్యకరమైన, సరళమైన పని తీరులో పోటీని తొలగించి సమన్వయాన్ని సాధించడానికి కేంద్ర బాంకు వాణిజ్య బాంకుల కార్యకలాపాలను నియంత్రణ చేస్తూ, క్రమబద్ధం చేస్తున్నది.

## 10.7 సారాంశము / ముగింపు

కేంద్రబాంకు మిగిలిన బాంకింగ్ వ్యవస్థలకు అనుబంధంగా వ్యవహరించడమే కాకుండా, ఒక దేశంలోని ద్రవ్య మార్కెటు కార్యకలాపాలను నియంత్రణ చేస్తుంది. కేంద్ర బాంకు యొక్క విధులలో ముఖ్యంగా, జాతీయ సంక్షేమం, కోశ మరియు ద్రవ్య విధానలలో స్థిరత్వాన్ని సాధించడము మొదలగునవి. నోట్ల జారీలో గుత్తాధిపత్యం, ప్రభుత్వానికి బాంకర్‌గా మరియు సలహాదారునిగా వ్యవహరించడమూ, బాంకులకు బాంకర్‌గా, పరపతిని యంత్రాణాధిపతిగా, మరియు జాతీయనిల్వలకు పరిరక్షకుడిగా కేంద్ర బాంకు తన విధులను నిర్వర్తిస్తున్నది.

అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెట్‌లో కేంద్ర బాంకు ముఖ్యమైన పాత్రను నిర్వర్తిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమర్థవంతమైన ద్రవ్య విధానాన్ని ఏర్పరచడంలో ద్రవ్య మార్కెట్ సానుకూల మరియు గతిశీల పాత్రను వహిస్తుంది. వాణిజ్య బాంకులతో కేంద్ర బాంకుకు కొన్ని సారూప్యాలు తేడాలు కలవు. అవి ముఖ్యంగా, ద్రవ్య పరపతి మరియు ద్రవ్య చలామణి, నోట్లజారీ, లాభోద్దేశము, విదేశీ ద్రవ్య మార్పిడి వ్యవహారాలు మొదలగునవి.

– కే. సతీష్‌రెడ్డి

## 10.8 సంప్రదించు పుస్తకాలు

1. De Kock M.H. : Central Banking
2. Shaw W.A. : Theory and Principles of Central Banking
3. Saw S. N. : Central Banking in under developed Money Markets.

## 10.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. కేంద్ర బాంకు విధులేమిటి?
2. కేంద్ర బాంకుల అభివృద్ధిని వివరించండి?
3. వాణిజ్య బాంకింగ్, కేంద్ర బాంకింగ్‌లను సరిపోల్చండి?

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి.**

1. " బాంకర్‌కు బాంకు " గా పనిచేయడంలో కేంద్ర బాంక్ వాణిజ్య బాంకులను ఏట్లా నియంత్రణ చేస్తుంది.
2. కేంద్ర బాంక్ అనగా నేమి? దాని ముఖ్యమైన సూత్రాలేమి?

●●●

BRAOU

# భాగం – 11 : భారతీయ రిజర్వు బాంకు – విధులు, పని తీరు

విషయ క్రమం

11.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
11.1 పరిచయం – రిజర్వుబాంకు ఏర్పాటు ఆవశ్యకత
11.2 రిజర్వుబాంకు విధులు
 11.2.1 నోట్ల జారి
 11.2.2 ప్రభుత్వానికి బాంకర్
 11.2.3 పరపతి నియంత్రణ
 11.2.4 బాంకులకు బాంకు – అంతిమ ఋణదాత
 11.2.5 విదేశీ మారకపు బిల్లుల సంరక్షణ
 11.2.6 వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సహాయం
 11.2.7 అభివృద్ధి మరియు పురోగతి విధులు
11.3 సారాంశం / ముగింపు
11.4 సంప్రదింపు పుస్తకాలు
11.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 11.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

BRAOU

భారతీయ రిజర్వుబాంకు స్థాపనకు దారి తీసిన పరిస్థితులను విశ్లేషించడం, దాని పని తీరు, విధుల నిర్వహణను పరిశీలించడం ఈ భాగం ఉద్దేశం. ఈ భాగం చదివిన తర్వాత మీరు

- రిజర్వు బాంకు స్థాపనకు దారి తీసిన పరిస్థితులను చర్చించగలరు, మరియు
- రిజర్వు బాంకు విధులను విశ్లేషించగలరు

## 11.1 పరిచయం – రిజర్వుబాంకు స్థాపన ఆవశ్యకత

ఇంపీరియల్ బాంకు ఆఫ్ ఇండియాను, ఏర్పాటు చేయడానికి 1921లో బొంబాయి, బెంగాల్, మద్రాసులలోని మూడు ప్రెసిడెన్సీ బాంకులను విలీనం చేయడం జరిగింది. భారతదేశంలో కేంద్ర బాంకింగ్ క్రమపరిణామంలో ఒక ప్రధానమైన ఘట్టంగా దీన్ని చెప్పవచ్చు. ఈ బాంకు ప్రధాన బాంకింగ్ విధులు రెండు: 1. ప్రభుత్వానికి బాంకర్‌గా ఉండటం. 2. కొంత వరకు బాంకర్లకు బాంకుగా పనిచేస్తున్నప్పటికీ ఇది కేంద్ర బాంకు కాదు. కేంద్ర బాంకింగ్ విధులను కొన్నిటిని ప్రభుత్వమే నిర్వహించేది. ఈ రకమైన అసంతృప్తికర ఏర్పాటు ఫలితంగా సంపూర్ణ స్థాయిలో కేంద్రబాంకు అవసరం ఏర్పడింది.

భారతీయ రిజర్వుబాంక్ చట్టానికి సబంధించిన ప్రస్తావన, "బాంకు నోట్ల జారీని క్రమబద్ధం చేయడం, బ్రిటిష్ ఇండియాలో ద్రవ్య సుస్థిరతను సాధించేదృష్టితో రిజర్వును ఉంచడం దేశ ప్రయోజనం కోసం దేశీయ కరెన్సీ పరపతి వ్యవస్థను నిర్వహించడం" రిజర్వుబాంకు స్థాపనోద్దేశంగా పేర్కొంటున్నది. రిజర్వుబాంక్ స్థాపనకు ముందు కరెన్సీ నియంత్రణ ప్రభుత్వం చేతుల్లోను, పరపతి నియంత్రణ ఇంపీరియల్ బాంక్ చేతుల్లోను ఉండేది. ఈ ద్వంద్వ నియంత్రణ కారణంగా భారతదేశపు ఆర్థిక వ్యవస్థ ఏ మాత్రం ఎదగలేదు. దేశ

ఆర్థికాభివృద్ధి దృష్ట్యా కరెన్సీ పరపతి, నియంత్రణలను వేరు పరచడం లోపభూయిష్టంగా భావించడం జరిగింది. "భిన్న విధానాలు గల రెండు ప్రత్యేక అధికారాల చేతుల్లో, కరెన్సీ, పరపతి నియంత్రణలున్న వ్యవస్థలో కరెన్సీ బాంకింగ్ సేవలను ప్రత్యేకంగా రెండు సంస్థలు దేనికది నియంత్రిస్తూ నిర్వహిస్తూ ఉన్న వ్యవస్థ" అంతర్నిర్మితంగా ఉన్న బలహీనతను "హిల్టన్ యంగ్ కమీషన్" విశదపర్చింది. ఈ పరిస్థితుల్లో రెండు విధుల్ని నిర్వహించడానికి కేంద్ర బాంకు స్థాపన అవసరమని భావించడం జరిగింది. కరెన్సీ నోట్లను జారీచేసే హక్కు, దేశానికి సరిపోయే పరపతి విధానాన్ని అనుసరించే అధికారం కేంద్రబాంకుకు ఉంటుంది. కాబట్టి దేశ, విదేశీయ ద్రవ్య సుస్థిరతను సాధించడానికి కూడా కేంద్ర బాంకు అవసరమని గుర్తించడం జరిగింది.

రెండు భారత రాజ్యాంగ సంస్కరణల శ్వేతపత్రంలో కేంద్రంలో బాధ్యత బ్రిటీష్ పాలకుల నుంచి భారతీయులకు బదిలీ అయితేనే రిజర్వుబాంకును స్థాపించాలనే ఒక షరతును రూపొందించింది. దీనికి బలాన్నిస్తూ "భారతదేశంలోను విదేశాలలోను తన ఆర్థిక సుస్థిరత్వాన్ని పరపతిని నిర్వహించడంలో భారతదేశ సామర్థ్యానికి సంబంధించిన అనుమానాలకు ఆస్కారం లేదని " పేర్కొనడం జరిగింది.

మూడు : ఇంపీరియల్ బాంక్ మీద ఇతర జాయింట్ స్టాక్ బాంకులకు విశ్వాసం లేకపోవడం కారణంగా ద్రవ్యమార్కెట్‌ను నియంత్రించడంలో ఇంపీరియల్ బాంకు అసమర్థత స్పష్టపడింది. కేంద్రబాంకింగ్ సంస్థ విజయం, సభ్య బాంకులకు దాని పట్ల గల విశ్వాసం, ఇక్కడ ప్రధాన అంశాలు. కేంద్రబాంకుగా వ్యవహరిస్తున్న ఇంపీరియల్ బాంకు అని ఆచరణాత్మక ప్రయోజనాల విషయంలో ఇతర జాయింట్ స్టాక్ బాంకులతో పోటీ పడుతున్న వాణిజ్యబాంకుగా ఉండేది. కాబట్టి ఈ బాంకులు ఇంపీరియల్ బాంకు నుంచి సహాయాన్ని అభ్యర్థించడానికి అయిష్టత వ్యక్త పరిచేవి. ఈ పరిస్థితుల్లో భారతీయ కేంద్ర బాంకింగ్ రంగంలో నూతనత్వాన్ని నింపడం అనే ధ్యేయంతో రిజర్వుబాంకును స్థాపించాలని నిర్ణయించడం జరిగింది.

నాలుగోది : బాంకింగ్ వ్యవస్థకు సంబంధించిన నిర్మాణాత్మక అస్థిరత్వాన్ని తొలగించడానికి కేంద్రబాంకు అవసరమని భావించడం, కేంద్ర బాంకు లేనప్పుడు ప్రతి వాణిజ్య బాంకు తన సొంత ద్రవ్యత్వపు స్థితిని కట్టుదిట్టం చేసుకోవడానికి చాలినన్ని నగదు రిజర్వులను నిర్వహించాలి. ప్రతి బాంకు పెద్ద ఎత్తున నగదు రిజర్వులను ఏర్పరుచుకునే ఈ బహుళ రిజర్వు వ్యవస్థను, ఒకే రిజర్వు వ్యవస్థతో సరిపోల్చినపుడు అది చాలా అనుకూలమైనది. కేంద్రీకృతం చేసిన రిజర్వులను ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్న ప్రత్యేకమైన బాంకుకు సహాయపడడానికి ఉపయోగించవచ్చు. ఒకేసారి అన్ని బాంకులనుంచి డిపాజిట్లను ఉపసంహరించుకోవడమనేది మామూలుగా జరగని విషయం. నిశ్చయంగా ఒకే రిజర్వు పద్ధతి చాలా సమర్థవంతమైనది, పొదుపైనది, గమనశీలమైనది. వ్యాకోచత్వం గలది. కేంద్రబాంకును స్థాపించడం ద్వారానే బహుళ రిజర్వు పద్ధతి స్థానంలో ఒకే రిజర్వు పద్ధతిని సమర్థవంతంగా ప్రవేశపెట్టవచ్చు.

చివరగా సముచిత పరపతి విధానాన్ని అనుసరించడానికి కేంద్రబాంకు ఒకటి అవసరమని భావించడం జరిగింది. నోట్లను జారీచేసే ఏకైక అధికారం కేంద్ర బాంకుకు ఉంటుంది. కాబట్టి అది పరపతి సృష్టి ప్రాతిపదిక మీద నియంత్రణను అమలు పరచగలదు. బాంకర్ల బాంకుగా వాణిజ్యబాంకుల నగదు రిజర్వుల మీద కేంద్రబాంకుకు నియంత్రణ ఉంటుంది. కాబట్టి పరపతి సృష్టి విషయంలో వాటి అధికారాన్ని ప్రభావితం చేయగలదు. అదీగాక కేంద్ర బాంకు వివిధ రకాల పరపతి నియంత్రణ సాధనాలతో ఉంటుంది. కాబట్టి అది దేశంలోని పరపతి పరిస్థితిని నియంత్రించనూ గలదు. ఈ అంశాలన్నీ భారతీయ రిజర్వు బాంక్ స్థాపనకు దారి తీశాయి. రిజర్వుబాంకు 1935 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చింది.

రిజర్వుబాంకుకు సంబంధించిన ద్రవ్య పరపతి విధానాలు, ప్రభుత్వ ఆర్థిక విధానాలు వీటి మధ్య సన్నిహిత సమన్వయం అవసరమనే దృష్టితో, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వెంటనే రిజర్వుబాంకును జాతీయం చేయాలని భావించడం జరిగింది. పర్యవసానంగా ప్రభుత్వ యాజమాన్యం గల సంస్థగా జనవరి 1, 1949 నాటినుండి రిజర్వుబాంకు పనిచేయడం ప్రారంభించింది. కేంద్ర బాంకులకు సంబంధించి ప్రభుత్వ యాజమాన్యం వైపు సమకాలీన ప్రపంచ విస్తృత ధోరణికి అనుగుణంగా రిజర్వుబాంకు జాతీయాకరణ జరిగింది.

జాతీయాకరణకు ముందు కూడా రిజర్వుబాంకు వాస్తవానికి ప్రభుత్వ శాఖగానే పని చేసేది. రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా జాతీయాకరణ చట్టం వాస్తవ పరిస్థితికి ఒక విధంగా శాసనిక స్వభావాన్ని మాత్రమే ఇవ్వగల్గింది. ప్రభుత్వం రూపొందించిన విధానంలోను, కేంద్ర బాంకు అనుసరించిన ద్రవ్యవిధానంలోను, సంభవనీయ సామరస్య రాహిత్యాన్ని రిజర్వు బాంకు జాతీయాకరణ నిర్మూలించగలిగింది. వాణిజ్య బాంకుల కార్యకలాపాల మీద నియంత్రణ విషయంలో కేంద్ర బాంకుకు విస్తృతాధికారాలు ఇస్తూ బాంకింగ్ రెగ్యులేషన్ (1949) చట్టాన్ని ఆమోదించడం జరిగింది.

రిజర్వుబాంకు కేంద్రకార్యాలయం బొంబాయిలో స్థాపితమైంది. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కలకత్తా, ఢిల్లీ, బెంగుళూరు, నాగపూరు, మద్రాసు, హైదరాబాదు, పాట్నా నగరాలలో రిజర్వుబాంకు శాఖలను నెలకోల్పటం జరిగింది. లండన్‌లో కూడా రిజర్వు బాంకు కార్యాలయం ఉంది. మనదేశంలో, ఏ ప్రాంతంలోనైనా, ఇతర చోట్లా కేంద్ర ప్రభుత్వ పూర్వానుమతితో శాఖలను తెరవడానికి బాంకుకు అధికారం ఉంది.

---

### మీ అవగాహనను పరీక్షించుకోండి – 1

---

1. రిజర్వు బాంకును స్థాపించడంలో గల ముఖ్యమైన ఉద్దేశమేమిటి?
2. రిజర్వు బాంకును ఎప్పుడు స్థాపించారు? ఎప్పుడు జాతీయం చేసారు.?

---

## 11.2 రిజర్వు బాంకు విధులు

కేంద్ర బాంకుకు సంబంధించిన అన్ని విధులను రిజర్వుబాంక్ నిర్వహిస్తుంది. దేశానికి సంబంధించిన కరెన్సీ, బాంకింగ్, పరపతి వ్యవస్థలతో కూడిన ద్రవ్య యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయడం రిజర్వు బాంకు ప్రధానమైన విధి. నోట్లజారీలో రిజర్వుబాంకుకు సంపూర్ణమైన గుత్తాధిపత్యాన్ని ఇవ్వడం జరిగింది. రిజర్వు బాంకుకు, ఇతర వాణిజ్య బాంకులపైన విస్తృతాధికారాలున్నాయి. ప్రభుత్వ బాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించడమనేది ప్రధానమైన రిజర్వుబాంకు విధులలో మరొకటి. రూపాయి విదేశీ విలువను నిర్వహించే బాధ్యత కూడా ఉంది. సాంప్రదాయక కేంద్ర బాంకింగ్ విధులతో పాటు దేశ ఆర్థికాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనవలసి ఉంటుందని భావించడం జరిగింది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సంస్థాగతమైన ఆర్థిక సహాయం, అభివృద్ధి విషయాలలో బాంకు ప్రముఖ పాత్రను నిర్వహిస్తోంది. రిజర్వు బాంకునిర్వర్తిస్తున్న వివిధ విధులను వివరణాత్మకంగా పరిశీలిద్దాం.

### 11.2.1 నోట్లను జారీచేయడం

మన దేశంలో నోట్ల జారీ విషయంలో గుత్తాధిపత్యపు హక్కు రిజర్వుబాంకుకున్నది. రెండు అంతకుమించిన విలువ కల్గిన రుపాయిల బాంకు నోట్లను బాంకు తన సొంత అకౌంట్ మీద జారీ చేస్తుంది. ఒక రూపాయి నోట్లను, నాణేలను ఇతర సహాయక నాణేలమ కేంద్ర ప్రభుత్వం పక్షాన రిజర్వుబాంక్ జారీ చేస్తుంది. రిజర్వు బాంక్ జారీ చేసిన నోట్లను బాంకు నోట్లని పిలుస్తారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఒక రూపాయి నోట్లను "కరెన్సీ నోట్ల"ని పిలుస్తారు.

బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ మాదిరిగానే రిజర్వుబాంక్ కూడా రెండు విభాగాలను నిర్వహిస్తున్నది. 1. జారీ విభాగం 2. బాంకింగ్ విభాగం. జారీ విభాగం నోట్ల జారీ విధిని నిర్వహిస్తుంది. బాంకింగ్ విభాగం, సాధారణ బాంకింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తుంది. నోట్ల జారీకి బలం చేకూర్చే జారీ విభాగపు ఆస్తులను బాంకింగ్ విభాగపు ఆస్తులనుంచి వేరుగా వుంచడం జరుగుతుంది. జారీ విభాగపు ఆస్తులలో నోట్లను జారీ చేయడానికి మూలమైన

BRAOU

బంగారునాణెం, బులియన్, విదేశీ సెక్యూరిటీలు, రూపాయనాణెం, భారత ప్రభుత్వ సెక్యూరిటీలు, భారతదేశంలో చెల్లించదగినట్టి, బ్యాంకు కొనడానికి యోగ్యమైనట్టి వినిమయ బిల్లులు, ప్రామిసరీ నోట్లు వుంటాయి.

మొదటి చట్టం ప్రకారం, అనుపాతపు రిజర్వు పద్ధతి క్రింద కరెన్సీ నోట్లను జారీ చేయు అవకాశం వుంది. సాపేక్షికంగా తక్కువ వ్యాకోచమైన ఈ పద్ధతి అభివృద్ధి ప్రణాళికా అవసరాలకు అనుగుణమైనది కాదు. అందుకే మొదటి చట్టాన్ని సవరించి 'అనుపాతపు రిజర్వు పద్ధతి' కి బదులుగా 'కనీస రిజర్వు పద్ధతి'ని ప్రవేశపెట్టారు. రూ.200 కోట్ల రూ.ల విలువ గల బంగారం, విదేశీ మారక పత్రాలను కనీస రిజర్వుగా ఉంచాలి. అందులో రూ.115 కోట్ల విలువకు తక్కువగాకుండా బంగారు నిధులు ఉండాలి. అంటే విదేశీ మారక పత్రాల విలువ రూ. 85 కోట్ల వరకు ఉండవచ్చు.

ఇతర కేంద్ర బ్యాంకులు పాటించినట్లే, మన దేశంలో కూడా అనుకోని క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు విదేశీ మారక నిల్వల విషయంలో కనీస నిల్వలు ఉండాలనే నిబంధనను సడలించడానికి వీలు కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పూర్వానుమతితో విదేశీ మారక నిల్వల నిబంధనను రిజర్వుబ్యాంకు పూర్తిగా సడలించవచ్చు.

### 11.2.2 ప్రభుత్వానికి బ్యాంకరు

భారతదేశంలో రిజర్వు బ్యాంకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకుబ్యాంకరుగా వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. ప్రభుత్వానికి బ్యాంకరుగా బిల్లులను స్వీకరిస్తూ, ప్రభుత్వం తరపున చెల్లింపులు చేస్తుంది, మరియు ప్రభుత్వానికి వచ్చే రాబడులను స్వీకరిస్తుంది. ప్రభుత్వ ఋణాలు మరియు చెల్లింపుల వ్యవహారాలను మార్కెటు పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు ప్రభుత్వానికి బ్యాంకరుగా వ్యవహరించడమే కాకుండా, దీని యొక్క ముఖ్యమైన విధి ఏమనగా గిల్ట్ ఎడ్జ్‌డ్ సెక్యూరిటీలను తయారుచేయడం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున ఋణాలను స్వీకరిస్తుంది. ఏ సమయంలో ఋణాలు స్వీకరించాలో, ఎంత మొత్తంలో సేకరించాలో రిజర్వు బ్యాంకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలిస్తుంది. అంతేగాకుండా అవసరమైనప్పుడు వారపు వేలంపాటలలో ట్రెజరీ బిల్లులను అమ్ముతుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు (semi-government bodies) మరియు విదేశీ కేంద్ర బ్యాంకులకు స్వల్పకాలిక పెట్టుబడులను కల్పించడానికి రిజర్వు బ్యాంకు అడ్‌హక్ ట్రెజరీ బిల్లులను (ad hoc treasury bills) జారీ చేస్తుంది. ఈ బిల్లులన్నింటి కాల పరిమితి 91 రోజులు ఉంటుంది. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కావలసిన అడ్వాన్సులు ఏ విధంగా పొందవలెనో సమకూరుస్తుంది. వీటిని అడ్వాన్సు ఇచ్చిన రోజు నుండి మూడు నెలలలోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. విత్త విధానాల ప్రణాళిక మరియు అభివృద్ధి, పారిశ్రామిక పరపతి, వ్యవసాయక పరపతి, సహకార రంగ పరపతి, కొత్త రకమైన అప్పులను జారీచేయడం, వనరుల పెట్టుబడి మొదలగు విషయాలలో కేంద్ర ప్రభుత్వం సాధారణంగా సలహాలను ఈ బ్యాంకు నుండి స్వీకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వ విత్త మంత్రిత్వ శాఖమరియు రిజర్వుబ్యాంకు గవర్నర్‌ల మధ్య సన్నిహిత సంబంధం ఉంటుంది. రిజర్వు బ్యాంకు ప్రభుత్వ బ్యాంకరుగా వ్యవహరించడంతోపాటు అన్ని రకాల లెక్కలను మరియు సలహాలను సమకూరుస్తుంది.

### 11.2.3 పరపతి నియంత్రణ

ధరల స్థిరత్వం, మారకపు సమతౌల్యం దెబ్బతినకుండా మనదేశంలో ఆర్థిక విస్తరణను సాధించాలంటే ద్రవ్యోల్బణ ఒత్తిడులకు ప్రధానంగా బాధ్యత వహిస్తున్న బ్యాంకు పరపతి మీద సరైన నియంత్రణ అమలు జరపవలసి ఉంటుంది. రిజర్వు బ్యాంకు పరపతి నియంత్రణకు కేంద్ర బ్యాంకులకు లభిస్తున్న సాధారణ అధికారాలతో కూడుకొని ఉంది. బ్యాంకు రేటు, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు, రిజర్వులలో మార్పులు, కొన్ని ఎంపిక చేసిన పరపతి నియంత్రణలతో ఈ అధికారాలు ఉంటాయి. రిజర్వు బ్యాంకు ఇటీవలి ద్రవ్య విధానం, పెరుగుతున్న ధరల స్థాయిని తీవ్రదృష్టితో పరిశీలించినట్లుగాను, విధాన ముఖపత్రం సాధారణ ఎంపిక చేసిన



BRAOU

పరపతి నియంత్రణలను అమలు పరచేదిగాను తెలుస్తున్నది. భారతీయ రిజర్వుబాంకు పరపతి నియంత్రణకు ఉపయోగించిన వివిధ సాధనాలను ఇక్కడ క్లుప్తంగా ఒకసారి పరిశీలిద్దాం. భారతీయ రిజర్వుబాంకు ద్రవ్య విధానం కింద ఈ విషయాలను వివరణాత్మకంగా పరిశీలించడం జరుగుతుంది.

### (i) బాంకు రేటు

భారతీయ రిజర్వుబాంకు రీ డిస్కౌంట్ చేసే కొన్ని నిర్దిష్టమైన బిల్లులకు సంబంధించిన రేటే బాంకు రేటు. బాంకు రేటును అభిసంధానపరచడం ద్వారా రిజర్వుబాంకు, బాంకు పరపతిని క్రమబద్ధం చేస్తుంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రణ చేస్తుంది. బాంకు పరపతి మొత్తం సప్లయ్‌తో పాటు అప్పు తీసుకొనే వ్యయానికి గురిచేయడం ద్వారా సమష్టి బాంకు పరపతిని క్రమబద్ధం చేయడానికి బాంకు రేటు అభిసంధానం రిజర్వు బాంకుకు వీలు కల్పిస్తున్నది. వాణిజ్య బాంకులు మంజూరు చేసిన పరపతిని క్రమబద్ధం చేయడానికి రిజర్వు బాంకు ఎన్నో సార్లు బాంకు రేటును మారుస్తూ వచ్చింది. 1935 నవంబర్ వరకు 3 శాతంగా వున్న బాంకు రేటును 1981 జూలైలో 10 శాతానికి, 1991 జూలైలో 11 శాతానికి రిజర్వు బాంకు పెంచింది.

భారతీయ రిజర్వుబాంకు స్థాపించినప్పటినుంచి వాణిజ్యబాంకులు పరపతి విస్తరణ ద్వారా సృష్టించిన ద్రవ్యోల్బణ ఒత్తిడులను అణిచివేయడానికి బాంకు రేటు క్రమంగా పెరుగుతూ వచ్చిందని అర్థం చేసుకోవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థీకృతం చెందని ద్రవ్య మార్కెట్ స్వభావం చేరి ఉండటం వల్లే ఒక విధంగా బాంకు రేటు విజయాన్ని సాధించలేకపోయిందని గ్రహించాల్సి ఉంటుంది.

### (ii) ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు

చలామణిలో ఉన్న ద్రవ్య పరిమాణంలో మార్పు తీసుకొని రావడానికి రిజర్వుబాంకు ఓపెన్ మార్కెట్‌లో అర్హమైన సెక్యూరిటీలను అమ్మడం, కొనడంలో ఓపెన్‌మార్కెట్ వ్యవహారాలు కలిసి ఉంటాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు బాంకుల ఓపెన్ నమార్కెట్ వ్యవహారాల పరిమాణం ఉపేక్షించదగిందిగా ఉండేది. యుద్ధానంతర కాలంలో పరపతి వేగాన్ని పెంచడానికి బాంకింగ్ వ్యవస్థకు నిధులను సమకూర్చే దృష్టితో బాంకు సెక్యూరిటీలను కొనుగోలు చేసింది. 1948–49, 1950–51 సంవత్సరాలలో ప్రత్యేకించి బాంకు కొనుగోళ్ళు అత్యధికంగా ఉన్నాయి. ప్రత్యేకంగా 1964-65 నుంచి 1968–69 సంవత్సరాలవరకు సెక్యూరిటీల అమ్మకం అధికంగా కనిపిస్తుంది. స్థూలంగా చెప్పాలంటే ప్రాథమికంగా ప్రభుత్వ ఋణాలకు సౌకర్యం కలిగించడానికి, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలను పరపతి నియంత్రణ సాధనాలుగా ఉపయోగించడం లేదు.

### (iii) వాణిజ్య బాంకుల రిజర్వు నిష్పత్తుల మార్పు

మన బాంకింగ్ వ్యవస్థకు సంబంధించి సంస్థాగతమైన, నిర్మాణాత్మమైన కార్యచట్రంలోని ప్రత్యేకతల కారణంగా భారతదేశంలో బాంకు రేటు విధానం ఓపెన్ మార్కెట్ వ్యవహారాలకు పరిమిత ప్రయోజనం మాత్రమే ఉంది. వాణిజ్య బాంకులు రిజర్వు బాంకు దగ్గర ఉంచవలసిన కనిష్ఠ రిజర్వులను మార్చడం ద్వారా పరపతిని సార్థకమైన తీరులో నియంత్రించడం సాధ్యపడుతుంది. 1962లో భారతీయ రిజర్వు బాంకు సవరణ చట్టం ప్రకారం, వాణిజ్య బాంకులు తమ మొత్తం డిమాండ్, టైం లయబిలిటీలలో 3 శాతాన్ని రిజర్వు బాంకు దగ్గర తప్పనిసరిగా ఉంచాల్సి ఉంటుంది. ఈ శాతాన్ని రిజర్వు బాంకు 12 శాతం వరకు పెంచవచ్చు. ఈ సాధనాన్ని మొట్ట మొదట 1960లో ఉపయోగించడం జరిగింది. జూన్ 19,1973 నుంచి నగదు రిజర్వు నిష్పత్తిని 3 నుంచి 5 శాతానికి పెంచారు. మరికొంతకాలానికి అనుభవాల దృష్ట్యా జూన్ 11,1982 నుంచి తిరిగి ఈ నిష్పత్తిని 7 శాతంగా నిర్ణయించడం జరిగింది. 1983 నుండి దానిని వరసగా పెంచుతూ వచ్చారు. 1988 వ సంవత్సరంలో దానిని 2 సార్లు పెంచారు. గత మూడు సంవత్సరాలుగా అది మారకుండా 11 శాతంగా వుంది.

BRAOU

### (iv) ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు

బాంకు పరపతిని ఎక్కువగా విస్తరించడం ద్వారా చలామణిలోని మొత్తం ద్రవ్యంలో ఏర్పడిన పెరుగుదల కారణంగా కన్పిస్తున్న ద్రవ్యోల్బణ ధోరణులను నియంత్రించే ఉద్దేశంతో ఎంపిక చేసిన పరపతి నియంత్రణలను స్థూలంగా నియోగిస్తారు. భారతదేశంలో ఆహారధాన్యాలు మొదలైనటువంటి కీలకమైన వస్తువుల స్టాకుల స్పెక్యులేటివ్, దాచివేతతో కూడుకొన్న సమాజ వ్యతిరేకంగా పరపతిని ఉపయోగించడాన్ని అరికట్టడానికి ఈ చర్యలు ఉద్దేశింపబడినాయి. రిజర్వుబాంకు ఉపయోగించే ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు సాధారణంగా కింది విధంగా ఉంటాయి. 1. నిర్దిష్టమైన సెక్యూరిటీల మీద తీసుకొనే ఋణాలకు కనిష్ట మార్జిన్ లను నిర్ణయించడం. 2. కొన్ని రకాల అడ్వాన్సుల మీద విచక్షణాత్మక వడ్డీ రేట్లను నిర్ణయించడం, 3. కొన్ని ప్రయోజనాలకు ఉద్దేశించిన పరపతి మొత్తం మీద గరిష్ట పరిమితులను నిర్ణయించడం.

ఇటువంటి పరపతి నియంత్రణలతో పాటు రిజర్వుబాంకు పరపతి నియంత్రణ కోసం నైతికోద్బోధాన్ని కూడా ఉపయోగిస్తుంది. వాణిజ్య బాంకులు కొన్ని విధాన పద్ధతులను అనుసరించేటట్లు ప్రోద్బలం ఇవ్వడం, ప్రభావితం చేయడం, నైతికోద్బోధంలో భాగం, సమావేశాలు ఏర్పరచడం ద్వారా గానీ, సర్క్యులర్ పత్రాలను పంపడం ద్వారా గానీ, ఒక ప్రత్యేక చర్యను బాంకులు అనుసరించేటట్లు రిజర్వు బాంకు గవర్నర్ ప్రోద్బలాన్నిస్తారు. నిర్బంధం ఏదీ ఇక్కడ వుండదు కాబట్టి ఈ విధానానికి సంబంధించిన విజయం వాణిజ్యబాంకులు చూపించే ఉత్సుకత పైన సహకారంపై నాఆధారపడి వుంటుంది.

### 11.2.4 బాంకర్ల బాంకు – అంతిమ ఋణదాత

బాంకులు అంటే షెడ్యూల్డ్ బాంకులు, నాన్ షెడ్యూల్ట్ బాంకులు అని అర్థం. భారతీయ రిజర్వుబాంకు చట్టం రెండో షెడ్యూల్డ్ లో నమోదైన బాంకు షెడ్యూల్డ్ బాంకు. ప్రతి షెడ్యూల్డ్ బాంకు, తన మొత్తం డిమాండ్, టైం లయబిలిటీలలో 3 శాతానికి తక్కువగాకుండా నగదు నిల్వను రిజర్వు బాంకు దగ్గర తప్పనిసరిగా వుంచాలి. డిమాండ్, టైం లయబిలిటీలలో 15 శాతం వరకు నగదు రిజర్వులను పెంచే అధికారం రిజర్వు బాంకుకు వుంటుంది. డిపాజిట్ దారుల నిధులకు రక్షణ కల్పించే దృష్టితో గాకుండా వాణిజ్య బాంకులు సృష్టించే పరపతి మీద నియంత్రణను అమలు జరపడానికనువుగా రిజర్వుబాంకు ఈనిల్వను వుంచుకొంటుంది. ఏమైనప్పటికీ, బాంకుల మొత్తం వనరులతో పోల్చినప్పుడు శాసనాత్మక నగదు రిజర్వులు చాలా స్వల్పమైన కారణంగా ఈ ప్రయోజనాన్ని పూర్తిగా సాధించడం లేదని అంగీకరించక తప్పదు.

BRAOU

ప్రతి షెడ్యూల్డ్ బాంకు, ప్రతి శుక్రవారం ఒక నివేదికను రిజర్వుబాంకుకు సమర్పించవలసి వుంటుంది. ఆ నివేదికలో కింది వివరణలు తప్పనిసరిగా వుండాలి. (i) తన డిమాండ్, టైం లయబిలిటీల మొత్తం భారతదేశంలోని బాంకులనుంచి తీసుకొన్న ఋణాలు (ii) భారతదేశంలో ఆ బాంకు వుంచుకున్న న్యాయోచితమైన నోట్లు, నాణేల మొత్తం (iii) రిజర్వుబాంకు దగ్గర వుంచిన నిల్వ, (iv) ఇతర బాంకుల దగ్గర కరెంట్ ఖాతాలలో వుంచిన నిల్వలు, పిలుపు ద్రవ్యం, స్వల్పకాలిక నోటీసు ద్రవ్యం, (v) ట్రెజరీబిల్లులు, ట్రెజరీ డిపాజిట్ రశీదులతో కలుపుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీలలో పెట్టిన పెట్టుబడి, (vi) భారతదేశంలోని అడ్వాన్సుల మొత్తం (vii) భారతదేశంలో కొనుగోలు చేసిన, డిస్కౌంట్ చేసిన బిల్లులు వాణిజ్య బాంకులను నిర్దేశించే హక్కు రిజర్వుబాంకుకు ఉన్నది. రిజర్వుబాంకు నిర్దేశాలను వాణిజ్య బాంకులు పాటించాల్సి ఉంటుంది.

అర్హమైన బిల్లులను రీడిస్కౌంట్ చేయడం ద్వారా గానీ అర్హమైన సెక్యూరిటీల మీద ఋణాలు, అడ్వాన్సులను పొందే రూపంలో గానీ ఒక షెడ్యూల్డ్ బాంకు రిజర్వు బాంకునుంచి ఆర్థిక సహాయాన్ని పొందవచ్చు. రీ డిస్కౌంట్ చేయడానికి అంగీకరించే బిల్లుల రకాలను, ఋణాల మంజూరు కోసం అంగీకరించే సెక్యూరిటీల రకాలను చట్టంలో ప్రత్యేకంగా పేర్కొనడం జరిగింది. వాణిజ్య బాంకులు మామూలు విషయంగా రిజర్వు బాంకునుంచి ఆర్థిక వసతిని పొందలేవు. రిజర్వు బాంకు ఆర్థిక సహాయాన్నందించే ముందు

సెక్యూరిటీ స్వభావంతో పాటు అనేకమైన ఇతర విషయాలను కూడా పరిశీలిస్తుంది. సంబంధిత బాంకు ప్రజలనుంచి డిపాజిట్లను డిపాజిట్లను ఆకర్షించడంలో అత్యధిక వడ్డీ రేట్లను యివ్వజూపుతున్నదేమో పరిశీలిస్తుంది. ద్రవ్యమార్కెట్‌లోని ఇతర ఆర్థిక వసతి వనరులన్నింటిని ఉపయోగించుకొన్నదా? అతి వ్యాపారం, స్పెక్యులేటివ్ ప్రయోజనాలకోసం అది పరపతిని విస్తరిస్తున్నదా? ఏమైనా అవాంఛనీయ పరిధికి రక్షణలేని వ్యాపారంలో నిమగ్నమైనదా? అని పరిశీలిస్తుంది. రిజర్వుబాంకు సమకూర్చే నిధులు దుర్వినియోగం కావడంలేదని కచ్చితంగా తెలుసుకోవడానికి ఆ బాంకు, సంబంధిత బాంకు నుంచి ఏ సమాచారాన్నైనా కోరవచ్చు. దానికి అవసరమనిపిస్తే ఎట్లాంటి నిబంధననైనా విధించవచ్చు. ఏ విధమైన కారణం చూపకుండానే ఆశించిన సహాయాన్ని తిరస్కరించే విచక్షణాధికారం రిజర్వుబాంకుకు వుంటుంది. సాధరణంగా, తన వ్యవహారాలను సక్రమంగా నడుపుకొంటున్న, అవసరమైన సెక్యూరిటీలను ఇవ్వగల షెడ్యూల్డ్‌బాంకు, అత్యవసరమైన సమయంలో ఆర్థిక సహాయం కోసం రిజర్వుబాంకు మీద ఆధారపడుతుంది. కాబట్టి రిజర్వుబాంకును బాంకర్ల బాంకని మాత్రమే గాకుండా "అంతిమ ఋణదాత" అని కూడా పిలుస్తారు.

షెడ్యూల్డ్ బాంకులకు, రాష్ట్ర సహకార బాంకులకు, రాష్ట్ర ద్రవ్య సహాయ సంస్థలకు ఋణాలు అడ్వాన్సులు ఇచ్చే అధికారం రిజర్వు బాంకుకు ఉంది. ఈ ఋణాలు అడ్వాన్సులు అడిగిన వెంటనే లేదా 90 రోజులకు మించని నిర్ణీత కాలపరిమితి దాటిన తరవాత తిరిగి చెల్లించదగినవిగా ఉంటాయి. (i) స్టాకులు, నిధులు, సెక్యూరిటీలు (స్థిరాస్తికానివి) (ii) వెండి, బంగారాలకు సంబంధించిన వెండి, బంగారు హక్కు పత్రాలు, (iii) రిజర్వుబాంకు కొనడానికి గాని రీడిస్కౌంట్ చేయడానికిగాని అర్హమైన లేదా రాష్ట్ర ప్రభుత్వం అసలు మొత్తం తిరిగి చెల్లింపుకు వడ్డీ చెల్లింపుకు పూర్తిగా గ్యారంటీ యిచ్చిన వినిమయ బిల్లులు, ప్రామిసరీ నోట్లు, (iv) వస్తువుల హక్కు పత్రాల మద్దతు గల ఏదైనా షెడ్యూల్డ్ బాంకు లేదా రాష్ట్ర సహకార బాంకు ప్రామిసరీ నోట్లు. ఈ హక్కు పత్రాలు సదుద్దేశపూర్వకమైన వాణిజ్య వర్తకపు లావాదేవీల కోసం, కాలిక వ్యవసాయకార్యకలాపాలకు, ఆర్థిక సహాయం కోసం మార్కెటింగ్ పంటలకు తీసుకొన్న ఋణాలు, అడ్వాన్సులకు హామీగా బాంకుకు బదిలీ అయిన, అప్పగించిన కుదువ పెట్టినవిగా కూడా ఉండవచ్చు. భారతదేశం నుంచి ఎగుమతి అయ్యే వస్తువులకు సంబందించిన లావాదేవీల వల్ల తల ఎత్తే వినిమయ బిల్లులు, ప్రామిసరీ నోట్ల హామీ మీద ఋణాలను, అడ్వాన్సులను ఇస్తున్నప్పుడే వాటి పరిపక్వత కాలం 180 రోజుల వరకు పొడిగించడం జరిగింది. ప్రత్యేకమైన సందర్భం ఏర్పడిందని రిజర్వు బాంకు భావిస్తే సెక్యూరిటీలకు సాధారణ అర్హత నియమాలను అది వదులుకోవచ్చు. రిజర్వుబాంకు బాంకర్ల బాంకుగా, అంతిమ ఋణదాతగా మరింత సమర్థవంతంగా తన విధులను నిర్వహించడానికి ఈ అర్హత నియమావళి సడలింపు సహాయపడుతుంది.

మిగులు నిధులను తన దగ్గర వుంచిన వాణిజ్య బాంకుల మధ్య నిల్వల పరిష్కారానికి రిజర్వుబాంకు క్లియరింగ్ హౌస్‌గా వ్యవహరిస్తుంది. ఈ సౌకర్యం లేకపోయినట్లయితే ప్రతి వాణిజ్యబాంకు, ఇతర బాంకులతో వ్యక్తిగతంగా ఒక ప్రత్యేకక్లియరెన్స్, పరిష్కార వ్యవహారాలలోకి ప్రవేశించవలసి వుంటుంది రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా పుస్తకాలలో బాంకుల మధ్య జరిగే పరిష్కార విధానం తులనాత్మకంగా చాలా సామాన్యమైన వ్యవహారం. అందువల్ల ద్రవ్యాన్ని, కాలాన్ని ఆదాచేయడానికి సాధ్యమవుతుంది. ఆ విధంగా భారతీయ రిజర్వుబాంకు నిర్వహిస్తున్న విధి దేశపు బాంకింగ్ వ్యవస్థను శక్తిమంతం చేస్తున్నది.

### 11.2.5 విదేశీ మారకపు రిజర్వుల సంరక్షణ కర్త

అధికారిక మారకపు రేటును నిర్వహించే బాధ్యత రిజర్వుబాంకుకు ఉన్నది. భారతదేశం అంతార్జాతీయ ద్రవ్యనిధిలో సభ్యత్వం తీసుకొన్న తరవాత ఇతర అంతర్జాతీయ ద్రవ్యనిధి సభ్య దేశాలతో నిర్ణీత మారకపు రేట్లను నిర్వహించే బాధ్యత రిజర్వుబాంకుకు ఏర్పడింది. ప్రభుత్వం నిర్ణయించిన మారకపురేట్లలో అధికారిక వ్యక్తులనుంచి రిజర్వు బాంకు విదేశీ మారకాన్ని కొంటుంది. అమ్ముతుంది. రూపాయి మారకపురేటును నిర్వహించడంతో పాటు, అంతర్జాతీయ కరెన్సీల భారతదేశపు రిజర్వులను రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా

BRAOU

ఉంచుకుంటుంది. చివరగా రిజర్వుబాంకు దేశంలోని మారకపు నియంత్రణలను నిర్వహిస్తుంది.

### 11.2.6 వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు సహాయం

మన దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ఆర్థిక సహాయాన్నందించడంలో రిజర్వుబాంకు నిర్వహిస్తున్న పాత్రను పేర్కొనాలి. దేశంలో వ్యావసాయికంగా వెనుకబడిన తనానికి వ్యవసాయదారులకు చాలినన్ని పరపతి సౌకర్యాలు లభ్యం కాకపోవడమే కారణమని చెప్పవచ్చు. వ్యవసాయదారుడు అప్పులోనే పుడతాడు, అప్పులోనే జీవిస్తాడు. అప్పులోనే మరణిస్తాడని చెప్పడం జరిగింది. రిజర్వు బాంకు దాని స్థాపన నాటి నుంచి వ్యవసాయానికి ఆర్థిక సహాయాన్నందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వచ్చింది. వ్యవసాయ రంగానికి పరపతి సౌకర్యాల విస్తరణ, సమన్వయాల అవసరాన్ని రిజర్వు బాంకు గుర్తించింది. భారతీయ రిజర్వుబాంకు చట్టంకింద రిజర్వుబాంకు తన వనరులను కొన్ని పరిమితులకు లోబడి వ్యవసాయరంగానికి లభ్యమయ్యేటట్లు చేసే బాధ్యత నప్పగించడం జరిగింది. ఈ విధిని పర్యవేక్షించడానికి రిజర్వుబాంకు వ్యవసాయిక పరపతి విభాగాన్ని నిర్వహిస్తున్నది. వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి జాతీయ బాంకు (National Bank for Agricultural and Rural Development - NABARD) ను 1982 జులై 12 నాడు స్థాపించారు. దానితో రిజర్వు భాంకు వ్యవసాయిక పరపతి విభాగం నిర్వహించు ప్రధాన విధులను NABARD కు బదలాయించారు. దేశంలోని ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికాభివృద్ధి అవసరాన్ని కూడా రిజర్వు బాంకు గుర్తించింది. పరిశ్రమలకు దీర్ఘకాలిక ఆర్థిక సహాయాన్ని సమకూర్చడానికి రిజర్వుబాంకుతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని సంస్థలను స్థాపించడం జరిగింది.

### 11.2.7 అభివృద్ధికర, ప్రగతి పూర్వక విధులు

ఆధునిక కాలంలో భారతీయ రిజర్వుబాంకు అనేక అభివృద్ధి కరమైన ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తున్నది. ఒకప్పుడు ఈ విదులన్నింటిని కేంద్ర బాంకులకు అతీతమైన వాటిగా పరిగణించేవారు. ఉత్పాదక కార్యకలాపాలలో పెట్టుబడి చేయుటకుగాను రిజర్వుబాంకు విత్త సంస్థల దార, బాంకుల ద్వారా పొదుపును సమకూర్చే ప్రయత్నం చేస్తుంది. దేశీయ బాంకర్లపై, వడ్డీ వ్యాపారులపై ప్రజలు ఆధారపడడాన్ని రిజర్వుబాంకు తగ్గించే ప్రయత్నం చేస్తుంది.డిపాజిట్ దార్లకుభద్రత కల్పించే ఉద్దేశంతో, 1962లో 'భారతీయ డిపాజిట్ భీమా కార్పోరేషన్ (Deposit Insurance Corporation of India) ను స్థాపించుటలో తోడ్పడింది. పొదుపును సేకరించే ఉద్దేశంతో 1964లో "యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా " (UTI) స్థాపనలో ప్రధాన పాత్ర వహించింది.

## 11.3 సారాంశం / ముగింపు

ఈ విషయాల అధ్యయానాన్ని బట్టి రిజర్వు బాంకు సాంప్రదాయిక కేంద్ర బాంకింగ్ విధులతో పాటు భారతదేశంలో సాష్టవమైన బాంకింగ్ వంటి కొన్ని ద్రవ్యేతర విధులను కూడా నిర్వహిస్తుందని స్పష్టమౌతుంది. పరపతి నియంత్రణ, నోట్ల జారీ మొదలైనటువంటి ద్రవ్య పరమైన విధులు దేశంలోని ద్రవ్య పరిమాణాన్ని పరపతిని క్రమబద్ధం చేస్తున్నందు వల్ల అవి ప్రముఖమైనప్పటికీ భారతదేశపు ఆర్థికంగా వెనుకబడిన తనం విషయంలో ద్రవ్యేతర విధులు కూడా అంతే ప్రాముఖ్యం గలవిగానూ చెప్పవచ్చు.

రచన : కె. సతీష్ రెడ్డి

## 11.4 సంప్రదించు పుస్తకాలు

1. Suraj B. Gupta : Monetary Economics - Institutions, Theory and Policy (Chapter 4 & 19)
2. R.B.I. : Functions and Working of the Reserve Bank of India, 1983
3. Bhatter and Sheo Kessan : The Reserve Bank of India and Its Functions.

## 11.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I.** క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు లిమ్ము.

1. భారతీయ రిజర్వు బాంకు నిర్వహిస్తున్న వివిధ విధులేమిటి?
2. బాంకులకు బాంకుగా, ప్రభుత్వానికి బాంకరుగా రిజర్వుబాంకు పాత్రను విశదీకరించండి.
3. రిజర్వు బాంకు అవలంభించిన వివిధ పరపతి నియంత్రణ పద్ధతులేమిటి?

**II.** క్రింది ప్రశ్నలకు సుమారు 15 సంక్తులలో జవాబులిమ్ము.

1. రిజర్వు బాంకు అనుసరించే నోట్ల జారీ పద్ధతి ఏమిటి ?
2. భారతదేశంలో రిజర్వు బాంకు స్థాపనకు దారి తీసిన పరిస్థితులను సంక్షిప్తంగా వివరించండి.

•••

BRAOU

# భాగం – 12 : ద్రవ్య విధానం – లక్ష్యాలు మరియు సాధనాలు

విషయ క్రమం

12.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
12.1 పరపతి నియంత్రణ అవశ్యకత
12.2 ద్రవ్య విధానం - అర్థం - లక్ష్యాలు
12.3 భారతీయ రిజర్వ్‌బాంక్ ద్రవ్య విధానం
12.4 పరపతి నియంత్రణ పద్ధతులు
12.5 పరిమాణాత్మక పరపతి నియంత్రణ
12.6 గుణాత్మక పరపతి నియంత్రణ
12.7 ఎంపిక చేసిన పరపతి నియంత్రణ పరిమితులు
12.8 భారతదేశంలో గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులు
12.9 ఎంపిక చేసిన పరపతి నియంత్రణ ఆధిక్యత
12.10 ద్రవ్య విధాన మూల్యాంకనం
12.11 సంప్రదించు పుస్తకాలు
12.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

## 12.0 ఉద్దేశాలు/లక్ష్యాలు

ఈ భాగం యొక్క ముఖ్యోద్దేశము భారతదేశంలో ద్రవ్య విధానంలోని లక్ష్యాలను, సాధనాలను మరియు పరపతి నియంత్రణ పద్ధతులను గురించి వివరించడము. ఈ భాగం చదివిన తదుపరి మీరు ఈ క్రింది భావనలను అవగాహన చేసుకోగల్గుతారు.

- పరపతి నియంత్రణ అవశ్యకతను విశ్లేషించడము
- ద్రవ్య విధానం యొక్క అర్థం మరియు లక్ష్యాలు
- భారతీయ రిజర్వ్‌బాంకు అవలంభించు ద్రవ్య విధానం
- ద్రవ్య విధానం లోని సాధనాలు
- పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులను విమర్శనాత్మకంగా పరిశీలించడం
- ఎంపికచేయబడిన పరపతి నియంత్రణ పద్ధతులను విశదీకరించడం
- సాధారణ మరియు ఎంపిక చేయు పరపతి నియంత్రణలోని తారతమ్యాలను గుర్తించడం.

## 12.1 పరపతి నియంత్రణ ఆవశ్యకత

అన్ని విధాలైన ఆచరణాత్మకమైన ఉద్దేశాలలో ఆర్థిక వ్యవస్థలో పరపతి ద్రవ్యంగా పనిచేస్తుంది. పరపతి పరిమాణంలో మార్పులు, ధరల స్థాయిలో అదే విధమైన మార్పులు తీసుకొస్తాయి. ద్రవ్యం పరపతిని సృష్టిస్తుంది. పరపతి ద్రవ్యాన్ని సృష్టిస్తుంది. ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య బాంకులు పరపతిని సృష్టిస్తాయి. వాణిజ్య బాంకులు అధిక లాభార్జన ఉద్దేశంతో అధిక పరపతిని సృష్టించవచ్చు. ఇది ఆర్థిక వ్యవస్థకు చెప్పలేని నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి క్రింది కారణాల వల్ల పరపతి నియంత్రణ అవసరమనే అభిప్రాయం ఏర్పడింది.

### 12.1.1 ద్రవ్యోల్బణం

పరపతి పరిమాణాన్ని రక్షిత పరిమితుల్లో ఉంచకపోతే అధిక పరపతి ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణాన్ని సృష్టించవచ్చు. వాణిజ్య బ్యాంకులు సృష్టించే అన్ని పరపతులు ఉత్పాదకంగా ఉపయోగించకపోవచ్చు. పరపతిలో కొంత భాగాన్ని తత్సమానమైన విలువగల వస్తు సేవల ఉత్పత్తిలో పెరుగుదల లేకుండా, దుబారాగా, అనుత్పాదకంగా వ్యయపరచవచ్చు. పర్యవసానంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణ పరిస్థితిని సృష్టించవచ్చు. అట్లాకాకుండా మొత్తం పరపతి పరిమాణం, వర్తక, వ్యాపార అవసరాలను తీర్చడానికి సరిపోకపోతే ఆర్థిక కార్యకలాపాలలో పతనం జరిగి ధరలు పడిపోవచ్చు. కాబట్టి ద్రవ్య అధికారం పరపతి సప్లయ్ డిమాండ్ ల మధ్య సమతౌల్యం తీసుకొని రావడానికి ప్రయత్నాలు చేయాలి. ఆ విధంగా ద్రవ్యోల్బణాన్ని తొలగించాల్సి ఉంటుంది.

### 12.1.2 స్పెక్యులేటివ్ కార్యకలాపాలు

పరపతి వ్యాపార పరిశ్రమల అనారోగ్య పెరుగుదలను సృష్టించవచ్చు. ఇది ఉత్పాదక కార్యకలాపాలను నిరుత్సాహపరిచే స్పెక్యులేటివ్ కార్యకలాపాన్ని ప్రోత్సహించవచ్చు. పరపతిని ఉత్పాదక వాడకాలకే పరిమితం చేయకపోతే అక్రమనిల్వ, చీకటి బజారు వ్యవహారాలు పెరిగిపోవచ్చు.

### 12.1.3 బీద ధనికుల మధ్య భేదం

పరపతి ధనవంతులను మరింత ధనవంతులను చేస్తుంది. బీదవారిని మరింత బీదవారిగా చేస్తుంది. పరపతి సమాజంలో ఋణదాతలు, ఋణగ్రస్తులు అనేరెండు వర్గాల ప్రజలను సృష్టిస్తుంది. ఋణగ్రస్తులు అధిక వడ్డీ రేట్లతో ఋణాలను తీసుకోవలసి వస్తుంది. ఆర్థిక వ్యవస్థ అవసరాల ప్రకారం పరపతి పరిమాణాన్ని క్రమబద్ధం చేయకపోతే ధరలు అధికమవుతాయి.

### 12.1.4 వ్యాపార వర్తక చక్రాలు

1920-21 నాటి ఆర్థిక పతనానికి అస్వస్థ పరపతి పరిస్థితులే కారణం. 1929 – 33ల మధ్య ఏర్పడిన మహా మాంద్యానికి, సెక్యూరిటీకి ప్రతిగా చేసిన అనియంత్రిత పరపతి విస్తరణ కూడా ఒక కారణం. ఆ విధంగా అనియంత్రిత పరపతి విస్తరణ సమాజ ప్రయోజనాలకు నష్టం కలిగిస్తుందని చూపడానికి చరిత్రలో ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి.

పై వివరణల వల్ల అనియంత్రిత పరపతి విస్తరణ దేశంలోని ఆర్థికాభివృద్ధిని బాగు చేయడం లేదా పాడు చేయడం స్పష్టం. కాబట్టి స్థిరమైన ఆర్థిక సమస్యను నిర్వహించడానికి ఆర్థిక వ్యవస్థలోని పరపతి పరిమాణాన్ని తప్పని సరిగా నియంత్రణ చేయవలసి ఉంటుంది. అన్ని దేశాలలోను ఆర్థిక వ్యవస్థ సరళంగా పనిచేయడానికి మొత్తం పరపతి పరిమాణాన్ని క్రమబద్ధం చేసే పనిని కేంద్ర బ్యాంకులకు అప్పగించడం జరిగింది.

## 12.2 ద్రవ్య విధానం – అర్థం, లక్ష్యాలు

పరపతి నియంత్రణ కోసం కేంద్ర బ్యాంకు అనుసరించే విధానాన్ని ద్రవ్యవిధానమంటారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య విధానం ఒక భాగంగా రూపొందింది. 'సంపూర్ణోద్యోగిత వంటి నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించడంలో స్పష్టమైన ప్రయోజనం కోసం చలామణిలో ఉన్న ద్రవ్య పరిమాణానికి సంబంధించిన విస్తరణ, కుదింపుల నిర్వహణగా దీన్ని నిర్వచించవచ్చు. ధరల, వినిమయ స్థిరత్వ నిర్వహణగా ద్రవ్య విధాన సాంప్రదాయిక లక్ష్యాలను పరిగణించడం జరగుతోంది. సువర్ణ ప్రమాణ సంబంధమైన సంస్థాగత ఏర్పాటు ద్వారా లక్ష్యాలను గుర్తించడం జరుగుతుంది. దేశ వర్తమాన ఆర్థిక పరిస్థితుల మీద ఆధారపడి ద్రవ్య విధాన లక్ష్యాలు మారుతూ వస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ద్రవ్య విధాన లక్ష్యాలు విస్తృతమైన, అత్యవసరమైన ఆదుపరి

ఆర్థికాభివృద్ధి అంశాలలోకి ఇమిడిపోతాయి.

అనుసరణలో అనేక లక్ష్యాలున్నాయి. కొన్ని ప్రధాన లక్ష్యాలను కింద పొందుపరచడం జరిగింది.

ఎ) స్థిర మారకపు రేట్ల నిర్వహణ

బి) ధరలస్థాయి నిర్వహణ - వ్యాపార చక్రాల నియంత్రణ

సి) తటస్థ ద్రవ్యం

డి) సంపూర్ణ ఉద్యోగిత నిర్వహణ

ఇ) చెల్లింపుల శేష సమతౌల్య నిర్వహణ

ఎఫ్ ) ఆర్థికాభివృద్ధి సహాయం

ఈ లక్ష్యాలను గురించి వివరంగా చర్చిద్దాం.

### 12.2.1 స్థిర మారకపు రేట్ల నిర్వహణ

సువర్ణ ప్రమాణాలలో ఇది ద్రవ్య విధాన సాంప్రదాయిక లక్ష్యం. మారకపు రేట్ల స్థిరత్వ లక్ష్య సాధనకు అనుకరణకు గల కారణాలను కింద పేర్కొనడం జరిగింది.

(i) సరళ అంతర్జాతీయ వర్తకాభివృద్ధికి స్థిర మారకపు రేటు అవసరంగా నియమయంగా భావించడం జరిగింది. (ii) మారకపు రేట్ల విషయాలలోని హెచ్చుతగ్గులు ఒక ప్రత్యేక కరెన్సీ పట్ల విశ్వాస రాహిత్యానికి దారితీయవచ్చు. (iii) విదేశీ మారకపు రేటులో మార్పులు విదేశీ వినిమయ మార్కెట్ లో స్పెక్యులేషన్ కు ఆస్కారాన్ని యివ్వవచ్చు.

ద్రవ్య విధాన లక్ష్యంగా విదేశీ మారకపు రేట్ల స్థిరీకరణ విమర్శలకు లోనయింది. మారకపు స్థిరత్వానికి వీలుగా ధరల స్థిరత్వాన్ని త్యాగం చేయడం జరుగుతుందని ఈ లక్ష్యాన్ని విమర్శించడం కనిపిస్తుంది.

### 12.2.2 ధరలస్థాయి నిర్వహణ – వ్యాపారచక్రాల నియంత్రణ

సువర్ణ ప్రమాణం అమలో ఉన్నంతకాలం ద్రవ్య విధాన లక్ష్యంగా స్థిర మారకపు రేట్ల నిర్వహణ నిలకడగా ఉన్నది. సువర్ణ ప్రమాణాన్ని తొలగించిన తరవాతే ధరలస్థాయిని, వ్యాపార చక్రాలను స్థిరీకరించే లక్ష్యం పట్ల దృష్టి మరలింది. ధరల హెచ్చు తగ్గుల స్థాయులననుసరించే వ్యాపార కార్యకలాపాల స్థాయిలలో కూడా హెచ్చు తగ్గులుంటాయని గమనించడం జరిగింది.

ధరల అస్థిరత, వ్యాపార కార్యకలాపాలలో హెచ్చు తగ్గులు అననుకూలమైనవి. ధరల అస్థిరత్వం ఉత్పత్తి పంపిణీలలో కొన్ని సమస్యలను తెచ్చి పెట్టగలదు. ధరలస్థాయిలో పెరుగుదల ఉత్పత్తికి ప్రేరణ కలిగించినాఆర్థిక సౌష్టవాన్ని నాశనం చేయగలదు. ద్రవ్యోల్బణాన్ని పెంచను కలదు. ధనిక వర్గాలకు అనుకూలంగా సంపదను అందుబాటులో ఉండేలా చేసే అవకాశం లేకపోలేదు. అయితే ధరల స్థాయిలో తగ్గుదల వ్యాపార వైఫల్యాలకు, నిరుద్యోగితకు, ఉత్పత్తి తరుగుదలకు దారి తీయవచ్చు.ఈ దుష్ప్రభావాలనుఅధిగమించాలి. పంపిణీపైన తటస్థ ప్రభావంతో ధరల స్థిరత్వం స్థిర సౌష్టతకు హామీ నిస్తుంది.

ఈ లక్ష్యం విమర్శలకు లోనవడానికి కింది కారణాలను కూడా చెప్పారు.

i. ధరలస్థాయి స్థిర భావనే అస్పష్టమైనది. గతిశీల ప్రపంచంలో ధరల విషయంలో సంతృప్తికర స్థాయిని నిర్ధారించడం కష్టమైన విషయం. ii. పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారస్తులకు పెరుగుతున్న ధరల రూపంలో లభించే ప్రోత్సాహాన్ని ఇది తొలగిస్తుంది. ఉత్పత్తిలో పురోగమనం కుంటుపడ్తుంది. iii. వ్యాపార పరిస్థితుల **స్థిరత్వానికి** హామి నివ్వదు.

### 12.2.3 తటస్థ ద్రవ్యం

తటస్థ ద్రవ్య భావన ధరలపైన ద్రవ్య పరిమాణం మార్పులలో గందరగోళ ప్రభావాలను తొలగించడానికి

ఉద్దేశించబడింది. ద్రవ్యం మారకపు సౌకర్యానికి దోహదపడ్డు తటస్థ క్రియారహిత అంశంగా ఉండాలి. ద్రవ్య వ్యవస్థ కార్యకలాపాల హెచ్చు తగ్గులకు ద్రవ్య సప్లయ్‌లోని మార్పులే బాధ్యత వహిస్తాయి - అనే భావనను తటస్థ ద్రవ్య విధానం అనుసరిస్తుంది. ద్రవ్యం సప్లయిలో తటస్థత ఏర్పాటుకై ధరలస్థాయిలో మార్పులేవయినా వస్తే ఉత్పాదక శక్తిమార్పుల కారణంగా వచ్చాయని పరిగణించాలి. ఉత్పాదక శక్తిలో మార్పులు, పర్యవసానంగా వస్తు సరఫరాలో ఏర్పడిన మార్పులు ధరల స్థాయి మీద ప్రభావాన్ని చూపుతాయి. వస్తు సరఫరాలో పెరగుదల ధరలస్థాయి పతనానికి దారి తీస్తుంది. వస్తువుల సరఫరా తగ్గుదల ధరల స్థాయిలో పెరుగుదలను కల్పిస్తుంది.

తటస్థ ద్రవ్య లక్ష్యం కూడా విమర్శలకు లోనైంది. అవి : (i) స్వయం పరిమితులెన్నో ఉన్న ద్రవ్యరాశి సిద్ధాంతంపైనే ఆధారపడటం. (ii) స్థిరమైన ధరలకుహామీ నివ్వదు(iii) మాంద్యకాలంలో, తటస్థ ద్రవ్య స్వేచ్ఛావ్యాపార సూత్రం (అంటే తటస్థ ప్రబభావ సూత్రం) సత్ఫలితాలనివ్వదు.

## 12.2.4 సంపూర్ణోద్యోగిత నిర్వహణ

ప్రస్తుత ఉద్యోగావకాశాలకు అనుగుణంగా గరిష్ట స్థాయికి ఉద్యోగాల సంఖ్యను పెంచాలని సంపూర్ణ ఉద్యోగిత లక్ష్యం ఉద్దేశిస్తుంది. ద్రవ్యోల్బణ పరిమితికి దూరంగా ఉండే సార్థక డిమాండ్‌ను పెంచడం ద్వారా దీన్ని సాధించవచ్చు. సంపూర్ణోద్యోగిత, వర్తమాన సామాన్య ఉపయోగాన్ని సానుకూలం చేసే ప్రయత్నం చేస్తుంది. ద్రవ్య అధికారులు డిమాండ్ లోటును సరిదిద్దాలని, లభించే సప్లయికి భిన్నంగా అధిక డిమాండ్‌ను అడ్డుకోవాలని ఈ లక్ష్యం ద్వారా ఆశించడం జరిగింది.

ఉద్యోగిత పరిమాణంలో వాస్తవమైన పెరుగుదల, గుణకం, పరిమాణం అంటే పెట్టుబడి వ్యయంతో నిర్ణీత పెరుగుదలకు సంబంధించి ఆదాయం ఎన్ని రెట్లు పెరుగుతుందో దానిపైన ఆధారపడి ఉంటుంది. అందువల్ల ద్రవ్యసప్లయి పెరుగుదల ద్రవ్యవిధానం పెరుగుతున్న ఆదాయం, ఉత్పత్తి, ఉద్యోగిత లక్ష్యం విషయంలో విజయవంతం అయినట్లు కన్పించదు.

## 12.2.5 చెల్లింపుల శేష సమతౌల్య నిర్వహణ

దేశపు విదేశీ చెల్లింపుల స్థితిలో నిల్వను సాధించడమనేది ద్రవ్య విధానంలో మరొక ముఖ్యమైన లక్ష్యం. ఇందుకోసం బాంకురేటును ఒక ఆయుధంగా వాడడం జరుగుతుంది. దేశ ప్రతికూల చెల్లింపుల శేషం స్థితిని ఎదుర్కొంటున్నప్పుడు, బాంకు రేటులో పెరుగుదల ద్వారా దేశంలోని స్వల్పకాలిక వడ్డీ రేట్లను పెంచడం జరుగుతుంది దీని కారణంగా ఒక వైపు బయటికి ప్రవహించే బంగారు, విదేశీ మారకపు రిజర్వుల తగ్గింపు స్తంబిస్తుంది. మరొకవైపు లోపలికి వచ్చే నికర ప్రవాహం ఆకర్షితమవుతుంది. దాంతోపాటు పొదుపును పెంచుతుంది. వ్యయాన్ని తగ్గిస్తుంది. ధరలు పతనదిశగా నడుస్తాయి. ధరల పతనం ఎగుమతులను ఎక్కువచేస్తుంది. దిగుమతులను తగ్గిస్తుంది. దేశపు చెల్లింపుల స్థితిని అనుకూలంగా మార్చుతుంది. బాంకురేటు విజయం, దేశం లోకి స్వల్పకాలిక నిధులను ఆకర్షించడం, సంబంధిత దేశపు కరెన్సీలో విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం వంటి విషయాల మీదే ఆధారపడి ఉంటుంది.

## 12.2.6 ఆర్థికాభివృద్ధికి సహాయం

అభివృద్ధి చెందుతున్న దేశాలు అందుబాటులో ఉన్న సాధన సామాగ్రిని, మానవశక్తిని పూర్తిగా వినియోగించుకోవాలని చూస్తాయి. శీఘ్ర ఆర్థికాభివృద్ధిని సాధించే ధ్యేయంతో ఉంటాయి. ఈ దేశాలకిది చాల సమంజసమైన లక్ష్యం అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రగతికి మూలధనం కొరత ఒక ప్రధాన అవరోధం. కాబట్టి, ద్రవ్య విధాన లక్ష్యం పొదుపులను పెంచేదిగాను, విదేశీ మూలధన ప్రవాహానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించేదిగాను ఉండాలి. ద్రవ్య విధానం, పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వానికి వీలు కల్పించేదిగానే కాకుండా, తలెత్తే అత్యధిక ధరలస్థితిని అరికట్టేదిగా కూడా ఉండాలి. అప్పుడే స్థిరత్వంతో అభివృద్ధిని పెంచడానికి సాధ్యపడుతుంది. ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలననుసరించి



BRAOU

అవాంఛనీయమైనరంగాలకు ద్రవ్య సప్లయి ప్రవాహాన్ని కూడా ద్రవ్య విధానం నియంత్రిస్తుంది.

## 12.3 భారతీయ రిజర్వ్ బాంకు ద్రవ్య విధానం

భారతీయ రిజర్వ్ బాంకు సులభద్రవ్య విధానాన్ని ప్రవేశపెట్టినది. బాంకు రేటును 3 శాతంగా నిర్ణయించింది. దీన్ని నవంబర్ 1951లో 3.5 శాతానికి పెంచడం జరిగింది. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి నమూనాకు సరిపోయేటట్లు ద్రవ్య విధానంలో తగిన సర్దుబాటు చేయడం ప్రణాళిక ప్రారంభంలో అవసరమని భావించింది. 1951 నుంచి రిజర్వుబాంకు అనుసరించిన ద్రవ్యవిధానాన్ని స్థూలంగా 'నియంత్రిత విస్తరణ'గా పిలవవచ్చు. అంటే "ఆర్థిక వృద్ధికి చాలినంత ఆర్థిక సహాయాన్నందిస్తూ అదే సమయంలో ధరల స్థిరత్వాన్ని చేకూర్చే" విధానం అని భావించవచ్చు. భారత ఆర్థిక వ్యవస్థ, ప్రత్యేకించి 1972 నుంచి చెప్పుకోదగిన ద్రవ్యోల్బణ సంభావ్యతను ఎదుర్కొంటున్నది. ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగాల ప్రగతి కుంటుపడకుండా పరపతిని అవరోధించవలసింది తగిన ద్రవ్య విధానం.

వాణిజ్యబాంకు సృష్టించే పరపతిని నియంత్రించడానికి బాంకింగ్ రెగ్యులేషన్ (1949) చట్టం, భారతీయ రిజర్వుబాంకు (1934) చట్టంలో నిబంధనలద్వారా రిజర్వుబాంకుకు విస్తృతాధికారాలను అప్పగించడం జరిగింది. శాసనాత్మక అధికారాలను అమలుపరచడం, పరపతి నియంత్రణ అవసర విషయంలో బాంకులను ప్రభావితం చేయడం, నైతికోద్బోధనలాంటి లాంఛన ప్రాయంకాని పద్ధతులను కూడా బాంకు అవలంబిస్తుంది.

ప్రభుత్వం లోటు బడ్జెటింగ్ విధానం ద్రవ్యసప్లయివిస్తరణతో బాటు బాంకు డిపాజిట్ల పరిమాణాన్ని పెంచింది. బాంకుల పరపతి సృష్టి సామర్థ్యం చెప్పుకోదగినంతగా పెరిగింది. పంచవర్ష ప్రణాళికలలో అభివృద్ధిపరమైన పెట్టుబడి, ద్రవ్యోల్బణప్రభావాన్ని సృష్టించడానికి పెరుగుతూ వచ్చింది. ఈ పరిస్థితుల్లో పరపతిని నియంత్రించడానికి, ఆవిధంగా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి అత్యధికమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడిందని రిజర్వ్ బాంకు భావించింది.

## 12.4 పరపతి నియంత్రణ పద్ధతులు

కేంద్రీయ బాంకులు నియోగించిన పరపతి నియంత్రణ పద్ధతులను స్థూలంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. (ఎ) పరిమాణాత్మక పద్ధతులు (బి) గుణాత్మక పద్ధతులు లేదా ఎంపిక చేసిన పద్ధతులు, పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల్లో బాంకురేటు విధానం, బహిరంగ మార్కెట్ వ్యవహారాలు, నగదు రిజర్వ్‌ల మార్పులు ఉంటాయి. గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల్లో ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కొన్ని నిర్దిష్ట రంగాలకు పరపతి మంజూరును పరిమితం చేస్తూ భారతీయ కేంద్ర బాంకు జారీ చేసిన నిర్దేశాలు కొన్ని ఉన్నాయి.

పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ పద్ధతుల మధ్య కన్పించే తేడాను కింద విధంగా చెప్పవచ్చు. పరిమాణాత్మక పరపతి విధానం మొత్తం బాంకు పరపతి పరిమాణాన్ని ప్రభావితం చేస్తుంది. రెండోది ఆర్థిక వ్యవస్థలోని నిర్ణీతరంగాలకు మాత్రమే పరపతి ప్రవాహాన్ని ప్రభావితం చేస్తుంది.

### 12.4.1 పరిమాణాత్మక లేదా సాధారణ పరపతి నియంత్రణ

**వాణిజ్య** బాంకులు సృష్టించిన మొత్తం పరపతి పరిమాణాన్ని క్రమబద్ధం చేయడం ఈ నియంత్రణ లక్ష్యం. ఆర్థిక వ్యవస్థలో మొత్తం పరపతి రాశిని విస్తరించడం లేదా కుదించడానికి ఈ నియంత్రణను ఉపయోగించడం జరుగుతుంది. పరపతిని ఉపయోగించే ఉద్దేశాలతో వీటికి అంత సంబంధం లేదు. వాణిజ్య బాంకులు పరపతిని విస్తరించడం లేదా కుదించడానికి తమ రిజర్వ్‌ల మీద ఆధారపడతాయి. పరిమాణాత్మక



BRAOU

పరపతి నియంత్రణ సాధనాలు, వాణిజ్య బాంకుల నగదు రిజర్వులను, అప్పు ఇవ్వగలిగే నిధులను ప్రభావితం చేస్తాయి. కాబట్టి వీటిని వాణిజ్య బాంకుల అధిక రిజర్వుల పరిమాణంలో మార్పులు తేచ్చే ప్రచ్ఛన్న నియంత్రణలని చెప్పవచ్చు. ఈ మార్పుల వల్ల వాణిజ్య బాంకుల పరపతి సృష్టి సామార్థ్యాన్ని మార్చవచ్చు. ఈ పద్ధతులు సాధారణంగా బాంకు పరపతి పరిమాణం, వ్యయాలతో ఆర్థిక కార్యకలాప ప్రత్యేక క్షేత్రాన్ని సూచించకుండా వ్యవహరిస్తాయి. ఈ పద్ధతులలో బాంకు రేటు విధానం, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు, నగదు రిజర్వుల వైవిధ్యాలతో కూడి ఉంటాయి.

### 12.4.2 గుణాత్మక లేదా ఎంపిక చేసిన పరపతి నియంత్రణ పద్ధతి

పరపతి గమనాన్ని కొన్ని ఎంపికచేసిన వాంఛనీయ మార్గాలకు మళ్ళించడానికి దాని గమనాన్ని అవాంఛనీయ క్షేత్రాల్లోకి పోకుండా అడ్డగించడానికి కేంద్రబాంకు తీసుకొన్న అన్ని చర్యలను గుణాత్మక పరపతి నియంత్రణ సూచిస్తున్నది. ఈ చర్యలు ఉత్పాదక, అనుత్పాదక పరపతులను వేరు పరుస్తున్నాయి. అవి ఉత్పాదక ప్రయోజనాలకే పరపతిని పరిమితం చేస్తాయి. అవాంఛనీయ పరిధుల్లోకి పరపతి గమనాన్ని నిరుత్సాహపరుస్తాయి. ఈ చర్యలు బాంకు పరపతి డిమాండ్, సప్లయ్‌లను ప్రభావితం చేస్తున్నాయి. కాబట్టి అప్పు తీసుకొనేవాళ్ళు, ఇచ్చే వాళ్ళు కూడా ఈ చర్యలకు గురి అవుతున్నారు. సాధారణ పరపతి నియంత్రణ మాదిరిగా కాకుండా గుణాత్మక పరపతి నియంత్రణలు విచక్షణా స్వభావంతో, పరపతిని ఉపయోగించే ఆవశ్యక లేదా అనావశ్యక వాడకాల మధ్య తేడాను చూపించడానికి ప్రయత్నిస్తాయి. ఈ చర్యలు విచక్షణ లేకుండా ఆర్థిక వ్యవస్థలోని అన్ని వర్గాల మీద ప్రయోగించబడవు. ఆర్థిక వ్యవస్థలో లభ్యమవుతున్న పరపతి కేటాయింపులో ప్రధానవర్గాలకు ప్రాముఖ్యాన్నిస్తారు. రెండో ప్రపంచయుద్ధం సమయంలోనూ దాని తరువాత ఈ చర్యలు చాలా ప్రాధాన్యత వహించాయి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి – 1

1. పరపతి నియంత్రణలో కేంద్రీయ బాంకు అవశ్యకత ఏమి?
2. ద్రవ్య విధానం అనగా నేమి?
3. ద్రవ్య విధాన ముఖ్యమయిన లక్ష్యాలు ఏవో గుర్తించుము.
4. పరపతి నియంత్రణ పద్ధతులు ఏమి? వాటిలో గల ముఖ్యమయిన బేధాలు ఏవి?
5. తటస్థ ద్రవ్య విధాన లక్ష్యాలు ఏవి?

## 12.5 పరిమాణాత్మక పరపతి నియంత్రణ

వాణిజ్య బాంకులచే ఏర్పాటు చేయబడిన మొత్తం పరపతిని కేంద్రీయ బాంకు ద్వారా నియంత్రణ చేయడమే పరిమాణాత్మక పరపతి నియంత్రణ. ఈదేశంలోని మొత్తం పరపతిని విస్తృత పరచినా తగ్గించడంలో తీసుకొనే చర్యలను గూర్చి కూడా పరిశీలిస్తుంది. పరిమాణాత్మక పరపతి నియంత్రణలో మూడు ముఖ్యమయిన పద్ధతులు కలవు. అవి 1. బాంకురేటు విధానం 2. ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు 3. నగదు నిల్వలలో తేడాలు. వీటిని గురించి విపులంగా తెలుసుకొందాము.

#### i. బాంకురేటు లేదా డిస్కౌంటు రేటు

కేంద్రబాంకు , వాణిజ్య బాంకులకు వినిమయ బిల్లులను రీ డిస్కౌంట్ చేసే లేదా ఆమోదిత సెక్యూరిటీల మీద ఋణాలను మంజూరు చేసే రేటు బాంక్ రేటు. రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా బాంకు రేటును ఈ చట్టం కింద కొనడానికి అర్హమైన వినిమయబిల్లులు లేదా వాణిజ్య పత్రాలను కొనడానికి లేదా రీ

డిస్కౌంటుకు చెల్లించడానికి సిద్ధపడిన ప్రామాణిక రేటుగా నిర్వచించింది. పాతరోజుల్లో బాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ వడ్డీరేటును బాంకురేటుగా సూచించడం జరిగింది. కొన్ని దేశాల్లో దీన్ని డిస్కౌంట్ రేటు లేదా రీ డిస్కౌంటు రేటు అని అంటారు. కేంద్రబాంకు ఋణాలమంజూరు లేదా బిల్లు డిస్కౌంట్‌కు సంబంధించిన షరతులు, నియమాలు బాంకురేటు విధానాన్ని రూపొందిస్తాయి. వాణిజ్యబాంకు మిగులు నగదు నిల్వలను పూర్తిగా ఋణాల రూపంలో ఇచ్చినప్పుడు లేదా వినియోగించి నప్పుడు, నగదు నిల్వలు కనిష్ఠ శాసనాత్మక అవసరాల స్థాయికి పడిపోతున్నపుడు లేదా ఈ కనిష్ఠ పరపతి కంటే తగ్గిపోయినపుడు వాణిజ్య బాంకు కేంద్రబాంకు నుంచి ఋణాలు తీసుకోవచ్చు లేదా దాని బిల్లును డిస్కౌంట్ చేయవచ్చు. కేంద్ర బాంకు వాణిజ్యబాంకుకు ఋణాలను మంజూరు చేసే లేదా దాని వినిమయ బిల్లులను రీ డిస్కౌంట్ చేసే సమయంలో విధించే వడ్డీరేటును బాంకురేటు అంటారు. వాణిజ్య బాంకులు కేంద్ర బాంకుకు సమర్పించిన బిల్లులు ఇదివరకే ఖాతాదారులు వాటిని సమర్పించిన వాణిజ్య బాంకుల దగ్గర డిస్కౌంట్ చేసుకొని ఉంటారు. ఒక మారు డిస్కౌంట్ అయిన ఈ బిల్లులు తిరిగి కేంద్ర బాంకు దగ్గర రీడిస్కౌంట్ అవుతున్నందువల్ల అవి రీడిస్కౌంట్ అయ్యే రేటును రీ డిస్కౌంటెడ్ రేటు అంటారు. ఆర్థిక వ్యవస్థలో బాంకు రేటు పనిని గురించి చర్చిద్దాం. ఈ విషయాన్ని అర్థం చేసుకోవడానికి, మార్కెట్ రేటు, బాంకురేటు మధ్య ప్రత్యేక సంబంధాలను గురించి స్పష్టంగా తెలుసుకోవలసి ఉంటుంది. మార్కెట్ రేట్లలో, బాంకుల డిపాజిట్ రేట్లు, ఋణాల నిచ్చే రేట్లతో సహా అంతర బాంకు పిలుపు రేట్లు ఉంటాయి. సిద్ధాంతం ప్రకారం బాంకురేట్లలోని మార్పులు, మార్కెట్ రేట్లలో తత్సమానమైన మార్పులను తీసికొస్తాయి. ఆర్థిక వ్యవస్థలో అధిక పరపతి పరిమాణం కారణంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడి నాయనుకొందాం. ధరల పెరుగుదలను అదుపుచేసే క్రమంలో కేంద్రబాంకు బాంకు రేటును పెంచవచ్చు. అప్పుడు మార్కెట్ రేట్లు కూడా పెరుగుతాయి. వాణిజ్య బాంకుల అధిక (హెచ్చు) డిపాజిట్ రేటు ప్రజలనుంచి ఎక్కువ ద్రవ్యం డిపాజిట్లను ఆకర్షించవచ్చు. అప్పుతీసుకోవడం ప్రియం కావడం వల్ల, ఋణాలఅధిక రేట్లు కొత్త అప్పులను నిరుత్సాహపరచవచ్చు. ఇంతకు పూర్వమే బాంకులనుండి ఋణాలు తీసుకొన్నవాళ్ళు తమ ఋణాలు తిరిగి చెల్లించడానికి వాళ్ల స్టాకులను ద్రవ్యంలోకి మార్చడానికి సంసిద్ధులు కావచ్చు. పరపతి బిగుసుకొని పోతుంది. పర్యవసానంగా పరపతి పరిమాణం తగ్గిపోతుంది. వ్యాపార కార్యకలాపంలో పతనం ఏర్పడవచ్చు. ఆదాయాలు, వస్తువుల, డిమాండ్, దరలస్థాయిని తగ్గించవచ్చు. ప్రతి ద్రవ్యోల్బణ కాలంలో బాంకు రేటులో తగ్గుదల, దీనికి వ్యతిరేక ప్రభావాన్ని కలిగి ధరలస్థాయిని స్థిరీకరిస్తుంది. ఆ విధంగా కేంద్రబాంకు ఆర్థిక వ్యవస్థ అవసరాలకనుగుణంగా బాంకు రేటును అభిసంధానం చేయడం ద్వారా ఆర్థిక కార్యకలాపాల స్థాయిని, ధరల స్థాయిని ప్రభావితం చేస్తుంది. ఈ విషయంలో హాట్రే (Hawtrey); కీన్స్ మహాశయులు భిన్న దృక్పథాలను వెల్లడించినారు. ఆ ఇద్దరి దృక్పథాలను పరిశీలిద్దాం.

### బాంకురేటు సిద్ధాంతాలు

**హాట్రే దృక్పథం :** హాట్రే తన " ఆర్ట్ ఆఫ్ సెంట్రల్ బాంకింగ్", "ఎ సెంచరీ ఆఫ్ బాంక్ రేట్" అనే రెండు గ్రంథాలలో ఉద్యోగిత, పెట్టుబడి, ఆదాయాలు, ధరల్లో మార్పులు తీసుకురావడం ద్వారా బాంకు రేటు ఆర్థిక కార్యకలాపాన్ని ప్రభావితం చేసే తీరును వివరించినాడు. స్వల్పకాలిక వడ్డీరేటు, స్టాకులు, వస్తువులను ఉంచుకోవడంలో డీలర్ల డిమాండ్‌ల మీద బాంకు రేటు ప్రభావాన్ని నొక్కి చెప్పినాడు. ఆయన ప్రకారం బాంక్ రేటులో పెరుగుదల మార్కెట్ రేట్లను పెంచుతుంది. తత్ఫలితంగా స్వల్పకాలిక ఋణాలసహాయంతో నిల్వలు ఉంటాయి. కాబట్టి వస్తువులను నిల్వగా ఉంచే వ్యయం పెరిగిపోతుంది. కాబట్టి వ్యాపారస్తులు బాంకులనుంచి తీసుకొన్న స్థాయీ ఋణాలను తీర్చివేయడానికి వస్తు నిల్వలను అమ్మడానికి సిద్ధపడతారు. వ్యాపారస్తులు వస్తు నిల్వలను కొనడం కంటే వాటిని అమ్మడానికే సిద్ధపడవచ్చు.తత్ఫలితంగా డిమాండ్‌లో పతనమేర్పడి ఉత్పత్తిదార్లు తమ ఉత్పత్తిని కుదించుకోవచ్చు. వస్తువుల డిమాండ్‌తో పాటు పెట్టుబడి, ఉద్యోగిత, ఆదాయాలు కూడా పడిపోవచ్చు. వినియోగ వస్తువుల డిమాండ్‌లో తగ్గుదల,

తత్సమానమైన మూలధనవ వస్తువుల డిమాండ్ తగ్గుదలతో కలసి ఉంటుంది. ఈ పరిస్థితి ఆర్థికవ్యవస్థలో ప్రతి ద్రవ్యోల్బణ పరిస్థితులను సృష్టించవచ్చు. బాంకురేటును తగ్గించినపుడు ద్రవ్యోల్బణ పరిస్థితికి వ్యతిరేకమయిన పరిస్థితి సృష్టింపబడుతుంది. ఆ విధంగా హాట్రే ప్రకారం స్వల్పకాలిక వడ్డీ రేట్ల ద్వారా బాంకు రేటులో మార్పులు ఆర్థికవ్యవస్థను ప్రభావితం చేస్తున్నాయి. వ్యాపారస్థుల వస్తు నిల్వలను ఉంచుకోవడంలో విధించే వడ్డీ మొత్తం ప్రముఖమైన అంశంగా రూపొందుతుందని హాట్రే భావించారు. వ్యాపారస్తుల స్వల్పకాలిక వడ్డీ రేట్లలో మార్పులు చాలా సున్నితమైనవని కూడా ఆయన భావించాడు. వాస్తవంగా ఇది నిజంకాక పోవచ్చు. వస్తునిల్వలను ఉంచుకొనే మొత్తం వ్యయంలో విధించేవడ్డీ సూక్ష్మమైన భాగంగా రూపొందించవచ్చు. పైగా వ్యాపారస్తులు, ఉత్పత్తిదారులు స్వల్పకాలిక వడ్డీరేట్లలో మార్పులకంటే ఎక్కువగా తమ వస్తువులకు రాబోయే డిమాండ్ మీదనే ఆధారపడతారు.

## కీన్స్ దృక్పథం

కీన్స్ తన 'ట్రీ టొస్ ఆన్ మనీ' అనే గ్రంథంలో బాంకురేటులోని మార్పుల ప్రభావం దీర్ఘకాలిక వడ్డీ రేట్లపై ఉంటుందని నొక్కి చెప్పినాడు. ఆయన ప్రకారం నిర్ణీత మూలధన వస్తువుల కోసం వ్యాపారస్తుల డిమాండ్‌ను ప్రభావితం చేసే దీర్ఘకాలిక వడ్డీరేట్లలో మార్పుల ద్వారా ఉత్పత్తి, ఉద్యోగిత, ధరలలో మార్పులు వస్తాయి. యంత్రాంగం లాంటి మూలధన వస్తువుల డిమాండ్ దీర్ఘకాలిక వడ్డీరేట్ల లాభాలను తగ్గించవచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడులను నిరుత్సాహపరచవచ్చు. పెట్టుబడిలో తగ్గుదల, పరపతి పరిమాణం, ఉత్పత్తి ఉద్యోగిత, ఆదాయం, వస్తువుల డిమాండ్ మొదలైనవాటిని తగ్గించవచ్చు. ఈ పరిస్థితి ప్రతి ద్రవ్యోల్బణ పరిస్థితిని సృష్టిస్తుంది. బాంకు రేటు పడిపోయి తత్సమానంగా దీర్ఘకాలిక వడ్డీరేట్లు పడిపోవడం, పై పరిస్థితికి విరుద్ధమైన పరిస్థితిని సృష్టిస్తుంది. ఆ విధంగా అధిక బాంకు రేటు, దీర్ఘకాలిక వడ్డీ రేట్లను పెంచవచ్చు. ఆర్థిక కార్యకలాపాల స్థాయిని తగ్గించవచ్చు. బాంకురేటు తగ్గిపోతే దీర్ఘకాలిక వడ్డీరేటు తగ్గి, ఆర్థిక కార్యకలాపాల స్థాయిలో పెరగుదల ఏర్పడవచ్చు. మూలధన వస్తువులడిమాండ్ వ్యాకోచమనీ, వడ్డీ చార్జీలలో మార్పులు వ్యాపార వర్తక పరిమాణాలపై ప్రభావం చూపుతాయని కీన్స్ భావించారు. వాస్తవంగా ఇది నిజం కాదు. యంత్రాంగం లాంటి మూలధన వస్తువుల డిమాండ్ దీర్ఘకాలిక వడ్డీరేట్ల మార్పుల మీద కంటే, వినియోగ వస్తువులకు రాబోయే డిమాండ్ మీద ఆధారపడి ఉంటుంది. పైగా వ్యాపారస్తులు అనేక సాంకేతిక కారణాల చేత ప్రభావితమై ఉత్పత్తి పరిమాణంలో హెచ్చు తగ్గులను కల్పిస్తారు. ఎందుకంటే, వడ్డీ రేట్లు మొత్తం వ్యయంలో అల్పశాతంగా ఉండటమే. హాట్రే, కీన్స్ ఇద్దరూ ఒకే సమస్యకు రెండు భిన్న విషయాలను వివరించారు. బాంకురేటులో మార్పువచ్చినప్పుడు స్వల్పకాలిక, దీర్ఘకాలిక, వడ్డీ రేట్లు రెండు మారవచ్చు. ఫలితంగా ఆర్థిక కార్యకలాపాలస్థాయి ప్రభావితం కావచ్చు.

## బాంకురేటు విధాన ప్రమేయాలు

కింది ప్రమేయాలను సంతృప్తి పరచినప్పుడు బాంకు రేటు విజయవంతం, సార్థకం అవుతుంది.

i). ఆర్థిక వ్యవస్థలో బాంకురేటు, మార్కెట్ రేట్ల మధ్య సన్నిహిత సంబంధముందని భావించడం జరిగింది. అంటే బాంకురేటులో ఏమైనా మార్పులు కలిగినప్పుడు అదే మార్గంలో తత్సమానమైన మార్పులు మార్కెట్‌రేటులో జరుగుతాయి.

ii). ద్రవ్యం మార్కెట్ బాగా అభివృద్ధి చెందిందనీ, బాంకు రేటు మారినప్పుడల్లా మార్కెట్ రేట్లలో తక్షణ మార్పులు తీసుకొని రావడం ద్వారా వాణిజ్య బాంకులు సృష్టించిన పరపతి పరిమాణాన్ని నియంత్రణ చేయాలని భావించడం జరిగింది.

iii). బాంకులు చాలినన్ని అర్హమైన బిల్లులు, సెక్యూరిటీలను కలిగివున్నాయని, వాటికి కేంద్ర బాంకు దగ్గర డిస్కౌంట్ చేయడానికి ప్రతికూలం కాదనీ భావించడం జరిగింది. బాగా అభివృద్ధి చెందిన స్వల్పకాలిక నిధుల మార్కెట్ ఏర్పాటు బాంకురేటు సమర్థవంతంగా పనిచేయడంలో సహాయపడుతుంది.

iv). ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక వ్యాకోచ స్వరూపంలోకూడి సరళంగా ఉంటుందని భావించారు. అంటే బాంకురేటు మార్పులకనుగుణంగా పరపతి పరిమాణంలో సంభవించే మార్పులకు ఆర్థిక కార్యకలాపాలను సులభంగా సర్దుబాటు చేయవచ్చు. వ్యాపారస్తులు వర్తకుల మార్కెట్ వడ్డీరేట్ల మార్పులకు ప్రతిస్పందిస్తే తప్ప ఆశించిన ఫలితాలు రావు.

v). వాణిజ్య బాంకులకు మిగులు నగదు రిజర్వులు లేకపోవడం వలన ఆశించిన పరిస్థితి అవసరాల ప్రకారం అవి నడుచుకొంటాయని భావించడం జరిగింది.

**బాంకు రేటు విధాన పరిమితులు**

i). అధికభాగం ప్రమేయాలు నెరవేరే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో బాంకురేటు విధానం విజయవంతం కావచ్చు. అయితే అభివృద్ధి చెందని ఆర్థిక వ్యవస్థల్లో బాంకురేటు మార్పులకు మార్కెట్ రేట్లకు సన్నిహిత సంబంధం లేకపోవడం వలన బాంకింగ్ పద్ధతులు విజయవంతం కాకపోవచ్చు. ఆర్థికాభివృద్ధి బాగా సరళం కావచ్చులేదా కాకపోవచ్చు. వేతనాలు, ధరలు ఆదాయాలలో ఆడపాదడపా మార్పులకు ఈ వ్యవస్థ సమ్మతించవచ్చు.

బాంకురేటులో మార్పులు తత్సమానంగా మార్కెట్ రేట్లలో మార్పులు కలిగించలేకపోవచ్చు. ధరలు, ఆదాయాలలో ఆశించని మార్పులను తీసికొని రావడానికి ద్రవ్యంమార్కెటు అంతటా మార్కెట్ రేట్లలో ఏకరూపత ఉండకపోవచ్చు. పైగా వడ్డీ రేటులో మార్పులు ప్రభావం వ్యవస్థాపన క్యాకలాపాల మీద ఎక్కువగా ఉండకపోవచ్చు. ఎందుకంటే ఈ కార్యకలాపాలు ఎక్కువగా లాభం మీదనే ఆధారపడతాయి. కాబట్టి బాంకురేట్ విధానం భావించినట్లుగా వడ్డీరేట్లు, పెట్టుబడి పరిమాణాల మధ్య ప్రత్యక్ష సంబంధం లేదు. అభివృద్ధి చేయవలసిన పెట్టుబడి నిధుల పరిమాణాన్ని, ఆర్థిక వ్యవస్థలలోని వడ్డీరేట్లు కాక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి ప్రమాణం ప్రభావితం చేస్తుంది.

ii). అభివృద్ధి చెందని దేశాల్లో, కేంద్ర బాంకుతో రీ డిస్కౌంట్ చేసుకోవడానికి అర్హమైన వినిమయబిల్లులను వాణిజ్యబాంకులు గలిగి ఉండవు. అంతేకాక ఇటీవలి కాలంలో వాణిజ్య బాంకులు, వాటి ఆర్థిక పరిస్థితి శక్తివంతంగాను, సరళంగాను తయారుచేయడానికి అధికమైన ద్రవ్యం నిధులను సంపాదించు కొంటున్నాయి. ఏ విధమైన ఆర్థిక సహాయం కోసమైనా కేంద్రబాంకును అడగాల్సిన అవసరం వాటికి లేకపోవచ్చు.

iii). మాంద్యకాలంలో బాంకు రేటు విధానం బాగా ఫలప్రదం కాకపోవచ్చు. మార్కెట్ రేట్లు పడిపోవడానికి బాంకు రేటు తగ్గించబడుతుంది. అప్పుడు తక్కువ వడ్డీరేట్ల వల్ల పెట్టుబడి పెరగవచ్చు. అయితే లాభాలు, ధరల రేట్లు పతనం కారణంగా వ్యవస్థాపకులు, వ్యాపారస్తులు అధికంగా పెట్టుబడి పెట్టడానికి ప్రేరేపితులు కానందువల్ల ఇది జరగకపోవచ్చు.

iv). బాంకింగ్ కాని ఆర్థిక మధ్యవర్తులు ఉన్నందువల్ల మొత్తం పెట్టబడి పరిమాణం మీద బాంకులకు పూర్తి నియంత్రణ ఉండకపోవచ్చు. ఈ మధ్యవర్తుల దగ్గర బాంకు పెంచే రేటుకంటే ఎక్కువ వడ్డీ రేట్లు ఉన్నట్లయితే బాంకు రేటులో పెరుగుదల, బాంకు పరపతి పరిమాణం మీద ఏ విధమైన ప్రభావాన్ని చూపకపోవచ్చు.

v). ఈ విధానం ఉత్పాదక, అనుత్పాదక పరపతుల మధ్య తేడా చూపకపోవడం వల్ల బాంకురేటులో పెరుగుదల ఉత్పాదక పెట్టుబడి ప్రయోజనాలకు హానికలిగించవచ్చు. ఉత్పాదకపరపతికి కూడా బాంకు రేటు ప్రియమైతే ఉత్పాదక పరపతి నిరుత్సాహంగా మారవచ్చు.

vi). ద్రవ్యోల్బణ కాలంలో, ప్రతి ద్రవ్యోల్బణ పద్ధతిగా కేంద్ర బాంకు బాంకు రేటును పెంచవచ్చు. బాంకు రేటుతోపాటు మార్కెట్ రేట్లు కూడా పెరగవచ్చు. వడ్డీ రేట్లలో పెరుగుదల , దేశంలోకి స్వల్పకాలిక



BRAOU

విదేశీ నిధులను ఆకర్షించవచ్చు. ఇది చలామణిలో ద్రవ్యం సప్లయ్ విస్తరణకు దారితీయడం వల్ల ధరలు పెరగడం ప్రారంభించవచ్చు. ఆ విధంగా స్వల్పకాలిక విదేశీ నిధులు దేశంలోకి ప్రవహించడం వల్ల బాంకు రేటు విధానపు పనితీరు గందరగోళంలో పడవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో ద్రవ్యం మార్కెట్లు బాగా వ్యవస్థీకృతమైనవి. వాటి ఆదాయాలు స్వతంత్రమైనవి. బాంకురేటు మార్పులవల్ల స్వల్పకాలిక నిధుల అంతర్గమున , బహిర్గమనాలుండవు. కాబట్టి బాంకు రేటులో మార్పులు తీసుకొని రావడం వల్ల దేశంలో చలామణిలో ఉన్న మొత్తం ద్రవ్యం సప్లయిని మార్చవచ్చు. అభివృద్ధి చెందిన దేశాల్లోని ఈ స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ ఆర్థిక కార్యకలాపాల్లో బాహ్య ప్రభావాలుండవు. కాబట్టి ఈ దేశాల్లో బాంకురేటు విధానం ఎక్కువ సమర్థవంతంగా ఉపయోగించబడుతున్నది.

### భారతదేశంలో బాంకు రేటు విధానం

1952 వరకు, ఆర్థిక వసతి కోసం కేంద్ర బాంకును అడగడానికి సాంప్రదాయక అయిష్టత కారణంగా ఆ కాలం మొత్తంలో అమల్లో వున్న సులభ ద్రవ్య పరిస్థితుల కారణంగా కూడా వాణిజ్య బాంకులు తమ పరపతి అవసరాలకోసం చాలా అరుదుగా రిజర్వు బాంకును కోరేవి. కాబట్టి ఈ కాలంలో బాంకు రేటు విధానం ఏమంత సార్థకంగా పనిచేయలేకపోయింది. 1952 నుంచి వాణిజ్యబాంకులు త్వరిత ఆర్థికాభివృద్ధి కారణంగా పెరగుతున్న బాంకు పరపతి డిమాండ్‌ను తీర్చడానికి అదనపు నిధులకోసం రిజర్వుబాంకును అర్థించడం ప్రారంభించాయి.

కొరియన్ యుద్ధం కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణ పరిస్థితిని అదుపులో పెట్టడానికి 1951 నవంబర్ లో బాంకు రేటును 3 శాతం నుంచి 3.5 శాతానికి మొదటిసారి పెంచడం జరిగింది.

రెండో పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నుంచి రిజర్వు బాంకు ఈ సాధనాన్ని ఎన్నో సార్లు ఉపయోగించింది. 1968వరకు బాంకు రేటును ఐదుసార్లు పెంచింది. i). 1951 నవంబర్ లలో 3 నుంచి 3.5 శాతానికి ii). 1957మేలో 4 శాతానికి iii). 1963 జనవరిలో 4.5 శాతానికి iv). 1964 సెప్టెంబర్‌లో 5 శాతానికి v). 1965 ఫిబ్రవరిలో 6 శాతానికి పెంచడం జరిగింది. అయితే 1968మార్చిలో ఆర్థిక వ్యవస్థలోని మాంద్య ధోరణులను అరికట్టడానికి, బాంకు రేటును 6 శాతం నుంచి 5 శాతానికి తొలిసారిగా తగ్గించడం జరిగింది. తిరిగి దీన్ని 1971జనవరిలో 6 శాతానికి పెంచారు.

వివిధ రంగాలలో, ప్రత్యేకించి వ్యవసాయరంగంలో ఉత్పత్తినష్టాలు, కొనసాగుతున్న అత్యధిక బడ్జెటరీ లోట్లు, ధరలస్థాయి పెరుగుదలకు కారణాలని రిజర్వు బాంకు భావిస్తోంది. బాంకుల ద్రవ్యత్వంలోని పెరుగుదలతో ఋణ షరతులు సడలింపబడతాయి. అప్పుతీసుకునే వ్యక్తులు బాంకు పరపతిని అత్యధికంగా వినియోగించుకోవడానికి ప్రత్యేకించి నూతన కల్పనలను చేపట్టడానికి ప్రోత్సాహం లభిస్తుంది. పరపతి విస్తరణ ప్రధానంగా ధరలలో ప్రత్యేకించి ముడిపదార్థాల ధరల పెరుగుదలను, చక్కెర లాంటి కొన్ని పరిశ్రమల ఉత్పత్తిలో చెప్పుకోదగిన పెరుగుదలను కలిగిస్తుంది. కేవలం ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావాన్ని కలిగించడానికి భారతీయ రిజర్వుబాంకు తీసుకునే ద్రవ్యపరమైన చర్యలు మాత్రమే సరిపోవు. బాంకు చర్యలను ప్రభుత్వ విధాన చర్యలు కూడా అనుసరిస్తే తప్ప ఈ పని సాధ్యం కాదు. ప్రభుత్వ విధాన చర్యల అవసరాన్ని గుర్తించిన రిజర్వుబాంకు ప్రభుత్వ వ్యయం మీద అధిక నియంత్రణను ప్రభుత్వానికి సూచించింది. బాంకు రేటు పెరుగుదల వ్యవస్థీకృత మార్కెట్లో ఆచరణలో వడ్డీరేట్ల స్వరూపాన్ని పెంచుతుందని గ్రహించాల్సి ఉంటుంది. వివిధ కొరతల సందర్భాలలో ఆర్థిక వ్యవస్థలో ఇన్వెంటరీ నిర్మాణ రూపంలో ఒత్తిడులను ఉత్పన్నం చేస్తున్నట్లు చెప్పున్న ద్రవ్యత్వ వసరుల డిమాండును తగ్గించడం దీని ఉద్దేశంగా పేర్కొనవచ్చు. వడ్డీరేట్ల పెరుగుదల కంటే వేగంగా ధరలు పెరుగుతున్నపుడు ఇన్వెంటరీలను చేపట్టే వ్యాపారస్తులకు వ్యయం భారంకాదు. అందువల్ల సాధారణ ధరల స్థాయిని అదుపులో పెట్టడానికి రిజర్వుబాంకు పెంచిన బాంకు రేటు అదే మార్గంలో విజయాన్ని సాధించలేకపోవచ్చు. ఉత్పత్తి నష్టాలు ప్రత్యేకించి వ్యవసాయ రంగం సప్లయి అవరోధాల విషయంలో రిజర్వుబాంకు తీసుకొన్న చర్యలు నిష్ప్రయోజనమైనవి.

ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యల్ని ప్రవేశపెట్టింది. ఈ దృష్ట్యా రిజర్వుబాంకు 23.7.1974 నుంచి అమల్లోకి వచ్చే విధంగా 7 నుంచి 9 శాతానికి, 1981 జులైలో 9 నుంచి 10 శాతానికి బాంకు రేటును పెంచింది. ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చిన వర్గాల విషయంలో తప్ప షెడ్యూల్డు బాంకుల అడ్వాన్సుల పైన కనిష్ఠ ఋణ రేటును 11 నుంచి 12.5 శాతానికి పెంచింది. నికర ద్రవ్యత్వ నిష్పత్తి 40 శాతం దగ్గరే ఉండగా రిజర్వుబాంకు నుంచి తీసుకొనే అప్పుల మీద విధించదగిన గరిష్ఠరేటు 15 నుంచి 18 శాతానికి పెరిగింది. ఇది ఒక విధంగా బాంకు నుంచి అప్పు తీసుకోవడం వ్యయభారంగా తయారయింది.

## 12.5.2 ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు

ద్రవ్యం మార్కెట్‌లో కేంద్ర బాంకు తన స్వంత చొరవమీద ప్రభుత్వామోదం పొందిన ఇతర సెక్యూరిటీల అమ్మకం, కొనుగోళ్ళను ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు సూచిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో మొత్తం బాంకు పరపతి సప్లయిని నియంత్రణ చేయడానికి కేంద్రబాంకు, వాణిజ్య బాంకులతో పాటు ఆర్థిక మధ్యవర్తులు, పబ్లిక్ కార్పోరేషన్‌లు, పబ్లిక్ ఏజన్సీస్, భీమా కంపెనీలు, పెట్టుబడి ట్రస్టులు, అభివృద్ధి బాంకులు, ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పోరేషన్ లు మొదలైనటువంటి ఇతర సంస్థలు కూడా ఈ వ్యవహారాలలో పాల్గొంటున్నాయి. వాణిజ్య బాంకుల నగదు నిల్వలను ప్రభావితం చేయడం ద్వారా ఈ వ్యవహారాలలో వాణిజ్య బాంకులపరపతి సామర్థ్యాన్ని తగ్గించవచ్చు లేదా పెంచునువచ్చు. కేంద్ర బాంకు, ప్రభుత్వ సెక్యూరిటీలను లేదా ఇతర పబ్లిక్ సెక్యూరిటీలను లేదా బాంకర్ల అంగీకృతులను కొనవచ్చు లేదా అమ్మవచ్చు. సాధారణంగా కేంద్ర బాంకు ప్రైవేట్ సెక్యూరిటీలతో వ్యవహరించదు. స్థిరమైన ధరలస్థాయిని ఆర్థిక కార్యకలాపాన్ని నిర్వహించడానికి కేంద్రబాంకు ఈ వ్యవహారాలు చేపడుతుంది. ద్రవ్యం పరిమాణం, పరపతుల మీద ఈ వ్యవహారాలు ప్రత్యక్ష, తక్షణ ప్రభావాన్ని కలిగి వుంటాయి. ఈ విధమైన పరపతి నియంత్రణ సెక్యూరిటీలకు మంచి మార్కెట్ అస్తిత్వాన్ని కల్పిస్తున్నది. ఎందుకంటే, సెక్యూరిటీలు మొత్తం ద్రవ్య మార్కెట్ లో చాలా ముఖ్యమైన భాగంగా పరిగణిస్తాము.వాణిజ్య బాంకులు కనిష్ఠ నగదు రిజర్వులను నిర్వహిస్తున్నందున, సెక్యూరిటీల అమ్మకం లేదా కొనుగోళ్ళు, వాటి నగదు నిల్వలలోను, పరపతి సృష్టి సామర్థ్యం లోను ఆశించని మార్పులను తీసికొస్తాయని కూడా భావించడం జరిగింది. ఈ వ్యవహారాలేవిధంగా లేదా ఏ పద్ధతిలో జరుగుతాయో తెలుసుకుందాం. ద్రవ్యోల్బణకాలంలో, ఆర్థిక వ్యవస్థలో చలామణిలో ఉన్న కరెన్సీ పరిమాణం, పరపతి పరిమాణం అధికం కావచ్చు. ఈ పరిస్థితిని కేంద్రబాంకు హానికరంగా పరిగణించవచ్చు. స్థిరమైన ధరలస్థాయిని నిర్వహించడానికి కేంద్రబాంకు సెక్యూరిటీలను వాణిజ్యబాంకులకు, ప్రజలకు అమ్ముతుంది. బాంకులు, ప్రైవేటు వ్యక్తులు ఈ సెక్యూరిటీలను కొన్నప్పుడు వాళ్ళు చెల్లింపులను జరుపుతారు. ప్రజలు కేంద్ర బాంకకు చెల్లించడానికి వాణిజ్య బాంకుల నుంచి, తమ డిపాజిట్లను ఉపసంహరించవచ్చు. కేంద్ర బాంకు ఖజానా (Vaults) లోకి ద్రవ్యం చేరుతుంది. వాణిజ్య బాంకుల డిపాజిట్లు తగ్గిపోవడం వల్ల వాటి పరపతి దృష్ట్యా సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యపరపతి పరిమాణాల తగ్గుదల సగటు ధరలస్థాయిని తగ్గించవచ్చు. ఆ విధంగా సెక్యూరిటీల అమ్మకం ద్వారా కేంద్రబాంకు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తున్నది. ప్రతి ద్రవ్యోల్బణకాలల్లో ఆర్థిక వ్యవస్థలో పరపతి విస్తరణ కోసం వాణిజ్య బాంకుల నగదు రిజర్వులను పెంచడానికి కేంద్రబాంకు మార్కెట్ లోని సెక్యూరిటీలను కొనుగోలు చేస్తుంది.

**పరిమితులు**

i). ద్రవ్య మార్కెట్‌లోని ప్రభుత్వ సెక్యూరిటీలను కొనడం లేదా అమ్మడం అనే అలవాటు ప్రజలకు, బాంకులకు లేకపోతే ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

ii). వాణిజ్య బాంకులు, వాటి నగదు రిజర్వుల మార్పుల ననుసరించి అవి పరపతి విస్తరణ కుదింపులను జరపకపోవచ్చు. అనుకూల ఆర్థిక రాజకీయ పరిస్థితుల వల్ల వ్యాపారస్తులు, వర్తకులు సైతం పరపతిని పెట్టుబడులకోసం ఉపయోగించడానికి ముందుకు రాకపోవచ్చు. కాబట్టి పెరిగిన వాణిజ్య బాంకుల నగదు రిజర్వులు బాంకు పరపతి పరిమాణాన్ని పెంచకపోవచ్చు.



BRAOU

iii). ఓపెన్‌మార్కెట్ వ్యవహారాల కారణంగా, వాణిజ్య బాంకులు నగదు రిజర్వుల తగ్గింపుకు సెక్యూరిటీలను అమ్మవచ్చు. అప్పుడు వాటి నగదు రిజర్వుల స్థితి చెప్పుకోదగినంతగామారకపోవచ్చు. కొన్ని సందర్భాలలో వాణిజ్యబాంకులు తమ పరపతి సృష్టి సామార్థ్యాన్ని నిర్వహించడానికి బిల్లులను కేంద్ర బాంకులో రీడిస్కౌంటు చేయవచ్చు. అట్లాంటి సందర్భంలో కేంద్ర బాంకు ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు అంత సమర్థవంతంగా ఉండకపోవచ్చు.

iv). కేంద్రబాంకు సెక్యూరిటీలను అమ్మేటప్పుడు వాణిజ్యబాంకులు, ప్రజలు సెక్యూరిటీలను కొనకపోతే, వాణిజ్య బాంకుల నగదు రిజర్వులను, పరపతి సృష్టి సామార్థ్యాన్ని తగ్గించడం కేంద్రబాంకుకు చాలా కష్టమవుతుంది.

v). వాణిజ్యబాంకులు చాలా పెద్ద మొత్తాల్లో నగదు నిల్వలను కలిగి ఉంటే, కేంద్ర బాంకు నుంచి సెక్యూరిటీలను కొన్న తరవాత కూడా వాటికి ఇంకా పరపతి విస్తరణకు చాలినంత రిజర్వు ఉండవచ్చు.

vi). ద్రవ్యరాశిలో మార్పులు, చెలామణిలో వున పరపతుల మధ్య సన్నిహిత సంబంధం ఉంటే తప్ప స్థిరమైన ధరల స్థాయిని నిర్వహించడంలో ఓపెన్‌మార్కెట్ వ్యవహారాలు విజయవంతంకావు. ఆచరణలోని అట్లాంటి సంబంధం ఆరెంటి మధ్యలేదని మనకు తెలుసు. చెలామణిలో వున్న ద్రవ్యరాశి మార్పులో సంబంధం లేకుండానే వాణిజ్యబాంకులు, వ్యాపార వర్తక అవసరాల ప్రకారం తమ పరపతిని విస్తరించడమో, కుదించడమో చేయవచ్చు. ద్రవ్య చెలామణి వేగం స్థిరంగా వుంటే తప్ప ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు సార్థకం కాకపోవచ్చు.

ఈ పరిమితులున్నప్పటికీ, ఓపెన్ మార్కెట్ వ్యవహారాలకు ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరపతి పరిమాణం, వడ్డీరేట్లు, సెక్యూరిటీల ధరలమీద ప్రత్యక్ష, తక్షణ ప్రభావం ఉన్నందువల్ల వాటిని బాంకు రేటు విధానం కంటే ఎక్కువ సార్థకమైనవని పరిగణిస్తున్నారు.

## భారతదేశంలో ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు

వాస్తవానికి భారతదేశంలో ఓపెన్‌మార్కెట్ వ్యవహారాలు ఎప్పుడూ పరపతి విధానానికి పూర్తి హంగులు గల సాధనాలుగా రూపొందలేదు. ఎంపిక చేసిన పరపతి నియంత్రణల వంటి ఇతర ద్రవ్యపర చర్యల ద్వారానేఎక్కువగా పరపతిని కుదించడం జరిగింది. ఓపెన్ మార్కెట్ వ్యవహారాల లక్ష్యం ఎక్కువగా కింది **విషయాలలో** స్తంభించిపోయింది. i). అప్పు తీసుకొనే వ్యవహారాలలో ప్రభుత్వానికి సహాయపడడం. **ii).** సెక్యూరిటీల మార్కెట్లలో క్రమబద్ధమైన నియమాలను నిర్వహించడం. iii). పరపతి లభ్యత, వ్యయాలను ప్రభావితం చేయడానికి బదులుగా వాణిజ్య బాంకులు కాలిక ఒత్తిడులను అధిగమించడంలో వాటికి సహాయపడడం. అయితే బాంకు ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు ద్రవ్య విధాన మార్గంలోనే ఉన్నాయని చెప్పుకోవాలి.

రెండో ప్రపంచయుద్ధానికి ముందు, ఓపెన్ మార్కెట్ వ్యవహారాల పరిధి చాలా తక్కువగా ఉండేది. యుద్ధం తరువాత సంవత్సరాలలో పని ఒత్తిడి కాలాల్లో ఆర్థిక సహాయాన్నందించే కార్యకలాపాలను నిర్వహించడానికి బాంకులకు అదనపు నగదు రిజర్వులను సమకూర్చే విషయంలో రిజర్వుబాంక్ ఓపెన్‌మార్కెట్ వ్యవహారాలను వుపయోగించగల్గింది. ప్రత్యేకించి కొరియన్ యుద్ధం తరువాత ద్రవ్యోల్బణ పరిస్థితికి దారితీసినాయి. 1950-51 పని ఒత్తిడి కాలంలో అనుచిత రీతిన పెద్దతరహా పరపతి విస్తరణను గమనించడం జరిగింది. అందువల్ల 1951 నవంబర్‌లో బాంకురేటును పెంచడంతోపాటు రిజర్వుబాంకు ఓపెన్‌మార్కెట్ విధానంలో మార్పును ప్రకటించింది. ఈ మార్పు దృష్ట్యా ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప షెడ్యూల్డ్ బాంకుల కాలిక **అవసరాల నిమిత్తం** ప్రభుత్వ సెక్యూరిటీలను కొనడం, సెక్యూరిటీలమీద బాంకు రేటుకు ఋణాలను, అడ్వాన్సులను ఇవ్వడానికి సిద్ధపడడం చేయదు కాని, బాంకురేటు ప్రకారం ఈ సెక్యూరిటీల ఆధారంగా ఋణాలు, అడ్వాన్సులు ఇవ్వడానికి సిద్ధంగా వుంటుంది. 1951 నుంచి బాంకు వ్యవహారాలు పూర్తిగా కొనుగోలు, అమ్మకం నుంచి ప్రత్యేకించినట్లు; ఒక సెక్యూరిటీ అమ్మకం మీద మరొక సెక్యూరిటీ కొనుగోలు

చేసినవిగా వున్నాయి. ఈ విధంగా లభించిన మద్దతు ఇంచుమించు విచక్షణాపూర్వక స్వభావం, తాత్కాలిక వ్యవధిని కలిగి వుంది. గడచిన సంవత్సరాలతో పోల్చినపుడు బాంకు ఓపెన్‌మార్కెట్ వ్యవహారాల తరహాలో ఈ విధానం చెప్పుకోదగిన క్షీణతకు కారణమైంది. 1957 మధ్యకాలంనుంచి సెక్యూరిటీల అమ్మకాలకు ప్రాముఖ్యాన్నివ్వడం జరిగింది. 1964-65 నుంచి 1968 – 69 వరకు ఈ విధానం ఎక్కువగా ప్రకటితమైంది. రూ.320 కోట్ల వరకు నికర అమ్మకాలు ఈ కాలంలో జరిగినాయి. సెక్యూరిటీల కొనుగోలు, అమ్మకాలను మించి పోవడానికి దారి నేర్పరిచింది. క్లుప్తంగా చెప్పాలంటే సాధారణ ద్రవ్యవిధానానికి సహాయకంగా రిజర్వుబాంకు ఓపెన్‌మార్కెట్ విధానం 1951 నుంచి బాగా విజయవంతమైంది.

### 12.5.3 చర నగదు రిజర్వు నిష్పత్తి

వాణిజ్య బాంకులు కేంద్ర బాంకు దగ్గర వుంచే నగదు డిపాజిట్ల మీది శాతాన్ని రిజర్వు నిష్పత్తి అంటారు. వాణిజ్య బాంకులు చట్టం ద్వారా కానీ, ఆచారం ద్వారా కాని ఈ కనిష్ట రిజర్వును వుంచడానికి నిర్బంధిస్తారు. ఇంగ్లండులో వాణిజ్యబాంకులు తమ మొత్తం డిపాజిట్లలో మూడు శాతాన్ని ఆచారంగా బాంక్ ఆఫ్ ఇంగ్లండు దగ్గర ఉంచుతారు. భారతదేశంలో వాణిజ్య బాంకు తమ మొత్తం డిపాజిట్లలో మూడు శాతాన్ని శాసనపరంగా రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా దగ్గర ఉంచుతాయి. దేశంలోని ఆర్థిక పరిస్థితి ఆధారంగా కేంద్రబాంకు ఈ నిష్పత్తిని మారుస్తుంది. భారతదేశంలో ఈ కనిష్ఠ రిజర్వు నిష్పత్తిని 3 శాతం నుంచి 15 శాతం వరకు పెంచవచ్చు. నగదు రిజర్వు నిష్పత్తిని పెంచడంవల్ల వాణిజ్య బాంకుల నగదు రిజర్వులు ప్రత్యక్షంగా తగ్గిపోతాయి. కాబట్టి వాటి పరపతి సృష్టి సామర్థ్యం తగ్గించబడుతుంది. ఈ పద్ధతిని ద్రవ్యోల్బణ సమయంలో వాడుతారు. ప్రతి ద్రవ్యోల్బణ కాలాల్లో వాణిజ్య బాంకుల పరపతి విస్తరణ కనువుగా కేంద్రబాంకు ఈ నిష్పత్తిని తగ్గిస్తుంది.

**పరిమితులు**

i). రిజర్వు నిష్పత్తిని పెంచినప్పుడు, వాణిజ్య బాంకులు తమ పరపతి పరిమాణాన్ని కుదించకుండా తక్కువ నగదు రిజర్వులతోనే పనిచేయడానికి సిద్ధపడితే, ఈ పద్ధతి అంత ఫలప్రదం కాకపోవచ్చు. అంతేగాకుండా వాణిజ్య బాంకులు అధికమైన నగదునిల్వలను కలిగిఉంటే, రిజర్వు నిష్పత్తిలో ఏర్పడిన కొద్దిపాటి పెరుగుదల వాటి పరపతి సృష్టిపరిమాణ సామర్థ్యాన్ని అధికంగా తగ్గించలేకపోవచ్చు. మాంద్యకాలాల్లో కేంద్రబాంకు నగదు రిజర్వు నిష్పత్తిని తగ్గించినా కూడా బాంకు నిధులకు డిమాండ్ లేకపోయినట్లయితే వాణిజ్య బాంకులు పరపతిని విస్తరింపలేకపోవచ్చు.

ii). ఈ రిజర్వు నిష్పత్తిని అన్ని బాంకులకు సమానంగా వర్తింపచేయడం వల్ల, రిజర్వు నిష్పత్తి పెరిగినప్పుడల్లా తగ్గిపోయిన నగదు నిల్వలతో నిర్వహించడం చిన్న బాంకులకు కష్టమవుతుంది.

iii). కేంద్ర బాంకులు రిజర్వు నిష్పత్తిని పెంచినప్పుడు వాణిజ్య బాంకులు వాటి సెక్యూరిటీలను అమ్మివేయవచ్చు. పెద్ద మొత్తంలో ఈ సెక్యూరిటీలను అమ్మినప్పుడు వాటి ధరలు పడిపోవచ్చు. వడ్డీ రేట్లు పెరగ వచ్చు.

iv). కేంద్ర బాంకు అకస్మాత్తుగా రిజర్వు నిష్పత్తిని మార్చడం వల్ల ఈ పద్ధతి అనిశ్చితత్వాన్ని సృష్టించే అవకాశం ఎంతైనా ఉంది. ఊహించని రిజర్వు నిష్పత్తి మార్పులనుభర్తీచేయడానికి వాణిజ్యబాంకులు అనుపయోగమైన నగదు నిల్వలలను తమ దగ్గర ఉంచుకోవలసి వస్తుంది. ఆ విధంగా బాంకుల వనరుల్లో కొంత భాగం అనుపయోగంగా మిగిలి పోతాయి. కేంద్రబాంకు దగ్గర ఉంచిన రిజర్వుల మీద వాణిజ్య బాంకులు ఎట్లాంటి వడ్డీని పొందక పోవడం వల్ల , వాటిమీద ఈ పద్ధతి గొప్ప ఆర్థిక పరమైన భారాన్ని ఉంచుతుందని చెప్పవచ్చు.

**భారతదేశంలో చర నగదు రిజర్వ్ నిష్పత్తి**

రిజర్వు బాంకు, శాసనాత్మక నగదు రిజర్వును పెంచే అధికారాన్ని 1973వ సంవత్సరంలో రెండు

దశలలో వినియోగించింది. 1973 జూన్‌లో 3 నుంచి 5 శాతానికి, 1973 సెప్టెంబరులో 5 నుంచి 7 శాతానికి ఈ రిజర్వును పెంచింది. సమిష్టి, సప్లయ్, డిమాండ్ల మధ్య ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న అసమతౌల్యాన్ని, అప్పు తీసుకొనే వ్యక్తులు బాంకు పరపతిని అత్యధికంగా వాడడానికి దారితీసే బాంకుల ద్రవ్యత్వంలో విపరీతమైన పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని పరపతి అదుపు సాధనంగా ఈ చర్యలను ప్రవేశపెట్టడం జరిగింది. శాసనాత్మక నగదు రిజర్వు డిపాజిటులో పెరిగే ప్రతి శాతం పాయింట్‌కు రూ.100 కోట్ల మొత్తం రిజర్వు బాంకు దగ్గర నిలిచిపోయి పరపతి సృష్టికి లభ్యంకాదని అంచనా వేయడం జరిగింది. 1973లో రిజర్వు డిపాజిట్‌లో పెరిగిన నాలుగు శాతం బిందువు (పాయింట్)లో రూ.430 కోట్ల రూపాయలను పరపతి మంజూరు ప్రయోజనం నుంచి నిరోధించడం జరిగింది.

1974లో రిజర్వుబాంకు శాసనాత్మక నగదు రిజర్వు నిష్పత్తిని మూడు సార్లు తగ్గించింది. జూన్ 28న 7 నుంచి 5 శాతానికి, డిసెంబరు 14న 4.5 శాతానికి, డిసెంబరు 28న 4 శాతానికి తగ్గించింది. పని ఒత్తిడికాలంలో ఆవశ్యక అవసరాలను తీర్చడంలో బాంకులకు సామర్థ్యాన్ని కల్పించడానికి, డిపాజిట్ల పెరుగుదల ధోరణులను, అంచనావేసిన మొత్తం పరపతి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వు నిష్పత్తిని తగ్గించవలసిన అవసరం ఏర్పడింది. తిరిగి 1976లో పెరుగుతున్న దరలను అదుపులో పెట్టడానికి, వాణిజ్య బాంకుల పరపతి విస్తరణను క్రమబద్ధం చేయడానికి సెప్టెంబర్ 4 నుండి 5 శాతానికి, నవంబరు 13 నుండి 6 శాతానికి శాసనాత్మక రిజర్వును పెంచడం జరిగింది. దీన్ని దశలవారీగా 1981లో 7.75 శాతానికి పెంచడం జరిగింది. తిరిగి 1982 జూన్ 11 నుంచి 7 శాతానికి తగ్గించడం జరిగింది.

అదనపు నగదు రిజర్వులను విధించే అధికారాన్ని రిజర్వు బాంకు 1960లో మొట్టమొదట వినియోగించింది. తర్వాత జనవరి 14 నుండి ప్రతి బాంకు తన అదనపు డిపాజిట్లలో 10 శాతానికి సమానమైన అదనపు శాసనాత్మక రిజర్వును ఉంచాలని బాంకులను 1977లో నిర్దేశించినపుడు మాత్రమే ఈ అధికారాన్ని ఉపయోగించడం కన్పిస్తుంది. ఆ తర్వాత బాంకులు రిజర్వు బాంకు దగ్గర రూపాయలలో డిపాజిటు చేయవలసి వచ్చింది. 1978 జూన్ 1 తరువాత నాన్-రెసిడెంట్ (విదేశీ) రూపాయి ఖాతాలు, విదేశీ కరెన్సీ (నాన్-రెసిడెంట) ఖాతాల పథకం కింద అవి నికర సమిష్టి మొత్తంలో 50 శాతాన్ని పొందాయి. విదేశాల నుంచి దేశంలోకి ప్రవహించే వనరులకు సంబంధించిన ద్రవ్య సప్లయి పై ప్రభావాన్ని తటస్థ పరచడానికి ఈ ప్రోత్సాహానివ్వడం జరిగింది. దీన్ని 1979 జూన్‌లో వెనక్కి తీసుకోవడం జరిగింది. డిపాజిట్ల మీద చెల్లించిన వడ్డీ రేట్లను 1978 జూన్ 1 నుంచి 6.5 శాతానికి పెంచడం జరిగింది.

శాసనాత్మక రిజర్వుతోపాటు వాణిజ్య బాంకులు తమ డిమాండు, టైం లయబిలిటీలలో 25 శాతానికి తక్కువ గాని మొత్తాలలో ద్రవ్యత్వపు ఆస్తులను రిజర్వు బాంకు దగ్గర ఉంచాలని రిజర్వు బాంకు కోరవచ్చు. ఒకవైపు పరపతి మంజూరుకు బాంకుల సామర్థ్యాన్ని పరిమితం చేయడానికి, మరొక వైపు బాంకుల ద్రవ్యత్వపు స్థితిని మెరుగుపరచడానికి ఈ చర్య ఉద్దేశించబడింది. పరపతి నియంత్రణ సాధనంగా ఈ కనిష్ఠ ద్రవ్యత్వపు నిష్పత్తిని వరసగా దశల వారీగా పెంచడం జరిగింది. 1970లో 25 శాతం ఉండేది. 1972 నవంబరులో 30 శాతానికి డిసెంబరు 1973 నుంచి 32 శాతానికి దీన్ని పెంచడం జరిగింది. మళ్ళీ 33 శాతానికి, ఆ తరువాత 1978 డిసెంబర్ 1 నుంచి 34 శాతానికి పెంచడం జరిగింది. ద్రవ్యత్వపు నిష్పత్తిలో పెరుగుదల కారణంగా బాంకుల పరపతి విస్తరణ సామర్థ్యం చాలా వరకు తగ్గిపోయింది.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – 2

1. బాంకు రేటు అనగా నేమి?
2. ఓపెన్ మార్కెటు వ్యవహారాలను విశ్లేషించుము.
3. నగదు రిజర్వ్ నిష్పత్తి అనగా నేమి?

## 12.6 గుణాత్మక పరపతి నియంత్రణ

### 12.6.1 నైతికోద్బోధం

ఉద్బోధం అంటే ప్రోద్బలం చేయడం. ఈ చర్య కింద కేంద్ర బాంకు సాధారణ ద్రవ్యవిధానాన్ని అనుసరించవలసిందిగా వాణిజ్య బాంకులను ప్రోద్బలం చేస్తుంది ద్రవ్యోల్బణ కాలంలో కేంద్ర బాంకు పరపతి ఆవశ్యకమైన ఉత్పాదక ప్రయోజనాలకు మాత్రమే పరిమితం చేయమని వాణిజ్యబాంకులను ప్రోద్బలం చేయవచ్చు. వాణిజ్య బాంకులు ఇంకా ఎక్కువ సౌకర్యం కలిగించడం కోసం అభ్యర్థించకుండా ఉండటానికి కేంద్రబాంకు నైతిక ప్రభావాన్ని ఉపయోగించవచ్చు. స్పెక్యులేటివ్ ఉద్దేశాలకు పరపతిని విస్తరించవద్దని వాణిజ్య బాంకులను కేంద్రబాంకు అభ్యర్థించవచ్చు. ఈ పద్ధతి వెనక చట్టపరమైన మంజూరు లేకపోయినా ఇది నిషేధాధికారాలను కలిగి ఉంటుంది. బాంక్ ఆఫ్ ఇంగ్లండ్, రిజర్వు బాంకు ఆఫ్ ఇండియాలు అనేక కేంద్ర బాంకులతో కలిపి ఈ పద్ధతిని విజయవంతంగా ఉపయోగించినాయి. ఈ పద్ధతి విజయంగానీ, పరాజయం గానీ ప్రధానంగా కేంద్రబాంకు, బాంకింగ్ వ్యవస్థల మధ్య వున్న సహకారస్థాయి మీద ఆధారపడి వుంటుంది.

### 12.6.2 ప్రత్యక్ష చర్య

కేంద్రబాంకు ప్రకటించిన విధానంలో అనురూపతలో వాణిజ్యబాంకులు పనిచేయనప్పుడు, కేంద్ర బాంకులు, వాణిజ్య బాంకుల మీద ప్రత్యక్ష చర్య తీసుకోవచ్చు. ఈ ప్రత్యక్ష చర్య తప్పులు చేస్తున్న బాంకులకు ఆర్థిక వసతిని సమకూర్చడానికి కేంద్రబాంకులు నిరాకరించే రూపంలో వుండవచ్చు. నిర్ధారించిన నియమాలను అనుసరించని బాంకులను బాంకురేటుతో రీడిస్కౌంట్‌ను సమకూర్చడానికి కేంద్రబాంకు నిరాకరించవచ్చు. ఇది పెనాల్టీ వడ్డీ రేటును కూడా విధించవచ్చు. వాణిజ్య బాంకు అవసరమైన నగదు రిజర్వులను లేదా ద్రవ్యతను నిర్వహించకపోతే అట్లాంటి దోషయుక్తమైన బాంకుకు ఆర్థిక సహాయాన్ని విస్తరిండానికి కేంద్ర బాంకు నిరాకరించవచ్చు. ప్రత్యక్ష చర్య కొంతవరకు బలప్రయోగాన్ని లేదా శక్తిని కలిగి ఉంటుంది. కాబట్టి ఇది వాణిజ్య బాంకుల మీద ప్రతికూల మానసిక సంబంధాలను కలిగించవచ్చు.దీన్ని ఎక్కువ బాంకులపై ఉపయోగిస్తే, ఇది బాంకింగ్ వ్యవస్థలో సద్భావ పూర్వక మైన, ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టవచ్చు.

### 12.6.3 పరపతి రేషనింగ్

కేంద్రబాంకు ఋణాలు, బయానాల మీద గరిష్ఠ పరిమితిని నిర్ణయించే పద్ధతి పరపతి రేషనింగ్. ఇది భిన్న రూపాల్లో ఉండవచ్చు. ఆర్థిక వ్యవస్థకు పరపతి మొత్తం మీద సీలింగ్ పరపతిని నిర్ణయించవచ్చు లేదా ఏదైన స్వతంత్ర బాంకుకు రీ డిస్కౌంట్ చేసే మార్గంద్వారా ఇచ్చే పరపతి మొత్తం మీద సీలింగ్ పరిమితిని విధించవచ్చు. ఒక ప్రత్యేక రంగానికి ఇచ్చే నిర్ణీత పరపతి రకం మీద లేక రంగానికి ఇచ్చే పరపతి మొత్తానికి కేంద్ర బాంకు గరిష్ఠ పరిమితులను నిర్ణయించవచ్చు. కేంద్రబాంకు దానికి అనుబంధంగా ఉన్న అన్ని బాంకులకు వాటి ఆర్థిక వసతి మీద కూడా గరిష్ఠ పరిమితులను నిర్ణయించవచ్చు. మొత్తం ఆర్థిక వ్యవస్థకు పరపతి మొత్తం మీద గరిష్ట పరిమితిని నిర్ణయిస్తే అది పరిమాణాత్మక చర్య. ఒక నిర్ణీత ప్రయోజనానికి లేదా రంగానికి ఈ పరిమితి నిర్ణయిస్తే అది గుణాత్మక చర్య. వాణిజ్య బాంకులు వాటి ఆర్థిక వసతి డిమాండ్ వాటి సప్లయ్‌ని అధిగమించినప్పుడు పరపతి రేషనింగ్ ప్రశ్న తలెత్తుతుంది. వాణిజ్య బాంకులు మిగులు నగదు నిల్వలు కలిగి ఉన్నప్పుడు, వాటికి ఆర్థిక సహాయం అవసరం లేకపోవచ్చు. కాబట్టి రేషనింగ్ అవసరం ఉండదు. అయితే బాంకులు వాస్తవంగా కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రత్యేక పరిమితి కంటే మించిన ఆర్థిక సహాయం అవసరమైనప్పుడు, కేంద్ర బాంకు అంతిమ ఋణదాతగా వాణిజ్య బాంకులను ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం సమయంలో వాటి అభ్యర్థనలకు పురస్కరించుకొని మెలగవలసి ఉంటుంది.

### 12.6.4 మార్జిన్ అవసరాలు

ఋణం విలువ, అప్పు తీసుకొనేవాళ్ళు ఇవ్వజూపిన సెక్యూరిటీల మార్కెట్ విలువల మధ్య తేడా

మార్జిన్. వాణిజ్య బాంకులు అప్పు తీసుకొనేవాళ్ళు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల పూర్తి విలువకు ఋణాన్ని ఇవ్వవు. వాణిజ్య బాంకు సెక్యూరిటీ విలువలో కొంత శాతాన్ని మాత్రమే ఋణంగా మంజూరు చేయవచ్చు. ఈ ఋణ శాతాని మార్జిన్ నిర్ణయిస్తుంది. ఉదాహరణకు మార్జిన్ 40%గా నిర్ణయింపబడితే సెక్యూరిటీ విలువలో 60% వరకు మాత్రమే ఋణం మంజూరవుతుంది. ద్రవ్యోల్బణ కాలాల్లో స్పెక్యులేటివ్ కార్యకలాపాల కోసం పరపతిని నిరుత్సాహపరచటానికి కేంద్ర బాంకు ఈ 'మార్జిన్‌ను పెంచవచ్చు. ఈ పద్ధతి పరపతి స్పెక్యులేటివ్ కార్యకలాపాలనుంచి ఉత్పాదక పెట్టుబడుల్లోకి మళ్ళించడంలో సహాయపడుతున్నది. మనదేశంలో ఆహారధాన్యాలు, నూనెగింజలు, పంచదార మొదలైన అత్యవసర వస్తువుల దొంగ వ్యాపారం, అక్రమ నిల్వల కార్యకలాపాలను అదుపులో ఉంచడానికి రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా అప్పుడప్పుడూ ఈ పద్ధతిని అవలంబిస్తూ ఉంది.

### 12.6.5 వినియోగదారుల పరపతి రెగ్యులేషన్

పశ్చిమ దేశాల్లో టెలివిజన్, రిఫ్రిజిరేటర్లు, మోటారు వాహనాలవంటి అనశ్వర వినియోగ వస్తువులను వాయిదా పరపతి పద్ధతి మీద కొనడం జరుగుతుంది. అనశ్వర వినియోగ వస్తువుల విలువలో కొంత నిష్పత్తిని వినియోగదారు చెల్లిస్తాడు. మిగిలిన మొత్తాన్ని బాంకులు ఫైనాన్సు చేస్తాయి. ఈ మొత్తాన్ని వినియోగదారు వాయిదాల్లో బాంకుకు తిరిగి చెల్లిస్తాడు. అనశ్వర వినియోగవస్తువులకు ఎద్దడి ఏర్పడినప్పుడు బాంకులు పరపతి నియమాలను కఠినం చేస్తాయి. వస్తువులు పుష్కలంగా లభ్యమవుతున్నప్పుడు బాంకులు తమ వాయిదా పరపతి పథకాలను సులభతరం చేస్తాయి. ఆ విధంగా వాణిజ్య బాంకులు ఆర్థిక కార్యకలాపాల్లో హెచ్చుతగ్గులను తొలగించడానికి, స్థిరమైన ధరలను నిర్వహించడానికి, అనశ్వర వినియోగ వస్తువుల కొనుగోలు కోసం వినియోగ పరపతి మొత్తాన్ని నియంత్రణ చేస్తున్నాయి. ఈ పద్ధతిని మొట్టమొదట U.S.A., లో ఫెడరల్ రిజర్వు సిస్టమ్, 1941లో అవలంబించింది. తరువాత అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందని దేశాలు చాలావరకు అవలంబించాయి.

### 12.6.6 ప్రచారం

బాంకింగ్ వ్యవస్థ పనికి సంబంధించిన ప్రచారం, అనారోగ్యకరమైన పద్ధతుల తొలగింపుకు ప్రయత్నిస్తున్నది. ప్రచారం ద్వారా బాంకులు తమ బాంకింగ్ విధానంలో తాము చేయవలసిన చేయకూడని పనులను గురించి తెలుసుకోవచ్చు. పరపతికి సంబంధించిన వార వివరణ నివేదికలు, నెలవారీ సమీక్షలు, బాంకింగ్ వ్యవస్థ పనితీరు, వాణిజ్య బాంకుల పరపతి విధానాల్లో ఏకరూపత తీసికొని రావడానికి మంచి సమాచారాన్ని సమకూరుస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ పద్ధతి బాగా విజయవంతంగా ఉపయోగించబడింది. అభివృద్ధి చెందని దేశాల్లో నిరక్షరాస్యత ఎక్కువ కావడం వల్ల సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు.

## 12.7 ఎంపిక చేసిన పరపతి నియంత్రణల పరిమితులు

i). వాణిజ్య బాంకులు సృష్టించిన పరపతిని ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు ప్రభావితం చేస్తున్నాయి. అయితే ఆర్థిక వ్యవస్థలో అసంఖ్యాకమైన బాంకింగ్ కాని ఆర్థిక సంస్థలు, వడ్డీ వ్యాపారులు, దేశీయ బాంకర్లు మొదలగువాళ్లు చెప్పుకోదగిన మొత్తాల్లో పరపతిని సృష్టిస్తున్నారు. ఇది కేంద్రబాంకు విధానాల పరిధిలోకి రాదు కాబట్టి ఈ చర్యల ద్వారా ద్రవ్య విధానంలో ఆశించిన లక్ష్యాలు సిద్ధించకపోవచ్చు.

ii). ఎంపిక చేసిన పరపతి నియంత్రణల లక్ష్యం అనుత్పాదక పరపతిని నిరుత్సాహపరచడం, అయితే వాణిజ్య బాంకులు తాము మంజూరు చేసిన ఋణాలు ఉత్పాదక ప్రయోజనాలకే ఉపయోగపడినాయని ఖచ్చితంగా చెప్పలేకపోవచ్చు.

iii). ఈ విధానంలో సంయుక్త పరపతి మీద ఆంక్షలు లేవు. కాబట్టి సంపూర్ణ ఋణాలను పొందడం ద్వారా అప్పు తీసుకునే వాళ్లు మార్జిన్ అవసరాలను పక్కకు పెట్టవచ్చు.

iv). మార్కెట్‌లో వస్తువుల ఎద్దడి ప్రధానకారణంగా ధరలు పెరిగినట్లైతే ధరల పెరుగుదల సరికట్టేందుకు ఈ చర్యలు అంతగా ఉపయోగపడక పోవచ్చు.

v). వాణిజ్య బాంకులు అధిక పరపతిని సృష్టించినపుడే నియంత్రణలు కార్యాచరణలోకి వస్తాయి. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో చాలినంత హానిజరిగిన తరువాతనే ఈ చర్యలు తీసుకోబడవచ్చు.

vi). బాంకింగ్ వ్యవస్థ తోడుగా, యూనిట్ బాంకింగ్ వ్యవస్థలో ఈ చర్యలు సార్థకం కాకపోవచ్చు.

vii). రాజకీయ విచక్షణల మీద ప్రభుత్వం జోక్యం లేనప్పుడే ఎంపిక చేసిన పరపతి నియంత్రణ విజయవంతంగా ఉపయోగపడ్తుంది. చాలాసార్లు ప్రభుత్వ విధానలకు లోబడి కేంద్రబాంకు విధానాలను తయారు చేయడం మనం చూస్తూనే ఉన్నాం.

## 12.8 భారతదేశంలో గుణాత్మక పరపతిని నియంత్రణ పద్ధతులు

పరిమాణాత్మక పరపతి నియంత్రణ పద్ధతులతోపాటు, సున్నితం, సప్లై కొరతగా ఉండే కొన్ని వస్తువుల విషయంలో రిజర్వుబాంకు ఎంపిక చేసిన పరపతి నియంత్రణలను నిర్వహిస్తూ ఉన్నది. కావున వస్తువులను దాచి ఉంచడానికి బాంకు ఆర్థిక సహాయాన్ని ఉపయోగించడాన్ని నిరుత్సాహపరచడానికి, ఆ వస్తువుల ధరలలో పెరుగుదలను అరికట్టడానికి ఈ చర్యలను అమల్లోకి తేవడం జరిగింది. రెండో పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నుంచి ధరల ధోరణుల్లో విభిన్న ధోరణులు కన్పిస్తాయి. ధరలలో పెరుగుదలకు, ఉత్పత్తి, సప్లయిలలో తరుగుదల వినియోగ విధానంలో మార్పుల కారణంగా డిమాండ్‌లో ఏర్పడిన పెరుగుదల, ద్రవ్య సప్లయ్‌లో పెరుగుదల , వ్యవసాయదారులు, మధ్యవర్తులు చేసిన స్టాకుల దాచివేత వంటి ఎన్నో అంశాలకు ఆరోపణలు కన్పిస్తాయి. ప్రభుత్వ ద్రవ్యసప్లయ్, బాంకు పరపతి 1966నుంచి ఊర్ధ్వ గమనాన్ని ప్రదర్శిస్తున్నాయి. ధరలపైన త్వరితగతిన క్షీణిస్తున్న పరిస్థితిని దృష్టిలో వుంచుకొనిరిజర్వు బాంకు ఎంపిక చేసిన పరపతి నియంత్రణ చర్యలను ప్రయోగించడం ప్రారంభించింది. ప్రణాళికా సంఘం "ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో కేంద్ర బాంకింగ్, బాంకు పరపతి ప్రవాహానికి కొంతమేరకు వ్యతిరేక క్రమబద్ధతకు మొత్తం పరపతి సప్లయ్‌కి సంబంధించిన నిబంధనకు మాత్రమే పరిమితమై వుంటుంది. ఇది ప్రత్యక్షమైన, క్రియాశీల పాత్రను చేపట్టాల్సి వుంటుంది. మొదటిది, దేశం మొత్తం మీద పెట్టుబడి పెట్టే అభివృద్ధి కార్యకలాపాలకు అవసరమైన యంత్రాంగాన్ని సృష్టించడం. సృష్టించడానికి సహాయపడడం. రెండోది అభ్యమవుతున్న విత్తాన్ని వుద్దేశించిన మార్గాలలో ప్రవహించడాన్ని రుజువు పరుచుకోవడం" అని గమనించింది.

కింద పొదుపరచిన రిజర్వుబాంకు ఆదేశాలు కొన్నింటికి లేదా అన్నింటికి వర్తించవచ్చు.

i). అడ్వాన్సులు ఇచ్చినా, ఇవ్వకపోయినా ప్రయోజనాలు

ii). రక్షణ గల అడ్వాన్సుల విషయంలో నిర్వహించవలసిన మార్జిన్‌లు.

iii). ఏదైనా కంపెనీకి, సంస్థకు, వ్యక్తికి వచ్చిన అడ్వాన్సుల గరిష్ఠ మొత్తం.

iv). ఏదైనా ఒక కంపెనీ, సంస్థ మొదలైన వాటి తరపున బాంకింగ్ కంపెనీ గ్యారంటీల గరిష్ఠ మొత్తం.

v). అడ్వాన్సులు, ఇతర ఆర్థిక వసతుల వడ్డీ రేటు నియమ నిబంధనలు.

ఆహారధాన్యాలు, వనస్పతి, పత్తి, నూలు, పంచదార, నూనెగింజలు వంటి అత్యవసర వస్తువుల విషయంలో ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు ప్రస్తుతం అమల్లో ఉంది. ఎంపిక చేసిన పరపతి నియంత్రణల కార్యచట్రంలో కింది విషయాలుంటాయి. i). నిర్దిష్ట సెక్యూరిటీల మీద అప్పు ఇచ్చే కనిష్ఠ మార్జిన్లను నిర్ణయించడం. ii). కొన్ని రకాల అడ్వాన్సుల మీద విచక్షణాత్మక వడ్డీ రేట్లను స్పష్టంగా నిర్ణయించడం, iii). కొన్నిప్రయోజనాల నిమిత్తం పరపతిమొత్తం మీద గరిష్ఠ పరిమితులను నిర్ణయించడం. ఈ మెళకువలన్నింటినీ మన దేశంలో అవలంబించడం జరుగుతుంది.



BRAOU

ఎంపిక చేసిన నియంత్రణ చర్యలను 1956 నవంబర్ 17న మొదటిసారిగా ప్రవేశపెట్టారు. బియ్యం, వడ్లు వంటి వాటిమీద ఇచ్చే ఋణాల సందర్భంలో అమల్లో వున్న మార్జిన్లను ఆ వస్తువుల విలువలో 10 శాతానికి తక్కువ కాకుండా పెంచడం కోసం షెడ్యూల్డు బాంకులకు రిజర్వుబాంకు నిర్దేశించటం ద్వారా ప్రవేశపెట్టారు. తరువాత అన్ని రకాల ఆహార ధాన్యాలు, పప్పులు , పంచదార, పత్తి ఈ చర్యల పరిధిలోకి రాగలిగాయి. 1963 మార్చిలో స్టాక్ ఎక్స్చేంజీల విజృంభణకు విరుగుడు దృష్టితో ఈక్విటీ వాటాల మీది అడ్వాన్సుల విషయములో 50 శాతం కనిష్ఠ మార్జిన్‌ను నిర్ణయించడం జరిగింది. 1965 నవంబర్ లో రిజర్వుబాంకు పరపతి ఆథరైజేషన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద బాంకులుఏదైన ఒకే ఒక పార్టీకి రూ.1 కోటి, అంతకంటే ఎక్కువ మొత్తాన్ని అడ్వాన్సుగా మంజూరు చేసే ముందు రిజర్వుబాంకు అధికార పత్రాన్ని పొందాల్సి ఉంటుంది.

1970 జనవరి నుంచి జాతీయ బాంకులు రిజర్వుబాంకు పూర్వామోదాన్ని పొందాల్సిన అంశాల్ని కొన్నిటిని ఈ క్రింద ఇవ్వడం జరిగింది.

1. జాయింట్ స్టాక్ కంపెనీ వాటాలను, డిబెంచర్లను కొనడం, పెట్టుబడి రూ.1 లక్ష కంటేఎక్కువైనప్పుడు వాటి జారీకి చందా పూచీకోసం.
2. రూ.10 లక్షల కంటే ఎక్కువైన ఋణాల విషయంలో వడ్డీ రేట్లను , మార్జిన్లను తగ్గించడం.
3. విలంబిత చెల్లింపు గ్యారంటీలను మంజూరు చేయడం.
4. ఏదైనా ఒకే ఒక పార్టీకి రూ.25 లక్షల కంటే ఎక్కువగా ఏ రూపంలో అయినా ఆర్థిక వసతి మంజూరు చేయడం వంటివి. అవసరమైన సందర్భాలలో పూర్వామోదాన్ని రిజర్వుబాంకు నుంచి పొందాలి.

ఎంపిక చేసిన పరపతి నియంత్రణ చర్యల 'నమ్యతే' ఒక విలక్షణమైన లక్షణం. అత్యవసర వస్తువుల డిమాండు, సప్లయిల కనుగుణంగా ఈ నియంత్రణలను తరచు సవరించవచ్చు, మార్చవచ్చు, ఉపసంహరించుకోనూవచ్చు. ఎంపిక చేసిన నియంత్రణ పద్ధతిని, దాని క్రమపరిణామంలో వివిధ దశలలో నిర్దిష్టం చేయడం, సంస్కరించడం జరిగింది. ప్రారంభంలో నిర్దేశాల సంబంధం, మార్జిన్ అవసరాల నిర్ణయం, మార్పులకు మాత్రమే ఉండేది. 1957 జూన్‌లో సమిష్టి అడ్వాన్సుల స్థాయి నిబంధన ఉపయోగంలోకి వచ్చినప్పుడు ఎంపిక చేసిన నియంత్రణ క్రమపరిణామంలోఒక మలుపు తిరిగింది.

సంబంధిత వస్తువుల మీద అడ్వాన్సుల స్థాయిని పరిమితుల మేర వుంచడంలో, హేతుబద్ధమైన ఉపాంత పెరుగుదలకు అనుమతించడంలో ఎంపిక చేసిన పరపతి నియంత్రణ నిర్దేశాల ప్రభావం ఉంటుంది. ఎంపిక చేసిన పరపతి నియంత్రణల పరిధిలోకి వచ్చిన వస్తువుల మీద వాణిజ్య బాంకుల అడ్వాన్సులు పతనమైనాయి. 1970లో మొత్తం బాంకు పరపతి దామాషాగా ఈ అడ్వాన్సుల శాతం 11. 1973లో ఇది దాదాపు 6 నుంచి 7 శాతానికి పడిపోయింది. 1971 కాలంలో ఎంపిక చేసిన పరపతి నియంత్రణలను ప్రధానంగా ఆర్థిక వ్యవస్థ మీద ప్రతి ద్రవ్యోల్బణ ప్రభావం కలిగే పద్ధతిలో నిర్వహించడం జరిగింది. ఇదే విధానాన్ని 1972లో కూడా కొనసాగించడం జరిగింది. 1972-73లో, ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యోల్బణం ఒత్తిడులను తగ్గించే దృష్టితో, అనుచితమైన పరపతి విస్తరణను అరికట్టడానికి బాంకు విధానాన్ని తిరిగి ఉద్దేశించడం జరిగింది. ఎంపిక చేసినపరపతి నియంత్రణల పరిధిలోకి వచ్చే వస్తువులకిచ్చే అడ్వాన్సుల పై కనీసపు వడ్డీ రేటును 1974-75 కాలంలో 15 శాతానికి పెంచడం జరిగింది. దాని తరవాత సంవత్సరంలో వివిధ వస్తువుల అడ్వాన్సుల విషయంలో కనిష్ట మార్జిను అవసరాలను తగ్గించడం జరిగింది. 1977 లో ప్రత్యేకంగా పంచదారా, జౌళిపరిశ్రమలకు సహాయపడడానికి పరపతి విధానాన్ని సరళం చేయడం జరిగింది. ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసే ద్రవ్యల్బణ ఒత్తిడులు కొనసాగుతున్నందున 1980 వరకు హెచ్చరిక అవరోధాల విధానం వుంటూ వచ్చింది. 1981లో పరపతి అదుపును మరింతగా విధించడం జరిగింది. ఆహారేతల పరపతిపైన ఆంక్షలు వుంచడం జరిగింది. అయితే

1982లో, ఆర్థిక వ్యవస్థ ప్రధానరంగాలకూ, ఎగుమతులకు కూడా పరపతిని లభ్యమయ్యేటట్లు చేయడం జరిగింది.

ఈ నియంత్రణల సార్థక అనువర్తింపు ధరల పరిస్థితి మీద అన్ని వేళలా అనుకూలమైన ప్రభావాన్ని కలిగించవు. దీనికి స్పష్టమైన కారణమేమంటే, కాలిక వస్తువుల వర్తకంలో ఉపయోగించిన మొత్తం ధనంలో బాంకులందించిన విత్తం అల్పమైన భాగం మాత్రమే కావడం. ఈ సందర్భంలో రిజర్వుబాంకునే ఉదహరించవచ్చు. "ఎంపిక చేసిన పరపతి నియంత్రణల సామర్థ్యాన్ని ధరల మీద వాటి అనుకూల ప్రభావం రూపంలో ప్రధానంగా, అంచనా వేయకూడదు. ఎందుకంటే సంబంధిత వస్తువుల లభ్యత, సప్లయి, డిమాండుల మీద ధరలు ప్రధానంగా ఆధారపడి ఉంటాయి. పరిమిత పరిధిలోనే ఈ నియంత్రణల విజయాన్ని నిర్ణయించాల్సి ఉంటుంది. అయితే వాటి నిర్వహణ కోసం బహుశా ధరల స్థితి కొంతవరకు క్షీణించి ఉండవచ్చు".

ఈరకపు పరపతి నియంత్రణ పద్ధతులతో పాటు రిజర్వుబాంకు బాంకుల మీద నైతికోద్బోధాన్ని కూడా అమలు చేస్తున్నది. సమావేశాలను జరపడం, సర్క్యులర్ లేఖల ద్వారా ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని అనుసరించడానికి వీలుగా అందించడం జరుగుతోంది. మందకొండి కాలాలలో బాంకులకు లేఖలు పంపడం పరిపాటి. గవర్నర్ సూచించే తగ్గింపులు ప్రధానంగా కాలిక వస్తువులకు సంబంధించినవే అయి ఉంటాయి. బాంకింగ్ వ్యాపారం కొన్ని సంస్థలతోనే ప్రగతిశీలకంగా కేంద్రీకృతం కావడం వల్ల ఈ విషయంలో రిజర్వుబాంకు పని ఇటీవలి సంవత్సరాలలో సులభతరమైంది. ప్రభుత్వ రంగంలోని పురోగామి బాంకులు ఈ చర్యను ఎక్కువ సార్థకంగా పాటించినాయనేది వాస్తవం.

## 12.9 ఎంపిక చేసిన పరపతి నియంత్రణ ఆధిక్యత

పరిమాణాత్మక పరపతి నియంత్రణలు ఆర్థిక వ్యవస్థలోని మొత్తం పరపతి పరిమాణంపై ప్రభావాన్ని చూపిస్తూ ఉంటే గుణాత్మక పరపతి నియంత్రణలు ఆర్థిక కార్యకలాపంలోని వర్గాలు / ప్రాంతాల మీదనే ప్రభావాన్ని చూపిస్తూ ఉన్నాయి. అవి బాంకు పరపతి ఉపయోగింపబడిన ఉద్దేశాలను నియంత్రణ చేస్తూండటం వలన ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు ఆర్థిక వ్యవస్థ సంతులిత అభివృద్ధిని చేరుకొనుటకు సహాయం చేస్తాయి. ఏ దేశంలో అయినా, ఉత్పాదక పరపతిని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఉపయోగించవచ్చు. ఎంపిక చేసిన పరపతి నియంత్రణలు ఉత్పాదక ప్రయోజనాల వైపు మాత్రమే మొగ్గ చూపుతున్నాయి. పరిమాణాత్మక పరపతి నియంత్రణలకు ఈ విచక్షణ లేదు. సాధారణ పరపతి నియంత్రణలు మొత్తం పరపతి పరిమాణాన్ని క్రమబద్ధం చేయడానికి ఉపయోగపడతాయి. కానీ పరపతి నాణ్యాన్ని కాదు.

## 12.10 ద్రవ్యవిధాన మూల్యాంకనం

రిజర్వుబాంకు ఉపయోగిస్తున్న వివిధ పద్ధతుల వివరణాత్మకమైన చర్చ వల్ల ఆ బాంకు ద్రవ్యవిధానం కొత్త బలాన్ని, గతి శీలతను సాధించిందని తెలుసుకోవచ్చు. 1970-71 నుంచి ద్రవ్యోల్బణ ఒత్తిడిని అదుపులో పెట్టడమే ద్రవ్యవిధానానికి సంబంధించిన ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంలో కింద పరిశీలనలను పేర్కొనవచ్చు.

i). ఆర్థిక వ్యవస్థ విస్తరణ, అభివృద్ధిలో ద్రవ్యవిధానానికి అధిక ప్రాముఖ్యాన్నివ్వలేదు. భారతదేశం లాంటిదేశంలో స్వీయధారక వృద్ధి దశను సాధించడానికి ఆర్థిక వ్యవస్థను ప్రేరేపించడం కోసం ప్రభుత్వం ప్రధాన బాధ్యతను చేపట్టవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ బాంకు విత్తం మీద ఆధారపడిన మేరకు, చాలినన్ని నిధులు లేకపోవడం కారణంగా ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా రిజర్వుబాంకు కట్టుదిట్టం చేయాలి. సరైన ప్రభుత్వ కోశ, ఆర్థిక విధానాలను ప్రభుత్వం అవలంబించకుండా ఉన్నట్లయితే ద్రవ్య విధానానికి ఎక్కువ ఉపయోగం ఉండదనీ తెలుసుకోవలసి ఉంటుంది.



BRAOU

ii). రిజర్వుబాంకు వివిధ సాధనాలు, అధికారాలు, ద్రవ్యోల్బణం ఒత్తిడిని అరికట్టడంలో బాంకు విత్తం ఫలితంగా ఏర్పడిన ఫలితంమేరకే విజయవంతమౌతాయి. ప్రభుత్వలోటువారీ ఆర్థిక విధానం ద్వారా గానీ, వస్తువుల కొరత కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణం పట్ల ఈ చర్యలు సార్థకంగా పని చేయవు.

iii). దాచివేత, స్పెక్యులేషను ప్రయోజనాలకు నల్లధనాన్ని వాడడం వల్ల రిజర్వుబాంకు ద్రవ్యవిధానం ఫలప్రదం కాదు.

"విజయవంతమైన పరపతి నిబంధన సాధనాల లభ్యత మాత్రమే సమస్య కాదు. నియోగించిన అవరోధం, అనుమతించిన సడలింపుకు సంబంధించిన సమయం, శ్రేణికి చెందిన నిర్ణయం కూడా " వివిధ పరపతి చర్యలను సరియైన సమయంలో తీసుకొన్నట్లయితే అవి సత్ఫలితాలను సాధించి ఉండేవని చెప్పుకోవచ్చు.

– కె.సతీష్ రెడ్డి

## 12.11 సంప్రదించు పుస్తకాలు

1. Suraj B. Gupta : Monetary Economics: Institutions, Theory and Policy

## 12.12. నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి ముప్పై పంక్తుల్లో జవాబులు రాయండి.**

1. కేంద్ర బాంకు నియోగించిన పరపతి నియంత్రణ సాధనాలను సంక్షిప్తంగా వివరించండి?
2. ఎంపిక చేసిన పరపతి నియంత్రణ వివిధ పద్ధతులను వివరించండి. పరిమాణాత్మక పరపతి నియంత్రణల కంటే ఈ నియంత్రణలు ప్రముఖంగా ఎందుకు తయారైనాయి?
3. బాంకు రేటు వైవిధ్యాల ఆర్థిక పర్యవసానాలకు సంబంధించి కీన్సు, హాట్రేల దృక్పథాలను పోల్చి చూడండి?
4. ద్రవ్య విధానమనగా నేమి? దీని ముఖ్య లక్ష్యాలు ఏమిటి?
5. రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఏర్పరచబడిన ద్రవ్యవిధానసాధనాలు ఏవి? అవి ఎంతవరకు ఉద్దేశించబడిన లక్ష్యాలు సాధించగలిగాయి?
6. భారతదేశంను దృష్టిలో ఉంచుకొని ద్రవ్య విధాన సాధనలలో బాంక్ రేటు పాత్రను విశ్లేషించుము.
7. రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా యొక్క ద్రవ్య విధానాన్ని విమర్శనాత్మకంగా పరిశీలిస్తూ దానిలోని లోపాలను గుర్తించుము.

**II. ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులిమ్ము**

1. పరపతి నియంత్రణ అవసరాన్ని గుర్తించుము.
2. ద్రవ్య విధానం యొక్క – ముఖ్య లక్ష్యాలు ఏవి?
3. రిజర్వ్ నిష్పత్తి అనగా నేమి? పరపతి నియంత్రణలో దీని ప్రాముఖ్యత ఏమి?
4. భారతీయ రిజర్వ్‌బాంకు అనుసరించు ద్రవ్య విధానాన్ని వివరించుము.
5. ఓపెన్ మార్కెట్ వ్యవహారాలు అనగానేమి? దీనిలో కల పరిమితులను గుర్తించుము.
6. ఈ క్రింది ప్రత్యేక పరపతి నియంత్రణ పద్ధతులను వివరించుము.
   i). నైతికోద్బోధం ii). మార్జిన్ అవసరాలు
7. గుణాత్మక పరపతి నియంత్రణలోని పరిమితులు ఏవి?భారతదేశంలో అవి ఎంతవరకు ఉపయోగకరమో వివరించుము.



●●●

BRAOU

# భాగం - 13 : అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ద్రవ్య మార్కెట్లు

విషయక్రమం


13.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

13.1 పరిచయము 'మార్కెట్టు' అర్థం

13.2 ద్రవ్య మార్కెట్టు అర్థం

13.3 ద్రవ్యమార్కెట్టు - మూలధన మార్కెట్టు

13.4 ద్రవ్యమార్కెట్టు లోని భాగాలు

- 13.4.1 కేంద్ర బాంకు
- 13.4.2 వాణిజ్య బాంకులు
- 13.4.3 డిస్కౌంట్ సంస్థలు
- 13.4.4 బిల్ బ్రోకర్లు
- 13.4.5 స్వీకార గృహాలు
- 13.4.6 బాంకేతర ద్రవ్య సంస్థలు

13.5 ద్రవ్య మార్కెట్టు విధులు

13.6 ద్రవ్య మార్కెట్టు లోని రంగాలు

- 13.6.1 పిలుపు ద్రవ్య మార్కెట్టు
- 13.6.2 పూచి ఋణ మార్కెట్టు
- 13.6.3 బిల్లు మార్కెట్టు
- 13.6.4 స్వీకార మార్కెట్టు

13.7 అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య మార్కెట్టు లక్షణాలు

13.8 అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య మార్కెట్టు లక్షణాలు

13.9 సారాంశము

13.10 సంప్రదింపు పుస్తకాలు

13.11 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 13.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

'ద్రవ్య మార్కెట్టు' అనే భావనను వివరించి దాని ప్రాముఖ్యము, విధులు తెలియజేయడమే పాఠము యొక్క ఉద్దేశము: అంతేకాకుండా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య మార్కెట్టు వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యమార్కెట్టు కన్నా ఎట్లు భిన్నంగా వుంటుందో కూడ ఈ పాఠములో తెలుసుకుంటాము. ఈ భాగము చదివిన తర్వాత మీరీ క్రింది అంశాలు వివరించగలుగుతారు.

- 'ద్రవ్య మార్కెట్టు' అర్థము.
- ద్రవ్య మార్కెట్టుకు మూలధన మార్కెట్టు మధ్య వ్యత్యాసము
- ద్రవ్య మార్కెట్టు విధులు, రంగాలు మరియు

- అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య మార్కెట్టు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోని అసంఘటిత మార్కెట్టు కన్నా ఎట్లు భిన్నంగా వుంటుంది.

## 13.1 పరిచయము

ద్రవ్య మార్కెట్టు భావన, (లేక అర్థము), సామాన్య పరిభాషలో 'మార్కెట్టు' (విపణి) అంటే అర్థము వస్తువులను విక్రయించేవారు. కొనేవారు కల్సుకుని మార్పిడి చేసుకొనే స్థలము. కాని అర్థశాస్త్రపరిభాషలో 'మార్కెట్టు' అనే పదము వస్తువుల మార్పిడి జరిగే స్థలాన్ని సూచించదు. ఒక వస్తువు కాని, సేవను కాని విక్రయించే వారికి, కొనేవారికి మధ్య వుండే సంబంధాన్ని మాత్రమే తెలియబరుస్తుంది. ఉదాహరణకు బంగారు మార్కెట్టు (సువర్ణమార్కెట్టు) శ్రామిక మార్కెట్టు మొదలగునవి. కొనేవారు, అమ్మేవారు, ఒకే చోట వుండనవసరంములేదు. ఎక్కడెక్కడైనా వుండవచ్చు. కాని వారి మధ్య ఉత్తరాల ద్వారా కాని, ఫోనుద్వారా గాని మరింకేవిధంగా నైనా గాని ఒకరితో మరొకరికి పరిచయము వుండి సంప్రదింపులలో వీలుంటే మార్కెట్టు ఏర్పడుతుంది. ఒక వస్తువుకు ఒక మార్కెట్టు వుంటుంది. ఈ విధంగా ఎన్నోమార్కెట్లు వెలుస్తాయి. విదేశీ మారక మార్కెట్టు, వస్తువుల మార్కెట్టు, శ్రామిక మార్కెట్టు, షేర్ మార్కెట్టు, బిల్లుల మార్కెట్టు, ద్రవ్య మార్కెట్టు, మూలధన మార్కెట్టు మొదలగునవి.

## 13.2 ద్రవ్య మార్కెట్టు – అర్థము

ద్రవ్య మార్కెట్టును గురించి తెలుసుకుందాము. స్వల్పకాలిక ఋణాలకు వున్న డిమాండు సప్లయిలను తెలియజేసేది ద్రవ్యమార్కెట్టు మరో విధంగా చెబితే ఆర్థిక వ్యవస్థలో స్వల్పకాలిక విధులలో సంబంధమున్న / వ్యాపారము చేసి అన్ని ద్రవ్యసంస్థల సముదాయాన్ని తెలియజేస్తుంది. స్వల్పకాలిక ఋణాలను యిచ్చేదానికి, స్వీకరించేదానికి ఇష్టపడ్డవారిని కలిపేది/ కలిస్తే ఏర్పడేది ద్రవ్య పదిహేను నెలల లోపు తీర్చవలసిన ఋణాన్ని స్వల్పకాలిక ఋణమంటారు. కాబట్టి స్వల్పకాలిక నిధులంటే పదిహేను నెలలలోపు యిచ్చి పుచ్చుకొనే ఋణాలు. వ్యక్తులు, సంస్థలు,ఈ కోవకు చెందిన యితరులు వివిధ అవసరాల నిమిత్తము/కోరుట ఒక రోజు కాని, వారముగాని, ఒక నెలకు గాని ద్రవ్యాన్ని / నిధులను ఋణాలుగా యిచ్చి పుచ్చుకుంటారు. సాధారణంగా ఈ ఋణాల కాలపరిమితికి ఒక సంవత్సరము అంతకు పైబడి వుండదు. ద్రవ్య మార్కెట్టు నుంచి ఋణాలను తీసుకునేవారు ముఖ్యంగా / సాధరణంగా వ్యాపారులు, వర్తకులు, దళారీలు, ఉత్పత్తి దారులు, చట్టా వ్యాపారులు, ప్రభుత్వ సంస్థలుకూడా తీసుకోవడము కలదు. నిధులను సమకూర్చి ఋణాలు అందజేసేవారి వంటి వాణిజ్య బాండులు, భీమా కంపెనీలు, బాంకేతర ద్రవ్య సంస్థలు మరియు దేశంలోని కేంద్ర బాంకు, ద్రవ్యమార్కెటు స్వల్పకాలిక నిధుల కార్యకలాపాలకు సంబంధించిన ద్రవ్య సంస్థల సముదాయము. కేంద్ర బాంకు, వాణిజ్యబాంకులు, బిల్లులను డిస్కౌంట్ చేసే సంస్థలు, బిల్లులను స్వీకరించే సంస్థలు, బిల్లు బ్రోకర్లు, మొదలగు సంస్థలు ద్రవ్య మార్కెట్టులో అంతర్భాలు. ( ద్రవ్యమార్కెట్టు ఉనికిని సూచిస్తాయి.) ఈ విధముగా రూపొందిన / ఏర్పడిన ద్రవ్య మార్కెట్టు ఆర్థిక వ్యవస్థ. స్వల్ప కాలిక పరపతి అవసరాలకు అందింపబడే, దేశంలోని ఋణాత్మక నిధుల సముదాయంగా (అర్థము చేసుకోవచ్చు) పరిగణింపవచ్చు. పైన వివరించినట్లు ద్రవ్యమార్కెట్టు స్వల్పకాలిక ఋణాలు యిచ్చిపుచ్చుకొనే వారు కలిసే స్థలాన్ని సూచించదు. వారు ఒక నిర్ణీత ప్రదేశములో వుండి ఈ లావాదేవీలను కొనసాగించాల్సిన అవసరములేదు. (వ్యక్తిగత సంబంధాల ద్వారా) ఉత్తరాల ద్వార కాని, ఫోను ద్వారా కాని ఈ వ్యవహారాలను నిర్వహించవచ్చు.

## 13.3 ద్రవ్యమార్కెట్టు - మూలధన మార్కెట్టు వ్యత్యాసాలు

ద్రవ్య మార్కెట్టుకు మూలధన మార్కెట్టుకుమధ్య వున్న వ్యత్యాసము తెలుసుకోవాల్సిన అవసరము వుంది. ద్రవ్యమార్కెట్టు స్వల్పకాలిక నిధులకు సంబంధించినదైతే మూలధనమార్కెట్టు దీర్ఘకాలిక నిధులకు సంబంధించినది. వీటి విధులు వేరైనప్పటికి రెండింటి మధ్య సన్నిహిత సంబంధముంది. వాస్తవానికి వీటి పరిధులు కొంతమేరకు కలిసే వుంటాయి. వీటి కూర్పు, విధులను ఖచ్చితముగా విభజించుటకు వీలు కాదు. కొన్ని ద్రవ్యసంస్థలు రెండింటిలోను వుంటాయి. స్వల్పకాలిక దీర్ఘకాలిక నిధులను సమకూర్చుతాయి.

## 13.4 ద్రవ్యమార్కెట్టులోని భాగాలు

ద్రవ్యమార్కెట్టు లోని భాగాలను ఈ క్రింద వివరించటమైనది.

### 13.4.1 కేంద్రబాంకు

ద్రవ్యమార్కెట్టులో ముఖ్యమయిన సంస్థ కేంద్రబాంకు / కేంద్రబాంకు ద్రవ్యమార్కెట్టులో ముఖ్యమైన సంస్థ. ద్రవ్యమార్కెట్టులోని యితర సభ్య సంస్థలకు, ప్రభుత్వానికి కేంద్ర బాంకు స్వల్పకాలిక ఋణాలను అందజేస్తుంది. బాంకు నోట్ల వంటి పరపతి సాధనాలను జారీ చేస్తుంది. దేశంలోని కొనుగోలు శక్తిలో అత్యధిక భాగము ఇవే ఉంటాయి. అంతేకాకుండా కేంద్ర బాంకు వాణిజ్య బాంకులు పరపతిని కూడా నియంత్రణ చేస్తుంది. అందుకని ఏదేని ద్రవ్యమార్కెట్టులోనైన కేంద్రబాంకు గొప్ప ప్రభావాన్ని కలిగివుంటుంది.

### 13.4.2 వాణిజ్య బాంకులు

ద్రవ్యమార్కెట్టులో పనిచేసే సంస్థలలో చాలా ముఖ్యమైనవి వాణిజ్య బాంకులు. ప్రజల వద్దనుండి ఋణాల రూపంలో డిపాజిట్లను స్వీకరించి అవసరమున్న ప్రజలకు స్వల్పకాలిక ఋణాలుగా ఈ బాంకులు అందజేస్తాయి. వ్యాపారస్తులకు, ఉత్పత్తిదారులకు పరపతిని అందచేస్తాయి.

### 13.4.3 (బిల్లులను ) డిస్కౌంట్ (చేసే) సంస్థలు

అభివృద్ధి చెందిన అన్ని దేశాలలో బిల్లులను డిస్కౌంట్ చేయుట ద్వార ఋణాలు మంజూరు చేస్తారు. స్వల్పకాలిక ఋణాలు అందించుటకు ఈ పద్ధతి చాలా అనువైనది. ఈ సంస్థలను డిస్కౌంట్ గృహాలంటారు. వీటి ముఖ్య విధి బిల్లులను కొనడం. డిస్కౌంట్ కార్యకలాపాలను కొనసాగించుటకు వాణిజ్యబాంకుల బాంకులనుండి ఈ సంస్థలు ఋణాలను కూడా తీసుకుంటాయి.

### 13.4.4 బిల్ బ్రోకర్స్ లేదా బిల్లుల దళారీలు

వీరు ప్రతినిధులుగా పనిచేస్తారు. బిల్లులను కొనేవారిని విక్రయించే వారిని కలిపి తమ సేవలకు ప్రతిఫలము పొందుతారు. కొన్ని సమయాలలో వారే నేరుగా బిల్లులను డిస్కౌంట్ చేస్తారు.

### 13.4.5 స్వీకార గృహాలు

ఈ సంస్థలు వాటి ఖాతాదారుల తరపున బిల్లులను స్వీకరిస్తాయి. విదేశీ వ్యాపారములో ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తాయి. విదేశీ దిగుమతి దారులు స్వీకార గృహాలతో పరపతి సౌకర్యము ఏర్పాటు చేసుకుంటారు. ఎగుమతి దారులు దిగుమతి దారుల మీద బిల్లులు తయారు చేసి ఈ సంస్థల ద్వారా స్వీకారానికి పంపుతారు. ఈ సంస్థలు స్వీకరించిన బిల్లులు వెనువెంటనే ద్రవ్యమార్కెట్టులో డిస్కౌంట్ చేయుటకు వీలవుతుంది. గడువుతేదీకి ముందే బిల్లు మొత్తాన్ని దిగుమతి దారులనుండి వసూలు చేసి చెల్లిస్తాయి. వారి సేవలకు దిగుమతిదారుల నుండి రుసుము వసూలు చేస్తారు.

### 13.4.6 బాంకేతర ద్రవ్య సంస్థలు

భీమాకంపెనీలు, వ్యాపార సంస్థలు తమ వద్ద వున్న స్వల్పకాలిక ఋణాత్మక మిగులు నిధులను కూడా ద్రవ్యమార్కెట్టులో ఋణాలిస్తాయి.

## 13.5 ద్రవ్యమార్కెట్టు విధులు

ద్రవ్యమార్కెట్టు ఈ క్రింద వుదహరించిన విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యమార్కెట్టు ప్రజలవద్దనున్న మిగులు నిధులను సమీకరిస్తుంది. 2. వాణిజ్య, వ్యాపార పరిశ్రమల అవసరాలకు ఆ నిధులను స్వల్పకాలిక ఋణాలుగా అందజేస్తుంది. 3. వివిధ ఉపయోగాలకు పరపతి సౌకర్యాన్ని కల్పిస్తుంది. 4. అవసర సమయాల్లో నిధులను సమకూర్చుటకు నిధుల సముదాయం కల్పిస్తుంది. 5. స్వల్పకాలిక అవసరాలకు ప్రభుత్వానికి నిధులను అందజేస్తుంది. కొన్ని ద్రవ్య మార్కెట్లు విదేశీ ప్రభుత్వాలకు కూడా స్వల్పకాలిక నిధులను అందజేస్తాయి. 6. దేశంలోని కేంద్ర బాంకు ద్రవ్యమార్కెట్టు ద్వారా పరపతి సృష్టిని నియంత్రణ చేస్తుంది. కొన్ని సమయాల్లో సమర్థవంతమయిన ద్రవ్య మార్కెట్టు కేంద్రబాంకు సాఫీగా పనిచేయుటకు సహకరిస్తుంది.

అన్ని దేశాలలో ద్రవ్యమార్కెట్టు విధులు ఒకటిగానే వుంటాయి. వ్యత్యాసమేమి వుండదు. కాని పద్ధతులు, సాధనాలు పనిచేయు విధానాలు అన్ని మార్కెట్లలో ఒకే విధముగా వుండవు. మార్పులుంటాయి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి – 1

1. ద్రవ్య మార్కెట్టు అనగానేమి. అది మూలధన మార్కెట్టు కన్నా ఎట్లు భిన్నమైనది.
2. ద్రవ్య మార్కెట్టు విధులెవ్వి?

## 13.6 ద్రవ్యమార్కెట్టు లోని భాగాలు లేక ద్రవ్య మార్కెట్టులోని ఉపమార్కెట్లు

ద్రవ్యమార్కెట్టులో వివిధ రకాలైన స్వల్పకాలిక పరపతి వ్యవహారాలు వుంటాయి. ప్రత్యేక పరపతి వ్యవహారానికి ప్రత్యేకించి ఒకటి ద్రవ్యమార్కెట్టు వుంటుంది. ఈ విధమైన ప్రత్యేక ద్రవ్య ఉపమార్కెట్లను గురించి చదువుదాము.

### 13.6.1 పిలుపు ద్రవ్యమార్కెట్టు

ఇది అతిస్వల్పకాలిక ఋణాలకు సంబంధించినది. వాణిజ్యబాంకులు స్టాకు ఎక్స్చేంజిలో క్రయ, విక్రయాలు చేసే వ్యాపారులకు, దళారీలకు ఒక రోజుకు లేదా పూటకు ఒక వారములో చెల్లించే షరతు మీద ఎలాంటి వస్తు రూప పూచి లేకుండా ఋణాలనిస్తూ వుంటాయి. ఈ ఋణాలను పిలుపు ఋణాలంటారు. ఎందుకంటే ఋణమిచ్చిన బాంకు ఎప్పుడు అవసరమనుకుంటే అప్పుడు తీసుకున్న వారికి ఋణము చెల్లించమని పిలుపు నిస్తుంది. కాబట్టి ,

భారతదేశములో పిలుపు ద్రవ్యమార్కెట్టు ముఖ్యంగా బాంకుల మధ్య యిచ్చి పుచ్చుకోవడానికి మాత్రమే పరిమితమై వుంది. మిగులు నిధులున్నబాంకులు నిధులవసరమైన బాంకులకు అందజేస్తాయి.

### 13.6.2 పూచి ఋణ మార్కెట్టు



ఇది పూచి ప్రాతిపదికగా యిచ్చే ఋణాలకు పరిమితమైంది. షేర్లు, స్టాకులు, బాండ్లు మొదలగు

ఆస్తులను పూచీగా వుంచుకొని ఋణాలిచ్చి, ఋణాన్ని తిరిగి చెల్లించిన తర్వాత ఆ ఆస్తులను బాంకులు ఋణవిముక్తులకిస్తాయి. ఒక వేళ బాకి చెల్లించకుంటే ఆ ఆస్తులను సొంతం చేసుకుంటాయి. ఈ ఋణాలను తీసుకొనేవారు ప్రైవేటు వ్యక్తులు ఇచ్చేది వాణిజ్యబాంకులు. అప్పులు తీసుకొనేవారు ఎక్కువగా స్టాకులు షేర్ల దళారీలు, వ్యాపారులు కొన్ని సమయాలలో చిన్న బాంకులు అత్యవసర పరిస్థితులలో పెద్ద బాంకులనుంచి ఆస్తు పూచి మీద ఋణాలను పొందుతుంటాయి.

### 13.6.3 బిల్లు మార్కెట్టు లేదా డిస్కౌంటు మార్కెట్టు

స్వల్పకాలిక వాణిజ్యపరపతి పత్రాలకు పరిమితమైనది. వాణిజ్య బిల్లులు. ట్రెజరి బిల్లులు మొదలగు పరపతి సాధనా క్రయ విక్రయాలకు ప్రత్యేకించబడిన మార్కెట్టు టి.వి. వస్తు విక్రయ, కొనుగోలు దారుల వ్యవహారాలకు సంబంధించిననది వాణిజ్య బిల్లు కాగా, ప్రభుత్వానికి స్వల్పకాలిక సాధరణంగా 3 నెలల కాలపరిమితివున్న ఋణాలను సమకూర్చేవి ట్రెజరీ బిల్లులు. వీటిని ప్రభుత్వము తరఫున కేంద్రబాంకు విక్రయిస్తుంది.

### 13.6.4 స్వీకార మార్కెట్టు స్వీకృతి మార్కెట్టు

ఈ మార్కెట్టు బాంకర్ల స్వీకారాలకు సంబంధించినది. ఇచ్చట బాంకర్ల స్వీకారాలు డిస్కౌంట్ చేయడము ముఖ్యమైన చర్య. ఒక వ్యాపార సంస్థ బాంకుమీద జారీ చేసే ఋణ ఒప్పంద పత్రమిది. సంస్థ వ్యాపార లావాదేవీలలో నిర్ణీతకాలము తర్వాత ఆ పత్రములో సూచించినవారికిగాని, అపత్రము తెచ్చినవారికిగాని ఆ వ్యాపార సంస్థ తరఫున నిర్దేశించిన మొత్తము చెల్లించుటకు బాంకు బాధ్యత తెలియపరుస్తుంది. సంస్థ తయారుచేసిన ఈ పత్రము మీద బాంకు తన అంగీకారాన్ని తెల్పుతుంది. స్వదేశం లోను మరియు విదేశాలలోను ఉత్పన్నమయ్యే వాణిజ్య వ్యవహారకారణంగా ఈ బాంకు స్వీకార పత్రాలు ఆవిర్భవిస్తాయి.

## 13.7 అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెట్టు లక్షణాలు, లేదా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యమార్కెట్టు లక్షణాలు

ద్రవ్య మార్కెట్లు రెండు రకాలు- సంఘటిత ద్రవ్యమార్కెట్టు. అసంఘటిత ద్రవ్యమార్కెట్టు క్లుప్తముగా చెబితే. ద్రవ్యమార్కెట్టులోని వివిధ సంస్థల కార్యకలాపాలతో పాటు పరపతి నియంత్రణను కేంద్రబాంకు సమర్థవంతముగా నిర్వహించగలిగినప్పుడు ఆ మార్కెట్టునుసంఘటితద్రవ్యమార్కెట్టంటారు. వెనుకబడిన / అభివృద్ధి చెందని లేక చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో మాదిరి కాక సాధరణంగా ఇంగ్లాండులాంటి అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థలో ద్రవ్యమార్కెట్టు కూడా పరిపూర్ణముగా అభివృద్ధి చెంది, వ్యవస్థీకృతమై వుంటుంది. అల్పాభివృద్ధి గల లేదా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో సర్వ సామాన్యంగా ద్రవ్యమార్కెట్టు వెనుకబడి వుంటుంది. వ్యవస్థీకృతమై వుండదు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో నెలకొని వుండు ద్రవ్య వ్యవస్థీకృత మార్కెట్టు లక్షణాలు ఈ క్రింద వివరించడమైనది.

### 13.7.1 అభివృద్ధి చెందిన మరియు సమగ్రమైన బాంకింగ్ వ్యవస్థ

అభివృద్ధి చెందిన దేశంలో బాంకింగ్ వ్యవస్థ బాగుగా అభివృద్ధి చెంది యుండటమే కాకుండా సమగ్రత, సమన్వయము కలిగి వుంటుంది. ఈలాంటి దేశాలలో బాంకింగ్ వ్యవస్థలోని వాణిజ్యబాంకులు ముఖ్యంగా స్వల్పకాలిక ఋణాలనే మంజూరు చేస్తుంటాయి. అందుకారణము అవిస్వీకరించే డిపాజిట్లు స్వల్పకాలిక డిపాజిట్లు కావడమే. ద్రవ్య మార్కెట్టులో ఇతర అంగాలు కూడా వాణిజ్య బాంకులతో, కేంద్ర బాంకుతో సన్నిహితసంబంధాలు కలిగి వుంటాయి.

BRAOU

### 13.7.2 అత్యున్నత కేంద్రబాంకు

అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెట్టులో ఎల్లప్పుడు అగ్రస్థానములో కేంద్రబాంకు వుంటుంది. ఈ బాంకు ద్రవ్య మార్కెట్టు లోని వివిధ అంగాలను సమర్థవంతంగా నియంత్రణ చేస్తూ వుంటుంది. సాధారణంగా ఈ కేంద్రబాంకు శక్తివంతమైనదిగాను, సమర్థవంతమైనదిగాను వుంటుంది. అన్ని రకాలైన నిధులకు స్వల్ప, మధ్య దీర్ఘకాలిక నిధులకు కేంద్ర బాంకుల అంతిమవిధి వాస్తవంలో కేంద్రబాంకు అంతిమ ఋణదాత. అవసరమైన సమయాల్లో, అత్యవసరపరిస్థితులలో ఇతర బాంకులు కేంద్రబాంకు నుండి ఋణాలు తీసుకుంటాయి.

### 13.7.3 సమగ్రమైన వడ్డీ రేట్ల నిర్మాణము

మార్కెట్టులో వున్న వివిధ వడ్డీ రేట్ల పరస్పర సంబంధము యందు ఒకదానితో మరొకటి సమగ్రమైన అనుబంధము కల్గి వుంటాయి. దేశంలోని కేంద్రబాంకు (వడ్డీ) రేటులో ఏదేని మార్పు వుంటే అదే అనుపాతంలో మార్కెట్టు వడ్డీరేట్లలో కూడ మార్పు వస్తుంది. ఈ విధంగా మంచి సమగ్ర సమన్వయమైన వడ్డీ రేట్ల నిర్మాణముద్వారా కేంద్రబాంకు ద్రవ్య మార్కెట్టు విధులను నియంత్రణ చేస్తుంది.

### 13.7.4 ఉపమార్కెట్ల ఉనికి

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యమార్కెట్టు ప్రత్యేక లక్షణమేమిటంటే ఆ మార్కెట్టులో. ప్రత్యేకింపబడిన ఎన్నో ఉపమార్కెట్లు వుండడము బిల్లు మార్కెట్టు, పిలుపుమార్కెట్టు, పూచి మార్కెట్టు, మొదలగునవి అనేకరకాలైన స్వల్పకాలిక ధనసంబంధమైన వ్యవహారాలు ఎన్నో నిర్వహింపబడుతుంటాయి. వీటిలో ఒక్కొక్క వ్యవహారానికి ప్రత్యేకించి ఒక (ఉప) మార్కెట్టు వుంటుంది.

### 13.7.5 విభిన్న ఉపమార్కెట్ల మధ్య సమన్వయము

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలోని విభిన్న వర్గీకృత మార్కెట్లు ఒకదానికొకటి వ్యతిరేక ధోరణిలో వ్యవహరించవు. అవి నిర్వహించే విధులతో సముచితమైన సమన్వయముంటుంది.

### 13.7.6 ప్రతిస్పందన

ఆధునిక దేశంలోని అభివృద్ధి చెందిన ద్రవ్య మార్కెట్టు జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో సంభవించే సంఘటనలకు ప్రభావితమవుతుంది. స్వల్పమైన సంఘటనైనప్పటి ద్రవ్యమార్కెట్టు ప్రతిస్పందని హెచ్చు స్థాయిలో వుంటుంది. అతి సూక్ష్మమైనట్టి ఈ ప్రతిస్పందనే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ సంఘటిత మార్కెట్టు ముఖ్యమైన లక్షణము.

### 13.7.7 ద్రవ్యసాధనాల లభ్యత

హెచ్చు సంఖ్యలో వివధ రకాలైన ద్రవ్యసాధనాలు ప్రామిసరినోట్లు అరువు ప్రమాణపత్రాలు. వ్యాపార బిల్లులు ట్రెజరీ బిల్లులు స్వల్పకాలిక ప్రభుత్వ బాండ్లు, మొదలగునవి – అందుబాటులో వుండుట మరో లక్షణము. మార్కెట్టులో ఈలాంటి సాధనాలు ఎంత హెచ్చు సంఖ్యలో ఉంటే ద్రవ్యమార్కెట్టు అంత అభివృద్ధి చెందినట్టు.

### 13.7.8 చౌకగా నిధుల బదలాయింపుకు సౌకర్యాలు

అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెట్టులో స్వల్ప వ్యయంతో ద్రవ్యాన్ని ఒక ప్రాంతమునుండి మరో ప్రాంతమునకు, ఒక సంస్థ నుండి మరొక సంస్థకు బదలీ చేయుటకు సౌకర్యము వుండాలి. వాస్తవానికి చౌకగా నిధుల బదిలీ సౌకర్యము సాఫీగా, సమర్థవంతముగ ద్రవ్యమార్కెట్టు పని చేయుటకు చాలా అవసరము.

### 13.7.9 వ్యాకోచపు ద్రవ్యపు సప్లై

కేంద్రబాంకు డిమాండుకు తగినట్టుగా ఎక్కువ ద్రవ్యాన్ని చలామణిలో వుంచుటకు, లేదా తీసివేయుటకు

తగిన సామార్థ్యము కలిగి వుండుట వలన అభివృద్ధి చెందిన దేశములో రీ డిస్కౌంటు కార్యకాలాపాల ద్వార / వ్యవహారాలద్వారా పద్ధతిద్వార కేంద్రబాంకు ద్రవ్యసరఫరాలో మార్పులు చేస్తుంది.

ఇంతవరకు ఆధునిక దేశములో అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెట్టు లక్షణాలను సూచించుటమైనది పైన వివరించినవిన లక్షణాలు ద్రవ్యమార్కెట్టులో పిస్తే అది అభివృద్ధి చెందని స్వభావాన్ని తెలియసరుస్తుంది. యధావిధిగా వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యమార్కెట్టు కూడా అభివృద్ధి చెందక వ్యవస్థీకృతముకాక వెనుకబడి వుంటుంది. పై లక్షణాలేవీ కలిగి యుండదు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో తక్కువగా అభివృద్ధి చెందిన సంఘటితమైన ద్రవ్య మార్కెట్టుకు మన భారత దేశ ద్రవ్య మార్కెట్టును ఉదాహరణముగా పేర్కొనవచ్చు.

---

## మీ ప్రగతినీ పరీక్షించుకోండి – 2

---

1. ద్రవ్య మార్కెట్టులోని ఉపమార్కెట్లెవ్వి ?
2. అభివృద్ధి చెందిన ద్రవ్య మార్కెట్టు లక్షణాలెవ్వి ?

---

## 13.8 అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య మార్కెట్టు

ఇదివరలో వివరించినట్లు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యమార్కెట్టు అసంఘటిత/ వెనుకబడిన ద్రవ్యమార్కెట్టు లక్షణాలన్నీ కలిగి వుంటుంది. ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అభివృద్ధి చెందనందున సహజంగానే ద్రవ్య మార్కెట్టు కూడా అభివృద్ధి చెందక వెనుకబడి వుంటుంది. ఎల్లప్పుడు సర్ఘటిత ద్రవ్యమార్కెట్లు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థతోనే కలిసి వుంటాయి. సమర్థమైన, శక్తివంతమైన ద్రవ్య విధాన నిర్వహణ అభివృద్ధి చెందుతున్న, ఆర్థిక వ్యవస్థలో సాధ్యం కాదు. కేంరదబాంకు పరపతిని, ద్రవ్యమార్కెట్టులోని వివిధ అంగాల వ్యవహారాలను నియంత్రణ చేసే స్థితిలో వుండదు. అందువలన ద్రవ్యమార్కెట్లు దేశ ఆర్థికాభివృద్ధికి అందించే సహకారము తగ్గిపోతుంది. ఉదాహరణకు ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఉత్పన్నమయ్యే ద్రవ్యోల్బణాన్ని అరికట్టగలిగితే అభివృద్ధి రేటు శీఘ్రతరం చేయడానికి వీలుంటుంది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోని అసంఘటిత ద్రవ్యమార్కెట్టు లక్షణాలను గురించి తెల్సుకుందాం.

### 13.8.1 నిర్మాణము పటిష్టముగా లేకపోవుట

అసంఘటిత ద్రవ్యమార్కెట్టు నిర్మాణము పటిష్టముగా వుండక కూర్పులో బలహీనతవుంటుంది. మార్కెట్టులో వివిధ భాగాల మధ్య ఎలాంటి సంబంధము వుండదు. అవి వేరు వేరుగా వ్యవహరిస్తూ వుంటాయి. వాటి పనుల మధ్య సజాతీయత వుండదు. అన్ని ఒకే పనులను నిర్వహించవు. ద్రవ్య మార్కెట్టులోని కొన్ని అంగాలు కేంద్రబాంకు పరిధిలో వుండవు. బాంకు అందుబాటులో వుండవు. (ఉదాహరణకు భారతీయ ద్రవ్యమార్కెట్టులోని వడ్డీ వ్యాపారులు, దేశీయ బాంకర్లు) కేంద్రబాంకు విధానాలు వాటికి వర్తించవు. తత్ఫలితముగా కేంద్రబాంకు నాయకత్వము/ఆధిపత్యము నామమాత్రంగానే వుంటుంది.

### 13.8.2 భిన్నమైన వడ్డీ రేట్లు

ద్రవ్య మార్కెట్టులోని వడ్డీ రేట్లలో చాలా వ్యత్యాసాలుంటాయి. కేంద్ర బాంకు రేటుకు మార్కెట్టు రేటుకు మధ్య సంబంధము వుండదు. మార్కెట్టు రేటు బాంకురేటుతో చేసేదేమి ఉండదు. వాటి రేట్లలో వ్యత్యాసము చాలా వుంటుంది. మార్కెట్టంతా ఒకే విధముగా వుండదు. వడ్డీ రేట్లలో ప్రాంతీయ అసమానతలు వుంటాయి. తీసుకునేవారిని బట్టి సంస్థను బట్టి వడ్డీరేట్లు మారుతూ వుంటాయి. దీని ఫలితమే అసంఘటిత ద్రవ్యమార్కెట్టులో బాంకురేటు విధాన వైఫల్యము పరపతి నియంత్రణకు బాంకురేటు లోని మార్పులు ఉపయోగపడవు.

### 13.8.3 అసంతులిత (సంస్థల) అభివృద్ధి

ద్రవ్యమార్కెట్టు లోని వివిధ బాగాలు సమానంగా, సక్రమంగా అభివృద్ధి చెంది వుండవు. పరిపూర్ణముగా అభివృద్ధి చెందిన బిల్లు మార్కెట్టు, స్వల్పకాలిక ఋణమార్కెట్టు వుండవు. మూలధన మార్కెట్టు అంటే దీర్ఘకాలిక ఋణాల మార్కెట్టు వెనుకబడి వుంటుంది. స్వల్పకాలిక, దీర్ఘ కాలిక ఋణ మార్కెట్ల మధ్య నిర్దిష్టమైన బేధము వుండదు. ఈ బీదదేశాలలోని ద్రవ్యమార్కెట్టులో అన్ని వసతులు సమకూర్చబడి వుండవు. కారణం ఒక భాగములేకపోవడం లేదా వుండి పూర్తిగా అభివృద్ధి చెందకపోవటం. ఇందుమూలంగా ద్రవ్యమార్కెట్టు అభివృద్ధిలో అసమతౌల్యము ఏర్పడుతుంది. బిల్లు మార్కెట్టుగాని, లేదా స్వీకృతి మార్కెట్టుగాని అసలుండకపోవచ్చు.

### 13.8.4 నిర్మాణంలో స్థిరత్వములోపించుట

బాంకింగ్ వ్యవస్థ నిర్మాణములో అస్థిరత్వము కారణంగా అసం ఘటిత ద్రవ్యమార్కెట్టులో తరచు బాంకులు దివాళా తీస్తు వుంటాయి. ప్రజలకు బాంకుల మీద నమ్మకం తగ్గుతుంది. ప్రజలలో బాంకు అలవాటును బాంకింగ్ పరిశ్రమను అభివృద్ధి పరచుటకు అవరోధమౌతుంది. వాణిజ్య బాంకులు పరపతిని సృష్టించి, పంపిణీ చేయలేకపోతాయి. ప్రజలకు కేంద్ర బాంకు కాగితాలలోను, నాణ్యాలలోను జారీ చేసే చట్టబద్ధమైన ద్రవ్యాన్నే నమ్ముతారు. చెక్కుల పద్ధతి ప్రజాదరణ పొందదు. దీని మూలంగా వాణిజ్య వ్యాపారాలు మందకొడిగా నడుస్తాయి.

### 13.8.5 అవ్యాకోచపు ద్రవ్య మార్కెట్టు

అసంఘటిత ద్రవ్యమార్కెట్టులో కేంద్రబాంకు డిమాండుకు తగినట్టుగా ద్రవ్యము సప్లైని మార్చుటకు కష్టతరమౌతుంది. తత్ఫలితంగా జంతు సంబంధమైన కొరత ఏర్పడుతుంది. వడ్డీరేట్లు మారుతూ వుంటాయి. ఒక కాలములో కొరత వున్నప్పుడు రేటు పెరుగుదల లేనప్పుడు రేటు పడిపోవటము.

### 13.8.6 శక్తివంతము కాని కేంద్ర బాంకు

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోనిఅసంఘటిత ద్రవ్య మార్కెట్టులో కేంద్రబాంకు శక్తివంతంగా ద్రవ్యవిధానాన్ని అమలుపర్చలేదు. బాంకురేటు విధానము, ఓపన్ మార్కెటు వ్యవహారాలు మొదలగు పరపతిని యంత్రణాపద్ధతులు కేంద్రబాంకు ఉపయోగించినప్పుడు ఆశించిన ఫలితాల నివ్వవు. అలాంటి మార్కెట్టులో ద్రవ్య నిర్వహణ పద్ధతులు, సాధనాలు పూర్తిగా విజయవంతము కావు.

---

## 13.9 సారాంశము

---

స్వల్పకాలిక నిధుల మార్కెట్టును ద్రవ్యమార్కెట్టు అంటారు. ఇది మూలధన మార్కెట్టు కన్న భిన్నమైనది. దీర్ఘకాల నిధుల మార్కెట్టు మూలధనమార్కెట్టు, కేంద్ర బాంకు, వాణిజ్యబాంకులు, డిస్కౌంట్ గృహాలు మొదలగు సంస్థలు ద్రవ్య మార్కెట్టులోని అంతర్భాగాలు ఋణదాతలకు ఋణగ్రస్తులకు మధ్య వారధిగా వుండి ద్రవ్యమార్కెట్టు స్వల్పకాలిక నిధులను సమకూర్చుతూ మరెన్నో విధులను నిర్వహిస్తుంది. పిలుపు ద్రవ్యమార్కెట్టు, పూచి ఋణ మార్కెట్టు ఇంకా ఎన్నో ఉపమార్కెట్లు కలిసి సమగ్ర సమన్విత ద్రవ్య మార్కెట్టుగా ఆవిర్భవిస్తాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య మార్కెట్టుకున్న కొన్ని లక్షణాలు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య మార్కెట్టులో కనపడవు.

రచన : డా॥ కే. చంగల్ రావు

## .10 సంప్రదింపు పుస్తకాలు

| | | |
|---|---|---|
| డి. యమ్. మిథాని | - | కరెన్సీ అండ్ బాంకింగ్ |
| కె.పి.యమ్. సుందరం | - | మని, బ్యాంకింగ్ అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ |
| ఎ.వి. రంగనాథాచారి అండ్ పాక్ | - | కరెన్సీ అండ్ బాంకింగ్ |

## .11 నమూనా పరీక్షా ప్రశ్నలు

ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో సమాధానము వ్రాయుము.

1. 'ద్రవ్యమార్కెట్టు' అనగా నేమి. అందలి భాగములను వివరింపుము.
2. ద్రవ్యమార్కెట్టు లోని ఉపమార్కెట్టును క్లుప్తముగా వర్ణింపుము.
3. అభివృద్ధి చెందిన ద్రవ్యమార్కెట్టు లక్షణాలెవ్వి?
4. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యమార్కెట్టు లక్షణాలెవ్వి?

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి సుమారు 15 పంక్తులలో సమాధానము వ్రాయుము.

1. ద్రవ్యమార్కెట్టుకు, మూలధన మార్కెట్టుకు మధ్యగల తేడాను తెల్పుము.
2. ద్రవ్య మార్కెట్టు విధులెవ్వి?
3. 'పిలుపు ద్రవ్య మార్కెట్టు' 'బిల్లు మార్కెట్టు' అనగా నేమి వివరింపుము.

●●●

BRAOU

# భాగం – 14 : భారతదేశంలో ద్రవ్య మార్కెట్, మూలధన మార్కెట్

విషయ క్రమం


14.0 లక్ష్యాలు మరియు ఉద్దేశాలు
14.1 భారతదేశ ద్రవ్యమార్కెట్
14.2 భారతదేశ ద్రవ్యమార్కెట్ స్వరూపం మరియు భాగాలు
14.3 భారతదేశ ద్రవ్యమార్కెట్ లో వున్న ఉపమార్కెట్లు
14.4 క్రమబద్ధమైన మరియు క్రమబద్ధంకాని రంగాల మధ్య గలతేడా
14.5 భారతదేశ ద్రవ్యమార్కెట్ లో వున్న ఉప మార్కెట్లు
14.5.1 పిలుపు ద్రవ్యమార్కెట్
14.5.2 అనుషంగిక ఋణ మార్కెట్
14.5.3 బిల్లు మార్కెట్
14.6 భారతదేశ ద్రవ్యమార్కెట్ లో లోపాలు
14.7 రిజర్వుబాంకు మరియు భారతదేశ ద్రవ్యమార్కెట్
14.8 వాఘల్ కమిటి
14.8.1 ముఖ్య సిఫార్సులు
14.8.2 భారతరిజర్వు బాంకు తీసుకున్న చర్యలు
14.9 దీర్ఘ కాలిక ఆర్థికావసరాలు లేదా మూలధన మార్కెట్
14.10 మూలధన మార్కెట్ భావన మరియు భారతదేశ మూలధన మార్కెట్ లో భాగాలు
14.11 ద్రవ్యమార్కెట్ మరియు మూలధన మార్కెట్ – సరిపోల్చుట
14.12 భారతదేశ మూలధన మార్కెట్ వర్గీకరణ
14.13 స్వాతంత్ర్యానికి పూర్వము భారతదేశమూలధన మార్కెట్
14.14 స్వాతంత్ర్యానంతరము భారతదేశ మూలధన మార్కెట్
14.15 స్వాతంత్ర్యానంతరము భారతదేశ మూలధనమార్కెట్ అభివృద్ధి
14.16 స్టాక్ ఎక్స్చేంజి మరియు మూలధన మార్కెట్ వర్గీకరణ
14.16.1 స్టాక్ ఎక్స్చేంజి లక్షణాలు
14.16.2 భారతదేశంలో స్టాక్ ఎక్స్చేంజీల నియంత్రణ
14.17 దృక్పథము
14.18 సారాంశము
14.19 సిఫార్సు చేసిన పుస్తకాలు
14.20 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 14.0 లక్ష్యాలు మరియు ఉద్దేశాలు

గత పాఠంలో అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందని దేశాలలో వుండే ద్రవ్య మార్కెట్ల గురించి మనము నేర్చుకొన్నాము. భారతదేశ ద్రవ్యమార్కెట్ మరియు మూలధన మార్కెట్.



BRAOU

వ్యవస్థ , విధులు మొదలైన వాటిని గురించి తెలియచేయడమే ఈ పాఠం యొక్క ఉద్దేశం. ఈ పాఠాన్ని చదివిన తర్వాత మీరు :


- భారతదేశ ద్రవ్యమార్కెట్ యొక్క స్వభావం కూర్పు మరియు లోపాలను చర్చించగల్గి వుండాలి.
- భారతదేశ మూలధన మార్కెట్ యొక్క కూర్పును, మరియు స్వాతంత్ర్యానికి పూర్వము మరియు తర్వాత దాని అభివృద్ధిని గూర్చి తెలియజేయగల్గి వుండాలి.
- ద్రవ్య మార్కెట్ మరియు మూలధన మార్కెట్ మధ్య గల తేడాలను వివరిస్తూ, అవి ఒక దానిపై మరొకటి ఏవిధంగా ఆధారపడి వుండాలో చెప్పగల్గి వుండాలి, మరియు
- మూలధనమార్కెట్ లో స్టాక్ ఎక్స్ఛేంజీల పాత్ర ఏమిటో విశదీకరించగల్గి వుండాలి.

## 14.1 భారతదేశ ద్రవ్యమార్కెట్

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, భారతదేశ ద్రవ్యమార్కెట్ తక్కువ అభివృద్ధి చెందిన లేదా వ్యవస్థీకృతం కాని ద్రవ్యమార్కెట్ యొక్క లక్షణాలను కల్గి వున్నది. దాన్ని రెండు భాగాలుగా లేదా రంగాలుగా విభజించవచ్చు. ఎ) వ్యవస్థీకృతం చెందిన ద్రవ్యమార్కెట్. ఇది బాగా అభివృద్ధి చెందినందున దీన్ని ఆధునికరంగం అని కూడా అంటారు. బి) వ్యవస్థీకృతం కాని ద్రవ్య మార్కెట్. ఈ విభజన సమగ్రత మరియు సమన్వయం లేకపోవడాన్ని సూచిస్తుంది. వ్యవస్థీకృత రంగ భాగా లేవనగా భారతీయ రిజర్వుబాంకు, భారతీయ స్టేట్ బాంకు మరియ దాని అనుబంధ బాంకులు, జాతీయం చేయబడిన బాంకులు, ప్రయివేటు బాంకులు, సహకార బాంకులు, విదేశీ మారక బాంకులు మరియు వ్యవస్థీకృతం కాని రంగంలోని భాగాలేవనగా- దేశీయ బాంకులు, వడ్డీ వ్యాపారులు ( వీరిని మార్వడీలు, షావుకార్లు, మహాజనులు, సేట్ లు, శరాఫ్స్, చేతియార్లు అని వివిధ రకాల పేర్లతో పిలుస్తుంటారు. వారు గ్రామీణ మరియు పల్లె ప్రాంతాలలో వ్యాపారానికి అవసరమైన ధనాన్ని ఋణంగా యిస్తారు). చిట్ ఫండ్స్, ఋణ ఆఫీసులు, నిధులు మొదలైనవి. భారతదేశ ద్రవ్యమార్కెట్ కు పెద్దయిన భారతీయ రిజర్వుబాంకు యొక్క నియంత్రణ యీ వ్యవస్థీకృతం కాని రంగంపై లేదు. కేవలం దాని నియంత్రణ వ్యవస్థీకృత రంగానికే పరిమితం అయ్యింది.

## 14.2 భారతదేశ ద్రవ్యమార్కెట్ స్వరూపం (నిర్మాణం) మరియు భాగాలు

పైన చూపిన విధంగా నిర్మాణాత్మకంగా భారతదేశ ద్రవ్యమార్కెట్టును క్రమబద్ధమైన మరియు క్రమబద్ధం కాని రంగాలుగా విభజించవచ్చు. తిరిగి యివి వేర్వేరు భాగాలును కల్గివున్నాయి. వాటి నిర్మాణము మరియు భాగాలను యీ దిగువ పటంలో చూపడమైనది. వాటి విధుల యొక్క పూర్తి వర్ణన యీ పుస్తకంలోనే చర్చించడమైనది.



మరియు దాని 7 అనుబంధాలు    20 బాంకులు    బాంకులు

షెడ్యూల్డు బాంకులు    నాన్-షెడ్యూల్డు బాంకులు

భారతీయ    విదేశీయ

## 14.3 భారతీయ ద్రవ్యమార్కెట్ లక్షణాలు

బాగా వ్యవస్థీకృతం కాని భారతదేశ ద్రవ్య మార్కెటు లక్షణాలు కింది విధంగా వున్నాయి.

**విభజన :** ద్రవ్యమార్కెట్‌ను క్రమబద్ధమైన మరియు క్రమబద్ధ కాని రంగాలుగా విభజించడం వలన వాటి మధ్య సంబంధం మరియు సహకారం లేకపోవడం అనేది కొట్టొచ్చినట్లుగా కనిపించే లక్షణం. ఈ కారణంగాయీ రెండూ రంగాల మధ్య సమగ్రత లోపించడం వలన వడ్డీ రేట్లలో చాలా వ్యత్యాసాన్ని యీ రంగాలలో గుర్తించవచ్చు.

**ఉపప్రభుత్వ ఆర్థికసంస్థల ఉనికి** భారతదేశ ద్రవ్య మార్కెట్‌లో పెద్ద వాణిజ్య బాంకులతో పాటు అనేకమైన ఉప-ప్రభుత్వ ఆర్థిక సంస్థలను కూడా వ్యవస్థీకృత రంగంలో కన్పిస్తున్నాయి. ఈ సంస్థలు ముఖ్యంగా పరిశ్రమలకు దీర్ఘకాలిక పరపతిని కల్పిస్తాయి.

**అభివృద్ధి చెందిన బిల్లు మార్కెట్ లేక పోవడం :** గత అనేక సంవత్సరాలుగా రిజర్వుబాంకు నిరంతర కృషి జరుపుతున్నప్పటికీ, దేశంలో బిల్లు మార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి సాధ్యం కాకపోయింది.నిజానికి ఇది భారతదేశంలో ద్రవ్య మార్కెట్ అభివృద్ధికి ఆటంకము.

**క్రమబద్ధం కాని రంగంపై నియంత్రణ లేకపోవడం :** దేశీయ బాంకర్లు తమకు నచ్చిన రీతిలో వారి వ్యాపారాన్ని కొనసాగించడానికి దాదాపు పూర్తి స్వేచ్ఛను కల్గి వున్నారు. స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఋణాల మధ్య ఏ విధమైన భేదం లేదు. క్రమబద్ధంకాని రంగంలో కూడా బహుళ వడ్డీ రేట్లు వున్నాయి.

**డిస్కౌంట్ హౌసెస్ లేక పోవడం :** భారత ద్రవ్య మార్కెట్ లో వాణిజ్య బిల్లులు లేకపోవడం లేదా కొరతగా వుండటం యిందుకు ముఖ్య కారణంగా చెప్పవచ్చును.

**ఇంటర్ బాంకు మార్కెట్ల ఉనికి :** భారతదేశ ద్రవ్య మార్కెట్ మరోముఖ్య లక్షణమేమనగా ఇంటర్ బాంకు మార్కెట్లు దేశంలో వుండటం. ఇంకో మాటలో చెప్పాలంటే ద్రవ్య మార్కెట్ వివిధ భాగాలను అనగా బాంకులు అవసరసమయాల్లో ఒకరికొకరు అప్పు తీసుకోవచ్చును.

## 14.4 క్రమబద్ధమైన మరియు క్రమబద్ధంకాని రంగాల మధ్య గల భేధం

క్రమబద్ధంకాని భారతదేశ ద్రవ్యమార్కెట్ క్రమబద్ధమైన రంగపు ద్రవ్యమార్కెట్‌లో యీ క్రింది తేడాలను కల్గివున్నది.

**ఋణాల మరియు వర్తకపు కలయిక :** క్రమబద్ధం కాని ద్రవ్య మార్కెట్ ఏజెన్సీలు అనగా వడ్డీ వ్యాపారులు మరియు దేశీయ బాంకర్లు ద్రవ్యాన్ని ఋణంగా యివ్వడం మరియు వర్తకం చేయడం అనే మిశ్రమ వ్యాపారాన్ని నిర్వహిస్తారు.

**లాంఛనాప్రాయంకాని సంబంధాలు :** వడ్డీ వ్యాపారులు మరియు దేశీయ బాంకర్లు ఋణాలు తీసుకునే వారితో లాంఛనప్రాయం కాని సంబంధాలు కల్గి వుంటారు.

**సరళత్వము :** వారు ఖాతాలను అందరికీ అర్థమయ్యేలా, దేశీయవాళీగా మరియు మాతృభాషలో నిర్వహిస్తారు.

**సౌలభ్యం :** వారిఋణ కార్యకలాపాలు స్వభావంలో సరళత్వాన్ని కల్గి వుంటాయి. అన్ని రకాల ఉద్దేశాల కొరకు వారు ఋణాలనిస్తారు. అంతేకాకుండా పాత ఋణాన్ని తీర్చకముందే కొత్త ఋణాలనిస్తారు.

**ఋణం తీసుకునే వారితో వ్యక్తిగత సంబంధాలు :** వారి వ్యాపారం ఋణం తీసుకునేవారితో వున్న వ్యక్తి గత సంబంధాలపై ఆధారపడి వుంటుంది.

**వ్యాపార రహస్యము :** వడ్డీ వ్యాపారుల మరియు దేశీయ బాంకర్ల ఆర్థిక వ్యవహారాలు అన్ని రహస్య లావాదేవీలే. దేశీయ ఏజెన్సీలైన వడ్డీ వ్యాపారులు మరియు దేశీయ బాంకుల పనితీరు ఆధునిక ద్రవ్యమార్కెట్ సంస్థల పని తీరుకంటే భిన్నంగా వుంటుంది.

## 14.5 భారతదేశ ద్రవ్య మార్కెట్‌లో వున్న ఉప మార్కెట్లు

భారతదేశ ద్రవ్యమార్కెట్ లో కొన్ని ఉపమార్కెట్ లున్నాయి. అవిపిలుపు ద్రవ్యమార్కెట్, అనుషంగిక ఋణ మార్కెట్ మరియు బిల్లు మార్కెట్ ఇవి ప్రధానమార్కెట్‌కు అంతర్భాగంగా వుంటాయి. వీటిద్వారానే మార్కెట్ భాగాలు దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక అప్పుయిచ్చే మరియు పుచ్చుకునే పని చేస్తాయి. ఈ ఉపమార్కెట్లు కూర్పు మరియు విధులను యిక్రింద చర్చించడం జరిగింది.

### 14.5.1 పిలుపు ద్రవ్య మార్కెట్

భారతదేశంలో పిలుపు ద్రవ్యమార్కెట్, భారతీయ వాణిజ్యబాంకులు పరస్పరం అత్యల్పకాలం కోసం ద్రవ్యాన్ని యిచ్చిపుచ్చుకోవడాన్ని సూచిస్తున్నది. పిలుపు ద్రవ్యమార్కెట్ లో ద్రవ్యాన్ని తీసుకోవడానికి అదనపు సెక్యూరిటీలు అవసరం లేదు. భారతీయ పిలుపు ద్రవ్యమార్కెట్ కార్యకలాపాలు ప్రధానంగా బొంబాయి, కలకత్తా, కొంతవరకు మద్రాసు వంటి నగరాలకు పరిమితమైనాయి. ఇచ్చిపుచ్చుకొనే మొత్తం నిధులు రోజు రోజూకూ మారుతూవుంటాయి. అయితే యివి రూ॥ 70 కోట్లకు మించవు. భారతీయ వాణిజ్యబాంకులు, కొన్ని వినిమయ బాంకులు భారతదేశంలోని పిలుపు ద్రవ్య మార్కెట్‌కు సంబంధించిన ప్రధాన నిర్వాహకులు పిలుపు ద్రవ్యమార్కెట్ కార్యకలాపాలలో స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా పాల్గొనదు. 'గ్రిండ్ లేస్ బాంకు' న్యూయార్కుకు చెందిన 'ఫస్టు నేషనల్ సిటీ బంకు' వంటి వినిమయబాంకులు యీ మార్కెట్ లో ప్రధానంగా పాల్గొనే సంస్థలు. భారతదేశంలో పిలుపు ద్రవ్యమార్కెట్ అభివృద్ధి చెందలేదు. బొంబాయి, కలకత్తా మార్కెట్లలో వసూలు చేసే వడ్డీ రేట్లలో ఎంతో వ్యత్యాసమున్నది. భారతీయ పిలుపు మార్కెట్‌కు రెండు కాలాలుంటాయి. అవి 1. మందకొడికాలం (మే - అక్టోబర్) 2. పని వత్తిడి కాలం (నవంబర్ - ఏప్రిల్).

### 14.5.2 అనుషంగిక ఋణ మార్కెట్

భారతీయ ద్రవ్యమార్కెట్ లోని మరొక ప్రముఖమైన భాగం అనుషంగిక ఋణ మార్కెట్. ఈ మార్కెట్ లో ఋణాలను మూడు రుపాలలో యివ్వడం జరుగుతుంది. 1. ఋణం 2.ఒవర్ డ్రాఫ్టు 3. నగదు పరపతి ప్రభుత్వ బాండ్లు, ప్రథమ తరగతి కంపెనీ వాటాలు, సులభంగా అమ్ముడుబోయే, ధరలో ఎక్కువ వ్యత్యాసం లేని వ్యావసాయిక, యంత్రనిర్మిత వస్తువులు వంటి అదనపు సెక్యూరిటీల మీద ఋణాలనిస్తారు. షెడ్యూల్డ్ వాణిజ్యబాంకులకు సంబంధించిన ఆస్తులలో ఎక్కువ భాగం యీ అనుషంగిక ఋణాల రూపంలో ఉంటాయి.



BRAOU

### 14.5.3 బిల్లు మార్కెట్

బిల్లు మార్కెట్ భారతదేశంలో 1952లో స్థాపితమైంది. భారతీయ వాణిజ్యబాంకులు, విదేశీ బాంకులు వినిమయ బిల్లులను ఆమోదిత పార్టీల అర్థమైన వాణిజ్యపత్రాలనూ డిస్కౌంటూ చేస్తాయి. దేశీయ బిల్లులను 90 రోజుల వ్యవధి గల స్వల్పకాలిక ప్రభుత్వ సెక్యూరిటీలను బిల్లు మార్కెట్ స్వీకరిస్తుంది.

బిల్లు మార్కెట్లు భారతదేశంలో చాలా తక్కువసంఖ్యలో వున్నాయి. రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా, బిల్లు మార్కెట్లను ప్రోత్సహించడానికి ప్రత్యేక సౌకర్యాలను ప్రకటించినప్పటికీ అవి అభివృద్ధిని సాధించలేదు. దేశానికి సంబంధించిన అంతర్గత వర్తకంలో ఎక్కువ భాగం ప్రధానంగా వ్యవసాయక వస్తువులకు సంబంధించి ఉన్నందువల్ల అంతర్గత బిల్లుల కొరత వున్నది. అందుచేత భారతదేశంలోని బిల్లు మార్కెట్ విదేశీవర్తకం చేసే వస్తువులు, స్వల్పకాలిక ప్రభుత్వ సెక్యూరిటీల కోసమే మనుగడసాగిస్తున్నది. మనదేశంలో కూడా మంచి బిల్లు మార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి ద్రవ్య అధికారులు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు.

---

**అవగాహన ప్రశ్న - 1**

---

1. భారతదేశ ద్రవ్యమార్కెట్ యొక్క భాగాలేవి?
2. భారతదేశ ద్రవ్యమార్కెట్‌లో వున్న ఉపమార్కెట్లేవి ?

### 14.6 భారతదేశ ద్రవ్యమార్కెట్‌లో లోపాలు

జాతీయ ద్రవ్యమార్కెట్ అభివృద్ధి చెందుతున్న దేశ మార్కెట్ అవడం వలన అది పూర్తిగా అభివృద్ధి చెందడం కాని లేదా పూర్తి వ్యవస్థీకరణ చెందిన ద్రవ్య మార్కెట్‌గా వుండటం గాని జరుగలేదు. అది ఎన్నో లోపాలను కల్గి వుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. ఆ లోపాలు ఏవనగా:

**విభజన మరియు సమైక్యత లేకపోవడం :** భారతీయ ద్రవ్యమార్కెట్‌ను వ్యవస్థీకృత మరియు అవ్యవస్థీకృత రంగాలుగా విభజించడం ద్రవ్యమార్కెట్‌లో వున్న వివిధ భాగాలు లేదా రంగాల మధ్య సమగ్రత మరియు సమైక్యత లేకపోవడాన్ని సూచిస్తుంది. పూర్తిగా ఆధునికమైన వ్యవస్థీకృత మరియు శాస్త్రీయంగా కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఆర్థిక సంస్థల యొక్క వ్యవస్థీకృత రంగ యూనిట్లు ఏవనగా అగ్రస్థానంలో భారతీయ రిజర్వుబాంకు, ప్రయివేటు మరియు పబ్లిక్ రంగాలలో వున్న షెడ్యూల్డ్ మరియు నాన్ షెడ్యూల్డ్ వాణిజ్యబాంకులు మరియు సహకార బాంకులు వ్యవస్థీకృతం కాని రంగంలో దేశీయ బాంకులు, వడ్డీ వ్యాపారులు, చిట్‌ఫండ్‌లు మొదలైనవి విపరీతంగా విస్తరించాయి. ఈ రంగాల సనాతన సాంప్రదాయాల దృక్పథంలో పనిచేయడం వలన శాస్త్రీయ నిర్వహణకు అవకాశం లేదు. ఇవిసక్రమంగా నిర్వహించబడటం లేదు. ఈ విధంగా యిది అసంతులిత లక్షణాన్ని కల్గివుండి, దాని ఉపమార్కెట్లలో ఒకదానికి మరొకటి పొంతన లేకుండా వున్నాయి.

**వివిధ వడ్డీ రేట్లు మరియు విధానాలు :** భారతీయ ద్రవ్యమార్కెట్ యొక్క కూర్పులో సజాతీయత లేకపోవడం వల్ల వివిధ ఆర్థిక సంస్థల నిర్మాణము మరియు వడ్డీ రేట్ల లోనేకాకుండా ఋణాల నిచ్చే విధానాలలోకూడా వైరుధ్యం కన్పిస్తున్నది. వడ్డీ వ్యాపారులు విపరీతమైన వడ్డీ రేట్లను చార్జ్ చేస్తూ, ముఖ్యంగా అనుత్పాదక ఉద్దేశాల కొరకే అప్పులిస్తూ వుంటారు.

**భారతీయ రిజర్వుబాంకు నియంత్రణ చాలినంతగా లేకపోవడం :** భారతదేశ ఉన్నత ద్రవ్యాధికారైన కేంద్ర బాంకు అనగా రిజర్వుబాంకు ద్రవ్యమార్కెట్‌లో అవ్యవస్థీకృత భాగం యొక్క విధానాలు మరియు పనితీరుపై సరియైన నియంత్రణ చేయలేకపోతుంది. ఈ రంగం గ్రామీణ ఆర్థిక రంగంలో అతిపెద్ద పాత్రను నిర్వహిస్తుంది.

BRAOU

**అవ్యాకోచత్వము మరియు అస్థిరత్వము :** భారతీయ ద్రవ్యమార్కెట్ అవ్యాకోచత్వం కల్గి వుండి డిమాండుకు అనుగుణంగా అది ద్రవ్య సరఫరాను సర్దుబాటు చేయలేక పోతుంది. అంతేకాకుండా రిజర్వుబాంకు నియంత్రణ లేకపోవడం వలన అది అస్థిరత్వాన్ని కల్గి వున్నది. బాంకు తప్పుల వలన ఏర్పడిన అస్థిరత ప్రజల నమ్మకంపై ప్రభావాన్ని చూపుతాయి. అవ్యాకోచత్వము మరియు అస్థిరత్వము అనేవి దేశ సత్వర ఆర్థికాభివృద్ధికి అవరోధాలుగా వుంటాయి.

**అభివృద్ధి చెందని బిల్లు మార్కెట్ :** వ్యవస్థీకృత ద్రవ్య మార్కెట్ లో ముఖ్యమైన భాగం బిల్లు మార్కెట్ కూడా భారతదేశంలో అంతగా అభివృద్ధి చెందలేదు. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి నట్లయితే, మొదటి తరగతి వాణిజ్య వినిమయ బిల్లులు మనదేశంలో కొరతగా వున్నాయి. వినిమయబిల్లులను వ్రాయకుండా భారతీయ వర్తకులు హుండీలకు అలవాటు పడ్డారు. అంతేకాక హుండీలను మరియు బిల్లులను వ్రాయడంలో కూడా ఇండియాలో ప్రామాణీకరణ లేదు.

ఇంకా మనదేశంలో బాంకింగ్ అలవాటు ఎక్కువగా అభివృద్ధి చెందలేదు. కాబట్టి అరువు వ్యవహారాల కన్నా నగదు వ్యవహారాలే బాగా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. ఈ పరిస్థితుల కారణంగానే, చాలినంత బిల్లుల సరఫరా జరుగుటలేదు.

**బాంకర్ల అంగీకారం లేకపోవడం :** భారతదేశంలో బాంకులచేత 'బాంకర్ల పరపతి అంగీకారం' అనేది అభివృద్ధి చెందలేదు.

**చాలినంతగా లేని బాంకింగ్ సదుపాయాలు :** భారతదేశం అతి పెద్ద దేశం. ఈ దేశంలో కొంతభాగంలో మాత్రమే బాంకింగ్ సంస్థలు విస్తరించబడివున్నాయి. వాటి సంఖ్య కాని లేదా విస్తరణ కాని చాలినంతగా లేదు. ఈ కారణం గానే ప్రయివేటు వ్యక్తులైన వడ్డీ వ్యాపారులు, దేశీయ బాంకర్లు, మొదలైన వారు ఆధిక్యతను సంతరించుకున్నారు. వీరు అప్పులివ్వడం మరియు వర్తకం చేయడం అనే కార్యకలాపాలను మిళితం చేస్తూ, తక్కువ నిధులతో పొందే వీలు జరుపుతారు. డిమాండును తట్టుకోవడానికి వారికి ఆర్థిక వనరులు చాలినంతగా వుండవు.

## 14.7 రిజర్వుబాంకు మరియు భారతదేశ ద్రవ్యమార్కెట్

భారతీయ రిజర్వు బాంకు ప్రస్తుతమున్న లోపాలను సరిదిద్ది, మంచి ద్రవ్యమార్కెట్ లను దేశంలో అభివృద్ధి చేయడానికి అనేక చర్యలు తీసుకున్నది, వాటిలో ముఖ్యమైనవి.

i). 1952 మరియు 1972 సంవత్సరాలలో రెండు స్కీములను ప్రవేశపెట్టడం వలన, రిజర్వుబాంకు మంచిబిల్లు మార్కెట్ ను అభివృద్ధి చేయడానికి మరియు బాంకింగ్ పద్ధతిలో బిల్లుల వాడకాన్ని ప్రోత్సహించడానికి తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నది. వాడకం కొరకు వివిధ రకాల అర్హత బిల్లులను కూడా పెంచినది.

ii). దేశీయ బాంకుల పనితీరును అభివృద్ధి చేయడానికి అనేక చర్యలు తీసుకున్నది. అవి ఏవనగా ఎ) వారి రిజిస్ట్రేషన్, బి) ఖాతాలను ఆడిట్ చేసి, భద్రపరచడం, సి) బాంకుల ద్వారా ఆర్థిక సర్దుబాటును కల్పించడం మొదలైనవి.

iii). భారతీయ రిజర్వు బాంకు ద్రవ్యమార్కెట్ యొక్క వ్యవస్థీకృత రంగంలో చాలా సమర్థవంతంగా వున్నది. ద్రవ్యమార్కెట్ యొక్క వివిధ భాగాలను సంఘటితం చేసి,సమన్వయపర్చ టానికి బాంకు ఎన్నో విధాలను రూపొందించి, ఆచారాలను ఆచరిస్తుంది. రిజర్వుబాంకు ప్రయత్నాల వలనే వ్యవస్థీకృత రంగంలో అవ్యవస్థీకృత రంగంలో కంటే ఎక్కువ సమన్వయం కన్పిస్తుంది. అంతేకాకుండా యీరెండు రంగాల మధ్య కూడా సమన్వయం చేకూరుతుంది.

iv). ద్రవ్య మార్కెట్ యొక్క వివిధ భాగాల మధ్య ఉండే తేడాను సాధ్యమైనంత వరకు తగ్గించారు. బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 రూపొందటం వలన, లైసెన్సింగ్, శాఖల ప్రారంభం, వాటా మూలధనం, యివ్వాల్సిన ఋణాల రకాలు మొదలైన విషయాలలో దేశంలో వున్న అన్ని బాంకులను రిజర్వుబాంకు సమానంగా పరిగణించినది.

v). మంచి ద్రవ్యమార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి, కొన్ని చిన్న బాంకులను పెద్ద బాంకులతో సంయోగం చేసి కలపడానికి ఎన్నో చర్యలు తీసుకున్నది. ఈ విధంగా చేయడం వలన దేశంలో బాంకింగ్ సదుపాయాలను విస్తరించడానికి వీలుకుదిరింది.

vi). ద్రవ్యమార్కెట్ యొక్క వివిధ రంగాలు మధ్యగాని లేదా వివిధ రంగాల మధ్య గాని లేదా వివిధ ప్రాంతాల మధ్యగాని వడ్డీ రేట్లలో వున్న తారతమ్యాన్ని రిజర్వుబాంకు సాధ్యమైనంత వరకు తగ్గించినది. ఇప్పుడు బాంకు రేటు మార్పుకు దేశ వడ్డీ రేటు నిర్మాణము చాలా సున్నితమైనది.

ఈ విధంగా భారతీయ రిజర్వుబాంకు భారతదేశ ద్రవ్యమార్కెట్‌లో వున్న ముఖ్య లోపాలను తొలగించి దాని అభివృద్ధికి ఎంతగానో తోడ్పడటంలో సఫలీకృతమైనది. కాని, ద్రవ్యమార్కెట్‌ను నియంత్రించడంలో రిజర్వుబాంకు కొన్ని యిబ్బందులను ఎదుర్కొంటున్నది.

i). బిల్లు మార్కెట్ లేకపోవడం వలన బిల్లును యిస్తూ ద్రవ్య మార్కెట్ నుండి మిగులు నిధులను తీసుకోవడానికి రిజర్వుబాంకు సామర్థ్యం పరిమితమయింది.

ii). ద్రవ్యమార్కెట్‌ను సంఘటితం చేసి సమగ్రతను సాధించే కృషిలో దేశీయ బాంకర్ల ఉనికి అవరోధంగా ఉన్నది.

iii). ద్రవ్యమార్కెట్‌ను నియంత్రించడంలో పిలుపు ద్రవ్య మార్కెట్ చాలినంతగా అభివృద్ధి చెందకపోవడం మరొక యిబ్బంది. బాంకులు వారి నగదు రిజర్వులు మరియు డిపాజిట్ల మధ్య స్థిరమైన నిష్పత్తిని వుంచరు. బాంకుల విధానాలను ప్రభావితం చేయడానికి రిజర్వుబాంకు ఓపెన్ మార్కెట్ కార్యకలాపాలను పెద్దమొత్తంలో చేపట్టాల్సి వస్తుంది.

## 14.8 భారతదేశ ద్రవ్య మార్కెట్ అభివృద్ధి కొరకు వాఘల్ కమిటీ

ద్రవ్యమార్కెట్‌ను అభివృద్ధి చేయడం కొరకు, ఆ బాంకుల పని తీరుపై, సమగ్రమైన అవగాహన అవసరమని రిజర్వుబాంకు భావించినది. అందులో భాగంగానే భారతీయ రిజర్వుబాంకు గవర్నర్ సెప్టెంబర్, 1986లో శ్రీ యం.వాఘల్ అధ్యక్షతన ద్రవ్యమార్కెట్‌పై ఒక వర్కింగ్ గ్రూపును నియమించడం జరిగింది.

### 14.8.1 ముఖ్య సిఫార్సులు

1. భారతీయ బాంకుల అసోసియేషన్ (సమాఖ్య) పిలుపు ద్రవ్యంపై నిర్ణయించిన ప్రస్తుతమున్న వడ్డీ రేటు పరిమితిని తొలగించాలి. పిలుపు ద్రవ్యరేట్లు మార్కెట్టు శక్తులచేత ఎట్లాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్ణయించబడాలి.
2. పిలుపు ద్రవ్య మార్కెట్ తప్పనిసరిగా ఇంటర్– బాంకు మార్కెట్‌గా వుండాలి.
3. ఇంటర్ – బాంకు కాల పరిమితి డిపాజిట్లపై వడ్డీ రేటును మార్కెట్ శక్తుల చేతనే నిర్ణయించబడాలి.
4. వడ్డీ రేట్లు మరియు చట్టబద్ధమైన సవరణలకు సంబంధించి అనేక ఫలవంతమైన చర్యలను తీసుకోవడం ద్వారా సరియైన బిల్లు సంస్కృతిని అభివృద్ధి చేయాలి.
5. అన్ని అరువు కొనుగోళ్ళకు చెల్లింపులను బిల్లుల రూపంలోనే చేయడానికి ప్రభుత్వం చొరవతీసుకోవలెను.

6. బిల్లులపై గరిష్ట డిస్కౌంటు రేటు సమానీకృత సార్థక వడ్డీ రేటయిన 16 శాతం కంటే మించరాదు.

7. సంస్థల చేత తిరిగి డిస్కౌంటింగ్ చేయడాన్ని సాఫీగా అనుమతించాలి.

8. స్వల్పకాలిక వాణిజ్య పేపర్లపై వడ్డీ రేటు సాఫీగా మార్కెట్ శక్తుల చేతనే నిర్ణయించబడాలి.

9. వాణిజ్య పేపరు మార్కెట్‌లో పాల్గొనే వారిపై ఎలాంటి ఆంక్షలు వుండరాదు.

10. 182 రోజుల ట్రెజరీ బిల్లులలో సక్రమమైన ద్వితీయ మార్కెట్‌ను అభివృద్ధి చేయడానికి, వేలం పాటలో క్రమం తప్పకుండా పాట పాడుతూ పాల్గొంటున్న వారు చాలా ఎక్కువమంది వుండేలా చూడాలి. అప్పుడు మారుతున్న పరిపక్వ పోర్ట్ పోలియోను అభివృద్ధిపర్చాలి.

11. ఏప్రిల్, 1987 నాటికి ట్రెజరీ బిల్లు రీఫైనాన్స్ సదుపాయాన్ని ప్రవేశపెట్టాలి. ప్రస్తుతం అమలులో వున్న ట్రెజరీ బిల్లు రేటు కంటే రీఫైనాన్స్‌రేటు కనీసం 1.5 శాతం పాయింట్లు ఎక్కువగా వుండాలి.

12. స్వల్పకాలిక ద్రవ్యమార్కెట్ పత్రాలను చూడటానికి స్వయంప్రతిపత్తి కల్గిన ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీని ఫైనాన్స్ హౌస్ ఆఫ్ ఇండియా పేరుతో స్థాపించాలి. దీనిని రిజర్వుబాంకు, పబ్లిక్‌రంగ బాంకులు మరియు ఆర్థిక సంస్థలు కల్సి ఉమ్మడిగా ఏర్పాటు చేయాలి.

13. ద్రవ్య మార్కెట్‌లో ప్రవేశపెట్టే ప్రతి కొత్త పత్రం రిజర్వుబాంకు ఆమోదం పొందాలి.

14. బిల్లులపై వున్న స్టాంపు డ్యూటీని తొలగించాలి.

### 14.8.2 భారతీయ రిజర్వుబాంకు తీసుకున్న చర్యలు

వర్కింగ్ గ్రూపు సూచనలకు ఆచరణలో పెట్టడానికి భారతీయ రిజర్వుబాంకు 1987లో యీ క్రింది చర్యలను తీసుకున్నది.

i) అప్పు తీసుకునేవారికి బిల్లు ఫైనాన్సింగ్ ఆకర్షణగా వుండటానికి ఏప్రిల్ 1, 1987 నుండి డిస్కౌంటు చేసే అన్ని రకాల బిల్లులపై గరిష్ట ఋణ రేటుకు లోబడి సార్థకమైన వడ్డీ రేటును గరిష్ట ఋణ రేటుకంటే 1 శాతం పాయింట్ తక్కువగా నిర్ణయించారు.

ii) రీ-డిస్కౌంటు మార్కెట్‌లోని అదనపు నిధులను ఆకర్షించడానికి బిల్లు రీ-డిస్కౌంటింగ్ రేటుపై వున్న పరిమితిని 11.5% నుండి 12.5%కి పెంచారు.

iii) బిల్లు రీ-డిస్కౌంటింగ్ మార్కెట్ అందుబాటులో వుండటానికి మార్కెట్‌లో పాల్గొనే వారి సంఖ్య ఎంపిక ప్రకారం ఎక్కువ చేసారు.

iv) బిల్లు ఫైనాన్సింగ్‌ను అభివృద్ధి చేయడానికి తీసుకున్న చర్యలలో భాగంగా ఎ) 1.4.1988 నుండి పెట్టుబడి పెట్టడం కొరకు క్రెడిట్ ఆథరైజేషన్ స్కీముకు లోబడి అన్ని పార్టీల అర్హత వసూళ్ళలో 75% మాత్రమే లెక్కలోకి తీసుకోవలయును. బి) C.A.S. అనగా క్రెడిట్ ఆథరైజేషన్ స్కీముకు లోబడి అదనపు తాత్కాలికదేశీయ బిల్లు పరిమితులను అన్ని వర్గాలకు మంజూరు చేయడానికి బాంకులకు విచక్షణ అధికారాలు యివ్వబడినాయి. మరియు సి) 1988 ఏప్రిల్ నాటికి అన్ని పార్టీలు క్రెడిట్ ఆథరైజేషన్ స్కీముకు లోబడి బిల్లు అంగీకార నిష్పత్తి అరువుకోనుగోళ్లలో 25% వుండేలాచూసుకోవాలి.

v) 182 రోజుల ట్రెజరీ బిల్లులను కల్గివుండే బాంకుల ద్రవ్యత్వాన్ని అధికంగా పెంచడానికి, 182 రోజుల ట్రెజరీ బిల్లు రీ -ఫైనాన్సు సదుపాయాన్ని ప్రవేశపెట్టారు.

vi) రిజర్వుబాంకు, పబ్లిక్ రంగ బ్యాంకులు మరియు అర్థిక సంస్థలు కలిసి ఉమ్మడిగా ఫైనాన్స్ హౌస్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

BRAOU

## 14.16. స్టాక్ ఎక్స్ఛేంజి మరియు మూలధన మార్కెట్

స్టాక్ ఎక్స్ఛేంజి అనగా స్టాకులు, వాటాలు మరియు యితర సెక్యూరిటీలు కొన్ని అమ్మే మార్కెట్ అని అర్థము. యజమానులు వారి సెక్యూరిటీలను వారికి యిష్టమొచ్చినపుడు అమ్ముకోవడానికి ఏర్పాటైన మార్కెట్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీలు పెట్టుబడిదారీ పద్ధతి గల ఆర్థిక వ్యవస్థలు అత్యంత ఆవశ్యకమైనవి మరియు కార్పోరేట్ ఎంటర్‌ప్రైజెస్ సక్రమంగా తమ విధులను నిర్వర్తించటానికి యీ స్టాక్ ఎక్స్ఛేంజీల అవసరం ఎంతైనా వుంది.

ఆధునిక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో దాదాపు అన్ని వస్తువులు పెద్ద మొత్తంలో తయారవుతుంటాయి. ఇందుకు్‌భారీగా పెట్టుబడి కావలెను. అన్ని మూలాల నుండి పెద్ద మొత్తంలో మిగులు నిధులను సేకరించడానికి జాయింట్ స్టాక్ కంపెనీలు కాని కార్పోరేట్ తరహా వ్యవస్థలు కాని అవసరము. జాయింట్ స్టాక్ కంపెనీలు స్టాకులను మరియు బాండ్లను జారీ చేసి, ఎవరి వద్దనైతే మిగులు నిధులున్నాయో వాటిని వారివారి అనుకూలత మరియు అభిరుచులను బట్టి లాభదాయకత వున్న రంగాలలో పెట్టుబడి పెడతారు ఏ పెట్టుబడిదారుడైతే తన మిగుళ్ళనుజాయింట్ స్టాక్ కంపెనీలో పెట్టుబడి పెడతాడో, దానిని అతను తిరిగి తీసుకోవడానికి వీలుండదు. తాను జాయింట్ స్టాక్ కంపెనీలో కొన్న బాండ్లను మరియు స్టాకులను మరొకరికి అమ్మడం ద్వారా మాత్రమే తన పెట్టుబడిని రాబట్టుకోగలడు. స్టాక్ మార్కెట్ లేదా ఎక్స్ఛేంజీ అనగా దీర్ఘకాలిక పెట్టుబడులను కొని అమ్మేమార్కెట్ అని అర్థము. పెట్టుబడిదారి పద్ధతి గల ఆర్థిక వ్యవస్థమనుగడకు మరియు కార్పోరేట్ తరహా వ్యవస్థ పని తీరు సాఫీగా జరగడానికి స్టాక్ ఎక్స్ఛేంజీలు అత్యుత్తమ మరియు ఆవశ్యకమైన సంస్థలుగా పేర్కొనవచ్చును.

### 14.16.1 స్టాక ఎక్స్ఛేంజీల లక్షణాలు

ప్రపంచంలో వివిధ ప్రదేశాలలో స్టాక్ ఎక్స్ఛేంజీల నిర్మాణము, వ్యవస్థ మరియు పని తీరులో స్వల్పమైన బేధం కన్పిస్తున్నప్పటికీ, ప్రపంచంలో వున్న స్టాక్ ఎక్స్ఛేంజీలు కొని సాధారణ లక్షణాలను కల్గి వున్నాయి.

స్టాక్ ఎక్స్ఛేంజ్ అనేది ఒక స్వచ్ఛంద అసోసియేషన్. అది ప్రయివేటు క్లబ్ లేదా ప్రయివేటు / పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ కావచ్చు. కొన్ని సార్లు యీ స్టాక్ ఎక్స్ఛేంజీలు ప్రభుత్వ నియంత్రణలో పనిచేస్తుంటాయి. స్టాక్ ఎక్స్ఛేంజీ ఎలాంటి వ్యాపారాన్ని నిర్వహించదు కాని దాని సభ్యులకు వ్యాపార వ్యవహారాలను నిర్వహించడానికి మరియు వారి కార్యకలాపాలును నియంత్రించుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు హెచ్చు స్థాయిలో వాణిజ్య గౌరవాన్ని, వ్యాపార నైతికత్వాన్ని మరియ వారి సభ్యులలో సమగ్రతను పెంపొందిస్తాయి. ఇవి వాటి సభ్యుల మరియు యితపరవ్యక్తుల ప్రయోజనాన్ని శాశ్వతంగా కాపాడతాయి.

క్రమబద్ధమైన ప్రతి స్టాక్ ఎక్స్ఛేంజి ఎన్నుకోబడిన సభ్యులతో కూడిన గవర్నింగ్ కమిటీ చేత గాని, లేదా మేనేజింగ్ కమిటీ చేతగాని నిర్వహించబడుతుంది. స్టాక్ ఎక్స్ఛేంజీల రాజ్యాంగం ద్వారా యివ్వబడిన అధికారాన్ని అనుసరించి మేనేజింగ్ కమిటీ దాని సభ్యులపై క్రమశిక్షణ చర్యల ద్వారా దృఢమైన నియంత్రణ కల్గివుంటుంది. స్టాక్ ఎక్స్ఛేంజీల ట్రేడింగ్ ఫ్లోర్‌లో జరిగే ప్రత్యక్ష లేదా పరోక్ష కార్యకలాపాలపై యీ నియంత్రణ వుంటుంది. ఖాతాదారులతో ఏ విధంగా మెలగవలెనో కూడా యీ కమిటీ తెల్పుతుంది. తప్పు చేసే వారి నేర స్వభావాన్నీ బట్టి తొలగించడం గాని, తాత్కాలికంగా నిరోధించటం గాని లేదా జరిమానా విధించడం గాని యీ కమిటీ చేస్తుంది.

స్టాక్ ఎక్స్ఛేంజీల సభ్యత్వము తోటి సభ్యుల మరియు క్లయింట్లతో ఎక్కువ బాధ్యతను కల్గి వుంటుంది. కాబట్టి, క్రమబద్ధమైన ప్రతిస్టాక్ ఎక్స్ఛేంజీ కొత్త సభ్యులను చేర్చుకోవడానికి కఠినమైన నియమనిబంధనలను కల్గి వుంటుంది. స్టాక్ ఎక్స్ఛేంజీ ప్రయివేటు క్లబ్ అయినట్లయితే, ఒక వ్యక్తిని సభ్యునిగా తీసుకోవడానికి అతను పాత సభ్యుల చేత సిఫార్సు చేయబడి మరియు మేనేజింగ్ కమిటీ చేత ఎన్నుకోబడి ఉండాలి. కంపెనీ

ఎక్స్ఛేంజీల విషయంలో, డైరక్టర్ల బోర్డు నుండి గాని లేదా విరమిస్తున్న సభ్యుల నుండిగాని సభ్యులు ఆ కంపెనీ వాటాలను కొనుగోలు చేయాల్సి వుంటుంది.

### 14.16.2 భారతదేశంలో స్టాక్ ఎక్స్ఛేంజీల నియంత్రణ

1945-1946 కాలంలో భారతదేశ స్టాక్ ఎక్స్ఛేంజీల సంస్కరణలకై ప్రభుత్వం శ్రద్ధ చూపింది. స్టాక్ ఎక్స్ఛేంజీల సంస్కరణ ను చేపట్టడానికి వాటి పనితీరును పరిశీలించవల్సిందిగా డాక్టర్ పి.జె. థామస్‌ను ప్రభుత్వం కోరింది. భారతదేశ స్టాక్ ఎక్స్ఛేంజీలను సంస్కరించడానికి అతను ఎన్నో ప్రయోజనకరమైన సూచనలు చేయడం జరిగింది. ఆ తరువాత మరో రెండు కమిటీలను నియమించారు. ఒక టి.ఎ.డి. గోర్వాలా కమిటి ఈ కమిటీ నివేదిక ఆధారంగానే 1956లో సెక్యూరిటీస్ కాంట్రాక్టు (రెగ్యులేషన్) చట్టం రూపొందించబడినది. ఈ చట్టం యొక్క కొన్ని ముఖ్య ఏర్పాట్లను యీ దిగువ యివ్వడం జరిగినది.

**గుర్తింపు :** కేంద్ర ప్రభుత్వం చేత గుర్తించబడిన స్టాకు ఎక్స్ఛేంజీలు మాత్రమే వ్యాపారాన్ని కొనసాగించడానికి అర్హత కల్గి వుంటాయి. ఈ చట్టప్రకారం యింతవరకు కేంద్రప్రభుత్వం చేత గుర్తించబడిన స్టాక్ ఎక్స్ఛేంజీలు 7 వున్నాయి. మూడు విషయాల్లో ప్రభుత్వం తృప్తి పొందితే గుర్తింపు యిస్తుంది.

ఎ) గుర్తింపు కొరకు దరఖాస్తు చేసుకుంటున్న స్టాక్ ఎక్స్ఛేంజీ నియమనిబంధను డిపాజిటర్లకు రక్షణ కల్గించేవిగా మరియు ప్రజలతో మంచి సంబంధాలు కల్గి వుండేవిగా వుండాలి;

బి) స్టాక్ ఎక్స్ఛేంజి వర్తక మరియు ప్రజల ప్రయోజనాన్ని కాపాడటానికి ఏర్పాటయివుండవలెను.

సి) దరఖాస్తు చేసుకునే స్టాక్ ఎక్స్ఛేంజీ కేంద్రప్రభుత్వం విధించే షరతులకు మరియు నియమనిబంధలకు అంగీకరించి ఆచరించాలి.

**కేంద్రప్రభుత్వ అధికారాలు :** దేశంలో ప్రతిస్టాక్ ఎక్స్ఛేంజీ పని తీరును నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని కల్గి వున్నది. స్టాక్ ఎక్స్ఛేంజీల సభ్యుల అర్హతలను నిర్ణయించడానికి, సభ్యులు నిర్వహించే ఖాతాలను తణిఖీ చేయడానికి, స్టాక్ ఎక్స్ఛేంజీలపై ప్రాతినిధ్యం వహించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికార మున్నది. స్టాక్ ఎక్స్ఛేంజ్ గవర్నింగ్, బాడీని తప్పించి, ఆ గవర్నింగ్ బాడీ అధికారాలను మరియు బాధ్యతలను నిర్వహించడానికి ఒక వ్యక్తిని గాని లేదా వ్యక్తులను గాని నియమించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారమున్నది. ఒక్కొసారి తాను స్టాక్ ఎక్స్ఛేంజీకి యిచ్చిన గుర్తింపును కూడా వెనుకకు తీసుకునే అధికారం ప్రభుత్వానికున్నది. వీటితో పాటు, ప్రజల ప్రయోజనాన్ని కాపాడటానికి వ్యాపారాన్ని 7 రోజులపాటు (ఎక్కువ కాలానికి కూడా పెంచవచ్చు) వ్యాపారాన్ని నిలుపు చేయడానికి ప్రభుత్వం అధికారం కల్గి వుంది.

## 14.17 దృక్పథము

దేశంలో ఆర్థిక ప్రణాళికను పటిష్టం చేయడానికి అవసరమైన వనరులను సమకూరుస్తూ ప్రస్తుతం భారతదేశ మూలధన మార్కెట్టు బాగా అభివృద్ధి చెందినది. సంస్థాగత ప్రణాళికతో పాటుగా, మనకు ఎంటర్ ప్రైజెస్ మరియు ఆర్థికాభి వృద్ధిని సాధించడానికి అవసరమైన చొరవ కూడా అవసరం. ఆర్థిక వనరుల పరిమితి అనేది ఎప్పుడూ ప్రాజెక్టుల సాధనకు చేసిన కృషికి సాపేక్షికంగా వుండాలి. మిగుళ్ళను పెంచడంలోనూ, ద్రవ్య సంబంధమైన మరియు ఇతర చర్యల ద్వారా వనరుల లీకేజీలను , వినియోగం లేదా అనవసరమైన పెట్టుబడులను నియంత్రించడంలోనూ యిది సాపేక్షికంగా వుండాలే తప్ప, ఖచ్చితంగా వుండరాదు. అప్పుడే దేశానికి దీర్ఘకాలిక అవసరమైన వనరులను బయటికి తీసుకురావడానికి అవకాశం వుంటుంది.

## 14.18 సారాంశము

ఆర్థిక వ్యవస్థ పెరుగుదల, క్రమంగా ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా వుండాలి అంటే ద్రవ్యమార్కెట్ మరియు మూలధన మార్కెట్ ఒక దానిపై మరొకటి ఆధారపడి వుండాలి. భారతదేశ ద్రవ్యమార్కెట్‌లో పిలుపు ద్రవ్యమార్కెట్, బిల్లు మార్కెట్ మొదలైనవి ఉపమార్కెట్లుగా వున్నాయి. భారతదేశ ద్రవ్యమార్కెట్‌ను క్రమబద్ధమైన మరియు క్రమబద్ధంకాని అంగాలుగా విభజించారు. ఈ మార్కెట్, అభివృద్ధి చెందే దేశాల ద్రవ్యమార్కెట్ల కుండే లక్షణాలను కల్గి వున్నది. భారతీయ రిజర్వుబాంకు మార్కెట్లలో సమగ్రతను సాధించడానికి ఎన్నో చర్యలు తీసుకున్నది. దాని పరిధిలో లేని భాగాలను ఏకీకృతం చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించినది. ద్రవ్యమార్కెట్ నిర్వహణా మూలధనానికి అవసరమైన స్వల్పకాలిక నిధులను సమకూర్చినది. పరిశ్రమలకు అవసరమైన దీర్ఘకాలిక నిధులను కూడా మూలధన మార్కెట్ నుండి ఏర్పాటు చేసినది. ఖచ్చితంగా చెప్పాలంటే స్వాతంత్ర్యానికి పూర్వం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోపోవడం వలన మూలధనమార్కెట్ అభివృద్ధి చెందలేదు. 1948లో ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను స్థాపించిన నాటినుండి మూలధన మార్కెట్ నిజమైన అభివృద్ధి మొదలైనదని చెప్పవచ్చు. అప్పటినుండి మూలధనమార్కెట్ విపరీతమైన అభివృద్ధి సాధించినది. పారిశ్రామికాభివృద్ధి అవసరాలను తీర్చడానికి ఎన్నో రకాలైన ఆర్థిక సంస్థలు స్థాపించబడ్డాయి. వీటితో పాటు కార్పొరేట్ అభివృద్ధికి అవసరమైన స్టాక్ ఎక్స్చేంజీల సంఖ్య మరియు పరిమాణం కూడా పెరిగింది. అయినప్పటికీ, భారతదేశ ద్రవ్యమార్కెట్ పూర్తిగా అభివృద్ధి చెందిన మరియు బాగా క్రమబద్ధమైన పరిపూర్ణ మార్కెట్టుగా వుండాలంటే అందుకు తగిన కృషి అవసరం.

డా॥ కే. చంగల్ రావు

## 14.19 సిఫార్సు చేసిన పుస్తకాలు

1. S.C. Kuchhal : Industrial Economy in India
2. Das and Sivaiah : Indian Industrial Economy
3. K.P.M. Sundaram : Money, Banking and International Trade

## 14.20 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తులలో సమాధానం వ్రాయండి.**

1. భారతదేశ ద్రవ్య మార్కెట్ లక్షణాలేవి?
2. భారతదేశ ద్రవ్య మార్కెట్‌లో వున్న ఉపమార్కెట్లను గూర్చి సంగ్రహంగా వ్రాయుము.
3. భారతదేశ ద్రవ్య మార్కెటలో గల లోపాలేవి?
4. భారతదేశ ద్రవ్య మార్కెట్‌లో అభివృద్ధికి భారతీయ రిజర్వు బాంకు తీసుకున్న చర్యలేవి?
5. వాఘల్ కమిటీ చేసిన ముఖ్య సూచనలేవి?
6. మూలధన మార్కెట్ అనగానేమి? అది ద్రవ్యమార్కెట్‌లో ఏ విధమైన తేడాను కల్గి ఉన్నది?
7. 1947 తర్వాత భారతదేశ మూలధన మార్కెట్ అభివృద్ధిని తెలియజేయుము.

B R A O U

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో సమాధానం వ్రాయుము.

1. భారతదేశ ద్రవ్య మార్కెట్ ఏవిధంగా విభజింపబడినది?
2. భారతదేశ ద్రవ్య మార్కెట్ లోని భాగాలేవి?
3. భారతదేశ ద్రవ్యమనే మార్కెట్ యొక్క వ్యవస్థీకృతరంగంతో పోల్చినపుడు అవ్యవస్థీకృత రంగం యొక్క లక్షణాలేవి?
4. పిలుపు ద్రవ్యమార్కెట్‌కు మరియు బిల్లు మార్కెట్‌కు మధ్య గల భేదమేమి?
5. పరిశ్రమలకు దీర్ఘకాలిక మూలధన అవసరమేమి?
6. భారతదేశ మూలధన మార్కెట్‌ను ప్రభావితం చేసే ప్రభుత్వ విధానాలేవి?
7. భారతదేశ మూలధన మార్కెట్‌ను ఏ విధంగా వర్గీకరించారు?
8. 1947 కు ముందు భారతదేశంలో మూలధన మార్కెట్ చాలినంతగా అభివృద్ధి చెందకపోవడానికి గల కారణాలేవి?
9. సెక్యూరిటీస్ కాంట్రాక్ట్ (రెగ్యులేషన్) చట్టం, 1956 యొక్క ఉద్దేశమేమి?
10. స్టాక్ ఎక్చేంజీ అనగా నేమి? మూలధన మార్కెట్‌లో దాని పాత్ర ఏమిటో వివరించుము.

•••

BRAOU

# భాగము – 15 : బ్యాంకుల జాతీయం – ప్రాధాన్యత రంగాలకు అడ్వాన్సులు

## విషయ క్రమం

15.0 లక్ష్యాలు, విషయము
15.1 భారతదేశంలో వాణిజ్యబాంకు జాతీయాకరణ ప్రాధాన్యత
15.2 సామాజిక నియంత్రణ మరియు జాతీయాకరణకు ముందు నెలకొన్న పరిస్థితులు
15.3 భారతదేశములో బాంకుల సామాజిక నియంత్రణ
15.4 జాతీయాకరణకు దారితీసిన కారణాలు
15.5 వాణిజ్యబాంకుల జాతీయాకరణ
15.6 జాతీయాకరణ – బాంకుల ప్రగతి
15.7 ప్రాథమిక రంగాలకు బాంకు అడ్వాన్సుల కేటాయింపు
15.8 సంగ్రహము – ముగింపు
15.9 పఠనీయ గ్రంథాలు
15.10 మాదిరి ప్రశ్న పత్రాలు

## 15.0 లక్ష్యాలు – విషయము

ఈ పాఠ్యభాగంలో 1969లో 14 షెడ్యూల్డ్ బాంకులను జాతీయం చేయడానికి గల కారణాలను చర్చించుతాము. బాంకుల జాతీయాకరణ జరిగిన తర్వాత, గుణాత్మకంగా మరియు పరిమాణాత్మకంగా వచ్చిన మార్పులు, ముఖ్యంగా ప్రాథమికరంగంలో జరిగిన అభివృద్ధి తీరు తెన్నులు పరిశీలించి తెలుసుకొంటాం.

ఈ ఖండికలోని అంశాలు చదువుటతో ఈ కింది విషయాలు బోధపడతాయి.

- 1969 సంవత్సరంలో బాంకుల జాతీయాకరణకు పూర్వం నెలకొన్న పరిస్థితులు
- బాంకు జాతీయాకరణకు గల కారణాలు
- బాంకుల జాతీయం జరిగిన తర్వాత వచ్చిన ఫలితాలు – అభివృద్ధి
- అడ్వాన్సులందజేయడంలో బాంకులు ప్రాథమికరంగాల అభివృద్ధికి చేసిన కృషి

## 15.1 వాణిజ్య బాంకుల జాతీయాకరణ ఆవశ్యకత

ఏదేశంలో నైన ద్రవ్యవిధానం సక్రమంగా అమలు జరగడానికి వాణిజ్య బాంకుల సహకారం చాలా అవసరం. భారతదేశ ద్రవ్య మార్కెట్ లో వాణిజ్యబాంకులు డిపాజిట్ల సేకరణలోను పరపతి లభింపజేయడానికి శక్తివంచన మేరకు కృషి జరిపినవి. ఆర్థికాభివృద్ధి త్వరితగతిన జరగడానికి బాంకులు సమర్థవంతంగా పనిచేయాలి. జనవరి 1, 1949 సంవత్సరంలో భారతీయ రిజర్వుబాంకు జాతీయం చేయబడింది. రిజర్వు బాంకు ద్రవ్యవిధానాన్నిరూపొందించి వాణిజ్య బాంకులపై నియంత్రణ గల్గి దేశ ఆర్థిక పురోభివృద్ధికి తగు చర్యలు తీసుకోవడం జరిగింది.

బాంకుల జాతీయాకరణలో వాటి యాజమాన్యం, ఆస్తులు ప్రభుత్వం ఆధీనంలోనికి మారతాయి.

BRAOU

వామపక్ష రాజకీయపార్టీలు, సామ్యవాద అనుకూల వర్గాలు బాంకుల జాతీయాకరణకు సుముఖులుగా ఉన్నారు. బాంకులు జాతీయం చేయడం వల్ల ప్రభుత్వరంగం అభివృద్ధి చెందుతుందని వారు భావించారు. అయితే పెట్టుబడిదారి వ్యవస్థను సమర్థించేవారు. బాంకులు ప్రైవేటు రంగంలోనే ఉండి, పోటీ పరిస్థితులను ఎదుర్కొని సమర్థవంతంగా పనిచేయగలవని భావించారు. 1991 సంవత్సరంలో అంతర్జాతీయ మార్పులు, కొన్ని దేశాలలో సంక్షోభపరిస్థితులవల్ల తిరిగి ప్రైవేటు రంగాలను పునరుజ్జీవింపచేయడానికి ముఖ్యంగా పరిశ్రమలు తదితర రంగాలు రంగం సిద్ధం చేస్తున్నారు.

భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం, సాధారణంగా బాంకింగ్ రంగ అభివృద్ధి, అందు వాణిజ్యబాంకుల పనితీరు పరిశీలిద్దాం. 1949లో రిజర్వుబాంకు జాతీయం చేయబడినది. ఆ తర్వాత జూలై 1, 1955లో ఇంపీరియల్ బాంకును జాతీయం చేసి భారతీయ స్టేట్‌బాంకు ( SBI ) గా రూపొందించారు. సెప్టెంబరు 1959, లో భారతీయ స్టేట్ బాంక్ (అనుబంధ బాంకులు) చట్టాన్ని వర్తింపచేసి 8 స్టేట్ బాంకులను, భారతీయ స్టేట్ బాంకుకు అనుబంధం గావించారు. జూలై 19, 1969 లో 14 పెద్ద వాణిజ్యబాంకులను జాతీయం చేయబడినవి. 1969లో 50 కోట్లకు మించి డిపాజిట్లు గల షెడ్యూల్డ్ బాంకులను జాతీయం చేయబడినవి. ఏప్రియల్ 15, 1980లో రూ 200 కోట్లు మించి డిమాండు మరియు కాలపరిమితి గల రుణాలున్న ఆరు బాంకులను జాతీయంగావించబడినవి.

ఆర్.ఎస్. సేయర్స్ బాంకులు జాతీయం చేయటానికి గల కారణాలు మరియు ఫలితాలు కింది విధంగా పేర్కొన్నాడు.

1. బాంకులు జాతీయం చేయడం వల్ల వృద్ధపోటీ పరిస్థితులు తగ్గి, బాంకులు తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చు.
2. ఒకదాని నొకటి సహకరించుకొంటు సమైక్య కృషి చేసుకొనే వీలుంటుంది.
3. లాభార్జనతో పాటు, కేంద్రబాంకుచే పొందుపరచబడ్డ ద్రవ్య విధానాన్ని ఆచరణలో పెట్టడానికి తోడ్పడవచ్చు.
4. పెట్టుబడిదారి విధానం నుండి సామ్యవాద వ్యవస్థకు జరిగే మార్పులు సజావుగాజరిగే వీలేర్పడు తుంది.
5. పైనివ్వబడ్డ కారణాలే గాక, బాంకుల జాతీయం చేయడం వల్ల బాంకుల సుస్థిరత, ఆర్థికస్తోమత వికేంద్రీకరణ ఉత్పాదకతలో పెరుగుదల, సాంఘీక అభివృద్ధి, సంక్షేమము మొదలైన ప్రయోజనాలు చేకూర్చ బడతాయి.

BRAOU

## 15.2 వాణిజ్యబాంకులు జాతీయం చేయడానికి పూర్వం ఉన్న పరిస్థితులు

1960 పూర్వం ఉండే పరిస్థితులు దృష్టిలో ఉండి ప్రభుత్వం 1967లో బాంకులపై 'సాంఘీక నియంత్రణ' విధానాన్ని ఆదేశించింది. రెండు సంవత్సరాల తర్వాత ఆర్థిక, సాంఘీక, రాజకీయ పరిస్థితులకారణంగా, బాంకులుజాతీయం చేయబడినవి. ఈ కింద పట్టిక ద్వారా బాంకింగ్ వ్యవస్థలో జరిగినమార్పులు విశదమవుతాయి.

పట్టిక 15.1 1969కు పూర్వం వాణిజ్య బాంకుల అభివృద్ధి

| సంవత్సరం | 1951 | 1956 | 1969 |
|---|---|---|---|
| షెడ్యూల్డ్ బాంకుల సంఖ్య | 92 | -- | 71 |
| నాన్ షెడ్యూల్డ్ బాంకుల సంఖ్య | 474 | -- | 14 |
| మొత్తం బాంకులు | 566 | | 85 |
| బ్రాంచీలు సంఖ్య | 4151 | | 8262 |
| డిపాజిట్లు (రూ. కోట్లలో) | 909 | | 10635 |
| ఆఫీసుకు ఉండే జనాభా | | 98000 | 60,000 |
| ఉద్యోగుల సంఖ్య | | 79000 | 2,20,000 |

నాన్ షెడ్యూల్డ్ బాంకుల విలీనం చేసి, పెద్దబాంకులుగా ఏర్పరచారు. 1950లో షెడ్యూల్డ్ బాంకులను పునర్వ్యవస్థీకరించడం జరిగింది. పైన ఇవ్వబడిన పట్టికలోని సమాచారం బట్టి 1951లో 566 బాంకులు ఉండగా, వీటిని 85 బాంకులకు కుదించడం జరిగింది. 1951-69 మధ్యకాలంలో బాంకు బ్రాంచీలు నూరుశాతం వరకు పెరిగింది. ఇదే కాలంలో డిపాజిట్లు రూ. 909 కోట్లనుండి రూ.10635 కోట్లకు పెరిగింది. 1956లో సగటున 98000 జనాభాకు ఒక బాంకు ఉండగా 1969లో 60,000 జనాభాకు ఒక బాంకు ఉన్నది.

జూన్ 1969లో గ్రామీణ జనాభా 80% ఉండగా, బాంకు బ్రాంచిలు గ్రామ ప్రాంతాల వాటా 22.4% కల్గి ఉన్నది. 1951లో బాంకులు రూ.584.6 కోట్లు అడ్వాన్సులుగా ఉంటే, ఇవి 1968లో రు.3064.4 కోట్లకు చేరుకున్నవి. అయితే ప్రాథమికమైన వ్యవసాయరంగం 1951లో మొత్తం అడ్వాన్సులలో 2.1% ఉండగా 1968లో 0.3% శాతం మాత్రమే పొందగల్గింది. అయితే పరిశ్రమల వాటా ఇదే కాలంలో 67.5% మరియు 33.5% గా ఉన్నవి.

1961లో డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నెలకొల్పబడి, డిపాజిటుదారులకు రక్షణ కల్పించబడింది. గ్రామీణ పరపతి పునర్వ్యవస్థీకరించవలసిన ఆవశ్యకతచే, బాంకు బ్రాంచీలు విస్తరణ జరిగింది.

అయితే వాణిజ్యబాంకులు లాభార్జన దృష్ట్యా పట్టణ ప్రాంతాలలోనే ఎక్కువ బ్రాంచీలు ప్రారంభించడమైనది. దీని వల్ల ఆర్థిక స్థోమత కేంద్రీకృతమైనది. బాంకు డైరెక్టర్లు వారి బంధువులకు ముఖ్యులకు అడ్వాన్సు నివ్వడం జరిగింది. పెద్ద తరహా పరిశ్రమలు, పెద్ద పారిశ్రామిక సముదాయాలు ఎక్కువగా బాంకు పరపతి సౌకర్యాలను పొందగల్గినాయి. చిన్నతరహా పరిశ్రమలు 1969లో ఇవ్వబడిన అడ్వాన్సులలో 8.3% మాత్రమే రుణాలు పొందగల్గినాయి. ఇందువల్ల ప్రాంతీయ అసమానతలు, పట్టణ-గ్రామీణ వ్యత్యాసాలు పెరిగినవి. ఈ పరిస్థితులను దృష్టి యందుంచుకొని బాంకులపై నియంత్రణ ఆ తదుపరి జాతీయం చేయడం జరిగినది.

## 15.3 బాంకుల సామాజిక నియంత్రణ

భారత ప్రభుత్వం భారతీయ స్టేట్ బాంకును దాని అనుబంధ సంస్థలను నెలకొల్పిన తదుపరి వాణిజ్య బాంకులను వెంటనే జాతీయం చేయాలని సంకల్పించలేదు. వాణిజ్య బాంకులపై నియంత్రణాపద్ధతులు అవలంబించితే జాతీయాకరణ లక్ష్యాలు నెరవేరినట్లేనని చాలామంది భావించారు.

అయితే డిశంబరు 14, 1967లో వాణిజ్యబాంకులపై సామాజిక నియంత్రణ విధానాన్ని అమలుపెడుతున్నట్లు అప్పటి డిప్యూటి ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటించారు. ఈ విధానం అమలులో అన్ని బాంకులు, సాంఘిక ఆశయాల సాధన కృషిలో భాగంగా, ప్రభుత్వ సలహాలు, నిర్దేశక సూత్రాలు పాటించవలసి ఉంటుంది. ఆర్థిక స్థోమత వికేంద్రీకరణ పరపతి విస్తరణ మరియు క్రమబద్ధీకరణ ఆశయాలతో బాంకులను సామాజిక నియంత్రణ చేయడమైనది.

ఇందుకు ప్రభుత్వం రెండు చర్యలు గైకొన్నది. 1. జాతీయ పరపతి కౌన్సిల్‌ను నెలకొల్పుట. 2. బాంకింగ్ వ్యవస్థను చట్టబద్ధం చేయుట . ఉదా: 1968 బాంకింగ్‌లా అమెండ్‌మెంట్ చట్టం.

జాతీయపరపతి కౌన్సిల్ ఒక సలహా మండలిగా ఉంటుంది. దీనిని డిశంబర్ 22, 1967లో నెలకొల్పబడింది. వివిధ రంగాలలో పరపతి ఎంతమేరకు ఆవశ్యకమున్నదో కేటయింపు పద్ధతులను పరిశీలిస్తుంది. ద్రవ్యవనరులను అభిలషణీయస్థాయిలో వినియోగపరుచుట పరపతి పెట్టుబడి కార్యకలాపాలను అనుసంధించే విధంగా రూపొందించడంలో తోడ్పడుతుంది.

ఈ సలహామండలికి ఆర్థిక శాఖామంత్రి చైర్మన్‌గాను భారతీయ రిజర్వుబాంకు గవర్నరు వైస్ చైర్మన్‌గాను వివిధరంగాల నుండి 23 సభ్యులుగా ఉంటారు.

స్ఫురింపజేస్తుంది. అధిక ఫలితాల కొరకు మూలధనంపై ఆధిపత్యం వుండటానికి అవకాశాన్ని కల్పించడం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో వున్న మూలధనమార్కెట్ కర్తవ్యమని ప్రముఖ ఆర్థికవేత్త లివింగ్‌స్టన్ చెప్పినాడు. ఈ విధంగా చేయడం వలన వనరులపై నియంత్రణ కల్గివుండి వాటిని అతి సమర్థవంతంగా వుపయోగించే వారికి మాత్రమే యోచిస్తారు. కాబట్టి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుతూ, జాతీయ డివిడెండునూ పెంపొందించవచ్చు.

అరుణ్ కె. దత్తగుప్తా యీ విధంగా తెలియచేసినారు. "వివిధ రకాల మూలధన నిధుల యొక్క డిమాండు మరియు సప్లయిల మధ్య సంబంధాన్ని ఏర్పరచే సంస్థాగత పెట్టుబడి మరియు ఆచారాల కలయికే మూలధన మార్కెట్".

గుర్తుంచుకోవల్సిన విషయమేమంటే మూలధన వస్తువుల జోలికి పోకుండా ద్రవ్యమూలధనాన్ని సమకూర్చడంలో యిది సంబంధం కల్గి ఉంటుంది. మన దేశంలో ప్రయివేటు రంగ ఉత్పత్తి పరిశ్రమల నుండి, ప్రభుత్వం నుండి మరియు కొద్దిగా వ్యవసాయరంగం నుండి యీ దీర్ఘకాలిక ద్రవ్యమూలధనానికి విపరీతంగా డిమాండు వున్నది. ప్రయివేటు రంగానికి నమరియు ప్రభుత్వానికి దీని అవసరం ఆర్థికాభివృద్ధిని సాధించడం కొరకు అని చెప్పవచ్చు. వ్యక్తిగత సేవింగ్స్, కార్పొరేట్ సేవింగ్స్, బాంకులు, ప్రత్యేకమైన పెట్టుబడి ఏజెన్సీలు మరియు ప్రభుత్వం నుండి పెద్ద మొత్తాలలో మూలధన మార్కెట్‌కు అవసరమైన నిధుల సరఫరా జరుగుతుంది. సంస్థలలో (ఎ) వాణిజ్యబాంకులు ముఖ్యమైన పెట్టుబడిదారులు. అవి ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ ఆసక్తి చూపుతాయి. కొద్ది మొత్తంలో డిబెంచర్లలో పెట్టుబడి పెడతాయి. (బి) ప్రభుత్వ సెక్యూరిటీలలో ఎక్కువ ఆసక్తి చూపుతున్నప్పటికీ భారతజీవిత భీమా సంస్థ కూడా మూలధన మార్కెట్‌లో తన ప్రాముఖ్యతను పెంచుకుంటుంది. (సి) ప్రావిడెంట్ ఫండ్స్ కూడా సేవింగ్స్‌కు పెద్ద సాధనంగానే ఉపకరిస్తాయి. అయితే వారి పెట్టుబడి కూడా ఎక్కువగా ప్రభుత్వ సెక్యూరిటీలలోనే వుంటుంది. (డి) స్వాతంత్ర్యనంతరము ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, స్టేట్ ఫైనాన్సియల్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బాంక్ ఆఫ్ ఇండియా, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మొదలైన ప్రత్యేక సంస్థలను ప్రయివేటు రంగానికి దీర్ఘకాలిక మూలధనాన్ని సమకూర్చే వుద్దేశంతో స్థాపించారు. ఇతర మార్కెట్ల వలెనే మూలధన మర్కెట్ కూడా నిధులను సమకూర్చే వారితో (అప్పిచ్చేవారు) మరియు నిధులను డిమాండు చేసే వారితో (అప్పు పుచ్చుకునేవారు) కలిసి వున్నది.


BRAOU

ఆదర్శవంతమైన మూలధనమార్కెట్ ఏ వ్యాపారానికైనా లేదా పరిశ్రమకైన సమంజసమైన ప్రతిఫలాన్ని ఆశించి చాలినంత మూలధనాన్ని సమకూరుస్తుంది. అయితే ఆ సమకూర్చే మూలధనం ఎక్కువ ఫలితాన్ని యివ్వగలగాలి. 1951లో ప్రణాళికలు మొదలైన వాటి నుండి కార్పొరేటు ఎంటర్ ప్రైజెస్‌ను విస్తరించడం వలన భారతదేశంలో మూలధన మార్కెట్ అభివృద్ధి చెందినది. ఆర్థికాభివృద్ధికి సమర్థవంతమైన మూలధన మార్కెట్ అత్యంత ఆవశ్యకము. మూలధన మార్కెట్ అభివృద్ధి లభ్యమయ్యే సేవింగ్స్, పరస్పర ఆసక్తి కొరకు పెట్టుబడిదారును మరియు వ్యాపార కార్యక్రమాన్ని తెచ్చే సంస్థలు, పెట్టుబడి నియంత్రణ మొదలగు వాటిపై ఆధారపడి వుంటుంది.

## 14.11 ద్రవ్యమార్కెట్ మరియు మూలధన మార్కెట్ – సరిపోల్చుట

'మూలధనమార్కెట్' మరియు 'ద్రవ్య మార్కెట్' మధ్యగలభేదమునకు చాలా ప్రాముఖ్యత వున్నది. స్వల్పకాలానికి లేదా దీర్ఘ కాలానికి నిధులు అవసరమౌతాయి. మూలధన మార్కెట్ దీర్ఘకాల నిధుల కొరకు మరియు ద్రవ్యమార్కెట్ స్వల్పకాల నిధుల కొరకు ఏర్పడినట్లు స్ఫురిస్తుంది. మూలధనమార్కెట్‌ను పాత మూలధనం కొరకు ఏర్పడిన మార్కెట్‌ని, మరియు కొత్త మూలధనం కొరకు ఏర్పడిన మార్కెట్‌ని, రెండు

## భారతదేశంలో మూలధన మార్కెట్ నిర్మాణపు చ(క్రాన్ని చూపే పటము



విభాగాలుగా విభజించవచ్చు. పాతమూలధనం కొరకు ఏర్పడిన మార్కెట్ అనగా స్టాక్ ఎక్స్చేంజీలు అని అర్థము. ఈ స్టాక్ ఎక్స్చేంజీలు పాత మరియు ఎప్పుడో స్థాపించిన కంపెనీల వాటాలు మరియు డిబెంచర్లలో తమ వ్యాపారాన్ని చేస్తాయి. కొత్తమూలధనం కొరకు ఏర్పడిన మార్కెట్ అనగా కొత్తగా ఏర్పాటైన కంపెనీల స్టాకు మరియు వాటాలను కొనుగోలు మరియు అమ్మకాలు చేసే మార్కెట్టు అని అర్థము. ద్రవ్య మార్కెట్ మరియు మూలధన మార్కెట్ల మధ్య స్పష్టమైన భేదమున్నప్పటికీ, చాలా మంది రచయితలు ద్రవ్య మార్కెట్ లో దీర్ఘకాలిక మూలధన మార్కెట్‌ను మరియు స్వల్పకాలిక ద్రవ్యమార్కెట్‌ను చేర్చారు.

అయినప్పటికీ, ద్రవ్యమార్కెట్‌కు మరియు మూలధనమార్కెట్‌కు మధ్య దగ్గర సంబంధమున్నది. ఒక్కోసారి పెట్టుబడి కొరకు మూలధనమార్కెట్ ద్రవ్యమార్కెట్‌పై ఆధారపడుతుంది. ఇవి పాతమూలధనమార్కెట్ల విషయంలో ఆచరణాత్మకంగా నిజము. ఇంకో విషయంలో, అదే సంస్థ ద్రవ్యమార్కెట్‌ను మరియు మూలధనమార్కెట్‌ను కలిగి ఉంటుంది. ఉదాహరణకు, భారతదేశంలో వాణిజ్య బ్యాంకులు స్వల్పకాలానికి మరియు దీర్ఘకాలానికి అప్పులిస్తూ వుంటాయి. తిరిగి ద్రవ్యమార్కెట్ మరియు మూలధన మార్కెట్ ఒకదానిపై మరొకటి ఆధారపడి వుంటాయి. ఉదాహరణకు, ద్రవ్యమార్కెట్ వడ్డీ రేటులో సాపేక్షక పెరుగుదల మూలధనమార్కెట్‌లో డిమాండు పెరుగుదల కు దోహదపడవచ్చు, మరియు మూలధన మార్కెట్‌ఫలంలో సాపేక్షక పెరుగుదల ద్రవ్యమార్కెట్ డిమాండు ను పెంచుతుంది. కాబట్టి, యీ రెండు మార్కెట్లు ఒకదానికొకటి అవినాభావసంబంధం కల్గి వున్నాయి. రచయితల దృష్టిలో కూడా అంతర్గత మార్కెట్టు అనగా ద్రవ్యమార్కెట్ అనీ మరియు బహిర్గత మార్కెట్ అనగా మూలధనమార్కెట్ అని అర్థము.

## 14.12 భారతదేశ మూలధనమార్కెట్ వర్గీకరణ

భారతదేశ మూలధన మార్కెట్‌ను క్రమబద్ధమైన మరియు క్రమబద్ధంకాని మార్కెట్లుగా వర్గీకరించవచ్చు. క్రమబద్ధమైన మూలధన మార్కెట్ రంగంలో దీర్ఘకాలిక మూలధనానికి డిమాండు కార్పొరేటు ఎంటర్‌ప్రైజెస్, ప్రభుత్వం మరియు సెమీ - ప్రభుత్వ సంస్థలనుండి వస్తుంది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకొరకు యీ సంస్థలకూ నిధులు అవసరమవుతాయి. ఈ నిధుల సరఫరాకు మూలాధారాలు వ్యక్తిగత పెట్టుబడిదార్లు, కార్పొరేట్ మరియు సంస్థాగత పెట్టుబడి దార్లు అనగా బ్యాంకులు పెట్టుబడి ట్రస్టులు, జీవిత భీమాకంపెనీలు, ఆర్థిక కార్పొరేషన్, ప్రభుత్వ మరియు సంస్థాగత పెట్టుబడి ఏజెన్సీలు. మరొక వైపు క్రమబద్ధం కాని మూలధనమార్కెట్ రంగంలో పట్టణాలలో దేశీయ బ్యాంకర్లు గ్రామీణ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారులు వుంటారు. వాటి వివిధ భాగాల మధ్య ఏ విధమైన దగ్గర సంబంధం వుండదు. ఈ రంగం క్రమబద్ధమైన రంగంనుండి దాదాపుగా వేరు చేయబడింది. వారు అవసరమైనంత నిధులను సమకూర్చలేకపోతున్నారు. ఈ సంస్థలు లేదా వ్యక్తులు ముఖ్యంగా ఉత్పత్తికాకుండా వినియోగానికి పెట్టుబడి సందజేస్తూ, విపరీతమైన వడ్డీలను వసూలు చేస్తారు.

## 14.13 స్వాతంత్ర్యానికి ముందు భారతదేశ మూలధన మార్కెట్

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో మూలధనమార్కెట్ మంచిగా అభివృద్ధి చెందలేదు. ముఖ్యకారణమేమనగా, వ్యవసాయము ప్రధానవృత్తిగా వున్నదికాని, వ్యవసాయ రంగానికి చాల తక్కువగా క్రమబద్ధమైన కాల ఋణాలను యివ్వడం జరిగింది. రెండో కారణమేమనగా, భారతదేశంలో వున్న ఇంగ్లీషు ఎంటర్‌ప్రైజెస్ భారతదేశమూలధన మార్కెట్ పై కాక లండన్ మార్కెట్‌పై తమ దృష్టిని కేంద్రికరించడం వలన సెక్యూరిటీల మార్కెట్ అభివృద్ధి బాగా దెబ్బతిన్నది. మూడో కారణమేమనగా మొత్తం కంపెనీల సంఖ్య

తక్కువగా వున్నది. మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలలో వ్యాపారం చేసే సెక్యూరిటీలు కూడా చాలా తక్కువగా వుండేది. మూలధనమార్కెట్ లో ఎక్కువ భాగం ప్రభుత్వ మరియు సెమీ - ప్రభుత్వ సెక్యూరిటీల కొరకు అవసరమైన శ్రేష్టమైన మార్కెట్ వుండేది. నాలుగో కారణమేమనగా, ధనిక వర్గాలతో పోలిస్తే, వ్యక్తిగత పెట్టుబడిదార్లు పట్టణమరియు గ్రామీణ ప్రాంతాలలో చాలా తక్కువగా వుండేవారు. అంతేకాకుండా, బాంకులు మరియు భీమా కంపెనీలను సంస్థాపరమైన సేవింగ్స్ కొరకు ప్రభుత్వం నెలకొల్పింది. సహజంగా అవి ప్రభుత్వ సెక్యూరిటీలకే ఎక్కువ ప్రాధాన్యత యిచ్చి, అతి తక్కువగా డిబెంచర్లకు ప్రాధాన్యత యిచ్చేవి. అయిదో కారణమేమనగా, ప్రమోషన్, క్రొత్త మూలధన జారీలు మరియు చందాపూచీ మొదలయిన విధులను మేనేజింగ్ పద్ధతిలో నిర్వహించడం వలన పాశ్చాత్య దేశాలలో సాధారణంగా వుండే ప్రత్యేకమైన జారీ హౌసెస్ అభివృద్ధి నిరోధించబడినది. చివరి కారణమేమనగా, ప్రజల నుండి సేవింగ్స్‌ను సేకరించడానికి మరియు వాటిని పెట్టుబడిగా పెట్టడానికి సహాయం సహకారాలను అందించే విశిష్టమైన మధ్యవర్తులు గాని, ఏజెన్సీలు గాని అలాంటి సంస్థలను స్వాతంత్ర్యానంతరము మాత్రమే ప్రారంభించారు.

**అవగాహన ప్రశ్న - 3**

1. భారతదేశ మూలధన మార్కెట్ ఏవిధంగా కూర్పు చేయబడింది?
2. ద్రవ్య మార్కెట్ మరియు మూలధనమార్కెట్ - ఒకదానిపై మరొకటి ఆధారపడి వున్నాయి?

## 14.15 స్వాతంత్ర్యానంతరము భారతదేశ మూలధనమార్కెట్ అభివృద్ధి

మొన్న మొన్నటి వరకూ చాలినంత సంస్థాగత చట్రము కొరకు భారతదేశము ఎన్నో యిబ్బందులకు గురయినది. అయితే స్వాతంత్ర్యానంతరము భారతీయ మూలధనమార్కెట్ లో ఆధునిక మరియు సంతులితమైన నిర్మాణపు అభివృద్ధి కొరకు ఎన్నో చర్యలను తీసుకోవడం జరిగినది. ముఖ్యమైన కొన్ని అభివృద్ధులను యీ కింద యివ్వడం జరిగినది.

1) పెట్టుబడిదార్ల ఆసక్తిని కాపాడటం కొరకు భారతప్రభుత్వం విస్తృతమైన చట్టబద్ధమైన చర్యలను తీసుకున్నవి. ఈ చర్యలు పెట్టుబడిదార్ల మనస్సులలో ఒక రకమైన నమ్మకాన్ని కల్గించడానికి మరియు పెట్టుబడిని ప్రమోట్ చేయడంలో ప్రమోటర్లకు కూడా ఎలాంటి యిబ్బంది లేకుండా తోడ్పడ్డాయి. ప్రమోటర్లు, పెట్టుబడిదార్లు మరియు కార్పోరేట్ నిర్వహణ మధ్య సమగ్రతతో కూడిన సంబంధాన్ని చేకూర్చే ఉద్దేశం తోనే 1956 సంవత్సరంలో కంపెనీల చట్టాన్ని చేసారు. నిర్మాణాత్మక మార్పులు కూడా వాటాల కేటాయింపు, మారుతుండే వాటాల షరతులు మొదలైనవి జాయింట్ స్టాక్ కంపెనీలతో పెట్టుబడి కొరకు అవసరమైన మార్కెట్‌ను వృద్ధి చేయడంలో తోడ్పడినాయి.

ద్రవ్యోల్బణాన్ని పరిశీలించడానికి మొదటిసారిగా మే 17, 1943న మూలధన జారీనియంత్రణ ఆర్డర్‌ను ప్రకటించారు. మూలధనజారీ (నియంత్రణ) చట్టం, 1947 మరియు 1956లో దానికి చేర్పులు, మార్పులు పరిశ్రమ, వ్యవసాయం మరియు సాంఘిక సేవలలో దేశం యొక్క వనరులను సంతులిత పెట్టుబడిగా సాధించుట కొరకు ఉద్దేశించబడినాయి.

సెక్యూరిటీల కాంట్రాక్టుల (రెగ్యులేషన్) చట్టం, 1956 స్టాక్ ఎక్స్ఛేంజీల కార్యకలాపాలను నియంత్రణ చేయడానికి ఏర్పడింది. ఈ చట్టం కింద, కేంద్రప్రభుత్వం చేత గుర్తించబడిన స్టాక్ ఎక్స్ఛేంజీలు మాత్రమే వ్యాపారాన్ని చేసుకోవడానికి అవకాశం వున్నది. అయితే వర్తకము మరియు/లేదా ప్రజల క్షేమం దృష్ట్యా ఎ)స్టాక్ ఎక్స్ఛేంజీ గుర్తింపు నైనా వెనుకకు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారమున్నది. లెక్కలు అభిసంధానము కాకుండా వుండటం కొరకు సెక్యూరిటీలను నమోదు చేసుకోవడానికి యీ చట్టం కొన్ని

నియమనిబంధనలను ప్రవేశపెట్టినది. ప్రజలలో నమ్మకాన్ని కల్గించి పటిష్టమైన పెట్టుబడి మార్కెట్‌ను ఏర్పాటు చేయడానికి యీ చట్టం ఉద్దేశించబడినది.

భీమాచట్టం, 1938 జీవిత భీమా కార్పొరేషన్ చట్టం, 1956 మరియు ప్రావిడెంట్ ఫండ్ చట్టం మరియు నిబంధనలు, 1957 లను నిధులను దుర్వినియోగం చేయకుండా అరికట్టడానికి మరియు మూలధన కేంద్రీకరణ నిరుత్సాహపరచడానికి ఏర్పాటు చేసారు.

డిపాజిట్ భీమా స్కీము, 1956 వాణిజ్యబాంకులలో కొంత మొత్తాలను నిర్ణయించిన వడ్డీ రేటుతో డిపాజిట్ చేసిన నిధులకు భీమాను కల్పిస్తుంది. ప్రజలలో సేవింగ్స్ అలవాటును ప్రోత్సహించడానికి యీ చర్య ఉత్తమ మైనది. గుత్తాధిపత్య మరియు వర్తక ప్రాక్టీసుల నియంత్రణ చట్టం, 1960 ఎక్కడా ఆర్థిక శక్తి కేంద్రీకరణ కాకుండా చూస్తుంది.

2) స్వాతంత్ర్యం తరువాత, ముఖ్యంగా ప్రణాళికాకాలం మొదటిలో దేశం యొక్క అభివృద్ధి పనులకు అవసరమైన దీర్ఘకాలిక నిధులను చేకూర్చడానికి ఎన్నో సంస్థలు ఉద్భవించాయి. 1948 లో ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో యిది మొదలయింది. ఇప్పుడు దాదాపు అన్ని రాష్ట్రాలు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్లను కలిగి వున్నాయి. వీటికి తోడు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బాంక్ ఆఫ్ ఇండియా మరియ ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వున్నాయి. మూలధనమార్కెట్‌ను పటిష్టం చేయడంతో భారత జీవిత భీమా సంస్థ మరియు యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కూడా ఎక్కువ ఆసక్తిని చూపుతున్నాయి.

3) వాణిజ్య బాంకులు వాటాలను, డిబెంచర్లను తాకట్టు పెట్టుకొని అడ్వాన్సులు యివ్వడమే కాకుండా, వాటాలను మరియు డిబెంచర్లను కొనుగోలు చేయడానికి కూడా ఆర్థిక సహాయం చేస్తూ పరోక్షంగా భారతదేశంలో మూలధన మార్కెట్ అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

4) భారతదేశంలో చందాపూచీ కార్యక్రమము నిరంతరము గా కొనసాగుతూనే వున్నది. వాణిజ్య బాంకుల తో పాటు అన్ని అర్థిక సహాయసంస్థలు యీ కార్యక్రమానికి చేయూత నిస్తున్నాయి.

5) సేవింగ్స్‌ను ప్రోత్సహించి వాటాలలో పెట్టుబడి పెట్టడానికి కొన్ని ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టడం జరిగింది. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో పెట్టుబడిపై వచ్చిన ఆదాయంపై, భారతకంపెనీ వాటాలతో పెట్టిన పెట్టుబడిపై వచ్చిన ఆదాయంపై, చిన్న మొత్తాల సేవింగ్స్ అప్రూవ్‌డ్ గ్రామీణ డిబెంచర్లలో పెట్టుబడిపై వచ్చిన ఆదాయంపై కొంత మొత్తం వరకు పన్ను రాయితీ కల్పించడం జరిగింది. పెట్టిన పెట్టుబడి పై సంపద పన్ను మినహాయింపు లభిస్తుంది.

6) మూలధన మార్కెట్ లో వున్న క్రమబద్ధమైన మరియు క్రమబద్ధంకాని అంగాలను సంఘటితం చేసి సమగ్రంగా వుంచడానికి ప్రయత్నాలు నిరంతరంగా, చురుకుగా సాగుతూ వున్నాయి. పెట్టుబడి మార్కెట్ భాగాలైన మూలధన మార్కెట్ మరియు ద్రవ్యమార్కెట్ల మధ్య సమన్వయాన్ని సాధించడానికి తీసుకునే చర్యలు పురోగతిలో వున్నాయి.

7) మూలధన జారీ నియంత్రణ అధికారి కొత్త మూలధన జారీ కొరకు పెట్టుకొన్న దరఖాస్తును త్వరగా పరిశీలించడానికి కొన్ని సూచనలను జారీచేస్తారు. ఈ విధంగా చేయడం వలన దరఖాస్తు దారు అవసరమైన సమాచారాన్నంతా పొందుపరుస్తాడు. కాబట్టి ఆ వాటాల జారీ కొరకు పెట్టుకున్న దరఖాస్తును త్వరగా పరిశీలించి అవసరమైన చర్యలను తీసుకోవడానికి మూలధన జారీ నియంత్రణాధికారికి వీలు కల్గుతుంది. ఇదివరలో యిలాంటి సూచనలు జారీ చేయకపోవడం వలన యీ విషయంలో ఎక్కువ సమయం తీసుకోవాలి.

## 14.16. స్టాక్ ఎక్స్చేంజి మరియు మూలధన మార్కెట్

స్టాక్ ఎక్స్చేంజి అనగా స్టాకులు, వాటాలు మరియు యితర సెక్యూరిటీలు కొన్ని అమ్మి మార్కెట్ అని అర్థము. యజమానులు వారి సెక్యూరిటీలను వారికి యిష్టమొచ్చినపుడు అమ్ముకోవడానికి ఏర్పాటైన మార్కెట్‌ను స్టాక్ ఎక్స్చేంజీలు పెట్టుబడిదారీ పద్ధతి గల ఆర్థిక వ్యవస్థలు అత్యంత ఆవశ్యకమైనవి మరియు కార్పొరేట్ ఎంటర్‌ప్రైజెస్ సక్రమంగా తమ విధులను నిర్వర్తించటానికి యీ స్టాక్ ఎక్స్చేంజీల అవసరం ఎంతైనా వుంది.

ఆధునిక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో దాదాపు అన్ని వస్తువులు పెద్ద మొత్తంలో తయారవుతుంటాయి. ఇందుకుగ్గారీగా పెట్టుబడి కావలెను. అన్ని మూలాల నుండి పెద్ద మొత్తంలో మిగులు నిధులను సేకరించడానికి జాయింట్ స్టాక్ కంపెనీలు కాని కార్పొరేట్ తరహా వ్యవస్థలు కాని అవసరము. జాయింట్ స్టాక్ కంపెనీలు స్టాకులను మరియు బాండ్లను జారీ చేసి, ఎవరి వద్దనైతే మిగులు నిధులున్నాయో వాటిని వారివారి అనుకూలత మరియు అభిరుచులను బట్టి లాభదాయకత వున్న రంగాలలో పెట్టుబడి పెడతారు ఏపెట్టుబడిదారుడైతే తన మిగుళ్ళనుజాయింట్ స్టాక్ కంపెనీలో పెట్టుబడి పెడతాడో, దానిని అతను తిరిగి తీసుకోవడానికి వీలుండదు. తాను జాయింట్ స్టాక్ కంపెనీలో కొన్న బాండ్లను మరియు స్టాకులను మరొకరికి అమ్మడం ద్వారా మాత్రమే తన పెట్టుబడిని రాబట్టుకోగలడు. స్టాక్ మార్కెట్ లేదా ఎక్స్చేంజీ అనగా దీర్ఘకాలిక పెట్టుబడులను కొని అమ్మేమార్కెట్ అని అర్థము. పెట్టుబడిదారి పద్ధతి గల ఆర్థిక వ్యవస్థమనుగడకు మరియు కార్పొరేట్ తరహా వ్యవస్థ పని తీరు సాఫీగా జరగడానికి స్టాక్ ఎక్స్చేంజీలు అత్యుత్తమ మరియు ఆవశ్యకమైన సంస్థలుగా పేర్కొనవచ్చును.

### 14.16.1 స్టాక ఎక్స్చేంజీల లక్షణాలు

ప్రపంచంలో వివిధ ప్రదేశాలలో స్టాక్ ఎక్స్చేంజీల నిర్మాణము, వ్యవస్థ మరియు పని తీరులో స్వల్పమైన బేధం కన్పిస్తున్నప్పటికీ, ప్రపంచంలో వున్న స్టాక్ ఎక్స్చేంజీలు కొని సాధారణ లక్షణాలను కల్గి వున్నాయి.

స్టాక్ ఎక్స్చేంజ్ అనేది ఒక స్వచ్ఛంద అసోసియేషన్. అది ప్రయివేటు క్లబ్ లేదా ప్రయివేటు / పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ కావచ్చు. కొన్ని సార్లు యీ స్టాక్ ఎక్స్చేంజీలు ప్రభుత్వ నియంత్రణలో పనిచేస్తుంటాయి. స్టాక్ ఎక్స్చేంజీ ఎలాంటి వ్యాపారాన్ని నిర్వహించదు కాని దాని సభ్యులకు వ్యాపార వ్యవహారాలను నిర్వహించడానికి మరియు వారి కార్యకలాపాలును నియంత్రించుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ స్టాక్ ఎక్స్చేంజ్ లు హెచ్చు స్థాయిలో వాణిజ్య గౌరవాన్ని, వ్యాపార నైతికత్వాన్ని మరియ వారి సభ్యులలో సమగ్రతను పెంపొందిస్తాయి. ఇవి వాటి సభ్యుల మరియు యితరవర్యక్తుల ప్రయోజనాన్ని శాశ్వతంగా కాపాడతాయి.

క్రమబద్ధమైన ప్రతి స్టాక్ ఎక్స్చేంజి ఎన్నుకోబడిన సభ్యులతో కూడిన గవర్నింగ్ కమిటీ చేత గాని, లేదా మేనేజింగ్ కమిటీ చేతగాని నిర్వహించబడుతుంది. స్టాక్ ఎక్స్చేంజీల రాజ్యాంగం ద్వారా యివ్వబడిన అధికారాన్ని అనుసరించి మేనేజింగ్ కమిటీ దాని సభ్యులపై క్రమశిక్షణ చర్యల ద్వారా దృఢమైన నియంత్రణ కల్గివుంటుంది. స్టాక్ ఎక్స్చేంజీల ట్రేడింగ్ ఫ్లోర్ లో జరిగే ప్రత్యక్ష లేదా పరోక్ష కార్యకలాపాలపై యీ నియంత్రణ వుంటుంది. ఖాతాదారులతో ఏ విధంగా మెలగవలెనో కూడా యీ కమిటీ తెల్పుతుంది. తప్పు చేసే వారి నేర స్వభావాన్ని బట్టి తొలగించడం గాని, తాత్కాలికంగా నిరోధించటం గాని లేదా జరిమానా విధించడం గాని యీ కమిటీ చేస్తుంది.

స్టాక్ ఎక్స్చేంజీల సభ్యత్వము తోటి సభ్యుల మరియు క్లయింట్లతో ఎక్కువ బాధ్యతను కల్గి వుంటుంది. కాబట్టి, క్రమబద్ధమైన ప్రతిస్టాక్ ఎక్స్చేంజీ కొత్త సభ్యులను చేర్చుకోవడానికి కఠినమైన నియమనిబంధనలను కల్గి వుంటుంది. స్టాక్ ఎక్స్చేంజీ ప్రయివేటు క్లబ్ అయినట్లయితే, ఒక వ్యక్తిని సభ్యునిగా తీసుకోవడానికి అతను పాత సభ్యుల చేత సిఫార్సు చేయబడి మరియు మేనేజింగ్ కమిటీ చేత ఎన్నుకోబడి ఉండాలి. కంపెనీ

1968 బాంకింగ్ లా (అమెండ్‌మెంట్) చట్టం ప్రకారం బాంకు డైరక్టర్ల బోర్డులో కొన్ని మార్పులు చేయబడ్డాయి. ఈ చట్ట ప్రకారం ఏ బాంకు చైర్‌మన్‌ను అయినా, తొలగించడానికి భారతీయ రిజర్వుబాంక్‌కు అధికారాలున్నాయి. బాంకులు అడ్వాన్సులు ఎంతమొత్తంలో ఇవ్వవలసి ఉంటుంది, ఏ ప్రయోజనాలకు ఇవ్వవలసి ఉంటుందో భారతీయ రిజర్వుబాంకు తెల్పిన విధంగా పాటించవలయును. ఒక కోటి రూపాయలకు మించి రుణం ఇచ్చేటప్పుడు ఆ బాంకు భారతీయ రిజర్వు బాంకునుండి అనుమతి పొందాలి. 1968 బాంకింగ్ చట్టం ప్రకారం భారతీయ రిజర్వుబాంక్ ఆదేశాలను పాటించని పక్షంలో ప్రభుత్వం ఆయా బాంకులను జాతీయం చేయవచ్చు.

సామాజిక నియంత్రణ ఫలితాలను పరిశీలించిన పూర్వమే ప్రభుత్వం పెద్ద బాంకులను జాతీయం చేయడం జరిగింది.

1965లో జరిగిన యుద్ధ ప్రభావం, పారిశ్రామిక తిరోగతి, పంటలు సక్రమంగా లేకపోవడం మొ॥ కారణాల వల్ల బాంకులను జాతీయం చేయతలపెట్టినారు.

## 15.4 బాంకులు జాతీయం చేయడానికి గల కారణాలు

సామాజిక నియంత్రణ ఆశయాల కృషిని త్వరితం చేయడానికి బాంకులను జాతీయం చేయవలెనని భావించారు.

**కారణాలు :**

1. సామాజిక నియంత్రణ లక్ష్యాలను త్వరగా ఆచరణలో పెట్టుటకు బాంకుల జాతీయీకరణ అవసరమని భావించారు.
2. వాణిజ్యబాంకులు అప్పటిలో కొద్ది మంది వాటాదారుల నియంత్రణ కింద ఉండేవి. ఇందుచే ఆర్థిక స్థోమత కేంద్రీకరించబడింది. ఆర్థిక స్థోమతకేంద్రీకరణ చేయాలనే కారణంగా బాంకులను జాతీయం చేయడం జరిగింది.
3. వాణజ్యబాంకులు వెనుకబడిన ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో బ్రాంచీలను తెరుచుటకు ముందుకురాని కారణం కూడా ముఖ్యమైనదిగా పేర్కొనవచ్చు.
4. ప్రాథమిక రంగాలకు, రుణాలు అవసరమైనవారికి, అభివృద్ధి చెందవలసిన ప్రాంతాలకు రుణాలు పంపిణీ జరుగక పోవుట.
5. బాంకు డైరక్టర్లు, బాంకు వనరులను తమ స్వంత లాభాలను ఆశించి పెట్టుబడిగాతీసుకోవడం
6. చిన్న తరహా సంస్థలకు ఎట్టి ప్రోత్సాహం నివ్వక పెద్దతరహా సంస్థలు ఎక్కువగా అడ్వాన్సులు పొందడం.
7. గ్రామీణ అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం.
8. పరపతి ద్రవ్యం అనుత్పాదక, అంచనా వ్యాపారం నిమిత్తం లభ్యం చేయడం
9. ప్రణాళికలలో పొందుపరచిన ప్రాధాన్యతలను పాటించకపోవడం.
10. ద్రవ్యమార్కెట్ లోని వివిధ విభాగాల మధ్య సయోధ్య లోపించడం.
11. లాభార్జన దృష్టితో సంక్షేమ కార్య క్రమాలు ముఖ్యంగా బడుగు వర్గాల అభ్యున్నతిని నిర్లక్ష్యం చూపడం.
12. రిజర్వు బాంకుకు అకౌంట్లు చూపించడంలో జరుగుతున్న అవకతవకలు.
13. అనవసర పోటీ పరిస్థితులు బాంకుల మధ్య సహకారంలో లోపం.

1969లో శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు బాంకులను జాతీయం చేయాల్సిన ఆవశ్యకతను సవివరంగా పేర్కొన్నది. ఈ కింది సాంఘికఆశయాలసాధనలోబాంకులు జాతీయం అవసరమని

ఆమె భావించింది.

1. కొద్దిమంది చేతులలో బాంకుల ఆధీనం తొలగింపు.
2. ప్రాధమికరంగాలకు తగినంత పరపతిని లభింపజేయడం.
3. యాజమాన్యం సమర్థవంతంగా పనిచేసేటట్లు చేయడం.
4. వ్యవస్థాపకులకు ప్రోత్సాహాన్నివ్వడం కొత్తతరహాలో వ్యవస్థాపకులను తయారుచేయడం.
5. బాంకు సిబ్బందికి తగినంత శిక్షణ నిచ్చి వారి సేవలను మెరుగుపరచడం.
6. బడుగువర్గాల ప్రజల అభ్యున్నతికై తోడ్పడడం. రాజ్యాంగపరిధిలో సాంఘిక లక్ష్యాల సాధనలో, బాంకులు జాతీయం చేయడం ఒక వైపు సిబ్బంది సంక్షేమంతోపాటు, ఆర్థిక వ్యవస్థ కూడా అభివృద్ధి చెందుతుందని భావించారు.

## 15.5 వాణిజ్య బాంకుల జాతీయం

జూలై 19, 1969లో రూ.50 కోట్లకు మించి డిపాజిట్లు గల 14 షెడ్యూల్డ బాంకులను జాతీయం చేస్తున్నట్లు అప్పటి ప్రధాని ఇందిరాగాంధి ఒక ఆర్డినెన్సును జారీ చేయించినది. ఈ చర్య వల్ల రూ.87-90 కోట్లు నష్టపరిహారంగా చెల్లించవలసి వస్తుందని భావించారు. 1969లో జాతీయం చేయబడ్డ బాంకులుకింది విధంగా ఉన్నాయి.

1. అలహాబాద్ బాంక్ 2. బాంక్ ఆఫ్ బరోడా 3. బాంక్ ఆఫ్ ఇండియా 4. బాంక్ ఆఫ్ మహారాష్ట్ర 5. కెనరా బాంక్ 6. సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా 7. దేనా బాంక్ 8. ఇండియన్ బాంక్ 9. ఇండియన్ ఓవర్‌సీస్ బాంక్ 10. పంజాబ్ నేషనల్ బాంక్ 11.సిండికేట్ బాంక్ 12. యూనియన్ బాంక్ ఆఫ్ ఇండియా 13. యునైటెడ్ బాంక్ ఆఫ్ ఇండియా 14. యునైటెడ్ కమర్షియల్ బాంక్.

ఏప్రియల్ 15, 1980లో మరొక 6 షెడ్యూల్డ్ బాంకులను జాతీయం చేశారు. అవి 1. ఆంధ్రాబాంక్, 2. కార్పొరేషన్ బాంక్, 3. న్యూబాంక్ ఆఫ్ ఇండియా 4. ఓరియంటల్ బాంక్ ఆఫ్ కామర్స్ 5. పంజాబ్ మరియు సింధ్ బాంక్ 6. విజయా బాంక్.

ప్రభుత్వంచే రూపొందించబడిన వివిధ కార్యక్రమాలు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని అనుబంధ బాంకులతో పాటు జాతీయం చేయబడ్డ బాంకులు కూడా కలసి పనిచేస్తాయి. పరపతిని లక్ష్యాలకనుగుణంగా పంపిణీ చేయడం, ఆదాయవర్గాలను బట్టి, ప్రాంతాల వ్యత్యాసాలను బట్టి పంపిణీ చేస్తారు.

## 15.6 బాంకుల జాతీయం – అభివృద్ధి

వాణిజ్యబాంకుల అభివృద్ధిని ఆర్థికాభివృద్ధికి సూచికగా చెప్పవచ్చు. ముఖ్యంగా బాంకుల జాతీయం చేసిన తర్వాత, వాటి అభివృద్ధి త్వరితంగా జరిగింది. బ్రాంచీల సంఖ్యలోను, డిపాజిట్లు మరియు అడ్వాన్సులు విస్తృతంగా పెరిగినవి.

జూన్ 1969లో మొత్తం వాణిజ్యబాంకుల బ్రాంచీల సంఖ్య 8262 ఉండగా, అందు 7015 బాంకులు జాతీయం చేయబడ్డ బాంకుల బ్రాంచీలు ఉండుట గమనార్హం. 1969లో రు.3897 కోట్లకు డిపాజిట్లు సేకరణ, రూ.3034 కోట్లు అడ్వాన్సులు ఇవ్వడం జరిగింది.

జూన్ 1989లో బ్రాంచీల సంఖ్య 53,269 డిపాజిట్లు రూ.1,31,016 కోట్లు, అడ్వాన్సులు రూ.83,715 కోట్లకు పెరిగినవి. ఇదేకాలంలో ప్రాథమిక రంగాలకు ఇవ్వబడిన పరపతి జూన్ 1969లో 14.6% ఉండగా జూన్ 1988కి 44% వరకు పెరిగినది. ప్రస్తుతం 90% పరపతి జాతీయం చేయబడ్డ వాణిజ్యబాంకుల



BRAOU

నుండే లభ్యమగుతున్నది.

బాంక్ డిపాజిట్ల పెరుగుదలతో పాటు, జాతీయాదాయపెరుగుదల సాధించినప్పుడే అభివృద్ధి జరుగుతున్నట్లు భావించాలి. ఈ విధంగా చూస్తే 1980-81లో స్థూల జాతీయోత్పత్తిలో డిపాజిట్ల నిష్పత్తి 27.4% ఉండగ, 1985-86లో 33% కు పెరిగింది.

బాంకు బ్రాంచీల పెరుగుదల బ్రాంచీల విస్తరణ వల్ల, బాంక్ సేవలు ఎక్కువగా పెరిగినవి.

గాడ్గిల్ ప్రతిపాదించిన ప్రాంత అభివృద్ధి ( area approach ) దృష్టిలో ఉంచుకొని రిమన్, (బాంకర్ల చైర్మన్) 1969లో Head Bank విధానానికి రూపకల్పన చేశాడు. జిల్లాలు/ప్రాంతాలను ఒక బాంకుకు అప్పగించి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే పద్ధతిని ఆచరణలో పెట్టినారు.

దిగువ నియ్యబడిన పట్టికలో బ్రాంచీల విస్తరణ, గ్రామీణ బాంకుల సంఖ్యలో కూడా పెరుగుదల గమనించవచ్చు.

1969-1986 మధ్యకాలంలో జాతీయం చేయబడిన బాంకులు ( SBI మరియు అనుబంధ బాంకులతో సహా) మరియు ప్రాంతీయగ్రామీణ బాంకుల బ్రాంచీలు కలిసి, 70%, ఇందు గ్రామ ప్రాంతాలలో నెలకొల్పిన బాంకుల సంఖ్య 64%కు పెరిగింది.

పట్టిక 15.2 ప్రభుత్వ రంగ మరియు వాణజ్యబాంకుల బ్రాంచీల విస్తరణ

| బాంక్ | బ్రాంచి ఆఫీసుల సంఖ్య 30.6.69 | 30.6.86 | బ్రాంచీల సంఖ్యలో పెరుగుదల | గ్రామ ప్రాంతాల బ్రాంచీల సంఖ్య |
|---|---|---|---|---|
| A. భారతీయ స్టేట్ బాంక్ మరియు అనుబంధ బాంకులు. | 2462 | 10815 | 8353 | 4072 |
| B. 14 జాతీయం చేయబడ్డ బాంకులు (1969 ) | 4134 | 21694 | 17560 | 9486 |
| C. ప్రాంతీయ గ్రామీణ బాంకులు | -- | 12729 | 12729 | 11742 |
| D. 6 జాతీయం చేయబడ్డ బాంకులు ( 1980) | 419 | 3554 | 3135 | 1481 |
| **A+B+C+D.మొత్తం** | **7015** | **48792** | **41777** | **26781** |
| E. ఇతర భారతీయ షెడ్యూల్డు వాణిజ్య బాంకులు | 900 | 4298 | 3398 | 1149 |
| F. విదేశ బాంకులు | 130 | 136 | 6 | 1 |
| G. నాన్ షెడ్యూల్డ్ బాంకులు | 217 | 39 | -- | -- |
| **మొత్తం వాణిజ్య బాంకులు** | **8262** | **53265** | **47003** | **27886** |

గ్రామ ప్రాంతాలలో నెలకొల్పబడ్డ బ్రాంచీల సంఖ్య క్రమేపి పెరిగింది. బాంకుల జాతీయం చేయడం ప్రభుత్వ విధానాల అమలు ఇందుకు దోహదం చేసినవని చెప్పవచ్చు. 1986లో జాతీయం చేయబడ్డ 20 వాణిజ్యబాంకులు రూ.150 కోట్ల మేరకు లభాలనార్జించినవి. సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా, మరియు బరోడా బాంకు కలిసి రూ.44 కోట్లు అంటే లాభాలలో 30% ఆర్జించి పెట్టినవి. అయితే లాభాలను తిరిగి పెట్టుబడిగా మార్చి అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టినందున స్థూలంగా గొప్ప మార్పుకనిపించకపోయినా, సూక్ష్మదృష్టితో చూచిన ఆ లాభాలు బాంకుల సామర్థ్యాన్ని తెలియజేస్తున్నాయి. 1969లో బాంకు బ్రాంచీల

సంఖ్య 22% ఉండగా, 1982లో వీటి సంఖ్య 52% పెరిగినవి. ప్రాంతీయ అసమానతలు కొంత వరకు తగ్గటానికి బాంకులు జాతీయం చేయడం వల్లనే వీలైనది.

### 15.6.2 డిపాజిట్లు అభివృద్ధి

1970 లో బాంకు డిపాజిట్లు మొత్తం రూ.5906 కోట్లు ఉండగా, 1986 (డిశంబర్) లో ఇవి రూ.100964 కోట్లకు పెరిగింది. గ్రామ మరియు పట్టణ ప్రాంతాలలో బాంకులు విస్తరింపబడుటచే డిపాజిట్లు పెరిగి ఆర్థికాభివృద్ధికి దోహదం చేసినట్లయినది. డిపాజిట్లను అధిక మొత్తంలో సేకరించడంలో మహారాష్ట్ర అన్ని రాష్ట్రాలకన్న అగ్రగామిగా ఉంది.

### 15.6.3 బాంకు అడ్వాన్సులు – పరపతిలో పెరుగుదల

పరపతి లభింపజేయడానికి పెట్టిన షరతులను సులభతరం చేయడం వల్ల బాంకులు ఎక్కువ మొత్తం రుణాలను ఇవ్వగల్గినవి. వ్యక్తిగత మరియు సామూహిక విధమైన పూచీలపై కూడా రుణాలు ఇవ్వబడ్డాయి. ఇది వరలో నిర్లక్ష్యం చేయబడిన రంగాలు, ప్రాంతాలు, వ్యక్తులకు తక్కువ వడ్డీ రేటుతో పరపతికలుగజేసినారు. వాణిజ్య బాంకులు అన్ని 1970-71లో రూ 4684 కోట్ల రుణాలు ఇవ్వగా 1986లో ఈ మొత్తం రూ. 60551కు పెరిగినవి. అయితే 1984-1986 వరకు పరిశీలిస్తే రుణాలను తిరిగి చెల్లించిన శాతం 51% నుండి 56%కు పెరిగినా, అంత సంతృప్తికరంగా లేదు.

## 15.7 ప్రాధాన్యత రంగాలు మరియు వాటి అడ్వాన్సులు

ఇది వరలో ప్రాధాన్యత కల్పించని రంగాలైన వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, రిటైల్ వ్యాపారము, స్వయం ఉపాధి, విద్య మొ॥ రుణాలను మంజూరు చేసినారు.

జనవరి 1971లో భారతీయ పరపతి గ్యారంటీ కార్పోరేషన్‌ను నెలకొల్పబడింది. రిజర్వు బాంకు నుండి రిఫైనాన్స్ సౌకర్యం వైవిధ్య వడ్డీ రేట్ల ప్రాథమిక రంగాలకు రుణాలు ఇవ్వడం మొ॥ కల్పించడమైనది.

పట్టిక 15.3. ప్రభుత్వ రంగ బాంకులు – వివిధ రంగాలకు అడ్వాన్సులు

| రంగము | జూన్ 1969 | | జూన్ 1984 | |
|---|---|---|---|---|
| | ఎకౌంట్ల సంఖ్య (000) | బకాయి చెల్లించవలసిన మొత్తం (రూ.కోట్లు) | ఎకౌంట్ల సంఖ్య (000) | బకాయి చెల్లించవలసిన మొత్తం (రూ.కోట్లు) |
| వ్యవసాయం | 164 | 162.3 | 13,317 | 6,429 |
| చిన్నతరహా పరిశ్రమలు | 51 | 251.0 | 1,306 | 5,548 |
| రిటైల్ వ్యాపారం మరియు స్వల్పవ్యాపారము | 33 | 19.3 | 2,962 | 1,201 |
| వృత్తి మరియు, స్వయం ఉపాధి గల వ్యవక్తులు | 8 | 1.9 | 1,317 | 427 |
| విద్యమరియు గృహాలు | 1 | 0.8 | 215 | 79 |
| మొత్తం ప్రాథమిక రంగం | 260 | 440.9 | 19,836 | 15,432 |

వివిధ ప్రాథమిక రంగాలకు ఇవ్వబడ్డ అడ్వాన్సు మొత్తాలుపై పట్టికలో చూడవచ్చు. 1969లో పబ్లిక్

రంగ బ్యాంకుల ద్వారా ఇవ్వబడ్డ అడ్వాన్సుల వాటా 14.6%గా ఉండి 1984లో ఈ స్థాయి 43.6% పెరిగింది. 1969లో ప్రాథమిక రంగాలకు రూ.440 కోట్లు అడ్వాన్సులు ఇవ్వగా 1984లో ఇది రూ.15432 కోట్లకు పెరిగింది.

వ్యవసాయం రంగం చాలా రకాలైన సంస్థల నుండి అడ్వాన్సులను పొందుతున్నది.అయితే ఈ అడ్వాన్సులు సన్నకారు రైతులకు అందేటట్లు చూడాలి.గ్రామీణ అభివృద్ధి ప్రాథమిక రంగాల అభివృద్ధిపై ఆధారపడి ఉంది. 1984లో వ్యవసాయానికి అడ్వాన్సులలో 42% వాటా ఇచ్చినారు.

చిన్న తరహాపరిశ్రమలు ప్రాథమికరంగాల కిచ్చిన రుణాలలో 40% పొందినవి. ఈ పరిశ్రమలు శ్రమ సాంద్రత కల్గి ఎక్కువ ఉత్పత్తి – మూలధనం నిష్పత్తి ఉండినందున, ఉత్పత్తి స్థాయి నుండి మార్కెటింగ్ స్థాయి వరకు రుణాలను మంజూరు చేయడంలో శ్రద్ధ చూపవలసి ఉంది.

సాంకేతిక మరియు ద్రవ్యసంస్థలు సహకారం స్వయం ఉపాధి కోరిన వారికి ఎంతో అవసరం.పబ్లిక్ రంగ బ్యాంకులు ఇందుకు కృషి చేసినట్లయితే వ్యక్తుల ఆదాయాలు తద్వారా జాతీయ ఆదాయం పెరుగుదల సా ంచవచ్చు. వీటికి సులభతరమైనవిధానాలు, తక్కువ వడ్డీకి పరపతి లభింపజేయడం ఎంతైన అవసరం. 8% అడ్వాన్సులు ఈ రంగానికి ఇవ్వడమైనది.

రిటైల్ వ్యాపారులు, చిన్నతరహా వ్యాపారులు, రవాణా ఆపరేటర్లకు రుణాలు ఇవ్వడంచే, వారి కొనుగోలు శక్తి పెరిగినది. 1984లో ఈ తరహా వర్గాలకు రూ.500 కోట్లు ఇవ్వబడింది.

ఇంతేగాక ఎగుమతి రంగ సంస్థలకు బ్యాంకు పరపతి జూన్ 1969లో రూ.270 కోట్లు ఉండగా, మార్చి 1982లో రూ.1799 కోట్లకు పెరిగింది.

## 15.8 పరిశీలన – ముగింపు

1969లో మరియు 1980లో బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. ఇంతకు పూర్వం 1955లో ఇంపీరియల్ బ్యాంకును జాతీయం చేసినారు.సాంఘిక నియంత్రణ దృష్టితోనే 20 పెద్ద వాణిజ్య బ్యాంకులను జాతీయం చేయడమైనది. సామాజిక న్యాయం, సమతౌల్యవృద్ధి కలుగజేయడానికి బ్యాంకులను జాతీయం చేయడం ఆవశ్యకమైనది. జాతీయం చేసిన తదుపరి, బ్యాంకు బ్రాంచీల విస్తరణ, డిపాజిట్ల సేకరణ, పరపతి సౌకర్యాల విస్తరణ ఎన్నో రేట్లు పెరిగినది.

అయితే జాతీయం చేయడం వల్ల కొన్ని అనర్థాలు లేకపోలేదు. ఉద్యోగుల అలసత్వం, జాప్యం, సరియైన అవగాహనలోపం, నైపుణ్యం లోపం, మొ|| చోటు చేసుకున్నాయి. బ్యాంకుల బ్రాంచిలు స్వయం సమృద్ధి లేకపోవుట, బ్యాంకు ఖాతాలలో తప్పుడు నడవడికలు, రుణాలు చెల్లింపులలో జాప్యం మొ|| జరుగుటచే ప్రజలకు బ్యాంకులపై గల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం గలదు. ఇందుకు తోడు బ్యాంకు డైరక్టర్ల ఎంపిక మరియు బ్యాంకింగ్ రంగ పనితీరుపై రాజకీయ ఒత్తిడులు చోటుచేసుకొంటున్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వం రూ.10,000 వరకు గల రుణాలను మాఫీ చేయాలని తలంచడం ఎంతో మంది విమర్శలకు తావివ్వడమైనది.

కార్మిక సంఘాల కార్యకలాపాలు కూడా బ్యాంకులపై పెత్తనం చెలాయించే ధోరణి పెరిగి, సమ్మెలు చేస్తూ, ఆర్థిక కార్యకలాపాలను స్థంభింపచేయడం జరుగుతున్నది.

స్వావలంబన లేని బ్రాంచీలు, పేరుకుపోయిన రుణాలు చెల్లింపుల మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టవంతం చేయలేక పోతున్నాయి. ఆదాయ అసమానతలు పెరిగి, సంపద, కేంద్రీకృతంకావడం చేత బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయం చేసిన లక్ష్యాలను పాక్షికంగా మాత్రమే సాధించినట్లవుతున్నది.

BRAOU

ఆర్.కె. సిన్హా, లోక్‌సభ అంచనాల కమిటీ చైర్మన్ బాంకుల జాతీయం చేయబడిన బాంకుల వైఫల్యాలను గూర్చి తన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశాడు. 1985లో వ్యవసాయరంగం షెడ్యూల్డ్ బాంకుల అడ్వన్సులలో 17.6% మాత్రమే పొందగల్గింది.. వ్యవసాయరంగానికి లభించినది చాలా తక్కువ.

Era Seziyan Committee (1983, 1984) పబ్లిక్ అకౌంట్లు చూపించడంలో ప్రభుత్వ రంగం చాలా నిర్లక్ష్యం చేస్తున్నట్లు పేర్కొన్నది.

క్లుప్తంగా చెప్పాలంటే బాంకులు జాతీయం చేయడంతో సాధించవలసిన లక్ష్యాలు దృష్టిలో ఉంచుకొని వాటి పనితీరును మెరుగుపరచుటలో శ్రద్ధ వహించి, గుణాత్మకంగాను మరియు పరిమాణాత్మకంగాను మార్పులు తీసుకొని రావలసిన్న ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పక తప్పదు.

రచన : .జి.వి. రంగారావు

## 15.9 పఠనీయ గ్రంథాలు

1. Sundarayya & Ranganadhachary - Monery Banking and International Trade
2. K.P.M. Sundaram - Money Theory & Land & Practice
3. Ruddar Datt & K.P.M. Sundaram - Indian Economy
4. Misra & Puri - Indian Economy

## 15.10 మాదిరి ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. భారతదేశంలో బాంకుల జాతీయం చేవలసిన ఆవశ్యకత, విధానాలు తెల్పండి.
2. బాంకులు జాతీయం చేయడంలో ప్రాధాన్యత 1969 తర్వాత వాటి అభివృద్ధితెల్పండి.

**II. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. బాంకుల సాంఘిక నియంత్రణ అనగా నేమి? అది ఎందుకు తోడ్పడుతుంది ?
2. ప్రాథమిక రంగాలెవ్వి? అడ్వాన్సులలో వాటి వాటాలు ఏ విధంగా ఉన్నాయి?
3. బాంకులను జాతీయం చేయడంలో గల కారణాలను వివరించండి.?

•••

BRAOU

# భాగం – 16 : సహకార బ్యాంకింగ్

## విషయ క్రమం


16.0 ఉద్దేశాలు, లక్ష్యాలు
16.1 పరిచయం
16.2 సహకార పరపతి స్వరూపం
  16.2.1 పుట్టుక – వృద్ధి
  16.2.2 ముఖ్య విధులు
  16.2.3 మూడంచల విధానం
16.3 మూడంచలు
  16.3.1 ప్రాథమిక పరపతి సంఘాలు
  16.3.2 కేంద్ర సహకార బాంకులు
  16.3.3 రాష్ట్ర సహకార బాంకులు
16.4 సహకార బాంకులు రిజర్వ్‌బాంక్ ఆఫ్ ఇండియా
16.5 సహకార బాంకుల భవిష్యత్తు
16.6 భూమి అభివృద్ధి బాంకులు
  16.6.1 స్వరూపము
  16.6.2 విత్తవనరులు
  16.6.3 పని తీరు
  16.6.4 విమర్శ
  16.6.5 భూమి అభివృద్ధి బాంకులు మరియు రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా
16.7 సారాంశము / ముగింపు
16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 16.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

ఈ భాగము యొక్క ముఖ్య ఉద్దేశము సహకారపరపతి గ్రామీణ రంగానికి మరియు చిన్న మరియు సన్నకారు రైతులకు ఎలా ఉపయోగపడుతుందో తెలుపనైనది. భూమి అభివృద్ధి బాంకుల యొక్క పాత్రను కూడా ఈ భాగంలో చర్చించనైనది.

ఈ భాగం చదివిన తదుపరి మీరు ఈ క్రింది భావనలను అవగాహన చేసుకో గలుగుతారు.

- సహకారపరపతి స్వరూపం మరియు విధానం
- భారత సహకార వ్యవస్థలోని మూడంచల విధానం
- భూమి అభివృద్ధి బాంకుల స్వరూప విధానం మరియు
- భూమి అభివృద్ధి బాంకుల స్వరూప పనితీరు విమర్శ

BRAOU

## 16.1 పరిచయం

భారతీయ వ్యవసాయ మందకొడి పరిస్థితికి గల కారణాలలో వాటినన్నిటి, ముఖ్యమైన ఆర్థిక వనరులు లేకపోవడం ఒక కారణం. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచే గ్రామీణ రంగానికి అవసరమైన పరపతి సౌకర్యాలను అభివృద్ధి పరచడం కోసం కొన్ని బలహీనతలను తొలగించడానికి అనేక చర్యలను తీసుకోవడం జరిగింది. గ్రామీణ రంగాన్ని పునర్నిర్మించే ప్రక్రియలో సహకార సంఘాలకు ప్రత్యేక స్థానాన్ని అప్పగించడం జరిగింది. రిజర్వు బ్యాంకు, స్టేట్ బ్యాంకులకు ఈ రంగం నిర్వహణలో ప్రత్యేకపాత్రను అప్పగించడం జరిగింది. 1969 నుంచి జాతీయమైన బ్యాంకులు కూడా పెద్ద ఎత్తున గ్రామీణ పరపతి రంగంలోకి ప్రవేశించినాయి. గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడం కోసం 1963 జూలైలో వ్యవసాయ పరోక్ష ధనసహాయ అభివృద్ధి కార్పొరేషన్ స్థాపించడం జరిగింది.

ఏ దేశంలోని క్రమబద్ధమైన బ్యాంకింగ్ స్వరూపానికైనా వాణిజ్యబ్యాంకులు, సహకార బ్యాంకులు రెండు రెక్కల వంటివి. వాణిజ్య బ్యాంకుల కార్యకలాపాలు ప్రధానంగా వ్యవస్థీకృతమైన పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు పరిమితమై ఉంటాయి. సహకార బ్యాంకులు, వ్యవసాయ రంగానికి పరపతి సౌకర్యాల నందించడంలో నిమగ్నమై ఉంటాయి.

## 16.2 సహకారపరపతి స్వరూపం

రాష్ట్ర, కేంద్ర సహకార బ్యాంకులు, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా వ్యవసాయానికి ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తాయి. సహకార పట్టణ బ్యాంకులు చేతిపనివాళ్ళ, చిన్న వర్తకుల, వ్యాపారస్తుల అవసరాలకు ఏర్పాటు చేస్తాయి. ఈ సంస్థలన్నీ కలిసి 'సహకారబ్యాంకింగ్ వ్యవస్థ'గా ఏర్పడతాయి. ఈ వ్యవస్థతోపాటు వ్యవసాయానికి దీర్ఘకాలిక పరపతిని సమకూర్చే భూమి అభివృద్ధి బ్యాంకులు కూడా ఉన్నాయి. వాస్తవానికి భూమి అభివృద్ధి బ్యాంకులు, బ్యాంకింగ్‌కు సంబంధించిన చట్టబద్ధమైన నిర్వచన పరిధిలోకి ఖచ్చితంగా ఇముడవు. ఏమైనప్పటికీ, వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాల అభివృద్ధిలో ప్రధానమైన పాత్రను నిర్వహిస్తున్నందువల్ల అవి సహకార బ్యాంకింగ్ వ్యవస్థ సంఘటిత భాగంగా వ్యవస్థీకృతమైనాయి.

### 16.2.1 భారతదేశంలో సహకార ఉద్యమం పుట్టుక – వృద్ధి

సహకారబ్యాంకుల విధులను గురించి చర్చించడానికి ముందు భారతదేశంలో సహకార ఉద్యమానికి సంబంధించి దాని మూలం, అభివృద్ధులను గురించి సంక్షిప్తంగా తెలుసుకోవడం అవసరం. భారతదేశంలో సహకార ఉద్యమ క్రమపరిణామం ఈ శతాబ్ది ప్రారంభంలోనే ఉన్నట్లు చెప్పవచ్చు. వ్యవసాయదారులకు తక్కువ వడ్డీ రేట్లతో అప్పులివ్వడం, ఆవిధంగా వాళ్ళను గ్రామీణ వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాలనుంచి విడిపించే లక్ష్యంతో ఉద్యమం ప్రారంభమైంది. సహకార సంఘాల చట్టం 1904, సహకార పరపతి సంఘాల ఏర్పాటుకు వీలు కల్పిస్తున్నది. చట్టం కింద దేశంలోని వివిధ భాగాల్లో అసంఖ్యాకమైన చిన్న ప్రాథమిక పరపతి సంఘాలు ప్రారంభమైనాయి. అయితే అవి, ఋణాలకోసం సభ్యుల డిమాండ్ పెరగుదలతో సమానంగా వనరులను సమీకరించలేకపోయాయి. పర్యవసానంగా, సహకార సంఘాల చట్టం 1912 పేరుతో కొత్త చట్టాన్ని ఆమోదించడం జరిగింది. ఇది, పట్టణ కేంద్రాలలోని ముఖ్యకేంద్రాలతో కేంద్ర సహకారబ్యాంకుల స్థాపనకు వీలు కల్పించింది. ప్రాథమిక పరపతి సంఘాలు, వ్యక్తులు, పారిశ్రామిక యూనిట్లు కలయిక వల్ల సహకార కేంద్రబ్యాంకులు ఏర్పడినాయి.

### 16.2.2 సహకార బ్యాంకుల ముఖ్య విధులు

ఈ బ్యాంకులు ఈ ప్రధాన విధులను నిర్వహిస్తున్నాయి.

(i). సభ్య సంఘాల్లో మిగులు వనరులు ఉంటే వాటిని ఒకటిగా చేర్చడం.

(ii). ప్రజలనుంచి డిపాజిట్లను సమీకరించడం.

(iii). సంఘాలకు సంబంధించిన పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి ఆ సంఘాలకు అప్పులివ్వడం కోసం వనరులను వినియోగించడం.

(vi). బాంకింగ్ వ్యాపార నిర్వహణలో అవసరమైన నిర్వాహక నైపుణ్యాలను సమకూర్చడం.

(v). అనుబంధ సంఘాలను పర్యవేక్షించడం వాటికి మార్గదర్శకంగా ఉండడం.

### 16.2.3 సహకార బాంకింగ్‌లో మూడంచల విధానం

1914లో ప్రభుత్వం భారతదేశంలోని సహకార ఉద్యమంలో ప్రగతిని పరిశీలించడానికి, దాని ప్రగతికి అవసరమైన, సరియైన సిఫార్సులను తయారుచేయడానికి సహకార పరపతిమీద, మెక్‌లగాన్ (Maclagon) కమిటీని నియమించింది. ఈ కమిటీ, రాష్ట్ర సహకార బాంకులను పిలిచే కేంద్ర సహకార బాంకుల రాష్ట్రస్థాయి ఫెడరేషన్‌ల స్థాపనను ప్రతిపాదించింది. ఈ రాష్ట్ర సహకార బాంకులు, రాష్ట్రం మొత్తానికి సహకారపరపతి స్వరూపానికి నాయకులుగా పనిచేస్తాయి. ఆ విధంగా ప్రతిరాష్ట్రం, సహకారరంగానికి సంబంధించి ఆపెక్స్ బాంకుగా పనిచేయడానికి రాష్ట్ర సహకార బాంకును స్థాపించింది.

ఆ విధంగా భారతదేశంలో సహకార బాంకింగ్ మూడు అంతస్తుల పద్ధతితో అభివృద్ధి చెందింది. ఈ పద్ధతి కింది విధంగా ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకారబాంకు పనిచేస్తుంది. మధ్యస్థాయిలో కేంద్ర సహకారబాంకులు పనిచేస్తాయి. ఇవి జిల్లా ప్రధానకేంద్రాలలో స్థాపితమై ఉంటాయి. మూలస్థాయిలో ప్రాథమిక పరపతిసంఘాలు ఉంటాయి. ఇవి చిన్న చిన్న పట్టణాల, గ్రామీణ అవసరాలను తీరుస్తాయి.

## 16.3 మూడంచలు

ప్రాథమిక పరపతి సంఘాలు తక్కువ వడ్డీ రేట్లతో గ్రామీణ ప్రజలకు ద్రవ్యాన్ని అప్పుగా ఇస్తాయి. ఇవి కేంద్ర సహకార బాంకునుంచి ప్రత్యక్షంగాగాని, యూనియన్లు అమల్లో ఉన్నప్పుడు బాంకింగ్ యూనియన్ల ద్వారాగాని అప్పు తీసుకొని తమ నిధులను పెంచుకొంటాయి. ప్రాథమిక సహకార సంఘాల బాంకింగ్ యూనియన్లు లేదా ఫెడరేషన్లు ప్రాథమిక సంఘాలు కేంద్ర సహకార బాంకుల మధ్య అనుసంధానంగా పనిచేస్తాయి. కేంద్ర సహకారబాంకులు అపెక్స్ బాంకులేదా రిజర్వుబాంకు లేదా వాణిజ్యబాంకులనుంచితమ నిధులను పొందుతాయి. అపెక్స్‌బాంకులంటే రాష్ట్ర సహకార బాంకులు, వాణిజ్య బాంకులు, రిజర్వు బాంకు, ప్రభుత్వం నుంచి వాటా మూలధనం, డిపాజిట్లు, ఋణాల ద్వారా తమ నిధులను పొందుతాయి. సహకార బాంకులకు సంబంధించిన ఈ మూడు అంతస్తుల వ్యవస్థను గ్రామీణ బీద ప్రజల పరపతి అవసరాలను తీర్చడానికి భారతదేశంలో ఆదర్శవంతమైన వ్యవస్థగా భావించడం జరిగింది. మూలస్థానంలో చిన్న యూనిట్ల ద్వారా నిర్వహించడం వల్ల దీనికి కేంద్రీకరణ అవకాశం ఉన్నది. ఇది స్థానిక నాయకత్వ ప్రమేయాన్ని కల్పిస్తుంది. ఉన్నత స్థాయిలోని పెద్ద యూనిట్లు, వనరుల సమీకరణకు అవసరమైన పరపతి సమర్థన విస్తరణకు, బకాయిలను తిరిగి రాబట్టుకోవడానికి కావలసిన హోదా వీటికి ఉంది.

### 16.3.1 ప్రాథమిక పరపతి సంఘాలు

ఒక ప్రత్యేక ప్రాంతంలో నివసిస్తున్న వ్యక్తుల వ్యవస్థే ప్రాథమిక సహకార సంఘం. సాధారణంగా, గ్రామానికి చెందిన 10 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులతో దీన్ని ప్రారంభిస్తారు. ఆ ప్రాంతంలో లేదా గ్రామంలో నివసిస్తున్న వాళ్ళందరికీ, వాళ్ళ హోదాతో నిమిత్తం లేకుండా సభ్యత్వం ఉంటుంది.

ప్రతి ఒక్క సభ్యుడు సంఘం వాటా మూలధనానికి కొంత మొత్తం చెల్లిస్తాడు. ప్రతి వాటా అమ్మకపు ధర సాధారణంగా, నామమాత్రంగా, అత్యంత బీదరైతు కూడా సభ్యుడు కావడానికి అనువుగా ఉంటుంది. ప్రతి

సభ్యుని బాధ్యత అపరిమితం. అంటే సంఘం స్థలమైన సంఘటనలో మొత్తం సంఘానికి ప్రతి సభ్యుడు పూర్తిగా బాధ్యుడు. ఇది సభ్యులు పరస్పరం బాగా అవగాహన చేసుకోవడానికి సభ్యులందరి మీద విద్యుక్తధర్మాన్ని ఏర్పరుస్తుంది. ఋణగ్రస్తుల కార్యకలాపాల మీద, సంఘం నుంచి ఋణాలను తీసుకొన్న ఉద్దేశం మీద, ఆ ఋణాల వినియోగం మీద తనిఖీ ఏర్పాటుచేయటమే ఈ అపరిమిత బాధ్యత సూత్రం లక్ష్యం.

సంఘం సభ్యుల నుంచి, సభ్యులు కాని వారినుంచి వాటా మూలధనం, రిజర్వునిధి, డిపాజిట్లు, రుణాలద్వారాను,, కేంద్ర రాష్ట్ర సహకార బాంకులనుంచి నిధుల ద్వారాను తనకు కావలసిన నిధులను పొందుతుంది. వ్యవసాయ కార్యకలాపాల కోసం స్వల్పకాలానికి రుణాలనిస్తుంది. ఈ రుణాలపై వడ్డీ రేటు నిర్ధారితమై (దాదాపు 6 శాతం) ఉంటుంది. డివిడెండ్లను ప్రకటించదు. లాభాలను సాధారణంగా గ్రామీణాభివృద్ధికి శ్రేయస్సుకు వాడడం జరుగుతుంది.

1951-52లో 1.08 లక్షలుగా ఉన్న ప్రాథమిక సహకార సంఘాల సంఖ్య 1980-81నాటికి 0.95 లక్షలకు పడిపోయింది. సంఘాల పునర్వ్యవస్థీకరణ కారణంగా ఈ మార్పు ఏర్పడింది. ఏమైనప్పటికీ, సభ్యత్వం గణనీయంగా వృద్ధి చెందింది. 1951-52లో 4.8 లక్షల మంది సభ్యులుండగా 1980-81నాటికి ఈసంఖ్య 54.14 లక్షలకు పెరిగింది. అంటే దాదాపు మూడు దశాబ్దాల కాలంలో 10 రెట్లకంటే ఎక్కువగా పెరుగుదల ఏర్పడింది. సభ్యుల నుంచి రావలపసిన రుణాలలో కూడా చెప్పుకోదగిన పెరుగుదల కన్పిస్తుంది. 1951-52 నుంచి 1980-81 వరకు గల మధ్యకాలంలో సభ్యులనుంచి రావలసిన రుణాల మొత్తం రూ.34 కోట్లనుంచి 2,912 కోట్లకు పెరిగింది. ఈ విధంగా ఆకర్షణీయమైన ప్రగతి ఉన్నప్పటికీ ప్రాథమిక సంఘాలు, సహకార బాంకింగ్ నిర్మాణంలో అత్యంత బలహీనమైన అంగంగా కొనసాగుతూ ఉన్నాయి. దీనికి కింది కారణాలను పేర్కొంటున్నారు.

1. అది రైతులకు చాలినంత ఆర్థిక సహాయాన్ని అందివ్వడం లేదు. ఈ పరిస్థితి స్వల్పకాలిక రుణాల కోసం రైతులు వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడేటట్లు చేసింది.

2. ఈ సంఘాల వనరులు చాలా తక్కువ కాబట్టి, సభ్యుల ప్రాథమిక అవసరాలను కూడా అవి తీర్చలేకపోతున్నాయి.

3. సభ్యుల బకాయిల రేటులో ప్రమాదకరమైన పెరుగుదల ఏర్పడింది. సహకార పరపతి సంస్థల బకాయిల మీద అధ్యయన బృందం, ప్రాథమిక సంఘాల సభ్యుల బకాయిలు వాటి సొంత నిధులను, డిపాజిట్లను ఒకటిగా చేరిస్తే వచ్చే మొత్తాన్ని అధిగమించినాయని కనుక్కొన్నది. ఈ సంఘాల బకాయిలు 1981 జూన్ చివరికి రూ.972 కోట్లు. ఇది నిలిచిపోయిన ఖాతాల మొత్తంలో 44 శాతంగా ఉంది.

### 16.3.2 కేంద్ర సహకార బాంకులు

ఒక నిర్దిష్ట ప్రాంతంలోని సాధారణంగా ఒక జిల్లాలోని ప్రాథమిక పరపతి సర్ఘాల సమాఖ్యలే కేంద్ర సహకార బాంకులు. వాటిని సాధరణంగా జిల్లా ప్రధాన కేంద్రాలలో లేదా జిల్లాలో ప్రధానమైన పట్టణంలో నెలకొల్పుతారు. కొంతమంది ప్రయివేట్ వ్యక్తులను కూడా ఈ బాంకులు సభ్యులుగా ఉంచుకోవచ్చు. ఇట్లాంటి బాంకులను మిశ్రమరకం కేంద్రబాంకులంటారు. సహకార వ్యవస్థకు మాత్రమే సభ్యత్వం పరిమితమై ఉన్న బాంకులను స్వచ్ఛమైన కేంద్ర బాంకులంటారు. స్వచ్ఛమైన కేంద్రబాంకులు సహకారసూత్రాల మీద ఖచ్చితంగా ఆధారపడగా మిశ్రమరకం బాంకులు అట్లాంటి సూత్రాలకు ఖచ్చితంగా అంటిపెట్టుకుని ఉండవు. ఏమైనప్పటికీ మిశ్రమరకం బాంకులకు ప్రయివేట్ వ్యక్తులనుంచి కూడా నిధులను పొందే అవకాశం ఉంటుంది. అయితే ప్రయివేట్ వ్యక్తులు, తమ వ్యాపార ప్రయోజనం కోసం నిధులను వాడుకోవడం, దాని వల్ల వ్యవసాయ పరపతి రుణంగా ఉంటున్న రుణోద్దేశాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ బాంకులు, వాటా మూలధనం, రిజర్వులు, ప్రజల డిపాజిట్లు, రాష్ట్ర సహకార బాంకులనుంచి ఋణాల వంటి వనరుల ద్వారా తమ నిధులను సేకరిస్తాయి. అవి రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా, వాణిజ్యబాంకులనుంచి కూడా అప్పు తీసుకొంటాయి.

వీటితో పాటు ప్రాథమిక పరపతి సంఘాల డిపాజిట్లు కేంద్ర బాంకులకు మరొక నిధుల వనరుగా రూపొందినాయి.

ప్రాథమిక పరపతి సంఘాలకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యక్తులకు ఆర్థిక సహాయం చేయడంలో ఆ సంఘాలకు తోడ్పడడం కేంద్ర బాంకుల ప్రధానమైన విధి. సాధారణ ప్రజలనుంచి నిధులను ఆకర్షించడంలోను, వాటిని వ్యవసాయ ప్రయోజనాలకు ఉపయోగించడంలోను ఈ బాంకులు ఎంతో ప్రయోజనకరమైన పాత్రను నిర్వహిస్తున్నాయి. ఇవి ప్రాథమిక సర్ఘాలనుంచి మిగులు నిధులను రాబట్టి, వాటిని అవసరమైన సంఘాలకు లభ్యమయ్యేటట్లు కూడా చేస్తాయి. ఈ విధులతో పాటు డిపాజిట్ల సేకరణ, ప్రథమశ్రేణి శ్రేష్ఠమైన సెక్యూరిటీల,ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారు వస్తువుల దస్తావేజులు వంటి సెక్యూరిటీల మీద ఋణాలు, అడ్వాన్సులు ఇవ్వడం, ఖాతాదారుల బిల్లులు, చెక్కులు, హుండీలను వసూలు చేయడం, ఖాతాదారుల విలువైన వస్తువులు సురక్షిత అధీనంలోకి తీసుకోవడం మొదలైనటువంటి వాణిజ్య కార్యకలాపాలను కూడా కేంద్ర సహకార బాంకులు నిర్వహిస్తున్నాయి.

1950-51 నుంచి 1980-81 వరకు మొత్తం కేంద్ర సహకార బాంకుల సంఖ్య 509 నుంచి 337కు పడిపోయింది. బలహీనమైన బాంకులను దృఢమైన బాంకులతో విలీనం చేయడంవల్ల ఈ పరిమాణం ఏర్పడింది. అయితే వాటా మూలధనం, రుణాలు క్రమంగా వృద్ధిపొందినాయి. 1980-81లో అన్ని కేంద్ర సహకారబాంకులకు కలిపి రూ.591 కోట్ల వాటామూలధనం, రిజర్వులు, రూ.1968 కోట్లు డిపాజిట్లు ఉన్నాయి. రూ.3020 కోట్లు జారీ చేసిన మొత్తం రుణాలు ఉన్నాయి. రావలసిన రుణాలు 1950-51 లో రూ.36 కోట్లు ఉండగా 1980-81లో రూ.2591 కోట్లు ఉన్నాయి.

### 16.3.3 రాష్ట్ర సహకార బాంకులు

రాష్ట్ర సహకారబాంకులు అపెక్స్ బాంకులుగా కూడా ప్రసిద్ధమైనాయి. మొత్తం సహకార పరపతి స్వరూపంలో ఈ బాంకులు అత్యంత ఉన్నత ఆర్థిక వ్యవస్థగా రూపొందినాయి. రాష్ట్ర సహకారబాంకు స్వచ్ఛమైన బాంకుగా ఉండవచ్చు లేదా మిశ్రమ బాంకుగా ఉండవచ్చు. ఇది కేంద్ర సహకారబాంకుల సమాఖ్యగా ఉన్నట్లైతే దీన్ని స్వచ్ఛమైన బాంకుగా చెప్పవచ్చు. కేంద్ర సహకారబాంకు, వైయక్తిక వాటాదారులు రెండింటితో కూడి ఉన్నప్పుడు ఈ బాంకు మిశ్రమబాంకు అవుతుంది. కేంద్ర బాంకులకు రాష్ట్ర సహకార బాంకులు ఆర్థికసహాయాన్నందిస్తాయి. వాటిని సమన్వయ పరుస్తాయి. వాటి పనితీరును నియంత్రిస్తాయి. అవి ఒక వైపు రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా, సాధారణ ద్రవ్యమార్కెట్‌ల మధ్య, మరొకవైపు కేంద్ర సహకార బాంకులు, ప్రాథమిక సహకార సంఘాల మధ్య అనుసంధానంగా పనిచేస్తాయి.

అఖిలభారత స్థాయిలో సహకారబాంకులేదు. అయితే, భారతీయ సహకార బాంకుల అసోసియేషన్ ఉంది. ఇది వివిధ రాష్ట్రసహకార బాంకుల కార్యకలాపాలను సమన్వయపరుస్తుంది. అన్ని సభ్యబాంకులకు కొన్ని రకాల సేవలనందిస్తుంది. రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా వ్యవసాయ పరపతి విభాగం, రాష్ట్ర సహకార బాంకులతో సన్నిహిత సంబంధాన్ని కొనసాగిస్తుంది. ఈ విభాగం, భారతదేశంలోని సహకార ఉద్యమానికి సంబంధించి ఎంతో ప్రయోజనకరమైన సమాచారాన్ని సేకరించి ప్రచురిస్తుంది.

రాష్ట్ర సహకారబాంకు తన నిధులను వాటా మూలధనం, డిపాజిట్ల నుంచి వ్యుత్పన్నం చేసుకొంటుంది. ఇది సభ్యులతోపాటు సాధారణ ప్రజలు, స్థానిక బోర్డులు, పురపాలక సంఘాలు మొదలైన వాటినుంచి కరెంట్, ఫిక్సెడ్ డిపాజిట్లను స్వీకరిస్తుంది. వాణిజ్య బాంకులనుంచి, రిజర్వు బాంకు నుంచి ఇది రుణాలు పొందుతుంది. దీని వాటా మూలధనంలో కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.

రాష్ట్ర సహకారబాంకు, రాష్ట్రంలోని వివిధ కేంద్ర బాంకుల మధ్య సమతులన కేంద్రంగా వ్యవహరిస్తుంది. కేంద్రబాంకులు ఒక దానితో ఒకటి ప్రత్యక్షంగా వ్యవహరించడాన్ని నిషేధించడం జరిగింది. కేంద్రబాంకుల అదనపు నిధులను రాష్ట్ర సహకారబాంకు ద్వారా ఇతర అవసరార్థి కేంద్ర బాంకులకు మళ్ళించడమైంది. రాష్ట్ర

సహకార బాంకుకు ప్రాథమిక పరపతి సంఘాలతో సంబంధం ఉండదు. రాష్ట్ర సహకార బాంకు, ప్రాథమిక పరపతి సంఘాల మధ్య కేంద్ర బాంకు మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది.

కింది పట్టిక భారతదేశంలో 1951-52 నుంచి 1980-81 వరకు రాష్ట్ర సహకార బాంకుల ప్రగతిని చూపిస్తుంది.

| | 1951-52 | 1980-81 |
|---|---|---|
| సంఖ్య | 16 | 26 |
| సొంత నిధులు ( రూపాయలు కోట్లలో) | 7.65 | 290 |
| డిపాజిట్లు ( రూపాయలు కోట్లలో) | 21 | 1140 |
| ఋణాలు, ఓవర్ డ్రాఫ్టులు ( రూపాయలు కోట్లలో) | 20 | 1791 |

దేశంలో రాష్ట్ర సహకారబాంకుల విషయంలో గుర్తించదగిన ప్రగతి ఉన్నట్లు పై పట్టిక వ్యక్తం చేస్తుంది. పైన పేర్కొన్న సమయంలో బాంకు సొంత నిధులు ప్రముఖంగా వృద్ధి పొందినాయి. అదేవిధంగా మొత్తం డిపాజిట్లు 1951-52లో రూ.21 కోట్ల నుంచి 1980-81లో రూ. 1140 కోట్లకు పెరిగినాయి.

### 16.4 సహకారబాంకులు– రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా

సహకారబాంకులు, రిజర్వుబాంకు ల మధ్య సంబంధం ఇటీవలి సంవత్సరాలలో పటిష్ఠమైంది. సహకార బాంకులు, వ్యవసాయ, ఇంకా ఇతర అర్హమైన బిల్లులను రాయితీ వడ్డీ రేట్లతో రిజర్వుబాంక్ దగ్గర డిస్కౌంట్ చేయడం ద్వారా రిజర్వు బాంక్ నుంచి ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని పొందవచ్చు. బాంకింగ్ రుణాల (సహకార సర్థాలకు అనువర్తింపు) చట్టం 1965 ద్వారా రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా క్రమబద్ధంచేసే అధికారాలు సహకార బాంకులకు కూడా విస్తరించినాయి. కొన్ని నిబంధనలు రాష్ట్ర, కేంద్ర, ప్రాథమిక సహకార బాంకులకు విస్తృతమైనాయి. వాటిని రిజర్వుబాంకు ప్రత్యక్ష నియంత్రణలోకి తీసుకొని రావడానికి ఈ చట్టాలు తోడ్పడినాయి. దీనితో రాష్ట్ర సహకార బాంకులు షెడ్యూల్డ్ బాంకుల హోదాను పొందినాయి. రాష్ట్ర సహకార బాంకులు డిపాజిట్ భీమా సౌకర్యాన్ని పొందడానికి రిజర్వుబాంకు నియంత్రణ, విస్తరణ తోడ్పడింది. రాష్ట్ర సహకారబాంకులు, సహకార రంగం పరిధిలో స్వల్పకాలిక, మధ్యకాలిక వ్యవసాయ అవసరాలు, చిన్నతరహా, కుటీర పరిశ్రమల కోసం రిజర్వుబాంకు నుంచి పరోక్ష ధనసహాయం పొందినాయి. రాయితీ వడ్డీ రేట్లతో స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలను రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా, సమకూర్చింది. 1980-81 సంవత్సరం చివరివరకు రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా, స్వల్పకాలిక, వ్యవసాయ కార్యకలాపాల కోసం రూ.798 కోట్ల మేరకు పరపతి సౌకర్యాన్ని మంజూరుచేసింది.

### 16.5 సహకార బాంకుల భవిష్యత్తు

రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా 1961-62లోనిర్వహించిన గ్రామీణ రుణం, పెట్టుబడి సర్వే ప్రకారం, సహకారసంస్థలు 15 శాతం వ్యవసాయ పరపతిని సమకూర్చినాయని కనుక్కోవడం జరిగింది. 1980-81 చివరికి, సహకార సంస్థలు సమకూర్చిన వ్యవసాయ పరపతి, వ్యవసాయరంగం అవసరాలలో 1/3గా అంచనా వేయడమైంది. ఆవిధంగా వ్యవసాయరంగానికి ఆర్థికసహాయాన్నందించడంలో అత్యంత పెద్ద ఏకైక వ్యవస్థపరమైన ఏజన్సీగా సహకార సంస్థలు రూపొందినాయి.

ఇటీవలి సంవత్సరాలలో సహకార సంస్థలు, వ్యవసాయరంగంలో మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా తమ విధానాలను మార్చుకొన్నాయి. వ్యవసాయ యంత్రాంగం, అధిక దిగుబడినిచ్చే విత్తనాల రకాలు.

BRAOU

సాంద్రనీటిపారుదల సౌకర్యాలు, బహువిధ పంటలు మొదలైనటువంటి ఆధునికీకరణ పద్ధతులు వ్యవసాయ ప్రయోజనం కోసం పరపతి అవసరాన్ని ఎక్కువచేసినాయి. మారిన వాతావరణంలో చిన్నమధ్యతరహా రైతుల పరపతి అవసరాలను తీర్చడంలో సహకారసంస్థలు ప్రముఖమైన పాత్రనిర్వహించాల్సి వచ్చింది. ఈసందర్భంలో, రైతుల అవసరాలను తీర్చడానికి ప్రస్తుతం అమల్లో ఉన్న మూడు అంతస్తుల సహకార పరపతి నిర్మాణం సరిపోతుందా? లేదా నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టాలా? అనేవిషయాన్ని పరిశీలించాల్సి ఉంది. ప్రాథమిక పరపతి సర్ఘాలకు రైతులతో ప్రత్యక్షసంబంధం ఉంటుంది. కాబట్టి అట్లాంటి సంఘాలను దృఢతరం చేయడం అవసరం. రైతులకు ఉత్పాదకాల సప్లయ్, ప్రవర్తన, సాంకేతిక మార్గదర్శనం, మొదలైన సేవలతో పరపతిని సర్ఘటితం చేయాలని గుర్తించడమైంది.

రైతు సేవా సంఘం భావన, నేషనల్ కమీషన్ ఆఫ్ అగ్రికల్చర్ సిఫారసుల ప్రాతిపదికమీద రూపొందింది. ప్రాథమిక సర్ఘాల విధుల స్వభావం పరిధులు విస్తృతమైనప్పుడు, అవి స్వయంభరణశక్తి ఉన్న యూనిట్లుగా ఉండడం, వాటిని అర్హత గల సమర్థమైన వ్యక్తులు నిర్వహించడం సముచితం. అవి ఈ విధులన్నింటినీ సమర్థవంతంగా నిర్వహించేటట్లు, వాటిల్లో కొన్ని యూనిట్లను విలీనం చేయడం ఈ మార్గంలో ఒక చర్య కావచ్చు.

మూడు స్థాయిల్లో సహకార పరపతి సంస్థ పద్ధతి, పరపతిని ఏర్పాటుచేసుకునే వ్యయం ఎక్కువని, ఎన్నో తొలగించదగిన కార్యపర ఆలస్యాలు ఉన్నాయనే ప్రాతిపదికమీద విమర్శకు లోనైంది. ప్రాథమిక సర్ఘాలకు రైతులతో సన్నిహిత సౌహార్ద్ర స్థాపన ఉన్న కారణంగా వాటిని విరమింపజేయకూడదు. ద్రవ్యమార్కెట్, రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాతో ప్రవేశ సౌలభ్యానికి అపెక్స్ వ్యవస్థ అవసరమైంది. ఈ దృష్టితో, రాష్ట్ర సహకారా బాంకుల శాఖలతో ప్రతిస్థాపితం చేయదగిన వ్యవస్థకేంద్ర సహకార బాంకుల వ్యవస్థమాత్రమే. కేంద్ర బాంకుల తొలగింపు అవసరంమీద నివేదికను తయారుచేయడానికి 1973లో రిజర్వుబాంకు ఒక అధ్యయన బృందాన్ని కేరళకు నియమించింది. అధ్యయన బృందం, కొంత నిర్వహణలస్థాయిని కేంద్రబాంకులు పొందలేదు.కాబట్టి 5 సంవత్సరాల కాలంలోపల వాటిని రాష్ట్ర సహకారబాంకులతో విలీనం చేయవచ్చునని నివేదిక అందజేసింది. ఇతర రాష్ట్రాలలోని కేంద్ర సహకార బాంకులకు కూడా ఈ ఆచరణను అమలు చేయవచ్చు.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి – 1

1. సహకారపరపతిలో గల మూడంచల విధానం అనగానేమి?
2. సహకర పరపతి సర్ఘాలలో గల ముఖ్యమయిన లోపాలేవి?

## 16.6 భూమి అభివృద్ధి బాంకులు

వ్యవసాయదారులు వ్యవసాయ కార్యకలాపాలను నిర్వహించడానికి స్వల్పకాలిక, మధ్య ఋణాలతోపాటు తమ భూములలో శాశ్వత అభివృద్ధులు ఏర్పాటు చేసుకోవడానికి అధిక వ్యయంతో కూడిన వ్యవసాయ యంత్రాంగం మొదలైనవాటిని కోరడం కోసం వారికి దీర్ఘ కాలిక ఋణాలు అవసరమైనాయి. ప్రాథమిక పరపతి సంఘాలుస్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలను మాత్రమే సమకూరుస్తాయి. వ్యవసాయదారుల దీర్ఘకాలిక పరపతి అవసరాలను తీర్చే క్రమంలో ఒక ప్రత్యేక సంస్థ ఏర్పాటు అవసరమైంది. వ్యవసాయ దారులకు దీర్ఘకాలిక రుణాలు సమకూర్చే ఉద్దేశంతో భూమి అభివృద్ధి బాంకులను (లేదా భూమి తనఖా బాంకులు) పునర్వ్యవస్థీకరించడం జరిగింది. మొట్టమొదటి భూమి అభివృద్ధి బాంక్ 1920లో పంజాబులో ప్రారంభమైంది. దీని తరువాత తమిళనాడులో 1925లో ఈబాంకు ప్రారంభమైంది. పంజాబు, తమిళనాడు రాష్ట్రాలలో ఈ బాంకులు సంపాదించిన అనుభవాన్ని పురస్కరించుకొని ఇతర రాష్ట్రాలు భూమి అభివృద్ధి బాంకులను ఏర్పాటు

చేసినాయి. అయితే ఈ బాంకుల ప్రగతి చాలా అసంతృప్తికరంగా ఉండడం గమనించడమైనది. రెండో పంచవర్ష ప్రణాళికా కాలంలో దీర్ఘకాలిక పరపతిని సమకూర్చడం ద్వారా ఈ బాంకులు ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించినాయి. రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో భూమి అభివృద్ధి బాంకు వేగాన్ని అందుకొన్నది. రెండోపంచవర్ష ప్రణాళిక చివరికి దేశంలోని అన్ని రాష్ట్రాలు భూమి అభివృద్ధి బాంకులను ఏర్పాటు చేసినాయి.

### 16.6.1 భూమి అభివృద్ధి బాంకుల స్వరూపం

భూమి అభివృద్ధి బాంకులు వాటి స్వరూపంలో ఫెడరల్ లేదా యూనిటరీగావచ్చు. ఫెడరల్ రకం, కేంద్రభూమి అభివృద్ధి బాంకు, అనేకమైన ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులతో కలిసి ఉంటుంది. యూనిటరీ రకం, విభిన్న ప్రాంతాలలో విస్తరించి ఉన్న శాఖలలో కూడిన అనేక కేంద్రభూమి అభివృద్ధి బాంకులతో కలిసి ఉంటుంది. ఫెడరల్ వ్యవస్థ కింద కేంద్రభూమి అభివృద్ధి బాంకులు డిబెంచర్లను జారీ చేయడం ద్వారా నిధులను సేకరిస్తాయి. ఈ నిధులను ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులకు పంపుతాము. ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులు వ్యవసాయదారులకు, ద్రవ్య సహాయాన్నందిస్తాయి. కేంద్ర సంస్థకు ఖాతాదారులతో ప్రత్యక్ష సంబంధం ఉండదు.

సహకార మార్గాల్లో వ్యవస్థీకృతమైనా భూమి అభివృద్ధి బాంకులకు లాభార్జన దృష్టి ఉండదు. రైతులకు తక్కువ వడ్డీ రేట్లతో ద్రవ్యాన్ని అప్పుగా ఇవ్వడమే వాటి ప్రధానలక్ష్యం.

కొని రాష్ట్రాలలో వైయక్తిక సభ్యులకు ఆర్థిక సహాయాన్నందించడానికి కేంద్రభూమి అభివృద్ధి బాంకుల ఏజెంట్లుగా వ్యవహరించే కేంద్రభూమి అభివృద్ధి బాంకుల లేదా కేంద్ర సహకార బాంకుల శాఖలున్నాయి. మధ్యప్రదేశ్‌లో రాష్ట్ర సహకార బాంకు, కేంద్రభూమి అభివృద్ధి బాంకుగా పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలలో ఒకటి కంటె ఎక్కువ కేంద్రభూమి అభివృద్ధి బాంకులున్నాయి. మొత్తం రాష్ట్రానికి ఏకీకృత బాంకుగా వాటినిసంఘటిత పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కేంద్రభూమి అభివృద్ధి బాంకుల నిర్వహణ మధ్యప్రదేశ్‌లోమినహాయించిన దేశం మొత్తం మీద ఒకే తీరులో ఉన్నది. మధ్యప్రదేశ్‌లో మిగిలిన రాష్ట్రాల స్థాయికి తక్కువగా ఈ బాంకు నిర్వహణలో చెప్పుకోదగిన వైవిధ్యం ఉన్నది. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక వంటి రాష్ట్రాలలో ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులు తాలుకాస్థాయి నిర్వహణ యూనిట్లు, కేంద్రభూమి అభివృద్ధి బాంకు సమకూర్చిన నిధులనుంచి అవి వైయక్తిక వ్యవసాయదారులకు ఋణాలనిస్తాయి. ఈ ప్రాథమిక భూమి అభివృద్ధి బాంకులు కేంద్రభూమి అభివృద్ధి బాంకులకు అనుబంధంగా ఉంటాయి.

### 16.6.2 భూమి అభివృద్ధి బాంకుల విత్త వనరులు

భూమి అభివృద్ధి బాంకులు, వాటా మూలధనం, రిజర్వులు, డిబెంచర్లనుంచి నిధులను వ్యుత్పన్నం చేస్తాయి. వీటిల్లో డిబెంచర్లు చాలా ముఖ్యమైన వనరులు. డిబెంచర్లను కేంద్రభూమి అభివృద్ధి బాంకు జారీచేస్తుంది. వీటికి నిర్ణీతమైన వడ్డీ రేటు ఉంటుంది. డిబెంచర్ల కాలపరిమితి 20-25 సంవత్సరాల మధ్య ఉంటుంది.

బాంకులు రెండు రకాల డిబెంచర్లను జారీ చేస్తాయి. 1. సాధారణ డిబెంచర్లు 2. గ్రామీణ డిబెంచర్లు, గ్రామీణ డిబెంచర్ల విషయంలో డిబెంచర్ల కాలపరిమితి 7-15 సంవత్సరాల మధ్య మారుతూ ఉంటుంది. డిబెంచర్లను తిరిగి చెల్లించడానికి బాంకులు క్రమమైన నిక్షేపనిధిని సృష్టిస్తాయి. వడ్డీ , అసలు చెల్లింపుకు సంబంధించి సాధారణంగా డిబెంచర్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. ఈ డిబెంచర్లకు ప్రజలు సహకారబాంకులు, జీవిత భీమా సంస్థ చందా చెల్లించడం జరుగుతుంది.

### 16.6.3 భూమి అభివృద్ధి బాంకుల పనితీరు

భూమి, అభివృద్ధి బాంకులు, వ్యవసాయ ఆస్తి సెక్యూరిటీ మీద రుణాలను మంజూరు చేస్తాయి.

ఋణాలకాలం 20 నుంచి 30 సంవత్సరాలుంటుంది. కాబట్టి సెక్యూరిటీకి సంబంధించిన నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. వ్యవసాయ ఆస్తి మొదటి తనఖా మీద ఋణాలు మంజూరవుతాయి. సాధారణంగా తనఖా ఉంచిన ఆస్తి విలువలో 50శాతం మేరకు ఋణం ఇవ్వడం జరుగుతుంది. ఏమైనప్పటికీ, ఒక వ్యక్తికి ఇచ్చే ఋణం గరిష్ఠ మొత్తం రూ.10,000 నుంచి రూ.15,000 వరకు పరిమితమై ఉంటుంది. బాంకులు ఋణాన్ని మంజూరు చేసేటప్పుడు, సెక్యూరిటీల విలువను మాత్రమేగాకుండా అప్పు తీసుకునే వ్యక్తి న్యాయబుద్ధిని అతనికున్న తిరిగి చెల్లింపు సామర్థ్యాన్ని కూడా లెక్కలోకి తీసుకొంటారు.

భూమిని అభివృద్ధి చేసుకోవడం, పూర్వపు అప్పులను తీర్చడం, యంత్రాలను కొనుక్కోవడం, బావుల తవ్వకం, పంపు సెట్లను ఏర్పాటు చేసుకోవడం మొదలైన వివిధ రకాల కారణాల కోసం భూమి అభివృద్ధి బాంకులు రైతులకు ఋణాలు మంజూరు చేస్తాయి. ఇటీవలి కాలం వరకు పూర్వపు ఋణాలను చెల్లించడం కోసం భూమి అభివృద్ధి బాంకులు నుంచి రైతులు ఋణం తీసుకొనేవారు. అయితే ప్రస్తుతం మార్పు వచ్చినట్లుగా గమనించడమైంది. రైతులు తీసుకొన్న ఋణం ఉత్పాదక ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నట్లు తెలుస్తున్నది.. రిజర్వు బాంకు కూడా ఉత్పాదక ప్రయోజనాలకు మాత్రమే ఋణాలు మంజూరు చేయాలని పట్టుబట్టుతున్నది. ఏమైనప్పటికీ ఈ రోజుల్లో రైతులు ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ఎన్నో అనుషంగిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. మారుతున్న ధోరణులను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం భూమి అభివృద్ధి బాంకులు పాడి పరిశ్రమల, కోళ్ల పెంపకం, పందుల పెంపకం, గొర్రెల పెంపకం,పట్టు ఉత్పత్తి, గోబర్ గ్యాస్ ప్లాంట్లు, గ్రామీణ గోదాములు, గిడ్డంగులు, మార్కెట్ ఆవరణలు మొదలైనటువంటి సాంప్రదాయం కాని కార్యకలాపాలకు కూడా ఋణాలను సమకూరుస్తున్నాయి.

### 16.6.4 భూమి అభివృద్ధి బాంకులు – విమర్శ

భూమి అభివృద్ధి బాంకులు వసూలు చేసే వడ్డీ రేటు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటుందని ఒక్కొక్కమారు 10 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుందని విమర్శించడం జరిగింది. ఈ బాంకులు విధించే వడ్డీ రేటు ఇతర ఏజెన్సీల నుంచి నిధులను సేకరించే వ్యయం మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఇది సముచితమైన వాదం కాదు.

బాంకులు ఋణాలను మంజూరు చేయడానికి అసాధారణమైన ఆలస్యం చేస్తాయని ఒక్కొక్కమారు సంవత్సరంకంటే ఎక్కువ పడుతుందని పేర్కొనడం జరిగింది. ఈ విధమైన రెడ్ టేపిజం పాక్షికంగా రైతులపట్ల ఉన్న లోపాలు, వ్యవసాయదారుని నిరక్షరాస్యతల కారణంగా ఉంటుంది. అసంపూర్ణమైన దరఖాస్తులు, సరియైన చిరునామాలు తెలపకపోవడం మొదలైనవి కూడా ఋణాలను మంజూరు చేయడంలో ఆలస్యానికి కారణాలుగా చెప్పవచ్చు.

బాంకుల ఇబ్బందికరమైన విధానం, అతి కఠినమైన నియమాలు తరచు రైతులను ఆపదకు లోనుచేస్తున్నాయి. అంతేగాక ఆర్థిక సహాయం కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడాన్ని వారిని ప్రోత్సహిస్తున్నాయి. వ్యవసాయదారులను విద్యావంతులుగా చేయడంద్వారాను బాంకుల కష్టాలను వారు పూర్తిగా అర్థం చేసుకునే వాతావరణాన్ని సృష్టించడం ద్వారానూ ఈ లోపాన్ని అధిగమించవచ్చు.

ఋణగ్రస్తుల తిరిగి చెల్లింపు సామర్థ్యానికి సంబంధం లేకుండా వాయిదాలు నిర్ణయమై ఉంటాయని పేర్కొనడం జరిగింది. కరువులు, వరదలు మొదలైన వాటివల్ల తల ఎత్తే వాస్తవమైన బకాయిల విషయాలలో సైతం ఋణాలను రీ షెడ్యూల్ చేయడం జరగదు.

భూమి విలువలను సక్రమంగా అంచనా వేయడానికి, ఋణాలను మంజూరు చేయడంలో ప్రమేయమున్న సాంకేతిక పద్ధతులను పరిశీలించడానికి నిపుణులైన, సమర్థులైన సాంకేతిక సిబ్బంది బాంకుకు లేదు. బాంకులలో నిర్వాహక, వ్యవస్థాపరమైన, విధానపరమైన అభివృద్ధులను సత్వరంగా చేపట్టాలని అంగీకరించడం జరిగింది.

BRAOU

బకాయిల దృష్టితో చూసినప్పుడు భూమి అభివృద్ధి బాంకుల నిర్వహణ చాలా నిరాశాజనకంగా ఉందని నిర్ణయించడమైంది. గడిచిపోయిన కొద్ది సంవత్సరాలలో బకాయిలు పెరిగిపోతూ ఉన్నాయి. సార్థకమైన పర్యవేక్షణ, ప్రాజెక్టు వ్యయాన్ని ఖచ్చితంగా అంచనావేయడంలో బాంకు అశక్తత మొదలైనవి అధికమైన బకాయిలకు మూలకారణాలుగా ఆరోపించడం జరిగింది.

### 16.6.5 భూమి అభివృద్ధి బాంకులు – రిజర్వు బాంకు ఆఫ్ ఇండియా

భూమి అభివృద్ధి బాంకుల డిబెంచెర్లను కొనుగోలు చేయడం ద్వారా రిజర్వు బాంకు వ్యవసాయానికి దీర్ఘకాలిక పరపతిని సమకూరుస్తున్నది. వడ్డీ అసలు తిరిగి చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గ్యారంటీ ఇచ్చిన భూమి అభివృద్ధి బాంకుల డిబెంచర్లను రిజర్వుబాంకు గుర్తించింది. ఈ బాంకులు జారీ చేసిన 12-15 సంవత్సరాల దీర్ఘకాల డిబెంచర్లను రిజర్వుబాంకు స్వీకరించింది. భూమి అభివృద్ధి బాంకులు జారీ చేసిన డిబెంచర్ల పూర్తి మొత్తంలో రిజర్వు బాంకు వాటా దాదాపు 8-15 శాతం ఉంది. ఈ డిబెంచర్లను రిజర్వుబాంకు తక్కువ వడ్డీ రేట్లలో కొనుగోలు చేస్తుంది. తత్సమానమైన తక్కువ వడ్డీ రేటుతో గ్రామీణ పెట్టుబడిదారులకు ఋణాన్ని ఇవ్వడానికి భూమి అభివృద్ధి బాంకులకు శక్తి కలిగించే ఉద్దేశంతో ఈ పని చేస్తుంది. భూమి అభివృద్ధి బాంకులు ఆరంభించిన సాధారణ గ్రామీణ డిబెంచర్లలో రిజర్వు బాంకు మొత్తం పెట్టుబడి జూన్ 30,1981 నాటికి వరసగా రూ. 6.90 కోట్లు, రూ.6.04 కోట్లుగా ఉన్నది.

ఆరో ప్రణాళికా కాలంలో (1980-85) భూమి అభివృద్ధి బాంకులు, వ్యవసాయదారులకు ఇచ్చే ఋణాల లక్ష్యం రూ.2,300 కోట్లకు చేరుకోవాలని ఊహించడం జరిగింది. ఈ ఏర్పాటుకు సంబంధించిన అతిముఖ్యమైన ఏకైక ప్రయోజనం చిన్నతరహానీటిపారుదలను అభివృద్ధి చేయడమే. దీంతోపాటు సమాన ప్రాముఖ్యంగల ఇతర ప్రయోజనాల కోసం వీటిల్లో కొన్ని వ్యవసాయానికి అనుషంగికమైన ప్రయోజనాలకోసం బాంకులు వైవిధ్యమైన ఋణాన్ని చేపట్టడం గూడా సమీకృతగ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు ఆరంభంతో ఉత్పత్తి పెరుగుదల మీద మాత్రమే కాకుండా ఇతర అనుషంగిక వృత్తులను చేపట్టడం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడంలో వారికి సహాయపడటానికి కూడా ప్రాముఖ్యమివ్వడం జరిగింది.

## 16.7 సారాంశము / ముగింపు

భారతవ్యవసాయరంగమునకు తప్పనిసరిగా తక్కువ ఖరీదుగల వనరులు మరియు విత్తము కావలయును. వ్యవసాయరంగానికి కావలసిన పరపతిని సమకూర్చడం కొరకే సహకార బాంకులు ఏర్పాటు చేయడం జరిగినది. భారతసహకార విధానము మూడంచెలుగా ఏర్పాటు చేయనైనది. అవి ముఖ్యంగా ప్రాథమిక సహకార సంస్థలు, కేంద్రసహకారబాంకులు మరియు రాష్ట్ర సహకార బాంకులు. ఈ బాగము సహకారపరపతి విధానముతో బాటు భూమి అభివృద్ధి బాంకుల గురించి కూడా విశ్లేషించనైనది.

– కె.సతీష్ రెడ్డి

## 16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు 30 పంక్తుల్లో సమాధానాలు రాయండి

1. అమల్లో ఉన్న సహకారపరపతి స్వరూపాన్ని చర్చించండి. దాన్ని అధిక సార్థకంగా చేయడానికి సూచనలు చేయండి.
2. మూడు అంతస్తుల పద్ధతిలో సహకార కేంద్రబాంకులు అనవసర అనుసంధానంగా రూపొందినాయని భావిస్తారా?

3. వ్యవసాయ అభివృద్ధిలో సహకారపరపతి ప్రాధాన్యాన్ని తెలపండి. సహకారపరపతి వ్యవస్థను దృఢతరం చేయడానికి రిజర్వుబాంకు తీసుకొన్న చర్యలేమిటి?

4. వ్యవసాయదారులకు దీర్ఘకాలిక పరపతిని సమకూర్చడంలో భూమి అభివృద్ధి బాంకుల పాత్రను వివరించండి. వాటిపై ఆరోపించిన విమర్శ ఆధారంగా వాటి పని తీరును అభివృద్ధి పరచడానికి కొన్ని సూచనలివ్వండి.

II. కింది ప్రశ్నలకు పదిహేను పంక్తుల్లో జవాబులు రాయండి.

1. 'సహకార పరపతి స్వరూపంలో ప్రాథమిక పరపతి సర్ఘాలు కీలక కేంద్రాలు' వివరించండి?
2. భారతదేశంలో సహకార సంస్థల భవిష్యత్తును ఏవిధంగా చూస్తారు?
3. వ్యవసాయదారులకు పరపతిని సమకూర్చడంలో భూమి అభివృద్ధి బాంకులకు రిజర్వుబాంకు ఎల్లా సహాయపడుతుంది?
4. భూమి అభివృద్ధి బాంకుల స్వరూపాన్ని వివరించండి?

•••

BRAOU

# భాగం – 17 : ప్రాంతీయ గ్రామీణ బాంకులు

## విషయక్రమం


17.0 ఉద్దేశాలు

17.1 పరిచయం

17.2 నర్సింహం కమిటీ

17.3 ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపన

17.4 మూలధన స్వరూపము

17.5 లక్ష్యాలు మరియు విధులు

17.6 ఉనికి (స్థాపన కేంద్రం)

17.7 లక్షణాలు

17.8 ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మరియు వాణిజ్య బాంకులకు మధ్య గల తేడా

17.9 రాయితీలు

17.10 పరపతి విధానము

17.11 నిర్వాహణ మూల్యాంకనము

- 17.11.1 బాంకుల సంఖ్య
- 17.11.2 డిపాజిట్లు
- 17.11.3 అడ్వాన్సులు
- 17.11.4 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు
- 17.11.5 వ్యవసాయ, గ్రామీణ జాతీయ బాంకునుంచి పరోక్ష ధన సహాయక సౌకర్యాలు
- 17.11.6 ఇతర అభివృద్ధులు

17.12 ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఎదుర్కొనే ముఖ్య సమస్యలు

17.13 సూచనలు

17.14 దంత్వాల కమిటీ నివేదిక

17.15 సారాంశము

17.16 సిఫారసు చేసిన పుస్తకాలు

17.17 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 17.0 లక్ష్యాలు , ఉద్దేశాలు

ఈ భాగం ఉద్దేశం ఏమనగా ప్రాంతీయ గ్రామీణ బాంకులను ఏర్పాటు చేయవలసిన అవసరం, వాటి మూలధనం లక్ష్యాలు, లక్షణాలు, పరపతి విధానాలు, ఆచరణ అవి ఎదుర్కొనే సమస్యలు, అందుకు ప్రాంతీయ గ్రామీణ బాంకుల పనితీరును అధ్యయనం చేయడానికి నియమించిన వివిధ కమిటీల సిఫారసులు మరియు సూచనలను వివరించడం. ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు:

- ప్రాంతీయ గ్రామీణ బాంకులను స్థాపనకు దారితీసిన అంశాలను చెప్పగల్గి వుండాలి.
- ప్రాంతీయ గ్రామీణ బాంకుల లక్షణాలు మరియు పనితీరును చర్చించగల్గి వుండాలి.
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలహీన వర్గాలకు చేసిన ఆర్థిక సహాయం గురించి వివరించగల్గి వుండాలి. మరియు

• గ్రామీణ బాంకుల పనితీరును మెరుగు పర్చడానికి తీసుకునే చర్యలను చెప్పగల్గి వుండాలి.

## 17.1 పరిచయం

మన జనాభాలో దాదాపు 70 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నందువల్ల గ్రామీణరంగం మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని చెప్పవచ్చు. 1981 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా 76.69 శాతం వున్నది. ప్రధానంగా వ్యవసాయ రంగంనుంచి వుత్పన్నమయ్యే గ్రామీణ ఆదాయం, జాతీయాదాయంలో ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తుంది. వ్యవసాయాభివృద్ధికి, ఆధునికీకరణలకు అత్యధిక ఆర్థిక వనరులు అవసరమవుతాయి. భారత ప్రభుత్వం ప్రణాళికా విధానం గ్రామాలను అభివృద్ధి చేయడానికి, వాటిని పునర్నిర్మించడానికి ఉద్దేశించబడింది. అయితే గ్రామీణ పునర్నిర్మాణానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలలో 'పరపతి కొరత' ఒకటి.

సహకార పరపతి సంఘాల నిర్వహణతో గ్రామీణ భారతదేశంలో సంస్థాగతమైన పరపతి నిర్మాణానికి పునాదివేయడం జరిగింది. వ్యవసాయ పరపతి డిమాండ్ పెరిగినందువల్ల సంస్థాగతమైన పరపతి పెరిగింది. కాని ఈ పెరుగుదలతో సమానంగా సహకార పరపతి స్వరూపంలో మార్పు లేదు. అందుచేత 1968లో "బాంకుల మీద సామాజిక నియంత్రణ" విధానం కింద వాణిజ్య బాంకులు వ్యవసాయ పరపతి రంగంలోకి ప్రవేశించినాయి. 1969లో 14 ప్రధాన వాణిజ్యబాంకుల జాతీయీకరణ 1980లో మరో 6 వాణిజ్య బాంకులను జాతీయం చేయడం జరిగింది. తరువాత ఈ విధానం వేగవంతమైంది. జాతీయీకరణ తరువాత వాణిజ్యబాంకులకు సంబంధించిన గ్రామీణ శాఖలు చాలావేగంగా విస్తరించినాయి. జూన్, 1969లో గ్రామీణ ప్రాంతాల్లో 1,833 శాఖలుండగా, మార్చి, 1975లో 6,697 శాఖలున్నాయి. వాణిజ్యబాంకులు వ్యవసాయ రంగానికి ప్రత్యక్షంగా చేసిన ఋణసహాయం, జూన్, 1969లో రూ.54 కోట్లు, ఈ మొత్తం డిసెంబర్ 1974 నాటికి రూ.540 కోట్లకు పెరిగింది. వాణిజ్యబాంకులు వ్యవసాయ రంగానికి చేసిన ప్రత్యక్ష ఋణ సహాయంతో పెరుగుదల ప్రశంసనీయమైంది. అయినప్పటికీ ఇంకా చేయవలసింది ఎంతో ఉంది. పూరించవలసిన లోటు కూడా ఎంతో ఉంది. గ్రామీణ అభివృద్ధి కోసం పరపతిని సమకూర్చడానికి మరొక ఏజెన్సీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భావించడమైంది. ఈ విషయాన్ని పరిశీలించడానికి శ్రీ ఎమ్. నరసింహం అధ్యక్షతన భారతప్రభుత్వం ఒక కమిటిని ఏర్పాటు చేసింది.

## 17.2 నర్సింహం కమిటీ

గ్రామీణ జనాభాకు సేవచేయడంలో వాణిజ్య బాంకులకు రెండు ప్రధానమైన కష్టాలున్నాయని కమిటీ గమనించింది. 1. గ్రామీణ ప్రాంతాల నిర్వహణలో అధికవ్యయస్వరూపం ఉండడు. 2. వైఖరిగతమైన వాటి లక్షణం. అందుచేత స్థానిక విజ్ఞానం, గ్రామీణ సమస్యలను అవగాహన చేసుకొనే పరిచయం, సహకార సంస్థల అధికారం, వ్యాపార వ్యవస్థ స్థాయి, డిపాజిట్లను సమీకరించే సామర్థ్యం, ద్రవ్యమార్కెట్లతో పరిచయం, వాణిజ్య బాంకుల ఆధునికీకరణ దృక్పథం, మొదలైన లక్షణాలు ఉన్నటువంటి ఒక సంస్థ అవసరం ఏర్పడింది. అమల్లో ఉన్న సంస్థాగతమైన పరపతి ఏజెన్సీలు, వాటిని నిర్మించినట్లుగా సరైన కాలంలో గ్రామీణ పరపతి సంస్థాగతమైన పద్ధతి లోని ప్రాంతీయ, కార్యపర లోపాలను పూరించడానికి శక్తిగలవిగా ఉండేవికావని భావించినట్లుగా అనుకూలానుసరణ, గుర్తింపు పునర్నిర్మాణాలతో కూడా అవి పైన పేర్కొన్న పనిని నిర్వహించ లేవని కమిటీ అభిప్రాయపడింది. పై అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యాజమాన్యం గల, ప్రాంతీయంగా ఆధారపడిన, గ్రామీణ పరంగా ఉన్ముఖమైన బాంకుల స్థాపనను కమిటీ సూచించింది. ఈ బాంకులు అమల్లో ఉన్న సంస్థాగతమైన పరపతి ఏజెన్సీలకు అనుబంధంగా ఉండాలని, వాటిని కూలదోసేటట్లు ఉండకూడదని కమిటీ సూచించింది.

1. సహకార బాంకులుగానీ వాణిజ్యబాంకులు గానీ ఎక్కువ ప్రభావం చూపని ప్రాంతాలు. 2. డిపాజిట్ల సేకరణకు చెప్పుకోదగినంత అవకాశమున్న ప్రాంతాలు. 3. అర్థవంతమైన గ్రామీణ అభివృద్ధిని కలిగించే ప్రాంతాలు వంటి కొన్ని ఎంపిక చేసుకొన్న ప్రాంతాలలో ప్రాథమికంగా కొన్ని గ్రామీణ బాంకులను ఏర్పాటు చేయవచ్చునని కమిటీ సూచించింది. ప్రాంతీయ గ్రామీణ బాంకుల వ్యాపారంలో దాదాపు 50 శాతం చిన్న చిన్న ఋణాలుండాలని కమిటీ భావించింది. అంతేగాక ఆ బాంకులు గ్రామీణ పరిశ్రమ, వర్తకాలకు ఋణసహాయాన్ని విస్తరించాలని భావించింది.

గ్రామీణ బాంకుల ముఖ్యమైన లక్ష్యాల నెన్నింటినో కమిటీ ప్రతిపాదించింది. వాటిల్లో చిన్న తరహా, ఉపాంత రైతులు, భూమిలేనికూలీలు, గ్రామీణ చేతి పనివాళ్ళు మొదలైన వారి అవసరాలను సార్థకంగా భర్తి చేసే ప్రయత్నం చేయడం ఒకటి. ఈ బాంకుల నిర్వహణను ప్రాథమికంగా పైన పేర్కొన్న వర్గాలకు సంబంధించి అప్పు తీసుకొనే వ్యక్తుల అర్థవంతమైన ఉత్పాదక కార్యకలాపాన్ని చేపట్టడంలోను, వారి ఋణాలను వసూలు చేసుకోవడంలోను సాధించిన విజయం వల్ల నిర్ణయించవలసి ఉంటుంది. గానీ అవి ఆర్జించే లాభం మీద కాదని కమిటీ సిఫార్సు చేసింది.

## 17.3 ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపన

నరసింహం కమిటీ చేసిన సిఫార్సులను భారతప్రభుత్వం అంగీకరించింది. ఆ ప్రకారంగా సెప్టెంబర్ 26, 1975న ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఆర్డినెన్సు 1975న భారతరాష్ట్రపతి జారీ చేసినారు. ఈ ఆర్డినెన్సు స్థాపనంలో తరవాత ఫిబ్రవరి 9, 1976 తేదీ నాటి ప్రాంతీయ గ్రామీణ బాంకుల చట్టం 1976 ను అమోదించడం జరిగింది. పర్యవసానంగా అక్టోబర్ 2, 1975 నుంచి ప్రభుత్వం ప్రాంతీయ గ్రామీణ బాంకులను స్థాపించింది.

ఈ చట్టం ప్రకారం "గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయం,వర్తకం, వాణిజ్యం, పరిశ్రమ ఇంకా ఇతర ఉత్పాదక కార్యకలాపాల అభివృద్ధి ఉద్దేశం కోసం, ప్రత్యేకంగా సన్న కారు, ఉపాంత రైతులకు, వ్యవసాయ కూలీలు, చేతి పనివాళ్ళకు, చిన్న చిన్న వ్యవస్థాపకులకు పరపతి ఇంకా ఇతర సౌకర్యాలను సమకూర్చడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడం, వాటన్నింటికి సంబంధించిన విషయాలను చూసే దృష్టితో " వాణిజ్య బాంకులు ప్రధానంగా ఏర్పాటయినాయి.

BRAOU

## అవగాహన ప్రశ్న – 1

1. పరపతి అవసరాలు గ్రామీణ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయి?
2. ప్రాంతీయ గ్రామీణ బాంకులను స్థాపించాల్సిన ఆవశ్యకత ఏమి?

## 17.4 మూలధన స్వరూపము

ప్రతి ప్రాంతీయ గ్రామీణ బాంకు అధీకృత మూలధనం, ఒక కోటి రుపాయలుండాలి. రిజర్వు బాంకు, ప్రాధికార బాంకులతో సంప్రదించి దీన్ని కనిష్ట మొత్తం రూ.25 లక్షలకు లోబడి కేంద్ర ప్రభుత్వం తగ్గించను వచ్చు, పెంచనూ వచ్చు. ప్రతి ప్రాంతీయ గ్రామీణ బాంకు జారీ చేసిన మూలధనం రూ.25 లక్షలుంటుంది. ఈ మొత్తంలో 50 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం చందాగా ఇస్తుంది. మిగిలిన 50 శాతంలో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం 15 శాతాన్ని ప్రాధికార బాంకు 35 శాతాన్ని చందాగా ఇస్తాయి. రిజర్వుబాంకు, ప్రాధికార బాంకులతో సంప్రదించి, కేంద్రప్రభుత్వం నుంచి పూర్వామోదం సంపాదించి ప్రాంతీయ గ్రామీణబాంకు, డైరెక్టర్ల బోర్డు

బాంకు జారీ చేసిన మూలధనాన్ని పెంచుకొనే అవకాశం వుంది. ప్రాంతీయ గ్రామీణ బాంకు వాటాలను భారతీయ ట్రస్టుల చట్టం 1882 సెక్షన్ 20 ప్రయోజనం నిమిత్తం ట్రస్టీ సెక్యూరిటీలుగా పరిగణిస్తారు. బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949 ప్రయోజనం నిమిత్తం వీటిని ఆమోదిత సెక్యూరిటీలుగాకూడా పరిగణిస్తారు.

## 17.5 లక్ష్యాలు మరియు విధులు

ప్రాంతీయ గ్రామీణ బాంకుల ప్రధాన లక్ష్యాలను కింద పేర్కొనడం జరిగింది.

i). గ్రామీణ ప్రజలకు ప్రత్యేకంగా చిన్న తరహా, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి పనివాళ్ళు చిన్న చిన్న వ్యవస్థాపకులకుసకాలంలో న్యాయమైన షరతులలో పరపతి, ఇంకా ఇతర సౌకర్యాలను సమకూర్చడం ద్వారా వ్యవసాయ రంగం, ఇతర గ్రామీణ కార్యకలాపాల అభివృద్ధికి తోడ్పడడం.

ii). గ్రామీణ బీద ప్రజలను వడ్డీ వ్యాపారుల పట్టునుంచి విడిపించడానికి పరపతి ప్రత్యామ్నాయ వనరులను సమకూర్చడం.

iii). గ్రామీణ బీదప్రజల, సమాజంలో వెనుకడిన తరగతి ప్రజల పెరుగుతున్న అవసరాలను తీర్చడం.

iv). ఉద్యోగ అవకాశాలను సమకూర్చడం, వ్యవస్థాపకతను అభివృద్ధి చేయడం.

v). గ్రామీణ ప్రాంతాల వ్యాపార ధ్యేయాలను సామాజిక బాధ్యతలతో కలపడం.

## 17.6 ఉనికి (స్థాపన కేంద్రం)

ప్రాంతీయ గ్రామీణ బాంకులకు స్థాపన కేంద్రాన్ని నిర్ణయించడంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇందు కోసం కొన్ని ప్రమాణాలను ఏర్పరచడం జరిగింది.

i). సాపేక్షికంగా వెనుకబడిన ప్రాంతం లేదా గిరిజన ప్రాంతం అయి ఉండాలి.

ii). సహకార బాంకులు చురుగ్గా పాల్గొనని ప్రాంతాలలో కొత్త బాంకును స్థాపించవలసి ఉంటుంది.

iii). ఆ ప్రాంతంలో వాణిజ్య బాంకు శాఖ ఉండకూడదు.

iv). అభివృద్ధిని సాధించడానికి ఆ ప్రాంతానికి వాస్తవమైన స్తోమత ఉండాలి.

## 17.7 లక్షణాలు

ప్రాంతీయ గ్రామీణ బాంకుల ప్రధాన లక్షణాలను కింద పేర్కొనడం జరిగింది.

i). ప్రాంతీయ గ్రామీణ బాంకులు తమ నిర్వహణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రత్యేకంగా చిన్నతరహా, సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు, గ్రామీణ చేతి పనివాళ్ళకు చిన్న తరహా, వ్యవస్థాపకులకు ఋణాలు అడ్వాన్సులు మంజూరు చేస్తాయి. అంతే గాక వర్తక వ్యాపారాలలోను ఇంకా ఇతర ఉత్పాదక కార్యకలాపాలలోను నిమగ్నమై ఉన్న , తక్కువ ఉత్పత్తి సాధనాలు గల వ్యక్తులకు ఈ బాంకులు ఋణాలు అడ్వాన్సులను మంజూరు చేస్తాయి.

ii). వీటి పరిధి నిర్దిష్టమైన భౌగోళిక ప్రాంతానికి వర్తిస్తుంది.



BRAOU

iii). ఈ బ్యాంకులు ఋణాలపై విధించే వడ్డీ ఆ ప్రాంతంలోని సహకార సంఘాలలో లభ్యమవుతున్న వడ్డీ రేట్ల కంటే తక్కువగా ఉంటుంది అంతేగాకుండా ఇవి డిపాజిట్ల మీద మిగిలిన సంస్థల కంటే 0.5 శాతం ఎక్కువగా వడ్డీని చెల్లిస్తాయి.

iv). ఈ బాంకులు వేతన స్వరూపం, వాణిజ్యబాంకుల ఉద్యోగుల వేతన స్వరూపం కంటే తక్కువగా ఉంటుడి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన స్వరూపంతో సమానంగా ఉంటుంది.

v). ఈ బాంకులు రిజర్వుబాంక్ ఆఫ్ ఇండియా నుంచి సహాయం పొందుతాయి.

vi). ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సంబంధించిన ప్రతి రూ.15 లక్షల సొంత డిపాజిట్ల మీద రూ. 1కోటి ఋణాన్ని మంజూరు చేయడానికి వాటికి అనుమతి ఉంటుంది.

## 17.8 ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మరియు వాణిజ్యబాంకులకు మధ్య గల తేడా

ప్రాంతీయ గ్రామీణ బాంకులు కూడా షెడ్యూల్డ్ బాంకులే అయినప్పటికీ ప్రాంతీయ గ్రామీణ బాంకులు షెడ్యూల్డ్ వాణిజ్య బాంకులలో యీ క్రింది విషయాలలో తేడాలను కల్గి వున్నాయి.

1) ఆదాయపు పన్ను చట్టం, 1961 ఉద్దేశం కొరకు ప్రాంతీయ గ్రామీణ బాంకులను సహకార సంఘాలుగా భావించారు.

2) గ్రామీణ బాంకుల కార్యకలాపాలు ఒక ప్రత్యేకమైన ప్రాంతానికి లేదా ఒకటి లేదా ఎక్కువ జిల్లాలకుమాత్రమే పరిమితమై వుంటాయి.

3) గ్రామీణ బాంకుల ఋణాలు మరియు అడ్వాన్సులు ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు, గ్రామీణ చేత పనివారికి, చిన్న వ్యవస్థాపకులకు లేదా చిన్న వర్తకులకు ఉద్దేశించబడినవి.

4) రాష్ట్రంలో సహకార సంఘాలు విధించే వడ్డీ రేట్లను యీ ప్రాంతీయ గ్రామీణ బాంకులు వాటి ఋణాలు మరియు అడ్వాన్సులపై వడ్డీగా ఛార్జీ చేస్తాయి.

5) కాలపరిమితి డిపాజిట్లపై గ్రామీణ బాంకులు చెల్లించేవడ్డీ వాణిజ్యబాంకులు చెల్లించేదానికన్నా 1/2 శాతం ఎక్కువగా వుండవచ్చు.

6) 100 బ్రాంచీలకు మించి ఏ గ్రామీణ బాంకు అయినా బ్రాంచీలను స్థాపించాలనుకొంటే రిజర్వు బాంకు అనుమతిని తీసుకోవలెను.

7) గ్రామీణ బాంకులు స్పోన్సర్డ్ బాంకులు అనగా అవి షెడ్యూల్డ్ వాణిజ్య బాంకుల చేత స్థాపించబడినది.

## 17.9 రాయితీలు

షెడ్యూల్డు వాణిజ్య బాంకులతో పోలిస్తే ప్రాంతీయ గ్రామీణ బాంకులకు రిజర్వుబాంకు కొన్ని రాయితీలను, మినహాయింపులను ఇస్తూ వున్నది. అవి ; 1. నగదు రిజర్వు నిష్పత్తిని 6 శాతం నుంచి 3 శాతానికి తగ్గించడం, 2. అదనంగా వచ్చే డిమాండ్, టైమ్ లయబిలిటీలకు సంబంధించిన 10 శాతం డిపాజిట్‌ను మినహాయించడం.

రిజర్వు బాంకు అక్టోబర్ 1, 1976న ప్రారంభించిన పరోక్ష ధనసహాయక పథకం కింద ఇస్తున్న పరోక్ష ధనసహాయక సౌకర్యాన్ని ప్రాంతీయ గ్రామీణ బాంకులు వినియోగించుకుంటున్నాయి. 1980-81 సంవత్సరంలో 52 ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మంజూరు చేసిన పరోక్ష ధనసహాయక **పరిమితుల** మొత్తం రూ.119.64 కోట్లు. ఈ పరిమితుల మీద నిలిచి ఉన్న బాకీల మొత్తం జూన్ 1981 చివరికి రూ.111. 4 కోట్లు. 1981-

82 సంవత్సరానికి 66 ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మంజూరైన పరిమితుల మొత్తం రూ.135.92 కోట్లు. రిజర్వుబాంకు అదేవిధమైన పరోక్షధన సహాయక సౌకర్యాన్ని కొనసాగించడం, 1981 మార్చి చివరికి 5 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లున్న ప్రాంతీయ గ్రామీణ బాంకులు సమాజంలోని బలహీనవర్గాల పరపతి సహాయాన్ని విస్తృతం చేయాలనే ప్రధాన లక్ష్యసాధనకు మాత్రమే గాకుండా తమ డిపాజిట్ వనరులను వినియోగించడంలో ఉన్నత మార్జిన్ పద్ధతిలో ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించడానికి కూడా తోడ్పడింది.

## 17.10 పరపతి విధానం

ప్రాంతీయ గ్రామీణ బాంకుల పరపతి విధానాన్ని అంటే షరతులు, నియమాలు, సెక్యూరిటీ అపేక్షితాలు, చట్టబద్ధమైన లాంఛనాలు మొదలైనవాటిని సరళం చేయడం జరిగింది. ఆస్తిని తాకట్టుపెట్టడానికి లేదా హక్కు దస్తావేజులను డిపాజిట్ చేయడానికి ఏవిధమైన ఆపేక్షితం అవసరం లేదు. అప్పుతీసుకునే వ్యక్తినో ఎన్‌కంబరెన్స్ ధ్రువపత్రాన్ని సమర్పించాల్సిన లేదా న్యాయపరమైన అభిప్రాయాన్ని పొందాల్సిన అవసరం లేదు. ముగ్గురు ఋణగ్రస్తులతో కూడిన గ్రూప్ గ్యారంటీ మీదనే బాంకు పట్టుబట్టుతుంది. అప్పు తీసుకునే వ్యక్తికి స్టాంపు శుల్కం నుంచి మినహాయింపు కూడా ఉంటుంది.

బాంకు చిన్న తరహా ప్రజల సహాయం కోసం ఉద్దేశించింది కాబట్టి, కాలహరణమయ్యే లాంఛనాలన్నింటినీ తొలగించింది. అప్పు తీసుకొనే వ్యక్తి ఋణం మంజూరు కోసం ఒకే ఒక్కమారు బాంకుకు వచ్చేటట్లుగా బాంకు ఏర్పాటు చేసింది. అప్పు తీసుకునే వ్యక్తిని బాంకరు గ్రామంలోనే ఎన్నుకుంటాడు. (వాణిజ్య బాంకులు, సహకార బాంకుల విషయంలో అప్పు తీసుకునే వ్యక్తి ఎన్నోమార్లు బాంకుకు వెళ్ళాల్సి వుంటుంది.) ఋణాలు తీసుకొన్న వ్యక్తులే మళ్ళీ ఋణాలు తీసుకోవడాన్ని నివారించడానికి ఇతర ప్రభుత్వరంగ సంస్థలనుండి 'బకాయిలు లేని' ధ్రువపత్రాన్ని సమర్పించిన వ్యక్తులకు మాత్రమే బాంకు ఋణాన్ని మంజూరు చేస్తుంది.

ప్రాంతీయ గ్రామీణ బాంకులు మార్చి 1, 1979 నుంచి ప్రాథమిక సర్వీసు సహకార సంఘాలకు, వ్యవసాయదారుల సేవాసంఘాలకు మంజూరు చేసిన ప్రత్యేక ఋణాల మీద 9 శాతం వడ్డీ రేటును విధించాలని నిర్దేశించడం జరిగింది. అదే నెలలోనే చిన్న తరహా నీటిపారుదల, భూమి అభివృద్ధి, చిన్న తరహా రైతుల వివిధ ప్రయోజనాల విషయాలలో ఈ వడ్డీ రేటును 8 శాతానికి తగ్గించడం జరిగింది.

### అవగాహన ప్రశ్న – 2

1. ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఉద్దేశాలు మరియు విధులేవి?
2. ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మరియు వాణిజ్య బాంకులకు మధ్య గల తేడా లేవి?
3. ప్రాంతీయ గ్రామీణ బాంకుల ప్రత్యేకమైన లక్షణాలేవి?
4. ప్రాంతీయ గ్రామీణ బాంకుల పరపతి విధానాన్ని గూర్చి వివరించండి.

## 17.11 నిర్వాహణ మూల్యాంకనము

### 17.11.1 బాంకుల సంఖ్య

ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఏర్పాటు పథకం అక్టోబర్, 1975 లో 5 బాంకులతో మాత్రమే ప్రారంభమైంది. అయితే మార్చి 12, 1976 నాటికి ఈ సంఖ్య 11కు పెరిగింది. తరవాత సంవత్సర కాలంలో (జూన్ 1977 వరకు) 48 బాంకులు ఏర్పడినాయి. భారతప్రభుత్వం కొత్త ఆర్థికవిధానాన్ని అనుసరించడం వల్ల, ప్రాంతీయ గ్రామీణ బాంకులు పథకాన్ని పునర్వ్యవస్థీకరించాల్సి వచ్చింది. 1980-81 సంవత్సరంలో



BRAOU

29 ప్రాంతీయ గ్రామీణ బాంకులను ఏర్పాటు చేయడం జరిగింది. 1981 జూన్ చివరికి ఏర్పాటైన ప్రాంతీయ గ్రామీణ బాంకుల మొత్తం సంఖ్య102. ఈ బాంకులు18 రాష్ట్రాలలో 172 జిల్లాలకు విస్తరించినాయి. 1983 చివరికి గ్రామీణ బాంకుల సంఖ్య 142కు పెరిగి 247 జిల్లాలకు విస్తరించినాయి. 1985 మార్చి నాటికి దాదాపు 270 జిల్లాలకు విస్తరిస్తూ ప్రాంతీయ గ్రామీణ బాంకుల సంఖ్యను 170కి పెంచాలనే కార్యక్రమాన్ని ఆరో పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రారంభించడం జరిగింది. 1985 చివరినాటికి దేశంలో మొత్తం 183 ప్రాంతీయ గ్రామీణ బాంకులున్నాయి. ఇవి దేశంలోని 23 రాష్ట్రాలలో 322 జిల్లాలలో విస్తరించి వున్నాయి. ఉత్తరప్రదేశ్ లో అత్యధిక సంఖ్యలో అనగా 38 ప్రాంతీయ గ్రామీణ బాంకులతో అగ్రస్థానంలో వున్నది. 22 గ్రామీణ బాంకులతో బీహార్ రెండవస్థానాన్ని మరియు 8 గ్రామీణ బాంకులతో మహారాష్ట్ర మూడవ స్థానాన్ని ఆక్రమించినాయి. 30జూన్ 1987 నాటికి దేశంలో మొత్తం 196 గ్రామీణ బాంకులు 350 జిల్లాల్లో విస్తరించి వున్నాయి. డిశంబరు 31, 1986 నాటికి దేశంలో మొత్తం 12,838 గ్రామీణ బాంకు శాఖలు పనిచేస్తున్నాయి. మార్చి 1990నాటికి దేశంలో 196 గ్రామీణ బాంకులు 14,650 బ్రాంచీలతో 370 జిల్లాల్లో పనిచేస్తున్నాయి. ప్రాంతీయ గ్రామీణ బాంకుల మొత్తం డిపాజిట్లు రూ॥ 4,150 కోట్లు కాగా, మొత్తం అడ్వాన్సులు రూ॥ 3,560 కోట్లు, రాష్ట్రాల వారీగా బ్రాంచీల విస్తరణను గమనించి నట్లయితే 2,787 బ్రాంచీలతో ఉత్తర ప్రదేశ్ అగ్రస్థానంలో వున్నది. 1,775 బ్రాంచీలతో బీహార్ రెండోస్థానం, 1,440 బ్రాంచీలతో మధ్యప్రదేశ్ మూడో స్థానం మరియు 1,010 బ్రాంచీలతో ఆంధ్రప్రదేశ్ నాల్గో స్థానం ఆక్రమించాయి. కాబట్టి, దాదాపు 55శాతం గ్రామీణ బాంకుల బ్రాంచీలు యినాల్గు రాష్ట్రాలలోనే విస్తరించి వున్నాయి. కర్నాటక, ఒరిస్సా, రాజస్థాన్ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో గ్రామీణ బాంకుల శాఖలు 700 నుండి 1,000 వరకు విస్తరించబడి వున్నాయి. మహారాష్ట్ర 10 గ్రామీణ బాంకులతో 456 బ్రాంచీలను, గుజరాత్ 9 గ్రామీణ బాంకులతో 307 బ్రాంచీలను కల్గి వున్నాయి. దేశంలోని యితర ఆర్థిక ఏజెన్సీలతో సరిపోల్చినపుడు అనేక ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఏర్పాటుకు సంబంధించిన పథకం నిర్వహణ ప్రముఖమైనదని చెప్పవచ్చు.

### 17.11.2 డిపాజిట్లు

ప్రాంతీయ గ్రామీణబాంకు సరాసరి డిపిజిట్లు 1975లో రూ. 3.32 లక్షలుగా ఉండేవి. ఇవి 1978లో రూ.88.74 లక్షలకు ప్రముఖంగా పెరిగినాయి. 1979నాటికి ఈ డిపాజిట్లు ఇంకా పెరిగి రూ.172.38 లక్షలు చేరుకొన్నాయి.

మొత్తంమీద ప్రాంతీయ గ్రామీణ బాంకులన్నింటి డిపాజిట్లు 1975లోని రూ.20 లక్షలనుంచి 1976లో రూ. 756 లక్షలకు పెరిగినాయి. ఆ డిపాజిట్లు క్రమంగా పెరిగి 1979లో రూ.9,826 లక్షలకు వృద్ధిపొందినాయి. అంతేకాకుండ 1982 జూన్ చివరికి 114 గ్రామీణబాంకుల మొత్తం డిపాజిట్లు రూ.381 కోట్లుగా ఉండేవి. ఇవి 1983 జూన్ చివరికి 132 ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో రూ.518 కోట్లుగా వృద్ధిపొందినాయని తెలుస్తున్నది.

### 17.11.3 అడ్వాన్సులు

1975 నుంచి అన్ని ప్రాంతీయ గ్రామీణ బాంకులు మంజూరు చేసిన అడ్వాన్సులు ప్రముఖంగా పెరుగుతూ వచ్చినాయి. 1975లో ఈ బాంకులు మంజూరు చేసిన అడ్వాన్సులు 10 లక్షలు. బాంకుల సంఖ్య వాటి శాఖలలో వచ్చిన ప్రముఖమైన పెరుగుదల కారణంగా 1976లో ఈ అడ్వాన్సుల మొత్తం రూ.747 లక్షలకు పెరిగింది. ఈ అడ్వాన్సులు ఇంకా క్రమంగా పెరిగి 1979 నాటికి రూ.17,306 లక్షలకు చేరుకున్నాయి. పర్యవసానంగా 1975లో 50,00 శాతంగా ఉన్న పరపతి డిపాజిట్ నిష్పత్తి 1979లో 176.12 శాతానికి పెరిగింది. వాణిజ్య బాంకుతో సరిపోల్చినప్పుడు ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఈ పరపతి డిపాజిట్ నిష్పత్తి ఎంతో ఎక్కువవని చెప్పవచ్చు. 1982 జూన్ చివరికి అప్పటి 114 ప్రాంతీయ గ్రామీణ బాంకుల మొత్తం అడ్వాన్సులు రూ.466 కోట్లయితే 1983 జూన్ చివరికి ఉన్నటువంటి 132 ప్రాంతీయ గ్రామీణ బాంకుల

మొత్తం అడ్వాన్సుల మొత్తం రూ.624 కోట్లు.

1989 డిశంబరులో 196 ప్రాంతీయ గ్రామీణ బాంకులు మొత్తం రూ॥ 3,644 కోట్లు డిపాజిట్లు కల్గి వుండగా, రూ.3,155 కోట్లు ఋణాలుగా యిచ్చారు. ఈ బాంకులు మంజూరు చేసిన ఋణాలలో 92 శాతానికి పైగా బలహీనవర్గాల అభ్యున్నతికే ఉద్దేశించినవి. 1986లో సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకం క్రింద యిచ్చిన ఋణాలు రూ.200 కోట్లు. ఇది 7,84,145 ఖాతాలకు సంబంధించినవి.

ఉద్దేశాల వారీగా ఋణాల వివరాలను మార్చి,1990 చివరినాటికి క్రింద యివ్వబడినవి.

| ఉద్దేశం | | మొత్తం (కోట్ల రుపాయిలలో) |
|---|---|---|
| స్వల్ప కాలిక పంట ఋణాలు | ..... | 620 |
| వ్యవసాయ కార్యకలాపాల కొరకు కాలపరిమితి ఋణాలు | ..... | 700 |
| అనుషంగిక కార్యకలాపాలు | ..... | 570 |
| గ్రామీణ చేతి పనివారు, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలు | ..... | 280 |
| చిల్లర వర్తకము, స్వయంఉపాధి | ..... | 1,020 |
| వినియోగ ఋణాలు | ..... | 30 |
| ఇతర ఉద్దేశాలు | ..... | 280 |
| పరోక్ష ఋణాలు/ అడ్వాన్సులు | ..... | 50 |
| మొత్తం | | 3,550 |

మూలం : రిజర్వుబాంకు ఆఫ్ ఇండియా, రిపోర్ట్ ఆన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్, 1989 -'90; వాల్యూమ్-1, పేజీ 179.

ప్రాంతీయ గ్రామీణ బాంకులు మంజూరు చేసిన మొత్తం అడ్వాన్సులలో ప్రధానమైన భాగాన్ని చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు వినియోగించుకొన్నారు. ఈ వర్గాలు వినియోగించుకొన్న వాటా, మొత్తం అడ్వాన్సులలో 61శాతం నుంచి 65 శాతం మధ్య ఉన్నది. మొత్తం అడ్వాన్సులలో గ్రామీణ చేతిపనివాళ్ళు, ఇతరులు వినియోగించుకొన్న వాటా 32 శాతం నుంచి 35శాతం మధ్య మారుతూ ఉన్నది. మొత్తం అడ్వాన్సులలో పరోక్ష అడ్వాన్సులవాటా 1977-79 సంవత్సరాలలో 3 శాతం నుంచి 6 శాతం మధ్య మారుతూ ఉన్నది. 1982 జూన్ చివరికి మొత్తం పరపతిలో బలహీన వర్గాల వాటా దాదాపు 91 శాతం ఉన్నది.

### 17.11.4 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు

20 సూత్రాల కార్యక్రమం కింద ప్రధానంగా లాభం పొందే వ్యక్తులుగా ఏర్పడే బలహీన వర్గాల పరపతి అవసరాలను తీర్చడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్దేశించిన ప్రయోజనాలకోసమే ఋణాల నందించడం జరిగింది. అయినప్పటికీ ఈ కార్యక్రమం కింద ఉన్న వివిధ పథకాల అమలులో ఎంతో ఉత్సాహంగా పాల్గొనవలసిందని వాళ్ళను ప్రత్యేకంగా కోరడం జరిగింది.

### 17.11.5 వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి జాతీయబాంకు నుంచి పరోక్ష ధన సహాయక సౌకర్యాలు

వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి జాతీయబాంకును జూలై 12, 1982న ప్రారంభించినప్పటినుంచి, ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఆ బాంకు నుంచి స్వల్పకాలిక పరోక్ష ధన సహాయక సౌకర్యాన్ని పొందడం ప్రారంభించినాయి. (దీనికి పూర్వం అక్టోబర్ 19876లో ప్రవేశపెట్టిన పథకం ప్రకారం రిజర్వు బాంకునుంచి



BRAOU

ఈ సహాయాన్ని పొందేవి). 1982-83 (జూలై - జూన్) మధ్యకాలంలో, 97 ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మంజూరు చేసిన పరిమితుల మొత్తం రూ. 227 కోట్లు. ఈ పరిమితుల మీద తీసుకొన్న మొత్తం 1983 జూన్ చివరికి మిగిలి ఉన్న నిల్వ బాకీ మొత్తం రూ.189 కోట్లు. గడచిన సంవత్సరంలో (1982) రూ 162 కోట్ల మేరకు ఉన్న వినియోగానికి ప్రతిగా 82 ప్రాంతీయ గ్రామీణ బాంకులకు రూ.177 కోట్ల మొత్తానికి పరోక్ష ధన సహాయం మంజూరు చేయడం జరిగింది. వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి జాతీయ బాంకునుండి దీర్ఘకాలిక పరోక్ష ధన సహాయాన్ని పొందడంలో ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఇంకా ప్రగతిని సాధించినాయి. 1983 జూన్ చివరికి ఈ జాతీయ బాంకు నిబద్ధత ప్రమేయమున్న 458 పథకాలకు రూ.177 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

1986 డిశంబరులో ప్రాంతీయ గ్రామీణ బాంకులు వ్యవస్థాపక బాంకుల నుండి రూ॥ 246.9 కోట్లను రీఫైనాన్స్ అనగా పరోక్ష ధన సహాయంగా తీసుకున్నాయి. వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి జాతీయ బాంకునుండి రూ॥ 226.9 కోట్లను స్వల్పకాలిక ఋణాలుగానూ మరియు రూ॥ 80.3 కోట్లను మధ్యకాలిక ఋణాలుగాను ప్రాంతీయ గ్రామీణ బాంకులు తీసుకున్నాయి.

### 17.11.6 ఇతర అభివృద్ధులు

వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధిబాంకు స్థాపనతో, అది ప్రాంతీయ గ్రామీణ బాంకులకు విధానాలను రూపొందించడం, వాటి కార్యక్రమాలను పర్యవేక్షించడం, అవి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల శ్రద్ధ చూపడం వంటి బాధ్యతలను చేపట్టింది. ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఏర్పాటుకు సంబంధించిన మొత్తం పనిని, పరోక్ష ధన సహాయక పథక నిర్వహణను, గ్రామీణబాంకులకు సముచితమైన కార్యపర విధానాల రూపకల్పనను, వాటి నిర్వహణ పర్యవేక్షణలను, వాటి న్యాయసమ్మతమైన తనిఖీని వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి జాతీయబాంకు చేపట్టింది.

## 17.12 ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఎదుర్కొనే సమస్యలు

ప్రాంతీయ గ్రామీణ బాంకులు వాటి లక్ష్యాలను సాధించడంలో కొన్ని సార్లు విజయవంతం, మరికొన్ని సార్లు పరాజయం పొందుతున్నాయి. వాటి లక్ష్యాలను చేరుకునే సందర్భంలో అనేక సమస్యలను ఎదుర్కొంటూ వున్నప్పటికీ, గ్రామీణ బాంకులు ఆశించిన ఫలితాలను అన్ని సార్లు సాధించలేకపోతున్నాయి. ఆచార్యచరణ్ వాధ్వా ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఎదుర్కొనే ముఖ్య సమస్యలను ఈ క్రింది విధంగా తెలియజేసినారు:

### 17.12.1 గడువు మీరిన రుణాలు

గడువు మీరిన రుణాల పెరుగుదల ప్రాంతీయ గ్రామీణబాంకుల ప్రధాన సమస్య. అన్ని ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో, పెరిగిన డిమాండ్లకు సంబంధించి గడువు మీరిన ఋణాల పరిస్థితి వివరాలు తెలియడంలేదు. 1982 డిసెంబర్ చివరికి అన్ని ప్రాంతీయ గ్రామీణ బాంకుల గడువుమించిన ఋణాలు రూ.128 కోట్లకు పెరిగినాయి. ఈ మొత్తం, ఆ బాంకుల మొత్తం నిలిచి ఉన్న బాకీ (outstanding) లు రూ. 577 కోట్లలో 22.2 శాతంగా రూపొందింది. అంతకంటె ఎక్కువ ఆరు సంవత్సరాలు పూర్తి చేసిన 40 ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో గడువు మీరిన ఋణాల శాతం 24గా స్పష్టంగా తేలింది. పెరిగిన డిమాండ్, నిలిచి ఉన్న బాకీ ఋణాల మొత్తంలో సగంగా ఉంటుందనే పూర్వ భావన మీద వసూలు శాతం 50 నుంచి 55 శాతం వరకు మాత్రమేనని తేల్చవచ్చు. రాబోయే సంవత్సరాలలో ఈ బాంకుల పరిస్థితి మరింత దిగారిపోయే అవకాశముంది. ప్రాంతీయ గ్రామీణ బాంకులు గడువుమీరిన ఋణాలను తగ్గించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం అవసరం.

### 17.12.2 లాభ దాయకత

1981వ సంవత్సరంలో 107 ప్రాంతీయ గ్రామీణబాంకులలో 42 బాంకులు నష్టాల పాలైనాయి. 1981 చివరికి 5 అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పూర్తిచేసిన 11 ప్రాంతీయ గ్రామీణ బాంకులు కూడా నష్టాలను చూపిస్తూ ఉండడం అధికంగా గందరగోళ పరిచే విషయం. కొన్ని ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో నష్టాల మొత్తం, వాటి చెల్లించిన మూలధనం మొత్తాన్నిమించిపోయింది. అట్లాంటి బాంకులు ఆ పరిస్థితి నుంచి బయట పడడం అత్యంత కష్టమైన విషయమని భావించడమైనది. 1982 సంవత్సరంలో అధిక సంఖ్యలో ప్రాంతీయ గ్రామీణ బాంకులు నష్టాలపాలైనాయని సేకరించడమైంది.

ఈ పరిస్థితి మరింత దిగజారి పోవడానికి అవకాశమున్న కొన్ని కారణాలను కింద పేర్కొనడం జరిగింది. ఎ) సిబ్బంది వేతనాలు, భత్యాల సవరణ, పర్యసానంగా వ్యవస్థాగతమైన వ్యయాలలో పెరుగుదల, బి) అక్టోబర్ 21, 1982 నుంచి డిపాజిట్ల మీద వడ్డీరేట్ల హెచ్చింపు సవరణ, ఏప్రిల్ 1983నుంచి ఋణాలనిచ్చే రేట్లలో తగ్గింపుల కారణంగా ప్రాంతీయ గ్రామీణ బాంకులకు లభించే మార్జిన్‌లో తగ్గింపు, సి) ముందుగా స్థాపితమైనప్రాంతీయ గ్రామీణ బాంకులు, ఋణాలనిచ్చే కార్యక్రమాల కోసం తమ సొంత నిధులనుంచే ఎక్కువ మొత్తాన్ని సమకూర్చాలనే రిజర్వుబాంకు పరోక్ష ధనసహాయక పథకం సవరణ, డి) సాధారణ గ్యారంటీ ఫీజు చెల్లించడం మొదలైన వాటికి ప్రాంతీయ గ్రామీణ బాంకులు నాలుగు అంతకంటే ఎక్కువ సంవత్సరాలకు పూర్వం ఏర్పడి ఉండాలనే డిపాజిట్ భీమా , పరపతి గ్యారంటీ కార్పోరేషన్ పథకం సవరణ. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రాంతీయ గ్రామీణ బాంకులను స్వయంభరణ శక్తిగలవిగా చేయడానికి సంబంధిత శాఖలన్నీ సత్వర చర్యలను తీసుకోవడానికి ఇది సరైన సమయం.

### 17.12.3 సుదీర్ఘ ఫలనకాలం

లభ్యమవుతున్న దత్తాంశ విశ్లేషణ ఆధారంగా 1978 జూలై తరువాత ఏర్పరిచిన ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో ఫలనకాలం, అంతకుముునుపు ఏర్పరచిన బాంకులతో పోల్చినపుడు సుదీర్ఘ మని గమినించడం జరిగింది. 1977 జూన్ వరకు ఏర్పరిచిన ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో వాటి స్థాపనకు రెండు సంవత్సరాల తరవాత సరాసరి మీద నమోదైన నిల్చి ఉన్న బాకీ ఋణాలు దాదాపు రూ. 1.5 కోట్లు 1978లోను ఆ తరువాత ఏర్పరచిన బాంకుల విషయంలో వాటి స్థాపన తరవాత రెండుసంవత్సరాల తరవాత వాటి నిల్చి ఉన్న బాకీ ఋణాలు రూ.1 కోటి కంటే తక్కువ. ఇది కింది అంశాల ప్రభావఫలితమని తెలుస్తున్నది. 1. తగినంత స్తోమతలేని ప్రాంతాలను ఎంపిక చేయడం. 2. ఇటీవలి కాలంలో ఏర్పడిన ప్రాంతీయ గ్రామీణ బాంకులను మార్గదర్శక, ప్రోత్సాహాల నివ్వడంలో సంబంధిత ఏజెన్సీలలో ఉత్సాహం లోపించడం.

### 17.12.4 పరిమితమైన పెట్టుబడి మార్గాలు

వాణిజ్య బాంకులతోపోల్చినప్పుడు ప్రాంతీయ గ్రామీణ బాంకుల పెట్టుబడి మార్గాలు చాలా పరిమితమైనవి. ప్రాథమికంగా ఆ బాంకుల ఋణం బలహీనవర్గాలకు మాత్రమే పరిమితమైంది. ఈ ఋణాల మీద అవి 10 శాతం నుంచి 11.5 శాతం వరకు వడ్డీ ఆర్జిస్తాయి. ప్రాధికార బాంకులలో కరెంట్ ఖాతాలలో డిపాజిట్ చేసిన మిగులు నిధుల మీద ఆ బాంకులు సంవత్సరానికి 9 శాతం వడ్డీ ఆర్జిస్తాయి. అయితే 60 రోజులకు మించిన పిలుపు డిపాజిట్ల మీద అవి 11.5 శాతం వడ్డీని పొందుతాయి. అట్లాగాకుండా, ఐదు సంవత్సరాలు అంతకంటే ఎక్కువకాలం తరువాత పరిపక్వమయ్యే కాలపరిమితి డిపాజిట్ల మీద అవి 11 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ విధంగా, అట్లాంటి డిపాజిట్ల మీద వ్యవస్థాగతమైన వ్యయాలకు సమకూర్చిన తరువాత ఎక్కువగా నష్టపోతున్నాయి. ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఋణాల నందించే కార్యక్రమాల పరిధిని విస్తృతం చేయడాన్ని అధికారులు పరిశీలించవచ్చు. (ఇట్లా ఇచ్చే ఋణ పథకాలు నిర్దేశిత సమూహాలకు రక్షణ కల్పించేవిగా నిర్దేశిత సమూహాలైన ట్రాక్టర్లు, చిన్న తరహా నీటిపారుదల పథకాలకిచ్చే ఋణాలు, చిన్న తరహా



BRAOU

సన్నకారు రైతులు కాని వారికిచ్చే ఋణాలు ముఖ్యంగా ఈ వర్గాలవారికి ఋణసహాయాన్నందించే ప్రాంతాల్లోని నిర్దేశిత వర్గాలకే పరిమితమై ఉండాలి.)

### 17.12.5 నియంత్రణ – పర్యవేక్షణ

ప్రాంతీయ గ్రామీణబాంకుల వ్యవహార, వ్యాపారాల సాధారణ అధివీక్షణ, నిర్దేశం, నిర్వహణలు భారత ప్రభుత్వం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రాధికార బాంకులు నామనిర్దేశం, చేసిన డైరక్టర్లతో కూడిన డైరక్టర్ల బోర్డు మీద ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ గ్రామీణాభివృద్ధి జాతీయబాంకు, ప్రాంతీయ గ్రామీణ బాంకులను పర్యవేక్షిస్తుంది.. ఆ బాంకులను క్రమబద్ధం చేసే విధులను రిజర్వుబాంకు పరిశీలిస్తుంది. వ్యవస్థాపరమైన విషయాలకు సంబంధించిన విస్తృత విధానాలు, ఋణాలనిచ్చే విధానాలు మొదలైన వాటిమీద నిర్ణయాలను, ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సంబంధించిన సారథ్యసంఘం చాలా సందర్భాల్లో భారతప్రభుత్వంతో సంప్రదించి తీసుకొంటుంది. రాష్ట్ర స్థాయిలో, వివిధ ప్రాంతీయ గ్రామీణబాంకుల దృక్పథంలో ఏకరూపత ఉండడానికి రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీలను కూడా రూపొందించడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీల సూచనల మీద భారత ప్రభుత్వం సిబ్బంది విషయాలలోనిర్ణయాలు తీసుకొంటుంది. ప్రాథమిక సిబ్బంది శిక్షణా సౌకర్యాలు, నిర్ణీతమైన మేరకు పరోక్ష ధన సహాయం వంటి విషయాలలో ప్రాంతీయ గ్రామీణ బాంకులు ప్రాధికార బాంకు మీద ఆధారపడతాయి. ప్రాంతీయ గ్రామీణ బాంకుల అభివృద్ధిలో ప్రాధికార బాంకుల పాత్రను బాధ్యతను ఇంతవరకు పేర్కొనలేదు. అయితే సాధారణంగా ఆ బాంకులు తమ ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సాధారణ సలహాలను, ప్రోత్సాహాలను సమకూర్చాలని, ఆశించిన లక్ష్యాలను సాధించే పరిస్థితిలో అవి ఉండేటట్లుగా వాటి కార్యకలాపాలను పర్యవేక్షించాలని ఆశించడం జరిగింది. ప్రాంతీయ గ్రామీణ బాంకులు వివిధ ఏజెన్సీల నియంత్రణలో ఉన్నందువల్ల, ప్రధాన విషయాల మీద నిర్ణయాలు తీసుకోవడంలో ఎక్కువకాలం పడుతున్నదనే ఒక అభిప్రాయం ఆ బాంకుల మీద మధ్య ఉన్నది. అన్ని సంబంధిత ఏజెన్సీల పాత్రలను స్పష్టంగా నిర్వచించడం అవసరం. ప్రాంతీయ గ్రామీణ బాంకుల సంఖ్యలో పెరుగుదల, ఆ బాంకులు ఎదుర్కొంటున్న సమస్యల స్వభావాన్ని చూసినప్పుడు, వాటికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించడాన్ని కేంద్ర ఏజెన్సీ అవసరముంది.

### 17.12.6 సిబ్బంది వనరులు

ప్రాంతీయ గ్రామీణ బాంకులకు ప్రాధికార బాంకు సమకూరుస్తున్న సిబ్బంది పరిధి, నాణ్యత ప్రత్యేకించి ప్రాథమిక దశలలో చాలదని గమనించటమైంది. ప్రాధికార బాంకు ఉపనియుక్తం చేసిన అధికారులలో చాలామంది ప్రాంతీయ గ్రామీణ బాంకులలో పరిపాలనాధికారాలలో ఉండడానికి అన్ని సమయాల్లో ఉత్తమ అధికారులు కారు. ప్రాంతీయ గ్రామీణ బాంకులు భర్తీ చేసిన సిబ్బంది సాధారణంగా అనుభవశూన్యులై ఉంటారు. వారికి ఇచ్చే శిక్షణ ప్రత్యేకించి ఉద్యోగశిక్షణ, స్వతంత్రంగా నిర్వహణ బాధ్యతలను స్వీకరించడానికి వారినీ సంసిద్ధులను చేయడానికి సరిపోవడంలేదు. ప్రాంతీయ గ్రామీణ బాంకుఅధ్యక్షుడు హాజరవడానికి పని స్వభావం దృష్ట్యా ప్రస్తుత ఉద్యోగులు ప్రత్యేకించి మిడిల్ మేనేజ్‌మెంట్ గ్రేడ్‌కు సంబంధించిన ఉద్యోగులు తమపై ఉంచిన బాధ్యతను నిర్వహించడానికి సమర్థులుకారు. ప్రాంతీయ గ్రామీణ బాంకును నిర్వహించడానికి కావలసిన అనుభవం, పరిపక్వత వాళ్లకు కొరవడింది. ప్రాంతీయ గ్రామీణ బాంకుల వ్యవహారాలను సక్రమంగా నిర్వహించడానికి ఆ బాంకులను అనుభవజ్ఞులైన సమర్థులైన అధికారులు నిర్వహించడం అవసరం.

చాలా రాష్ట్రాలలో ప్రాంతీయ గ్రామీణ బాంకుల సిబ్బంది టర్నోవర్ చాలా ఎక్కువగా ఉన్నది. ఆ సిబ్బంది ఇతర సర్వీసులకు మొదటి మెట్టుగా లేదా ఇంకోచోట ఉద్యోగం రానంత వరకూ తాత్కాలిక ఏర్పాటుగా ప్రాంతీయ గ్రామీణ బాంకులను పరిగణిస్తారు. ప్రాంతీయ గ్రామీణ బాంకులలో, అధికారులకు ఏ విధమైన పదోన్నతి విధానం లేనప్పుడు తమ పరిపాలన కార్యాలయాలలో విధులకు, నియంత్రణకు లేదా పెద్ద పెద్ద శాఖలను నిర్వహించడానికి యుక్తమైన తమ సొంత కేడర్‌ను ఆ బాంకులు నిర్మించలేదు. ఈ మధ్య కాలంలో

ప్రాంతీయ గ్రామీణ బాంకులలోని యూనియన్లు, వేతనాలు, భత్యాలలోను, ఇతర ద్రవ్య లాభాలలోను వాణిజ్య బాంకులతోసమానం కోసం డిమాండ్లను లేవనెత్తినాయి. ప్రాంతీయ గ్రామీణ బాంకు యూనియన్లతో సక్రమమైన సంభాషణలు లేనప్పుడు, ఆ బాంకు సిబ్బందిలో ఆగ్రహం ఆశాభంగాలు పెరుగుతాయి. భారత ప్రభుత్వం లేదా వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి జాతీయ బాంకు యూనియన్లతో వారి కోర్కెలను గురించి చర్చించి, ప్రాంతీయ గ్రామీణ బాంకుల విశాలమైన చట్రంలో సాధ్యమైన వాటిని పరిశీలించవచ్చు. ఏమైనప్పటికీ, వాణిజ్య బాంకులతో సమానంగా తమ ఉద్యోగులకు వేతనాలు, భత్యాలు చెల్లించడం ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సాధ్యంకాదు. అట్లా చెల్లించినట్లయితే ఆ బాంకుల స్వయంభరణశక్తి ప్రమాదకరమైన స్థితిలో పడుతుంది.

### 17.12.7 శాఖల విస్తరణలో తొందరపాటు మరియు సమన్వయం లోపించడం

సమన్వయం లోపించడం వలన శాఖల విస్తరణలో వున్న తొందరపాటు ఎన్నో అసమానతలకు దారి తీస్తుంది. అనేక సందర్భాల్లో ఎక్కడైతే వాణిజ్య మరియు సహకార బాంకింగ్ సౌకర్యాలు లేవో ఆ ప్రదేశాలలో గ్రామీణ బాంకుల శాఖలను ప్రారంభించడానికి అవకాశం లేకపోయింది.

### 17.12.8 డిపాజిట్ల సమీకరణలో ఇబ్బందులు

ప్రాంతీయ గ్రామీణ బాంకులు డిపాజిట్లను సమీకరించడంలో అనేకమైన ఆచరణ పూర్వకమైన యిబ్బందులను ఎదుర్కొంటున్నాయి. పరిమిత ఋణ విధానం వలన గ్రామాల్లో ధనిక వర్గాలను మినహాయించడంతో యీ సంభావ్య డిపాజిటీదార్లు అనుధనాన్ని యీ బాంకులలో డిపాజిట్ చేయడానికి తక్కువ ఆసక్తి చూపుతారు.

### 17.12.9 డిపాజిట్లను సమీకరించడంలో అవరోధాలు

ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేయడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకులు గ్రామీణ సమాజంలో ధనిక వర్గాలను మినహాయించాయి. ఈ వర్గాలు సంభావ్య మిగులును డిపాజిట్ చేయడానికి కల్గివుంటాయి. కానివారు పరిమిత ఋణవిధానం వలనగ్రామీణ బాంకులలో డిపాజిట్ చేయడానికి అంతగా ఆసక్తి చూపరు. అంతేకాకుండా, రాష్ట్ర మరియు ప్రాంతీయ ప్రభుత్వాలు మరియు వాటి ఏజెన్సీలు కూడా చాలినంత డిపాజిట్లను యీ బాంకులలో ఉంచకుండా సహకారాన్ని అందించడంలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే లక్ష్యాల మేరకు డిపాజిట్లను సమీకరించడంలోప్రాంతీయ గ్రామీణ బాంకులు విజయవంతం కాలేకపోయినాయి.

### 17.12.10 ఋణాల నివ్వడంలో నత్తనడక

ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఋణాలను యివ్వడంలో కూడా ప్రగతిని సాధించలేకపోయాయి. ఇందుకు ప్రధానంగా యీ దిగువ కారణాలను పేర్కొనవచ్చు. (i) ప్రాంతీయ గ్రామీణ బాంకులు వాటి కార్యకలాపాలలో ప్రత్యక్ష ఋణానికి తక్కువ పరిధి వున్నది; (ii) ప్రతిసారి సంభావ్య చిన్న అప్పుదారులను గుర్తించడం కష్టం మరియు యీ విషయంలో బాంకు సిబ్బంది ఎన్నో వ్యయ ప్రయాసలకు లోను గావల్సివున్నది. (iii) చిన్న మొత్తంలో అప్పు తీసుకునే వారు బాంకు లాంఛనాలను అంగీకరించక లాంఛన ప్రాయం కాని ముఖ్యంగా వడ్డీ వ్యాపారుల నుండి అప్పు తెచ్చుకోవడానికి మక్కువ చూపుతారు; (iv) బేధాత్మక వడ్డీరేటు స్కీములో వుండే క్రమరహితాలు కూడా ప్రాంతీయ గ్రామీణ బాంకులకు సమస్యగా తయారయినాయి. గ్రామీణ ప్రాంతాల్లో యీ పద్ధతి క్రింద వాణిజ్య బాంకులు 4 శాతం వడ్డీని ఛార్జ్ చేస్తుంటే, గ్రామీణ బాంకులు 14 శాతం ఛార్జ్ చేస్తున్నాయి. కాబట్టి యీ స్కీము క్రింద తక్కువ వడ్డీ రేటుతో వాణిజ్య బాంకులనుండి ఋణం లభిస్తున్నపుడు అప్పు కావల్సిన వ్యక్తులు ప్రాంతీయ గ్రామీణ బాంకులు లేదా సహకార బాంకుల దగ్గరకు ఋణం కొరకు వెళ్ళరు; (v) ప్రాంతీయ గ్రామీణ బాంకులకు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు మరియు రైతుల సేవా సంఘాలకు మధ్య సరైన వారధి లేదు; (vi) ప్రాంతీయ గ్రామీణ బాంకుల

మరియు జిల్లా పరపతి ప్రణాళిక కమిటీ అధికారుల మధ్య సమన్వయం లేదు.

### 17.12.11 సిబ్బంది (అర్బన్ ఓరియంటేషన్) పట్టణ ప్రాముఖ్యత

గ్రామీణ బాంకులలో పని చేసే సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో పనిచేయడానికి యిష్టపడక పట్టణ ప్రాంతాలలో వుండటానికి ప్రాధాన్యత యిస్తారు. వారు పనిచేసే గ్రామాలకు సంబంధించిన వారు కాకపోవడం వలన నిజమైన ప్రాంతీయ కల్పన వుండదు.

### 17.12.12 విధానాత్మక యిబ్బందులు

ప్రాంతీయ గ్రామీణ బాంకులు డిపాజిట్ల సేకరణలోనూ మరియు ఋణాలను యిచ్చే విషయంలోనూ షెడ్యూల్డ్ వాణిజ్య బాంకుల పద్ధతులు మరియు విధానాలను అవలంభిస్తాయి. ఈ విధానాలు గ్రామీణ ప్రజల దృష్టిలో అతి క్లిష్టమైనవి మరియు ఎక్కువ కాలం తీసుకునేవి. వారు వడ్డీ వ్యాపారులు మరియు దేశీయ బాంకులు ఆచరించే సులభమైన మరియు లాంఛన ప్రాయంకాని విధానాలను యిష్టపడతారు.

నియమాలను, షరతులను సరళం చేయడం వల్ల గ్రామీణ ప్రజలు అధికంగా ఋణాలను కోరుతున్నారు. వివిధ ప్రయోజనాలతో ఋణాల కొరకు అనేక మంది గ్రామీణ ప్రజలు బ్రాంచి కార్యాలయాల వద్ద కాచుకొని వున్నారు. మర్యాద పూర్వకంగా 'లేదు' అని ఎట్లా చెప్పడమనేది ప్రస్తుతం శాఖలు ఎదుర్కొంటున్న సమస్య.

గ్రామీణ ప్రాంతాలలో సరిపోయినంత అవస్థాపన సౌకర్యాలు లేకపోవడం మరొక సమస్య.

### 17.12.13 ముగింపు పరిశీలనలు

ప్రాంతీయ గ్రామీణ బాంకు యిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అవి వాటి సామాజిక ధ్యేయాలను సాధించడానికి సర్వత్రా ప్రయత్నించేస్తూనే వున్నాయి. ప్రజలలో యీ ప్రాంతీయ గ్రామీణ బాంకులు 'చిన్న వ్యక్తి బాంకు' గా అభిప్రాయాన్ని కలుగజేసాయి. నిజంగా యీ బాంకులు గ్రామీణ నిరుపేదల అభివృద్ధి కొరకు ఏర్పాటయినవి. మన దేశంలో గ్రామీణ ఆర్థిక రంగంలో వున్న ప్రాంతీయ మరియు విధులననుసరించి వున్న లొసుగులను తీర్చడానికి యీ గ్రామీణ బాంకులు ఎంతో కృషి చేస్తున్నాయి.

## 17.13 ప్రాంతీయ గ్రామీణ బాంకుల పని తీరును పునర్నిర్మాణం చేయడానికి మరియు మెరుగు పర్చడానికి సూచనలు

పునః పంపిణీ న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ అభివృద్ధిని సాధించడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకులు నిజంగా నాంది పలికాయని చెప్పవచ్చు.

అయితే, వాటి స్వరూపాన్ని పునర్మించాల్సిన అవసరం మరియు వాటి పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఆచార్య చరణ్ వాధ్వా యీక్రింది సూచనలు చేసినాడు.

1) గ్రామీణ ప్రాంతాలలో బలహీన వర్గాలకు యిస్తున్న పరపతి సౌకర్యాల విషయంలో గ్రామీణ బాంకులు తమ పట్టును వదలకూడదు. గ్రామీణ పేదల బాంకులగానే గ్రామీణ బాంకులుండాయి.

2) మొత్తం ఋణాలలో 25 శాతం వరకు గ్రామాల్లో వున్న ధనిక వర్గాలకు ఋణాలివ్వడానికి గ్రామీణ బాంకులకు అనుమతి యివ్వాలి.

3) ప్రాంతీయ గ్రామీణ బాంకులకు అనువైన వాతావరణాన్ని వెంటనే కల్గించాలి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు ప్రాంతీయ గ్రామీణ బాంకుల పట్ల వున్న శతృత్వ భావన మారాలి.

4) రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రాంతీయ గ్రామీణ బాంకుల అభివృద్ధికి శ్రద్ధ తీసుకోవాలి.

5) గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే ప్రాంతీయ గ్రామీణ బాంకులు సహకార సంఘాల మరియు వాణిజ్య

బాంకుల కార్యకలాపాలకు సంబంధించి సమర్ధవంతమైన ప్రణాళిక వుండాలి.

6) ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఈక్విటీ వాటా మూలధనంలో స్థానిక ప్రజలు పాలు పంచుకోవడాన్ని అనుమతించి వారిని ప్రోత్సహించాలి.

7) సాధ్యమైనంత వరకు గ్రామీణ బాంకుల్లో స్థానిక సిబ్బందిని నియమించాలి.

8) సహకార సంఘాలను కూడా వాణిజ్య బాంకులతో కల్సి స్పాన్సర్ లేదా కో - స్పాన్సర్ ద్వారా ప్రాంతీయ గ్రామీణ బాంకులను స్థాపించడానికి అవకాశం యివ్వాలి.

9) ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలతోనూ మరియు రైతుల సేవా సంఘాలతోనూ అనుసంధానం చేయాలి.

10) గ్రామీణ బాంకులు ప్రాంథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు సహాయం చేస్తున్నపుడు, ఆ పరపతి సంఘాలు తమ ఋణాల మొత్తాల్లో కనీస మొత్తాన్ని బలహీనవర్గాలకు ఋణంగా యిస్తామని హామీ యివ్వాలి.

11) ప్రాంతీయ గ్రామీణ బాంకులు గట్టిగా వ్యవస్థాపక బ్యాంకులు అనగా షెడ్యూల్డ్ వాణిజ్య బాంకులు మరియు రిజర్వు బాంకుతో అనుసంధానం చేయబడాలి.

12) గ్రామీణ ప్రాంత అభివృద్ధి ఏజెన్సీలుగా ప్రాంతీయ గ్రామీణ బాంకుల పాత్రను తెలియజెప్పడానికి జిల్లా స్థాయి అభివృద్ధి ప్రణాళిక మరియు జిల్లా స్థాయి పరపతి ప్రణాళికల మధ్య సమన్వయం వుండాలి.

13) గ్రామీణ ఆర్థిక ఏజెన్సీలకు ఒకే రకమైన వడ్డీరేటు స్వరూపం వుండాలి.

14) పరపతి సమీక్ష, ఋణాలు మరియువాటిని తిరిగి రాబట్టుకోవడాన్ని నియంత్రణ చేయడం ద్వారా ప్రాంతీయ గ్రామీణ బాంకులు సమర్ధవంతమైన పరపతి పరిపాలనను పటిష్టం చేసుకోవలెను.

15) గ్రామీణ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం చేసే సామూహిక భావనపై ఆధారపడి ప్రాంతీయ గ్రామీణ బాంకుల పరపతి విధానం ఆధారపడి వుండాలి.

16) జంతువుల భీమా పథకము, పంటల భీమా పథకము లేదా జీవిత భీమా పథకాలను గ్రామీణ డిపాజిటర్లకు అనువర్తితం చేయడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకులు నడుం కట్టాలి.

17) ప్రాంతీయ గ్రామీణ బాంకులు గ్రామీణులకు మరియు బలహీన వర్గాల వారికి యిచ్చే వినియోగ ఋణాలను పెంచాలి.

18) ప్రాంతీయ గ్రామీణ బాంకులు గ్రామీణులకు మార్కెటింగ్ సమాచారాన్ని అందజేస్తూ అవసరమైన సూచనలివ్వాలి

19) గ్రామీణులు అప్పు తీసుకునేటపుడు బాంకుల్లో అవలంభించే విధానాన్ని సులభతరం చేయాలి.

20) అన్ని బాంకింగ్ సేవలు అనగా చెల్లింపులు మరియు యితర ప్రయోజనక ఏజెన్సీ సేవలను అందించడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకులకు అనుమతి యిచ్చినట్లయితే, గ్రామీణులలో బాంకింగ్ అలవాటును పెంపొందించవచ్చు.

21) ప్రాంతీయ గ్రామీణ బాంకులు తమ హోదాను పెంపొందించుకోవాలి. అవి రెండో రకం బాంకులు లేదా పట్టణ ప్రాంత వాణిజ్య బాంకుల విస్తరణగా ప్రజల్లో భావన కలుగకుండా చూసుకోవాలి.

22) రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో ప్రత్యేకమైన సంఘాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకులను ప్రోత్సహించాలి. ఈ సంఘాలు ఆ బాంకుల శిక్షణ మరియు పరిశోధన కార్యకలాపాలను సమన్వయం చేస్తూ, వార్తా పత్రాలను లేదా పత్రికలను ముద్రించడానికి కృషిచేస్తాయి.

## 17.14 దంత్వాల కమిటీ నివేదిక

ప్రాంతీయ గ్రామీణ బాంకుల పనితీరును సమీక్షించడానికి భారతీయ రిజర్వు బాంకు 1977 జూన్‌లో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీకి ఆచార్య యం.ఎల్. దంత్వాల ఛైర్మన్‌గా వ్యవహరించారు. అందుకే

యీ కమిటీని దంత్వాల కమిటీ అని అంటారు. ఈ కమిటీ తన నివేదికను ఫిబ్రవరి, 1978 లో భారతీయ రిజర్వు బాంకుకు సమర్పించినది.

ఈ కమిటీ క్రింది విషయాలను పరిశీలించడానికి నియమించబడినది.

1) లక్ష్యాలను సాధించడంలో ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఆచరణను మూల్యాంకనం చేయడానికి;

2) గ్రామీణ పరపతి స్వరూపంలో ప్రాంతీయ గ్రామీణ బాంకుల పాత్ర ఏమిటో ఖచ్చితంగా తెలియజెప్పడానికి;

3) ప్రాంతీయ గ్రామీణ బాంకుల పని తీరుకు సంబంధించి పరిధి, పద్ధతులు మరియు విధానాల పై సూచనలు చేయడానికి.

దంత్వాలా కమిటీ దేశంలోని ఎంపిక చేసిన 12 ప్రాంతీయ గ్రామీణ బాంకుల పని తీరును క్షుణ్ణంగా పరిశీలించినది. ఆ బాంకులు ఏవనగా, 1) తుంగభద్ర గ్రామీణ బాంకు; 2) భోజపూర్ రోటాస్ గ్రామీణ బాంకు; 3)చంపారన్ క్షేత్రీయ గ్రామీణ బాంకు; 4) క్షేత్రీయ గ్రామీణ బాంకు, హొసంగాబాద్ మరియు రైజెన్, 5) జైపూర్ నాగూర్ అంబాలిక్ గ్రామీణ బాంకు; 6) తోరాపూర్ పంచావతి బ్రామిన్ బాంకు; 7) ప్రధమ బాంకు; 8) హర్యానా క్షేత్రీయ గ్రామీణబాంకు; 9) గోరఖ్ పూర్ క్షేత్రీయ గ్రామీణ బాంకు; 10) ఉత్తర మలబార్ గ్రామీణ బాంకు; 11) నాగార్జున గ్రామీణ బాంకు; మరియు 12)మల్లాభయ్ గ్రామీణ బాంకు.

దంత్వాలా కమిటీ (లేదా సమీక్షా సంఘం), ప్రాంతీయ గ్రామీణ బాంకులను కొనసాగించే విషయంలో దృఢమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సహకార సంస్థలు అందించని పరపతి సౌకర్యం వివిధ భౌగోళిక ప్రాంతాల మధ్య వున్న తారతమ్యాన్ని పూరించడంలో వాణిజ్య బాంకుల వ్యవసాయ పరపతి సహాయ పడటంలేదని కమిటీ పేర్కొన్నది. ప్రాతీయ గ్రామీణ బాంకుల కోసం యీ కమిటీ మద్దతును క్రింది వివరణ ద్వారా చూడవచ్చు.

"వాణిజ్య బాంకుల గ్రామీణ శాఖల మీద గ్రామీణ పరపతి ఏజెన్సీగా ప్రాంతీయ గ్రామీణ బాంకు, దాని అల్ప వ్యయ నిర్వహణ, దాని నిరాండబరత్వం, అల్ప స్థాయిలో పనిచేయడం, నిర్వహణలో స్థానిక సహభాగిత, స్థానిక సిబ్బంది పరపతి రాష్ట్రస్థాయి వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి ఏజెన్సీల సన్నిహిత సంబంధం మొదలైనటువంటి మంచి ఆధిక్యాన్ని పొందింది."

ప్రాంతీయ గ్రామీణ బాంకులు వాటికి నిర్ణయించిన లక్ష్యాలను సాధించడంలో సాధారణంగా వాటి ఆచరణ మెచ్చుకోదగ్గదని యీ కమిటీ అభిప్రాయపడింది.

దంత్వాల కమిటీ పరిశీలనను మరియు సూచనలను యీ క్రింద యివ్వబడినాయి.

1. ప్రాంతీయ గ్రామీణ బాంకులు వాటి వ్యవస్థ మరియు విధులలో కొన్ని మార్పులు చేసినట్లయితే మొత్తం గ్రామీణ పరపతి స్వరూపంలో అత్యంత ఉపయుక్తమైనవిగా విరాజిల్లుతుంది. గ్రామీణ పరపతి స్వరూపంలో అంతర్భాగంగా లేదా సమగ్ర భాగంగా ప్రాంతీయ గ్రామీణ బాంకులు వుంటూ గ్రామీణ ప్రాంతాలకు చేసే పరపతి నాణ్యతలోనూ మరియు పరిమాణంలోనూ గణనీయమైన అభివృద్ధిని సాధించాలి.

2) ఈ కమిటీ కొన్ని ఎంపిక చేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను ప్రాంతీయ గ్రామీణ బాంకులుగా మార్పు చేసే ప్రతి పాదనకు విముఖత చూపింది. సమర్ధవంతంగా గ్రామీణ పరపతిని అందించాలని యీ కమిటీ సిఫార్సు చేసింది.

3). మాధ్యమిక స్థాయిలో ప్రాంతీయ గ్రామీణ బాంకులు పనిచేయాలి. గ్రామీణ రంగంలో వున్న 'పరపతి తారతమ్యాలను' చిత్తశుద్ధితో పూరించాలి.

4) కార్యకలాపాల తక్కువ వ్యయం, నిరాడంబరత, తక్కువ సంక్షిప్త చరిత్ర, నిర్వహణలో స్థానికులు పాల్గొనుట మరియు వారి క్లైయింట్స్ మరియు గ్రామీణ అభివృద్ధి అధికారులతో వుండే దగ్గర సంబంధం మొదలైన వాటి వలన గ్రామీణ పరపతిని సర్వరా చేయడంలో గ్రామ ప్రాంతాలలో వున్న వాణిజ్య బాంకుల శాఖలకంటే ప్రాంతీయ గ్రామీణబాంకుల శాఖలకంటే ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఎంతో మెరుగైనవి. కాబట్టి ప్రాంతీయ గ్రామీణ బాంకుల ద్వారా పరపతి అవసరాలను తీర్చడానికి వాణిజ్య బాంకులు ముందుకు రావాలని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.

5) ప్రాంతీయ గ్రామీణ బాంకుల కార్యకలాపాల పరిధిని ఒక్క జిల్లాకే పరిమితం చేయాలి.

6) ప్రాంతీయ గ్రామీణ బాంకుల వాటా మూలధనంలో యీ దిగువ చూపిన విధంగా

1) వ్యవస్థాపక బాంకు : 40 శాతం

2) భారతీయ రిజర్వు బాంకు : 25 శాతం

3) రాష్ట్ర ప్రభుత్వం : 15 శాతం

4) ప్రాంతీయులు పాల్గొనుట : 20 శాతం

7) ప్రాంతీయ గ్రామీణ బాంకులు అవి కార్యకలాపాలు చేసే ప్రాంతాలలో అన్ని రకాలైన బాంకింగ్ సేవలను అందించాలి.

8) ప్రాంతీయ గ్రామీణ బాంకులు పరపతిని అందజేస్తున్నపుడుఅనుసరించాల్సిన విధానాన్ని సరళం చేయాలి.

9) క్రమబద్ధమైన ద్రవ్య మార్కెటులోవున్న అన్ని ఆర్థిక సహాయ సంస్థలు ఒకే రకమైన వడ్డీరేటు విధానాన్ని అమలుచేసేలా భారతీయ రిజర్వు బాంకు చర్యలు తీసుకోవలెను.

10) ప్రాంతీయ గ్రామీణ బాంకులు అవసరమైనంత సాంకేతిక సిబ్బందిని నియమించాలి.

11) ప్రాంతీయ గ్రామీణ బాంకుల సిబ్బందికి వ్యవస్థాపక బాంకులు శిక్షణ యివ్వాలి.

## 17.15 సారాంశము

ప్రాంతీయ గ్రామీణ బాంకులు మనదేశంలో అక్టోబరు 2, 1975 నుండి పనిచేయడం ప్రారంభించాయి. వ్యవసాయ మరియు ప్రాంతీయ అభివృద్ధికి అవసరమైన వ్యవస్థాపక సహాయ మూలాలలో వున్న తేడాలను పూరించడానికి 20 సూత్రాల ఆర్థిక పథకం క్రింద వీటిని ప్రారంభించినారు. ఈ బాంకులు ముఖ్యోద్దేశమేమనగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న బలహీన వర్గాలైన చిన్న రైతులు, ఉపాంత రైతులు, వ్యవసాయ మరియు యితర కూలీలు, గ్రామీణ చేతి పనివారు మరియు యితర పేదలకు ఉత్పాదిక మరియు అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఋణాలను అందజేయడం ఈ గ్రామీణ బాంకుల కార్యకలాపాలు సాధారణంగా ఒక్క జిల్లాకు మరియు కొన్ని సార్లు రెండు జిల్లాలకు పరిమితం చేయబడ్డాయి. (నాగార్జున గ్రామీణ బాంకు రెండు జిల్లాలకు అనగా ఖమ్మం మరియు నల్గొండ జిల్లాలకు తన కార్యకలాపాలను విస్తరించింది). స్థానిక అవసరాలను తెల్సుకునే స్థానికులనే ఉద్యోగులు / సిబ్బందిగా తీసుకొని తమ శాఖలను జిల్లా అంతటా విస్తరింపచేసాయి. ఈ బాంకులు గ్రామీణ బలహీన వర్గాల వారి పరపతి అవసరాలను తీర్చడానికి తోడ్పడతాయని భావించవచ్చు. సహకార మరియు వాణిజ్య బాంకుల ఉమ్మడి ప్రయోజనాలను జోడిస్తూ, వాటి ప్రయోజనాలను తొలగించడానికి ప్రయత్నం చేస్తూ గ్రామీణ బాంకులు గ్రామీణ రంగానికి యితోధికంగా సేవ చేస్తున్నాయి. సహకార సంఘాల మరియు వాణిజ్య బాంకుల వ్యవస్థీకృతమైన సామర్థ్యం మరియు ఆర్థిక పటిష్టతల ఆధారంగా యీ గ్రామీణ బాంకులు అవతరించాయి. చివరగా గ్రామీణ బాంకులు కొన్ని పరిమితులు మరియు లోపాలతో సతమతమవుతున్నప్పటికీ, అనేక జిల్లాలలో వాటి శాఖలను విస్తరింప జేసి గ్రామీణ పేదరికానికి ఎనలేని సేవ చేస్తున్నాయి.

రచన : కే. సతీష్ రెడ్డి

## 17.16 సిఫార్సు చేసిన పుస్తకాలు.


| | | | |
|---|---|---|---|
| 1. | D.M. Mithani | : | కరెన్సీ మరియు బాంకింగ్ |
| | (డి.యం. మిథాని) | : | (Currency and Banking) |

2. (K.P.M. Sundaram : ద్రవ్యం, బాంకింగ్ మరియు
(కె.పి.యం. సుందరం) : అంతర్జాతీయ వ్యాపారం.
(Money, Banking and International Trade)

3. A.B.N. Kulkarni and A.B.Kalkundikar : ద్రవ్యం, బాంకింగ్ వర్తకం మరియు ఫైనాన్స్.
(ఎ.బి.ఎన్.కులకర్ణి మరియు ఎ.బి. కల్‌కుందీకర్): (Money, Banking, Trade and Finance)

## 17.17. మాదిరి పరీక్షా పశ్నలు

**I.** క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి సుమారు 30 పంక్తుల్లో సమాధానం వ్రాయండి.

1. ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఆశయాలనుమరియు పనితీరును తెలుపండి.
2. గ్రామీణ ప్రాంతాల్లో యితర ఆర్థిక సహాయ సంస్థల కంటే ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఏ విధంగా మెరుగైనవో వివరించుము.
3. ప్రాంతీయ గ్రామీణ బాంకులు స్థాపించిన నాటి నుండి వాటి ప్రగతిని సమీక్షించండి.
4. ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఎదుర్కొనే ముఖ్య సమస్యలేవి?
5. ప్రాంతీయ గ్రామీణ బాంకుల పని తీరును పునర్వ్యవస్థీకరణకు మరియు మెరుగు పరచడానికి నీచ్చే సలహాలేవి?
6. దంత్వాల కమిటీ యొక్క ముఖ్య పరిశీలనను మరియు సూచనలను వివరించండి.

**II.** క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి సుమారు 15 పంక్తులలో సమాధానం వ్రాయండి.

1. నర్సింహం కమిటీ చేసిన సిఫార్సులేవి?
2. ప్రాంతీయ గ్రామీణ బాంకుల విధులేవి?
3. ప్రాంతీయ గ్రామీణ బాంకులకు మరియు వాణిజ్య బాంకులకు గల తేడాలేవి?
4. ప్రాంతీయ గ్రామీణ బాంకుల లక్షణాలేవి?
5. ప్రాంతీయ గ్రామీణ బాంకుల విషయంలో 'గడువు మీరిన ఋణాలు' అనే సమస్య గురించి వివరించండి.
6. ప్రాంతీయ గ్రామీణ బాంకుల పరపతి విధానమును గూర్చి వ్రాయుము.
7. 20 సూత్రాల ఆర్థిక పథకాన్ని ప్రాంతీయ గ్రామీణ బాంకులు ఏ విధంగా అమలు చేస్తున్నాయి?
8. జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బాంకు ప్రాంతీయ గ్రామీణ బాంకులకు చేసిన సహాయాన్ని గూర్చి తెల్పుము.

●●●

# భాగం – 18 : భారతీయ రిజర్వ్‌బాంకు – వ్యవసాయ విత్త విధానం, సంస్థలు

## విషయ క్రమం


18.0 లక్ష్యాలు, ఉద్దేశాలు
18.1 పరిచయం
18.2 రిజర్వ్‌బాంకు – వ్యవసాయ విత్తం
    18.2.1 1954 కు పూర్వం రిజర్వ్ బాంకు పాత్ర
    18.2.2 1954 తర్వాత రిజర్వ్ బాంకు పాత్ర
    18.2.3 రిజర్వ్ బాంకు – స్వల్పకాలిక పరపతి
    18.2.4 రిజర్వ్‌బాంకు – మధ్యకాలిక పరపతి
    18.2.5 రిజర్వ్‌బాంకు – దీర్ఘకాలిక పరపతి
    18.2.6 రిజర్వ్‌బాంకు – బలహీన వర్గాలకు సహాయం
18.3 రిజర్వ్‌బాంకు – ఇతర సంస్థలు
    18.3.1 రిజర్వ్‌బాంకు – భారతీయ స్టేట్ బాంకు
    18.3.2 రిజర్వ్‌బాంకు – వాణిజ్య బాంకులు
    18.3.3 రిజర్వ్‌బాంకు – ప్రాంతీయ గ్రామీణబాంకులు
    18.3.4 రిజర్వ్‌బాంకు – జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బాంకు (NABARD)
18.4 ముగింపు
18.5 సంప్రదింపు గ్రంథాలు
18.6 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 18.0 లక్ష్యం

వ్యవసాయ విత్తాన్ని సమకూర్చడంలో భారతీయ రిజర్వ్‌బాంకు, వివిధ సంస్థలు నిర్వహించిన పాత్రను సమీక్షించడం. ఈ పాఠాన్ని చదివిన తర్వాత మీరు :

- వ్యవసాయ విత్త సౌకర్యాలను కల్పించడంలో రిజర్వ్‌బాంకు పాత్రను విశ్లేషించగలరు,
- సమగ్ర గ్రామీణ పరపతి విధానాన్ని తెలుపగలరు,
- విత్త సౌకర్యాలలో గల రకాలను గుర్తించగలరు, మరియు
- స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా, వాణిజ్యబాంకులు, ప్రాంతీయ గ్రామీణ బాంకులు మరియు నాబార్డ్ సంస్థలు వ్యవసాయాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించగలరు.

## 18.1 పరిచయం

ఉత్పత్తి కార్య కలాపాలన్నింటికి ద్రవ్య ఆవశ్యకత ఉంది. భారతదేశములో వ్యవసాయ రంగం వెనుకబడి ఉండటానికి చాలినంతగా ద్రవ్యవనరులు లభించకపోవడమే అని చెప్పక తప్పదు. ద్రవ్య కొరత వల్ల



BRAOU

వ్యవసాయదారులు నూతన వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టలేకపోతున్నారు. ప్రస్తుతమున్న సంస్థలు వ్యవసాయాభివృద్ధికి కావలసినంత మేరకు పరపతి సమకూర్చలేకపోతున్నాయి. ఇందువల్లనే భారతీయ రిజర్వు బాంకు వ్యవసాయపరపతి రుణాలను సమకూర్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతున్నది.

## 18.2 భారతీయ రిజర్వుబాంక్ ప్రాముఖ్యత – 1954 పూర్వం

1935 సంవత్సరంలో భారతీయ రిజర్వుబాంక్ నెలకొల్పినప్పటినుండి వ్యవసాయానికి పరపతి సౌకర్యాలు కల్గించడంలోను సహకార సంస్థ రంగాన్ని పటిష్టపరచడంలోను కృషి సాగిస్తూనే వస్తున్నది. ఇందుకు రిజర్వుబాంక్‌లో భాగంగా వ్యవసాయ పరపతి విభాగాన్ని ప్రారంభించినది. ఈ విధాన ప్రధాన విధులు క్రింది విధంగా ఉంటాయి.

(ఎ). వ్యవసాయ పరపతికి సంబంధించిన అన్ని సమస్యలను అధ్యయనం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రీయ సహకార బాంకులు, ఇతర సంస్థలతో సంప్రదింపులు జరపడానికి లభ్యమయ్యేటట్లు నిపుణులైన ఉద్యోగులను నియమించడం.

(బి). వ్యవసాయపరపతి విషయంలో బాంక్ కార్యకలాపాలను వ్యవసాయ పరపతి సప్లయిలో నిమఘ్నమైన రాష్ట్రీయ సహకార బాంకులు, ఇతర సంస్థలతో సమన్వయపరచడం.

1949 వరకు అంటే రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా జాతీయమైనప్పటి వరకు గ్రామీణ విత్తంలో రిజర్వుబాంక్ పాత్ర చాల అప్రాధనమైంది. 1949-50 సంవత్సరంలో సహకార బాంకులు రిజర్వు బాంక్ నుండి రూ.2.71 కోట్లను మాత్రమే అప్పుతీసుకొన్నాయి. ఇందుకు గల కారణాలు రీడిస్కౌంటుకు అర్హమైన మంచి బిల్లులు లేకపోవడం, సహకారరంగంలో అప్పటిలో రెండు రాష్ట్రసహకార బాంకులు మాత్రమే (మహారాష్ట్ర మరియు తమిళనాడు) ఉన్నాయి.

### 18.2.2 భారతీయ రిజర్వుబాంక్ ప్రాముఖ్యత (1954 తర్వాత) సమగ్ర గ్రామీణ పరపతి పథకము

1954 సంవత్సరంలో అఖిల భారత గ్రామీణ పరపతి సర్వే కమిటీ రిపోర్టు వెలువరించిన నాటినుండి, రిజర్వు బాంకు కార్యకలాపాలు విస్తరించబడ్డాయి. ఈ కమిటి సమగ్ర గ్రామీణ పరపతి పథకాన్ని ప్రవేశపెట్టడానికి సిఫారసు చేసింది. ఈ పథకంలోమూడుప్రధాన అంశాలు ఉన్నాయి. (1) అన్ని స్థాయిలలో రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములుగా ఉండటం (2) పరపతి - ఇతర ఆర్థిక కార్యకలాపాలు (ప్రాసెసింగ్, మార్కెటింగ్, మొ॥) మధ్య సంపూర్ణ సమన్వయం సాధించడం. (3) గ్రామీణ అవసరాలకు బాధ్యత వహించే, శిక్షణ పొందిన సమర్థవంతమైన సిబ్బంది నియామకం.

రాష్ట్ర ప్రభుత్వం సహకార ఉద్యమంలో భాగస్వామిగా ఉండి పరపతి సౌకర్యాలతోబాటు, ఇతర ఉత్పత్తి కార్యకలాపాలను అభివృద్ధి పరచుటకు కృషి జరగాలని ఆశించడమైనది. సహకార రంగంలో పరపతితో బాటు రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, మార్కెటింగ్ మొదలైన అవసరాలుతీర్చేటందుకై బహుళార్ధ సంస్థలుగా ప్రాథమిక సహకార సంస్థలు నెలకొల్పబడాలి. ప్రభుత్వం గ్రామీణ పరపతి సర్వే కమిటీ రిపోర్టులోని అంశాలను ప్రవేశపెట్టుటకై తగు చర్యలు తీసుకొన్నది. భారతీయ స్టేట్ బాంక్‌కు సహకార రంగసంస్థలను అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదిగా రిజర్వుబాంకు ఆదేశాలివ్వబడ్డాయి. సహకార రంగంలో మార్కెటింగ్, ప్రాసెసింగ్ కార్యకలాపాలకుసంస్థలు నెలకొల్పినారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వలకు 1956 లో వేర్ హౌస్ బోర్డ్‌ను, 1957 లో కేంద్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లు నెలకొల్పబడ్డాయి.

రెండు ప్రత్యేక నిధులను సృష్టించమని రిజర్వు బాంక్‌ను కోరడం జరిగింది. మొదటిదాన్ని జాతీయ వ్యవసాయ పరపతి (దీర్ఘకాలిక కార్యకలాపాల) నిధి' అంటారు. దీన్ని రూ.5 కోట్ల ప్రారంభపు పునరావర్తి కాని

పంచుకోవడానికి అనువుగా రుణాలను మంజూరు చేయడం జరుగుతుంది. రెండోనిధిని జాతీయ వ్యవసాయ (స్థిరీకరణ) నిధి అంటారు. ఇందులో రాష్ట్ర సహకార బాంకులకు మధ్య కాలిక రుణాల మంజూరు కోసం వార్షికంగా రూ. 1 కోటిని కేటాయించడం జరిగింది.

## 18.2.3 రిజర్వుబాంక్ – స్వల్పకాలపరపతి

స్వల్పకాలిక వ్యవసాయ కార్యకలాపాలకు, పంట మార్కెటింగ్‌కు బాంకు రేటుకంటె 2 శాతం తక్కువగా విత్తాన్ని సమకూర్చే నిమిత్తం రిజర్వుబాంక్, రాష్ట్ర సహకార బాంక్‌లకు నిధులను మంజూరు చేస్తుంది. 1950-51 లో రిజర్వు బాంక్ రూ.7.6 కోట్ల స్వల్ప కాలిక పరపతిని మాత్రమే మంజూరు చేసింది. అయితే1981-82 నాటికి ఈ పరపతి రూ.1090 కోట్లకు పెరిగింది. ఈ పరపతి బాంకు రేటుకంటే 3 శాతం తక్కువగా సమకూర్చింది. ఇంతేగాక రిజర్వుబాంకు సహకార చక్కెర ఫ్యాక్టరీలు, అపెక్స్ మార్కెటింగ్ సొసైటీల నిర్వహణకు చరమూలధనాన్ని సమకూర్చుతుంది.

## 18.2.4 రిజర్వుబాంక్ – మధ్యకాలిక పరపతి

ఈ రుణాలను 3 నుంచి 5 సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతుంది. భూమిని ఫలయోగ్యం చేయడం, చిన్నతరహా నీటి పారుదల పనుల నిర్మాణం యంత్రాలు, పశుగణం కొనుగోలు మొదలైన ప్రయోజనాలకు వినియోగించుకోవచ్చు. 1954-55 లో రిజర్వు బాంక్ మంజూరు చేసిన మధ్య కాలిక పరపతి పరిమాణం రూ.27 లక్షలు మాత్రమే. అయితే ఇది 1981-82 లో రూ.110 కోట్లకు పెరిగింది. రైతుల చక్కెర ఫ్యాక్టరీలలో వాటాలు కొనడానికి దుర్భిక్ష ప్రాంతాల్లో స్వల్పకాలిక రుణాలను మధ్యకాలిక రుణాలలోకి మార్చుకొవడానికి కూడ రిజర్వుబాంకు మధ్యకాలిక రుణాలనిస్తుంది.

## 18.2.5 రిజర్వు బాంక్ – దీర్ఘకాలపరపతి.

దీర్ఘకాలిక పరపతి విషయంలో రిజర్వుబాంక్ క్రింది కార్యకలాపాలు నిర్వహిస్తుంది. (ఎ). కేంద్రభూమి అభివృద్ధి బాంకుల డిబెంచర్లకు చందా కడుతుంది. (బి). వ్యవసాయ పరోక్ష ధన సహాయక కార్పొరేషన్‌కు దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. (సి). రాష్ట్ర ప్రభుత్వాలు, సహకార పరపతి సంస్థల వాటా మూలధనానికి చందా కట్టడానికనువుగా వాటికి రుణాలను మంజూరు చేస్తుంది. కేంద్ర భూమి అభివృద్ధి బాంకు డిబెంచర్ల విషయంలో డిబెంచర్ల మొత్తం విలువలో 20 శాతం లేదా ప్రజల చందాలో ఏర్పడిన కొరత ఈ రెండింటిలో పది తక్కువైతే ఆ విలువ మేరకు చందా ఇవ్వడానికి రిజర్వుబాంక్ పూచి ఇస్తుంది. సాధారణంగా రిజర్వు బాంకు 12 సంవత్సరాల కాలపరిమితి గల రుణాలను మంజూరు చేస్తుంది. ఈ రుణాలు 1956 లోస్థాపించిన జాతీయ వ్యవసాయ పరపతి (దీర్ఘకాలికాలిక కార్యకలాపాలు) నిధి నుండి 1981-82 నాటికి మంజూరు చేసిన పరపతి రూ. 212 కోట్లు ఉంది.

## 18.2.6 రిజర్వుబాంకు – బలహీన వర్గాలకు సహాయం.

రిజర్వు బాంక్ వ్యవసాయ రంగానికి పరపతి సౌకర్యాలను కల్గించడంతోబాటు, బడుగు వర్గాల గ్రామీణ ప్రజల ఉన్నతికై కూడ కృషిసల్పుతున్నది. రిజర్వుబాంకు నిధులు ప్రాంతీయ వ్యత్యాసాలను తగ్గించేటందులకు కూడ తోడ్పడుతున్నవి. ఉదా : కేంద్ర సహకార బాంకుల డిమాండు డిపాజిట్లపై 60 శాతం వరకు రుణాలు మించివున్నా, అవి సన్నకారు రైతుల అభివృద్ధి సహాయసంస్థ (SFDA) ప్రాంతాలలో ఉంటె, రిజర్వుబాంకు ఆర్థిక సహాయం పొందే వీలు కల్పించింది. SFDA ప్రాంతాల రైతులు పశుగణాలను కొనేటందుకు రుణాలను మంజూరు చేస్తున్నది. భూమిని తనఖా పెట్టకుండా వ్యవసాయాభివృద్ధికి పనికివచ్చే యంత్రాల కొనుగోలు నిమిత్తమై ఐదు సంవత్సరాల కాలపరిమితి గల మధ్య కాలిక రుణాలను ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థల ద్వార లభింపచేస్తున్నది. దుర్భిక్ష ప్రాంతాల రైతులకు రుణాలను తిరిగి చెల్లించే నిమిత్తం పొందుపరచిన నియమావళిని సులభతరం చేసింది. సంతులిత ప్రాంతీయాభివృద్ధి లక్ష్యంతో, రిజర్వుబాంకు ఏ రాష్ట్రాలలో

BRAOU

హెక్టారుకు పొందే రుణాల మొత్తం తక్కువగా ఉంటె ఆయా రాష్ట్రాలకు నిధులను మంజూరు చేయడానికి ఏర్పాట్లు చేసింది.

## 18.3 రిజర్వుబాంకు – ఇతర సంస్థలు.

### 18.3.1 రిజర్వుబాంకు – భారతీయ స్టేట్ బాంక్

ప్రభుత్వము డిశంబర్ 20, 1954న ఇంపీరియల్ బాంక్‌ను జాతీయం చేయాలనే నిర్ణయం తీసుకొన్నది. అయితే జూలై 1, 1955న ప్రభుత్వం భారతీయ స్టేట్ బాంక్‌నుదాని స్థానే నెలకొల్పింది. ఈ స్టేట్ బాంక్ కార్యకలాపాలుఎల్లా ఉండాలనే విషయానికి సంబంధించి గ్రామీణ బాంకింగ్ విచారణ కమిటి కొన్ని సూచనలు చేసింది. ఈ బాంకు వ్యవసాయ విత్తం మరియు తదితర వ్యవసాయ కార్యకలాపాలనుప్రోత్సహించేదిగా ఉండాలని ఆదేశించడమైనది. ఈ బాంక్ కార్యకలాపాలు క్రింది విధంగా ఉంటాయి.

1. సాధారణ విధులు :- రాష్ట్ర మరియు కేంద్ర సహకార బాంక్‌లకు చెల్లింపు సౌకర్యాలు సులభతరం చేసింది.

2. సహకార బాంకులకు రుణాలు :- స్టేట్ బాంక్ స్వల్పకాల రుణాలను అడ్వాన్సు వడ్డీరేటుకన్నా 1/2% తక్కువగా ఉండేటట్లు ప్రభుత్వ సెక్యూరిటీల పూచితో ఇవ్వబడతాయి.

3. భూమి అభివృద్ధి బాంకులకు సహకారము :- కేంద్రభూమి అభివృద్ధి బాంక్‌చే జారి చేయబడే డిబెంచర్లకు స్టేట్ బాంక్ చందా ద్రవ్యం సమకూర్చుతుంది. తాత్కాలిక రుణ సౌకర్యాలను ప్రభుత్వ పూచిపై కూడ చెల్లించే ఏర్పాటుగలదు.

4. వ్యవసాయ దారులు, వృత్తులవారి రుణ అవసరాల నిమిత్తం గ్రామాలను ఎంపిక చేసి దత్తత గావించే పథకాన్ని స్టేట్ బాంక్ అమలు చేస్తున్నది.

5. వ్యవసాయాభివృద్ధి బాంక్‌లను ప్రత్యేకంగా ఏర్పరచి వ్యవసాయ అవసరాలకు రుణాను అందచేయడంలో స్టేట్ బాంక్ విశేష కృషి చేస్తున్నది.

రిజర్వుబాంక్ ప్రత్యక్షంగా వ్యవసాయ దారుల అవసరాలు తీర్చలేనందున స్టేట్‌బాంక్ శాఖలను విస్తరింపచేసి ప్రభుత్వం మరియు రిజర్వుబాంక్ ఆమోదించిన పథకాలను ప్రవేశపెడుతున్నది.

BRAOU

### 18.3.2 రిజర్వు బాంక్ – వాణిజ్య బాంకులు

డిశంబర్ 1970 లో రిజర్వు బాంక్ తన పరపతి ప్రణాళికా విభాగంచే రూపొందిన బాంకింగ్ సూత్రాలను అన్ని వాణిజ్య బాంకులు ఆచరించాల్సినదిగా కోరడమైనది. 1987 లో అన్ని వాణిజ్య బాంకులనుంచి వ్యవసాయ పరపతికి లభించిన పరపతి ద్రవ్యం రూ.10666 కోట్లకు చేరుకొన్నది. ఈ పరపతి మొత్తం పరపతిలో 19 శాతం ఉంటుంది. గ్రామాలలో బాంకు శాఖలను విస్తరింపచేసి, డిపాజిట్ మొత్తాలను అధికంగా సేకరించి, ఇంకా పరపతి ద్రవ్య శాతాన్ని ఎక్కువ చేయవలసి ఉన్నది. వ్యవసాయ వస్తువుల మార్కెటింగ్ చేయడానికి బాంక్ రుణాలు అధికంగా కావలసి ఉన్నది.

ఇంతేగాక కొన్ని వాణిజ్య బాంకులు ప్రాంతీయ గ్రామీణ బాంకుల ఏర్పాటుకు దోహదం చేస్తున్నాయి. 1988 లోఈ ప్రాంతీయ బాంకు 13500 పైగా ఉన్నాయి. వ్యవసాయ విత్తం సమకూర్చడానికి ప్రాంతాల అభివృద్ధి పథకాలు (Area Development approach) రూపొందించారు.

### 18.3.3. రిజర్వు బాంకు – ప్రాంతీయ గ్రామీణ బాంకులు

గ్రామీణ రంగ వివిధ రకాల పరపతి అవసరాలను తీర్చడానికి ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపన ఆవశ్యకతను రిజర్వు బాంక్ గుర్తించింది. సహకార రంగ సంస్థలు ఏ ప్రాంతాలలో విస్తరించబడలేదో, అక్కడ ప్రాంతీయ గ్రామీణ బాంకుల స్థాపన జరగాలని భావించడమైనది.

ఈ ప్రాంతీయ గ్రామీణ బాంకులు బడుగువర్గాల ప్రజల పరపతి అవసరాల కనుగుణంగా సహాయ సహకారాలను అందించడమే ధ్యేయంగా కల్గి ఉంటాయి. రిజర్వుబాంక్‌చే ఏర్పరిచిన స్టీల్ కమిటి సలహాలను పాటించడం జరుగుతున్నది. నూతన 20 అంశాల కార్యక్రమంలో భాగంగా, గుర్తించబడిన లబ్దిదారులకు ఈ బాంకులు పరపతి సౌకర్యాలను కలుగజేసింది. షెడ్యూల్డ్ కులాలు, జాతులు సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఈ సంస్థ ద్వార పరపతి సౌకర్యాలు పొందవచ్చు.

## 18.3.4 రిజర్వుబాంక్ – జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బాంక్ - NABARD

1979 లో రిజర్వు బాంక్ శివరామన్ కమిటి నియమించి, జాతీయ స్థాయిలో వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధికి సమగ్రంగా పరపతి సౌకర్యాలను లభ్యం చేయడానికి సలహాలనివ్వమని కోరింది. ఈ కమిటీ ప్రతిపాదించిన విధంగా జాతీయస్థాయిలో జాతీయ వ్యవసాయ మరియుగ్రామీణ అభివృద్ధి బాంకును జూలై 1982 లో నెలకొల్పడం జరిగింది. దీని ప్రధాన కేంద్రం బొంబాయిలో ఉంటూ, 16 ప్రాంతీయ బాంకులను వివిధ రాష్ట్రాలలో నెలకొల్పడమైనది. ఇదివరలో నెలకొల్పబడ్డ వ్యవసాయ అభివృద్ధి - విత్త పరోక్ష సహాయ సంస్థను, రిజర్వుబాంకులో గల పరపతి విభాగము మరియు గ్రామీణ ప్రణాళికా పరపతి విభాగాలను ఈ జాతీయ బాంకులో విలీనం చేయడమైనది. సహకార సంస్థల, వాణిజ్య బాంకులు, ప్రాంతీయ గ్రామీణ బాంకుల పనితీరును సమీక్షించడానికి, వాటి అభివృద్ధికి ఈ బాంకు తోడ్పడుతుంది.

ఈ సంస్థ స్వంత ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంతో బాటు రిజర్వుబాంకు నుండి, ప్రపంచబాంకు నుండి ద్రవ్య మార్కెట్ నుండి, రుణాలను పొందేవీలుంది. ఇంతేగాక వ్యవసాయేతర రంగాలకు ఉదా:- చేతివృత్తులు చేనేత వృత్తి, గ్రామీణ పరిశ్రమలు, మొ॥ ప్రోత్సహిస్తుంది. వ్యవసాయము, గ్రామీణ పరిశ్రమల పరిశోధన మరియు అభివృద్ధికి పథకాలను రూపొందిస్తు వివిధ రకాలైన అవసరాలను తీర్చే సంస్థగా రూపొందించబడ్డది.

---

## 18.4. ముగింపు

---

గ్రామీణ అభివృద్ధి విత్తాన్ని లభింపచేయడంలో రిజర్వు బాంక్ విశేష కృషిని సాగిస్తున్నది. వివిధ ద్రవ్య సంస్థలను ఏర్పరచి నిర్మాణాత్మక అభివృద్ధి పథంలో భాగస్వాములుగా చేయడంలో రిజర్వు బాంకు తోడ్పడుతుంది. ఇంతేగాక, బడుగువర్గాల ప్రజల అభ్యున్నతికై కూడ పరపతి సమకూర్చుతున్నది.

అయితే సహకార సంస్థలు అధికంగా రిజర్వు బాంకుపై ఆధారపడవలసి ఉంటున్నది. ఉదా :- రిజర్వుబాంకు నిదుల నుండి 10 శాతం సహకార బాంకుల పరపతి అవసరాలకు వినియోగించడం జరుగుతున్నది. కొన్ని రాష్ట్రాల విషయంలో 90 శాతం నిధులను కూడ సహకార సంస్థలకు సమకూర్చడమవుతున్నది. ఇందుకు సహకార సంస్థలు గ్రామ ప్రాంతాల నుండి అధిక మొత్తంలో డిపాజిట్లను సేకరించే ఉద్యమం చేపట్టవలసి ఉంటుంది.

రిజర్వుబాంక్‌కు తన పరిధిలో గ్రామీణరంగ అభివృద్ధికి చేయవలసినంత కృషి చేస్తున్నదనడంలో ఎట్టి సందేహం లేదు.

రచన : డా॥ కే. ప్రసాద్‌రావు

| | | |
|---|---|---|
| మూలధనం | : | సంపదను మరింతగా ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడే సంపద |
| మూలధన మార్కెట్ | : | మధ్య కాలిక, దీర్ఘ కాలిక ఋణాలు లభించే మార్కెట్ |
| పిలుపు ద్రవ్యం మార్కెట్ | : | అతి అల్పకాలిక ఋణం లభించే మార్కెట్ |
| నగదు-రిజర్వ్ నిష్పత్తి | : | కేంద్రబాంకులో రిజర్వ్‌గా వాణిజ్య బాంకులు ఉంచే డిపాజిట్‌లు |
| కేంద్రబాంకు | : | దేశంలోని కరెన్సీ పరిమాణాన్ని, పరపతి పరమాణాన్ని నియంత్రించే బాంకు |
| సులభ ద్రవ్యం | : | తక్కువ వడ్డీ రేటుకు అందించే పరపతి ద్రవ్యం |
| దుర్లభ ద్రవ్యం | : | బాంకు రేటును, ఇతర వడ్డీరేట్లను అత్యున్నతస్థాయిలో ఉంచడానికి కేంద్రబాంకు అనుసరించే విధానం |
| హుండీ | : | దేశీయమైన వినిమయ బిల్లు |
| ద్రవ్యం | : | విలువలు ముద్రించిన లోహపు నాణాలు, కరెన్సీ నోట్లు |
| సెక్యూరిటీలు | : | అప్పు తీర్చడానికి మరే ఇతర లావాదేవీల హామీలకు గాను తాకట్టుపెట్టే విలువైన వస్తువులు |
| స్వీకృత గృహాలు | : | దేశీయ విదేశీయ వ్యాపార బిల్లులను స్వీకరించే విదేశీ సంస్థలు వాటికి ఆ బిల్లులను జారీచేసిన వారి ఆర్థిక పరిస్థితి విషయంలో సరియైన అవగాహన ఉంటుంది. |
| ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు | : | ఒక నిర్దిష్టకాలం తరువాత తిరిగి చెల్లించాల్సిన డిపాజిట్‌లు |
| సమూహ బాంకింగ్ | : | ఒక సమాఖ్య, లేదా ట్రస్టు, కార్పోరేషన్‌ల ప్రత్యక్ష లేదా పరోక్ష నియంత్రణలో పని చేస్తున్న రెండూ అంతకు మించిన బాంకింగ్ వ్యవస్థలున్న వ్యవస్థ |
| చట్టబద్ధ ద్రవ్యం | : | చెల్లింపుల సందర్భంలో ఇచ్చిన ద్రవ్యాన్ని తప్పని సరిగా స్వీకరించాల్సిన ద్రవ్యం |
| మిశ్రమ బాంకింగ్ | : | వర్తక వ్యాపారాలకు, పరిశ్రమలకు దీర్ఘకాలిక, అల్పకాలిక ఋణాలను అందించే వ్యవస్థ |
| నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ | : | నగదుకు మార్చుకోవడానికి వీలున్న, నగదుకు బదులుగా ఇవ్వడానికి వీలున్న పత్రం. |
| ఓవర్‌డ్రాఫ్ట్. | : | బాంకు అకౌంట్‌కు మించిన ఉపసంహరణలు |
| యూనిట్ బాంకింగ్ | : | ఏ శాఖలు లేకుండ ఒక బాంకు స్వతంత్ర ప్రతిపత్తి గల బాంకుగా వ్యవహరించే వ్యవస్థ |
| ద్రవ్యం విలువ | : | ద్రవ్యం కొనుగోలు శక్తి |
| సువర్ణ ప్రమాణం | : | దేశంలో ఉన్న ప్రతి ద్రవ్య యూనిట్ విలువను, బంగారంలో దాని విలువను నిర్ణయించే ద్రవ్యవిధానం |
| స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం | : | వాణిజ్య, పరిశ్రమలో ప్రభుత్వ జోక్యం అల్పంగా ఉండాలనే సిద్ధాంతం. |
| శ్వేత పత్రం | : | ప్రస్తుత ఆర్థిక లేక సాంఘిక సమస్యలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన అధికార నివేదిక, సాధారణంగా ఇది శాసనాలను చేయడానికి ఆధారంగా వుంటుంది. |

BRAOU

| | | |
|---|---|---|
| తటస్థ ద్రవ్యం | : | ఆర్థిక వ్యవస్థను ఆటంక పరిచే ఎలాంటి అస్థిరమైన విధులను నిర్వహించకుండా ఉండి, కేవలం వినిమయ మాధ్యమంగా, విలువ ప్రమాణంగా పనిచేసే ద్రవ్యం. |
| పబ్లిక్ ఋణాలు | : | వీటిలో జాతీయ ఋణం, స్థానిక ప్రభుత్వ సంస్థలకు యిచ్చిన ఋణాలు, పబ్లిక్ కార్పోరేషన్లకు యిచ్చిన ఋణాలు ఉంటాయి. |
| ట్రెజరీ బిల్లులు | : | ద్రవ్యాన్ని సేకరించడానికి ఒక సాధనంగా ప్రభుత్వం అమ్మే స్వల్పకాలిక సెక్యూరిటీలు |
| సంపూర్ణ ఉద్యోగిత | : | పనిచేయాలనుకునే లేదా చేయగలిగే ప్రతి వానికి ఉద్యోగాన్ని లేదా భృతిని కల్పించే స్థితి, సంపూర్ణ ఉద్యోగితా స్థాయి ఆర్థిక వ్యవస్థలోని వనరులన్నీ ఉపయుక్త మవుతున్నట్లు సూచిస్తుంది. |
| అనుషంగిక సెక్యూరిటీలు | : | ఋణాలను యిచ్చేటప్పుడు ఖాతాదారుల నుండి బాంకు తీసుకొనే సెక్యూరిటీలు |

●●●

BRAOU

# సంప్రదింపు గ్రంథాలు (భాగంలు : 7–18)


| | | |
|---|---|---|
| Sayers R.S. | : | Modern Banking |
| Basu A.K. | : | Fundametals of Banking, Theory & Practice |
| Chandler L.C. | : | The Economics of Money and Banking |
| Crowther | : | An Outline of Money |
| Kent R.P. | : | Money and Banking |
| Bradford F.A. | : | Money and Banking |
| K.Sanyasaiah and | : | Money, Banking, International |
| Dr. A.V. Ranganathachari | : | Trade and Public Finance |
| K.P.M. Sundaram and P.N.Varshney | : | Banking: Theory, Law and Practice |
| Shekar K.C. | : | Banking Theory and Practice |
| De Kock M.H. | : | Central Banking |
| Shah W.A. | : | Theory of Principles of Central Banking |
| R.B.I. | : | Historry of Reserve Bank of India |
| Halm George N. | : | Economics of Money and Banking |
| Wawtrey R.G. | : | The Art of Central Banking |
| Sen S.N. | : | Central Banking in Underdeveloped Money Markets |
| Vera Smith | : | Rationale of Central Banking |
| తెలుగు అకాడమి | : | కరెన్సీ, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకం |
| తెలుగు అకాడమి | : | బాంకింగ్ సూత్రాలు |
| తెలుగు అకాడమి | : | బాంకింగ్ సిద్ధాంతం. |


BRAOU

●●●

# ఖండం – III

## అంతర్జాతీయ వర్తకం

ఇతర దేశాలతో అంతర్జాతీయ వర్తకసంబంధాలను ఏర్పరుచుకోవలసిన ఆవశ్యకతను, అంతర్జాతీయ వర్తక సిద్ధాంతాలను ఈ ఖండంలో చర్చించుకొందాం. దీనితో బాటు, అంతర్జాతీయ వర్తకంలో వాడబడే వివిధ భావనలను --వర్తక శేషం, వ్యాపార చెల్లింపులశేషం, వర్తక నిబంధనలు, మారకపు రేటు, మూల్య హీనీకరణ, మొదలగు భావనలను - విశదీకరించుకొందాం. అంతర్జాతీయ ద్రవ్య సంస్థలను - ప్రపంచబాంకు మరియు అంతర్జాతీయద్రవ్య నిధి (IMF) - తెలుసుకొందాం. చివరిగా భారతదేశం ఎదుర్కొంటున్న విదేశీ వ్యాపార సమస్యలను, వ్యాపార చెల్లింపుల సమస్యలను అవగాహన చేసుకొందాం.

ఈ ఖండంలో చేర్చబడిన ఏడు (7) భాగాలు :


భాగం – 19 : అంతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేక సిద్ధాంతం ఆవశ్యకత

భాగం – 20 : అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాలు

భాగం – 21 : వర్తక నిబంధనలు – వర్తకం వల్ల లాభాలు

భాగం – 22 : విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం

భాగం – 23 : మారకపు రేట్లు

భాగం – 24 : అంతర్జాతీయ ద్రవ్య విధానం

భాగం – 25 : భారతదేశ విదేశీ వర్తకం, చెల్లింపులు


●●●

BRAOU

# భాగం – 19: అంతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేక సిద్ధాంతం ఆవశ్యకత

## విషయ క్రమం

19.0 ఉద్దేశాలు / లక్ష్యాలు
19.1 పరిచయం
19.2 దేశీయ వ్యాపారం - అంతర్జాతీయ వ్యాపారం
19.3 విదేశీ వ్యాపారానికి మూలము
19.4 అంతర్జాతీయ వ్యాపారం వల్ల ప్రయోజనాలు
19.5 అంతర్జాతీయ వ్యాపారంలో లోపాలు
19.6 సారాంశం
19.7 సంప్రదింపు గ్రంథాలు
19.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 19.0 ఉద్దేశాలు

ఈ భాగంలో దేశీయ, అంతర్జాతీయ వ్యాపారంలో గల వివిధ భావనలు మరియు అంతర్జాతీయ వ్యాపారానికి గల మూలం గురించి విశ్లేషించటం జరిగింది. ఈ భాగం చదివిన తరువాత మీరు

- అంతర్జాతీయ వ్యాపారంలోని ప్రాథమిక భావనలను అర్థం చేసుకోగలుగుతారు.
- దేశీయ - అంతర్జాతీయ వ్యాపారంలో గల తేడాలను గుర్తించగలుగుతారు.
- అంతర్జాతీయ వ్యాపారానికి గల మూలాధారం మరియు ఈ వ్యాపారంలోని ప్రయోజనాలను, లోపాలను పరిశీలించగలుగుతారు.

## 19.1 పరిచయం

అంతర్జాతీయ ఆర్థిక కార్యకలాపాలలో విదేశ వ్యాపారము ప్రధానమైనది. సాధారణంగా 'వర్తకం' అంటే ప్రజల మధ్య వస్తువుల యొక్క మార్పిడి అనే అర్థంలో వాడతాం. ఈ వ్యాపారం అనేది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి అంతర్గత లేదా దేశీయ వ్యాపారం, రెండోది విదేశీ లేదా అంతర్జాతీయ వర్తకం. అంతర్గత లేదా దేశీయ వ్యాపారం అంటే దేశంలోని భౌగోళిక సరిహద్దులలో ప్రజల మధ్య జరిగే వ్యాపారం. అంతర్జాతీయ వర్తకమంటే వివిధ దేశాల మధ్య జరిగే వ్యాపారం అని చెప్పవచ్చు. వివిధ దేశాల మధ్య ఉత్పత్తిలో ప్రత్యేకీకరణ అనుకూలతను బట్టి యిది ఏర్పడుతుంది. విదేశీ వ్యాపారం అనేది మధ్య యుగాలనుండి ప్రారంభమైనదని చెప్పవచ్చు. అంతర్జాతీయ వ్యాపారం వల్ల ఒక దేశం తానుగా ఉత్పత్తి చేయలేని వస్తువులను, కొరతగా ఉన్న ముడి పదార్థాలను, ఆహారపు పదార్థాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకోవచ్చు. అంతేగాకుండా ఆ వస్తువులను తానుగా ఉత్పత్తి చేయగలిగినా, అంతకన్న తక్కువ వ్యయంతో యితర దేశాలు ఉత్పత్తి చేసేటట్లయితే వాటిని దిగుమతి చేసుకోవటమే లాభసాటిగా ఉంటుంది.

## 19.2 దేశీయ వ్యాపారం – అంతర్జాతీయ వ్యాపారం

అంతర్జాతీయ వ్యాపారాన్ని గురించి చదివేటప్పుడు మనకు తలెత్తే మొదటి సమస్య అంతర్జాతీయ వ్యాపార కార్యకలాపాలను విశ్లేషించటానికి ఒక ప్రత్యేకమైన సిద్ధాంతం అవసరమా? అనేది. కాబట్టి అంతర్జాతీయంగా



BRAOU

జరిగే వ్యాపారానికి, దేశీయంగా జరిగే వ్యాపారానికి గల తేడాలను చూపించి, అటువంటి ప్రత్యేకమైన సిద్ధాంతం అవసరాన్ని నిర్దిష్టం చేయాల్సి ఉంది. దేశీయంగా జరిగే వ్యాపారానికి, అంతర్జాతీయంగా జరిగే వ్యాపారానికి కొన్ని పోలికలు లేకపోలేదు. ఈ రెండు రకాల వ్యాపారాలలోను వ్యక్తుల మధ్య వస్తు వినిమయం జరుగుతుంది. కాని దేశీయ వ్యాపారంలో వస్తు వినిమయం ఒకే దేశంలో నివసిస్తున్న వ్యక్తుల మధ్య జరుగుతుంది. అదే విదేశీ వ్యాపారంలోనయితే వస్తు మార్పిడి వేరు వేరు దేశాలలో నివసిస్తున్న వ్యక్తుల మధ్య జరుగుతుంది. నిజానికి దేశీయ వ్యాపారానికి, అంతర్జాతీయ వ్యాపారానికి మధ్య గల తేడా వేరు రకాలకు చెందినది కాదు. ఒకే రకంలో వివిధ స్థాయిలకు చెందినది. రెండింటిలోను ప్రాథమిక సూత్రాలు ఒక్కటే. అంతర్జాతీయ వ్యాపారం కూడా దేశీ వర్తకం వలె శ్రమ విభజన వల్ల ఏర్పడింది. దేశీయ వర్తకంలో ప్రజలు తమకు ఏ వస్తువుల ఉత్పత్తి వల్ల తులనాత్మక ప్రయోజనం ఉంటుందో ఆ వస్తువుల ఉత్పత్తిలో ప్రత్యేకీకరణలను సాధిస్తారు. అంతర్జాతీయ వ్యాపారంలోను యిదే విధంగా ఉత్పత్తిలో ప్రత్యేకీకరణ అనేది తులనాత్మకమైన ప్రయోజనం ఉన్న వస్తువులలోనే జరుగుతుంది. ఆచార్య హేబర్లర్ యిదే విషయాన్ని యిలా చెప్పారు. "ఖచ్చితంగా చెప్పాలంటే స్వదేశీ వ్యాపారానికి, అంతర్జాతీయ వ్యాపార సమస్యలకు మధ్య స్పష్టమైన తేడాను చూపించటం చాలా కష్టం. అంత అవసరం కూడా కాదు. అలాగే ఆరోపించబడిన తేడాలను పరిశీలించి చూస్తే అవి కేవలం లాక్షణికమైనవని, సిద్ధాంతపరమైన వైవిధ్యాన్ని చూపే మౌలికమైన వ్యత్యాసాలు కావని తెలుస్తుంది."

దేశీయ, అంతర్జాతీయ వ్యాపారాల మధ్య అనేక తేడాలున్నాయి. ఈ తేడాల ఫలితంగానే అంతర్జాతీయ వ్యాపారానికంటూ ఒక ప్రత్యేకమైన సిద్ధాంతాన్ని రూపొందించాల్సి వచ్చింది. ఈ తేడాల్లో కొన్ని నామమాత్రమైనవి అయినప్పటికి కొన్ని మాత్రం ఆచరణాత్మకమైనవి.

1. ఉత్పత్తి కారకాలయిన శ్రమ, మూలధనం దేశంలో సంపూర్ణమైన గమనశీలాన్ని కలిగి ఉంటాయి. కాని వాటికి వివిధ దేశాల మధ్య సంపూర్ణమైన గమనశీలం ఉండదు పైగా అనేక ఆంక్షలుంటాయి. ఈ ఆంక్షల మూలంగానే అంతర్జాతీయ వ్యాపారానికి ఒక ప్రత్యేకమైన సిద్ధాంతాన్ని రూపొందించాల్సిన అవసరం ఏర్పడింది. రాజకీయంగా, సాంఘికంగా, భాషాపరంగా, ఆర్థిక సంబంధంగా, కష్టమ్స్ సుంకాలు మొదలయిన వాటి మూలంగా దేశాల మధ్య వ్యాపార ఆంక్షలు, వినియమయపు ఆంక్షలు విధించబడ్డాయి. ఒకదేశంలోని అంతర్గత వ్యాపారాన్ని ఈ ఆంక్షలు ఏ రకంగా అడ్డుకోపోయినప్పటికి, వివిధ దేశాల మధ్య వర్తకం విషయానికొస్తే అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ సమస్యలే అంతర్జాతీయ వ్యాపారాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేయటానికిగల మూలం అని గమనించాలి.

2. ఒక దేశంలో ఒకే రకమైన ద్రవ్యం చెలామణి అవుతుంది. దేశీయ వ్యాపారం ఆ కరెన్సీలోనే నిర్వహించబడుతుంది. కాని అంతర్జాతీయ వ్యాపారంలో అనేక రకాలయిన కరెన్సీలు ఎదురవుతాయి. ఉదాహరణకు అమెరికాలో డాలర్, ఇంగ్లాండ్‌లో పౌండ్ స్టెర్లింగ్, భారత దేశంలో రూపాయి ద్రవ్యంగా చెలామణి అవుతున్నాయి. ఒక దేశ ద్రవ్యం వేరే దేశంలో చెలామణి కాదు. అందువల్ల విదేశీ వ్యాపారంలో ద్రవ్యమారకం అనే సమస్య ఎదురవుతుంది. ఒక దేశపు కరెన్సీని వేరొక దేశపు కరెన్సీలో మార్పిడి చేసుకునేటప్పుడు మారకపు విలువలు అవసరమవుతాయి. దేశీయ వ్యాపారంలో అయితే యిటువంటి సమస్య ఉండదు. కాబట్టి విదేశీ మారకపు సమస్యల దృష్ట్యా కూడా అంతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేకమైన సిద్ధాంతం అవసరం అవుతుంది.

3. రాజకీయపరమైన సరిహద్దుల మూలంగా అంతర్జాతీయ వ్యాపారం అనివార్యం అవుతుంది. విదేశీ వ్యాపారంలో ప్రతిదేశం కొన్ని ఆంక్షలను ప్రవేశపెట్టవచ్చు. విదేశీ వ్యాపారంపై కంట్రోళ్ళు, హద్దులు, విదేశీ మారకపు చెల్లింపుల విషయంలో ఆంక్షలు, కస్టమ్స్, డ్యూటీలు, కోటాలు, మారకపు కంట్రోళ్ళు విదేశీ వ్యాపారంలో గుత్తాధిపత్యం మొదలయిన సమస్యలనేకం ఉంటాయి. కాని దేశీయ వ్యాపారం విషయంలో యిటువంటి యిబ్బందులు ఉండవు.

4. వివిధ దేశాలు మధ్య జరిగే వ్యాపారంలో ఆర్థిక పరిస్థితులు, విధానాలలో చాలా తేడాలు కనిపిస్తాయి.



BRAOU

దేశీయంగా జరిగే వ్యాపారంలో మనకి తేడాలుకనిపించవు. వుదాహరణకు ఒక దేశంలో రెండులేక మూడు ప్రధానమైన ప్రాంతాలున్నప్పటికి అన్నింటిలోను యించుమించుగా ఒకే రకమైన ఆర్థిక విధానాలను అనుసరించటం జరుగుతుంది. వ్యాపార విస్తరణ కోసం ఒక ప్రాంతంలో తక్కువ వడ్డీరేటు మరో ప్రాంతంలో ఎక్కువ వడ్డీ రేటుతో వ్యాపారాన్ని నిరుత్సాహపరిచే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరించదు. జాతుల మధ్య జరుగుతుంది. ఈ విషయాన్ని ఫ్రెడరిక్ లిస్ట్ యిలా చెప్పారు." దేశీయ వ్యాపారం అనేది మన మధ్య జరిగేది, అంతర్జాతీయ వ్యాపారం అనేది మనకి, వారికీ మధ్య జరిగేది".

కాబట్టి దేశీయ, అంతర్జాతీయ వ్యాపారాలలో వ్యత్యాసం ఉండటానికి ప్రధాన కారణాలు ఉత్పత్తి కారకాల మధ్య గమనశీలత లేకపోవటం, వివిధ కరెన్సీలు, ప్రత్యేకమైన మార్కెట్లు, రాజకీయంగా వివిధ విభాగాలు, ఆర్థికపరంగా జాతీయత, ఈ కారణాలన్నింటికి మూలంగానే అంతర్జాతీయ వ్యాపారానికి ఒక ప్రత్యేక సిద్ధాంతాన్ని రూపొందించాల్సి వచ్చింది.

## 19.3 విదేశీ వ్యాపారానికి మూలము

అంతర్జాతీయ వ్యాపారం మొక్క ప్రత్యేక లక్షణాలను యింతకుమందే తెలుసుకున్నాం. వాటి ద్వారా విదేశీ వ్యాపారానికి మూలం గురించి తెలుసుకోవటం చాలా సులభం. దేశీయ వ్యాపారానికయినా, అంతర్జాతీయ వ్యాపారానికయినా ప్రధానమైన మూలము దేశంలోని అన్ని ప్రాంతాలు, అదే విధంగా అన్ని దేశాలు అన్ని వస్తువుల ఉత్పత్తుల విషయంలో సమానమైన సామార్థ్యాన్ని కలిగి ఉండకపోవటమే. ఏ ప్రాంతానికయినా, దేశానికయినా కొన్ని వస్తువుల ఉత్పత్తిలో సహజమైన అనుకూలతలు ఉంటాయి. అటువంటి వస్తువుల ఉత్పత్తిలో సహజమైన అనుకూలతలు ఉంటాయి. అటువంటి వస్తువుల ఉత్పత్తిలో ఆ ప్రాంతం లేదా దేశం ప్రత్యేకీకరణ సలిపితే, యితర ప్రాంతాలు లేదా దేశాల నుండి తమకు ప్రత్యేకీకరణ అనుకూలత లేనటువంటి వస్తువులను దిగుమతి చేసుకోవచ్చు. ఇప్పుడు యిక్కడ మనకో ముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది. ఏ దేశమైనా కొన్ని ప్రత్యేకించిన వస్తువుల ఉత్పత్తినే ఎందుకు చేపట్టాలనేదే ఆ ప్రశ్న.

### 1. సహజమైన అనుకూలతలు

భౌగోళిక పరిస్థితులయిన శీతోష్ణస్థితి, సహజవనరులు, మానవవనరుల లభ్యత మొదలయిన అంశాలలో ఉండే వ్యత్యాసాల పర్యవసానంగా కొన్ని ప్రాంతాలు కొన్ని వస్తువుల ఉత్పత్తిలో ప్రత్యేకీకరణను సాధిస్తాయి. భౌగోళికంగాను, సహజం గాను ఉన్నకొన్ని అనుకూల పరిస్థితులను ఆసరా చేసుకొని కొన్ని దేశాలు కొన్ని వస్తువులను యితర దేశాలకంటే సమర్థవంతంగా ఉత్పత్తి చేయవచ్చు. ఉదాహరణకు పెట్రోలియం ఉత్పత్తులలో అరబ్‌దేశాలకు సహజమైన అనుకూలతలు ఉన్నాయి. అదే విధంగా ఆఫ్ఘనిస్తాన్ ఎండుపండ్ల విషయంలో సహజమైన అనుకూతలతలను కలిగి ఉన్నది. ఆస్ట్రేలియా మరియు ఉత్తర అమెరికాలో ఉన్న సారవంతమైన భూముల మూలంగా ఆ దేశాలు గోధుమలు మరియు యితర పంటలను బాగా పండించ గలుగుతున్నాయి. రబ్బర్,పొగాకు, ప్రత్తి, టీ మరియు కాఫీ పంటల ఉత్పత్తికి ఉష్ణమండల వాతావరణం, సమశీతోష్ణమండల వాతావరణం కంటే బాగా అనుకూలంగా ఉంటుంది. కాబట్టి భౌగోళిక వ్యత్యాసాలనేవి అంతర్జాతీయ వ్యాపారానికి ముఖ్యమైన ఆధారమని చెప్పవచ్చు.

### 2. నైపుణ్యం, ఉత్పత్తి పద్ధతులు

నైపుణ్యం, ఉత్పత్తి పద్ధతులు, శ్రామిక శక్తి మొదలైన అంశాలలో ఉన్న వ్యత్యాసాల మూలంగా వ్యాపారంలో కొంత ప్రత్యేకత సమకూరుతుంది. శ్రామిక శక్తి అధికంగా లభ్యమయ్యే దేశాలు శ్రమ సాంద్రత కలిగిన ఉత్పత్తి పద్ధతులను సమర్థవంతంగా ఉపయోగిస్తాయి. ఉదాహరణకు స్విట్జర్లాండ్‌లో నైపుణ్యం ఉన్న కార్మికులు ఎక్కువగా ఉన్నారు. అందువల్ల అక్కడ ఆ శ్రామిక నైపుణ్యాన్ని ఉపయోగించుకొని ఉత్పత్తి

చేయదగిన వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు. అదే విధంగా మూలధనం విస్తారంగా లభ్యమయ్యే దేశాలలో మూలధన సాంద్రత కలిగిన ఉత్పత్తి పద్ధతులను ఎక్కువగా ఉపయోగిస్తారు.

### 3. ప్రజల అభిరుచులు, ఆదాయాలలో తేడాలు

ప్రజల అభిరుచులు మరియు ఆదాయాలలోని భేధాలు వస్తువుల డిమాండ్ మార్పులకు దారి తీస్తుంది. అది దేశాల మధ్య వ్యాపారానికి పునాది అవుతుంది. అత్యధిక జీవన ప్రమాణ స్థాయి ఉన్నటువంటి సంపన్న దేశాలలోని ప్రజలు వస్తువులలో వైవిధ్యంకోరుకుంటారు. ఈ పరిస్థితి మనకు పేద దేశాలలో కనిపించదు. పైగా పేద దేశాలు ఎగుమతులు, దిగుమతుల కోసం యితర దేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది.

### 4. అభివృద్ధి స్థాయిలోని వ్యత్యాసాలు

అభివృద్ధి స్థాయిలోని తేడాలు సయితం విదేశీ వ్యాపారానికి మూలమవుతాయి. అభివృద్ధి చెందుతున్నదేశాలు తొలిదశలో పారిశ్రామిక దేశాలనుంచి యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకుంటాయి. పారిశ్రామికాభివృద్ధి సాధించిన తర్వాత అవే యితర దేశాలకు ఉత్పాదక వస్తువులను ఎగుమతి చేస్తారు.

### 5. చారిత్రిక అంశాలు

కొన్ని దేశాలు చారిత్రాత్మక కారణాల మూలంగా కొన్ని వస్తువులను ఉత్పతి చేసి ఎగుమతి చేయటం జరుగుతున్నది. ఉదాహరణకు భారతేదేశంలో పందొమ్మిదో శతాబ్దంలో బ్రిటిష్ పాలకుల చొరవ మూలంగా జనుము, తేయాకు, రబ్బర్ మొదలయినవి ఉత్పత్తి చేసి యితర దేశాలకు ఎగుమతి చేయటం జరుగుతుంది.

### 6. సాపేక్ష ధరల్లో వ్యత్యాసం

సాపేక్ష ధరల్లో రెండు దేశాలలో గల భేదాలు అంతర్జాతీయ వ్యాపారానికి మూలం అవుతాయి. ఇతర దేశాలతో పోల్చినపుడు కొన్ని వస్తువులు స్వదేశంలో చౌకగా ఉండవచ్చు మరికొన్ని ఖరీదయినవిగా ఉండవచ్చు. రెండు దేశాల మధ్య డిమాండ్, సప్లయిలలో గల వ్యత్యాసాలు దీనికి కారణం కావచ్చు. సాంప్రదాయ ఆర్థికవేత్తలు స్వదేశం లోను, విదేశాలలోను సప్లయి పరిస్థితులలో ఉండే వ్యత్యాసాలే అంతర్జాతీయ వ్యాపారానికి మూలమని నమ్మారు. ఈ సిద్ధాంతంలో ఉన్నలోపాలను సవరిస్తూ హెక్చర్-ఓ హ్లిన్ రెండు ప్రాంతాల మధ్య సాపేక్ష ధరల్లో వ్యత్యాసం డిమాండ్ మరియుసప్లయి పరిస్థితులమీద ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి దేశాల మధ్యవ్యాపారానికి మూలం డిమాండ్ సప్లయి పరిస్థితులేనని, ఈ పరిస్థితులు కూడా మారుతూ వ్యాపారానికి మూలాన్ని కూడా మార్చుతూ ఉంటాయనేది గమనించాలి.

5. అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడు జోక్యం చేసుకుంటుంది. ఎగుమతులు, దిగుమతులలోకల వ్యత్యాసాలను సరిచేయటానికి ప్రయత్నిస్తుంది. వీలయినంతమేర ఆ వ్యత్యాసాలను సరిచేయటానికి ప్రయత్నిస్తుంది. వీలయినంతమేరకు ఆ వ్యత్యాసాలను తొలగించి వ్యాపారంలో లోటు మూలంగా సంభవించే దుష్ఫలితాలను నివారించటానికి చర్యలు తీసుకుంటుంది. "విదేశీ వర్తకం విషయం లోనే పరిస్థితులకు అనుకూలంగా ఉండే మారకం ఉండాలనే ప్రయోగాత్మక ఆకాంక్ష ఉంటుంది. ఎందుకంటే యిటువంటి విషయాల్లోనే ప్రభుత్వ జోక్యం అనే తీవ్ర పరిమాణాలు ఉత్పన్నమవుతాయి. దీనికి గల ముఖ్యకారణం పరస్పర మార్పిడి అనేది ఆ దేశానికి బాగా అనుకూలంగా ఉండాలి కాని దేశీయ వ్యాపారంలో జాతీయ స్థాయిలో యిటువంటి సమస్యలసలే ఉత్పన్నం కావు" అని హెన్రీ సిజ్విక్ చెప్పిన మాటల్లో ఎంతో వాస్తవం ఉంది.

6. అంతర్జాతీయ వ్యాపారాన్ని సమర్థించే యింకో ముఖ్యమైన విషయం ఏమిటంటే భౌగోళికంగా సుదూర ప్రాంతాలుండటం తద్వారా రవాణా వ్యయాలు బాగా పెరిగి పోవటం. హెన్రీ సిజ్విర్ అభిప్రాయం ప్రకారం దేశాల మధ్య దూరం అనేది అంతర్జాతీయ వినిమయాన్ని ఖర్చుతో కూడినటువంటిదిగా చేయటమే కాకుండా

అంతర్జాతీయంగా వస్తువుల విలువను నిర్ధారించేదుకు ఒక ప్రత్యేక సిద్ధాంత అవసరాన్ని తెలియచేస్తుంది. ఉదాహరణకు అంతర్జాతీయ వ్యాపారంలో రవాణా వ్యయాలు అనేవి ముఖ్యమైన ఉత్పాదితంగా గుర్తించబడినప్పటికి దేశీయ వ్యాపారంలో వీటిని విస్మరించడం జరిగింది. సుదూర ప్రాంతాలకు వస్తువులను రవాణా చేయటమే కాదు దానితో పాటు ప్యాకింగ్, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, రవాణా ఖర్చులు మొదలయిన సమస్యల వల్ల అంతర్జాతీయ వ్యాపారంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచాల్సి ఉంటుంది. కాని దేశీయ వ్యాపారంలో యిటువంటి సమస్యలేవీ తలెత్తవు.

7. ఒక దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య జరిగే వ్యాపారానికి, అంతర్జాతీయ వ్యాపారానికి మధ్య జాతుల తేడా కూడా ఉంటుంది. ఒక దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించబడే వ్యాపారం ఆ దేశంలోని జాతీయులతోనేనిర్వహించబడగా, దేశాల మధ్య జరిగే వ్యాపారం విభిన్నమైన జాతుల

## 19.4 విదేశీ వ్యాపారం వల్ల ప్రయోజనాలు

దేశాలు ఒక దానితో ఒకటి వ్యాపార సంబంధాలను కలిగి ఉంటాయి. విదేశ వ్యాపారంలో పాల్గొనే దేశాలకు అనేక లాభాలు సమకూరుతాయి. విదేశీ వ్యాపారాన్ని అనేక అంశాలు ప్రోత్సహించినప్పటికి ప్రధానమైన ప్రేరణ లాభం వల్లనే కలుగుతుంది.ఏ దేశమూ తనకవసరమైన అన్ని వస్తువులను ఉత్పత్తి చేయలేదు. ఏ వస్తువుల ఉత్పత్తికయితే సహజమైన అనుకూలతలు ఉన్నాయో, ఏ వస్తువుల ఉత్పత్తి వల్ల తులనాత్మక ప్రయోజనం ఉంటుందో అటువంటి వస్తువులను ఉత్పత్తి చేసి తమకు లాభసాటి కానటువంటి వస్తువులను దిగుమతి చేసుకుంటాయి. ప్రత్యేకీకరణ వల్ల ఎగుమతి చేసే ప్రతి వస్తువు సమర్థవంతంగా ఉత్పత్తి చేయటం జరుగుతుంది. వస్తువుల ఖర్చుల మరియు ఉత్పత్తి ఖర్చులు స్వల్పంగా ఉన్న ఎగుమతి మరియు దిగుమతి దారులు లాభం పొందుతారు. వస్తువుల ఉత్పత్తి వ్యయాలను పోల్చి చూసుకుని లాభదాయకంగా ఉండే వస్తువులను మాత్రమే ఒక దేశం దిగుమతి చేసుకుంటుంది. విదేశీ వ్యాపారంలో పాల్గొనే ప్రతి దేశం ఈ సూత్రం పాటించి వస్తువులను సమర్థవంతంగా ఉత్పత్తి చేస్తూ లాభాలను గడించవచ్చు. పైగా అంతర్జాతీయ వ్యాపారం వల్ల ప్రపంచంలో కొరతగా ఉన్నటువంటి వనరులను సయితం గరిష్ఠంగా వెలికితీసి పూర్తిగా ఉపయోగించుకుని ప్రయోజనం పొందటం జరుగుతుంది.

విదేశ వ్యాపారం వల్ల మార్కెట్ పరిధి బాగా విస్తృతమవుతుంది. శ్రమ విభజన, ప్రత్యేకీకరణలకు ఎక్కువ అవకాశం కలుగుతుంది. వ్యాపారం మూలంగా మార్కెట్ పెరుగుతుంది. శ్రమ విభజనకు ఎక్కువ అవకాశం ఉంటుంది. సాంకేతిక ప్రగతి, ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలకు దారి తీసి ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయి. అంతర్జాతీయ వ్యాపారం స్వేచ్ఛా పోటీకి దారి తీస్తుంది. అందువల్ల వినియోగదార్లను ఏకస్వామ్య పోటీ ఉచ్చుల్లో పడకుండా రక్షిస్తుంది. వస్తు సేవలు తక్కువ తలసరి యూనిట్ వ్యయంతో ఉత్పత్తి చేయబడటాన ధరకూడా తక్కువ ఉంటుంది. ఈ రకంగా అంతర్జాతీయవ్యాపారం ఉత్పత్తిని వినియోగాన్ని పెంచుతుంది. తద్వారా వాస్తవిక ఆదాయం కూడా పెరుగుతుంది. వ్యాపారంలో పాల్గొనే అన్ని దేశాల ప్రయోజనాలను పరిరక్షిస్తుంది.

ఒక దేశం ప్రాకృతిక మరియు. యితర కారణాల వల్ల సమర్థవంతంగా గాని లేదా పూర్తిగా గాని ఉత్పత్తి చేయలేని వస్తువులను విదేశీ వ్యాపారంలో కొనుక్కోవటానికి వీలవుతుంది. ఆయిల్ నిక్షేపాలు లేనటువంటి జపాన్ వంటి దేశాలు వాటిని కొనటం సాధ్యమవుతుంది. అంతేకాకుండా దేశంలో అందుబాటులో లేని ముడిపదార్థాలను ఆ దేశం దిగుమతి చేసుకొని వస్తూత్పత్తి చేయుటకు వీలవుతుంది. జపాన్ దేశంలో ఇనుప ఖనిజం లేకపోయినప్పటికి, దానిని ఇండియానుండి దిగుమతి చేసుకొని ఉక్కు మరియు ఇనుమును తయారుచేస్తుంది. అనుకోకుండా సంపన్నవంతంగా తయారయిన దేశాలు తమ ఉత్పత్తులకు ప్రపంచంలో తక్షణ గిరాకీ ఉండటం వల్లనే సంపన్నం కాగలిగాయి. ఒపెక్ దేశాలు అభివృద్ధి చెందటానికి మూలకారణం అంతర్జాతీయ వ్యాపారమేనని ఉదహరించవచ్చు. ఈ దేశాలలో లభ్యమయ్యే అపారమైన పెట్రోలు నిక్షేపాలను

వెలికి తీయకపోయినట్లయితే ఆ దేశాలు ఈనాటికి ప్రపంచంలో అతి పేద ఎడారి దేశాలుగా మిగిలిపోయేవే.

అదే విధంగా ఒక దేశం కొత్త ఉత్పత్తి పద్ధతులను, కొత్త వస్తువులను ఉత్పత్తి చేయటమనేది అంతర్జాతీయ వ్యాపారం ద్వారా నేర్చుకోవచ్చు. అంతర్జాతీయ వ్యాపారంలో తమ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌లో బాగా లాభంఉన్న చోట అమ్ముకోవచ్చు. అదే విధంగా తమకు అవసరమైన ముడిపదార్థాలు, వినియోగవస్తువులను తక్కువ ధరలకు అభ్యమయ్యేచోటునుండి పొందవచ్చు. తత్ఫలితంగా ఒక దేశం ఉత్పత్తిదారుగా, వినియోగదారుగా రెండు రకాలుగా ప్రయోజనం పొందటానికి వీలవుతుంది. దీనికి తోడు అభివృద్ధిచెందుతున్న దేశాలు వ్యాపారాన్ని అభివృద్ధి సాధనంగా ఉపయోగించుకోవచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమకు అవసరమైన ఉత్పాదక వస్తువులను, ముడి పదార్థాలను దిగుమతి చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించటానికి అంతర్జాతీయ వ్యాపారం బాగా ఉపయోగపడుతుంది. అదే విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు తమకవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణా నైపుణ్యాలు. వ్యవస్థాపక సామర్థ్యం మొదలైన అంశాలను అభివృద్ధి చెందినటువంటి దేశాలనుండి చాలా సరసమైన ధరలలో పొందటానికి సహకరిస్తుంది. వ్యాపారం మూలంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ప్రజలు సయితం కొత్తవస్తువులను ఉపయోగించటం, పాతవాటిని కొత్తపద్ధతులలో ఉపయోగించటం మొదలయిన అంశాలను నేర్చుకుంటారు. ఈ విధంగా అంతర్జాతీయ వ్యాపారం వివిధ దేశాల మధ్య పరస్ప ఆధారాన్ని, సహకారాన్ని మరియు శాంతిని పెంపొందించటానికి ఎంతో తోడ్పడుతుంది. అంతేగాక ఈ వ్యాపారాభివృద్ధి వల్ల భౌతిక లాభం మరియు యిచ్చిపుచ్చుకునే మంచి మనసు సాధించుకునే అవకాశముంది.

## 19.5 విదేశీ వ్యాపారం వల్ల నష్టాలు

విదేశీ వ్యాపారం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నప్పటికి కొన్ని నష్టాలు లేకపోలేదు. అంతర్జాతీయ వ్యాపారం మూలంగా దేశంలోని పరిశ్రమలు దెబ్బతిని పోయే ప్రమాదముంది. ప్రస్తుతం తక్కువ ధరలకు దిగుమతుల ద్వారా వస్తువులు లభించటం మూలాన ఒక దేశం తమ దీర్ఘకాల అభివృద్ధి గురించి ఆలోచించకపోవచ్చు. యుద్ధ సమయాలలో యితర దేశాలపై ఆధారపడటం పెరగవచ్చు. ఇతర దేశాలు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు, ఒక దేశంలో ఎగుమతుల పెంపుకై ఏర్పాటు చేయబడిన పరిశ్రమలు నష్టపోవచ్చు. దీని మూలంగా దేశంలో అనిశ్చితత్వం, అస్థిరత ఏర్పడవచ్చు.

విదేశీ వ్యాపారం లాభానికి బదులు దోపిడీకి సాధనంగా మారవచ్చు. వ్యాపారం పేరుతో ఒక దేశానికి అవసరం లేని వస్తువుల కొనుగోలు కోసం ఒత్తిడి జరగవచ్చు. తక్కువకు కొనే విదేశీ వస్తువుల వలన దేశీయ పరిశ్రమలు దెబ్బతినవచ్చు. భారతదేశంలో 19వ శతాబ్దంలో యిటువంటి దుస్థితి ఎదురయింది. ఇంగ్లాండు నుండి తక్కువ ధరలకు పొందిన దిగుమతుల వల్ల భారతదేశపు వస్త్ర పరిశ్రమ పూర్తిగా నాశనమైంది. మిలియన్ల కొద్ది కార్మికులు జీవనాధారాన్ని కోల్పోయి, పేదరికం మరియు నిరుద్యోగంతో నష్టపడ్డారు. భారతదేశంతో పాటు ఆసియా, ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికా ఖండాలలో అనేక దేశాలు యిటువంటి యిబ్బందులకు లోనయ్యారు. చివరగా వ్యాపారం 'ప్రదర్శనా ప్రభావానికి దారి తీసి దాని ద్వారా విదేశీ వినియోగపు అలవాట్లను గుడ్డిగా అనుకరించే ప్రమాదం లేకపోలేదు. ఇవి ఒక దేశపు పెట్టుబడి మరియు పొదుపు విధానాలను దెబ్బతీస్తూ దిగుమతి వస్తువులకై కల్పిత డిమాండ్‌ను ఏర్పరుస్తుంది. కాబట్టి విదేశీ వ్యాపారమనేది లోపరహితమైనదని భావించనవసరం లేదు. లేదంటే విదేశీ వ్యాపారం మూలంగా దేశం ప్రయోజనం పొందకపోగా కోలుకోలేనటువంటి రీతిలో నష్టపోయే ప్రమాదముంది.

– ఆచార్య తిప్పారెడ్డి మరియు

డా॥ ఎస్. విజయ

BRAOU

## 19.6 ముగింపు – సారాంశం

ఈ భాగంలో దేశీయ వ్యాపారానికి అంతర్జాతీయ వ్యాపారానికి మధ్య గల వ్యత్యాసాలు, విదేశీ వ్యాపారానికి మూలం మరియు విదేశీ వ్యాపారం వల్ల ప్రయోజనాలు, లోపాలను చర్చించటం జరిగింది.

## 19.7 సంప్రదింపు గ్రంథాలు


1. B.O. Sodersten : International Economics
2. David Young : International Economics
3. Stephen Erike & Virgil Salera : International Economics


## 19.8 నమూనా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానం రాయండి**

1. అంతర్జాతీయ వ్యాపారం ఏర్పడటానికి ప్రాథమిక కారణాలేమి?
2. అతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేకమైన సిద్ధాంతం యొక్క అవసరాన్ని తెలియచేయండి.

**II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.**

1. అంతర్జాతీయ వ్యాపారానికి, దేశీయ వ్యాపారానికి మధ్యగల తేడాలను పేర్కొనండి?
2. అంతర్జాతీయ వ్యాపారం వల్ల ప్రయోజనాలను వివరించండి?
3. అంతర్జాతీయ వ్యాపారంలోని లోపాలను చర్చించండి.

●●●

BRAOU

# భాగం – 20 : అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాలు

## విషయక్రమం

20.0. ఉద్దేశాలు/లక్ష్యాలు.

20.1. పరిచయం

20.2. సాంప్రదాయ వ్యాపార సిద్ధాంతము.

20.3. నవీన అంతర్జాతీయ వర్తక సిద్ధాంతము – కారకాల లభ్యత సిద్ధాంతము

20.4 సారాంశము/ముగింపు.

20.5 సంప్రదించు పుస్తకాలు.

20.6 నమూనా పరీక్షా ప్రశ్నలు.

## 20.0 ఉద్దేశాలు / లక్ష్యాలు.

ఈ భాగము యొక్క ముఖ్య ఉద్దేశం సాంప్రదాయ మరియు నవీన అంతర్జాతీయ సిద్ధాంతములను గురించి వివరించడము. ఈ భాగం చదివిన తదుపరి మీరు ఈ క్రింది భావనలను అవగాహన చేసుకోగల్గుతారు.

సాంప్రదాయ అంతర్జాతీయ సిద్ధాంతాలను గురించి విశదీకరించడము.

హెక్చర్-ఓహ్ లిన్ సిద్ధాంతాన్ని వివరించడము.

## 20.1. పరిచయం.

రెండు దేశాల మధ్య జరిగే వర్తక వ్యాపార తీరు గురించి అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాలు వివరిస్తాయి. ఒక దేశం కొన్ని వస్తువులను, ఎగుమతి చేస్తూ, కొన్నిటిని దిగుమతి చేసుకోవడం ఎందుకు జరుగుతుందో అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాలు తెలియజేస్తాయి. ఈ భాగంలోసాంప్రదాయ మరియు నవీన అంతర్జాతీయ సిద్ధాంతాలను గురించి వివరించనైనది.

## 20.2 సాంప్రదాయ అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం

టోరన్స్, ఆడమ్‌స్మిత్ మరియు రికార్డో ప్రతిపాదించిన సాంప్రదాయ అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం అంతర్జాతీయ శ్రమ విభజనపై దేశాల మధ్య వ్యాపారం ఆధారపడి ఉంటుందని వివరించును. ఈ శ్రమ విభజనకు మూలం వాతావరణ, ప్రకృతి సంబంధమైన వనరులటి మరియు నైపుణ్యాలలో తారతమ్యాలే. కొన్ని పరిస్థితుల వల్ల ఒక దేశం మరియొక దేశం కంటే ఎక్కువ సామర్ధ్యంతో అనగా తక్కువ వ్యయంతోఉత్పత్తి చేయవచ్చు. అందువలన దేశం ఆ వస్తువులను ఉత్పత్తి చేయుటలో ప్రత్యేకత సాధిస్తూ, ఇతర వస్తువులను వేరే దేశాలనుండి దిగుమతి చేసుకుంటుంది.



BRAOU

### 20.2.1. ప్రమేయాలు

ఈ క్రింది ప్రమేయాలపై సాంప్రదాయ వ్యాపార సిద్ధాంతం ఆధారపడియున్నది.

1. ఒక దేశంలో ఉత్పత్తి కారకాలయినశ్రమ మరియు మూలధనము పూర్తి స్వేచ్ఛా కదిలిక గలవిగా ఉంటాయి. దేశాల మధ్య ఇది వీలుకాదు.
2. వస్తూత్పత్తి వ్యయాలనుశ్రామిక యూనిట్లలోకొలుస్తారు. సాంప్రదాయ శాస్త్రవేత్తలు ప్రతిపాదించిన శ్రమ విలువ సిద్ధాంతంలో శ్రమ వ్యయాలు సాపేక్షధరలను నిర్ణయిస్తాయి.
3. ఉత్పత్తి స్థిర ప్రతిఫలాలను కలిగి ఉంటుంది. అనగా ఉత్పత్తి పెరిగినా లేదా తగ్గినా ఒక యూనిట్ వ్యయం స్థిరంగా వుంటుంది.
4. ఉత్పత్తి ప్రక్రియలో వాడే సాంకేతిక పద్ధతి స్థిరంగా ఉంటుంది.
5. ఉత్పత్తి కారకాల సప్లయ్ స్థిరంగా ఉంటుంది. మరియు సంపూర్ణ ఉద్యోగితను కలిగి ఉంటాయి.
6. ఉత్పత్తి కారకాలన్నీ సజాతీయాలు.
7. దేశంలో సంపూర్ణ మార్కెట్ పరిస్థితులు ఉంటూ, దేశాల మధ్య నియంత్రణ లేని సంపూర్ణ స్వేచ్ఛా వ్యాపారం అమలులో ఉంటుంది.
8. విదేశ వ్యాపారంలో రవాణా ఖర్చులుండవు.
9. అన్ని దేశాల ప్రజల అభిరుచులు మారకుండా ఉంటాయి.

### 20.2.2. నిరపేక్ష ప్రయోజన సిద్ధాంతం

విదేశ వ్యాపారానికి ఆధారమేమిటో వివరించేందుకుగాను ఆడమ్‌స్మిత్ ఈసిద్ధాంతమును ప్రతిపాదించాడు. ఒక దేశంలో ప్రకృతి వనరులు, నైపుణ్యం మారకుండా ఉన్నవి. అనుకున్న కొన్ని వస్తువులను అధిక సామర్థ్యంతో ఉత్పత్తి చేస్తుంది. ఉదాహరణకు : రెండు దేశాలను ఇండియా మరియు బ్రెజిల్‌గా, రెండువస్తువులను గోధుమలు మరియు చక్కెరగా తీసుకున్నచో వాటి వ్యయాలు ఈ విధంగా ఉంటాయి.

**పట్టిక – 1**

| | గోధుమలు | చక్కెర |
|---|---|---|
| ఇండియా | 10 శ్రామిక గంటలు | 20 శ్రామిక గంటలు |
| బ్రెజిల్ | 20 శ్రామిక గంటలు | 10 శ్రామిక గంటలు |

పై పట్టిక ననుసరించి ఇండియాలో ఒక క్వింటాలు గోధుమలను ఉత్పత్తి చేయుటకు 10 శ్రామిక గంటలవసరం. అదే పరిమాణం గల గోధుమలనుత్పత్తి చేయుటకు బ్రెజిల్‌కు 20 శ్రామిక గంటలు అవసరము. చక్కెర ఉత్పత్తి విషయం పరిశీలించిన క్వింటాలుకు బ్రెజిల్ 10 శ్రామిక గంటలను, అదే పరిమాణానికి ఇండియా 20 శ్రామిక గంటలను తీసుకొంటుంది. ఇండియా గోధుమలను ఉత్పత్తి చేయడంలోను, బ్రెజిల్ చక్కెరను ఉత్పత్తి చేయడంలోను పూర్తి ప్రయోజనత్వాన్ని కలిగియున్నవి. వ్యాపారం రెండు దేశములకు లాభదాయకంగా నుండవలెనన్న ఇండియా గోధుమలనుత్పత్తి చేస్తూ బ్రెజిలకు ఎగుమతి చేయడంలోను అదేవిధంగా, బ్రెజిల్ చక్కెరను ఉత్పత్తి చేస్తూ ఇండియాకు ఎగుమతి చేయడంలోను ప్రత్యేకతలను కలిగి ఉండటం అవసరం. పై ఉదాహరణలననుసరించి ప్రతి దేశంలో 30 శ్రామిక గంటల వనరులుండి, దేశాల మధ్య వ్యాపారం లేదనుకున్న ప్రతి దేశము రెండు వస్తువులను గోధుమలు మరియు చక్కెరను ఉత్పత్తి చేస్తాయనుకున్నపుడు ప్రతిదేశం 2 క్వింటాళ్ళు (1క్వి. గోధుమ, 1 క్వి. చక్కెర) ఉత్పత్తి చేయును. అప్పుడు ప్రపంచంలో 2 క్వింటాళ్ళ గోధుమలు మరియు 2 క్వింటాళ్ళ చక్కెర ఉత్పత్తి అవుతుంది. ఇండియా ప్రత్యేకీకరణవల్ల అందుబాటులోఉండే30 శ్రామిక గంటలనుకేవలం గోధుమ ఉత్పత్తికి ఉపయోగించిన 3 క్వింటాళ్ళను ఉత్పత్తి జేయగలదు. అదే విధముగా బ్రెజిల్ 3 క్వింటాల్ల చక్కెరను ఉత్పత్తి చేయగలదు.వ్యాపారం



BRAOU

మరియు ప్రత్యేకీకరణల వల్ల అందుబాటులో ఉన్న వనరులతో రెండు దేశాలలోను ఉత్పత్తి స్థాయి పెరిగింది.

### 20.2.3. తులనాత్మక ప్రయోజన సిద్ధాంతం

వ్యయాలలో తేడాలు లేకపోయినప్పటికీ, వ్యాపారం దేశాలమధ్య వీలవుతుందని, లాభదాయకంగా ఉండునని చూపేందుకుగాను డేవిడ్ రికార్డో సాంప్రదాయ సిద్ధాంతాన్ని విస్తృత పరచడం జరిగింది. ఈయన రూపొందించిన సిద్ధాంతాన్ని తులనాత్మక ప్రయోజన సిద్ధాంతమని అంటారు. ఇందులో ఆయన రెండు దేశాలను-పోర్చుగల్ మరియు ఇంగ్లాండ్; రెండు వస్తువులను-వస్త్రాలు మరియు ద్రాక్షసారాయి; తీసుకుని సిద్ధాంతాన్ని రూపొందించడం జరిగింది.

పట్టిక – 2

| | వస్త్రాలు | ద్రాక్ష సారాయి |
|---|---|---|
| పోర్చుగల్ | 90 శ్రమ గంటలు | 80 శ్రమ గంటలు |
| ఇంగ్లాండ్ | 100 శ్రమ గంటలు | 120 శ్రమ గంటలు |

పై పట్టిక ద్వారా ఒక యూనిట్ వస్త్రం లేదా ద్రాక్షసారాయి తయారుచేయవలెనన్న ఇంగ్లాండునకు పోర్చుగల్ కంటే ఎక్కువ శ్రమగంటలు అవసరమని తెలుస్తుంది. పోర్చుగల్ దేశం రెండు వస్తువులను ఉత్పత్తి చేయడంలో ఇంగ్లాండ్‌పై పూర్తి ప్రయోజనాన్ని కలిగివుంది. అనగా ఆడమ్ స్మిత్ సిద్ధాంతం ప్రకారంగా ప్రత్యేకీకరణ మరియు వ్యాపారం వీలుకాదు. అయినప్పటికి, ప్రత్యేకీకరణ మరియు వ్యాపారం వీలవుతుందని రికార్డో ఋజువు చేసాడు. పోర్చుగల్, ఇంగ్లాండ్ కంటే తక్కువ వ్యయంతో వస్త్రాలు, సారాయి తయారు చేయగలిగినప్పటికీ, సాపేక్షికంగా ద్రాక్షసారాయిని (80 శ్రమ గంటలు) ఉత్పత్తి చేయడంలో వస్త్రాల నుత్పత్తి (90 శ్ర.గం.) చేయడం కంటే ఎక్కువ ప్రయోజనాన్ని కలిగి ఉంది.

అదే విధంగా ఇంగ్లాండు వస్త్రాలు, సారాయిని తయారుచేయడంలో పూర్తిగా అప్రయోజనాన్ని కలిగి ఉన్నప్పటికి, బట్టలను (100 శ్ర. గం.) ఉత్పత్తి చేయడంలో ద్రాక్ష సారాయి కన్న తక్కువ ప్రయోజనాన్ని కలిగి ఉంది. పోర్చుగల్ ద్రాక్షసారాయిని, ఇంగ్లాండ్ వస్త్రాలను ఉత్పత్తి చేయడంలో ప్రత్యేకీకరణ కలిగివున్న రెండు దేశాలకు లాభదాయకమని రికార్డో వాదన. పోర్చుగల్ తన మిగులు ద్రాక్షసారాయిని ఇంగ్లాండ్‌కు ఎగుమతి చేస్తూ, వస్త్రాలను ఇంగ్లాండు దేశం నుండి దిగుమతి చేసుకుంటుంది.

ఆడమ్ స్మిత్ తన సిద్ధంతంలో రెండుదేశాల మధ్య వస్తూత్పత్తి ఖర్చులను పోల్చడం జరిగింది. ఒక దేశంలో రెండువస్తువుల పుత్పత్తి వ్యయాల తారతమ్యాన్ని చూపి రికార్డో తన వ్యాపార సిద్ధాంతాన్ని రూపొందించాడు. రెండు సిద్ధాంతాల మధ్య ముఖ్యమైన భేదము పోర్చుగల్ దేశంలో వస్త్రాల కంటే సారాయి ఎక్కువ సామర్థ్యంతో తయారుచేయడుతుంది. ఆ దేశంములోఉండేవనరులన్నీ ద్రాక్షసారాయి ఉత్పత్తికి మాత్రమే వెచ్చించి, మిగులును ఇంగ్లాండ్ నుండి వస్త్రాల కొనుగోలుకోసం ఉపయోగిస్తోంది. అదే విధంగా ఇంగ్లాండ్‌లో సారాయికన్న వస్త్రాలు తక్కువ వ్యయంతో ఉత్పత్తి చేయడం వలన వాటినే ఉత్పత్తి చేసి, కావలసిన ఇతర వస్తువులను పోర్చుగల్ నుండి కొంటుంది. ప్రతి దేశంలోనుఉన్నవనరులను సమర్ధవంతంగా ఉపయోగించేటందుకుగాను తులనాత్మక ప్రయోజనముపై ఆధారపడిన ప్రత్యేకీకరణ తోడ్పడుతుంది. ఈ రకంగా రెండు దేశాలు ఏ విధంగా లాభపడుతున్నాయో పరిశీలించవచ్చు. ఒక వేల వ్యాపారమనేది లేనట్లయితే పోర్చుగల్ సారాయి, వస్త్రాలను ఉత్పత్తి చేస్తుంది. ఆ దేశపు శ్రామిక వ్యయాల ఆధారంగా 0.9 యూనిట్ల వస్త్రాలు ఒక యూనిట్ సారాయి (80 శ్రామిక గంటలు) విలువకు సమానం. అదే ఇంగ్లాండ్‌లో 1.2 యూనిట్ల వస్త్రాలు ఒక యూనిట్ సారాయి (120 శ్రామిక గంటలు) విలువకు సమానమవుతుంది. రెండు దేశాల మధ్య వ్యాపారంలో పోర్చుగల్ సారాయిని మాత్రమే ఉత్పత్తి చేస్తూ, ప్రతి ఒక యూనిట్ మిగులు సారాయికి 1.2 యూనిట్ల వస్త్రాలను ఇంగ్లాండ్ నుండి పొందుతుంది. ఈ విధంగా పోర్చుగల్ దేశము వస్త్రాలను చౌకగా పొందగలుగుతుంది. అనగా మారకం చేసే ప్రతి సారాయి యూనిట్‌కు 0.9 యూనిట్లు కాక 1.2 యూనిట్ల

వస్త్రాలను పొందగలుగుతుంది.

ఇదే విధంగా ఇంగ్లాండ్‌కు ఇతరదేశంతో వ్యాపారం లేనట్లయితే, ఆ దేశంలో వస్త్రాలు మరియుసారాయి తయారు చేయడం జరుగుతుంది. అప్పుడు 0.8 యూనిట్ల సారాయి ఒక యూనిట్ వస్త్రాలకు (100 శ్రమ గం.) మారకమవుతుంది. ఇంగ్లాండ్, పోర్చుగల్‌తో వ్యాపారం చేయ నిశ్చయించినచో ఇంగ్లాండ్ కేవలం వస్త్రాలే ఉత్పత్తి చేస్తుండడం వలన 1.1 యూనిట్ సారాయి కోసం ఒక యూనిట్ వస్త్రం మారకంగా అవుతుంది. ఈ విధంగా ఇంగ్లాండ్, పోర్చుగల్ దేశంనుండి మారకం చేసే ప్రతి ఒక్క యూనిట్ బట్టలకు 0.8 యూనిట్లకు బదులుగా 1.1 యూనిట్లు సారాయిని పొందుతుంది.

రికార్డో ప్రతిపాదించిన తులనాత్మక ప్రయోజన సిద్ధాంతంలో కొన్ని మార్పులు చేస్తూ హాబెర్లర్ రూపొందించడం జరిగింది. ఇందులో ఆయన శ్రమ విలువ సిద్ధాంతం బదులుగా అవకాశ వ్యయాల భావన చేర్చడం జరిగింది. అంతేకాకుండ అన్ని ఉత్పత్తి కారకాలను సిద్ధాంతీకరణలో వాడినారు. స్థిర ప్రత్తిఫలానే ప్రమేయంపై రికార్డో సిద్ధాంతం ఆధారపడియుండగా పెరిగే మరియు క్షీణ ప్రతి ఫలాల సూత్రాలను వాడుతూఈ ఆర్థికవేత్త తన సిద్ధాంతాన్ని మెరుగుపరచినాడు. వ్యాపార సిద్ధాంత విశ్లేషణలో సాంప్రదాయ వాదులు డిమాండ్ పరిస్థితులను పూర్తిగా విస్మరించి కేవలం ఉత్పత్తి ఖర్చుల పైననే కేంద్రీకరించినారు. దీనికి భిన్నంగా హబెర్లర్ డిమాండ్ పరిస్థితులను తెల్పే సాపేక్షిక ఉదాసీనతా వక్రరేఖలను చేర్చడం జరిగింది. ఈ విధంగా రికార్డో వ్యాపార సిద్ధాంతంలో అనేక మార్పులు చేయడమైనది. అయినప్పటికి ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతంలోని కీలక భావన అయిన తులనాత్మక ప్రయోజన సూత్రంలో మార్పుయేమి లేదనే చెప్పవచ్చును.

### 20.2.4. సాంప్రదాయ సిద్ధాంతపు లోపాలు

సాంప్రదాయ వాదుల అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతం అనేక విమర్శలకు లోనైనది మొదటిది, ఈ సిద్ధాంతంలోఉత్పత్తి కారకాల సప్లయ్ మరియు ఉత్పత్తి పద్ధతులు మారకుండా ఉంటాయనే ప్రమేయంపై ఆధారపడి యుండటం వలన ఇది ఒక అచలన (Static) సిద్ధాంతంగా పరిగణించవచ్చు. నిజానికి ప్రపంచంలోఉత్పత్తి పద్ధతుల విషయంలోను, మరియు క్రొత్త వనరులను కనుగొనడంలోను ఎల్లప్పుడు మార్పులు సంభవించడం గమనించవచ్చు. అదే విధముగా, కొన్ని వనరులను, అదేపనిగా ఉపయోగించటం వలన అవి లభించకపోయే అవకాశము కూడా వుంది. ఈ కారణాలవల్ల ఉత్పత్తి పరిస్థితులు మారి, క్రొత్త పద్ధతులు, వస్తువులు చేర్చబడి, ప్రస్తుత తులనాత్మక ప్రయోజనంలో మార్పు రావడం సహజం.

BRAOU

రెండవది, రెండు దేశాలలో ఒకే వస్తూత్పత్తి, వ్యయాలల్లో ఎందుకు తారతమ్య ముంటుందో సిద్ధాంతము వివరించలేదు. భౌగోళిక పరిస్థితులు మరియు ఇతర అంశాలలోని బేధాల వల్ల ఉత్పత్తి ఖర్చులలో తేడా ఉంటుందని మాత్రమే ఇది తెలుపును. అధికంగా శ్రమ అందుబాటులో ఉంటుంది. మరికొన్ని దేశాలలో ఎక్కువ మూలధన వస్తువులు, తక్కువ శ్రామికులు ఉంటారు. అదేవిధంగా కొన్ని వస్తువులు శ్రమసాంద్రత పద్ధతుల ద్వారా, మరికొన్ని మూలధన సాంద్రతా పద్ధతుల ద్వారా ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఈ సిద్ధాంతం ఒక దేశము అధిక పరిమాణములో ఉండే ఉత్పత్తి కారకాలను విస్తృతంగా ఉపయోగిస్తూ తయారు చేసే వస్తువులను ఎగుమతి చేస్తూ, అందుబాటులో ఉండేతక్కువ పరిమాణం కారకాలనుపయోగిస్తూ తయారయ్యే వస్తువులను దిగుమతి చేసుకొంటుందని తెలుపుతుంది.

## 20.3 నవీన అంతర్జాతీయ వర్తక సిద్ధాంతం

ఈ ఆధునిక సిద్ధాంతాన్ని కారకాల లభ్యత సిద్ధాంతమని లేదా హెక్సర్-ఓహిలిన్ వర్తక సిద్ధాంతమని అంటారు.ఇంతకు ముందే తెలిపినట్లు, సంప్రదాయ సిద్ధాంతం తులనాత్మక ప్రయోజనం ఆధారంగా సైద్ధాంతిక వివరణను ఇవ్వలేదు. ప్రతి దేశంలో ఉత్పత్తి కారకాల లభ్యత దృష్ట్యా వ్యయ తారతమ్యాలను ఆధునిక సిద్ధాంతం

వివరిస్తుంది. కొన్ని దేశాలలో మూలధనంతో పోల్చినప్పుడు శ్రమ పుష్కలంగా ఉండగా, ఇతర దేశాలలో శ్రమకన్న మూలధనం అధికంగా లభించవచ్చు. అదేవిధంగా కొన్ని వస్తువులు శ్రమ సాంద్రత పద్ధతుల ద్వారా ఉత్పత్తి చేయబడగా, ఇతర వస్తువులు మూలధన సాంద్రత పద్ధతుల ఆధారంగా ఉత్పత్తి చేయబడును. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశం సాపేక్షికంగా పుష్కలంగా లభించే కారకాన్ని అధికంగా ఉపయోగించి ఉత్పత్తి చేసిన వస్తువులను ఎగుమతి చేస్తుంది. అలాగే సాపేక్షికంగా తక్కువగా లభించే కారకాల ఆధారంగా ఉత్పత్తి చేయబడే వస్తువులను ఆ దేశం దిగుమతి చేసుకుంటుంది.

### 20.3.1. ప్రమేయాలు

ఈ నవీన వ్యాపార సిద్ధాంతము ఈ క్రింది ప్రమేయాలపై ఆధారపడియున్నది.

1. సులభతరం కోసం రెండు దేశాలు, రెండు వస్తువులు, రెండు కారకాలు ఉత్పత్తి ప్రక్రియలో వాడబడుతున్నాయని ప్రమేయం చేయడం జరిగింది. శ్రామికులు, మూలధన వస్తువులు అను రెండు కారకాలు మాత్రమే ఉత్పత్తి కారకాలు. ప్రపంచమంతట ఈ రెండు కారకాలు సజాతీయాలు.
2. ఒక వస్తువు తయారీ విషయంలో వాడే సాంకేతిక ఉత్పత్తి పద్ధతి అన్ని దేశాలలోను ఒకే రకంగా ఉంటుంది. ఉదా : గోధుమ ఉత్పత్తి కోసం అన్ని దేశాలలోను ఒకే సాంకేతిక పద్ధతి అమలులో ఉంటుంది. కాని ఒక్కొక్క వస్తువు ఉత్పత్తిలో వాడే సాంకేతిక పద్ధతి వేరుగా వుంటుంది. గోధుమల మరియు ట్రాక్టర్ల ఉత్పత్తిలో వాడే సాంకేతిక పద్ధతి వేరుగా వుంటుంది. గోధుమలు శ్రమసాంద్రత పద్ధతుల ద్వారా, ట్రాక్టర్లు యాంత్రీకరణ పద్ధతులనుపయోగిస్తూ ఉత్పత్తి చేయబడతాయి.
3. అందుబాటులో ఉండే శ్రామిక, మూలధన వనరుల పరిమాణాల విషయంలో వివిధ దేశాలలో వేరుగా ఉంటుంది. భారతదేశంలో వలె శ్రమ సమృద్ధంగా లభించే దేశాలు కొన్ని కాగా; అమెరికా మాదిరిగా మూలధనం అధిక పరిమాణంలో ఉండే దేశాలు మరికొన్ని ఉంటాయి. తులనాత్మకంగా కొరత మరియు సమృద్ధి కొలువబడును.
4. ఉత్పత్తి స్థిర ప్రతి ఫలాలను కలిగి ఉంటుంది. అనగా అన్ని ఉత్పాదితములను రెండింతలు పెంచిన, ఉత్పత్తి కూడా రెండింతలు అవుతుంది. అట్లాగాక మిగతా అన్నింటిని స్థిరంగా ఉంచి ఒక ఉత్పత్తి కారకాన్ని మాత్రమే మార్చిన ప్రతిఫలం క్షీణించవచ్చు, లేదా పెరగవచ్చు, లేదా స్థిరంగా ఉండవచ్చు.
5. ఉత్పత్తి కారకాల సప్లయ్ మారకుండా ఉండి సంపూర్ణ ఉద్యోగితను కలిగి ఉండును.
6. దేశంలో కారకాలు పూర్తి గమనశీలాన్ని కలిగి వుంటూ, దేశాలమధ్య చలనానికి తావుండదు.
7. ఉత్పత్తి కారకాల మరియువస్తువుల మార్కెట్‌లలో సంపూర్ణ ఉద్యోగిత ఉంటుంది. ఉత్పత్తి కారకాలన్నీ వాటి ఉపాంత ఉత్పాదకతను బట్టి ప్రతిఫలాన్ని పొందును.

రెండు దేశాలను, రెండు వస్తువులను, రెండు ఉత్పత్తి కారకాలను తీసుకొని నవీన వ్యాపార సిద్ధాంతము రూపొందించ బడింది. ఇండియా, అమెరికా-రెండుదేశాలు; వరి ధాన్యము మరియు ట్రాక్టర్లు-రెండు వస్తువులు; శ్రమ, మూలధనం-రెండు ఉత్పత్తి కారకాలు ఉన్నాయని అనుకుందాము. వరిధాన్యము శ్రమ సాంద్రత పద్ధతుల ద్వారా, ట్రాక్టర్లు మూలధన సాంద్రత పద్ధతుల ననుసరించి తయారు చేయబడుచున్నవి. ఇండియాలో శ్రామికులు, అమెరికాలో మూలధన వస్తువులు సమృద్ధంగా ఉన్నాయనుకుందాము. ఇండియాలో మూలధనం కంటే శ్రమ అధిక పరిమాణంలో ఉండుట వలన శ్రమ మూలధనం కంటే చౌక. అనగా వేతనం రేట్లు తక్కువగా ఉంటాయి. అందువలన వరిధాన్యము శ్రమ సాంద్రత పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసే వస్తువు కాబట్టి ట్రాక్టర్ల కంటే తక్కువ ధరకు వరి ఇండియాలో ఉత్పత్తి చేయబడును. అదేవిధముగా అమెరికాలో మూలధనం



BRAOU

శ్రమ కంటే చౌకగాను, అధిక మూలధనం అవసరమైన ట్రాక్టర్లను వరికంటే తక్కువ వ్యయంలో ఉత్పత్తి చేస్తుంది.

ఒక దేశం ఎక్కువ వ్యయంలో ఉత్పత్తి చేసే వస్తువులను దిగుమతి చేసుకుంటూ తక్కువ వ్యయంతో చేసే వస్తువులను తయారు చేసిఇతర దేశాలకు ఎగుమతి చేయడం సాధారణంగా జరిగేవిషయమే. ఇండియా వరిని ఉత్పత్తి చేయడంలో తులనాత్మక ప్రయోజనం పొందుతుంది గాన, చౌకగా అధిక పరిమాణంలో అందుబాటులో ఉండే శ్రమనుపయోగిస్తూ శ్రమ సాంద్రత పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసే వరినేఉత్పత్తి చేస్తుంది. అనగా ఇండియాలో సమృద్ధంగా లభించే శ్రమను విస్తృతంగా ఉపయోగించి వరినుత్పత్తి చేసి ఎగుమతి చేయును. కొరతగా వున్న మూలధన వస్తువులను ఉపయోగించి ఉత్పత్తి జేసే ట్రాక్టర్లను, అనగా యంత్రాలను అధికంగా ఉపయోగించి తయారుచేసే ట్రాక్టర్లను అమెరికా నుండి దిగుమతి చేసుకుంటుంది.

అమెరికా మూలధనం సమృద్ధంగా గల దేశము కాబట్టి ఆదేశంలో మూలధనం చౌక. అందువలన మూలధన సాంద్రతా పద్ధతుల నుపయోగించి చేసేట్రాక్టర్లను వరికంటే తక్కువ వ్యయంతో ఉత్పత్తి చేయగలదు. ఆ దేశం ట్రాక్టర్లను ఎగుమతి చేస్తూ, కావలసిన వరిధాన్యాన్ని దిగుమతి చేసుకొంటుంది.

పై పరిస్థితుల ఆధారంగా, ఇండియా మరియు అమెరికాల మధ్య ప్రత్యేకీకరణ మరియు వ్యాపారం వీలవుతుంది. ఇండియా ప్రత్యేకంగా వరినుత్పత్తి జేస్తూ మిగులు వరిని ట్రాక్టర్ల కొనుగోలు కోసం అమెరికాకు ఎగుమతి చేయును. అమెరికా ట్రాక్టర్ల తయారీలో ప్రత్యేకత కలిగి, వరి దిగుమతి కోసం మిగులు ట్రాక్టర్లను మారకంగా వాడుకొనును. రెండు దేశాలలో కారకాల ధరలు–అనగా వేతనము రేటు మరియు వడ్డీరేటు–సమానమయ్యేంతవరకువ్యాపారం ఆ దేశాల మధ్య విస్తరిస్తుంది. వ్యాపార ప్రారంభదశలో అమెరికాలోకంటే ఇండియాలోవేతనపు రేటు తక్కువగా ఉండును. అదే వడ్డీరేటు ఇండియాలో అమెరికాలో కంటే ఎక్కువగా ఉండును. రెండు దేశాల మధ్య వ్యాపారం పెరిగిన కొలది ఇండియాలో వరి ఉత్పత్తి పెరిగి, శ్రామికుల డిమాండ్ ఎక్కువై, మూలధన వస్తువులకు డిమాండ్ తగ్గుతుంది. దీనికి భిన్నమైన పరిస్థితి అమెరికాలోఉంటుంది. విదేశ వ్యాపార నిమిత్తం అమెరికా ట్రాక్టర్ల ఉత్పత్తిని పెంచినపుడు మూలధన డిమాండ్ శ్రమకంటే ఎక్కువవుతుంది. అప్పుడు ఆ దేశంలో వడ్డీ రేటు పెరిగి, వేతనము రేటు పడిపోతుంది. ఈ విధంగా, రెండుదేశాల మధ్య వ్యాపారం వలన వేతనపు రేటు, వడ్డీరేటు సమానమవుతాయి. ఇక్కడ వ్యాపారం ఆగిపోదు. కానీ ఇంకా వ్యాపారాభివృద్ధి జరుగదని గుర్తించుకోవలసి యుంటుంది.

## 20.3.2 పరిమితులు

నవీన సిద్ధాంతం సాంప్రదాయ సిద్ధాంతము కంటే వ్యయాల తారతమ్యాల గురించి మెరుగైన శాస్త్రీయ వివరణను ఇచ్చుచున్నదనే విషయం పై విశ్లేషణ ద్వారా తెలియుచున్నది. కాని ఇదికూడా సాంప్రదాయ సిద్ధాంతము మాదిరిగా అచలనత్వము మరియు అసత్యమైన ప్రమేయాలపై ఆధారపడియున్నది. ఉత్పత్తి పద్ధతులు, అభిరుచులు మారకుండా ఉంటాయి. వనరుల సంపూర్ణ ఉద్యోగిత మరియు సంపూర్ణ మార్కెట్ పద్ధతులు ఉంటాయనే ప్రమేయాలు రెండు సిద్ధాంతాల యందున్నవి. ఒక వస్తువును ఉత్పత్తి చేయుటకు వాడే పద్ధతి ప్రపంచంలోని అన్ని దేశాలలోను ఒకే విధంగా ఉంటుందని చేయబడిన ప్రమేయము నవీన సిద్ధాంతపు ముఖ్యలోపము. వస్త్రాలను చేతి మగ్గాలపై, మర మగ్గాలపై, మరియు నవీన యంత్రాలచే నడిచే ఫ్యాక్టరీలలో కూడా తయారుచేయుట చూస్తున్నాము. ఈ పరిస్థితికి భిన్నంగా బట్టలనుత్పత్తి చేసేటందుకు వాడే ఉత్పత్తి పద్ధతి ప్రతిదేశంలోను ఒకే విధంగా ఉంటుందని నవీన సిద్ధాంతములో ప్రమేయం చేయడం సత్యదూరమైన విషయం. అచలనత్వము (static nature) కలిగిన ఈ సిద్ధాంతము అభివృద్ధి చెందిన మరియు వెనుకబడిన ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగే వ్యాపార విధానము గురించి సరైన వివరణ ఇవ్వలేదు. లియోంటిఫ్ ఈ సిద్ధాంతమును అమెరికా విషయంలో పరీక్షించాడు. అమెరికా దేశంలో మూలధనం కావలసినంతగాను, శ్రమ కొరతగాను ఉందని సాధారణంగా అందరు నమ్ముతారు. అందువలన ఈ దేశము మూలధన సాంద్రతా వస్తువులను ఎగుమతి చేస్తూ శ్రమ సాంద్రత వస్తువులను దిగుమతి చేసుకొంటుంది. అమెరికా ఎగుమతి దిగుమతులు దీనికి భిన్నంగా ఉన్నవని

లియోంటిఫ్ కనుగొన్నాడు. అనగా శ్రమ సాంద్రత గల ఉత్పత్తులు ఎగుమతులకుగాను మరియు మూలధన సాంద్రత వస్తువులు దిగుమతి చేసుకొను వస్తువులుగా ఉన్నవని విషదమైనది. ఈ వింతయైన ఫలితాన్ని "లియోంటిఫ్ వైపరీత్యము"గా పేర్కొనబడినది.

## 20.4 సారాంశము / ముగింపు

వాస్తవ ప్రపంచంలో జరిగే అంతర్జాతీయ వ్యాపార పరిస్థితులను ఏ సిద్ధాంతం కూడా - సాంప్రదాయ లేదా నవీన సిద్ధాంతాలు-సంతృప్తి కరమైన వివరణను ఇవ్వలేవని తెలియుచున్నది. దీనికి కారణం ఒక దేశపు ఎగుమతులు మరియు దిగుమతులు, చారిత్రక పరిస్థితులు, ప్రభుత్వ విధానము, ఆర్థికాభివృద్ధి స్థాయి, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితి, వీటితో పాటు భౌగోళిక పరిస్థితులు మరియు కారకాల లభ్యత (factor endowments) అనే వివిధ కారణాల వల్ల నిర్ణయింపబడటమే అని చెప్పవచ్చును.

రచన : ఆచార్య తిప్పారెడ్డి

## 20.5 సంప్రదించు పుస్తకాలు


1. Sodersten B.O. : International Economics
2. David Young : International Economics
3. Enke & Scleva : International Economics


## 20.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబు వ్రాయుము.

1. రికార్డో తులనాత్మక ప్రయోజన సిద్ధాంతము గురించి వివరింపుము.
2. నవీన అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతమును విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబు వ్రాయుము.

1. ఆడమ్‌స్మిత్ నిరపేక్ష ప్రయోజన సిద్ధాంతమును తెలుపుము.
2. సాంప్రదాయ వ్యాపార సిద్ధాంతపు ప్రమేయములేవి?
3. హెక్సర్ - బహ్లిన సిద్ధాంతపు ముఖ్య ప్రమేయములను తెలుపుము?
4. లియోన్‌టిఫ్ వైపరీత్యము అనగా నేమి?
5. కారకాల లభ్యత ఆధారంగా ఒక దేశపు వ్యాపార విదానమును వివరింపుము.

●●●

# భాగం – 21 : వర్తక నిబంధనలు – వర్తకం వల్ల లాభాలు

## విషయ క్రమం

21.0 ఉద్దేశాలు
21.1 పరిచయం
21.2 వర్తక నిబంధనల అర్థ వివరణ
21.3 వర్తక నిబంధనలు వివిధ భావనలు
21.4 వర్తక నిబంధనలను ప్రభావితం చేసే అంశాలు
21.5 వర్తక నిబంధనలు – వర్తకం యొక్క లాభాల సూచిక
21.6 వర్తక నిబంధనలను లెక్కించడంలో గల యిబ్బందులు
21.7 సారాంశము
21.8 సంప్రదాంపు గ్రంథాలు
21.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 21.0 ఉద్దేశాలు / లక్ష్యాలు

ఈ యూనిట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం వర్తక నిబంధనలలో గల వివిధ భావనలు వాటిని లెక్కించే పద్ధతులను తెలుసుకోవడం . ఈ భాగం చదివిన తరువాత మీరు

- వర్తక నిబంధనలంటే అర్థం తెలుసుకుంటారు.
- వర్తక నిబంధనలలోని వివిధ భావనలతో పరిచయం అవుతుంది.
- వర్తక నిబంధనలను ప్రభావితం చేసే వివిధ అంశాలు మరియు
- వర్తన నిబంధనలను లెక్కిచడంలో గల యిబ్బందులను గుర్తించగలుగుతారు.

## 21.1 పరిచయం

ఇంతకు ముందు భాగంలో అంతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేకమైన సిద్ధాంతం ఆవశ్యకత మరియు అంతర్జాతీయ వర్తకపు సాంప్రదాయ, ఆధునిక సిద్ధాంతాలను గురించి తెలుసుకున్నారు. ఈ భాగంలో వర్తక నిబంధనలతో గల వివిద భావనలు వాటిని ప్రభావితం చేసే వివిధ అంశాల గురించి తెలుసుకుంటాం. ఇక్కడ వర్తక నిబంధనలు అనే పదం అంతర్జాతీయ వర్తకానికే అన్వయిస్తుంది. కాని పారిశ్రామిక వ్యవసాయ రంగాలకు మాత్రం కాదు.

## 21.2 వర్తక నిబంధనలు – అర్థ వివరణ

అంతర్జాతీయ వ్యాపారంలో విధాన నిర్ణాయకులచే అత్యధికంగా వాడబడే పదం వర్తక నిబంధనలు. రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య వ్యాపార లావాదేవీలున్నను, కొన్ని వస్తువులను రెండు దేశాలు పరస్పరం అమ్ముతాయి. ఈ రకంగా రెండు దేశాల మధ్య భౌతికంగా వస్తువులు ఏ నిష్పత్తిలో మారకం జరుపబడతాయే దానినే 'వర్తక నిబంధనలు' అంటారు. ఎగుమతి వస్తువులు, దిగుమతి వస్తువులు ఏ నిష్పత్తిలో వినిమయం చేయబడుతున్నాయో వర్తక నిబంధనలు తెలియచేస్తాయి. వీటి ద్వారా వస్తువులను ఏ మేరకు అమ్మింది, ఏ ఏమేరకు కొన్నది? ఏఏ ధరలు వద్ద అనే విషయం వెల్లడవుతుంది. ఒక దేశం ఎగుమతుల విలువ ఎంత? దానికి బదులుగా దిగుమతులు ఏ మేరకు జరిగాయి అనేది వీటి ద్వారా తెలుస్తుంది. వీటి ద్వారా ఒక దేశం తన

వస్తువులను ఏ రేటులో మారకం చేసుకునేది తెలుస్తుంది.

రెండు దేశాల మధ్య అనేక వస్తువుల ఎగుమతి, దిగుమతి అయినపుడు వినిమయపు రేటును భౌతిక ప్రమాణాల నిష్పత్తిలో చెప్పలేము. వస్తువులను వివిధ రకాల భౌతిక ప్రమాణాలలో కొలవడమే దీనికి కారణము. వస్త్రాలను మీటర్లలోను, బియ్యాన్ని క్వింటాళ్ళలోను, ఇనుమును టన్నులలోను కొలుస్తారు. ఇటువంటి స్థితిని వర్తక నిబంధనలను ధరల నిష్పత్తిలో చెప్పాల్సి ఉంటుంది. వర్తకపు నిబంధనలను ఎగుమతి ధరల సూచీ సంఖ్యను, దిగుమతి ధరల సూచీ సంఖ్యకు ఉన్న నిష్పత్తిగా చూపించాలి.

$$\text{వర్తక నిబంధనలు} = \frac{\text{దిగుమతి ధరలు}}{\text{ఎగుమతి ధరలు}}$$

## 21.3 వర్తక నిబంధనలు – వివిధ భావనలు

వినిమయపు రేటులో వివిధ భావనలను వివిధ రచయితలు వెలిబుచ్చారు. ఈ రకమైన వివిధ భావనలను మేయర్ మూడు ప్రధాన రకాలుగా వర్గీకరించారు.

**I. వస్తు మార్పిడి నిష్పత్తికి సంబంధించినవి :**

ఎ) నికర వస్తు వినిమయ వర్తక నిబంధనలు
(Net Barter terms of trade)

బి) స్థూల వస్తు వినిమయం వర్తక నిబంధనలు
(Grams Barter terms of trade)

సి) ఆదాయాత్మక వర్తక నిబంధనలు
(Income terms of trade)

**II. ఉత్పత్తి కారకాల మార్పిడికి సంబంధించినవి**

ఎ) ఒకే ఉత్పత్తి సాధనం వర్తక నిబంధనలు
(Single factoral terms of trade)

బి) రెండు ఉత్పత్తి సాధనాల వర్తక నిబంధనలు
(Double factoral terms of trade)

**III. అంతర్జాతీయ వ్యాపారంలోని ప్రయోజనాలను విశ్లేషించినవి**

1. వాస్తవిక వ్యయ వర్తక నిబంధనలు
(Real cost terms of trade)
2. ప్రయోజన వర్తక నిబంధనలు
(Utility terms of trade)

పైన పేర్కొన్న వివిధ వర్తక నిబంధనల భావనలు క్రింద వివరించబడ్డాయి.

### 21.3.1 నికర వస్తు వినిమయ వర్తక నిబంధనలు

నికరమైన వస్తు వర్తక నిబంధనలుగా ప్రసిద్ధికెక్కిన ఈ భావనను ఫ్రాంక్ విలియం టాసిగ్ ప్రవేశపెట్టాడు. దిగుమతి ధరలు ఎగుమతి ధరలు నిష్పత్తులను తెలియచేసే ఈ భావనను ఈ క్రింది విధంగా విపులీకరించవచ్చు.

BRAOU

$$N = \frac{Px}{PM}$$

N అంటే నికరమైన వర్తక నిబంధనలు
Px అంటే ఎగుమతుల ధర సూచీ సంఖ్య
PM అంటే దిగుమతుల ధర సూచీ సంఖ్య

ఈ సమీకరణంలో ఎగుమతలు ధర సూచీ సంఖ్య (Px) పెరుగుతూ ఉంది, దిగుమతుల ధర సూచీ సంఖ్య (PM) స్థిరంగా ఉన్నప్పుడు నిర్దిష్ట పరిమాణము గల దిగుమతులను యింతకు ముందుకన్నా తక్కువ విలువ గల ఎగుమతుల ద్వారా పొందవచ్చును. ఇది ఏ దేశానికైనా మంచిది కూడాను. అలా కాకుండా దిగుమతుల సూచీ సంఖ్య పెరుగుతూ ఉంటే నికరమైన వర్తక నిబంధనలు పడిపోయి మొత్తం మీద వర్తక నిబంధనలు ఆదేశానికి అంత ప్రయోజనాన్ని చేకూర్చవు.

ఈ నికరమైన వర్తక నిబంధనలేవీ ఒకటి కంటే ఎక్కువ వస్తువుల ఎగుమతుల, దిగుమతుల విషయంలో వాడుతున్న ఎగుమతి, దిగుమతిల ధరల సూచికలను వాడతాము. కాని ప్రత్యేకమైన వస్తువుల యొక్క ఎగుమతి, దిగుమతి ధరలను ఉపయోగించం.

రెండుకాలాల మధ్య వర్తక నిబంధనలలో ఉన్న మార్పులను పోల్చి చూడాలనుకున్నప్పుడు ఈ క్రింది నిష్పత్తులను వాడుతాము.

$$\frac{Px1}{PM1} = \frac{Pxo}{PMo}$$

పై సమీకరణంలో 1 మరియు 'O' అనేవి ప్రస్తుత మరియు ఆధార సంవత్సరాలకు సంబంధించినవి. ఆధార సంవత్సరములో ఎగుమతి, దిగుమతుల ధరలు సూచీ సంఖ్యలు అంటే PXo మరియు PMo ఎల్లపుడూ 100 గానే ఉంటాయి. అందువల్ల వర్తక నిబంధనలు

$$\frac{100}{100} = 1$$

అలా కాకుండా ప్రస్తుత సంవత్సరంలో ఎగుమతి ధర సూచీ సంఖ్య 130 ఉండి, దిగుమతి ధర సూచీ సంఖ్య 100 ఉన్నట్లయితే అప్పుడు వర్తక నిబంధనలు 130/100= 1.3. నికరమైన వస్తు వర్తక నిబంధన ప్రస్తుతం సంవత్సరంలో 1.3 ఉన్నదంటే ఆధార సంవత్సరపు నికర వస్తు వర్తక నిబందన 1 కంటే ఎక్కువ అంటే 30 శాతం పెరుగుదల ఉన్నట్లు భావించాలి. ఎగుమతుల ధరలు దిగుమతుల ధరల కంటే పెరిగినట్లయితే వర్తక నిబంధనలు అభివృద్ధి చెంది ఆ దేశానికి అనుకూలంగా ఉంటుంది. అలా కాకుండా ఎగుమతుల ధరల కంటే, దిగుమతుల ధరలే పెరిగినట్లయితే వర్తక నిబందనలు పడిపోయి వ్యాపారం ఆ దేశానికి ప్రతికూలంగా ఉంటుంది.

ఈ నికరమైన వస్తు వర్తక నిబంధనలేవీ ఎంతసేపు సాపేక్ష ధరల కదలికల మీద ఆధారపడి ఉంటాయి. ఒక దేశపు వ్యాపారాన్ని ప్రభావితం చేసే ఎగుమతి, దిగుమతుల పరిమాణం,ఎగుమతి, దిగుమతుల కలయిక, ఎగుమతి దిగుమతుల నాణ్యత మొదయిన యితర ముఖ్యాంశాలను యిది పరిగణనలోకి తీసుకోదు.

ఎగుమతుల ధరలు, ఎగుమతి చేసే వస్తువుల ఉత్పత్తి వ్యయం తగ్గినందువల్ల పడిపోయినట్లయితే దాని వల్ల ఆ దేశం విదేశీ వ్యాపారం నుండి పొందే ప్రయోజనంలో తగ్గుదల ఏమీ ఉండదు. అని జె.యస్.మిల్. అభిప్రాయపడ్డారు. కాకపోతే అది వర్తక నిబంధనల విషయంలో ఆదేశానికి అంత అనుకూలంగా ఉండదు. కాబట్టి వ్యాపారంలో లాభాన్ని అంచనా వేయడానికిది అంత ప్రయోజనకారి కాదనే అంశాన్ని అందరూ గుర్తించటం జరిగింది.

### 21.3.2 స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధనలు

( Gross Barter terms of Trade)

ఇందులో ఎగుమతి, దిగుమతుల వస్తు పరిమాణాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. దీనిలో దేశంలోని మొత్తం దిగుమతుల భౌతిక పరిమాణానికి ఎగుమతుల భౌతి పరిమాణానికి గల నిష్పత్తిని తెలుసుకోవచ్చు. ఈ నిష్పత్తి ఎక్కువ ఉన్నట్లయితే స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధనలు ఆ దేశానికి బాగా అనుకూలంగా ఉన్నట్లు. ఈ స్థూ ల వస్తు వినిమయ వర్తక నిబంధనలను ఈ విధంగా సూచించవచ్చు.

$$GT = \frac{QM}{QX}$$

Gt అంటే స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధన

QM అంటే దిగుమతుల పరిమాణ సూచీ సంఖ్య

Qx అంటే ఎగుమతుల పరిమాణ సూచీ సంఖ్య

రెండు కాలాల మధ్య ఖచ్చితమైన వస్తు వర్తక నిబంధనలను పోల్చడానికి ఎగుమతుల, దిగుమతుల పరిమాణపు సూచీ సంఖ్యలను ఉపయోగిస్తాం. అంటే పరిమాణాలు ఒక్కటే కాదన్నమాట. అప్పుడు ఈ సమీకరణాన్ని ఇలా వివరించవచ్చు.

$$GT = \frac{QM1}{QX1} \quad \frac{QXo}{QMo}$$

Gt అంటే స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధన

Qx అంటే ఎగుమతుల పరిమాణ సూచీ సంఖ్య

QM అంటే దిగుమతుల పరిమాణ సూచీ సంఖ్య

O మరియు 1 అనేవి ఆధార సంవత్సరం మరియు ప్రస్తుత సంవత్సరం గురించి తెలియ చేస్తాయి. ఎగుమతులు మొత్తం సూచీ, దిగుమతుల మొత్తం సూచి ఆధార సంవత్సరం(1970)లో 100 ఉన్నాయనుకుందాం,. అదే 1990 నాటికి ఎగుమతుల సూచీ 140 కి దిగుమతుల సూచీ 190కి పెరిగిందని అనుకుందాం. ఈ పరిస్థితులలో స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధన

$$\frac{190}{140} \times \frac{100}{100}$$ = 1.35 కి సమానమవుతుంది. అంటే 1970లో ఆధార సంవత్సరంతో పోల్చినప్పుడు స్థూలవస్తు వినిమయ వర్తక నిబంధనలలో 35 శాతం పెరుగుదల ఉంది. అలా కాకుండా 1990 నాటికి దిగుమతి సూచి 131కి పెరిగి, ఎగుమతి సూచి 136కి పెరిగినట్లయితే స్థూల వస్తు వినిమయ వర్తక నిబందనలు ప్రతికూలంగా ఉన్నట్లు భావించాలి. అవి ఎలాగంటే

$$\frac{131}{136} \times \frac{100}{100}$$ = 1.96 అంటూ 1990లో దిగుమతులు 1970లో కంటే 4 శాతం తక్కువగా ఉన్నాయి. ఫలితంగా ఆ దేశం అంతర్జాతీయ వ్యాపారంలో నష్టపోతుందన్నమాట.

అయితే స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధనలనేవి వ్యాపారంలోని ప్రయోజనాలకు విశ్లేషించడాని సరయిన సూచిక కాదని చెప్పాలి. ఎందుకంటే స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధనలు ప్రతికూలంగా ఉన్నప్పటికి అంతర్జాతీయ వ్యాపారం వల్ల ప్రయోజనం ఉండటానికి ఆస్కారం ఉంది. ఉత్పత్తి కారకాల ఉత్పాదక ఎగుమతి విభాగంలో పెరిగినట్లయితే ఎగుమతి వస్తువుల ఉత్పత్తి, వ్యయం తగ్గుతుంది. అంతేకాకుండా ఈ వర్తక నిబంధనల మూలంగా మూలధనరాశి యొక్క కదలికలు మరియు ఆదేశం యొక్క ఆర్థిక వ్యవస్థ పై వాటి ప్రభావం కూడా తెలియదు.

రెండు దేశాల మధ్య ద్విపక్షంగా జరిగే ఆర్థిక కార్యకలాపాలు మాత్రమే ఉన్నప్పుడు వ్యాపార లాభాన్ని

BRAOU

సూచించడంలో నికరమైన వస్తు వినిమయపు రేటు సరి అయినదని టాసిగ్ అభిప్రాయం. ఈ విధంగా కాకుండా అప్పుడప్పుడు ఏక ముఖంగా జరిగే ఆర్థిక కార్యకలాపాలు కూడా (అసలు, వడ్డీ చెల్లింపులు) ఉంటే వ్యాపార లాభాన్ని సూచించడంలో నికరమైన వస్తు వినిమయ వర్తకనిబంధనల కంటే స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధనలే సరి అయినవని టాసిగ్ పేర్కొన్నాడు.

గతంలో ఒక దేశం నుండి పుచ్చుకున్న రుణాలకు సంబంధించి నేడు అసలు, వడ్డీ చెల్లింపులు జరుగుతూ ఉండవచ్చు. అటువంటి చెల్లింపులు ఏకముఖంగానే ఉంటాయి. దానికి సంబంధించి ఎగుమతులు, దిగుమతులు జరుగుతూ ఉండవచ్చు. ఆ కారణంల వల్ల వ్యాపార లాభాన్ని సూచించటంలో స్థూల వస్తు వినిమయ వర్తక నిబంధనలే మెరుగయినదని టాసిగ్ అభిప్రాయం.

### 21.3.3 ఆదాయాత్మక వర్తకపు నిబంధనలు

ఆదాయాత్మక వర్తక నిబందనలు రెండు దేశాల ఆదాయాలు ఏ నిష్పత్తిలో వ్యాపారంలో వినిమయం అవుతున్నాయో చూపిస్తుంది. ఈ వినిమయపు రేటు దానిలో వచ్చిన మార్పు ఒక దేశానికి ఎగుమతుల ద్వారా సమకూరిన దిగుమతి శక్తిని దానిలో వచ్చిన మార్పుని సూచిస్తుంది. వ్యాపారంలో ఒక దేశం పొందే లాభంలో వచ్చే మార్పును సూచించదు.

$$\text{ఆదాయాత్మక వర్తక నిబంధనలు} = \frac{\text{మొత్తం ఎగుమతి విలువ సూచీ సంఖ్య}}{\text{మొత్తం దిగుమతి విలువ సూచీ సంఖ్య}}$$

లేదా

$$\text{ఆదాయాత్మక వర్తక నిబంధనలు} = \frac{\text{మొత్తం ఎగుమతుల సూచీ సంఖ్య} \times \text{ఎగుమతుల మూలధన సూచీ సంఖ్య}}{\text{మొత్తం దిగుమతుల సూచీ సంఖ్య} \times \text{దిగుమతుల ధరల సూచీ సంఖ్య}}$$

వస్తు వినిమయపు రేటు, ఆదాయ వినిమయపు రేటుకు గల వ్యత్యాసాన్ని ఈ క్రింది ఉదాహరణ ద్వారా అర్థం చేసుకోవచ్చు.

విదేశీ వ్యాపారంలో ఎగుమతి వస్తువుల విలువ, దిగుమతి వస్తువుల విలువ సమానంగా ఉన్నాయని అనుకుందాము. ఈ స్థితిలో దిగుమతి వస్తువుల ధరలు, దిగుమతి వస్తు రాశులు స్థిరంగానే వుండి, ఎగుమతి వస్తువుల ధరలలో 10% పెరుగుదల వచ్చినదనుకొందాం. ఎగుమతి ధరలు పెరగడం ఫలితంగా ఎగుమతి వస్తురాశులు 10 శాతం తగ్గినాయి..

పై స్థితిలో ఎగుమతి వస్తువుల ధరలు స్థిరంగా ఉండగా, ఎగుమతి వస్తువుల ధరలలో 10 శాతం పెరుగుదల వల్ల వస్తు వినిమయపు రేటులో అభివృద్ధి ఉంటుంది. దాని ఫలితంగా అవే దిగుమతులను లోగడకన్న 10 శాతం తక్కువ మొత్తం ఎగుమతులలో కొనుగోలు చేసే అవకాశమేర్పడుతుంది. ఆదాయ వినిమయ రేటులో వచ్చిన మార్పును పరిశీలిద్దాం. ఎగుమతి ధరలు పెరిగిన అనుపాతంలోనే ఎగుమతులు తగ్గడం వల్ల మొత్తం ఎగుమతుల విలువ మారదు. ఆకారణంగా ఆదాయ వినిమయపు రేటులో ఏమార్పులేదు. ఎగుమతులు ద్వారా లభించిన దిగుమతి చేసుకునే శక్తిలో మార్పు ఉండదు.

ఈ విధమైన సారాంశాన్ని ఇంకో విధంగా కూడా అర్థం చేసుకోవచ్చు. ప్రారంభంలో ఒక దేశం ఎగుమతుల విలువ, దిగుమతుల విలువ సమానంగా ఉన్నాయనుకొందాము ఈ స్థితిలో దిగుమతి వస్తువుల ధరలు స్థిరంగా ఉండగా, ఎగుమతి వస్తువుల ధరలు 10 శాతం తగ్గినాయనుకుందాం. ధరలు తగ్గటంతో ఎగుమతి వస్తురాశులు 10 శాతం పెరిగినాయి.

దిగుమతి ధరలు స్థిరంగా ఉండగా ఎగుమతి ధరలలో 10 శాతం తగ్గుదల ఫలితంగా వస్తు వినిమయపు రేటు క్షీణిస్తుంది. వ్యాపారంలో లాభం తగ్గిందని చెప్పవచ్చు. లోగడు దిగుమతి చేసిన మేరకే దిగుమతి చేయటానికి లోగడ కన్న ఎగుమతులను 10 శాతం పెంచవలసి ఉంటుంది.



BRAOU

ఆదాయ వినిమయపు రేటులో వచ్చిన మార్పును చూద్దాము. ఎగుమతుల ధర తగ్గినప్పటికి అదే అనుపాతంలో ఎగుమతి వస్తురాశి పెరగటం వల్ల మొత్తం ఎగుమతి విలువలో మార్పు ఉండదు. ఆ కారణంగా ఎగుమతుల ద్వారా సమకూరిన దిగుమతి శక్తిలో మార్పులేదు. ఆదాయ వినిమయపు రేటు యథాతథంగానే ఉంది. వస్తు వినిమయపు రేటు క్షీణించినప్పటికి ఆదాయ వినిమయపు రేటులో ఆ విధమైన క్షీణత లేదు.

### 21.3.4 ఒకే ఉత్పత్తి సాధనం వర్తక నిబంధనలు

జాకబ్ వైనర్ ఈ భావనను వృద్ధిపరిచాడు. ఒక దేశంలోనే కల్గిన మార్పును మాత్రమే తీసుకొని వ్యాపారంలో ఉత్పత్తి సాధనాల వినిమయపు రేటు లెక్కిస్తే, అటువంటి వినిమయపు రేటును ఒకే ఉత్పత్తి సాధనం వర్తకనిబంధన అంటారు.

దీనిని ఈ క్రింది విధంగా సూచించవచ్చు.

$$S = N.ZX$$

S అంటే ఒకే ఉత్పత్తి సాధనం వినిమయపు రేటు

N అంటే నికరమైన వర్తక నిబంధనలు

ZX అంటే ఎగుమతుల ఉత్పాదక సూచీ సంఖ్య

వ్యాపారంలో లాభాలు లెక్కించటంలో నికరమైన వర్తక నిబంధనలో ఉన్న లోపాలను ఒకే ఉత్పత్తి సాధనం వినియోగపురేటు తొలగిస్తుంది. ఎగుమతి ధరలు 10 శాతం పడిపోయి ఎగుమతి వ్యయం 20 శాతం పడిపోయిందని అనుకుందాం. అటువంటి సందర్భంలో ఒకే ఉత్పత్తి సాధనపు వినిమయపురేటు

$$\frac{90}{100} \times 120 = 108$$ ఉంటుంది.

నికర వస్తు నిబంధనలలో 10 శాతం తగ్గుదల ఉన్నప్పటికి, దేశం యొక్క ఒకే ఉత్పత్తి సాధనపు వినిమయ రేటులో 8 శాతం పెరుగుదల ఉన్నది. ఇది ఎందువల్ల నంటే ఎగుమతి ధర సూచీ సంఖ్య పడిపోయిన దాని కంటే ఉత్పాదితం యొక్క ఉత్పత్తి ఎగుమతి విభాగంలో పెరగటాన సాధ్యమైంది. అందువల్ల వస్తు వర్తక నిబంధనల కంటే ఒకే ఉత్పత్తి సాధనపు వినిమయపు రేటు చాలా మెరుగయినదని చెప్పవచ్చు ఉదాహరణకు, ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న తరుణంలో కొత్త ఉత్పత్తి పద్ధతులను ప్రవేశపెట్టటం జరుగుతుంది. వాటి ద్వారా యూనిట్ ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. కాబట్టి వ్యాపారంలో లాభాన్ని లెక్కిండానికి వస్తు వర్తక నిబంధనలు సరిపోవని అర్థమవుతుంది.

అయితే దీనిలోను కొన్ని లోపాలు లేకపోలేదు. దిగుమతుల ఉత్పత్తి వ్యయాన్ని యిది లెక్కలోకి తీసుకొనక పోవటం దీనిలోని ముఖ్యమైన లోపం. ఈ లోపాన్ని సవరించేందుకు జాకబ్ వైనర్ యింకోసూచికను అభివృద్ధి చేశాడు. దానిని రెండు ఉత్పత్తి సాధనాల వినిమయపు రేటు అంటారు.

### 21.3.5 రెండు ఉత్పత్తి సాధనాల వర్తకనిబంధనలు

రెండు ఉత్పత్తి సాధనాల వినిమయపు రేటులో ఉత్పత్తి కారకాల ఉత్పత్తి అంటే దేశం యొక్క ఎగుమతి ఉత్పత్తులు మరియు విదేశీ ఉత్పత్తి కారకాలు ( దేశంయొక్క దిగుమతులను ఉత్పత్తి చేసేవి) రెండింటిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. వీటిని ఈ క్రింది విధంగా సమీకరణంలో చెప్పవచ్చు.

$$Dt = \frac{PX}{PM} \times \frac{ZX}{ZM}$$

Dt అంటే రెండు ఉత్పత్తి సాధనాల వినిమయపు రేటు

Zm అంటే ఎగుమతులలోని ఉత్పాదక సూచీ సంఖ్య



BRAOU

Zx అంటే దిగుమతులలోని ఉత్పాదక సూచీ సంఖ్య

Px మరియు Pm ఎగుమతి, దిగుమతి ధరల సూచికలు

ఒక వేళ ఎగుమతి ఉత్పాదక సూచి 20 శాతం పెరిగి దిగుమతి ఉత్పాదక సూచి 30 శాతం పెరిగినట్లయితే అప్పటి వరకూ అనుకూలంగా ఉన్న ఒకే ఉత్పత్తి సాధనం వినిమయపు రేటు ప్రతికూలంగా తయారవుతుంది. ఫలితంగా రెండు ఉత్పత్తిసాధనాల వర్తక నిబంధన ఒకే ఉత్పత్తి సాధనం వర్తక నిబంధన కంటే శాస్త్రీయమైనదని సరి అయిన సూచిక అని చెప్పవచ్చు.

అయితే ఆచరణలో ఈ రెండు భావనలు అంత ప్రయోజనకరమైనవి కావు. ఎందుకంటే కారకాల ఉత్పత్తిని లెక్కించడంలో రెండింటిలోను యిబ్బందులున్నాయి.

### 21.3.6. వాస్తవిక వ్యయ వర్తక నిబంధనలు

వాస్తవిక వ్యయ వర్తక నిబంధన అనే దాన్ని ఒకే ఉత్పత్తి సాధనం వినిమయపు రేటుని యూనిట్ ఎగుమతిలను ఉత్పత్తి చేయటానికయిన బాధలు యిబ్బందులు మొదలయిన వాటి పరిమాణంలో హెచ్చవేస్తే తెలుస్తుంది. దీన్నే ఈ క్రింది విధంగా చెప్పవచ్చు.

$$RT = ST / Rx = \frac{Px}{PM} \times ZX.Rx$$

దీనిలో $R_T$ అంటే వాస్తవిక వ్యయ వర్తక వినిమయపు రేటు

Rx - యూనిట్ ఎగుమతి ఉత్పత్తిలో ఎదురయిన యిబ్బందుల సూచి

Px Pm - ఎగుమతి, దిగుమతుల ధరల సూచీలు

Zx అంటే దిగుమతులలోని ఉత్పాదక సూచీ సంఖ్య

అంతర్జాతీయ వ్యాపారం ద్వారా ఒక దేశం ఎంత మేర వాస్తవికమైన ఆర్థిక శ్రేయస్సుని పొందినదని తెలియచేయటానికి వాస్తవిక వ్యయ వర్తక వినిమయపు రేటు చక్కటి సాధనమని పేర్కొనవచ్చు. అయితే యిది కూడా దిగుమతుల ఉత్పత్తిలో యిమిడి ఉన్న వాస్తవిక వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోరు. అందువల్ల ఈ లోపాన్ని సవరిస్తూ ప్రయోజన వర్తక వినిమయపు రేటుని జాకబ్ వైనర్ ప్రవేశపెట్టారు.

### 21.3.7 ప్రయోజనాత్మక వర్తక నిబంధనలు

ప్రయోజనాత్మక వర్తక నిబంధనలను సాపేక్ష ఆవశ్యకతల సూచికలను వ్యాపార వాస్తవిక వ్యయాలతో హెచ్చవేయగా పొందవచ్చు. లేదా దిగుమతులు ప్రయోజనము ద్వారా కనుగొనవచ్చును. దేశీయ వినియోగానికి ఉపయోగపడు వుత్పత్తి కారకాలను ఎగుమతులను పరిశ్రమలో ఉపయోగించటం ద్వారా పొందే ప్రయోజనం ద్వారా ప్రయోజనాత్మక వర్తక నిబంధనలను తెలుసుకోవచ్చు. ప్రయోజనాత్మక వర్తక వినిమయపు రేటుని యిలా చెప్పవచ్చు.

$$Tn = Tr.Um = \frac{Px}{PM} \times ZX.Rx.Um$$

వాస్తవిక వ్యయ వర్తకపు వినిమయపు రేటు మరియు ప్రయోజన వర్తక వినిమయపు రేటు అనే భావనలు రెండు విషయాత్మకమైనవి. వాటిని కొలవటం సాధ్యం కాదు. అందువల్ల నిజజీవితంలో యివి అసలే ఉపయోగపడవు. నిత్యవాడకంలో, వస్తు వినిమయపు రేటు నిబంధనలే. వ్యాపారంలోని ప్రయోజనాన్ని లెక్కించటానికి అనువైనవని చెప్పవచ్చు.

## 21.4 వర్తక నిబంధనలని ప్రభావితం చేసే అంశాలు

ఒక దేశపు వర్తక నిబంధనలనేవి ఆ దేశానికి యితర దేశాలతో గల ఎగుమతి డిమాండ్, దిగుమతి డిమాండ్, తీవ్రతలను బట్టి ఉంటాయి. ఇంకో విధంగా చెప్పాలంటే ఒక దేశపు వర్తక నిబంధనలు ఈ క్రింది అంశాలపై ఆధారపడి ఉంటాయి.

ఎ) ఆ దేశం యొక్క దిగుమతుల డిమాండ్ వ్యాకోచత్వం

బి) ఆ దేశం యొక్క ఎగుమతులకు విదేశాలలో గల డిమాండ్ వ్యాకోచత్వం

సి) ఆ దేశం యొక్క ఎగుమతుల సప్లయి వ్యాకోచత్వం

డి) ఆ దేశం యొక్క దిగుమతుల సప్లయి వ్యాకోచత్వం

ఈ నాలుగు రకాలయిన వ్యాకోచాలను 'రెసిప్రోకల్ డిమాండ్ వ్యాకోచత్వం' అని పిలుస్తారు. ఇవి దేశం యొక్క వర్తక నిబంధనలను మరియు దేశం యొక్క వర్తక నిబంధనలలో రెసిప్రోకల్ డిమాండ్ వల్ల వచ్చే మార్పులను సూచిస్తాయి. ఈ రెసిప్రోకల్ డిమాండ్ వ్యాకోచత్వమే ఒక దేశపు వర్తక నిబంధనలు నిర్ణయిస్తాయి. రెసిప్రోకల్ డిమాండ్ రెసిప్రోకల్ డిమాండ్‌లో వచ్చే మార్పుల మూలంగా వర్తక నిబంధనలలో తేడా లొస్తాయి. రెసిప్రోకల్ డిమాండ్ వ్యాకోచత్వం అనేది సాపేక్ష డిమాండ్ సాంద్రత మీద ఆధారపడి ఉంటుంది. అది తిరిగి జనాభా పెరుగుదల, ఎగుమతి, దిగుమతులు చేసుకుంటున్న వస్తువుల స్వభావం, ప్రభుత్వ వ్యాపార విధానం, పన్నులు దిగుమతి సామర్థ్యం మొదలయిన అంశాలమీద ఆధారపడి ఉంటుంది. ఈ అంశాలలో ఏ ఒక్కదానిలో కాని మొత్తం అంశాలలో కానీ ఏదైనా మార్పు సంభవిస్తే సాపేక్ష డిమాండ్ సాంద్రతలో తేడాలొచ్చి వర్తక నిబంధనలలో మార్పులు వస్తాయి. ఒక దేశపు వర్తకపు నిబంధనలను ప్రభావితం చేసే ప్రధానాంశాలేవిటంటేః

1. ఎగుమతి, దిగుమతుల డిమాండ్‌లో మార్పు
2. సుంకాలు
3. మూల్యహీనీకరణ
4. ప్రత్యామ్నాయల లభ్యత
5. ఆర్థికవృద్ధి

BRAOU

### 21.4.1 ఎగుమతి, దిగుమతుల డిమాండ్‌లో మార్పు – వర్తక నిబంధనలు

మిగిలిన పరిస్థితులలో మార్పు లేనపుడు, ఒక దేశపు దిగుమతుల డిమాండ్ పెరిగినపుడు, ఎగుమతులతో పోల్చినపుడు దిగుమతుల ధరలు కూడా పెరుగుతాయి. ఫలితంగా వర్తక నిబంధనలు ఆ దేశానికి అంత అనుకూలంగా ఉండవు. ఎందుకంటే తక్కువ దిగుమతులకే ఎక్కువ పరిమాణంలో ఎగుమతులు చేయల్సి వస్తుంది. అదే విధంగా ఎగుమతుల డిమాండ్ పెరిగినపుడు, తమ దిగుమతుల ధరలతో పోల్చినపుడు ఎగుమతుల ధరలు పెరిగి వస్తు వర్తక నిబంధనలు ఆ దేశానికి అనుకూలంగా ఉంటాయి.

### 21.4.2 సుంకాలు – వర్తక నిబంధనలు

ఒక దేశం తమ వర్తక నిబంధనలను మెరుగుపరచుకునేందుకు దిగుమతి సుంకాలను విధించవచ్చు దానిలో దిగుమతి సుంకాలు విధించే దేశానికి వర్తక నిబంధనలు అనుకూలంగా ఉంటాయి. ఏమైనప్పటికీ, సుంకాల ప్రత్యేక ప్రభావం అనేది ఆఫర్ రేఖ యొక్క వ్యాకోచం మీద ఆధారపడి ఉంటుంది. సుంకాలు ఎప్పుడు వర్తక నిబంధనలు అనుకూలంగా మారుస్తాయంటే ఎప్పుడైతే అవతలి దేశం యొక్క ఆఫర్ రేఖ వ్యాకోచతం ఒకటి కంటే ఎక్కువ ఉండి, అనంతం కన్నా తక్కువ (Less than infinity) ఉన్నప్పుడే అది సాధ్యపడుతుంది అవతలి దేశం కూడా సమానమైన స్థాయిలో గాని ఎక్కువ స్థాయిలో గాని సుంకాన్ని విధించి దిగుమతి సుంకాల

యొక్క ప్రభావాన్ని లేకుండా చేయవచ్చు.

### 21.4.3 మూల్యాహీనీకరణ – వర్తక నిబంధనలు

ఎగుమతి, దిగుమతుల సప్లయి వ్యాకోచత్వం, ఎగుమతి, దిగుమతి డిమాండ్ వ్యాకోచత్వం కంటే ఎక్కువ నిష్పత్తిలో ఉన్నట్లయితే మూల్యహీనీకరణ వల్ల ఆ దేశం యొక్క వర్తక నిబంధనల పరిస్థితి మరీ దిగజారతాయి.దానికంటే పునర్మూల్యాంకనం ( Revaluation ) కి పాల్పడినట్లయితే వర్తక నిబంధనలు అనుకూలంగా మారతాయి. ఎగుమతి, దిగుమతుల సప్లయి వ్యాకోచత్వం, ఎగుమతి, దిగుమతుల డిమాండ్ వ్యాకోచత్వానికి సమానంగా ఉన్నట్లయితే ఉత్పాదితం సప్లయి వ్యాకోచత్వాల ఉత్పాదితం డిమాండ్ వ్యాకోచత్వానికి సమానమైనప్పుడు మూల్యహీనికరణకు పాల్పడ్డా వర్తక నిబంధనలలో మార్పేమీ ఉండదు. ఇంకోరకంగా చెప్పాలంటే మూల్యాహీనీకరణ వల్ల వర్తక నిబంధనలు అనుకూలంగా మారవచ్చు, మార్పులేకుండా ఉండవచ్చు లేదా అనుకూలంగానయినా మారవచ్చు.

### 21.4.4 దిగుమతి ప్రత్యామ్నాయాలు – వర్తక నిబంధనలు

ఒక వేళ దిగుమతి వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులు పెద్ద పరిమాణాల్లో ఆ దేశంలోనే లభ్యమయ్యేటట్లుంటే దిగుమతులు చేసే దానికి వర్తక నిబంధనలు ప్రతికూలంగా ఉంటాయి. ప్రత్యామ్నాయాలు లేనట్లయితే దిగుమతి చేసే దేశం బలమైన స్థానంలో ఉండి బేరమాడి శక్తిని ఎక్కువ కలిగి ఉంటుంది. ఫలితంగా దిగుమతి చేసే దేశాన్ని వర్తక నిబంధనలు అనుకూలంగా ఉంటాయి.

### 21.4.5 ఆర్థిక వృద్ధి – వర్తక నిబంధనలు

ఆర్థికాభివృద్ధి సాధించటమంటే ఆ దేశం యొక్క స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల సాధించటం లేదా కొంత కాలంలో తలసరి ఆదాయంలో పెరుగుదలను సాధించటం ఉత్పత్తి కారకాలు ఎక్కువగా లభ్యం కావడం వల్ల, సాంకేతిక పరిజ్ఞానం పెరగటం వల్ల ఆర్థికాభివృద్ధి సిద్ధిస్తుంది. ఆర్థికాభివృద్ధి వల్ల ఎగుమతుల డిమాండ్ ఆదాయ వ్యాకోచత్వం మారతాయి. అదే విధంగా దిగుమతులు చేసుకునే వస్తువులను దేశంలోనే తయారు చేసుకోవటం పెరుగుతుంది. దీనిలో మొదటి దానిని ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం అని తర్వాత దానిని ఆదాయ సప్లయి వ్యాకోచత్వం అని పిలుస్తాము. అభివృద్ధి మూలంగా వర్తక నిబంధనలోని మార్పులు డిమాండ్, సప్లయ్‌ల ప్రభావాల సాపేక్ష గట్టి తనం మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం ఒకటి కంటే ఎక్కువ ఉండి, సప్లయి ఒకటి కంటే తక్కువ ఉంటే వర్తక నిబంధనలు క్షీణిస్తాయి. దానితో దిగుమతుల డిమాండ్ పెరుగుతుంది. అదే విధంగా ఆదాయ డిమాండ్ వ్యాకోచత్వం ఒకటి కంటే తక్కువ ఉండి సప్లయి ఒకటి కంటే ఎక్కువ ఉంటే వర్తకనిబంధనల స్థితి మెరుగవుతుంది. దీనికి గల కారణం దిగుమతుల డిమాండ్ పడిపోతుంది.

### 21.4.6 వ్యాపార ప్రయోజనాల సూచికగా వర్తక నిబంధనలు

వర్తక నిబంధనలనేవి ఒక దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన పాత్రని నిర్వహిస్తాయి. ఎందుకంటే అంతర్జాతీయ వ్యాపారం ద్వారా దేశానికి చేకూరే ప్రయోజనాన్ని యివే తెలుపుతాయి. వర్తక నిబంధనలు దేశానికి అనుగుణంగా కదులుతుంటే ఆ దేశం అంతర్జాతీయ వ్యాపారం వల్ల ప్రయోజనం పొందుతుంది. ఆ దేశపు ఆదాయం స్థాయిని పెంచుతుంది. అదే వర్తక నిబంధనలు ప్రతికూలంగా ఉంటే ప్రయోజనం కూడా ప్రతికూలంగానే ఉంటుంది. ఒక దేశపు దిగుమతుల ధరలతో పోల్చినపుడు ఎగుమతుల ధరలు పెరిగినట్లయితే అనుకూల వర్తక నిబంధనలున్నట్లు ఆర్థిక వేత్తల అభిప్రాయం అందువల్ల వ్యాపారం వల్ల ప్రయోజనం కూడా ప్రతికూలంగానే ఉంటుంది. అలా కాకుండా ఎగుమతి ధరల కంటే, దిగుమతి ధరలు పెరుగుతున్నట్లు వర్తక నిబంధనలు ప్రతికూలంగా తయారయి వ్యాపారంలో ప్రయోజనం తగ్గిపోతుంది.



A అనే దేశ పౌరులు Y అనే వస్తువుని B అనే దేశాన్నుండి కొనాలని ఉత్సాహపడుతున్నారు. కాని B

దేశస్థులు A అనే దేశం నుండి Xఅనే వస్తువును కొనటంలో అంత ఆసక్తి ప్రదర్శించటం లేదు. అటువంటప్పుడు వ్యాపారంలో లాభం ఎక్కువ భాగం B దేశానికే చెందుతుంది. రెండు దేశాల మధ్య వస్తువులు వినిమయం అయ్యే నిష్పత్తిని బట్టి వర్తక నిబంధనలు A కంటే B దేశానికే అనుకూలంగా ఉన్నాయి. దేశాల మధ్య వర్తక నిబంధనలను నిర్ణయించేటప్పుడు డిమాండ్ పరిస్థితులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని జె.యస్.మిల్ భావించారు. సప్లయి పరిస్థితుల పట్ల ఆయనంత శ్రద్ధ చూపలేదు. ఈ విషయాన్ని మార్షల్ అధ్యయనం చేశాడు. ఒక దేశం యొక్క వర్తక నిబంధనలు కేవలం డిమాండ్ పరిస్థితుల వల్లే ప్రభావితం కావు. దానితో పాటు ఆ దేశం యితర దేశాల మార్కెట్ల కనుగుణంగా తన సప్లయి పరిస్థితులను మార్చుకునే అంశం మీద కూడా ఆధారపడి ఉంటాయని మార్షల్ చెప్పాడు. ఈ డిమాండ్, సప్లయి వ్యాకోచత్వాల ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని మార్షల్ "ఆఫర్ రేఖను' అభివృద్ధి చేశాడు.

## 21.5 వర్తక నిబంధనలను లెక్కించడంలో గల యిబ్బందులు

ఆర్థికపరంగా వర్తక నిబంధనలనేవి ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉన్నప్పటికి వీటిని ఆచరణలో లెక్కించటంలో కొన్ని యిబ్బందులున్నాయి.

1. ధరల్లో సాపేక్ష మార్పులను లెక్కించటానికి ఎగుమతులు, దిగుమతి ధరల సూచీ సంఖ్యలను ఉపయోగిస్తున్నాం. ఈ సూచీ సంఖ్యల నిర్మాణానికి సరయిన ఆధార సంవత్సరాన్నిఎంపిక చేయటం చాలా అవసరం. ఈ రకంగా ఎంపికయిన ఆధార సంవత్సరం అన్ని రకాలుగా సాధారణ పరిస్థితులలో ఎంపిక అయి ఉండాలి. కాని వాస్తవ జీవితంలో ఏ సమస్య లేకుండా అత్యంత సాధారణమైన ఆధార సంవత్సరాన్ని వెదకటం చాలా కష్టం.

2) ఎగుమతి, దిగుమతి ధరల సూచీ సంఖ్యల వ్యాపారంలో ఉన్న వస్తువుల నాణ్యత గురించి అసలే పట్టించుకోవు. అదే విధంగా అంతర్జాతీయ వ్యాపారంలో ప్రవేశించే వస్తువుల సమ్మేళనం గురించి పట్టించుకోవు.

3) ఎగుమతి, దిగుమతుల మధ్య ఉండే కాలాంతం మూలంగా వర్తక నిబంధనలను ఖచ్చితంగా లెక్కించటం కష్టమవుతుంది.

వాస్తవిక మరియు ప్రయోజనాత్మక వర్తక నిబంధనలనేవి విషయాత్మకమైనవి (ప్రయోజనం శూన్యం) కాబట్టి వాటిని లెక్కించటం అసాధ్యం అందువల్ల ఆచరణలో అవి ఉపయోగపడవు.

BRAOU

## 21.6 సారాంశం మరియు ముగింపు

వర్తక నిబంధనలలో వివిధ భావనలను ఈ భాగంలో చర్చించటం జరిగింది. వర్తక నిబంధనలను ప్రభావితం చేసే వివిధ అంశాలయిన ఎగుమతి,దిగుమతి డిమాండ్‌లలో మార్పు కలగచేసే అంశాలు, సుంకాలు, మూల్యహీనీకరణ, దిగుమతుల ప్రతిస్థాపన, ఆర్థిక వృద్ధి మొదలయిన వాటిని వివరంగా చర్చించటం జరిగింది. వ్యాపారంలోని ప్రయోజనాలను లెక్కించుకోవటానికి వర్తక నిబంధనలను సూచికలుగా వాడుకోవచ్చు. అయితే వర్తక నిబంధనలను లెక్కించటంలో కొన్ని యిబ్బందులున్నాయి. వాటిని చివరి అంశాలలో చర్చించటం జరిగింది.

**రచన : డా॥. ఎన్. విజయ**

**అనువాదం : ఎన్. సత్యనారాయణ**

## 21.7 సంప్రదింపు గ్రంథాలు


1. B.O. Soderstein : International Economics
2. David Young : International Economics
3. Enke & Salora : International Economics


## 21.8 మాదిరి పరీక్ష ప్రశ్నలు

**I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం వ్రాయండి**

1. వర్తక నిబంధనలంటే ఏమిటి? వాటిని ఎలా నిర్ణయిస్తారు ?
2. వర్తక నిబంధనలలో గల వివిధ భావనలను పేర్కొనండి. వాటినిలెక్కించటంలో గల యిబ్బందులేవి?

**II. ఈ క్రింది వానికి 15 పంక్తులలో సమాధానం వ్రాయండి.**

1. వర్తక నిబంధనలకు, వర్తకం వల్ల ప్రయోజనాలకు గల సంబంధాన్ని తెలియజేయండి?
2. నికర వస్తు వర్తక నిబంధనలకు, స్థూల వస్తు వర్తక నిబంధనల మధ్య తేడాలను వివరించండి?
3. ఒకే ఉత్పత్తి కారక వర్తక నిబంధనలకు, రెండు ఉత్పత్తి కారకాల వర్తక నిబంధనలకు గల వ్యత్యాసాలను పేర్కొనండి?

●●●

BRAOU

# భాగం – 22 : విదేశ వ్యాపార చెల్లింపుల శేషం

## విషయ క్రమం


22.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

22.1 పరిచయం

22.2 వ్యాపార చెల్లింపుల శేషం మరియు వ్యాపార శేషం

22.3 కరెంటు మరియు మూలధన ఖాతాలు

22.4 విదేశీ వ్యాపార ఖాతా

22.5 విదేశీ వ్యాపార చెల్లింపుల పట్టిక ప్రయోజనాలు

22.6 సమతౌల్యం, మరియు అసమతౌల్యం

22.7 అసమతౌల్యంలోని రకాలు

22.8 అసమతౌల్యం యొక్క కారణాలు

22.9 విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు అసమతౌల్యమును సరిచేసే పద్ధతులు

22.10 సారాంశము / ముగింపు

22.11 సంప్రదించు పుస్తకాలు

22.12 నమూనా పరీక్షా ప్రశ్నలు


## 22.0 లక్ష్యాలు, ఉద్దేశాలు

విదేశీ వ్యాపార చెల్లింపులకు సంబంధించిన వివిధ అంశాల గురించి; వ్యాపార శేషం, చెల్లింపుల శేషం, కరెంటు ఖాతా, మూలధన ఖాతా, విదేశీ వ్యాపార ఖాతా శేషం, సమతౌల్యం, విదేశీ వ్యాపార చెల్లింపుల అసమతౌల్యం మొదలగు కీలక భావనల గురించి అసమతౌల్య పరిస్థితుల స్వభావం, కారణాలు మరియు నివారణోపాయాల గురించి చర్చించడం.

ఈ భాగం చదివిన తదుపరి మీరు ఈ క్రింది భావనలను అవగాహన చేసుకోగలుగుతారు.

- వ్యాపార చెల్లింపుల శేషం మరియు వ్యాపార శేషం ల మధ్య గల తారతమ్యాలను గుర్తించడం.
- విదేశీ వ్యాపార చెల్లింపుల పట్టికను వివరించడం.
- సమతౌల్య, అసమతౌల్య విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం భావనలను వివరించడం
- విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపుఅసమతౌల్యాన్ని సరిచేసే పద్ధతులను విశ్లేషించడం.

## 22.1 పరిచయం

ఈ భాగంలో మనం విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం భావనలు, వ్యాపార చెల్లింపుల పట్టిక మొదలగునవి వివరించనైనది. అంతేకాకుండా విదేశ వ్యాపార చెల్లింపుల అసమతౌల్యాన్ని ఏ విధంగా సరిచేయడమో తెల్పనైనది.

## 22.2 విదేశీ వ్యాపార శేషం – చెల్లింపుల శేషం

ఒక నిర్ణీత కాల వ్యవధిలో నివసించే వ్యక్తులు, సంస్థలు మరియు ప్రభుత్వం, ప్రపంచంలోని ఇతర దేశాల

BRAOU

మధ్య ఒక క్రమపద్ధతిలో ఖాతా వ్రాసి పెట్టబడిన ఆర్థిక సంబంధమైన లావాదేవీలన్నింటిని విదేశీ వ్యాపార చెల్లింపులని నిర్వచింపవచ్చును.

ఒక దేశస్తులు ఇతర దేశాలనుండి వస్తు, సేవలను కొంటారనే విషయం సాధరణంగా మనకు తెలిసిన విషయమే. ఒక దేశపు ప్రజలు పర్యాటకులుగా, లేదా విద్యార్థులుగా ఇతర దేశాలను సందర్శించవచ్చు. విదేశీ భీమాలు బ్యాంకులనులేదా రవాణాసేవలను వివిధ అవసరాల నిమిత్తం ఉపయోగించవచ్చు. ఈ వ్యాపార వ్యవహారాలన్నింటికిని విదేశాలకు ద్రవ్యా చెల్లించవలసి వస్తుంది. అదే విధముగా, ఒక దేశ ప్రజలు విదేశ నివాసులకు వస్తు సేవలను అమ్మవచ్చు. విదేశస్తులకు భీమా, బ్యాంకులు మరియు సదుపాయాలు కల్పించవచ్చును. విదేశీయులు ఈ దేశమును వివిధ అవసరాల నిమిత్తం సందర్శించవచ్చు. ఈ అంశాలన్నీ వ్యాపార వ్యవహారాలే. ఒక దేశస్తులు, ప్రపంచంలోని మిగతాదేశాలు చేసే చెల్లింపులను పొందుదురు. ఆర్థిక వ్యవహారాలన్నింటివలన ద్రవ్య చెల్లింపులు మరియు ద్రవ్యాన్ని పొందడం జరుగును. ఒక నిర్ణీత కాల వ్యవధిలో ఒ దేశానికి ప్రపంచంలోని ఇతర దేశాలకు మధ్య వ్రాసి పెట్టబడే అన్ని రకాల చెల్లింపులు మరియు పుచ్చుకొనే వాటిని విదేశ వ్యాపార చెల్లింపుల శేషము అని అంటారు.

ఒక దేశపు వ్యాపార వ్యవహార చెల్లింపుల విషయాలను 1వ పట్టిక ద్వారా చూపవచ్చు. విదేశీయులకు చేసే చెల్లింపులు ఖర్చు (debit) విషయాల వైపు, వారి నుండి పొందే అంశాలను జమ (credit) వైపు చూపడమైనది.

**1వ పట్టిక**

**ఒక దేశపు వ్యాపార చెల్లింపుల శేషము అంశాలు తెలిపే పట్టిక**

**కరెంటు ఖాతా**

B R A O U

| | జమ (+) (కోట్ల రూ.లలో) | | | ఖర్చు (–) ( కోట్ల రూ.లలో) | |
|---|---|---|---|---|---|
| 1. | వస్తువుల ఎగుమతులు | 1000 | 4. | వస్తువుల దిగుమతులు | 1500 |
| 2. | విదేశీయులకు మనం అందించిన సేవలు | | 5. | విదేశీయులు మనకు అందించిన సేవలు | |
| | a. భీమా మరియు బాంకులు | 100 | | a. భీమా మరియు బాంకులు | 20 |
| | b. రవాణా సేవలు | 50 | | b. రవాణా | 20 |
| | c. పర్యాటనలు | 30 | | c. పర్యాటనలు | 10 |
| | d. ఋణాలపై వడ్డీ మరియు డివిడెండ్లు | 100 | | d. ఋణాలపై వడ్డీ మరియు డివిడెండ్లు | 40 |
| 3. | తిరిగి చెల్లించనవసరము లేని బహుమతులు మొదలగునవి. | 20 | 6. | తిరిగి చెల్లించనవసరం లేని బహుమతులు మొదలగునవి | 10 |
| | మొత్తం | + 1300 | | | – 1600 |

కరెంటు ఖాతా శేషము -- 300

**మూలధన ఖాతా**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7. | దీర్ఘ మరియు స్వల్ప కాల ఋణాలు | 300 | 9. | దీర్ఘ మరియు స్వల్ప కాల ఋణాలు | 50 |
| 8. | బంగారం మరియు విదేశమారక నిల్వల తగ్గుదల | 100 | 10. | బంగారం మరియు విదేశమారక నిల్వల తగ్గుదల | 50 |
| | | + 400 | | | – 100 |

మూలధన ఖాతా శేషం = + 300

మొత్తం బ్యాలన్స్ + 1700 /- 700

వ్యాపార వ్యవహారాల స్వభావాన్ని బట్టి వాటిని అనేక రకాలుగా వర్గీకరించే వీలుంది. మొదటిది, ఎగుమతి, దిగుమతి వస్తువులను , వ్యాపార శేషము క్రింద వస్తువులుగా తెలుపబడును. ఇది ఎగుమతి మరియు దిగుమతి

వస్తువులకు గాను పుచ్చుకొనే మరియు చెల్లించే అంశాల కోసం వ్రాయబడిన (Record) దాని వ్యాపార శేషం
అని చెప్పవచ్చును. నిజానికి ఒక దేశమునుండి మరియొక దేశమునకు జరిగే వస్తుగమనాన్ని మనం చూడవచ్చు.
ఇది దృశ్య వ్యాపారము లేదా వస్తు వ్యాపారము అని పిలువబడుతుంది. 1 మరియు 4 అంశాలు ఈ వ్యాపార
వ్యవహారాలను తెలియజేయును. రెండవది, కొనే విదేశీ సేవలు భీమా, బాంకులు, రవాణా మొ॥ అంశములు లేదా
మనదేశంచే విదేశీయులకు అమ్మబడే భీమా, బాంకులు, రవాణా సేవలు మొదలగువాటిని అదృశ్యవ్యాపారము
లేదా శేషము క్రింద వ్రాయబడుతాయి. విదేశస్థుల నుండి సేకరించిన ఋణాలపై చెల్లించే వడ్డీ విదేశ పెట్టుబడి
దారుల స్వంత వాటాల్లపై డివిడెండు అదృశ్య వ్యాపార శేషము క్రింది చూపబడును. అదేవిధముగా, విదేశీయుల
ఋణాలపై వడ్డీ, విదేశ వాటాలపై డివిడెండ్లు ఈ ఖాతాలోని అంశములు. దేశాలమధ్య వస్తువు గమనాన్ని
చూడలేకపోయినప్పటికి, వాటి మధ్య జరిగే వ్యాపార వ్యవహారాలకు గాను పుచ్చుకొనే మరిము చెల్లించే అంశాలను
గమనించవచ్చు. అందువలన, అవి అదృశ్య వ్యాపార అంశాలు అని అంటారు. 2 మరియు 5 అంశాలు ఈ
వ్యాపార వ్యవహారాలకు సంబంధించిన విషయాలను పూర్తిగా తెలుపును.

ఇతర దేశాల నుండి పొందిన బహుమతులు, దానం చేయబడిన అంశాలు అన్నీ చెల్లించనవసరం లేని జమ
క్రిందికి వచ్చును. ఏ అమ్మకం లేకుండా లేదా, వస్తువు సేవల బదిలీ లేకుండా ఆర్జించే జమా అంశాలివి. ఇవన్నీ
ఒక వైపుగా మాత్రమే కనిపించే వ్యాపార వ్యవాహారాలు. ఎగుమతుల విషయంలో వస్తు సేవలను అమ్మడం ద్వారా
ఆర్జించడం జరుగుతుంది. అదేవిధంగా, ఒక దేశం కొన్ని సందర్భాలలో విదేశాలకు బహుమతులు, దానాలు
చెయ్యవచ్చును. ఉదా॥ అనేక దేశాలు ఇతోఫియాలోని కరువు బాధితులకు ఉచితంగా ఆహారధాన్యాలు,
మందులు పంపించుచున్నాయి. ఇవన్నియు తిరిగి చెల్లించనవసరం లేని అంశాల క్రిందికి వస్తాయి.3 మరియు
6 అంశాలు, ఇటువంటి పొందే మరియు చెలించే వాటిని తెలియజేయును.

1వపట్టికలోని 7,9 అంశాలు దీర్ఘకాల మరియు స్వల్పకాల ఋణాల గురించి తెలుపును. ఒక దేశము
పొందే ఋణాలు ఒకవైపు అప్పు అంశాలైనప్పటికి జమా క్రింద చూపబడుతాయి. ఒక దేశం విదేశస్థులకు బాండ్లను
లేదా ప్రామీసరి నోట్లను అమ్మినందుకు లేదా ఎగుమతి చేసినందుకు, ఆ దేశం ఋణాన్ని పొందుతుంది.
అప్పునిచ్చే దేశం విదేశం నుండి బాండ్ (ప్రామిసరినోటు) ను దిగుమతి చేసుకుంటుంది. దానికగాను అది
ద్రవ్యమును చెల్లిస్తుంది. ఇటువంటి వ్యాపార వ్యవహారములన్నీ ఖర్చు (debt) వైపు చూపించబడును.

బంగారం మరియు విదేశమారక నిల్వల అధికారిక మార్పులకు ప్రత్యేక ప్రాధాన్యత గలదు. ఒకవేళ, ఒక
దేశం బంగారం లేదా విదేశమారక నిల్వలను కోల్పోయిందంటే అది ఎగుమతి చేయుచున్నదని అర్థం
చేసుకోవాలి. ఇది ఒక జమా అంశముగా చూపబడును. అదేవిధముగా ఒకదేశం బంగారం లేదా విదేశీమారకనిల్వలను
విదేశాలనుండి ఆర్జించుచున్నది. అనగా అది దిగుమతి చేసుకుంటుందని అర్థం చేసుకోవలసియుంటుంది.
అందువలన ఇది ఖర్చువైపు అంశముగా చూపబడును. ఒకటవ పట్టికలో 8 మరియు 10 అంశములు ఈ వ్యాపార
వ్యవహారములను తెలియజేయును.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - 1**

1. విదేశ వ్యాపార శేషం అనగా నేమి?
2. విదేశ వ్యాపార చెల్లింపుల శేషం అనగా నేమి?

## 22.3 కరెంటు ఖాతా మూలధన ఖాతా

పట్టిక -1లో చూపినట్లుగా కరెంటు ఖాతా మూలధన ఖాతాలుగా అన్ని వ్యాపార వ్యవహారాలు
వర్గీకరించబడినవి. ప్రస్తుత జాతీయాదాయానికి సంబంధించిన వస్తుసేవల ఎగుమతి, దిగుమతులు కరెంటు

BRAOU

ఖాతా వ్యాపార వ్యవహారముల క్రిందికి వచ్చును. విదేశాలపై మున్ముందు ఎలాంటి బాధ్యత ఏర్పడనటువంటి, ఉన్న బాధ్యతలను తొలగింపలేని, చెల్లింపులు లేదా ఆదాలవంటివి దీనినే వేరొక రకంగా చెప్పవచ్చు. ఏ ఇతర అంశాలలో సంబంధం లేని వ్యాపార వ్యవహారాలుగాచెప్పవచ్చు. దీనికి భిన్నంగా, విదేశాలపై బాధ్యతలు ఉండే లేదా లేకుండే వ్యాపార వ్యవహారాలు మూలధన ఖాతా క్రిందికి వస్తాయి. ఒక దేశం ఇతర దేశం నుండి ఋణాన్ని పుచ్చుకున్నప్పుడు, అది అప్పుపై వడ్డీని ప్రతి సంవత్సరం చెల్లించాలి. కొన్ని సంవత్సరముల తరువాత అప్పును తిరిగి చెల్లించాలి. అనగా ఇతర దేశాలు ఆ దేశముపై హక్కులను సాధించిందని చెప్పవచ్చు. ఒక దేశము ఇతరులకు అప్పుఇచ్చినప్పుడు, అది ఇతరులపై హక్కులను కొంటుంది. సాధారణంగా మూలధనఖాతా వ్యాపార వ్యావహారాలను నష్టపరిహార లేదా సవరింపబడిన వ్యాపార వ్యవహారాలు అని పిలుస్తాము.

పట్టిక – 1లో విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు ఖాతాలు రెండు అంశాలలో నమోదు చేసే పద్ధతి (double entry book keeping) విధానంలో చూపడం గమనించవచ్చు. పొందే ఆదాయాల, చేసే చెల్లింపులు సమానం లేదా సమతూకం అయ్యే విధంగా చేయడమనే సులభ ఉద్దేశంపై ఆధారపడియున్నది. ఈ పద్ధతి వలన లోటు లేదా మిగులు విషయాలను తెలుసుకోవచ్చు. ఒక ఉదాహరణతో ఈ విషయాన్ని సులభంగా అర్థం చేసుకునేటందుకు ప్రయత్నిద్దాం. ఒక వ్యక్తి 10,000 రూ.లు విలువ గల వస్తు సేవలను ఒక సం॥కాలంలో కొన్నాడనుకొందాం. అతని ఆదాయం ఎంతయినప్పటికి, ఏదోవిధంగా 10,000 రూ.లు చెల్లించడమైనది. అతని ఆదాయం 8,000 రూ.లు మాత్రమే అనుకున్నట్లయితే 2,000 రూ.లు అతనికి లోటు అవుతుంది. అతడు ఇతరుల వద్దనుండి ఋణాన్నయినా తీసుకోవాలి. లేదా అంత విలువగల ఆస్తులనైనా అమ్మాలి, లేదా గత పొదుపునైనా ఈ అవసరం కోసం ఉపయోగించాలి. అతనికి ఏర్పడిన లోటును పూర్తిచేసేటుందుకుగాను, ఈ పద్ధతుల్లో ఒక దానిపైనా లేదా కొన్నింటిని కలిపి అయినా వాడవలసి యుంటుంది. అతడు మిగులు కలిగి యున్నపుడు, పరిస్థితి దీనికి భిన్నంగా ఉంటుంది.

### మీ అవగాహనను పరీక్షించుకోండి – 2

1. కరెంట్ ఖాతా అతనగా నేమి?
2. మూలధన ఖాతా అనగా నేమి?

## 22.4 అక్కౌంటింగ్ శేషము

ఒక దేశపు విదేశ వ్యాపార చెల్లింపుల మాదిరిగా, జమాఖర్చుల మధ్య ఎల్లప్పుడు సమానత ఉంటుంది. ఇటువంటి సమానతను అక్కౌంటింగ్ అంటారు. పట్టిక 1 ననుసరించి కరెంటు ఖాతాలో x–దేశము 1,300 కోట్ల రూపాయల సంపాదనలు మరియు 1,600 కోట్ల రూపాయల చెల్లింపులు ఉండటంచే 300 కోట్ల రూపాయల లోటు ఏర్పడినది. ఈ మేరకు ఆ దేశం యొక్క ఎగుమతి దిగుమతులకంటే తక్కువగా ఉన్నవి. x– దేశం దీర్ఘ మరియు స్వల్పకాల ఋణంగా తీసుకొని, బంగారం, విదేశ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. ఈ విధంగా కరెంటు ఖాతా 300 కోట్ల రూ.లను అంతే విలువ గల మూలధన ఖాతాలోని మిగులుతో సమానం చేయబడింది. ఒక దేశపు కరెంటు ఖాతాలో మిగులుతో, మూలధన ఖాతాలోని లోటును భర్తీ చేస్తారు. ఈ మిగులుతో ఉన్న దేశం, లోటు ననుభవించే దేశానికి అప్పు ఇస్తుంది లేదా కరెన్సీని పోగుచేస్తుంది లేదా బంగారాన్ని ఇతర దేశంనుండి కొంటుంది. ఈ విధంగా మిగులు పూర్తి చేయబడుతుంది. జమ (credit) అంశాల మొత్తము ఖర్చు ( debit ) అంశాల మొత్తానికి సమానమవుతుంది.

అక్కౌంటింగ్ శేషమనేది డబుల్ ఎంట్రీ బుక్ కీపింగ్ పద్ధతి యొక్క ముఖ్య లక్షణము. ఒక దేశపు విదేశ వ్యాపార చెల్లింపుల శేషంలో మిగులు లేదా లోటు ఉండవచ్చును. పట్టిక –1 ననుసరించి x – దేశం యొక్క చెల్లింపుల శేషంలో లోటు లేదా ప్రతికూల విదేశ వ్యాపార శేషం కలిగి యున్నట్లుగా తెలుస్తుంది. ఈ

లోటును కొంత బంగారు నిల్వలను అమ్మడం ద్వారా, మరికొంత ఇతర దేశాలనుండి ఋణాలను తీసుకోవడం ద్వారా భర్తీచేయడం జరుగుతుంది. ఒకవేళ ఒక దేశం మిగులు కలిగియున్నదనగా, అది అనుకూల చెల్లింపుల శేషమనవచ్చును. అదేశపు మిగులును బంగారం లేదా విదేశ కరెన్సీకొనుగోలు కోసం లేదా లోటుననుభవించే దేశాలకు అప్పులిచ్చేటందుకు ఉపయోగించవచ్చును.

## 22.5 విదేశీ చెల్లింపుల పట్టిక వల్ల ప్రయోజనాలు

దానంతటదే ఖాతా సమానం (account balance) కావడమనేది అంత ముఖ్యమైనది కాదనే విషయం తెలియుచున్నది. కరెంటు, మూలధన ఖాతాల స్వభావము మరియు వాటి మధ్య సంబంధాన్ని పరిశీలించిన మీదట ఒక దేశపు చెల్లింపుల శేషం పరిస్థితిని, స్వభావాన్ని అర్థం చేసుకోవడం వీలవుతుంది. ఒక దేశపు విదేశ వ్యాపార చెల్లింపుల శేషం ఆదేశపు ఆర్థిక స్థితికి సూచిక అని చెప్పవచ్చు. చెల్లింపుల శేషమనేది ఎగుమతి దిగుమతుల స్వభావమును, పరిమాణమును చూపును. ఏ మేరకు దిగుమతులకు చెల్లించగలుగుతుంది, ఇది మిగులున లేదా లోటును కలిగి యున్నదా? ఇతర దేశాలనుండి ఋణాలనేమయినా తీసుకొనుచున్నదా, లేదా అధిక దిగుమతుల కోసం బంగారం నిల్వలను అమ్ముచున్నదా, అనే విషయాల గురించి తెలుపును. దిగుమతులు విదేశ కరెన్సీకి గల డిమాండ్‌ను మరియు ఎగుమతులు సంపాదన లేదా విదేశకరెన్సి సప్లయ్‌ని, రెండింటిని పోల్చడం వలన ఈ దేశములో విదేశ మారకము మిగులు ఉన్నదా లేక కొరత ఉన్నాదనే పరిస్థితిని చూపును. ఇది తిరిగి, ఒక దేశపు కరెన్సీ బహిర్గత విలువ ఎంత ఎక్కువ లేదా తక్కువ ఉన్న విషయాలను తెలుపుతుంది. ఈ సమాచారమంతా సరియైన విధానాన్ని రూపొందించేటందుకు అత్యంత ప్రయోజనకారిగా ఉండును.

## 22.6 విదేశీ వ్యాపార చెల్లింపుల శేషంలో సమతౌల్య, అసమతౌల్యాలు

పైన చర్చించినట్లుగా, అకౌంటింగ్ శేషం ఒక సంపూర్ణ సాంకేతిక ధర్మం వంటిది. ఇది ఆర్థిక విశ్లేషణకు అంతగా ఉపయోగపడదు. చెల్లింపుల శేషపు సమతౌల్యం అనే భావన చాలా అర్థవంతమైనది. ఒక దేశం ఋణాలను ఇవ్వడం, తీసుకోవడం లేదా నికర కొనుగోలు లేకుండా లేదా బంగారం మరియు విదేశమారకనిల్వలను అమ్మడం చేయకుండానే వస్తు సేవల ఎగుమతి దిగుమతి సమానత్వము సాధించగలిగినప్పుడు ఆ దేశము సమతౌల్యంలో ఉందని చెప్పవచ్చును. ఈ నిర్వచనాన్ని ఈ విధంగా చెప్పవచ్చు. ఒక లోటు దేశం బంగారం మరియు విదేశ మారక నిల్వల అమ్మకం చేయడంగాని లేదా విదేశాలనుండి అప్పు తీసుకోవడం చేస్తుంది. అదే మిగులుదేశమైతే బంగారం మరియు విదేశ నిల్వను కొంటుంది లేదా ఇతర దేశాలకు అప్పులనిస్తుంది. మిగులు లేదా లోటును మూలధనఖాతాలో సరియైన మార్పులు చేయడం ద్వారా సవరించవచ్చు. ఎలాంటి సవరింపులు లేకుండా ఒక దేశము ఎగుమతి, దిగుమతుల మధ్య సమానత్వము సాధించిందంటే ఆ దేశపు చెల్లింపుల శేషం సమతౌల్యస్థితిలో ఉన్నదనవచ్చు. దీనినే వేరే విధంగా చెప్పవలెనన్న, మూలధన ఖాతాలో ఎలాంటి నష్టపరిహారగమనాలు లేవని చెప్పవచ్చు.

ఒక దేశము ఈ మార్పుల ద్వారా సమానత్వమును సాధించినచో అది సమతౌల్యస్థితిలో నున్నట్లుగా గుర్తింపబడును. కరెంటు ఖాతాలో మిగులు లేదా లోటు ఉన్నట్లయితే, మూలధనఖాతాలో సరియైన నష్టపరిహార కదలికలు ఉంటాయి. విదేశీవ్యాపార చెల్లింపుల శేషంలో లోటు ప్రతికూలశేషముగాను మరియు మిగులు అనుకూల శేషముగాను తెలుపవచ్చు. రెండు పరిస్థితులు అసమతౌల్యస్థితులు అవుతాయి. ఎందుకంటే, ప్రతిదానిలో బంగారం, విదేశ నిల్వలు మరియు మూలధన గమనాల వంటి నష్టపరిహార మార్పులు ఉంటమే అందుకు కారణం. చెల్లింపుల శేషంలో మిగులు లోటు కంటె సంతోషకరమైన పరిస్థితి అనడంలో తప్పు లేదు. ఒక లోటు దేశం బంగారాన్ని వదలుకోవడం లేదా విదేశాలనుండి ఋణాలను తీసుకోవడం వంటి కొన్ని అసంతోషకరమైన చర్యలు చేపట్టవలసి వస్తుంది.

చెల్లింపుల శేషంలో సమతౌల్యము కొన్ని సమయాల్లో చాలా స్పష్టంగా నిర్వచింపబడును. ఇది కేవలం కరెంటు ఖాతాలో జమాఖర్చుల మధ్య సమానత్వము కాదు. అప్పులు బంగారంలో కదలికలు లేకపోవడమేగాకుండా సంపూర్ణ ఉద్యోగిత మరియు ధరల స్థిరత్వ పరిస్థితులు కూడా ఉండవలె. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం లేదా అనవసరంగా ప్రభుత్వ నియంత్రణలు వంటివి ఉన్నట్లయితే కేవలం చెల్లింపుల శేషంలో సమతౌల్యం అర్థరహితమవుతుంది. ప్రతి సంవత్సరం చెల్లింపుల శేషంలో సమతౌల్య ఉండటం వీలు కాకపోవచ్చు. కొన్ని తప్పింపవీలులేని కారణములచే, ఒక సంవత్సరం మిగులు, మరియొక సం॥లో లోటు ఉండవచ్చును. ఒక ఆర్థిక వ్యవస్థలో సమతౌల్య లేదా అసమతౌల్య పరిస్థితి ఉందా అని తెలుసుకొనుటకుగాను కనీసం 3 సం॥ల నుండి 50 సం॥ల కాలాన్ని తీసుకొని పరిశీలించవలయునని తెలుపబడింది. ఒక్కొసారి, ప్రభుత్వ విధానం వల్ల అసమతౌల్యం ఏర్పడవచ్చు. అభివృద్ధి చెందే దేశం పారిశ్రామికీకరణకు గాను మూలధనసాధనాలను దిగుమతులను పెంచవచ్చు. ఆదేశం పారిశ్రామికాభివృద్ధి సాధించేవరకు లోటుననుభవిస్తుండవచ్చు. అటు తదుపరి ఎగుమతులను హెచ్చింపజేసే స్థాయికి ఎదగవచ్చు.

## 22.7 అసమతౌల్యంలోని రకాలు

విదేశ వ్యాపార చెల్లింపుల శేషంలో అసమతౌల్యం అనేక రకాలుగా ఉంటుంది. అవి, చక్రీయ, సెక్యూలర్, నిర్మాణాత్మక ( structural ) మరియు ప్రాథమిక ( fundamental ) అసమతౌల్యములు. స్వల్ప లేదా తాత్కాలిక కారణాల వల్ల ఎగుమతులు లేదా దిగుమతులలో వచ్చే ఆకస్మిక మార్పులకు చక్రీయ అసమతౌల్యం సంభవిస్తుంది. పంటలుపండకపోవడం, క్షామాలు లేదా ఋతుపవన సంబంధమైన మార్పులు ఈ పరిస్థితికి కారణం కావచ్చు. సాధరణంగా, ఒక సం॥లో లోటు తరువాత సంవత్సరంలో మిగులుగాను ఉంటూ ఇంచుమించుగా సగటున సమతౌల్యం ఉంటుంది.

దీర్ఘకాలంలో క్రమేపీ లోటు లేదా మిగులు సంభవించినట్లయితే, సెక్యులర్ అసమతౌల్యం అంటారు. ఒక దేశం పారిశ్రామికీకరణ వేగంగా జరపాలని వేసే పథకము 5 లేదా 10 సం॥లు లేదా ఇంకా ఎక్కువ కాలంలో ఎగుమతులకంటే దిగుమతులనధికం చేసేటందుకు వత్తిడి జరుగవచ్చు. పారిశ్రామికాభివృద్ధి జరిగిన పిదప ఆ దేశం ఎగుమతులు చేసే శక్తి పెరుగుతుంది. ఉదాహరణకు, ఇండియా గత 30 సం॥లుగా చెల్లింపుల శేషంలో లోటు ననుభవిస్తుంది. ఈ కాలమంతా అసమతౌల్యంతో గడచింది.

ప్రజల అభిరుచులలో మార్పులు లేదా ఉత్పత్తి పద్ధతులు నవీనం చేయబడినప్పుడు నిర్మాణాత్మక అసమతౌల్యం ఏర్పడును. ఈ మార్పులను నివారించేటందుగ్గాను కొన్ని సవరింపులు చేయబడతాయి. అప్పుడు అసమతౌల్య పరిస్థితులు సమసిపోవును.

ప్రభుత్వము అనేక చర్యలు తీసుకున్నప్పటికి విదేశ వ్యాపార చెల్లింపుల శేషంలో లోటు లేదా మిగులు దీర్ఘకాలం ఉన్నట్లయితే ఆ పరిస్థితిని ప్రాథమిక అసమతౌల్యం (fundamental disequilibrium) అని అంటారు. ఈ అసమతౌల్యంలో ఏదైన దేశం దీర్ఘకాలంనుండి బాధపడుచున్నప్పుడు, మూల్యహీనీకరణం మరియు మారక నియంత్రణావంటి పటిష్టమైన చర్యల గురించి ఆలోచించవలసియుంటుంది.

## 22.8 అసమతౌల్యమునకు గల కారణములు

అసమతౌల్య స్వభావమునకు సంబంధించి పైన చేసిన చర్చను దృష్టిలో ఉంచుకొని, క్లుప్తంగా అసమతౌల్యమునకు గల ముఖ్యకారణములను మనం వివరింపవచ్చును. మొదటిది, కాలానుగతమైన లేదా చక్రీయ మార్పులు ఎగుమతులు మరియు దిగుమతులలో మార్పులకు దారి తీయవచ్చు. అది అసమతౌల్యమునకు నాంది అవుతుంది. రెండవది, విదేశాలలో ప్రజల అభిరుచులు లేదా ఉత్పత్తి పద్ధతులలోని మార్పుల వల్ల,

ఎగుమతులకు సంబంధించిన డిమాండ్‌లో మార్పులు సంభవించవచ్చు. మన ఎగుమతుల కోసం విదేశాలనుండి పోటీ ఉండవచ్చు. మూడవది, ఒక దేశం ఆర్థికాభివృద్ధికై దిగుమతులను పెంచవచ్చు, అది ఆ దేశపు వ్యాపార చెల్లింపుల శేషంలో లోటుకు దారి తీస్తుంది. నాల్గవది, ద్రవ్యోల్బణం లేదా ప్రభుత్వ అమిత వ్యయం ఎగుమతులు పడిపోవడానికి దారి తీయవచ్చు. పెరిగే దిగుమతులు మరియు తగ్గిపోయే దిగుమతులు ఈ రెండింటి మధ్య తేడా అనగా అసమతౌల్యం ఎక్కువ అవుతుంది. పెరిగే ధరలు విదేశ వస్తువుల ఆకర్షణకు నాంది. కావున దిగుమతుల పెరుగుదలకు కారణభూతమవుతుంది. ఈ విధంగా అధిక వ్యయం దిగుమతుల డిమాండ్‌ను పెంచును.

ఒక దేశం చెల్లింపుల శేషంలో లోటు సమస్యను ఎదుర్కొంటున్నప్పుడు, ఆ లోటును భర్తీ చేసేటందుకుగాను బంగారం అమ్మడం లేదా గత విదేశమారక నిల్వల వాడకం లేదా ఇతర దేశాలనుండి ఋణాలను తీసుకోవలసి వసుంది. ఎక్కువకాలం ఏవిధానం కూడా ఉపయోగించడం సరియైనది కాదు. ఒక దేశం ఆధీనంలో ఉంటే బంగారం నిల్వలు లేదా విదేశ మారక నిధుల నిల్వలకు ఒక పరిమితి ఉంటుంది. పరిమితంగా ఉన్న నిల్వలను కోల్పోయినప్పుడు అది దివాల అవుతుంది. ఆ దేశం ప్రపంచ మార్కెట్‌లో గౌరవాన్ని కోల్పోతుంది. అదేవిధంగా, అది తీసుకోగల ఋణ పరిమితికి తిరిగి చెల్లించుట మరియు వడ్డీ భారం మోయటానికి ఒక పరిమితి ఉంటుంది. అందువల్ల స్వాభావికంగా కొన్ని సవరింపు చర్యలను పాటించడం పరిపాటి.

## 22.9 చెల్లింపుల శేషంలో అసమతౌల్యమును సరిచేయు పద్ధతులు

చెల్లింపుల శేషములోని అసమతౌల్యము ప్రభుత్వంచే సవరింపు చర్యలేవి లేకుండా దానంతటదే సరిచేయబడుతుందని సాంప్రదాయవాదుల అభిప్రాయము. ఒకదేశము లోటు కలిగిఉన్నచో అది ఆ మేరకు బంగారం నిల్వలను కోల్పోతుంది. బంగారు నిల్వల తరుగుదల ద్రవ్య సప్లయ్ తగ్గింపునకు దారితీస్తుంది. ఆ తరువాత ధరలు తగ్గుతాయి. తగ్గే ధరలు ఎగుమతులను పెంచుతూ, దిగుమతులను తగ్గింపజేస్తాయి. ఈ విధంగా లోటు దానంతటదే లేకుండా పోతుంది. అదేవిధంగా, ఒక మిగులు దేశం అధిక ఎగుమతులకు చెల్లింపుగా బంగారం నిల్వలను పొందును. దీని ఫలితం, హెచ్చు ద్రవ్య సప్లయ్, ధరల స్థాయిలో పెరుగుదలకు దారితీసుంది. ఇది ఎగుమతులను తగ్గించి దిగుమతుల పెంపునకు కారణభూతమవుతుంది. ఈ విధంగా మిగులు కనిపించకుండా పోవును.

దానంతట అదే జరిగే సవరింపు చర్య (a) ద్రవ్య సప్లయ్ పూర్తిగా బంగారం నిల్వలపై ఆధారపడి ఉన్నప్పుడు (b) ద్రవ్య సప్లయ్ ననుసరించి ధరలు మారే వీలున్నప్పుడు (c) ధరల మార్పు ఎగుమతి మరియు దిగుమతుల సప్లయ్ డిమాండ్ ల మార్పులకు కారణమయినప్పుడు మాత్రమే వీలవుతుందని గమనించవలెను. ప్రపంచంలో ఎచ్చటా ఈ పరిస్థితులు ఉండవు గాన, స్వయం సవరింపు ( automatic adjustment ) అనేది వీలుకాదు. చెల్లింపుల శేషంలో లోటు ఎదుర్కొంటున్నప్పుడు,ఏ దేశప్రభుత్వంకూడానిర్లిప్తంగా ఉండకుండా వెంటనే తగు చర్యలు తీసుకుంటుంది. అనగా ఎగుమతులను పెంచటం లేదా దిగుమతులను తగ్గించటం లేదా రెండింటిపై కూడా కావలసిన చర్యలు తీసుకుంటుంది. ఈ చర్యలు తీసుకోవడం వీలుకానట్లయితే, విదేశ మారక మార్కెట్‌ను తగు విధంగా నియంత్రించేటందుకు వివిధ పద్ధతులచే ప్రయత్నించును. అన్ని చర్యలు నిష్ప్రయోజనమైనప్పుడు చివరగా మూల్యహీనీకరణకు పాల్పడుతుంది.

మిగులు కంటె లోటు పెద్ద సమస్య కావున, ఇప్పుడు మనం చెల్లింపుల శేషం లోని లోటు సవరింపు పద్ధతులగురించి తెలుసుకుందాము.

BRAOU

### 22.9.1 ప్రతి ద్రవ్యోల్బణము

ప్రభుత్వము ద్రవ్యసప్లయ్‌ని తగ్గించడం ద్వారా ధరల స్థాయిని తగ్గించే విధానముగా చెప్పవచ్చు. బహిరంగ మార్కెట్ వ్యవహారాల ద్వారా లేదా బాంకు రేటును పెంచటం ద్వారా కేంద్ర బాంకు ధరల స్థాయిని తగ్గించుటకు ప్రయత్నించును. ధరలు పడిపోవుటచే ఎగుమతులకు ఉండే డిమాండ్ పెరుగుతుంది. మరియు తగ్గే వస్తువుల ధరల వలన విదేశీయులు వస్తువుల సమ్మేంటుందుకు ఇష్టపడరు.కావున దిగుమతులు నిరుస్సాహపరచబడును. పైగా, అదిక వడ్డీ రేటు విదేశీ మూలధనాన్ని అకర్షింపజేస్తుంది. ఈ చర్యలన్నింటి ఫలితంగా చెల్లింపుల శేషంలోని లోటు తగ్గింపు అవుతుంది.

నివారణ చర్యగా తీసుకునే ప్రతిద్రవ్యోల్బణ విధానము పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తుంది. గాని, మంచి చేయదని అంటారు. హెచ్చు వడ్డీ రేటు తగ్గే ద్రవ్య సప్లయ్, పెట్టుబడి ఉత్పత్తి మరియు ఉద్యోగితా స్థాయిల తగ్గింపునకు దారితీస్తుంది. నిరుద్యోగాన్ని సృషించడం ద్వారా లోటు లేకుండా చేయడం జరిగింది. అందువలన చెల్లింపుల లోటును సరిచేసే ముఖ్యమైన పద్ధతి ఇదికాదని కొందరి అభిప్రాయము.

### 22.9.2 తరుగుదల

ఒక దేశపు కరెన్సీ బహిర్గత విలువ తగ్గింపును తరుగుదల అంటారు. రూపాయి డాలర్ల మధ్య మారకం రేటు 10 రూ.లు = 1 డాలరు అనుకొని, భారతదేశం దిగుమతులు, ఎగుమతులకంటె అధికంగా ఉన్నవనుకుందాము. అప్పుడు డాలరునకు గల డిమాండ్ దాని సప్లయ్ కంటే హెచ్చుగా ఉంటుంది. డాలరు (ధర) విలువ రూపాయలలో పెరుగుతుంది. ఇది 15 రూ= 1 డాలరు అవుతుందని అనుకున్న, అప్పుడు అమెరికా దిగుమతిదారులు, నూతనమారకం రేటు వద్ద , అది డాలరునకు 19 రూపాయల విలువ గల వస్తువుల బదులుగా 15 రూపాయల విలువల వస్తువులను పొందుతారు. భారతదేశం ఎగుమతులను బాగా పెంచి దిగుమతులను తగ్గింపు చేస్తుంది.

చెల్లింపుల శేషపు లోటును సరిచేయుటకు తరుగుదల ( Depreciation ) సరియైన పద్ధతిగాదు. మారకం రేటులో తరచుగా వచ్చేమార్పులు విదేశ వ్యాపారంపై ప్రతి కూల ప్రభావాన్ని చూపును. ఇది మారకం రేటుల అంచనా ( Speculation ) కు కారణమవుతుంది. ధరలోనిమార్పులు కచ్చితంగా ఎగుమతి మరియు దిగుమతుల యొక్క సప్లయ్, డిమాండ్‌లను ప్రభావితం చేయవు.

### 22.9.3 మూల్యహీనీకరణ

ప్రభుత్వం అధికారంకంగా కరెన్సీ బహిర్గత విలువను తగ్గించుటను మూల్యహీనీకరణమంటారు. ఇండియా ప్రభుత్వ డాలరు-రూపాయల మధ్య మారకం రేటు 10 రూలు =1 డాలరు నుండి 15 రూ.లు =1 డాలరుగా మార్పు చేయబడినదని ప్రకటించినపుడు, రుపాయితో డాలరునకు గల సంబంధంలో, రుపాయి విలువ తగ్గింపు జరిగినదని అర్థం. ఇది ఇండియా ఎగుమతులనుచౌకగాను మరియు దిగుమతులు హెచ్చుధరలలో లభింపజేస్తుంది. ఆ సమయంలో ఇండియా ఎగుమతులు పెరిగి, దిగుమతులు పడిపోవును. దీని ఫలితంగా, ఇండియా లోటు పరిస్థితి నదిగమించును.

కొన్ని పరిస్థితులలో మాత్రమే మూల్యహీనీకరణం విజయవంతమవుతుంది. ఎగుమతులు మరియు దిగుమతులకు గల ధర డిమాండ్ వ్యాకోచం అత్యధికంగా ఉండవలె, లేకున్న ఈ విధానం ఎగుమతుల హెచ్చింపు, దిగుమతల తగ్గింపునకు వీలు కాదు. పైగా ఈ పద్ధతి ననుసరించు దేశములో ఎగుమతి వస్తువుల సప్లయ్‌ని కావలసినంత పెంచవలసియుంటుంది. ఉత్పత్తిని పెంచటంలో ఆటంకాలేవయినా ఉన్న మూల్యహీనీకరణ ప్రభావము ఉండకపోవచ్చు. ఒక దేశపు ఎగుమతుల హెచ్చింపు మరియు దిగుమతుల తగ్గింపునకు మూల్యహీనీకరణ విధానము ప్రయత్నించును. కాని ఇది విదేశాలపై నష్ట ప్రభావము చూపును. ఒక దేశపు ఎగుమతులు మరియొక దేశపు దిగుమతులు అగును. ఒకదేశం దాని దిగుమతులను తగ్గించుటకు ప్రయత్నించిన, వ్యాపారంలో పాల్గొనే



BRAOU

ఇతర దేశాలు సైతం ఆ విధానాలను పాటిస్తాయి. మూల్యహీనీకరణను చేపట్టిన ఏ దేశం కూడా ఈ విధానం నుండి లాభపడదు.

### 22.9.4 మారక నియంత్రణ

మారక నియంత్రణా చర్య ఫలితంగా, ప్రభుత్వానికి గుత్తాధిపత్య శక్తి లభిస్తుంది. అందువలన విదేశమారకమునకు గల డిమాండ్ మరియు సప్లయ్‌లను నియంత్రించగలగుతుంది. ఎగుమతిదారులు ఆర్జించే విదేశీమారక ద్రవ్యమొత్తాన్ని అధికార మారకం రేటుకు ప్రభుత్వానికి అమ్మవలసియుంటుంది. ఎవరైనా విదేశాల నుండి వస్తువులను దిగుమతి చేసుకోవాలనుకున్న, విదేశ మారక ద్రవ్యనిమిత్తమై ప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టుకోవలసియుంటుంది. ప్రభుత్వం నిర్ణయించిన ప్రాధాన్యతల కనుగుణంగా, దిగుమతిదారులకు విదేశమారకాన్ని సమకూర్చును. విదేశ మారక ద్రవ్యవిషయంలో స్వేచ్ఛా మార్కెట్ లేదు. మారకం రేటును ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. డిమాండ్, సప్లయ్ పరిస్థితులు ఎలా ఉన్న, ఈ రేటు మారదు. విదేశమారకపు డిమాండ్, సప్లయ్‌లను కఠినంగా నియంత్రిస్తూ, ఎగుమతి, దిగుమతులు సమానంగా ఉండే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

ప్రభుత్వం గత 30 సంవత్సరాలుగా ఈ పద్ధతిని అనుసరిస్తూనే ఉంది. విదేశమారక ద్రవ్య విషయంలో ఈ పద్ధతి నల్ల మార్కెట్ , దొంగ వ్యాపారం మరియు వంచనాపూరిత మైన అంశాలకు దారితీస్తుందని చెప్పవచ్చు. ఎగుమతులను పెంచెందుకు మారక నియంత్రణా చర్యలతో బాటు ఇతర విధానాల అనుసరణ అవసరం.

### 22.9.5 దిగుమతుల ప్రోత్సాహము

చెల్లింపుల శేషంలోని అసమతౌల్యమును సరిచేయుటకు దిగుమతి సుంకాలను పెంచటం లేదా దిగుమతిదారుల కోటాలను నిర్ణయించటం వంటి చర్యల ద్వారా దిగుమతులను నియంత్రించవచ్చును. టారీఫ్ సుంకాలను పెంచిన, దిగుమతులు ధరలు పెరిగి వాటి డిమాండ్ తగ్గుతుంది. కొన్ని సమయాల్లో, ప్రభుత్వం దిగుమతి జేసుకొనే ప్రతి వస్తువు కోసం కోటాలను ప్రకటిస్తుంది. అప్పుడు కోటా పరిమితికి మించి వస్తు దిగుమతికి వీలు కాదు. ఈ చర్యల ఫలితంగా దిగుమతులు కావలసిన పరిమాణానికి తగ్గింపబడి, విదేశ పోటీనుండి దేశీయ పరిశ్రమలకు రక్షణ లభిస్తుంది.

BRAOU

### 22.9.6 ఎగుమతుల హెచ్చింపు

ఒక దేశం ప్రతికూల చెల్లింపుల శేషమనుభవించుచున్నప్పుడు ఎగుమతి దిగుమతుల మధ్య తేడా తగ్గించేటందుకు వివిధ చర్యల ద్వారా ఎగుమతుల పెరుగుదలకు ప్రయత్నం చేయవచ్చు. ఎగుమతుల పెంపుపై పన్నులకు సంబంధించిన కొన్ని ప్రోత్సాహకాలను ఇతర లాభాలను మరియు బహుమతులను ఏర్పాటు చేయును. ఇటీవలి కాలంలో దిగుమతుల నియంత్రణ కంటె ఎగుమతుల ప్రోత్సాహకానికే అధిక ప్రాముఖ్యత ఇవ్వబడుచున్నది. దిగుమతులను ఒక పరిమితికి మించి తగ్గింపవీలుకాదు.కావున ఈ ఎగుమతల ప్రోత్సాహ పద్ధతి తప్పనిసరియైనది. ముడిపదార్థాల, యంత్రాల దిగుమతలను నియంత్రించిన ఆర్థిక వ్యవస్థపై ఋణాత్మక ప్రభావముంటుంది. అందువలన, ఎగుమతుల ప్రోత్సాహము ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి మరియు ఉద్యోగిత స్థాయిల పెరుగుదలకు ఉపయోగపడే ప్రధానమైన విధానమని భావించబడుతుంది.

పైన చర్చించినట్లుగా, చెల్లింపుల శేషపుఅసమతౌల్యమును సరిచేయుటకు అనేక పద్ధతులు అందుబాటులో ఉన్నవి. ఆయావిధానాలను అనుసరించడం వలన కలిగే ఫలితం అనేక పరిస్థితులపై ఆధారపడి యుంటుంది. మారని పరిస్థితులలో ఒక దేశం, పైన వివరించిన పద్ధతులలో ఒకటి లేదా కొన్ని సమూహ చర్యలతో గాని చెల్లింపుల శేషంలో సమతౌల్యమును తిరిగి సాధించుటకు ప్రయత్నించవచ్చును.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – 3

1. అకౌంటింగ్ సమానత అనగానేమి?
2. మూల్యహీనీకరణ అనగానేమి?
3. తరుగుదల అంటేఏమిటి?
4. మారక నియంత్రణ అనగానేమి?

## 22.10 సారాంశము / ముగింపు

విదేశీ చెల్లింపుల శేషం ఒక క్రమబద్ధమైన పట్టిక ద్వారా మనదేశంలోని వ్యక్తుల మరియు ఇతర దేశాల మధ్య జరుగు వర్తక సంబంధాలను గురించి తెలియజేస్తుంది. అలాగే విదేశీ వ్యాపారము చెల్లింపుల యొక్క పట్టిక, వస్తువుల దిగుమతులు ఎగుమతులను లెక్కిస్తుంది. విదేశీ చెల్లింపుల శేషపట్టిక దేశం యొక్క పరిస్థితిని మరియు ద్రవ్య విలువను వివరిస్తుంది.

విదేశీ చెల్లింపుల శేషం సమతౌల్యంగా ఉంటే హర్షదాయకం. సాధారణంగా 3–5 సంవత్సరాలు కొకసారి దీనిని విశ్లేషిస్తే బాగుంటుంది. వివిధ కారణాల వల్ల అసమతౌల్య పరిస్థితులు సాధారణంగా అన్నిదేశాలలో గోచరిస్తుంది. దీనిని సరిచేసుకొవడానికి వివిధ పద్ధతులు కలవు.

రచన : ఆచార్య తిప్పారెడ్డి

## 22.11 సంప్రదించు పుస్తకాలు


1. Sodersten B.O. : International Economics
2. Davind Young : International Economics
3. Enke & Saleva : International Economics


## 22.12. నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో సమాధానములను వ్రాయుము.

1. ఒక దేశపు చెల్లింపుల శేషం పట్టిక ఏ విధంగా తయారుచేయబడునో చూపుతూ దాని ముఖ్యలక్షణముల గురించి వివరింపుము.
2. చెల్లింపుల శేషంలోని అసమతౌల్యం ఏవిధంగా సరిచేయబడునో క్లుప్తముగా వివరింపుము.

II. ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో సమాధానము వ్రాయుము.

1. వ్యాపార శేషము మరియు వ్యాపార చెల్లింపుల మధ్య గల తారతమ్యమును తెలుపుము.
2. ఆర్థిక విశ్లేషణలో చెల్లింపుల శేషం ఖాతాల ప్రయోజనమేమి?
3. మారక నియంత్రణ అనగానేమి. చెల్లింపుల శేషాన్ని సరిచేయుటలో ఇది ఏ విధముగా ఉపయోగపడును.
4. మూల్యహీనీకరణము ఏ పరిస్థితులలో బాగా పనిచేస్తుంది.
5. చెల్లింపులశేషంలో చక్రీయ మరియు సెక్యులర్ అసమతౌల్యముల మధ్య భేదమేమి?

B R A O U



•••

# భాగం – 23 : మారకపు రేట్లు

## విషయ క్రమం

23.0 ఉద్దేశాలు / లక్ష్యాలు
23.1 పరిచయం
23.2 మారకపు రేటు
23.3 స్వర్ణప్రమాణంలో మారకపు రేటు
23.4 కాగితపు కరెన్సీ ప్రమాణంలో మారకపు రేటు
23.5 విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం - మారకపు రేటు సిద్ధాంతము
23.6 స్థిర మరియు అస్థిర మారకపు రేటుల మధ్య భేదం
23.7 అంతార్జాతీయ ద్రవ్య నిధి
23.8 సారాంశము/ ముగింపు
23.9 సంప్రదించు పుస్తకాలు
23.10నమూనా పరీక్షా ప్రశ్నలు

## 23.0 ఉద్దేశాలు / లక్ష్యాలు

బంగారు ప్రమాణము, కాగితపు కరెన్సీ ప్రమాణము మరియు మార్చేటందుకు వీలయ్యే ప్రమాణాల వంటి వివిధ కరెన్సీ ప్రమాణాల ఆధారంగా మారకపు రేటు ఏ విధంగా నిర్ణయింపబడుతుందో పరిశీలించడం, స్థిర, మారే మరియు నిర్వాహిత మారకపు రేటు పద్ధతుల లాభనష్టాల గురించి తెలపడం; అంతేగాక మారకపు రేట్లు మరియు అంతర్జాతీయ ద్రవ్యత్వము కోసం, అంతర్జాతీయ ద్రవ్యనిధి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు పనిచేసే తీరును చర్చించడం.

ఈ భాగం చదివిన తదుపరి మీరు క్రింది అంశాలను అవగాహన చేసుకోగల్గుతారు.

- స్వర్ణ ప్రమాణంలోను, కాగితపు కరెన్సీ ప్రమాణంలో మారకపు రేట్లును వివరించడం.
- విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం మరియు మారకపు రేటు సిద్ధాంతాన్ని విశ్లేషించడం.
- స్థిర మరియు అస్థిర మారకపు రేట్లలో గల లాభనష్టాలను వివరించడం.
- అంతర్జాతీయ ద్రవ్యనిధి విధులు, మారకపురేట్ల పని తీరును పరిశీలించడం.

## 23.1 పరిచయం

విదేశీ కరెన్సీల కొనుగోలు మరియు అమ్మకాలను చేసే మార్కెటును విదేశీ మారక మార్కెట్ అంటారు. విదేశవ్యాపార చెల్లింపుల కోసం వినిమయ మాధ్యంగా ఉపయోగపడే కరెన్సీలను విదేశీ మారకద్రవ్యం అంటారు. ఈ కరెన్సీ లేనట్లయితే, విదేశీవ్యాపారం బార్టర్ పద్ధతివలె దిగుమతులకు, ఎగుమతులకు ప్రత్యక్షంగా మారకంగా ఉండేవి. బార్టర్ పద్ధతి అనేక సమస్యలకు లోనయ్యేదిగా ఉండటం వల్ల అందులో వ్యాపారం చాల పరిమితంగా ఉండేదనే విషయము మనకు బాగా తెలుసు. విదేశీమారకం అమలులోకి వచ్చినప్పటినుండి ఎగుమతులు మరియు దిగుమతులు ధరలు దేశీయ మరియు విదేశీ కరెన్సీలలో తెల్పుట చాలా సులభతరమైంది. దిగుమతుల చెల్లింపులన్నీ ఈ కరెన్సీలలోనే జరుగును. ఎగుమతి దారులు ఆర్జించే విదేశీమారక ద్రవ్యాన్ని తిరిగి

B R A O U

దేశీయ కరెన్సీలోకి మార్చుట చూస్తున్నాము. అదేవిధంగా, మనము విదేశీ వస్తువులను దిగుమతి చేసుకున్నప్పుడు దిగుమతుల చెల్లింపులకు గాను దేశీయ కరెన్సీలో విదేశీ కరెన్సీని కొంటాము.

## 23.2 మారకపు రేటు

ఒక యూనిట్ విదేశీ కరెన్సీకి, దేశీయ కరెన్సీలో చెల్లించు మొత్తాన్ని మారకం రేటు అంటారు. ఒక అమెరికా డాలరుకు 20 రూ.లు చెల్లించినచో రూపాయి, డాలరుల మధ్య మారకం రేటు 20 రూ.లు =1డా ఉంటుంది. ఇది రూపాయలలో ఒక డాలరు విలువ ఒక వస్తువు ధర రూపాయలలో వివరించినట్లుగా ఇది ఒక యూనిట్ కరెన్సీ ధర అవుతుంది. ప్రపంచంలోని అన్నిదేశాల కరెన్సీలకు రూపాయలలో వాటి విలువ తెలుపబడును. ఎగుమతిదారులు ఎగుమతి చేసిన వస్తువులకు గాను పొందేవి విదేశీ ద్రవ్య రూపంలో చెల్లింపబడుతుంది. ఒకవేళ భారతీయ వ్యాపారస్తుడు అమెరికాకు వస్తువుల ఎగుమతి చేసిన అతడు అమెరికా డాలర్లను పొందును. అమలులో ఉన్న మారకం రేటు ప్రకారంగా డాలర్లను రూపాయలలోకి మార్చుకుంటాడు. అదే విధంగా, ఒక భారతీయ వ్యాపారస్తుడు అమెరికా నుండి వస్తువుల దిగుమతి చేసుకున్న డాలర్లను చెల్లించవలసి ఉంటుంది. అందుకుగాను అతడు భారత విదేశీ మారక మార్కెట్ రూపాయలను చెల్లించి డాలర్లను కొంటాడు. ఈ విధంగా, ఎగుమతులు విదేశీమారకపు సప్లయ్ దిగుమతులు దీనికి గల డిమాండును ఏర్పాటు చేస్తాయి.

ప్రభుత్వ జోక్యంలేని స్వేచ్ఛా విదేశీమారక మార్కెటునందు ఒక వస్తువు ధరవలె, విదేశీమారక రేటు కూడా విదేశీమారకానికి గల సప్లయ్, డిమాండ్‌లను బట్టి నిర్ణయింపబడును. ఎగుమతులద్వారా విదేశీకరెన్సీకి గల సప్లయ్ ఏర్పడుతుంది. ధరలు అధికంగా ఉంటుంది. ఈ సంబంధం మారకం రేటును నిర్ణయించవచ్చు. అంతర్జాతీయ ద్రవ్యనిధి విధించిన పరిమితులననుసరించి ఆయాదేశ ప్రభుత్వాలు మారకం రేటును పెంచటం లేదా తగ్గించటం చేయును.

## 23.3 బంగారు ప్రమాణంలో మారకం రేటు

ఒక యూనిట్ ద్రవ్య విలువను బంగారంలో తెలియజేసే పద్ధతిని బంగారు ప్రమాణము తెలుపును. ఈ రేటు ప్రకారంగా ప్రభుత్వము బంగారమును కరెన్సీలోకి, కరెన్సీని బంగారంలోకి మార్చేటందుకు వీలవుతుంది. బంగారాన్ని ఎగుమతి లేదా దిగుమతి చేసుకునేందుకు ఎలాంటి అడ్డంకులుండవు. బంగారపు విలువల ననుసరించి ద్రవ్య సప్లయ్ ఉండును. బంగారపు విలువలు హెచ్చిన, ద్రవ్య సప్లయ్ హెచ్చును. అదే విధంగా మొదటిది తగ్గిన రెండవది తగ్గుతుంది.

ఇండియా మరియు అమెరికాలు బంగారు ప్రమాణమును కలిగి ఉన్నవని అనుకొందాం. ఇండియా ప్రభుత్వం ఒక గ్రాము బంగారం ధర 100 రూ.లుగా ప్రకటించబడినదని, ఇదే అమెరికాలో 5 డాలర్లకు సమానమని నిర్ణయింపబడినదని అనుకొన్నట్లయితే రూపాయి, డాలరుల మధ్య మారకం రేటు ఈ క్రింది విధముగా నిర్ణయింపబడును.

ఇండియాలో 1 గ్రాము బంగారం = 100 రూ.లు
అమెరికాలో 1 గ్రాము బంగారం = 5 డాలర్లు
100 రూ.లు = 5 డాలర్లు
∴ (1.గ్రాము) = (1.గ్రాము) అనగా 20 రూ.లు = 1 డాలరు.

20రూ.ల విలువ గల బంగారము 1 డాలరుకు సమానం. ఈ రెండు కరెన్సీల మధ్య మారకం రేటు (20 రూ.= డాలరు) "మింట్ సమానత" (Mint Paruty) అని పిలువబడును.

రెండు దేశాలలోకరెన్సీని బంగారంలోకి ఏ ఆటంకం లేకుండా మార్చబడుతుంది. మరియు వాటి మధ్య బంగారం బదిలీ కూడా స్వేచ్ఛగా జరుగును. అప్పుడు మారకకం రేటు ఇంచుమించు స్థిరంగా ఉంటుంది. ఒక దేశమునుండి మరియొక దేశానికి బంగారాన్ని బదిలీచేయు వ్యయాలచే నియమితమైన స్వల్పరేంజిలో మారకం రేటు మారుచుండును. ఒక గ్రాము బంగారాన్ని ఇండియానుండి అమెరికాకు రవాణ చేయుటకు అయ్యే వ్యయం 10 రూ.లు అనుకొనిన 0.2 గ్రాము బంగారానికి 2.రూ.లు అవుతుంది. వ్యాపార చెల్లింపుల శేషం ఏ రకంగా ఉన్నప్పటికి, మారకం రేటు 22 రూ.ల (20+2 రూ.లు) కంటే ఎక్కువ పెరుగదు. మరియు 19 రూ.ల (20-2రూ.ల) కంటే తగ్గదు . ఈ అధిక ధరను "ఎగువ పరిమితి" (upper limit) లేదా బంగారపు ఎగుమతి బిందువు అంటారు. తక్కువ ధరను "దిగువపరిమితి" (lower limit) లేదా బంగారపు దిగుమతి బిందువు అంటారు. ఇండియా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషములో లోటు కలిగియున్నదని అనుకొనినచో దిగుమతులు, ఎగుమతుల కంటే ఎక్కువగా ఉండును. అప్పుడు డాలర్లుకు గల డిమాండ్ వాటి సప్లయ్ కంటే అధికముగా ఉంటుంది. అందువలన డాలరు విలువ ( Price ) మింట్ సమానత రేటు (20రూ. = 1 డాలరు) కంటే అధికము కావచ్చును. కానీ ఇది 22రూ. x= 1 డాలరు కంటే ఎక్కువ కాదు. రేటు ఒక వేళ 25 రూ. = 1 డాలరు అయినదనుకొనిన, ప్రజలు ఈ ధరను చెల్లించరు. ప్రజలు ఆ సమయమున, ప్రభుత్వమునుండి 100 రూ.లకు 1 గ్రాము బంగారమును కొనుటకు ఇష్టపడతారు. ఆ బంగారాన్ని అమెరికా 10.రూ.లను రవాణవ్యయంగా హెచ్చించి ఎగుమతి చేసి, అచ్చట 5 డాలర్లును 1 గ్రాము బంగారమును వినిమయం చేస్తారు. ఈ విధంగా ఎంత మొత్తంలోనైన డాలర్లును కొనవచ్చును. మొత్తంపై వారు (100+10) 110 రూ.లు = 5 డాలర్లుకు, అనగా 22 రూ.లు = 1 డాలరునకు వెచ్చించటం జరుగును. దీనిని 'బంగారపు ఎగుమతి బిందువు, ( gold export point) అంటారు. ఈ బిందువుకంటే అధికంగా మారకపు రేటు ఉన్న ఎడల, దిగుమతిదారులు అమెరికాకు ఎగుమతి చేసిన వాళ్ళకు కావలసినన్ని డాలర్లను 1 డా= 22 రూ.ల రేటుకు కొంటారు.

అదేవిధముగా, ఇండియా విదేశమారక చెల్లింపుల శేషంలోమిగులు కలిగి ఉన్నదని అనగా ఎగుమతులు దిగుమతుల కంటే ఎక్కువగా ఉన్నవనుకొందాము. విదేశీ ద్రవ్య సప్లయ్ దానికి గల డిమాండ్ కంటే అధికముగా ఉంటుంది. అందువలన మారకపు రేటు పడిపోయినప్పటకి, అది 18 రూ.లు = 1 డాలరు కంటే తక్కువ కాదు. అసలు మారక రేటు 15 రూ.= డాలరు ఉందనుకొనిన, ఈ రేటు వద్ద ఎవ్వరును డాలరును అమ్మరు. దీనికి ప్రతిగా డాలర్లను ఆర్జించిన ఇండియా ఎగుమతిదారులు వాటిని అమెరికా తీసుకవెళ్ళి ప్రభుత్వానికి 5 డాలర్లు = 1 గ్రాము బంగారమునకు అమ్మేటందుకు ఇష్టపడుతారు. ఎగుమతిదారులు దీనిపై 10.రూ. రవాణా వ్యయంగా ఖర్చు చేసి ఇండియాకు తీసుకొనివస్తారు. తిరిగి వారు ఇండియాలో 1 గ్రాము 100 రూ.ల రేటుకు బంగారాన్ని రూపాయలలోకి మార్చుకొందురు. ఈ విధంగా వారు మొత్తం మీద 5 డాలర్లుకు 90 రూ.లు అనగా 1 డా=18 రూ.లు పొందుదురు. వారు ఈ రేటుకు ఎంత మొత్తంలోనైన డాలర్లను రూపాయలలోకి మార్చడమో లేదా అమ్మడమో చేయుదురు. దీనిని 'బంగారపు దిగుమతి బిందువు" (Gold import point) అంటారు. మారకపు రేటు ఈ స్థాయికన్నతక్కువగా యున్న ఏ ఆటంకం లేకుండా బంగారాన్ని దిగుమతి చేసుకొని 18 రూ.= 1 డాలరు రేటుకు రూపాయలనుకొందురు.

పై విధంగా, మారకం రేటును ఒక పరిమిత రేంజిలో ఉండే విధంగా ఒక లోటు ననుభవించు దేశము బంగారమును వదులుకోవడం లేదా ఎగుమతి చేయడం మరియు మిగులు ననుభవించు దేశం బంగారాన్ని పొందడం లేదా దిగుమతి చేసుకోవడం జరుగును. విదేశీ చెల్లింపుల శేష సవరింపులు ( adjustments) మారకం రేటు వలన కాకుండా ధరల లోని మార్పుల వల్ల తేబడుతాయి. ఒక లోటు దేశం బంగారాన్ని కోల్పోవుట అది ద్రవ్య సప్లయ్ తగ్గుదలకు దారితీస్తుంది. అందువలన ధరల స్థాయి పడిపోవును.

ధరలు పడిపోవుటయే ఎగుమతులు పెరిగి దిగుమతులు తక్కువగును. ఆ విధంగా తొలగించబడును. ఇదే విధముగా, ఒక మిగులు దేశము బంగారాన్ని పొందుటయే, ద్రవ్య సప్లయ్ మరియు ధరల స్థాయి పెరుగుదలకు కారణమగును. పెరిగే ధరల వల్ల ఎగుమతులు పడిపోయి, దిగుమతులు పెరగనారంభించుటచే

BRAOU

మిగులు తొలగిపోవును.

బంగారం ప్రమాణపు స్థిర మారకం రేటు పద్ధతి ప్రపంచదేశాలలోని అనేక దేశాలలో మొదటి ప్రపంచయుద్ధం చివరివరకు అమలులో ఉండేది. ఈపద్ధతిలో ఏదేశపు ప్రభుత్వాలును తమ కరెన్సీ , మరియు మారకం రేట్లపై ఎలాంటి నియంత్రణా కలిగియుండేవికాదు. పైగామిగులుననుభవించు దేశాలు ద్రవ్యోల్బణ సమస్యతో, లోటు దేశాలు ప్రతిద్రవ్యోల్బణముతో బాధపడేవి. మారకం రేటు స్థిరాత్వానికై ధరల స్థిరత్వాన్ని సైతం త్యాగం చేసేవారు. ధర అస్థిరత్వ సమస్య వల్ల మరియు బంగారం కొరత కావడం చేత బంగారు ప్రమాణం విధానాన్ని అనుసరించడం క్లిష్టతరమని భావించడం జరిగింది.

మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభంతో, ఆయా దేశ ప్రభుత్వాలు ద్రవ్యసప్లయ్, ఎగుమతులు మరియు దిగుమతులపై అధిక నియంత్రణ కావాలని వాంఛించడమైనది. దాని కోసం అనేక దేశాల ప్రభుత్వాలు మారకం రేటును వాటికనుగుణంగా మార్చుకోవడమైనది. అందువలన, బంగారం ప్రమాణం మరియు స్థిరమారకం రేటు విధానాలకు స్వస్తి ఏర్పడింది.

## 23.4 కాగితపు ద్రవ్య ప్రమాణంలో మారకం రేటు

స్వర్ణ ప్రమాణం అదృశ్యమైన తదుపరి బంగారు నిలువలతో సంబంధంలేని కరెన్సీ మరియు ప్రభుత్వ విధానముచే ఏ ఆటంకం లేకుండా 'నియమబద్ధం' (Regulate) గల సప్లయ్ కలిగియుండే కాగితపు ద్రవ్యప్రమాణం అమలులోకి వచ్చెను. ఇందులో దేశీయ కరన్సీ కొనుగోలు శక్తిలో వచ్చే మార్పుల ఆధారంగా మారకం రేటు తరచుగా మార్పుచెందుచుండెను. ఈ సందర్భంగా మారకం రేటు నిర్ణయించేటందుకుగాను ఒక నూతన సిద్ధాంతము ప్రతిపాదింపబడెను. గస్టావ్ కాజెల్ అనే ఆర్థికశాస్త్రవేత్త మార్పేటందుకు వీలు కాని కాగితపు ద్రవ్య ప్రమాణము నందు మారకపు రేటు ఏ విధంగా నిర్ణయమవుతుందో వివరించేందుకుగాను, కొనుగోలు శక్తి సమానత సిద్ధాంతమును రూపొందించెను. ఈ సిద్ధాంతం ప్రకారంగా, రెండు మార్చుటకు వీలులేని కరెన్సీల మధ్య, వాటి కొనుగోలు శక్తుల ఆధారంగా మారకం రేటు నిర్ణయింపబడును. ఇండియా మరియు ఇంగ్లాండు దేశములందు కాగితపు ప్రమాణము అమలులో ఉన్నదని అనుకొందాము. ఇండియాలో ఒక క్వింటాలు చక్కెర ధర 500 రూ.లు. అదే పరిమాణము చక్కెర ధర ఇంగ్లాండులో 25 పౌండ్లు అనుకొనిన 25 పౌండ్ల కొనుగోలు శక్తి = 500 రూ.లు అని తెలియుచున్నది. అప్పుడు

500 రూ.లు = 25 పౌండ్లు
(1 క్వింటాలు చక్కెర ) = (1 క్వింటాలు చక్కెర )
∴ 20 రూ.లు = 1 పౌండు

ఈ రేటును ఇండియాలోని 20 రూ.లు, ఇంగ్లాండులోని 1 పౌండు, రెండును ఒకే కొనుగోలు శక్తిని కలిగియున్నవి. గాన 'కొనుగోలుశక్తి సమానత' అని అంటారు. వ్యాపారంలో ఉన్న దేశాల ధరల స్థాయిలో వచ్చే మార్పుల ఫలితంగా మారకం రేటు మారును. ఇండియాలో ద్రవ్యోల్బణ పరిస్థితి వల్ల ఒక క్వింటాలు చక్కెర ధర 1000 రూ.లు ఉండగా, ఇంగ్లాండునందు ధరలో మార్పు లేదనుకొనిన, నూతన మారకం రేటు ఈ క్రింది విధంగా ఉండును.

1000 రూ.లు = 25 పౌండ్లు
40 రూ.లు = 1 పౌండు

ఒక వేళ, రెండు దేశాలలో ధరలు మారినచో ధరలలో వచ్చిన మార్పు నిష్పత్తి నూతన మారకం రేటును నిర్ణయిస్తుంది. ధరలలో ఏ మేరకు మార్పు సంభవించినచో ఆ దేశపు ధరల సూచిక తెలియజేస్తుంది. అనగా నూతన మారకం రేటును కొనుగోలు శక్తి సూచిస్తుంది. ఒక సూత్రం (formula) ఆధారంగా దీని గురించి

తెలుసుకోవచ్చు.

$$\text{నూతన మారకం రేటు} = \text{ముందున్న మారకం రేటు} \times \frac{\text{ఇండియాలో ధరల సూచిక}}{\text{ఇంగ్లాండులో ధరల సూచిక}}$$

ఒక వేళ ఇండియలో ప్రస్తుత ధరల సూచిక 400 మరియు ఇంగ్లాండ్‌లో 200 అయిన

$$= 20 \times \frac{400}{200} = 40$$

### 23.4.1 విమర్శ

మూడవ ప్రపంచయుద్ధము తరువాత, మారకం రేటు అమితంగా మారుటకు గల కారణాలను వివరించేందుకుగాను కొనుగోలు శక్తిసిద్ధాంతము సహాయపడెను. కాని ఈ సిద్ధాంతము ముందున్న మారకం రేటు ఏవిధంగా నిర్ణయింపబడుతుందో తెలుపలేదు. ఇది అనేక కారణాల వలన విమర్శింపబడినది.

మొదటిది, మారకం రేటు మరియు కొనుగోలు శక్తిల మధ్య సరియైన సంబంధం గురించి తెలుపదు. ఒక దేశంలో మార్కెట్ చేయబడిన అన్ని వస్తువులు మరియు సేవలలో ఒక కరెన్సీ యొక్క కొనుగోలు శక్తిని తెలియజేయగా, విదేశీ మార్కెట్‌లో ప్రవేశించే వస్తువుల విషయంలో ఆమారకం రేటు వర్తిస్తుంది. ఒక దేశం ఉత్పత్తి చేసే అనేక వస్తువులలో విదేశ వ్యాపారంలో ప్రవేశించే వస్తువులు కొన్ని మాత్రమే ఉంటాయి.

రెండవది, కొనుగోలు శక్తిలోమార్పులు సంభవించినప్పుడు మారకం రేటులో మార్పుకు కారణమవుతుందని ఈ సిద్ధాంతము తెలియజేయును. కాని మారకం రేటు తనంతట తానుగా మారి, ఒక దేశంలోని ధరల మార్పునకు అనగా కొనుగోలు శక్తిలో మార్పునకు కారణభూతమవుతుంది. అందువలన కారణత్వమనేది రెండు వైపుల పనిచేస్తుంది.

మూడవది, ఈ సిద్ధాంతము మారకం రేటు నిర్ణయంలో సప్లయ్, డిమాండ్‌ల ప్రాముఖ్యతను విస్మరించిందని చెప్పవచ్చును. ఎగుమతులు దిగుమతులు సమానంగా లేనప్పుడు మారకం రేటుపై ఒత్తిడి ఏర్పడుతుందనే విషయం సాధారణంగా తెలిసిన విషయమే.

నాల్గవది, యీ సంఖ్యలకు సంబంధించిన సమస్యలు కొన్ని ఉన్నవి. ఒక ధరల సూచీ సంఖ్య దేశంలో తయారు చేసే అనేక రకాల వస్తువుల ధరల ఆధారంగా నిర్మించబడుతుంది. దీనికి ఒక మూల సంవత్సరం కూడా ఉంటుంది. ఇండియా మరియు ఇంగ్లాండు దేశాలలో ఉండే వస్తువులు వేరుగా ఉంటాయి. అంతేగాక అనేక వస్తువులు ఒకే రకంగా ఉండకపోవచ్చు. పైగా వివిధ ధరల సూచీకలకు వేరు వేరు మూలసంవత్సరాలు ఉండవచ్చు. వీటన్నిటి ఫలితంగా ఆయా కరెన్సీల సూచీ సంఖ్యలను లేదా కొనుగోలు శక్తులను పోల్చుట వీలు కాకపోవచ్చును.

చివరగా, మున్ముందు మారకం రేటులో వచ్చే మార్పుల గురించి మరియు దేశాల మధ్య మూలధన గమనాలలో మార్పులను గురించి ఊహించడమనేది, కొనుగోలు శక్తిలో మార్పుల సంబంధం లేకుండానే మారకం రేటు మార్పునకు కారణం కావచ్చు. అందువలన, ఈ సిద్ధాంతము విధాన నిర్ణేతల మరియు ఆర్థిక శాస్త్రవేత్త అభిమానాన్ని అంతగా చూరగొనలేకపోయింది.

## 23.5 విదేశ చెల్లింపుల శేష సిద్ధాంతములో మారకం రేటు

ఈ సిద్ధాంతం ప్రకారంగా విదేశ మారకమునకు గల సప్లయ్, డిమాండ్‌లచే మారకం రేటు నిర్ణయింపబడును.




BRAOU

ఒక దేశపు విదేశీ చెల్లింపుల పట్టికను పరిశీలించినచో, జమ అంశాలన్నీ విదేశ మారకానికి గల డిమాండ్ లకు మూలమని తెలియజేస్తాయి. వస్తువుల, సేవల ఎగుమతులు, విదేశీయులు ఒక దేశమునకు ఇచ్చు బహుమతులు, మరియు చేయు దాన ధర్మములు, మూలధన నిధులు తరలింపు మొదలగు అంశములు జమ వైపు ఉంటాయి. అ అంశాలన్నీ ఒక దేశానికి విదేశీ మారకమును ఆర్జించి పెడతాయి. ఒక వస్తువు సప్లయ్ పట్టీవలే విదేశీమారక సప్లయ్ పట్టిక కూడాధర, అనగా మారకరం రేటు, ప్రమేయంగా ఉంటుంది.

ఒకవేళ మారకం రేటు అధికంగా ఉన్నచో ఎగుమతులు పెరిగి, విదేశీమారక సప్లయ్ హెచ్చుతుంది. అట్లాగాక, మారకం రేటు పడిపోయిన విదేశమారక సప్లయ్ తగ్గుతుంది. అందువలన సప్లయ్ రేఖా పటములో చూపిన మాదిరిగా కుడివైపు పైకి పోవును.

పట్టిక – 1



BRAOU

విదేశీ ద్రవ్యము యొక్క సప్లై మరియు డిమాండ్

### విదేశీ కరెన్సీకి గల డిమాండ్ మరియు సప్లయ్

విదేశీయులచే ఇండియా ఎగుమతులకు ఏర్పడు డిమాండ్ వలన విదేశీ మారకం యొక్క సప్లయ్ ఏర్పడుతుందని ఖచ్చితంగా చెప్పవచ్చు.

మారకం రేటుపై డిమాండ్ పట్టిక ఆధారపడియుండును. ఇండియాలో విదేశీ వస్తువులకు గల డిమాండ్ వలన విదేశీమారకరమునకు డిమాండ్ ఏర్పడుతుంది. మారకం రేటు హెచ్చుగా ఉన్నట్లయితే, విదేశీ వస్తువుల విలువ పెరిగి, వాటి డిమాండ్ పడిపోతుంది. అట్లాకాక మారకం రేటు తగ్గినచో విదేశీ వస్తువులు చౌకయై, వాటికి గల డిమాండ్ హెచ్చుతుంది. ఈ విధంగా పటములో చూపినట్లు డిమాండ్ రేఖకుడి వైపుకు క్రిందుగా వాలియుంటుంది. పటము –1లో, విదేశీ మారకపు సప్లయ్, డిమాండ్ లను X- అక్షముపై, మారకం రేటును Y- అక్షముపై తీసుకున్నాము. Df అనునది డిమాండ్ రేఖను మరియు Sf అనునది సప్లయ్ రేఖను తెలుపును. ఏ బిందువు వద్ద సప్లయ్ మరియు డిమాండ్ రేఖలు ఖండించుకొంటాయో అచ్చట సమతౌల్య మారకం రేటు నిర్ణయమవుతుంది. పటంలో సప్లయ్ డిమాండ్ లు రెండునూ 'OE' వద్ద సమానంగా ఉన్నవి. కావున ఇది సమతౌల్య మారకకం రేటు అవుతుంది. ఒక వేళ మారకం రేటు పెరిగినచో 'OA' డిమాండ్, సప్లయ్

కంటే తక్కువగా ఉండును. అనగా దిగుమతులు ఎగుమతుల కంటే తక్కువయినపుడు, మారకం రేటు
పడిపోవుటకు ఒత్తిడి జరుగును. మారకం రేటు ('OL') తక్కువగా యున్నచో డిమాండ్ సప్లయ్ కంటే
హెచ్చుగా ఉంటూ మారకం రేటు పెరిగేటందుకు ఒత్తిడి జరుగును. చివరకు సమతౌల్య మారకం రేటు తిరిగి
ఏర్పడుతుంది.

### 23.5.1 విమర్శ

ఈ క్రింది విధంగా విదేశవ్యాపార చెల్లింపుల శేష సిద్ధాంతము విమర్శలకు గురి అయినది.

మొదట, దేశాల మధ్య వ్యాపారము ఏ ఆటంకము లేకుండా స్వేచ్ఛగా జరుగుతుందని ఈ సిద్ధాంతములో
ప్రమేయం చేయబడినది. అనగా ఎగుమతులు మరియు దిగుమతులు పై ఎలాంటి ఆంక్షలుండవని తెలుపుతుంది.
కాని నిజ ప్రపంచంలో ఎచ్చటనూ స్వేచ్ఛా వ్యాపారం అమలులో లేదు. ఎగుమతులు మరియు దిగుమతులపై
అనేక రకాల నియంత్రణలు ఉంటాయి. దీని ఫలితంగా విదేశీ మారకడిమాండ్, సప్లయ్ పట్టికలు
నిరర్థకమవుతాయి.

రెండవది, ఈ సిద్ధాంతమునందు మారకరం రేటు స్వభావము డిమాండ్, పప్లయ్‌లపై లేదని తలుస్తూ
ప్రమేయం చేయనైనది. మారకం రేటులో వచ్చే మార్పులు ఎగుమతి దిగుమతులపై ప్రభావం చూపుతుంది.
ఒక్కొక్కపారి రెండవ వాటిలో వచ్చే మార్పుల ఫలితంగా మొదటి దానిపై ప్రభావముండుట మనము
గమనించవచ్చును.

మూడవది, ప్రారంభ దశలోనే డిమాండ్, సప్లయ్‌ల మధ్య సమాతౌల్యం ఉంటుందనే ప్రమేయం ఈ
సిద్ధాంతం నందు చేయబడినది. ఇది ఒక అసత్యమైన ప్రమేయమని చెప్పవచ్చు.

నాల్గవది, ఎగుమతి దిగుమతల ధరల మార్పుల వలన వాటి సప్లయ్, డిమాండ్‌లు మరయు అదే విధంగా
మారకం రేట్లలో కలుగు ఫలితములను ఈ సిద్ధాంతం పూర్తిగా విస్మరించినది.

ఇతర సిద్ధాంతాలతో పోల్చినచో విదేశ చెల్లింపుల శేష సిద్ధాంతం మిక్కిలి సంతృప్తికరమైనదిగా
గుర్తించబడినది. అందుకు కారణం, ఎగుమతి, దిగుమతుల యొక్క సప్లయ్, డిమాండ్ పరిస్థితులను, వాటి మధ్య
సంబంధాల గురించి అందులో పరిశీలించడమే అని చెప్పవచ్చును.

## 23.6 స్థిర, అస్థిర మారకం రేటుల మధ్య భేధములు

పైన చర్చించినట్లుగా, రెండు రకాలయిన మారకం రేటు పద్ధతులు ఉన్నవి. అవి, స్థిర మరియు మారే
మారకం రేటులు. బంగారం ప్రమాణంలో స్థిర మారకం రేటు అమలులో ఉంటుంది. ఒక వేళ విదేశ చెల్లింపుల
శేషంలో అసమతౌల్యమేదైనా ఏర్పడినచో మారకం రేటుపై దీని ప్రభావముండదు. ధరలో వచ్చే మార్పుల వల్ల
మరియు తదుపరి ఎగుమతి దిగుమతులలో వచ్చే మార్పులచే సవరింపు చేయబడుతుంది. మారకం
రేటులోఎగుడు దిగుడులేవి రాకుండా స్వేచ్ఛా బంగారం ఎగుమతి, దిగుమతులు నిరోధిస్తాయి. కాగితపు ద్రవ్య
ప్రమాణంలో మార్చేటందుకు వీలయ్యే మారకం రేటు పద్ధతి అమలులో ఉంటుంది. విదేశ చెల్లింపుల
శేషములో ఏమైనా లోటు లేదా మిగులు ఉన్నట్లయితే, అది మారకం రేటు మార్పునకు దారితీస్తుంది. దీని
ద్వారా తిరిగి సమతౌల్యం సంభవిస్తుంది. ఒక వేళ, లోటు ఏర్పడినచో మారకం రేటు హెచ్చును, మిగులు
సమయములో మారకం రేటు పడిపోవును.

### 23.6.1 స్థిరమారకపు రేట్ల లాభాలు

స్థిర,అస్థిర మారకం రేటుల రెంటియందును కొన్ని లాభనష్టములున్నవి. స్థిర మారకం రేటు
విషయంలో, చెల్లింపుల శేష పరిస్థితి ఎలా ఉన్న, మారకం రేటులో మార్పుండదు. ఎగుమతి మరియు దిగుమతి

దారులకు స్థిర మారకం రేటు విశ్వాసాన్ని కలుగజేయును. అదేవిధంగా ఈ మారకం రేటు వలన ఊహించే ఆదాయాలు వారనుకున్నట్లుగా ఇందులో ఉంటాయి. ముమ్మందు ఎప్పుడును మారకం రేటు మారుతాయనే భావనను నిరోధించే ప్రయోజనం ఈ పద్ధతి యందు ఉంది. 'అంచన' (Speculation) తరుచుగా అస్థిరతకు మరియు ఒక దేశం నుండి మరియొక దేశంలోకి అనవసరంగా మూలధనాల గమనానికి దారి తీస్తుంది. స్థిర మారకం రేటు విధానంలో, ప్రభుత్వం జోక్యం లేకుండా ఎగుమతులు మరియు దిగుమతులు ఒక దానికొకటి సరితూగేటట్లుగా వీలు కల్పింపబడును. సాపేక్ష ధరలలోని మార్పుల వలన చెల్లింపుల శేషంలో సమతౌల్యం వాటంతట అవే తీసుకురాబడుచునుపుతుంది. విదేశీ పెట్టుబడిదారులకు స్థిరమారకం రేటు విశ్వాసాన్ని కలుగజేస్తుంది. ఎందుకనగా వాళ్ళ పెట్టుబడి మరియు ఆదాయంలోని విలువ విషయంలో ఎలాంటి అనిశ్చితత్వము ఉండకపోవడమే.

### 23.6.2 స్థిర మారకం రేట్ల నష్టాలు

స్థిర మారకం రేటు పద్ధతి యందు కొన్ని నష్టములు కూడా కలవు. మారకపు రేటు స్థిరంగా ఉన్నప్పటికి, విదేశ వ్యాపార చెల్లింపుల శేషములోని మార్పుల ననుసరించి తరచుగా ధరల స్థాయిలో మార్పులు సంభవించేవి. మిగుల ద్రవ్యోల్బణానికి మరియు ప్రతి ద్రవ్యోల్బణానికి కారణభూతమయ్యేది. దేశంలోని ధరలస్థాయిపై మరియు ఉద్యోగిత పై ప్రభుత్వపు ఎలాంటి నియంత్రణ ఉండేది కాదు. ధరల మార్పుల ద్వారా తిరిగి సమతౌల్యం ఏర్పడుతుందని ఖచ్చితంగా చెప్పలేము. ఎగుమతులు మరియు దిగుమతులు ధరల డిమాండ్ వ్యాకోచం అంత హెచ్చుగా లేనప్పుడు, సమతౌల్యానికి తిరిగి చేరటం అంత సులభంకాదు. అదేవిధంగా ఒక వేళ ఆర్థిక పరిస్థితిని మార్చ వీలు లేనప్పుడు, ధరలు అంతసులభంగా మార్చబడక 'సవరింపు చర్య' (Adjustment) పని చేయదు. బంగారు ప్రమాణంలో, మిగులు లేదా లోటుల వల్ల బంగారం ఎగుమతులు మరియు దిగుమతుల ప్రమాదముంది. సర్వసాధారణంగా, ఏ దేశం కూడా ఈ పరిస్థితుల్లో కిమ్మని కూర్చోదు. విదేశ వ్యాపారం చెల్లింపుల శేషం వల్ల కలిగే అసమతౌల్యము వల్ల కలిగే అవాంఛనీయఫలితాలను తగ్గించేటందుకుగాను ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చును.

### 23.6.3 అస్థిర మారకం రేట్ల ప్రయోజనాలు

అస్థిర మారకం రేటుల వలన కొన్ని ప్రయెజనాలు ఉన్నవి. ఈ పద్ధతిలో సమతౌల్య మారకం రేటు ఒక సులభవిధానంలో నిర్ణయించబడును. విదేశమారక ద్రవ్య మార్కెట్ లో సప్లయ్ మరియు డిమాండ్ శక్తుల వల్ల మారకం రేటు నిర్ణయింపబడుతుంది. అతిముఖ్యమైన విషయమేమంటే, వ్యాపారచెల్లింపుల శేషపు మిగులు లేదా లోటు ఏదైనా దేశీయ ధరల లేదా ఉద్యోగితా స్థాయిలలో ఎలాంటి మార్పు లేకుండానే దానంతట అదే సరిచేయబడుతుంది. నిజానికి ఒక ఆర్థిక వ్యవస్థలో ధరలు మరియు ఉత్పత్తి స్థాయిలలో మార్పులు తేవడం చాలక్లిష్టమైనపని. ఎందుకనగా, గుత్తాధిపత్యాలు మరియు ట్రేడ్ యూనియన్ ల వలన ధరలను మార్చుట అంత సులభం కాదు. అందుకే మారకం రేటులో మార్పుల ద్వారానే అప్పుడే సరిచేయబడుతుంది. విదేశమారక ద్రవ్యమార్కెటు ఏ విషయమును ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవటంలో జరుగదు. మారకం రేటులో వచ్చే హెచ్చుతగ్గులను అరికట్టేటందుకు గాను ఎటువంటి విదేశ మారక ద్రవ్య నిల్వయుంచవలసిన అవసర ఉండదు. ఈ విధంగా, అస్థిర మారకరం రేటు, స్థిర మారకం రేటు విధానము కంటే మెరుగైనదని అనుకొనవచ్చును.

### 23.6.4 అస్థిర మారకం రేట్ల నష్టాలు

అస్థిర మారకం రేటు వలన కొన్ని అప్రయోజనాలు కలవు. ఎగుమతులు మరియు దిగుమతుల యొక్క డిమాండ్ వ్యాకోచత్వం తక్కువగా యుండుట వలన విదేశ చెల్లింపుల శేషంలోని సవరింపులు అంత సులభం కాదు. అస్థిర మారకం రేటులు విదేశమారకం కోసం అంచనా వ్యాపారాన్ని ఉత్సాహపరచవచ్చు. ఎక్కువకాలం వరకు ఈ అంచనా (Speculation) అస్థిరతా పరిస్థితులను సృష్టిస్తుంది. కావున చాలా హానికరము. ఇది

BRAOU

అంతర్జాతీయ పెట్టుబడి తగ్గింపునకు దారి తీయవచ్చు. విదేశ వ్యాపారం మరియు పెట్టుబడి అస్థిర మారకం రేటు వలన విదేశ వ్యాపారం మరియు పెట్టుబడి చాలా నష్ట మయంలో కూడుకొని ఉంటుంది. నిజానికి ఈ పరిస్థితులలో విదేశ వ్యాపారం మరియు పెట్టుబడులు పడిపోవచ్చును.

ప్రపంచంలో అస్థిర మారకం రేటు నుపయోగించిన కాలపు అనుభవం అంత ఉత్సాహపరిచేదిగా లేదు. మారే మారకం రేటు విధాన్ని మొట్టమొదటగా కెనడా దేశంలో అనుసరించినారు. ఇది అధిక అంచనా (స్పెక్యులేసన్‌కు మరియు వ్యాపార పరిమాణం పడిపోయేటందుకు దారితీసెను. ఇటీవల కాలంలో పశ్చిమ జర్మనీ మరియు జపాన్ దేశములు అస్థిరమారకం రేటుల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొనుచుండెడిది. అస్థిరమారకం రేటు విషయంలో మారకం రేటులో వచ్చే మార్పులను అంచనాను (స్పెక్యులేషన్) నియంత్రించేటందుకు ప్రభుత్వం ప్రయత్నించును. నిజ ప్రపంచంలో మనకు సర్వసాధారణంగా కనుపించే విషయమేమంటే ప్రభుత్వాలేమారకం రేటును నడిపించేవి. స్థిర అస్థిర మారకం రేట్ల రెండూ నిష్ప్రయోజన మయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అమలులోకి వచ్చినప్పటినుండియు అస్థిర మారకం రేటు పద్ధతిని మనం అనుసరించుచున్నాము. దీనిని గురించి ఈ క్రింది పాఠ్యభాగమునందు చదువుకొందుము.

## 23.7 అంతర్జాతీయ ద్రవ్య నిధి (I.M.F.)

బంగారం ప్రమాణం అంతరించిన తదుపరి ప్రపంచ మార్కెట్ అస్థిరత్వము మరియు అరాజకత్వము (disorders) ను అనుభవించెను. ప్రతి దేశం మారకం రేటును తనకిష్టమైన విధంగా నిర్ణయిస్తూ వాటిని తమకవసరమైనప్పుడల్లా మార్చుకుంటూ, విదేశ వ్యాపారంపై అనేక రకాల ఆంక్షలు విధిస్తూ ఉండడం జరిగింది. ప్రపంచాన్ని ఈ క్లిష్ట సమస్య నుండి ఆదుకునేటందుకు గాను 44 దేశాల, ప్రతినిధులు అమెరికాలోని బ్రిటన్‌వుడ్ వద్ద సమావేశమేర్పాటు చేసుకొనిరి. ఒక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థను ఏర్పాటుచేసి దాని ద్వారా తమ ఉద్దేశ్యాలను నెరవేర్చుకొనేటుందుకుగాను అ సమావేశంలో నిశ్చయించిరి.

### 23.7.1 లక్ష్యాలు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ 1947 సం॥ నుండి తను పనులను నిర్వర్తించుట ప్రారంభించినది. ఆ సంస్థ చార్టర్ దాని లక్ష్యాలను గురించి వివరిస్తుంది.

(i). సభ్యదేశాలతో సంప్రదింపుల ద్వారా మరియు సమన్వయం ద్వారా అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని పెంపొందించడం.

(ii). అంతర్జాతీయ వ్యాపారాన్ని మెరుగు పరుస్తూ అన్ని దేశాలలో ఉద్యోగిత మరియు ఆదాయాల పెంపుదలకు కృషి చేయడం.

(iii). మారకం రేటు స్థిరత్వాన్ని పెంపొందించుటతోపాటు సభ్యదేశాలలో అది పోటీ మార్పులు రాకుండా అరికట్టడం.

(iv). బహుముఖ చెల్లింపుల పరిస్థితిని ప్రవేశపెడుతూ మారక నియంత్రణల కోసం ప్రయత్నించడం. ఈ విధంగా సభ్యదేశాలతో అంతర్జాతీయ చెల్లింపుల శేషపు అసమతౌల్యపు పరిమాణాన్ని మరియు అనుభవించే కాలాన్ని తగ్గించేటందుకు ఈ సంస్థ పనిచేస్తుంది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి "బోర్డు ఆఫ్ గవర్నర్లు" ఒక ఎక్జుక్యూటివ్ బోర్డు (executive board) మరియు వ్యవహార సంచాలకుడు (Managing Director) లచే నడుపబడుతుంది. దీని కేంద్ర కార్యాలయం అమెరికాలోని వాషింగ్‌టన్‌లో ఉంది. సభ్యదేశాలు తమ వాటాలననుసరించి సంస్థ నిధికి వనరులను సమకూర్చును. ప్రతి సభ్యదేశానికి ఇవ్వబడిన కోటా అప్పుడప్పుడు మార్పు చేయబడుతుంది. కోటా



BRAOU

పరిమాణాన్ని బట్టి దేశపు వోటింగ్ హక్కులు నిశ్చయింపబడతాయి.

అమెరికా దేశము పెద్ద కోటా కలిగియున్నది. ప్రతిదేశం తనకు నిర్దేశించిన కోటా మొత్తంలో 25% బంగారంలోగాని, అమెరికా డాలర్లలో గాని, చెల్లించి మిగతాది అదేశకరెన్సీలో చెల్లించవలసి యుంటుంది. 1978వ సం॥ నుండి బంగారం నిల్వలు ఉంచే పద్ధతి స్వస్తి చెప్పబడినది. ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్యనిధి స్వంత కరెన్సీ అయిన ప్రత్యేక డ్రాయింగ్ హక్కుల (SDR) రూపంలో తమ కోటాను నిర్వహించవలసి వస్తుంది. 1981లో అంతర్జాతీయ ద్రవ్యనిధిలోని S.D.R. కోటా 61 బిలియన్లకు పెంచబడటం వల్ల ఇండియా కోటా S.D.R. లో 1.7 బిలియన్‌గా మార్చబడినది.

## 23.7.2 మారకం రేటు అంతర్జాతీయ ద్రవ్యనిధి

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ 1947 సం॥లో పని ప్రారంభింపబడినప్పటినుండి, సభ్యదేశాలు వాటి కరెన్సీ యూనిట్ విలువను డాలర్లలో లేదా బంగారంలో ప్రకటించవలయునని ఆదేశింపబడినది. అమెరికా దేశ ప్రభుత్వము డాలరును బంగారంలోకి మార్చేటందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవడం వలన అమెరికా డాలరు బంగారానికి సమానంగా ఆదరింపబడుచుండేది. పైగా అమెరికా డాలరును ప్రపంచకరెన్సీగా చెలామణి చేసేందుకుగాను, ఆ దేశానికి కావలిసినంత బంగారపు నిల్వలున్నవి. ప్రతిదేశపు కరెన్సీ విలువ బంగారం లేదా అమెరికా డాలర్లలో నిర్ణయించుట వలన ఆయా కరెన్సీలలో మారకం రేటులను సులభంగా తెలుసుకోవలయ్యేది. ఒక సభ్య దేశం మారకంరేటు సమానత విలువలో ఒక శాతం మార్పుతెచ్చేందుకు హక్కుగలదు. ఏ సభ్య దేశమైన మారకం రేటును ఆ అవధికి మించి మార్చదలుచుకున్న, అంతర్జాతీయ ద్రవ్యనిధి అనుమతి పొందవలసి యుంటుంది. సభ్య దేశము చెల్లింపుల శేషంలో తీవ్ర అసమతౌల్యమును మారకం రేటులో పెద్దమార్పు తేవడం ద్వారానే అదిగమించవచ్చని అంతర్జాతీయ ద్రవ్యనిధిని ఒప్పించవలసియుంటుంది. సమస్యను బాగా పరిశీలించిన తదుపరి ద్రవ్యసంస్థ సభ్య దేశనికి అనుమతి ఇచ్చును. ఇది మూల్యహీనీకరణలో పోటీని అరికట్టుటకు మరియు అనవసరంగా మారకరం రేటులో తెచ్చు మార్పును నిరుత్సాహ పరచడానికి దారితీయును.కొన్న ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే మారకం రేటు మార్చ వీలవుతుంది. కావున, ఇది ఒక స్థిర మారకంరేటు విధానమనే చెప్పవచ్చును. అందువలన ఇది మార్చేటందుకు వీలయ్యే ప్రమాణమని పిలుస్తారు. ఇందులో మారకం రేటు పూర్తిగా స్థిరంగా గాని మార్చ వీలు లేకుండా గాని ఉండదు.

అమెరికా చెల్లింపుల శేషములో 1971 సం॥లో ఏర్పడిన లోటు మూలంగా ఆ దేశపు డాలరు క్లిష్ట పరిస్థితులలో చిక్కుకున్నవి. అప్పుడా ప్రభుత్వం డాలరును బంగారులోకి మార్చేబాధ్యతను విరమింపజేసింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి మారకం రేటు విషయంలో తన విధానం మార్చుకొనేటందుకు ఒత్తిడి తేబడెను. అప్పుడు సభ్య దేశాలు తమ మారకం రేట్లను స్వేచ్ఛగా మార్చుకొనుటకు వీలు ఏర్పడెను. ఈ సంస్థ సహాయం కోరే సభ్యులకు కొన్ని సలహాలు మరియు సహాయము ఇవ్వబడుచుండేవి. మారకం రేటును బంగారంలో లేదా అమెరికా డాలర్లలో తెలుపడానికి స్వస్తి చెప్పబడింది. 1974 లో ఏర్పడిన పెట్రోలియం సంక్షోభం వల్ల బంగారం ధర పెంచబడింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు (SDR) అనే ఒక క్రొత్త కాగితపు కరెన్సీని ప్రవేశపెట్టెను. మొట్టమొదట, SDR విలువ అమెరికా డాలరులో చెప్పబడేవి. ఆ తరువాత, అస్థిరమారకం రేటు పద్ధతి అములులోకి వచ్చినప్పటినుండి SDR. విలువ అమెరికా డాలరుతో సంబంధం లేకుండా చేయడమైనది. 1981 సం॥ నుండి SDR. విలువ ప్రపంచంలో ఐదు కరెన్సీల – అమెరికా డాలరు, జర్మనీ మార్క్, జపాన్ యెన్, ఫ్రాన్స్ దేశపు ఫ్రాంకు మరియు బ్రిటీష్ పౌండుల-సగటు విలువలో చెప్పబడుచున్నవి. ప్రపంచ వ్యాపారంలో ఈ ఐదు దేశాలు పెద్ద బాగాలను కలిగియున్నవి. పైన చెప్పబడిన దేశాల కరెన్సీ ప్యాకేజి సగటు విలువలో మార్పు సంభవించినపుడు SDR విలువలోకూడా మార్పు వస్తుంది. అనగా అంతర్జాతీయ ద్రవ్యనిధి స్థిర మారకం రేటు పద్ధతినుండి అస్థిర మారకంరేటు వైపు మొగ్గ చూపిదని చెప్పవచ్చు అంతేగాక ఈ ద్రవ్యనిధి వల్ల అంతర్జాతీయ వ్యాపార వ్యవహారాలలో బంగారం ప్రాధాన్యత తగ్గింపబడినది. ఆ

సంస్థ యొక్క బంగారపు నిల్వలు వేలం ద్వారా లండన్‌లో అమ్మబడి ఆ ద్రవ్యం వర్థమాన దేశాల సహాయార్థము ఉపయోగింపబడుచున్నది.

### 23.7.3 అంతర్జాతీయ ద్రవ్యనిధి అంతర్జాతీయ ద్రవ్యత్వము

అంతర్జాతీయ ద్రవ్యనిధి మారకం రేటు విధానంలో మార్పు వలన, ఇతర విధానాల్లో కూడా మార్పు సంభవిస్తుంది. సభ్య దేశాలు తమ మారకం రేట్లను మార్చేటందుకు స్వేచ్ఛను కలిగియున్నది. నిజానికి ఈ నిధి సభ్య దేశాలు క్లిష్టపరిస్థితిలో చిక్కుకున్నప్పుడు మారకం రేటులోని అనవసర మార్పులను అరికట్టేందుకే ప్రయత్నిస్తుంది. విదేశ మారక ద్రవ్య స్వల్పకాల అప్పులను లోటు దేశాలకి అందించినప్పుడు, ఆదేశం మారకనియంత్రణా విధనాలనందించుట గురించిగాని, మారకం రేటు మార్చుట గురించిగాని ఆలోచించదు. ఆ దేశం ఎగుమతులుపెంచేటందుకుగాని, దిగుమతులు తగ్గించేటందుకుగాని లేదా రెండింటిలోను మార్పులు తేచ్చేటందుకు కావలసినంత వ్యవధి ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రారంభం నుండి సభ్య దేశాల చెల్లింపుల శేష సమస్యలను ఎదుర్కోనే విషయంలో అంతర్జాతీయ ద్రవ్యాన్ని అందిస్తూ, సహాయం చేసేటందుకు ప్రయత్నిస్తూనే వుంది. ఈ అంతర్జాతీయ ద్రవ్యత్వం గురించి అర్థం చేసుకోవడం దాని ప్రాధాన్యతను మరియు మారకం రేటు విధానంలో గల సంబంధాన్ని గురించి తెలుసుకోనడం ముఖ్యమనిపిస్తుంది.

ఎగుమతులు, దిగుమతలకు చెల్లింపుగా ఉంటుందనే విషయం అందరకి తెలిసినదే. ఒక వేళ ఎగుమతులు దిగుమతులకంటే తక్కువగా యున్నప్పుడు వాటి మధ్య గల భేదమును బంగారం రూపంలోను లేదా వస్తువులు దిగుమతి చేయబడిన దేశపు కరెన్సీలో గాని, ఆ దేశం ఒప్పుకునేకరెన్సీలో గాని చెల్లించవలసియుంటుంది. అదే విధంగా మిగులు ఎగుమతి గల దేశము బంగారం రూపంలోను, లేదా ఆ దేశపు కరన్సీలోగాని, లేదా ఆ దేశం అంగీకరించే ఏ కరెన్సీలనైనా శేషభాగమును చెల్లించవలసియుంటుంది. మిగులు శేషభాగము చెల్లింపుల కోసం సర్వాంగీకరామైన దేనినైనా, అనగా రిజర్వులో ఉండే నిధులు బంగారం, కీలక కరెన్సీలు అవి స్థిర విలువ కలిగిన పెద్ద వ్యాపార దేశాల కరెన్సీలు అంతర్జాతీయ ద్రవ్య నిధిచే జారీ చేయబడిన కరెన్సీ ఇవన్నీయు విదేశ చెల్లింపుల కోసం ఉపయోగింపబడుతూ ఈ విధంగా అంతర్జాతీయ ద్రవ్యత్వమును కలిగియుంటుంది.

మారకం రేటుల స్వభావమును బట్టి అంతర్జాతీయ ద్రవ్యత్వమునకు గల డిమాండ్ ఆధారపడియుంటుంది. మార్చుటందుకు వీలయ్యే మారక పద్ధతి అమలులో ఉన్న, ఆ దేశమునకు ద్రవ్యత్వ ఆస్తులతోపి అవసరముండదు. కావలసిన సవరింపులన్నీ మారకం రేటులో మార్పులు తీసుకురావడం ద్వార చేయబడతాయి. స్థిర మారకం రేటు పద్ధతిని ఒక దేశం అనుసరిస్తున్నచో ద్రవ్యత్వమునకు గల డిమాండ్ అమితంగా ఉంటుంది. లోటు పరిమణం అధికంగా ఉన్నచో, ద్రవ్యత్వానికి గల డిమాండ్ హెచ్చుగాను, తక్కువగాను యున్నచో స్వల్పంగాను ఉంటుంది. అదేవిధంగా ఆదనంగా చేర్చబడి స్టాకు బంగారు నిల్వల, కీలక కరెన్సీ దేశాలయొక్క లోటు మరియు స్వంత కరెన్సీని సృష్టించగలిగే ద్రవ్యనిధి సత్తాను బట్టి, అంతర్జాతీయ ద్రవ్యత్వము సప్లయ్ ఏర్పడటం జరుగును.

మొట్టమొదట బంగారంమాత్రమే అంతర్జాతీయ ద్రవ్యత్వం బంగారం రూపంలో ఉండేది. అటు తదుపరి బంగారంలోకి అమెరికా డాలరునకు మార్చుకునే అవకాశముండుటచే డాలరు ప్రపంచకరెన్సీగా చలామణీ అయ్యేడిది. 1971లో ఏర్పడిన సంక్షోభం వలన అమెరికా కరెన్సీకుండే విలువ తగ్గింది. నూనె సంక్షోభం మరియు అకస్మాత్తుగా బంగారం ధరలలో పెరుగుదల, అనేక పేదదేశాలకు బంగారం నిల్వలను నిర్వహించటం కష్టతరమైనది. ద్రవ్యనిధి సభ్యుల కోటా నిధులను లోటు దేశాల సహాయార్థం ఉపయోగించుచుండెడిది. ఒక సభ్యుడి కోటా ఇటీవలికాలం వరకు, బంగారం మిరయు కరెన్సీ నిల్వగా కలిగి ఉండేది. ప్రస్తుతం సభ్యులకోటా ప్రత్యేక డ్రాయింగ్ హక్కుల రూపంలో స్థిరీకరింపబడినది. ఒక దేశం మూడు సం॥ కాలంలో తమ కోటాకు 450% వరకుఋణంగా పుచ్చుకోవచ్చును.

అంతర్జతీయ ద్రవ్యనిధి, అంతార్జాతీయ ద్రవ్యత్వాన్ని సప్లయ్ చేయడంలో ప్రధానపాత్ర వహించుచున్నది.

1967 సం॥ వరకు ఈ సంస్థకు స్వంత కరెన్సీని సృష్టించే హక్కు లేకుండేది. అప్పుడు పదాని వనరులు బంగారంమరియు అమెరికా డాలర్లను మాత్రమే కలిగి ఉండేది. చెల్లింపులు లోటు బాధను అనుభవించే సభ్య దేశాలకు సహాయం చేసేటందుకు వనరులు కావలసినంతగా ఉండేవికాదు. అంతర్జాతీయ ద్రవ్యనిధికి 1967 సం॥లో ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు ( Special Drawing Rights ) అనే నూతన ప్రపంచ కరెన్సీని సృష్టించేటందుకు కావలసిన స్థోమత ఏర్పడింది. ద్రవ్యనిధిచే విడుదల చేయబడిన బంగారం లేదా ఇతర నిల్వలు అవసరం లేనినాక కాగితపు కరెన్సీ చెల్లింపుల శేషంలో లోటు ననుభవించే దేశం, లోటు పూడ్చేటందుకుగాను కావలసిన ద్రవ్యాన్ని 'SDRs' నుండి అప్పుగా తీసుకోవచ్చు. అదే విధముగా ఒక మిగులు దేశం, SDRs రూపంలో మిగులును కూడబెట్టవచ్చు. అంతర్జాతీయ ద్రవ్యనిధి యొక్క SDRs 1978లో అధికారిక ద్రవ్యమై బంగారం మరియు అమెరికా డాలరులో దీని విలువ ముడిపడియుండెడిది. ముందు చెప్పినట్లుగా ఐదు కరెన్సీల ప్యాకేజీ విలువ SDRs విలువ ముడి పడివుంటుంది. కావున, ఎప్పుడైన ఈ సగలు విలువ మారినప్పుడు SDRs విలువ కూడామారుతూ ఉంటుంది. ఈ నిధికి కావలిసినపుడు SDRs సప్లయ్‌ను పెంచేటందుకు అంతగా స్వేచ్ఛగా ఉండదు. ఈ సంస్థ SDRs ను ఒక నిర్ణీత పరిమితిలో కాలక్రమంగా జారీ చేసేటందుకు అనుమతి కలిగి ఉంటుంది. మొట్టమొదట అంతర్జాతీయ ద్రవ్యనిధి 9.3 బిలియన్ల SDRs వరకు జారీచేయుటకు హక్కు కలిగియుండెడిది.

అటు తరువాత వర్తకం లోటు క్రమంగా పెరుగుచుండుటచే ద్రవ్యత్వపు అవసరం కూడా పెరిగే వర్ధమాన దేశాల సహాయార్థం, వాటి ప్రత్యేక అవసరాలకోసం 1982లో 24.5 బిలియన్లకు SDRs ను పెంచబడింది. క్రొత్తగా ఏర్పాటు చేసిన SDRs, సభ్య దేశాల మధ్య వారి వారి కోటాలననుసరించి పంపిణీ చేయబడుతుంది. సభ్య దేశాలు లోటను పూరించేటందుకుగాని లేదా మిగులును ప్రోగుచేసుకొనుటకు గాని స్వేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి – 1

1. మారకం రేటు అనగా నేమి?
2. మింట్ సమానత అనగా నేమి?
3. కొనుగోలుశక్తి సమానత అంటే ఏమిటి?
4. స్వర్ణ ప్రమాణం అనగా నేమి?
5. అంతర్జాతీయ ద్రవ్యత్వం అనగానేమి?

## 23.8 సారాంశము / ముగింపు

ప్రపంచం స్థిరమారకం రేటు నుండి అస్థిర మారకం రేటు పరిస్థితికి చేరిందనే విషయం పై విశ్లేషణ ద్వారా స్పష్టంగా తెలియుచున్నది. ద్రవ్యనిధి ప్రపంచ కరెన్సీ అనబడే SDRs ను.జారీ చేస్తూ సభ్య దేశాల మధ్య పంపిణీ చేయు స్థోమత కలిగి యున్నదనే విషయం కూడా సుస్పష్టమవుతుంది. ఇది అంతర్జాతీయ ద్రవ్యత్వమునకు ప్రధానమైన వనరు అని చెప్పవచ్చు. ఒక సభ్య దేశము లోటు ననుభవించే సమయంలో తన SDRs కోటాను ఉపయోగించుకోవచ్చు లేదా అంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి ఋణాన్ని తీసుకోవచ్చును. అందువలన అసమతౌల్యమును సరిచేయుటకు మూల్యహీనకరణను గాని లేదా మారక నియంత్రణల గురించి గాని ఆలోచింపవలసిన పనిలేదు. ఆ విధంగా, అంతర్జాతీయ ద్రవ్యనిధి మారకం రేటులోచేయవలసిన మార్పుల అవసరం తగ్గించగలిగింది. పైగా స్థిర మారకపు రేటును పెంపొందింపజేసింది.

## 23.9 సంప్రదించు పుస్తకాలు

1. Sodersten B.O. : International Economics
2. David Young : International Economics
3. Enke & Salora : International Economics

## 23.10. నమూనా పరీక్షా ప్రశ్నలు

**I.** ఈ క్రింది ప్రశ్నలకు 30 వాక్యములలో సమాధానము వ్రాయుము.

1. మార్చేటందుకు వీలయ్యే మారకం రేటు వలన లాభ నష్టాలెవి?
2. కొనుగోలు శక్తి సమానత సిద్ధాంతము గురించి విమర్శనాత్మకంగా వ్రాయుము.
3. ప్రత్యేక డ్రాయంగ్ హక్కులు (SDRs) ఏవిధముగా నిర్ణయింపబడునో తెలిపి ఇది అంతర్జాతీయ ద్రవ్యత్వమునకు ఒక మూలమని భావిస్తూ దాని ప్రాధాన్యత గురించి చర్చింపుము.

**II.** ఈ క్రింది ప్రశ్నలకు 15 వాక్యములలో సమాధానము వ్రాయుము.

1. బంగారు ప్రమాణంలో మారకం రేటు ఏవిధంగా నిర్ణయింపబడును?
2. సమతౌల్య మారకం రేటు ఏరకంగా ఏర్పడుతుందో వివరింపుడు?
3. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఉద్దేశ్యములు ఏవి?

•••

BRAOU

# భాగం – 24 : అంతర్జాతీయ ద్రవ్య విధానము

## విషయ క్రమం


24.0 ఉద్దేశాలు / లక్ష్యాలు
24.1 పరిచయం
24.2 బంగారం ప్రమాణం – అర్థ వివరణ
24.3 అంతర్జాతీయ ద్రవ్య నిధి
24.4 ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు
24.5 డాలర్ సంక్షోభం
24.6 జమైకా ఒప్పందం
24.7 యూరోపియన్ ద్రవ్య విధానం
24.8 సారాంశం
24.9 సంప్రదింపు గ్రంథాలు
24.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 24.0 ఉద్దేశాలు / లక్ష్యాలు

ఈ భాగంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి స్థాపన, ద్రవ్యనిధి యొక్క ముఖ్య ఉద్దేశాలు, ప్రత్యేక డ్రాయింగ్ హక్కులను అమలులోకి తేవటం మరియు యూరోపియన్ ద్రవ్యవిధానాన్ని వివరించటం జరిగింది. ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు ;

- బంగారం ప్రమాణం
- అంతర్జాతీయ ద్రవ్యనిధి
- డాలర్ సంక్షోభం
- జమైకా ఒప్పందం
- యూరోపియన్ ద్రవ్యవిధానాన్ని అవగాహన చేసుకోగలుగుతారు.

BRAOU

## 24.1 పరిచయం

అంతర్జాతీయ వ్యాపారపు సిద్ధాంతాలు, వాటికి సంబంధించిన వివిధ విషయాలు అంటే వ్యాపార శేషం, వ్యాపార చెల్లింపులు, మారకపు చెల్లింపులు, మారకపు రేట్లు మొదలయిన విషయాలను యిప్పటికే నేర్చుకున్నాం. ఈ భాగంలో అంతర్జాతీయ ద్రవ్యవిధానాన్ని సవివరంగా పరిశీలించటం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటు ప్రత్యేక డ్రాయింగ్ హక్కుల అమలు మొదలయిన వాటికి సంబంధించిన విషయాలు, వాటితో పాటు అంతర్జాతీయద్రవ్య విధానానికిసంబంధించిన డాలర్ సంక్షోభం, జమైకా ఒప్పందం మరియు యూరోపియన్ ఆర్థిక విధానం మొదలయిన అంశాలను చర్చించటం జరిగింది.

## 24.1 బంగారం ప్రమాణం – అర్థ వివరణ

ప్రపంచ ఆర్థిక చరిత్రలో రెండు ముఖ్యమైన ద్రవ్య ప్రమాణాలను అనేక దేశాలు అనుసరించాయి. వీటిలో

మొదటిది బంగారం ప్రమాణం. రెండోది బంగారం లోనికి మార్చటానికి వీలులేని కాగితపు ప్రమాణం. బంగారం

ప్రమాణం :

బంగారం ప్రమాణం చాలా కాలం పాశ్చాత్య నాగరికతలో అంతర్భాగామై ఉంది. మధ్యయుగాలలో ప్రపంచదేశాలలో కొంత ప్రమాణం చాలా వ్యాప్తి చెందింది. కాని 1819 నుండి బ్రిటన్, 1850 నుండి ఫ్రాన్స్, 1871 నుండి జర్మనీ, 1896 నుండి అమెరికా తమ దేశాల ద్రవ్యాలను ప్రకటించిన రేట్ల వద్ద బంగారంలోకి మార్చుకోవటానికి ఒప్పుకోవటంతో బంగారం ప్రమాణం ప్రపంచదేశాలలో ప్రముఖ స్థానాన్ని పొందింది. దీనికి గల ముఖ్యలక్షణం దేనిని అవలంబించిన ప్రభుత్వం ఆ దేశ ద్రవ్యం విలువను బంగారం విలువతో జతపరచటమే. అంటే ఒక యూనిట్ ద్రవ్యం విలువను అంటే ఒక యూనిట్ ద్రవ్యవిలువను బంగారం విలువతో జతపరచటమే. అంటే ఒక యూనిట్ ద్రవ్యం విలువను బంగారంలో తెలియచేసే పద్ధతిని బంగారు ప్రమాణం అంటారు. ఈ రేటు ప్రకారం ప్రభుత్వానికి బంగారాన్ని కరెన్సీలోకి, కరెన్సీని బంగారంలోకి మార్చటానికి వీలవుతుంది. బంగారాన్ని ఎగుమతి లేదా దిగుమతి చేసుకునేందుకు ఎటువంటి అడ్డంకులు లేవు. బంగారపు విలువలననుసరించి ద్రవ్య సప్లయి ఉంటుంది. బంగారపు నిల్వలు తగ్గితే ద్రవ్య సప్లయి తగ్గుతుంది. బంగారు ప్రమాణం అమలులో ఉన్న దేశాలలో ప్రభుత్వానికి తమ కరెన్సీ మీదకాని, మారకపు రేట్లమీద కాని నియంత్రణ ఉండదు. పైగా మిగులుని అనుభవించే దేశాలు ద్రవ్యోల్బణ సమస్యతో, లోటు ఉన్న దేశాలు ప్రతి ద్రవ్యోల్బణంతో బాధపడేవి. మారకం రేటు స్థిరత్వానికై ధరల స్థిరత్వాన్ని సయితం త్యాగం చేసేవారు. కాని కొంతకాలం తర్వాత ధరల అస్థిరత్వం, బంగారం కొరత మూలంగా బంగారు ప్రమాణ విధానాన్ని అనుసరించటం కష్టం కాసాగింది. మొదటి ప్రపంచయుద్ధ ప్రారంభంతో, ఆయా దేశ ప్రభుత్వాలు ద్రవ్య సప్లయి, ఎగుమతులు మరియు దిగుమతులపై అధిక నియంత్రణ కావాలని కోరుకున్నాయి. అనే ప్రభుత్వాలు మారకం రేటుని కూడా ఆ రకంగా మార్చుకున్నాయి. దేనితో బంగారం ప్రమాణం మరియు స్థిరమారకం రేటు విధానాలకు స్వస్తి పలకటం జరిగింది. 1930 దశాబ్దంలో ఒక్కొక్క దేశమే బంగారు ప్రమాణాన్ని విడిచిపెట్టాయి. 1931లో ఇంగ్లాండ్, 1933లో అమెరికా, 1936లో ఫ్రాన్స్ బంగారు ప్రమాణాన్ని విడనాడాయి.

ఈ విధంగా 1930 దశాబ్దంలో అగ్రరాజ్యాలన్ని బంగారు ప్రమాణాన్ని వదలివేయటంతో అంతర్జాతీయ వ్యాపారంలో పెద్ద అగాధమేర్పడింది. 1930 నాటి ఆర్థిక మాంద్యం అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థలో అస్తవ్యస్త పరిస్థితులకు దారి తీసింది. 1929-34 సంవత్సరాల మధ్య ఏర్పడిన ఆర్థిక మాంద్య కాలంలో పారిశ్రామికంగా అబివృద్ధి చెందిన దేశాలలో ఆర్థిక కార్యకలాపాల స్థాయి క్షీణించిన కారణంగా ఆ దేశాల దిగుమతులు సన్నగిల్లాయి. ఆదాయ స్థాయి పడిపోయిన కారణంగా విదేశీ వస్తువులను కొనే శక్తి ప్రతి దేశంలో క్షీణించింది. అంతర్జాతీయ వ్యాపారం బాగా సన్నగిల్లింది. అనేక దేశాల బంగారు, విదేశీ మారకపు నిల్వలు ప్రమాదకరమైన స్థాయికి తగ్గిపోయాయి. ఈ స్థితిలో విదేశీ మారకపు నిల్వలను కాపాడుకోవటానికి కొన్ని దేశాలు దిగుమతులపై ఆంక్షలు విధించాయి. దిగుమతి సుంకాలను పెంచటం, కోటా విధానాలను అవలంబించనారంభించాయి. కృత్రిమంగా ఎగుమతులను పెంపొందించుకునేందుకు కొన్ని దేశాలు మూల్యహీనీకరణకు పూనుకున్నాయి. కొన్ని దేశాలు ఆర్థిక వ్యవహారాలను బట్టి మారకపు రేట్లను నిర్ణయించాయి. రెండో ప్రపంచ యుద్ధ కాలములో విదేశీ మారకపు నియంత్రణను అన్ని దేశాలు ప్రవేశపెట్టాయి. విదేశీ వ్యాపారంపై అనేక ఆంక్షలు విధించటం జరిగింది. అంతర్జాతీయ వ్యాపారంలో ఉన్న ఈ ఒడిదుడుకులను సరిచేయాలని బ్రిటన్, అమెరికాలోని నిపుణులు అంతర్జాతీయ ద్రవ్య సహకారానికై పథకాలను ఆలోచించసాగారు. అంతర్జాతీయ ద్రవ్య సంస్థ నొక దానిని స్థాపించాల్సి అవసరాన్ని, ఆ సంస్థ స్వరూప స్వభావాలు ఎలా ఉండాలి అనే అంశాలపై 1943లోనే రెండు ప్రతిపాదనలు వెలువడ్డాయి. అంతర్జాతీయ రుణ పరిష్కార సంఘాన్ని ఏర్పాటు చేయాలని బ్రిటిష్ ఆర్థిక వేత్త జె.యం. కీన్స్ సూచించాడు. కీన్స్ అభిప్రాయాలను పొందుపరుస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించింది. అమెరికాకు చెందిన హారీ డి.వైట్ అంతర్జాతీయ స్థిరీకరణ నిధి నొకదానిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ పరిస్థితులలో 1944 సంవత్సరం జూలై నెలలో యుద్ధం యింకా పూర్తికాకుండానే



BRAOU

అమెరికాలోని న్యూహాంప్ షైర్‌లోని బ్రెట్టన్ ఉడ్స్ అనే చోట బ్రిటిష్, అమెరికన్ ప్రతిపాదనలు రెండింటిని కలిపి అంతర్జాతీయ ద్రవ్యనిధిని రూపొందించారు.

## 24.3 అంతర్జాతీయ ద్రవ్యనిధి

ప్రపంచ ఆర్థిక సహకారంతో అంతర్జాతీయ ద్రవ్యనిధి స్థాపన ఒక గొప్ప మలుపు. 1947 సంవత్సరంలో 44 సభ్య దేశాలతో అంతర్జాతీయ ద్రవ్యనిధి తన పనిని ప్రారంభించింది.

ఈ సంస్థ లక్ష్యాలను ఈ క్రింది విధంగా వర్ణించవచ్చు.

1. అంతర్జాతీయ ద్రవ్య సమస్యలను చర్చించి, ఉమ్మడిగా చర్యలు తీసుకొనే యంత్రాంగాన్ని చేకూర్చి శాశ్వత సంస్థ యాజమాన్యాన అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని పెంపొందించటం.
2. అంతర్జాతీయ వ్యాపారం తులనాత్మకంగా అభివృద్ధి చెందటానికి పాటు పడుతూ ఉద్యోగిత, ఆదాయ స్థాయిలను పెంపొందించేటందుకు సహాయపడటం.
3. మారకపు రేట్ల స్థిరత్వాన్ని కాపాడుతూ, ఒక క్రమ పద్ధతిలో మారకపు రేట్లను మార్చుకోవడానికి అవకాశం కలుగచేస్తూ మూల్యహీనీకరణలను నివారించడం.
4. ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి ఆర్థిక వ్యవహారాల మేరకు బహుముఖ చెల్లింపుల పద్ధతిని ప్రవేశపెట్టడానికి సహాయపడటం.
5. కొన్ని నిబంధనలకు లోబడి తన నిధులను సభ్యదేశాలకు అందచేస్తూ వాటి అంతర్జాతీయ చెల్లింపులోని అసమతౌల్యతను సరిదిద్దుకునేందుకు సహాయపడటం ద్వారా జాతీయ, అంతర్జాతీయ అభివృద్ధికి ద్రోహం చేసే విధానాలను నివారించడం.
6. పై లక్ష్యాల కనుగుణంగా అభివృద్ధికి ద్రోహం చేసే విధానాలను నివారించడం.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ 1947 సం॥లో పని ప్రారంభింపబడినప్పటినుండి, సభ్యదేశాలు వాటి కరెన్సీ యూనిట్ విలువను డాలర్లలో లేదా బంగారంలో ప్రకటించవలయునని ఆదేశింపబడినది. అమెరికా దేశ ప్రభుత్వం డాలరును బంగారంలోకి మార్చేటందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవడం వలన అమెరికా డాలరు బంగారానికి సమానంగా ఆదరింపబడుచుండేది. పైగా, అమెరికా డాలరును ప్రపంచ కరెన్సీగా చెలామణి చేసేందుకు గాను, ఆ దేశానికి కావలసినంత బంగారపు నిల్వలున్నవి. ప్రతిదేశపు కరెన్సీ విలువ బంగారం లేదా అమెరికా డాలరో నిర్ణయించుట వలన ఆయా కరెన్సీలలో మారకం రేటులను సులభంగా తెలుసుకో వీలయ్యేది. ఒక సభ్య దేశం మారకం రేటు సమానత విలువలో ఒక శాతం మార్పు తెచ్చేందుకు హక్కు గలదు. ఏ సభ్యదేశమైన మారకం రేటును ఈ అవధికి మించి మార్చదలచుకున్న అంతర్జాతీయ ద్రవ్యనిధి అనుమతి పొందవలసి యుంటుంది. సభ్యదేశము చెల్లింపుల శేషంలో తీవ్ర అసమతౌల్యమును మారకం రేటులో పెద్ద మార్పు తేవడం ద్వారానే అధిగమించవచ్చని తీవ్ర అసమతౌల్యమును మారకం రేటులో పెద్ద మార్పు తేవడం ద్వారానే అధిగమించవచ్చని అంతర్జాతీయ ద్రవ్యనిధిని ఒప్పించవలసి యుంటుంది. సమస్యను బాగా పరిశీలించిన తదుపరి ద్రవ్య సంస్థ సభ్యదేశానికి అనుమతి నిచ్చును. ఇది మూల్యహీనీకరణలో పోటీని అరికట్టుటకు మరియు అనవసరంగా మారకం రేటులో తెచ్చు మార్పులను నిరుత్సాహ పరచడానికి దారితీయును. కొన్ని పరిస్థితులలో మాత్రమే మారకం రేటు మార్చ వీలవుతుంది. కావున, ఇది ఒక స్థిర మారకం రేటు విధానమనే చెప్పవచ్చును. అందువలన ఇది మార్చేటందుకు వీలయ్యే ప్రమాణమని పిలుస్తారు. ఇందులో మారకం రేటు పూర్తిగా స్థిరంగా గాని మార్పవీలు లేకుండా గాని ఉండదు.



మరో ముఖ్యమైన కార్యకలాపమేమిటంటే అంతర్జాతీయ ద్రవ్యత్వాన్ని ఏర్పాటు చేయడం. ఈ నిధి తన

BRAOU

సభ్యదేశాలు వారి వారి కోటాల ప్రకారం అందచేసిన చందాల ద్వారా స్వంత నిధులను ఏర్పాటు చేసికొన్నది.
ప్రతి సభ్యదేశము విదేశీ నిల్వల్లో తమకు తాత్కాలికంగా ఏర్పడే లోటును పూర్తి చేసుకోవటానికి నిధినుండి
అప్పును పొందే హక్కుని కలిగి ఉన్నది. ఇటీవల కాలం వరకు సభ్యదేశాలు చందాగా బంగారాన్ని, తమ కరెన్సీలను
ఈ నిధికి అందచేశాయి. ప్రస్తుతం ఈ కోటాను ప్రత్యేక డాలయింగ్ నిధులలో కోటాలను నిర్వహిస్తున్నారు.
అన్ని దేశాలకన్నా పెద్ద కోటా అమెరికా సంయుక్త రాష్ట్రాలది. ఏ సభ్య దేశమైనా తన కోటా కంటేఅవసరమైన
సందర్భాలలో మూడేండ్ల కాలపరిమితో తన కోటా కంటే 450 శాతం అధికంగా అప్పుని తీసుకోవచ్చు. విదేశీ
వ్యాపారాల చెల్లింపులో అసాధారణ పరిస్థితులు ఏర్పడినపుడు అంతర్జాతీయ ద్రవ్యనిధి సహాయాన్ని అందిస్తుంది.
పరపతి అందచేయటంలో కేంద్రబాంకు విధుల్లో వలె ఈ నిధి 'అంతిమ ఋణదాత'గా పని చేస్తుందని
చెప్పవచ్చు.

1947 లో తన కార్యకలాపాలను ఆరంభించినప్పటినుండి ఈ అంతర్జాతీయ ద్రవ్యనిధి నత్తనడకనే
సాగించింది. 1940 దశాబ్దపు చివరలో మారకపు రేట్లలో సర్దుబాట్ల ఆవశ్యకతను నొక్కి చెప్పింది. మూల్యహీనీకరణను
సమర్థించింది. 50, 60 దశాబ్దాలలో మారకపు రేట్ల మార్పులు శాస్త్రీయమైన పద్ధతిలో ఉపయోగించే
ప్రయత్నమేమీ చేయలేదు. పైగా మారకపు రేట్లలో పెను మార్పులు అంత శ్రేయస్కారం కాదని కూడా
భావించింది.

సర్దుబాట్లకు సంబంధించినంతవరకు ఈ నిధి మూడు పద్ధతులను అనుసరిస్తుంది.

1. విదేశీ మారక చెల్లింపుల లోటు ఏర్పడినపుడు దేశం తన ఖర్చుని తగ్గించుకోవాలి. 2. అవసరమైతే
మూల్యహీనీకరణకు షాల్పడి ఖర్చుని తగ్గించే విధానాలను అనుసరించడం. 3. అంతర్జాతీయ ద్రవ్యత్వాన్ని
పెంపొందించుకునే మార్గాలను అవలంబించుకోవడం.

పారిశ్రామిక దేశాల మధ్య మారకపు రేట్లలో మార్పులను నిధి అంగీకరించలేదు. అభివృద్ధి చెందుతున్న
దేశాలు అవలంబించే మారకపు రేట్లు మార్పులను మాత్రం సమ్మతించింది.

1950-60 దశాబ్దాలలో నిధి (నిశ్చేష్టితమైన) పాత్రని నిర్వహించింది. ఈ రకంగా నిధి నిశ్చేష్టితంగా
ఉండటానికి గల కారణం అమెరికా కీలకమైన పాత్రని నిర్వహించడమే. పైగా నిధికి ఎక్కువ కోటాను
సమకూర్చేదిగా కూడా అమెరికాయే తన కాలములో యితర పారిశ్రామిక దేశాల సహకారంతో అంతర్జాతీయ
ద్రవ్య వ్యవస్థను నిధి అభివృద్ధి పథంలోకి నడుపసాగింది.

## 24.3 ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు

అంతర్జాతీయ ద్రవ్యనిధిని పునర్నిర్మించడానికి వెలువడ్డ ప్రతిపాదనలో యిది ఒకటి. పారిశ్రామికంగా
అభివృద్ధి చెందిన 10 దేశాల ప్రతినిధుల చర్చల ఫలితంగా ప్రత్యేక డ్రాయింగ్ హక్కులను సృష్టించే ప్రణాళిక
నొకదానిని రూపొందించటం జరిగింది. 1967 సంవత్సరంలో రియోడిజనోరోలో జరిగిన అంతర్జాతీయ
ద్రవ్యనిధి వార్షిక సమావేశంలో ఈ ప్రతిపాదన ఉద్భవించింది. 1967 ఏప్రిల్ నెలలో ద్రవ్యనిధి గవర్నర్ల
సమావేశంలో వివరాలతో కూడిన ప్రత్యేక డాలియింగ్ రైట్స్ సృష్టించే ప్రతిపాదనను అంగీకరించడం జరిగింది.
అంతర్జాతీయ చెల్లింపుల పరిష్కారానికి సభ్యదేశాలకు అదనపు సౌకర్యాన్ని కలుగచేయటమే ప్రత్యేక డాలయింగ్
అధికారాల ముఖ్యోద్దేశము. సభ్యదేశాల కోటాల అధారంగా ఈ SDR లను సభ్యదేశాలు ఉపయోగించుకోవచ్చు.
చెల్లింపుల శేషంలో లోటునునుభవించే దేశం, లోటుని పూడ్చేందుకు కావలసిన ద్రవ్యాన్ని SDR's నుండి
అప్పుగా తీసుకోవచ్చు. అదేవిధంగా ఒక మిగులు దేశం SDRs రూపంలో మిగులును కూడబెట్టవచ్చు. ఈ
రకంగా SDRs అనే అంతర్జాతీయ ద్రవ్యత్వానికి ప్రధానమైన వనరుగా రూపం దిద్దుకుంది.

అంతర్జాతీయ చెల్లింపుల పరిష్కారానికి SDR లను ఉపయోగించే వీలు ఉండుటన యివి నిలువ ఆస్తిగా



BRAOU

(reserve asset) పని చేస్తాయి. బంగారపు నిలువలతో పాటు వీటిని కూడా ఉపయోగించే అవకాశం ఉండటం వల్ల, వీటి విలువ బంగారంలో చెప్పటాన వీటిని పత్ర బంగారం (Paper gold) అని కూడా పిలుస్తారు. మొదట్లో ఒక యూనిట్ SDR విలువ 0.888671 గ్రాముల బంగారానికి సమానంగా నిర్ణయించారు.

## 24.4 డాలర్ సంక్షోభం

1971వ సంవత్సరంలో అమెరికన్ డాలర్ సంక్షోభంలో చిక్కుకుంది. ఈ రకమైన సంక్షోభానికి రెండు ప్రధానమైన కారణాలున్నాయి. అందులో ఒకటి అంతర్గత కారణాలు కాగా రెండు బహిర్గత కారణాలు. అంతర్గత కారణమేమిటంటే 1971 ముందు చాలా సంవత్సరములనుండి అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ద్రవ్యోల్బణంలో చిక్కుకుంది. దాని ఫలితంగా సంవత్సరానికి 4.2 చొప్పున అమెరికాలో ధరలు పెరిగాయి. ధరల పెరుగుదలతో పాటు భారీ నిరుద్యోగిత ఏర్పడింది. ఉత్పత్తిలో ఏయేటి కాయేడు హెచ్చుతగ్గులు బాగా పెరిగాయి. వృద్ధిరేటు అదే పనిగా పడిపోవటం జరిగింది. ఈ రకంగా అమెరికాలో ధరలు నిరంతరం పెరగటంతో డాలర్ యొక్క అంతర్గత విలువ చాలావరకు పడిపోయింది.

అమెరికా చెల్లింపుల శేషములో 1971లో ఏర్పడిన లోటు మూలంగా ఆ దేశపు డాలర్ క్లిష్ట పరిస్థితిలో చిక్కుకున్నది. ఈ లోటు ఏర్పడటానికి గల మూలకారణం పశ్చిమ జర్మనీ మరియు జపాన్ నుండి అమెరికా దిగుమతులను పెంచుకోవటమే. అమెరికాలో ఉత్పత్తి అయ్యే వస్తువుల కంటే యివి చౌక కనుక అమెరికా ఆ దేశాలనుండి వస్తువులు ఎక్కువగా దిగుమతి చేసుకుంది. ఇదే కాలంలో అమెరికానుండి దిగుమతులు బాగా తగ్గిపోయాయి. దీనికి గల ముఖ్య కారణం అమెరికాలో ధరలు విపరీతంగా పెరగటం అమెరికాలో చెల్లింపుల శేషంలో లోటు ఏర్పడటానికి యింకో కారణం ఏమిటంటే వియత్నాం కొరియా యుద్ధాలలో విపరీతంగా సైనిక వ్యయాన్ని పెంచుకోవటం. 1971 ఆగస్టులో డాలర్ సంక్షోభం తీవ్రమైన స్థాయికి చేరుకున్నది. ఈ పరిస్థితిని తట్టుకోవడానికి అప్పటి అమెరికన్ అధ్యక్షుడయిన రిచర్డ్ నిక్సన్ డాలర్‌ను బంగారంలోకి మార్చే బాధ్యతను విరమింపచేశాడు. కాని బంగారం ధరలు మాత్రం మార్పు చేయలేదు. ఓన్సు 35 డాలర్ల చొప్పున అంతకు మునుపు ఉన్న బంగారం రేటు ఆలాగే కొనసాగింది.

అమెరికా అనుసరించిన నూతన సవిధానం లక్ష్యం అవసరమైతే మూల్యహీనీకరణకయినా పాల్పడి డాలర్ విలువను దేశంలోను, విదేశాల్లోను పెంచుకోవడం. కాని అమెరికా ప్రభుత్వం డాలర్ విలువను తగ్గించకుండా పశ్చిమ జర్మనీ, జపాన్ ప్రభుత్వాలను వాటి కరెన్సీలను పునర్మూల్యాంకనం Revalue ) చేయమని ఆ దేశాలపై వత్తిడి చేయసాగింది. అయితే ఆ దేశాలు అమెరికా యొక్క అభ్యర్థనను మన్నించలేదు. పైగా తమ కరెన్సీలు అంతర్జాతీయ మారకపు మార్కెట్‌లో యధేచ్ఛగా సంచరించేలా చూశారు. ఫలితంగా పశ్చిమ జర్మనీ మార్క్ మరియు జపాన్ యెన్‌లు అమెరికన్ డాలర్ కంటే అగ్రస్థానంలో చేరి స్వేచ్ఛా మారకపు మార్కెట్‌లో యింకా పైపైకి పోనారంభించాయి. దీనితో బ్రెట్టన్ ఉడ్స్‌లో నిర్ణయించిన స్థిర మారకపు రేట్ల శకానికి చరమాంకం ఏర్పడింది. బ్రెట్టన్ ఉడ్ సమావేశంలో నిర్మించిన అంతర్జాతీయ ద్రవ్యపద్ధతికి 1971 మధ్యకాలానికి చరమగీతం పాడాల్సి వచ్చింది. దానితో అంతర్జాతీయ ద్రవ్యనిధి కూడా స్థిర మారకపు రేట్ల నుండి అస్థిర మారకం రేటుకి మారటమే కాకుండా అంతర్జాతీయ లావాదేవీలలో బంగారం యొక్క ప్రాముఖ్యత కూడా తగ్గించింది.

ప్రముఖ పారిశ్రామిక దేశాలలోని రాజనీతిజ్ఞులు మారకపు రేట్లలో సరళత్వాన్ని వ్యతిరేకించారు. ఎందుకంటే ఆ పద్ధతులలో అదికారుల జోక్యం ఎక్కువగా ఉంటుందని దానికంటే ఆ పద్ధతిలో అధికారుల జోక్యం ఎక్కువగా ఉంటుందని దానికంటే స్థిర మారకపు రేటే సరయినదని అభిప్రాయపడ్డారు. ప్రధానమైన శ్రామిక దేశాల కృషి ఫలితంగా ఒక నూతనమైన స్థిర మారకపు రేట్లకు తోవ తీసింది. దీనినే స్మిత్ సోనియన్ ఒప్పందం అన్నారు. ఈ స్మిత్ సోనియన్ ఒప్పందం మారకపు రేట్ల కదలికలను విస్తృతం చేసింది. ఇంతకు పూర్వం ఐ.యం.ఎఫ్ నిబంధనల ప్రకారం కరెన్సీల మారకపు విలువలు కేవలం 1 శాతం మాత్రమే పెరగటానికి,

B R A O U

తగ్గటానికి అనుమతించారు. కాని నూతన ఒప్పందం ప్రకారం యిది 2.25 శాతం పెరగటానికి, తగ్గటానికి అనుమతించారు. ఈ ఒప్పందం కుదిరినప్పటికి విదేశీ కేంద్ర బ్యాంకుల విషయంలో డాలర్‌ను బంగారంలోకి మార్చటానికి వీలు లేదు

పైన చెప్పిన ఒప్పందం కుదిరినప్పటికి, అంతర్జాతీయ ద్రవ్యం సంక్షోభంలో ఏర్పడిన యిబ్బందులు నిరాటంకంగా కొనసాగాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అంతర్జాతీయ ద్రవ్య పద్ధతిలో అభివృద్ధి సాధించేందుకు ఐ.యం.యఫ్. 1972 జూన్ 27న బోర్డ్ ఆఫ్ డైరక్టర్లతో కూడిన ఒక ఆడ్‌హాక్ కమిటీని నియమించింది. రెండు సంవత్సరాలపాటు తీవ్రంగా చర్చలు, సంప్రదింపులు జరిగాక 20 మందితో కూడిన ఈ కమిటీ కొత్త ప్రపంచ ద్రవ్య విధానానికి రూప కల్పన చేసింది. దీనికి 1974 జూన్ 23న ఐ.యం.యఫ్. యొక్క తుది ఆమోదం లభించింది. వెంటనే ఈ నూతన విధానం అమలులోకి వచ్చింది. ఏమైనప్పటికి యిది కూడా ఒక తాత్కాలిక ఏర్పాటు మాత్రమే. శాశ్వతమైన ఒక నూతనమైన విధానాన్ని తయారు చేసేంతవరకు ఈ నూతన విధానం కొనసాగుతుంది. ఈ నూతన విధానం క్రింద బంగారాన్ని ద్రవ్యంతో అనుసంధానించడం తీసివేశారు. ద్రవ్య నిల్వలలో బంగారం స్థానంలో సభ్యదేశాల యొక్క SDRs ప్రవేశించాయి. 1974 కి పూర్వం SDR విలువ కూడా బంగారంలోనే నిర్ణయించేవాళ్ళు కాని 1974 జూలై 1 నుండి SDR అంటే 16 కరెన్సీలు కలసిన 'బాస్కెట్' గా నిర్ణయించడం జరిగింది.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు విస్తృత పరచిన సౌకర్యం పేరుతో ఒక నూతన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సౌకర్యం కింద ఐ.యం.ఎఫ్ నుండి 4 నుండి 8 సంవత్సరాల కాల పరిమితి లోపు రుణాలను పొందవచ్చు. దీనికి ముందు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐ.యం.ఎఫ్. నుండి స్వల్పకాలిక రుణాలను మాత్రమే పొందుతూఉండేవి.ఈ నూతన ఒప్పందం లోని మరో సౌలభ్యం ఆయిల్ సౌకర్యం అంటే పెరుగుతున్న ఆయిల్ ధరలను తమ విదేశీ మారకపు నిల్వలనుండి భరించుకోలేనటువంటి అభివృద్ధి చెందుతున్నదేశాలకు ఆయిల్ కొనుగోలుకు రుణాలిస్తుంది.

## 24.6 జమైకా ఒప్పందం

పైన పేర్కొన్న ఒప్పందం పూర్తిగా తాత్కాలికమైన ఏర్పాటు మాత్రమే. 20 మందితో కూడిన కమిటీ శాశ్వతమైన ఏర్పాటుతో కూడిన ద్రవ్యపద్ధతిని అనుసరించడానికి తీవ్రంగా కృషి చేయటం ప్రారంభించింది. వీరి ప్రయత్నాలు కింగ్‌స్టన్ (జమైకా) లో 8 జనవరి 1976లో జరిగిన ద్రవ్య సమావేశంలో 'జమైకా ఒప్పందం' పేరిట ఒక నూతన ద్రవ్య విధానానికి నాంది పలికింది. ఈ నూతన విధానం యొక్క ముఖ్య లక్షణాలు.

1. అంతర్జాతీయ ద్రవ్యనిధి సభ్యదేశాల యొక్క కరెన్సీలను విదేశీ మారకపు మార్కెట్లో స్వేచ్ఛగా సంచరించవచ్చు. దీనితో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్థిర మారకం రేటుకి మారిపోయింది.
2. ద్రవ్యనిధి వద్ద ఉన్న బంగారం నిల్వల్లో ఆరోవంతు అంటే 25 మిలియన్ ఔన్సుల బంగారాన్ని మార్కెట్ ధరలలో బహిరంగ మార్కెట్ లో అమ్మటం జరిగింది.
3. అంతర్జాతీయ ద్రవ్య పద్ధతిలో 'కాగితపు బంగారం' లేదు. ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు ప్రధాన రిజర్వు నిధులుగా భావించడం జరుగుతుంది.
4. క్రొత్త పద్ధతిలో ఆయిల్ కొనుగోలు సౌకర్యాన్ని కలిగించే రుణాన్ని తీసివేయడం జరుగుతుంది.

నిజానికి జమైకా ఆర్థిక ప్యాకేజీ అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించినంతవరకు సంతృప్తికరమైన సంస్కరణ కాదు. అంతర్జాతీయ ద్రవ్యత్వాన్ని సమానంగా అందించడంలో అది బాగా విఫలమైంది. అధికార పూర్వకంగా బంగారం రేటుని రద్దుచేయడంతో బహిరంగ మార్కెట్లో దాన్ని అమ్ముకోవడానికి అనుమతించారు.

దీనితో జమైకా ఒప్పందం పూణ్యామా అని విపరీతంగా బంగారం నిల్వలు కలిగినటువంటి సంపన్నదేశాలు బహిరంగ మార్కెట్లో ధరలకు బంగారాన్ని అమ్ముకొని విపరీతంగా లబ్ధిపొందాయి. SDR's రూపంలో అంతర్జాతీయ ద్రవ్యత్వాన్ని అందచేసి అభివృద్ధి చెందుతున్న దేశాలను ఆదుకోవాలన్న లక్ష్యం ఈ చర్యతో వెనక్కుపోయింది.

## 24.7 యూరోపియన్ ద్రవ్యవిధానం

1971 ఆగస్టు 15న అమెరికా తన డాలర్‌ను మూల్యహీనీకరణ (విలువను తగ్గించడం) చేయడంతో అంతర్జాతీయ మారకపు మార్కెట్లో విపరీతమైన ఒడిదుడుకులు ఏర్పడ్డాయి. వీటి ప్రభావం యూరోపియన్ కరెన్సీల మీద కూడా పడటంలో 1971తర్వాత ఐరోపా దేశాల కరెన్సీ విలువల్లోను ఒడిదుడుకులు ఏర్పడ్డాయి. ఐరోపా ఆర్థిక మార్కెట్లలో తీవ్రమైన సంక్షోభం ఏర్పడి పశ్చిమ యూరోప్ ఆర్థికాభివృద్ధిని తీవ్రంగా అడ్డగించింది. దీనితో 1972లో ఐరోపా ఆర్థిక సమాజపు దేశాలు తమ దేశాల కరెన్సీల ఒడిదుడుకులను వీలయినంత మేర తగ్గించడానికి పూనుకున్నాయి. ఈ ఏర్పాటునే 'సొరంగంలో సర్పం' (Snake in the tunnel) అని పిలిచారు. అంటే ఐరోపా ఆర్థిక సమాజపు కరెన్సీలను ఒక దాని కొకటి అనుసంధించి వాటి మధ్య కొద్దితేడాతో హెచ్చు తగ్గులుండవచ్చన్నారు. అదే బయట దేశాల విషయంలోనయితే ఒప్పందం తీర్మానం ప్రకారం పెరగవచ్చు తరగవచ్చు. ఇంగ్లాండ్, ఇటలీ, ఐర్లాండ్ దీనిలో భాగస్వాములుగా చేరలేదు. ఫ్రాన్స్ 1974లో స్వీడన్ 1977లో, నార్వే డిశెంబర్ 1978లో దీనిని వదిలేశాయి.

అయినప్పటికీ ఐరోపా ద్రవ్య సహకారానికి సంబంధించిన కృషి కొనసాగుతూనే ఉంది. మార్చి 1979లో ఐరోపా'ద్రవ్యపద్ధతిని' ఏర్పాటు చేసారు. మొదట్లో రెండు సంవత్సరాల కాలానికని దీనిని ఏర్పాటు చేసి, 1981లో సమగ్రమైన ఏర్పాటు చేయదలిచారు. ప్రధానమైన ఐరోపాదేశాల కరెన్సీలన్నింటినీ కలిపి 'యూరోపియన్ కరెన్సీ యూనిట్'ను ఏర్పాటు చేశారు. ఐరోపా ద్రవ్య విధానం యొక్క ముఖ్య లక్ష్యం తమ సభ్యదేశాల మధ్య అంతర్గతంగా మారకపు రేట్ల కదలికలను వీలయినంతమేర తగ్గించడం. సభ్యదేశాలు తమ కరెన్సీలను కేంద్ర రేట్లనుండి 2.25 శాతం కంటే ఎక్కువ పెరగటానికి గాని, తగ్గటానికిగాని అనుమతించమని సమ్మతించారు. ఈ విధంగా ఐరోపా ద్రవ్యవిధానం మారకపు రేట్లలోని ఒడిదుడుకులను అరికట్టాలని ప్రయత్నించింది. అంతర్జాతీయ రిజర్వ్ నిధిగా యూరోపియన్ కరెన్సీ యూనిట్‌ను ఏర్పటు చేయాలని, అదే విధంగా ఐరోపా ద్రవ్య నిధిని ఏర్పాటు చేసి అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాలలో ఐరోపా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించాలని నిర్ణయించారు.

ఇంకోవైపు ఆయిల్ సంక్షోభం, మరియు ఆయిల్ ధరలు విపరీతంగా పెరగటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన :ఒడిదుడుకులకు లోనయింది. ఆయిల్ ధరలు విపరీతంగా పెరగటంతో చాలా దేశాలు తమ చెల్లింపుల శేషంలో తీవ్రమైన లోటుని ఎదుర్కొనవలసి వచ్చింది. ఆయిల్ సంక్షోభం కారణంగా ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితులను శాస్త్రీయమైన పద్ధతిలో అంతర్జాతీయ చర్యల ద్వారా అరికట్టడం జరగలేదు. అందువల్ల అంతర్జాతీయంగా పరిష్కారం లభించనందువల్ల ఏ దేశానికాదేశమే తనకు తగిన రీతిలో సమస్యలను పరిష్కరించుకోవాల్సి వచ్చింది. దానితో చాలా దేశాలు తమ కరెన్సీని మూల్యహీనీకరణకు పాల్పడ్డాయి. ఫలితంగా మాంద్యమేర్పడింది. అయినప్పటికీ మారకపు రేటుని పర్యవేక్షించవలసిన అవసరాన్ని అన్ని దేశాలు గుర్తించాయి.

అయితే యిబ్బందులు లేనటువంటి మారకం చాలా కష్టం. అందువలన అనేక రకాలయిన సహకారం మరియు నిర్వహణ పద్ధతులలో పరిష్కరించగలిగే రీతిలో మారకపు రేట్లు ఉండేలా ఏర్పాటు చేసుకోవటం జరిగింది. కేంద్రబాంకులు మారకపు విలువను సాధారణ స్థాయిలో ఉంచేందుకు వీలుగా ఒడిదుడుకులను అరికట్టటానికి ప్రయత్నిస్తాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి కూడా ఈ మేరకు తన వ్యవస్థను సంస్కరించుకున్నది. కొత్త పద్ధతిలో డాలర్‌కు మునుపున్న ప్రాధాన్యత తగ్గింది. అస్థిర మారకపు రేట్లే సర్దుబాట్లుకు సరయిన

భావించటం జరిగింది. ఈ రకంగా అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితిని సరిదిద్దడానికి మెరుగయిన చర్యలనేకం చేపట్టబడ్డాయి.

## 24.8 సారాంశం / ముగింపు

ఇప్పటి వరకు మనం 1930 వరకు వివిధ దేశాలలో స్వర్ణప్రమాణం అమలు గురించి తెలుసుకున్నాం. స్వర్ణ ప్రమాణాన్ని వదిలి వేసిన తర్వాత అంతర్జాతీయ వ్యాపారంలో పెద్ద వెలితి ఏర్పడింది. ఈ లోటుని పూడ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధిని ఏర్పాటు చేశారు. 1967లో అంతర్జాతీయ ద్రవ్యత్వం కోసం ఏర్పాటయిన ప్రత్యేక డ్రాయింగ్ హక్కులనేవి అంతర్జాతీయ ద్రవ్య విధానంలో గొప్ప మలుపు అని చెప్పవచ్చు. డాలర్ సంక్షోభం మరియు యితర మారకపు సమస్యల మూలంగా అంతర్జాతీయంగా శాశ్వత ద్రవ్య పద్ధతికి ఏర్పాటు చేయ సంకల్పించారు. 1978 జనవరి 8వ తేదీన నూతన ద్రవ్య పద్ధతిని ఏర్పాటు చేయటంలో ఈ కృషి ఫలించిందని చెప్పవచ్చు. ఐరోపా ద్రవ్య విధానాన్ని కూడా ఈ యూనిట్‌లో చర్చించటం జరిగింది.

**రచన : డా॥ ఎన్. విజయ్**

**అనువాదం : ఎన్. సత్యనారాయణ**

## 24.9 సంప్రదింపు గ్రంథాలు

1. B.O. Soderstein , : International Economics
2. David Young : International Economics
3. Enke & Salora : International Economics

BRAOU

## 24.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.**

1. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏర్పాటును, లక్ష్యాలను అది పనిచేసే తీరుని తెలియచేయండి?
2. యూరోపియన్ ద్రవ్య పద్ధతిని వివరించండి?

**II. ఈ క్రింది వాటిని 15 పంక్తులలో సమాధానం వ్రాయండి.**

1. స్వర్ణ ప్రమాణం అంటే ఏమిటి? దానిని ఎందుకు విడనాడారు?
2. డాలర్ సంక్షోభం అంటే ఏమిటి?
3. జమైకా ఒప్పందం అంటే ఏమిటి? 1976లో ప్రవేశపెట్టిన నూతన ద్రవ్య విధానం యొక్క ముఖ్య లక్షణాలు ఏమిటి?

●●●

# భాగం – 25 : భారతదేశపు విదేశీ వ్యాపారం – చెల్లింపులు

విషయ క్రమం


25.0 ఉద్దేశాలు / లక్ష్యాలు
25.1 పరిచయం
25.2 భారతదేశ వ్యాపార చెల్లింపుల పరిస్థితి
25.3 వ్యాపార కలయిక
25.4 వ్యాపార మార్గం
25.5 భారతదేశపు విదేశీ వ్యాపార చెల్లింపులు
25.6 సారాంశం / ముగింపు
25.7 సంప్రదింపు గ్రంథాలు
25.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 25.0 ఉద్దేశాలు / లక్ష్యాలు

ఈ భాగంలో భారతదేశ విదేశీ వ్యాపారం, ఎగుమతులు, దిగుమతులలో యిటీవలి ధోరణులు, చెల్లింపుల శేషము మొదలయిన అంశాలను చర్చించడం జరిగింది. ఈ భాగం చదివిన తరువాత మీరు

- భారతదేశ విదేశీ వ్యాపార పరిస్థితి
- ఎగుమతులు, దిగుమతులలో ఇటీవలి ధోరణులు
- వ్యాపార మార్గం మరియు
- భారతదేశపు చెల్లింపుల శేషాన్ని వివరించగలుగుతారు.

## 25.1 పరిచయం

ప్రపంచ దేశాలతో భారతదేశపు విదేశీ వ్యాపార సంబంధాల విషయంలో గత నలభై అయిదు సంవత్సరాలలో గణనీయమైన మార్పులు సంభవించాయి. ఈ రకమైన మార్పులకు రెండు ప్రధానకారణాలు పేర్కొనవచ్చు. మొదటిది మారుతున్న ఆర్థిక పరిస్థితులలో తప్పనిసరిగా విధానాలు మార్పు చేసుకోవాల్సి వచ్చింది. రెండోది రాజకీయ సంబంధమైన మార్పులు దేశంలోను, విదేశాలతో మనకు ఉండే రాజకీయ సంబంధాలు బట్టి మార్పులు అనివార్యమవుతున్నాయి. ఈ భాగంలో భారతదేశపు విదేశీ వ్యాపారం, విదేశీ వ్యాపార నిర్మాణం, వ్యాపార మార్గం మరియు వ్యాపార విలువను అధ్యయనం చేయటం జరుగుతుంది.

## 25.2 భారతదేశపు విదేశీ వ్యాపార పరిస్థితి

భారతదేశపు వ్యాపార పరిస్థితి ప్రణాళికా కాలంలో అననుకూలంగా ఉందనే విషయం మనకు పట్టిక 1 ద్వారా స్పష్టమవుతున్నది. ఒక్క 1972-73 మరియు 1976-77 సంవత్సరాలను తప్పించి మిగిలిన అన్ని సంవత్సరాలలోను వ్యాపారంలో లోటు ఏర్పడింది. కాని 1972-73 లో రూ.104 కోట్లు, 1976-77లో రూ.69 కోట్లు మిగులు కనిపించింది. మరీ ఆందోళన కలిగించే విషయమేమిటంటే 1980 దశాబ్దంలో ఈ

లోటు అనేది ఊహకందని విషయంగా పెరగటమే కాకుండా కనుచూపు మేరల్లో తగ్గేటటువంటి ఆశ కూడా ఏ మాత్రం కన్పించడం లేదు. 1979-80లో ఒపెక్ దేశాలు రెండోసారి ఆయిల్ ధరలు పెంచటంతో పరిస్థితి మరీ అధ్వాన్నముగా తయారయింది. 1979-80లో ఆయిల్ ధరలను బారెల్‌కు 13 డాలర్లనుండి 35 డాలర్లకు పెంచడంతో 1979-80లో వ్యాపారపు లోటు రూ. 2725 కోట్లకు పెరిగింది. అదే 1980-81 నాటికి రూ.5383 కోట్లకు పెరిగింది. 1978-779 లో యిది కేవలం రూ.1085 కోట్లు మాత్రమే ఉంది. పట్టికను పరిశీలిస్తే 1985-86లో లోటు రికార్డు స్థాయికి అంటే రూ.8763 కోట్లుకు పెరిగినట్లు స్పష్టమవుతున్నది. 1989-90లో యిది 7731 కోట్ల రూపాయలకు చేరుకున్నది.

### 25.2.1 దిగుమతుల పరిస్థితి

మన వ్యాపారంలో కొట్టవచ్చినట్లు కన్పించే అంశం ఏమిటంటే దాని విలువలో ఎంతో పెరుగుదల కనిపించటం. 1869లో సూయజ్ కాలువ తెరవబడటంతో భారతదేశ విదేశీ వ్యాపారంలో ఆదునిక యుగం ఆరంభమైనదని చెప్పవచ్చు. అయితే ఆ రోజుల్లో కేవలం 90 కోట్ల రూపాయల విలువైన వస్తువులే ఎగుమతికాగా 1928-29 నాటికి అది 604 కోట్లకు 1990-91 నాటికి 32,527 రూపాయలకు చేరుకున్నది. ఈ రకమైన పెరుగుదలకు ఎగుమతులు, దిగుమతులు రెండింటిలోను పెరుగుదల ఉండటమే కారణం. కాని దిగుమతుల పరిమాణం బాగా పెరిగిపోతుండటంతో వ్యాపారంలో భారీ ఎత్తున లోటు ఏర్పడటానికి అది కారణమైంది. దిగుమతులు ఈ రకంగా పెరగటానికి అనేక కారణాలున్నాయి. దీనిలో ప్రధానమైనది అభివృద్ధికవసరమైన మూలధన వస్తువులను, వాటిని నిర్వహించే వస్తువులను భారీ ఎత్తున దిగుమతి చేసుకోవటం. దీనికి గల ముఖ్యకారణం రెండో పంచవర్ష ప్రణాళికలో భారీ వ్యూహాన్ని అనుసరించి భారీ ఎత్తున భారీ పరిశ్రమలను స్థాపించాలని నిర్ణయించుకోవటమే. దీనికి తోడు అడపాదడపా ఏర్పడే కరువుకాటకాలు పరిస్థితుల మూలంగా ఆహారధాన్యాల కొరత ఏర్పడటం దరిమిలా పెద్ద మొత్తాల్లో ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. 1973-74 నుండి దిగుమతి వస్తువుల ధరలు ముఖ్యంగా పెట్రోలియం, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. 1949, 1966, 1991లో ప్రభుత్వం చేపట్టిన మూల్యహీనీకరణ చర్యల వల్ల దిగుమతుల విలువ రూపాయలలో బాగా పెరిగిపోయింది.

### 25.2.2 ఎగుమతుల స్థితి – ఎగుమతులు పెరిగిపోవటానికి కారణాలు

మన ఎగుమతుల విలువ కూడా పెరుగుతున్నది. కాకపోతే ఈ పెరుగుదల అనేది చాలా స్వల్పం. 1950-51 నుండి ఈ పెరుగుదల 29 రెట్లు పెరిగింది. పెరుగుదల చాలా తక్కువగా ఉంది. పైగా దిగుమతులతో పోల్చినపుడు ఇది చాలా స్వల్పమని చెప్పవచ్చు. మన ఎగుమతులు చాలా తక్కువగా పెరగటానికి అనేక కారణాలున్నాయి. ఈ కారణాల్లో చాలా భాగం విదేశాల్లోనే ముఖ్యంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారి దేశాలలో రూపొందాల్చుకున్నటువంటివి. విదేశాల్లో ఏర్పడిన మాంద్య పరిస్థితులు , రక్షణ నిబంధనలు మొదలైన ఆంక్షలు ఏర్పాటు చేసుకోవడంతో మన ఎగుమతులు తగ్గిపోయాయి. అవి తక్కువ ధరలతో, తక్కువ ధర వ్యాకోచంతో ఉన్న అనేక సాంప్రదాయక వస్తువుల విలువ ముఖ్యంగా మొదటి సంవత్సరాలలో చాలా తక్కువగానే ఉంచడం జరిగింది. ఈ రకమైన పరిస్థితికి అంతకు మునుపు వున్న ప్రభుత్వం యొక్క బలహీనమైన ఎగుమతి విధానం కూడా కారణమని చెప్పవచ్చు. ఇటీవలి కాలంలో ఎగుమతుల విలువలో కన్పిస్తున్న స్వల్పమైన పెరుగుదల ఆర్థిక వ్యవస్థలోని వైవిధ్యాన్ని సూచిస్తున్నది. ఫలితంగా సాంప్రదాయేతర వస్తువులయిన ఇంజనీరింగ్ వస్తువుల లాంటివి అనే దేశాలకు విపరీతంగా ఎగుమతి అవుతున్నాయి. ఇటీవలి కాలంలో ఎగుమతులు గణనీయంగా పెరగటానికి గల కారణం యిటువంటి వస్తువుల ఎగుమతులు పెరగటమే. ఇంకో ముఖ్య కారణమేమిటంటే ప్రభుత్వం చొరవతో అనేక దేశాలతో ముఖ్యంగా సామ్యవాద దేశాలతో వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడం మరియు ఎగుమతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టడంతో ఎగుమతులు బాగా పెరిగాయి.

B R A O U

### 25.2.3 మొత్తం పరిస్థితి – సమీక్ష

1950-51 నుండి 1990-91 నాటికి విదేశీ వ్యాపారం (ఎగుమతులు, దిగుమతుల విలువ కలుపుకుని) 61 రెట్లు పెరిగింది. అయితే ఈ పెరుగుదల అనేది ఏ యేటి కాయేడు మారుతూ ఉన్నది. మొత్తం మీద పరిశీలిస్తే తొలి సంవత్సరాలలో పెరుగుదల అనేది స్వల్పంగాను, చివరి సంవత్సరాలలో చాలా ఎక్కువగాను ఉన్నది.. వ్యాపార విలువ మొత్తంలో ఎంతో పెరుగుదల కన్పిస్తున్నప్పటికి మొత్తంమీద విదేశీ వ్యాపారపు పరిస్థితి ఆశాజనకంగా లేదనే చెప్పాలి. మొదటిది : పెరుగుదలకు కారణమేమిటంటే దిగుమతులు విపరీతంగా పెరిగాయి. ఫలితంగా వ్యాపారంలో లోటు ఏర్పడింది. రెండవది: నాలుగు దశాబ్దాలు గడిచినా మనం సాధించిన పెరుగుదల చాలా స్వల్పమని చెప్పవచ్చు. ఎందుకంటే ఇంత పెద్ద దేశం ప్రపంచ వ్యాపారంలో అతి కొద్ది శాతాన్ని కలిగి ఉన్నది. మూడవది: పెరుగుదలలో చాలా భాగం కేవలం ద్రవ్య విలువలోనే కనిపిస్తున్నది. ఎందుకంటే ఈ కాలంలో ధరలు విపరీతంగా పెరిగాయి. నాలుగవది: మొత్తం పెరుగుదలలో దిగుమతుల విలువ హెచ్చుగా ఉంది. ఎగుమతుల విలువలో కూడా పెరుగుదల ఉన్నప్పటికి అది చాలా ఒడిదుడుకులకు లోనవుతున్నది. ఐదవది: ప్రపంచంపు ఎగుమతులలో నున్న వాటాని పరిశీలించినట్లయితే మన వాటా అతి స్వల్పమని చెప్పవచ్చు. సంవత్సరాల కొద్దీ ఈ వాటా పడిపోతున్నది. ప్రస్తుతం అది కేవలం 0.5 శాతం మాత్రమే ఉంది. 80వ దశాబ్దంలో ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలు భారతదేశం కంటే ఎంతో మంచి స్థితిలో ఉన్నాయి. చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, బరుండి, మారుటానియా, మాలి, ఈజిప్టు, థాయిలాండ్, కొలంబియా, మలేసియా, మెక్సికో, టర్కి, మొదలైన దేశాల పరిస్థితి మనకంటే ఎంతో మెరుగ్గా ఉంది. ఆరవది: విదేశీ మారకం కొరత. ఎగుమతుల పెరుగుదల లేకపోవడం, దిగుమతులకు చెల్లించలేని స్థితిలో ఆర్థిక వ్యవస్థ ఉండటం, ఏడవది: 1950-51 నుండి వ్యాపారంలో ఆకస్మికంగాను, హఠాత్తుగాను అనుకూలంగా మారుతున్న వర్తక నిబంధనలు.

పైన పేర్కొన్న అంశాల బట్టి వ్యాపార విలువ పెరగటానికి గల కారణాలేమిటో మనకు స్పష్టంగా తెలుస్తున్నాయి. భారీ ఎత్తున చేసుకున్న దిగుమతులు ఆర్థికాభివృద్ధికి సహాయపడినప్పటికి ఎగుమతులు ఆ స్థాయిలో లేకపోవడంతో వ్యాపార చెల్లింపుల శేషంలో భారీ లోటు ఏర్పడింది. వర్తక నిబంధనల ఫలితంగా ఈ విలువలు కూడా అనుకోకుండాను, ఆకస్మికంగాను తీవ్రమైన ఒడిదుడుకులకు లోనయి ప్రతికూలశేషాన్ని ఏర్పరుస్తున్నాయి. మొత్తం మీద పరిస్థితి ఏమంతా ఆశాజనకంగా లేదని చెప్పవచ్చు.

## 25.3 వ్యాపార కలయిక

ఒక దేశ వ్యాపారంలో వ్యాపార కలయికకు అత్యంత ప్రాధాన్యత ఉంది. వ్యాపార కలయిక అంటే ఎగుమతులు, దిగుమతులు కలయిక అని చెప్పవచ్చు. ఒక దేశం యొక్క విదేశీ వ్యాపార కలయికను పరిశీలిస్తే ఆ దేశం యొక్క అభివృద్ధి రేటు మరియు సంస్థాగత మార్పులు ఎంత వేగంగా అమలు అవుతున్నాయో తెలుస్తుంది. ఉదాహరణకు, పారిశ్రామికీకరణ జరుగుతున్న దేశం పెద్ద ఎత్తున ఉత్పాదక వస్తువులను దిగుమతి చేసుకుంటుంది. పారిశ్రామికేతర వస్తువులను ఉత్పాదక వస్తువులను దిగుమతి చేసుకుంటుంది. పారిశ్రామికేతర వస్తువులను ఎగుమతి చేస్తుంది. అదే పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాలు ముడి పదార్థాలను మరియు తులనాత్మకంగా తమకు ప్రయోజనం లేనటువంటి వస్తువులను దిగుమతి చేసుకుంటాయి. మరియు భారీ ఎత్తున పారిశ్రామిక ఉత్పత్తులను దిగుమతి చేస్తాయి. దీనిని బట్టి ముందు పేర్కొన్న దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలని, తరువాత పేర్కొన్న దేశాలను అభివృద్ధి చెందని దేశాలని చెప్పవచ్చు. ఒక దేశం తమ వ్యాపారపు తీరుని ఎంత వేగంగా మార్పులకు గురిచేస్తుందో ఆ వేగపు స్వభావాన్ని బట్టి ఆ దేశం యొక్క ఆర్థికాభివృద్ధి వేగాన్ని నిర్ణయించవచ్చని కొందరు ఆర్థిక వేత్తల అభిప్రాయం.

### 25.3.1 దిగుమతుల కలయిక



1947-48 నాటికి మనదేశపు ప్రధాన దిగుమతులను ప్రాధాన్య క్రమంలో యిలా చెప్పవచ్చు. అన్ని

రకాల యంత్రాలు ఆయిల్స్(వంటనూనెలు, ఖనిజ మరియు జంతుసంబంధమైనవి) ధాన్యం, పప్పు దినుసులు, పిండి, పత్తి, వాహనాలు (లోకోమోటివ్స్ మినహాయించి) పింగాణి, ఇనుపసామాన్లు పరికరాలు, రసాయనాలు, మందులు, అద్దకాలు, రంగులు, దారాలు, వస్త్రాలు, పేపర్ బోర్డ్, స్టేషనరీ, ఇనుము, ఉక్కు, తప్పించి యితర లోహాలు మొదలయినవి. వీటి దిగుమతుల మొత్తం మన దిగుమతులలో 70 శాతం పైగా ఉన్నాయి. 1951-52లో ప్రణాళికలను ప్రవేశపెట్టడం, 1956-57లో మొదలయిన ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో భారీ పారిశ్రామికీకరణకు పూనుకోవడంతో ఉత్పాదక వస్తువుల తయారీ పరిశ్రమలు, మౌలిక పరిశ్రమలని స్థాపించడంలో దిగుమతుల కలయికలో చాలా మార్పులు వచ్చాయి. పారిశ్రామికీకరణ వల్ల మూలధన సామాగ్రిని భారీ ఎత్తున దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. తర్వాత కొంతకాలానికి ఈ సామాగ్రి నిర్వహణకోసం విడిభాగాలు పరికరాలు, యంత్రాలు మొదలయినవి దిగుమతి చేసుకొని యంత్రాలను చక్కటి స్థితిలో నడిపించుకోవాల్సి వచ్చింది. 1960-61 నుండి మన దిగుమతుల తీరుని పట్టిక-2లో ఇవ్వటం జరిగింది.

ఈ పట్టికలో దేశం చేసుకున్న దిగుమతులను రెండు ప్రధాన భాగాలుగా విడదీయటం జరిగింది. (1) భారీ వస్తువులు(Bulk items), (2) భారీ వస్తువులు కానివి (Non-Bulk Items) భారీ వస్తువులను మళ్ళీ తిరిగి పిఓయల్ (అంటే పెట్రోలు, ఆయిల్, మరియు ల్యూబ్రికెంట్స్) నాన్ పిఓయల్ వస్తువులుగా విభజించడం జరిగింది. నాన్ పిఓయల్ వస్తువులలో వినియోగ వస్తువులు,రసాయన ఎరువులు, ఇనుము, ఉక్కు మొ||నవి ఉన్నాయి. భారీ వస్తువులు కానటువంటివి మూలధన వస్తువులు, ముత్యాలు విలువైన,మధ్యరకపు రాళ్ళుగా విభజించడం జరిగింది. మూలధన వస్తువులను తిరిగి ఎలక్ట్రికల్ కానటువంటివిగా విభజించడం జరిగింది.

పట్టిక - 2 ద్వారా 1960-61లో మన మొత్తం దిగుమతులు రూ1795 కోట్లు ఉన్నట్లు తెలుస్తుంది, దీంట్లో పెద్ద వాటా మూలధన వస్తువులదే (561 కోట్ల రూపాయలు లేదా 31.2 శాతం) దీనికింత ప్రాధాన్యత రావటానికి కారణం రెండో ప్రణాళికా కాలంలో భారీ ఎత్తున పారిశ్రామీకీకరణకు పూనుకోవటమే మొత్తం దిగుమతులలో ఇనుము-ఉక్కు వాటా రూ193 కోట్లు( అంటే 10.8 శాతం) ఉండగా పిఓయల్ వాటా 109 కోట్లు అంటే 6.1 శాతం ఉంది.

1970 - 71లో దిగుమతుల విలువ రూ 1634 కోట్లు ఉన్నది దీంట్లో మూలధన వస్తువుల విలువ 404 కోట్లు రూపాయలున్నది. వినియోగవస్తువుల దిగుమతులపై వ్యయం 326కోట్ల రూపాయలుంది. దీనికి గల ముఖ్యకారణం విపత్కాల నిల్వల (Buffer stock) క్రింద ఆహారధాన్యాలు నిల్వ చేయడం. ఆయిల్ ధరలు పెరిగినందువల్ల 1970 దశాబ్దం అంతా దిగుమతుల విలువ బాగా పెరుగుతూ వచ్చింది. 1973 మధ్య కాలంలో ఒపెక్ దేశాలు బారెల్ ధర 2.50 డాలర్లు ఉండగా 3 డాలర్లుకు పెంచారు. 1974 నాటికి 11.65 డాలర్లకు, 1978 నాటికి 13 డాలర్లకు, 1979 నాటికి 35 డాలర్లుకు చేరుకుంది. 1970లలో ఆయిల్ ధరలు విపరీతంగా పెరగటంతో దిగుమతుల ప్రాధాన్యక్రమం 1980-81 నాటికి మారిపోయింది. 1970-71లో మూలధన వస్తువులు, వినియోగ వస్తువులు, ఇనుము-ఉక్కు, పెట్రోలియం, ఆయిల్ మరియు ల్యూబ్రికెంట్స్ రసాయనిక ఎరువుల ప్రాధాన్యక్రమంలో ఉండగా 1980-81 నాటికి పిఓయల్ దిగుమతులు ప్రధాన స్థానంలోకి వచ్చాయి. తర్వాత స్థానంలో మూలధన వస్తువులు, వినియోగ వస్తువులు, ఇనుము, ఉక్కు, రసాయనిక ఎరువులు చేశారు.

80 వ దశాబ్దంలో ప్రభుత్వ దిగుమతి విధానంలో ముఖ్యమైన మార్పులెన్నో చోటు చేసుకున్నాయి. దాంతో 80వ దశాబ్దంలో దిగుమతి వ్యయాలు విపరీతంగా పెరిగాయి. 1980-81లో 12,549 కోట్లు రూపాయలున్న దిగుమతుల బిల్లు 1984-85 నాటికి 17,134 కోట్ల రూపాయలకు చేరింది. 1989-90 నాటి దిగుమతుల నిర్మాణంలో ప్రధానాంశాలు ఈ రకంగా ఉన్నాయి. మూలధన వస్తువుల విలువ రూ.8831 కోట్లు, (అంటే మొత్తం దిగుమతులలో 25 శాతం) పెట్రోలియం, ఆయిల్, ల్యూబ్రికెంట్స్ విలువ రూ 6274 కోట్లు (17.7 శాతం) ముత్యాలు, విలువైన మధ్యరకం రాళ్ళు మొదలైనవి. రూ 4242 కోట్లు (12 శాతం) ఇనుము, ఉక్కు, రూ.2019 కోట్లు (అంటే 5.7శాతం) రసాయనిక ఎరువులు రూ.1776 కోట్లు(అంటే 5 శాతం) ఉంది.

భారతదేశపు దిగుమతులలో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఎన్నో ముఖ్యమైన మార్పులు



BRAOU

సంభవించాయి. మూలధన వస్తువులు దిగుమతి చేసుకున్న వాటిలో మూలధన సాంద్రత కలిగినవి ఎక్కువ వున్నాయి. తర్వాత కాలంలో వీటితో చాలావరకు అంటే బై సికిళ్ళు, కుట్టుమిషన్లు, వస్త్ర పరిశ్రమ యంత్రాలు, అల్యూమినియం కాస్టిక్ సోడా న్యూస్ ప్రింట్ కాగితం మొదలయినవి మనదేశంలోనే స్థాపించడం జరిగింది. తర్వాత కాలంలో మనం దిగుమతుల మీద ఆధారపడటం చాలా వరకు తగ్గిపోయింది. వినియోగ వస్తువులను దేశంలోనే ఉత్పత్తి చేస్తూ దిగుమతులను పూర్తిగా తగ్గించి వేయటం జరిగింది.

### 25.3.2 ఎగుమతుల కలయిక

స్వాతంత్ర్యం పొందేనాటికి మనదేశంనుండి ఎగుమతి అవుతున్న ప్రధానమైన మూడు వస్తువులు జనపనార, తేయాకు మరియు వస్త్రాలు. ఈమూడూ కలిసి మనకి ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం సమకూర్చి పెట్టేవి. మొదటి పంచవర్ష ప్రణాళిక (1950-51) ఆరంభించే నాటికి ఈ ప్రాథమిక వస్తువుల ఎగుమతులు, మొత్తం ఎగుమతులలో 38.5 శాతం, 13.3 శాతం మరియు 8.3 శాతం ఉండి మొత్తమన్నీ కలిపి ఎగుమతులలో 60.1 శాతం వరకు ఉండేవి. అప్పటికి మన ఆర్థిక వ్యవస్థ పారిశ్రామికంగా వెనుకబడి ఉండటాన తయారయిన వస్తువుల శాతం అత్యల్పంగా ఉండేది. కాలం గడిచిన కొద్దీ మన దేశపు పారిశ్రామిక వ్యవస్థ వైవిధ్యంతో అభివృద్ధి చెందటంతో మొత్తం ఎగుమతులలో కొత్త వస్తువుల శాతం పెరగనారంభించింది. సంప్రదాయ, ప్రాథమిక వస్తువుల ద్వారా లభించే ఆదాయం బాగా తగ్గనారంభించింది. ఉదాహరణకు జనుము, తేయాకు, వస్త్రాల ఎగుమతుల మొత్తం, ప్రణాళికలు మొదలయిన పది సంవత్సరాల వరకు 47 నుండి 48 శాతం వరకు ఉండగా 1970-71 నాటికిది 31 శాతానికి 1989-90 నాటికి 9.7 శాతానికి పడిపోయింది. దీనికి భిన్నంగా 1960-61 లో కేవలం 2.1 శాతం ఉన్న ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు 1970-71 నాటికి 12.9 శాతానికి, 1989-90 నాటికి 11.9 శాతానికి చేరుకున్నాయి. ఎగుమతుల తీరులో కనిపిస్తున్న ఈ ధోరణి భారతీయ ఆర్థిక వ్యవస్థలో పెరుగుతున్న ఆర్థికవ్యవస్థలో పెరుగుతున్న పారిశ్రామికీకరణకు అద్దం పడుతుందని చెప్పవచ్చు.

గత కొద్ది సంవత్సరాలుగా సాంప్రదాయేతర వస్తువుల ఎగుమతుల్లో వైవిధ్యంతో పాటు పెరుగుదల కూడా బాగా ఉంది. ఇంజనీరింగ్ వస్తువులు, ఇనుము-ఉక్కు, ఇనుప ఖనిజము, రసాయనాలు, పంచదార మొదలైన వాటిల్లో గణనీయమైన పెరుగుదల ఉండగా మిగిలినవాటిల్లో సయితం చెప్పుకోతగినంత పెరుగుదల కన్పించింది. ఉదాహరణకు నూలు వస్త్రాలు, తోలు, తోలు వస్తువులు, జీడి పిక్కలు, పొగాకు, ఆయిల్ కేక్‌లు, కాఫీ, చేపలు, చేపల ఉత్పత్తి కూడా బాగా పెరిగింది. ఈ విషయాలన్నీ భారత ఆర్థిక వ్యవస్థ వైవిధ్యంతో అభివృద్ధి చెందటమే కాకుండా వివిధ రకాలయిన ఉత్పత్తులు అంతర్జాతీయ అవసరాలకు తగినట్లుగా అందుబాటులోకి రావటానికి తోడ్పడ్డాయి.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి భారతీయ ఎగుమతి వ్యాపారంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. చెప్పుకోదగినంత వైవిధ్యం కూడా సమకూరింది. ఎన్నో కొత్త మరియు సాంప్రదాయేతర వస్తువుల ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ వస్తువుల సంఖ్య నేడు 50కి చేరుకుంది. పైగా ఎగుమతులలో నానాటికి వీటి ప్రాధాన్యత ఎక్కువ అవటమేకాకుండా వీటి సంఖ్యకూడా యిబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నది.

## 25.4 వ్యాపార మార్గం

గ్రేట్ బ్రిటన్ యొక్క వలసగా భారతదేశము యొక్క వ్యాపారం ఎక్కువగా కామన్‌వెల్త్ దేశాలతో నిర్వహింపబడేది. మన ఎగుమతులలో దాదాపు 70 శాతం ఈ దేశాలకు పంపబడుతుండేది. మిగిలిన 30 శాతంలో 18 శాతం పశ్చిమ యూరోప్ దేశాలకు మిగిలిన 12 శాతం ప్రపంచంలో మిగిలిన దేశాలకు పంపబడేవి. దిగుమతుల విషయానికొచ్చినా 80 శాతం దిగుమతులు కామన్వెల్త్ దేశాలనుండే తెప్పించుకునే వాళ్ళం. యిక

మిగిలిన 20 శాతం పశ్చిమ యూరోప్ అమెరికా, జపాన్ దేశాల నుండి దిగుమతి అయ్యేవి. ఈ తీరు యిదే విధంగా స్వాతంత్ర్యం వచ్చాక కూడా కొన్ని సంవత్సరాలు వరకు కొనసాగింది. ఎందుకంటే అప్పటివరకు మనం యితర దేశాలతో వ్యాపార సంబంధాలను నెలకొల్పుకోలేదు. కాని తర్వాత కాలంలో రాజకీయంగా దౌత్య పరంగా అనేక దేశాలతో మన సంబంధాలను అభివృద్ధి చేసుకోవటంతో పరిస్థితి చాలా మెరుగయింది. 40 సంవత్సరాల ప్రణాళికా యుగం తర్వాత మన వ్యాపార సంబంధాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ముఖ్యంగా చెప్పుకోదగినదేమిటంటే రష్యా మొదలయిన సోషలిస్టు దేశాలలో మన వ్యాపార సంబంధాలు బాగా విస్తృతమవడమే కాకుండా ఇంగ్లాండు దాని మిత్ర దేశాల మీద ఆధాపడి చాలా వరకు తగ్గింది.

### 25.4.1 దిగుమతుల తీరు

1950-51లో మన దిగుమతులలో బ్రిటన్ వాటా 20.8 శాతం ఉండగా అమెరికా వాటా18.3 శాతం ఉండేది. కాని తర్వాత పది సంవత్సరాలలో చాలా మార్పు వచ్చింది. పశ్చిమ జర్మనీలో, కెనడా, రష్యా మొదలయిన దేశాలు మన వ్యాపారంలో నూతన భాగస్వాములయ్యాయి. దానితో బ్రిటన్, అమెరికాల పరిస్థితిలో మార్పు వచ్చింది. బ్రిటన్, అమెరికాల కంటే క్రింది స్థానంకి వెళ్ళి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఒకటి ఆరా సంవత్సరాలు మినహాయించి మన దిగుమతులలో అమెరికా తన స్థానాన్ని పదిలంగా కాపాడుకుంటూ వచ్చింది. మనదేశం అమెరికా నుండి భారీ పరిమాణాల్లో మూలధన వస్తువులు మాధ్యమిక ఉత్పత్తులను, ఆహార ధాన్యాలను (P.L. 480 ఒప్పందం క్రింద) దిగుమతి చేసుకుంటున్నది. జపాన్, పశ్చిమ జర్మనీ, రష్యా మొదలయిన దేశాలలో వ్యాపార సంబంధాలు విస్తరించడంలో 1989-90 నాటికి 8.4 శాతానికి పడిపోయాయి. మరొవైపు 1950-51లో 1.5 శాతం ఉన్న జపాన్ దిగుమతులు 1989-90 నాటికి 8 శాతానికి చేరుకున్నాయి.

మన వ్యాపార సంబంధాలు సోషలిస్టు దేశాలలో ముఖ్యంగా రష్యాతో అభివృద్ధి చెందటం వ్యాపార విస్తరణలో మరో ముఖ్యమైనమలుపు 1950-51లో రష్యా నుండి మన దిగుమతులు నామమాత్రంగా ఉండేవి. 1960-61 నాటికవి 16 కోట్ల రూపాయలు ఉంది. కాని తర్వాత కాలంలో బాగా పెరిగాయి. అంటే రష్యా నుండి మన దిగుమతులు 1960-61లో 1.4 శాతం ఉండగా 1970-71 నాటికవి 6.5 శాతానికి పెరిగాయి. 1980 నుండి 1984 మధ్య కాలంలో మనం చేసుకున్న దిగుమతులలో అమెరికా ప్రథమ స్థానంలో ఉండగా రష్యా రెండో స్థానంలో ఉంది. 1984-85 సంవత్సరంలో రష్యా ప్రధమ స్థానంలో నిలిచింది. తర్వాత కాలంలో పరిస్థితిలో కొంత మార్పువచ్చింది. 1989-90 నాటికి భారతదేశం దిగుమతుల ప్రాధాన్య క్రమం ఈ వరుసలో ఉంది. అమెరికా వాటా 12 శాతం, ఇంగ్లాండు వాటా 8.4 శాతం, జపాన్ వాటా 8 శాతం, పశ్చిమ జర్మనీ వాటా 7.8 శాతం, బెల్జియం వాటా 7.6 శాతం మరియు రష్యా వాటా 5.8 శాతం ఉన్నది.

ఇటీవల సంవత్సరాలలో ఒపెక్ దేశాలు (ఆయిల్ ఎగుమతి చేసే దేశాల సముదాయం) దిగుమతుల విషయంలో ప్రధమ ఆస్థానానికి వచ్చాయి. దీనిక గల ముఖ్యకారణం మనం క్రూడాయిల్ మరియు పెట్రోలియం ఉత్పత్తులను ఈ దేశాల నుండి ఎక్కువగా దిగుమతి చేసుకోవటం 1970-71లో మనదేశపు దిగుమతులలో ఒపెక్ వాటా 7.6 శాతం ఉండగా అది 1985-86 నాటికి 17.4 శాతానికి పెరిగింది. 1986-87 లో మాత్రం యిది 9.7 శాతానికి పడిపోయి1987-88 నాటికి 13.3 శాతానికి 1988 - 89 నాటికి 13.4 శాతానికి 1989-90 నాటికి 14.3 శాతానికి పెరిగింది.

### 25.4.2 ఎగుమతుల తీరు

ప్రణాళికా కాలంలో మన ఎగుమతుల తీరులో చెప్పుకోదగిన మార్పులనేకం జరిగాయి. 1950-51లో మనదేశంలో ప్రణాళికలను ఆరంభించేనాటికి మనదేశం నుండి ఇంగ్లాండ్‌కి 23.3 శాతం ఎగుమతులు ఉండేవి. కాని 1970-71 నాటికిది 11.1 శాతానికి 1989-90 నాటికికి 5.8 శాతానికి పడిపోయింది. 1950 నుండి 1960 వరకు మన ఎగుమతులను స్వీకరించే దేశాలలో అమెరికా రెండో స్థానంలో ఉండేది. 1950లో 19.3 శాతం 1960లో అది 16 శాతంలో ఉండేది. 1950-51 నుండి 1960-61 మధ్యకాలంలో మనం సంపాదించే



BRAOU

ఎగుమతుల విలువలో ఇంగ్లండ్‌నుండి 42.6 శాతం అమెరికా నుండి 43 శాతం ఉండేది. మిగిలిన పెట్టుబడిదారీ మరియు సామ్యవాద దేశాలు మనదేశం నుండి చాలా కొద్ది మొత్తంలో వస్తువులను దిగుమతి చేసుకునేవి. కాని 1960-61 తర్వాత సోషలిస్ట్ దేశాలతో మన వర్తకం బాగా పెరిగింది. ఉదాహరణకు 1950-51లో రష్యా కేవలం కోటి రూపాయలు విలువ చేసే వస్తువులను మనదేశంనుడి కొనుగోలు చేసింది. కాని 1970-71 నాటికది 210కోట్లు, 1985-86 నాటికి 2006 కోట్ల రూపాయలు ఖరీదు చేసే వస్తువులను కొనుగోలు చేసింది. అంతే గాదు 85-86 సంవత్సరంలో మన ఎగుమతులలో రష్యా ప్రథమ స్థానంలో నిల్చింది. తర్వాత కాలంలో అంటే 1986 నుండి 1990 వరకు ఈ స్థానాన్ని అమెరికా కైవసం చేసుకోగా రష్యా ద్వితీయ స్థానంలో నిలిచింది. 1989-90 నాటిక మన ఎగుమతులు విషయంలో వివిధ దేశాల వాటాలు ఈ రకంగా ఉన్నాయి. అమెరికా 16.2 శాతం, రష్యా 16.1 శాతం జపాన్ 9.8 శాతం, పశ్చిమ జర్మనీ 6.4 శాతం, బ్రిటన్ 5.8 శాతం, దేశాల సముదాయంగా పరిశీలించినపుడు 1989-90లో ఎక్కువభాగం అంటే 55.9 శాతం OECO(ఫ్రాన్స్, ప.జర్మనీ, అమెరికా, కెనడా) దేశాలకు ఎగుమతి చేయడం జరిగింది. తూర్పు యూరోపియన్ దేశాలు 19.3 శాతం మరియు అబివృద్ధి చెందుతున్న దేశాలకు 15.6 శాతం ఎగుమతులు చేయడం జరిగింది. మొత్తం మీద యిటీవల కాలంలో భారతదేశపు ఎగుమతుల్లో వైవిధ్యం సాధించడమే కాకుండా అనేక దేశాలకు ఎగుమతులు చేయడం జరిగింది. అయితే అత్యధిక వాటాలు మాత్రం కొన్ని దేశాలలోనే క్రేంధీకరించబడి ఉన్నదనే విషయాన్ని మనం మరువకూడదు.

భారతదేశపు విదేశీ వ్యాపారం విలువలోను, పరిమాణంలో (ఎగుమతులు, దిగుమతులు రెండింటిలోను) గణనీయమైన పెరుగుదల ఉన్నప్పటికి మన విదేశీ వ్యాపారపు పరిస్థితి అంతా సవ్యంగా ఉందని భావించడానికి వీలు లేదు. గత కొన్ని సంవత్సరాలుగా మన విదేశీ వ్యాపారంలో అననుకూలతలు పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాపారంలో మన వాటా తగ్గుతూ వస్తున్నది. వ్యాపార లోటు బాగా పెరుగుతున్నది. తరచుగా వ్యాపారంలో ప్రతికూల శేషాలు ఏర్పడుతున్నాయనే విషయాన్ని గమనించాలి.

## 25.5 భారతదేశపు చెల్లింపుల శేషం

ప్రణాళికల పూర్వ స్థితిః భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి మనకు రూ.1733 కోట్ల మేర స్టెర్లింగ్ నిల్వలు ఉన్నాయి. రెండో ప్రపంచ యుద్ధకాలంలో ఇంగ్లాండ్ యుద్ధ అవసరాలకు భారతదేశంనుడి వస్తువులను అధిక మొత్తాలలో కొనుగోలు చేసింది. అందువలన మనకంత మిగులు కనిపించింది. ఆ నాటికి మనవిదేశీ మారకపు నిల్వల పరిస్థితి సంతృప్తికరంగా ఉంది కాని ప్రణాళికలు మొదలయినప్పటినుండి భారతదేశం తనచెల్లింపుల శేషంలో లోటు సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది. ఈ లోటు అనేది ఏ ప్రణాళికకు ఆ ప్రణాళికకు పెరుగుతూ వచ్చింది. ప్రణాళికా ప్రయత్నాలతో సహా ఈ లోటు పెరగటానికి అనేక కారణాలున్నాయి

1948-49 నుండి 1951 వరకు మధ్య గల మూడు సంవత్సర కాలాన్ని పరిశీలించినట్లయితే కరెంట్ అకౌంట్‌లో మొత్తం లోటు రూ.260 కోట్లు తేలింది. అయితే అదే కాలంలో మూలధన అకౌంట్‌లో రూ 324 కోట్లు ఉన్నాయి. దేశంలో కావల్సినన్ని విదేశీమారకపు నిల్వలు ఉండటంతో ఏ మాత్రము కష్టం లేకుండా చెల్లింపు సమస్యలను పరిష్కరించుకున్నది.

మొదటి ప్రణాళిక చివరికి చెల్లింపుల శేషంలో 318 కోట్ల రూపాయల లోటు ఏర్పడింది. విదేశీ ఆర్థిక సహాయం లభించడం వలన విదేశీ మారకపు నిల్వనుండి కొంత ద్రవ్యాన్ని వాడి ప్రభుత్వం చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించింది. కాని మహలనోబిస్ రూపకల్పనతో ఆరంభించిన రెండో ప్రణాళికలో భారీ ఎత్తున పారిశ్రామికీకరణను చేపట్టడంతో రెండో ప్రణాళికలో మొదటి ప్రణాళికలోని లోటు కంటే పది రెట్లు అధికంగా లోటు ఏర్పడింది. ఇక మూడు, నాలుగు, ఐదవ పంచవర్ష ప్రణాళికలలోని లోటు రెండో ప్రణాళికలోని లోటు

కంటే రెండు మూడు రెట్లు అధికంగా ఉంది. కాని ఆరు, ఏడు ప్రణాళికల్లో చాలా వేగంగా భారీ ఎత్తున లోటు ఏర్పడింది.

**చెల్లింపుల శేషం ( వార్షిక సగటు లోటు)**

| మొదటి ప్రణాళిక | రెండవ ప్రణాళిక | మూడో ప్రణాళిక | వార్షిక ప్రణాళిక | నాల్గవ ప్రణాళిక | ఐదవ ప్రణాళిక | ఆరవ ప్రణాళిక | ఏడో ప్రణాళిక |
|---|---|---|---|---|---|---|---|
| 32.5 | 344.7 | 615.0 | 1037.4 | 792.0 | 834.9 | 3062.0 | 3488.5 |

ఆధారం: భారత ప్రభుత్వ ఆర్థిక సర్వే ( వివిధ సంవత్సరాలు)

**మొదటి పంచవర్ష ప్రణాళిక :**

మొదటి ప్రణాళికలో ఎగుమతి, దిగుమతులు రెండూ పెరిగాయి. మొత్తం మీద ఈ ప్రణాళికలో వ్యాపారంలో లోటు రూ.541.9 కోట్లు ఉన్నప్పటికీ అదృశ్య అంశాల అకౌంట్‌లో రూ.500.6 కోట్ల మిగులు ఉండటాన చెల్లింపుల పరిస్థితి సంతృప్తికరంగానే ఉంది. కరెంట్ అకౌంట్‌లో లోటు కేవలం రూ.42.3 కోట్లు మాత్రమే ఉంది. విదేశీ మారకం 13.6 కోట్లకు లభించగా విదేశీ మారకపు నిల్వల్లో 127 కోట్ల వరకు వాడటం జరిగింది.

**రెండో పంచవర్ష ప్రణాళిక :**

ఈ కాలంమంతా ఎగుమతులు స్థిరంగా ఉండి, దిగుమతుల విలువ ఎగుమతుల విలువకంటే రెట్టింపు అయింది. ఫలితంగా వ్యాపార చెల్లింపుల శేషంలో తీవ్రమైన లోటు అంటే రూ. 2261.3 కోట్లు లోటు ఏర్పడింది. ఆశాజనకమైన విషయమేమిటంటే అదృశ్య అంశాల ఖాతాలో ఆదాయం మొదటి ప్రణాళికలో లాగే ఉండిపోయింది. మొత్తంమీద కరెంట్ అకౌంట్ లోని లోటుని రూ.1646 కోట్లకు తగ్గించటం జరిగింది. విదేశీ మూలధనం రూ.910.2 కోట్ల వరకు ఆర్జించటం జరిగింది. విదేశీ మా రక ద్రవ్య నిల్వల్లో రూ.598.8 కోట్లు వాడుకోవటం జరిగింది. ఈ ప్రణాళికలో చెల్లింపుల శేషంలో భారీ లోటు ఏర్పడటానికి గల ముఖ్య కారణం ఈ ప్రణాళికలో అనుసరించిన అభివృద్ధి వ్యూహం మూలంగా మూలధన సామాగ్రిని, యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది.

**మూడో పంచవర్ష ప్రణాళిక :**

ఈ ప్రణాళికా కాలంలో చెల్లింపుల శేషంలో లోటు (కరెంట్ అకౌంట్, మూలధన అకౌంట్) సంవత్సరానికి సగటున రూ.165 కోట్లు ఉంది. ఈ లోటులో చాలా భాగం విదేశీ సహాయం ద్వారా పూడ్చటం జరిగింది. సంవత్సరానికి సగటున రూ.535.7 కోట్ల రుణాలు లభించగా సగటున సంవత్సరానికి రూ.29.3 కోట్లు గ్రాంట్ల రూపంలో లభించాయి. ఐ.యం.ఎఫ్ నుండి సగటున సంవత్సరానికి రూ.48.8 కోట్లు తీసుకోవడం జరిగింది. ఈ ప్రణాళికలో సంవత్సరానికి సగటున రూ.1.2 కోట్ల విదేశీ మారకపు నిల్వలు తగ్గిపోయాయి.

**వార్షిక ప్రణాళికలు :**

1966 నుండి 1969 మధ్య గల వార్షిక ప్రణాళిక కాలంలో మొత్తంలోటు రూ.3090.9 కోట్లు ఉన్నది. ఇది మొత్తం విదేశీ సహాయం ద్వారా పూడ్చటం జరిగింది.

**నాల్గో ప్రణాళిక :**

ఈ ప్రణాళికలో మొత్తం లోటు రూ.3964.4 కోట్లు ఉన్నది.

### ఐదవ ప్రణాళిక :

1973-74లో 2729.3 కోట్ల రూపాయలున్న భారతదేశపు దిగుమతులు 1974-75లో రూ 4156.9 కోట్లకు చేరుకున్నాయి. దీనికి గల ముఖ్యకారణం ఆయిల్ ధరలు విపరీతంగా పెరగటమే. 1973 మధ్యలో 2.50 లేక 3 డాలర్లున్న బ్యారెల్ ధర 1974 మొదటి భాగానికి 11.65 డాలర్లకు పెరిగింది. అంటే నాలుగు రెట్లు పెరిగింది. అప్పటికి అదృశ్యాంశాల ఖాతాలో 216.6 కోట్ల రూపాయల ఆదాయం ఉంది. 1974-75లో దేశంలో రికార్డు స్థాయిలో అంటే రూ.977.2 కోట్లు వ్యాపార చెల్లింపుల శేషంలో లోటు ఏర్పడింది. ఇదే కాలంలో కరెంట్ అకౌంట్ ఖాతాలో లోటు కూడా 760.6 కోట్లు ఉంది. ఐదవ ప్రణాళిక మొత్తాన్ని తీసుకుంటే కరెంట్ అకౌంట్ ఖాతాలో రూ.1403.7 కోట్లు మిగులు ఉన్నది. కరెంట్ అకౌంట్ మూలధన అకౌంట్ రెండింటిని కలిపినట్లయితే, చెల్లింపుల శేషంలో మొత్తం లోటు రూ.3010.4 కోట్లు ఉన్నది. ఇది మొత్తం విదేశీ సహాయంతో అంటే రుణాలు, గ్రాంట్లు, ఐ.యం.యఫ్ నిధులు, విదేశీ వనరులతో పూడ్చడం జరిగింది.

### ఆరో ప్రణాళిక :

ఈ ప్రణాళిక మొదటి నాలుగేండ్ల కాలంలో ప్రతి ఏటా వ్యాపారపు లోటు రూ.6000 కోట్లు ఉన్నది. కాని చివరి సంవత్సరంలో (1984-85) అది రూ.6721.2 కోట్లకు చేరుకున్నది. అనుకోకుండా ఆయిల్ నిక్షేపాలు వెలికితీతలో సఫలీకృతమవటంతో ఆయిల్ మీద ఖర్చుని కొంత తగ్గించగలిగాము. మన మొత్తం దిగుమతుల విలువలో 1980-81లో 42 శాతం ఉన్న పెట్రోలియం దిగుమతి వ్యయం 1984-85 నాటికి 32 శాతానికి తగ్గిపోయింది. దిగుమతుల విధానాన్ని సరళీకృతం చేయటంలో ఆయిల్‌కాని యితర వస్తువుల దిగుమతులు మాత్రం బాగా పెరిగాయి. ఎగుమతుల పెరుగుదల మాత్రం తక్కువగా ఉంది.

### ఏడో ప్రణాళిక :

ఈ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో సగటున వ్యాపారం లోటు రూ.9000 కోట్లు పైన ఉంది. నాలుగో సంవత్సరంలో అంటే 1988-89లో లోటు రూ 13566 కోట్లకు చేరుకున్నది. స్థూల జాతీయోత్పత్తిలో కరెంట్ అకౌంట్ ఖాతాలోని లోటు నిష్పత్తి యిటీవల కాలంలో బాగా పెరిగిపోయింది. ఈ విషయం మనకు ముఖ్యమైన రెండు నిష్పత్తుల ద్వారా వెల్లడవుతుంది. అదృశ్య అంశాల వ్యాపార లోటులో నికర ఆదాయం మరియు వ్యాపారపు లోటు స్థూల జాతీయోత్పత్తిలో ఆరో ప్రణాళిక కాలంలో 3.4 శాతం ఉండగా 1985-86లో అది 3.7 శాతం మరియు 1986-87లో 3.2 శాతం ఉంది.

అదృశ్య అంశాలనుండి నికర ఆదాయంలో కూడా బాగా తగ్గుదల ఉంది. ఇది ఆవ ప్రణాళికా కాలంలో స్థూలజాతీయోత్పత్తిలో 2.1 శాతం ఉండగా 1985-86లో అది 1.4 శాతానికి 1986-87 నాటికి 1.2 శాతానికి పడిపోయింది. ఆరో ప్రణాళికలో అదృశ్యాంశాల ద్వారా సగటున 60 శాతం వ్యాపారం లోటుని పూడ్చగా, 1985-86 నుండి 1988-89 మధ్య కాలంలో కేవలం 32 శాతం మాత్రమే సమకూర్చగలిగింది. ఫలితంగా కరెంట్ అకౌంట్ ఖాతాలోని లోటు 6వ ప్రణాళికలో స్థూల జాతీయోత్పత్తిలో సగటున 1.3 శాతం నుండి 1985-86 నాటికి 2.3 శాతానికి, 1987-88 నాటికి 2 శాతానికి చేరుకుంది. ఇది ఏడో ప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యం అంటే స్థూల జాతీయోత్పత్తిలో సగటున 1.6 శాతం కంటే ఎక్కువగా ఉంది.

మన చెల్లింపుల శేషంలో లోటు నానాటికి పెరిగిపోతూ తీవ్ర సమస్యగా తయారవుతున్నది. పైగా మన దిగుమతులు, ఎగుమతుల విలువను మించి ఉండటంతో లోటు బాగా పెరుగుతుంది. విదేశాలలో ఉండే ప్రైవేటు వ్యక్తుల నుండి లభించే ఆదాయాలు తగ్గిపోతున్నాయి. మనకి లభించే రాయితీతో కూడిన సహాయాలు కూడా తగ్గిపోతున్నాయి. మనకి లభించే రాయితీతో కూడిన సహాయాలు కూడా తగ్గిపోయాయి. ఈ పరిస్థితి మన విదేశీ మారకపు నిల్వలపై తీవ్రమైన ఒత్తిడిని కలిగించడమే కాకుండా మన రుణ భారాన్ని యింకా పెంచుతున్నది. రానున్న కాలంలో కాలానుగుణంగా సరయిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోనట్లయితే పరిస్థితి ముందు ముందు మరీ విషమిస్తుంది.

## 25.6 సారాంశం / ముగింపు

క్లుప్తంగా చెప్పాలంటే భారతదేశపు విదేశీ వ్యాపారంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి అద్భుతమైన మార్పులు ముఖ్యంగా విలువలో, వ్యాపార కలయికలో, వ్యాపార మార్గంలో వచ్చాయి. ఇదే కాలంలో భారతదేశపు చెల్లింపుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా పరిణమించి భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన తలనొప్పిగా తయారయింది.

రచన : డా॥ ఎన్. విజయ

అనువాదం : ఎన్. సత్యనారాయణ

## 25.7 సంప్రదింపు గ్రంథాలు


1. Mishra & Puri : Indian Economy (Chapters 44 & 45)
2. Mischal P. Todarao : Economic development in the Third world (12 - 14) chapters)
3. J.S. Uppal : India's economic problems (19&20 chapters)
4. B.O. Doderstein : International Economics


## 25.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం వ్రాయండి.**

1. గత 15 సంవత్సరాలుగా భారత విదేశ వ్యాపారంలో గల ప్రధాన ధోరణులను వివరించండి? వ్యాపార చెల్లింపుల శేషంలో ఎల్లప్పుడూ లోటు ఏర్పడటానికి గల కారణాలేవి?
2. భారతీయ విదేశ వ్యాపారంలో ఎగుమతి, దిగుమతుల నిర్మాణాన్ని వివరించండి?
3. మన ఎగుమతుల, దిగుమతుల తీరుని వ్యాపార మార్గాన్ని వివరించండి?

**II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో సమాధానం వ్రాయండి?**

1. గత పది సంవత్సరాలలో భారతదేశపు విదేశీ చెలింపుల పరిస్థితి ఏమిటి?
2. భారతదేశపు ఎగుమతులలో పెరుగుదల స్వల్పంగా ఉండటానికి గల కారణాలేవి?

●●●

BRAOU

## పట్టిక – 1

## భారతదేశపు విదేశీ వ్యాపారం

| సంవత్సరం | దిగుమతులు కోట్ల రూ.లలో | ఎగుమతులు కోట్ల రూ.లలో | మొత్తం వ్యాపార విలువ కోట్ల రూ.లలో | | వికర విలువ |
|---|---|---|---|---|---|
| 1950-51 | 1025 | 947 | 1972 | (-) | 78 |
| 1960-61 | 1795 | 1040 | 2835 | (-) | 775 |
| 1965-66 | 2218 | 1269 | 3487 | (-) | (949) |
| 1970-71 | 1634 | 1535 | 3169 | (-) | (99) |
| 1972-73 | 1867 | 1971 | 3838 | (+) | (104) |
| 1975-76 | 5265 | 4043 | 9308 | (-) | (1,222) |
| 1976-77 | 5074 | 5143 | 10217 | (+) | (69) |
| 1980-81 | 12549 | 6711 | 19260 | - | (5838) |
| 1981-82 | 13608 | 7806 | 21414 | - | (5802) |
| 1982-83 | 14293 | 8803 | 23096 | - | (5490) |
| 1983-84 | 15831 | 9771 | 25602 | - | (6000) |
| 1984-85 | 17135 | 11,744 | 28879 | - | (5391) |
| 1985-86 | 19658 | 10,895 | 30553 | - | (8765) |
| 1986-87 | 20096 | 12,452 | 32548 | - | (7644) |
| 1987-88 | 22244 | 15,674 | 37918 | - | (6570) |
| 1988-89 | 28194 | 20,302 | 48496 | - | (7892) |
| 1989-90 | 35412 | 27,681 | 63093 | - | (7731) |

**NOTE:** 1989 - 90కి సంబంధించిన అంకెలు తాత్కాలికమైనవి.

**ఆధారాలు :** (1) *1950-51, కామర్స్ వార్షిక సంచిక పట్టిక 6.8 (XVII) P. VI*

(2) *1960-61 మరియు 1965-66 భారతప్రభుత్వ ఆర్థిక సర్వే 1974-75, పట్టిక 6.6 మరియు 6.7 P.P. 102-3.*

(3) *1970-71 నుండి 1976-77 భారతప్రభుత్వ ఆర్థిక సర్వే*

(4) *రిజర్వ్ బాంక్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ ఆఫ్ కరెన్సీల అండ్ ఫైనాన్స్ (వివిధ సంవత్సరాలు).*

B R A O U

## పట్టిక – 2

### భారతదేశపు దిగుమతుల నిర్మాణం

(కోట్ల రూ.లలో)

| వస్తువుల సముదాయం (1) | 1960 – 61 (2) | 1970 – 71 (3) | 1980 – 81 (4) | 1984 – 85 (5) | 1989 – 90 (6) |
|---|---|---|---|---|---|
| I. భారీ వస్తువులు | N.A. | 825 | 8,739 | 10,039 | 14,239 |
| 1. పి.ఓ.యల్ | 100 | 137 | 5,267 | 5,409 | 6,274 |
| 2. పిఓయల్ కాని భారీ వస్తువులు | N.A. | 688 | 3,472 | 4,630 | 7,965 |
| (a). వినియోగ వస్తువులు | N.A. | 326 | 901 | 1,389 | 914 |
| (b). రసాయనిక ఎరువులు | 23 | 100 | 818 | 1,346 | 1,776 |
| (c). ఇనుము- ఉక్కు | 193 | 147 | 852 | 941 | 2,019 |
| II. భారీ వస్తువులు కానివి | N.A. | 809 | 3,810 | 7,095 | 21,173 |
| 1. మూలధన వస్తువులు | 561 | 404 | 1,910 | 3,168 | 8,831 |
| ఎ. ఎలక్ట్రికల్ యంత్రాలు | 90 | 70 | 2260 | 663 | 1,922 |
| బి. ఎలక్ట్రికల్ కాని యంత్రాలు | 320 | 258 | 1,089 | 1,995 | 3,532 |
| 2. ముత్యాలు, విలువైన, తక్కువ విలువైన రాళ్ళు | N.A. | 25 | 417 | 1,032 | 4,242 |
| 3, ఇతరములు | N.A. | 380 | 1,483 | 2,895 | 8,100 |
| TOTAL | 1,795 | 1,634 | 12,549 | 17,134 | 35,412 |

ఆధారాలు : 1. భారతప్రభుత్వ ఆర్థిక సర్వే (వివిధ సంవత్సరాలు)

2. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ ఆన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్.

BRAOU

## పట్టిక - 3
## భారతదేశపు ఎగుమతుల నిర్మాణం

(కోట్ల రూపాయలలో మూల్యహీనీకరణ తర్వాత)

| | వస్తువులు | 1960-61 | 1970-71 | 1975-76 | 1978-79 | 1979-80 | 1985-86 | 1988-89 | 1989-90 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | జనపనార | 213 | 190 | 248 | 167 | 336 | 262 | 250 | 298 |
| 2. | తేయాకు | 195 | 148 | 237 | 341 | 368 | 626 | 599 | 905 |
| 3. | నూలు వస్త్రాలు | 91 | 142 | 159 | 224 | 287 | 574 | 131 | 1480 |
| 4. | ఇనుప ఖనిజం | 27 | 117 | 214 | 233 | 285 | 579 | 673 | 928 |
| 5. | తోలు మరియు తోలు వస్తువులు | 39 | 80 | 201 | 328 | 486 | 770 | 1,490 | 1,951 |
| 6. | జీడి పిక్కలు | 30 | 57 | 96 | 80 | 118 | 225 | 277 | 368 |
| 7. | పొగాకు | 25 | 33 | 98 | 116 | 113 | 170 | 128 | 175 |
| 8. | ఇంజనీరింగ్ వస్తువులు | 22 | 198 | 477 | 819 | 772 | 954 | 2,322 | 3,284 |
| 9. | రెడీమేడ్ వస్త్రాలు | - | 29 | - | 421 | 460 | 1,067 | 2,098 | 3,224 |
| 10. | చేతి వస్తువులు | N.A. | 73 | 224 | 957 | 832 | 1,881 | 5,195 | 6,285 |
| | రత్నాలు మరియు నగలు | N.A. | 45 | 123 | 714 | 519 | 1,503 | 4,399 | 5,296 |
| 11. | కాఫీ | 11 | 25 | 66 | 144 | 163 | 265 | 280 | 343 |
| 12. | మైకా | 16 | 16 | 15 | 19 | 21 | 21 | 29 | N.A. |
| 13. | ముడి పత్తి | 14 | 14 | 39 | 16 | 75 | 68 | 28 | 128 |
| 14. | రసాయనాలు, అనుబంధ ఉత్పత్తులు | 5 | 29 | 84 | 148 | 198 | 498 | 1,534 | 2,158 |
| 15. | చేపలు-చేపలకి సంబంధించిన తయారీలు | 7 | 31 | 127 | 226 | 253 | 409 | 633 | 687 |
| 16. | ఇతరములు | - | - | - | 1,487 | 1,651 | 2,526 | 3,629 | - |
| | **మొత్తం** | **1,040** | **1,535** | **4,036** | **5,726** | **6,418** | **10,895** | **20,295** | **27,681** |

ఆధారాలు : భారత ప్రభుత్వ ఆర్థిక సర్వే (వివిధ సంవత్సరాలు)
రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రిపోర్ట్ ఆన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్

B R A O U

# డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## అండర్ గ్రాడ్యుయేట్ కార్యక్రమం – బి.ఏ., మూడవ సంవత్సర పాఠ్య ప్రణాళిక

## అర్థశాస్త్రము

## కోర్సు – IV : ద్రవ్యం, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకం

### ఖండం – I : ద్రవ్యం

భాగం –
1. ద్రవ్య భావన : అర్థం – ద్రవ్య సప్లయ్‌లో అంశాలు
2. ద్రవ్యం విధులు, ప్రాముఖ్యత
3. ద్రవ్య విలువ – కొలుచు విధానం – సూచీ సంఖ్యలు
4. ద్రవ్య విలువ సిద్ధాంతాలు
5. భారత దేశంలో ద్రవ్య సప్లయ్
6. ద్రవ్యోల్బణ సిద్ధాంతం – భారత దేశ ఉదాహరణ

### ఖండం – II : బాంకింగ్

భాగం –
7. బాంకింగ్ భావన, ప్రాధాన్యత
8. వాణిజ్య బాంకులు : విధులు, నియమాలు, పరపతి సృష్టి
9. భారతీయ బాంకింగ్ విధానం
10. కేంద్ర బాంకింగ్ : సూత్రాలు, విధులు
11. భారతీయరిజర్వు బాంకు : విధులు, పనితీరు
12. ద్రవ్య విధానం : లక్ష్యాలు, సాధనాలు
13. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్రవ్య మార్కెట్
14. భారత దేశంలోద్రవ్య మార్కెట్, పెట్టుబడి మార్కెట్
15. బాంకుల జాతీయకరణ – ప్రాధాన్యతా రంగాలకు అడ్వాన్సులు
16. సహకార బాంకింగ్
17. ప్రాంతీయ గ్రామీణ బాంకులు
18. భారతీయ రిజర్వుబాంకు – వ్యవసాయ విత్త విధానం, సంస్థలు

### ఖండం – III : అంతర్జాతీయ వర్తకం

భాగం –
19. అంతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేక సిద్ధాంతం ఆవశ్యకత
20. అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాలు
21. వర్తక నిబంధనలు – వర్తకం వల్ల లాభాలు
22. విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం
23. మారకపు రేట్లు
24. అంతర్జాతీయ ద్రవ్య విధానం
25. భారతదేశ విదేశీ వర్తకం, చెల్లింపులు

•••

BRAOU

BRAOU

## Faculty of Social Science
## B.A. III Year ( 3 YDC) Examination
## ECONOMICS

### PAPER- IV : ద్రవ్యం, బ్యాంకింగ్, అంతర్జాతీయ వర్తకం

### Model Question Paper

Time: 3 Hours]

[Max. Marks : 100
[Min. Marks : 35

### Section - A ( 4 x 15 = 60)

* క్రింది ఎనిమిది ప్రశ్నలలో ఏవేని నాల్గింటికి సమాధానములిమ్ము.
* ప్రతి ప్రశ్నకు 15 మార్కులు
* క్రింది వానికి సుమారు 30 పంక్తులలో జావాబులు రాయండి.

1. ద్రవ్యం యొక్క వివిధ విధులను విశదీకరించుము.
2. ద్రవ్యం రాశి సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించుము.
3. "ఋణాలు డిపాజిట్లను సృష్టిస్తాయి " – చర్చించుము.
4. కేంద్ర బాంకు విధులు ఏమిటి?
5. రిజర్వుబాంకు పరపతి నియంత్రణ కొరకు తీసుకొనుచున్న చర్యలను సంక్షిప్తంగా వివరించుము.
6. ఆధునిక అంతర్జాతీయ వ్యాపార సిద్ధాంతాన్ని పరిశీలించుము.
7. అస్థిర మారకపు రేటు లాభానష్టాలను విశదీకరించుము.
8. భారతదేశం దిగుమతి ప్రత్యామ్నాయ విధానపు లక్ష్యాలను చర్చించి, దాని ప్రభావాలను వివరింపుము.

### Section - B ( 5 x 8 = 40)

* క్రింది పది ప్రశ్నలలో ఏవేని ఐదింటికి సమాధానములిమ్ము.
* ప్రతి ప్రశ్నకు 8 మార్కులు
* క్రింది వానికి సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

9. ద్రవ్య సప్లయ్ నిర్ణాయకాలు ఏవి?
10. ద్రవ్యంలోని వివిధ రకాలను వివరింపుము.
11. ద్రవ్యాన్ని అట్టిపెట్టుకోడంలో గల ఉద్దేశాలేమి?
12. ద్రవ్య సప్లయ్‌లో గల ముఖ్యమైన భాగాలేవి?
13. రిజర్వుబాంకు అమలుపరుస్తున్న నోట్లజారీ పద్ధతి ఏమిటి?
14. ద్రవ్య విధానపు ప్రధాన లక్ష్యాలేమిటి?
15. భూమి అభివృద్ధి బాంకుల నిర్మాణాన్ని వివరింపుము.
16. అంతర్గత వ్యాపారానికి, అంతర్జాతీయ వ్యాపారానికి గల భేదాలను వివరింపుము. అంతర్జాతీయ వ్యాపారానికి ప్రత్యేకంగా సిద్ధాంతం ఉండాల్సిన ఆవశ్యకత ఏమిటి?
17. వ్యాపార శేషం, వ్యాపార చెల్లింపుల మధ్యగల తారతమ్యాలను వివరింపుము.
18. బంగారు ప్రమాణంలో మారకం రేటు ఏవిధంగా నిర్ణయింపబడును.

B R A O U

BRAOU

# COURSE - IV : ద్రవ్యం, బ్యాంకింగ్, అంతర్జాతీయ వర్తకం

## Assignment No.1

**N.B.**

1. Do not copy the answer directly from any of the books.
2. As far as possible try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source, give the correct reference.
4. Use your own foolscap pages for writing the assignment.
5. Leave sufficient margin for the comments of the evaluator.
6. Completion of this assignment normally should not take more than 2 (two) hours time.

---

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి**

1. ద్రవ్యాన్ని నిర్వచించి, దాని రకాలను వివరింపుము.
2. ద్రవ్యోల్బణం అంటేఏమిటి? ద్రవ్యోల్బణం ఏర్పడడానికి గల కారణాలను వర్ణించి, దాని ప్రభావాలను నివారణోపాయాలను విశ్లేషించుము.
3. ఫిషర్ వినిమయ సమీకరణాన్ని వివరింపుము.

**II. క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.**

1. ద్రవ్యోల్బణ విరామాన్ని వివరింపుము.
2. ద్రవ్య లావాదేవీల డిమాండ్‌ను తెలుపుము.
3. ఒక ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య చక్రియ ప్రవాహాన్ని వివరింపుము.

•••

BRAOU

# COURSE - IV : ద్రవ్యం, బాంకింగ్, అంతర్జాతీయ వర్తకం

## Assignment No. 2

**N.B.**

1. Do not copy the answer directly from any of the books.
2. As far as possible try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source, give the correct reference.
4. Use your own foolscap pages for writing the assignment.
5. Leave sufficient margin for the comments of the evaluator.
6. Completion of this assignment normally should not take more than 2 (two) hours time.

---

**I.** క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి

1. వాణిజ్య బాంకుల ప్రధాన విధులేవి?
2. భారతదేశ ద్రవ్య మార్కెట్ ప్రధాన లక్షణాలేవి?
3. కేంద్ర బాంకు పాటించే వివిధ పరపతి నియంత్రణా పద్ధతులేవి?

**II.** క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. సామాజిక నియంత్రణ అనగా నేమి? దానిని ఎందుకు విధించారు?
2. భారతదేశంలో సహకార రంగాలకు, సంస్థలకు ఎటువంటి భవిష్యత్ వుంటుంది?
3. వ్యవసాయ పరపతిని కల్పించుటలో జాతీయ వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి బాంకు (NABARD) యొక్క పరిధిని, కార్యకలాపాలను వివరింపుము.

BRAOU

# COURSE - IV : ద్రవ్యం, బ్యాంకింగ్, అంతర్జాతీయ వర్తకం

## Assignment No. 3

**N.B.**

1. Do not copy the answer directly from any of the books.
2. As far as possible try to answer the questions independently in your own words.
3. If it is necessary to quote from any source, give the correct reference.
4. Use your own foolscap pages for writing the assignment.
5. Leave sufficient margin for the comments of the evaluatoß.
6. Completion of this assignment normally should not take more than 2 (two) hours time.

---

**I.** క్రింది ప్రశ్నలకు సుమారు 30 పంక్తులలో జవాబులు రాయండి

1. సాంప్రదాయక అంతర్జాతీయ వర్తక సిద్ధాంతాలను వివరింపుము.
2. వ్యాపార చెల్లింపుల శేషంలోని అసమతౌల్యం ఏ విధంగా సరిచేయబడును ?
3. కొనుగోలు శక్తి సమానతా సిద్ధాంతం గురించి విమర్శనాత్మకంగా వ్రాయుము.

**II.** క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. అంతర్జాతీయ ద్రవ్యనిధి లక్ష్యాలను వివరింపుము.
2. ఎగుమతి, ప్రోత్సాహక విధానాన్ని విశదీకరించుము.
3. వ్యాపార శేషం, వ్యాపార చెల్లింపులకు మధ్య గల తారతమ్యాన్ని విశ్లేషించుము.

BRAOU

•••

BRAOU